ఆంధ్ర పద నిఘంటువు

ఆంధ్ర పద నిఘంటువు

494-8273

[illegible]

[illegible]

C.25996

71856

తొలిపలుకు

ఆంధ్రకవుల గ్రంథములలోఁ బెక్కు నశించినవి. కేవలప్రాచీనకవుల గ్రంథములు ప్రత్యంతరరూపమున వ్యాప్తి జెందినకతన నేఁడుగాకున్న మఱికొంత కాలమునకేని లభింపవచ్చును. ఆధునికకవుల గ్రంథములస్థితి శోచనీయముగ నున్నది. ముద్రణాయంత్రమైన కాలమునందుఁగూడ కవులు గ్రంథరచన మొనరించి ప్రత్యంతరములఁ దమయింట భద్రపఱచి గతించిరి. వానికి లోకమున వ్యాప్తి లేదు. వంశీయులు ప్రచురింపరు లోకులకు వాని యునికియె తెలియదు. ఈ యజ్ఞాతావస్థలో విలువగల గ్రంథములు, నశించుచున్నవి. అట్లు నశింప నున్ముఖమైన పుస్తకములలో నీయాంధ్రపదనిధాన మొకటి.

గ్రంథకర్త తూము రామదాసకవి. ఈయన జీవితచరిత్రమును గ్రహింపఁదగిన వివరములు కృత్యాదియందు లేవు. వాధూలగోత్రజాలగు సింగరాచార్యుల శిష్యుఁడనియు రంగాచార్యులకు మిత్రుఁడనియు మాత్రము కృత్యాదియందలియైదవపద్యమువలన గ్రహింపవచ్చును. బాలనరేశుఁడగు విష్ణుమూర్తి కృతిభర్త. ఈవివరములు జీవితచరిత్రసంగ్రహమునకుఁ జాలవు. కవి కుమారులవద్దనుండి సంగ్రహించిన యంశముల ననుసరించి జీవితము వ్రాయుచున్నారము.

తూము రామదాసకవి కాపుకులజుఁడు. పూర్వమునుండియు నివాసము ఒరంగల్లు. పరిష్కృతము ఒరంగల్లులోని యొకభాగమగు బాలనగరమున వీరి గృహము కలదు. పసుపుమాళ్ళగోత్రము. ఈయన జననకాలము గడచిన నల సంవత్సర శ్రావణబహుళ ద్వితీయ సోమవారము (క్రీ-శ 18-8-1856). మరణకాలము క్రోధి సం కార్తికబహుళసప్తమి (క్రీ-శ-29-11-1904) జీవితకాలము దాదాపు 49 సంవత్సరములు. ఇరువదియొకటవయేటఁ గవితారచనమునారంభించినాఁడు, కవితారంభకాలము ధాతసంవత్సరము కానోపు కవిపంచసంస్కారముఁ బడసిన వైష్ణవమతస్థుఁడు.

ఈరామదాసకవి ఒరంగల్లునివాసియు సరసకవితావిశారదుఁడు వైష్ణవుఁడునగు పరితాపపురము రంగాచార్యులగారివద్ద సంస్కృతాంధ్రముల నభ్యసించి ఈక్రిందిగ్రంథరాజములను గ్రమానుసారముగా రచించెను

1 రుక్మిణీ కల్యాణము, గేయగ్రంథము,

2 గోపికావిలాసము. ప్రబంధము,

3 మిత్రవిందోద్వాహము. ప్రబంధము,
4 కాళిదాసునాటకము.
5 ఆంధ్రపదనిధానము,

రుక్మిణీకల్యాణము బాల్యావస్థలో రచించిన దగుటచే నంతప్రౌఢము గాదు. కవియే యాగ్రంథముపైన శ్రద్ధ గైకొనవందున నెన్నఁడో నశించినది. గోపికావిలాసము పుష్పబాణవిలాసములోని శృంగారలీలల శ్రీకృష్ణున కన్వయింపఁజేసి వ్రాసిన పద్యకావ్యము. ఇందలి పద్యములు మిత్రవిందోద్వాహములోఁ గవి చేర్చుకొనినాఁడు. మధ్యకాలములో నీగ్రంథము మరుగు పడినది. ఇపుడెంత వెదకినను గనుపింపలేదు. కాళిదాసనాటకము ప్రకృతరంగస్థలముల కనుకూలముగ నిక్కవి సురభికంపెనివారి ప్రార్థనపయి మూఁడు దినములలో రచించి రంగస్థలమునఁ బ్రదర్శింపఁజేసినాఁడు. ఆ కాలమున సురభికంపెనీవారు ప్రదర్శించు పిలువగల నాటకములలో నీ కాళిదాసనాటక మొకటి. క్రీ శ. 1839లో కాళిదాసనాటకము ముద్రితమైనది. ఇపుడొక ప్రతి స్థానికగ్రంథాలయములో నుండఁగ మేము చూచినారము. మిత్రవిందోద్వాహము ముద్రితమెగాని ప్రతులు లభించుటలేదు. ఇతిహాసోదాహ్యానముల శృంగారకావ్యము నిర్వచనము. గర్భకవితయు బంధకవితయు శబ్దాలంకారములుగల ప్రబంధము ప్రకృతమగు ఆంధ్రపదనిధానము శుద్ధగ్రంథము.

ఈకవి ప్రారంభమునఁ గొంతకాలము నిజాముసర్కారువారి యటవీశాఖలో నుద్యోగిగా నుండి యది విరమించుకొని ఒరంగల్లు మండలములోని ఆత్మకూరు సంస్థానమున వెంకటనరసయ్య దేశాయిగారియొద్ద రాజకీయకార్యకర్తగ బ్రవేశించెను. కవి స్వరూపపట మెన్నివిధముల యత్నించినను లభింపలేదు.

రామదాసకవికి ప్రతాపపురం రంగాచార్యులవారు విద్యాగురువు. కాంచివాస్తవ్యులు షట్ఛాస్త్రవేత్తలునగు కందాళసింగరాచార్యులవారు పంచసంస్కారప్రదాతయగు కులగురువు. విద్యాగురువగు రంగాచార్యులవారీయాంధ్రపదనిధానము మూఁడవకాండము ముద్రించువఱకు సజీవులైయుండిరి. కవిజీవితమునకు వలయు నంశముల నెన్నియేని చెప్పుదుమని వాగ్దానము గావించిరి. గ్రంథముద్రణాంతరము వారితో సంప్రదింపవచ్చు ననుకొనవీసంవత్సరము వర్షకాలమున నాకస్మికముగ స్వర్గతులైరి. ఆంధ్రవిద్యార్థిలోకమున కందుచే విపులజీవితచరిత్రము నివేదింప లేకపోతిమి.

ప్రకృతగ్రంథమగు నాంధ్రపదనిధానముగూర్చి కొంచెము చెప్పవలసి యున్నది. ఈగ్రంథమును కవినలువదవయేట వ్రాయనారంభించి, మరికొంత కాలమునకుఁ గొంచెమించుమించుగఁ బూర్తిగావించెను. నిఘంటువునకు వలయు పదసముదాయమును శబ్దరత్నాకరమను అకారాదినిఘంటువునుండి గైకొని వర్గీకరణమొనరించి పద్యములు గావించెను. సమగ్రమగు శబ్దరత్నాకరమున నున్న పదముల వర్గానుసారముగఁ దొలుతవ్రాసికొన్న చిత్తుప్రతులును మొదటవ్రాసిన పద్యప్రతులు దానిననుసరించి వ్రాసినశుద్ధప్రతియుఁ గవికుటుంబమున నేటికిని భద్రపఱుపఁబడియున్నవి. కవిశుద్ధప్రతి మరలఁ బరిశోధింపమిచేఁ బలుతావుల దోషములు కలవు. మూఁడవకాండమునందు దాదాపుగ మూఁడుభాగముల కర్థము వ్రాయలేదు. మాకు లభించిన మాతృకలోఁ జివరభాగము చెదపుర్వులు తినివేసెను. అందుచేఁ గొన్నిపద్యములకు మొదలు, కొన్ని పద్యములకర్థము, మేము సమకూర్చితిమి. అర్థమునుబట్టిపద్యభాగము, పద్యభామునుబట్టి యర్థము వ్రాసియుంటిమి గాన దాదాపుగ నీసంస్కరణము కవిభావము ననుసరించి చేసియుందుమని మావిశ్వాసము. అందుచేఁ గుండలీకరణము మానితిమి.

సంస్కృతమున వర్గీకరణరూపముననున్న నిఘంటువు లెన్నియో లవు. నామలింగానుశాసనము, మేదిని, విశ్వము, నానార్థరత్నమున్నగు నుపలభ్యములగునవియె గాక నింక నెన్నియో యున్నట్లు వ్యాఖ్యాతల యుదాహృతిభాగముల వలన నెఱుంగ నగును. ఆంధ్రమున బద్యనిఘంటువులు చాల యరుదుగా నున్నవి, అందు

1	ఆంధ్రభాషార్ణవము	పద్యసంఖ్య	624
2	ఆంధ్రనామసంగ్రహము,	... ...	209
3	ఆంధ్రనామశేషము	... ...	100
4	సాంబనిఘంటువు	... ...	95
5	వెంకటేశాంధ్ర నిఘంటువు,	... ...	100

మాత్రము ప్రకృత ముపలభ్యములు. నామలింగానుశాసనమువలె వర్గీకరణమొనరించినకోటివెంగనార్యుని ఆంధ్రభాషార్ణవము సర్వవిధముల ప్రశస్తతరము ఆంధ్రనిఘంటువులలో ప్రథమము ప్రథమగణ్యమునగు నీయాంధ్రభాషాభరణమునకు ఆంధ్రనామసంగ్రహమున కున్నంతయైన వ్యాప్తి లేకుండుటకుఁ గారణము చింత్యము. వర్గీకరణమున సాదృశ్యముంటచేతను గ్రంథ ప్రశస్తి

కాంతగఁ దోఁచుటచేతను ఆంధ్రనామసంగ్రహమునకు సాంబనిఘంటు వివలిది. వెంకటేశాంధ్రము సాంబనిఘంటువునకు సమకాలికము. ఆంధ్రనామ సంగ్రహమునకు తరువాత జనించిన ఆంధ్రనామశేషమును గూర్చి ప్రత్యేకించి చెప్పవలసినపనిలేదు. సమగ్రమగు ఆంధ్రభాషార్ణవమునకుఁ టీకలేక పోయినందునను దానియునికియే యిటీవలివారలకు తెలియనందునను అసమగ్ర నిఘంటువులుకొన్ని బయలువెడల నవకాశము గలిగినది

ఆంధ్రపదనిధానమునకు మాతృకయగు శబ్దరత్నాకరమునందు ఆంధ్రభాషార్ణవ మట్టంకితమగుటచే గండలిపదములు సంగ్రహితము లైన వనవచ్చును. శబ్దరత్నాకరకారుడగు సీతారామాంధ్రపదనిధాన మీకారణములచేఁ బ్రకృతోపలక్ష్యము. పూర్వోక్తములగు నిఘంటువు లన్నింటికంటె సమగ్రమనుట నిస్సంశయము. ఆంధ్రభాషార్ణవమున క్రియావర్గమొకటి కలదు. అందు ధాతురూపములు వివరింపఁబడినవి. సామాన్యవ్యాకరణ సహాయమున రూపింపఁదగిన యీరూపములకుఁ బ్రత్యేకవివరణము లనవసరమని కాఁబోలు ఆంధ్రపదనిధానకారుఁ డావర్గమును మానినాఁడు. ఆంధ్రభాషార్ణవమున రచనాప్రాగల్భ్యసూచకముగఁ బర్యాయపదములు మిగులదీర్ఘములుగఁ జెప్పఁబడినవి. జిజ్ఞాసువులకాదీర్ఘ పదములనుండి హ్రస్వపదముల గైకొనుట యెంతేని కష్టమనుటకు సందేహములేదు. ఆంధ్రభాషార్ణవములోని శివనామములఁ జూడుఁడు.

సీ. గట్టుల రేకిమీఁదు గన్నవాల్గంటిని
        జెట్టపట్టుక యేలినట్టి దిట్ట
  మున్నీటిరాచూలి మకుటంగొంజెడలోన
        గ్రొన్నెలిగాఁ బాల్పుకొన్న మేటి
  గబ్బుచెంత మెకంబు గట్టికొని వసంబు
        కంకణంబుగాఁ జేసికొన్నదంట
  ప్రాఁబలుకుగుబ్బమల్ పన్నిసిస్తగునట్టి
        పుడమితేరెక్కిన పోటుకాఁడు

ఈదీర్ఘపదము లాంధ్రపదనిధానమున వరుసగఁ గొండయల్లుఁడు వెలతాల్పు, తోలుదాల్పరి, యనుపర్యాయపదములుగ నీయఁబడెను. ఇట్లే సంక్షేప రూపముననున్నకతన ఆంధ్రపదనిధానమునందు విశేషపదసముదాయము ఆయా పద్యములలో నిముడుట కవకాశము చిక్కినది. వర్గీకరణమున నామ

లింగానుశాసనములో బోల్కొయున్నను నిందు విశేషించి యుండలేని పర్యాయపదములు గలవు. ఒక్క స్వర్గవర్గు దిలకించిన నమరమునలేని నారదుడు కృష్ణుడు స్వానీహుడు, సీత, వెంకటేశుడు మున్నగు వేల్పులకు బర్యాయపదములు గోచరించును. ఇట్లే యీయాంధ్రనిఘంటువున బ్రతివర్గమున విశేషాంశయము లున్నవి.

ఒహాజనపల్లి సీతా రామాచార్యులవారు శబ్దరత్నాకర పీఠికలో తెనుంగునిఘంటువులయందుండి పదములను మాత్రమెత్తివ్రాసికొని యర్థము లందలివి తెలియుచుగ లక్ష్యవిరుద్ధములగుటచే లక్ష్యశోధనంబు గావించితి అని పూర్వోక్త నిఘంటువులపయి నొకదోష మారోపించిరి వాఙ్మయము గావించిన వారినడి యెంతయేని సత్యము సుపరిశోధితమగు శబ్దరత్నాకరము ననుసరించి వ్రాయబడినది గావున నీయాంధ్రపదనిధానమున కట్టిదోషమారోపింపం దావులేదు. కాన నిది యింతకుముందు బయలు వెడలిన యన్ని నిఘంటువులకంటె సమగ్రమనియు విశేషపదావృతమనియు శబ్దరత్నాకరము వలె ప్రమాణభూతమనియు జెప్పవచ్చును.

ఇందు నామలింగానుశాసనము వలెం గాండములు వర్గములు విభజింపంబడినవి లింగాదిసంగ్రహవర్గము మాత్రము తెనుగున విడువంబడినది. ఆంధ్రమున లింగాదిసంగ్రహవర్గము గూర్పనవకాశములు లేవయ్యు నేకొన్నిపదములకో యీనిర్ణయము జేసినను నీవర్గము వలన నంతగా నుపయోగ ముండదనియుం గవి మానియుండును. మిగిలిన వర్గములన్నియు నామలింగానుసారముగ నున్నవి

ఆంధ్రపదనిధానము 1565 పద్యములుగల యుద్గ్రంథము శబ్దరత్నాకరస్థములగు పదములెగాక నిజామురాష్ట్రమున వ్యవహరింపబడు దేశ్యపదములపైతము నిందు జేర్పంబడినవి. కొన్నికొన్ని వరములందు అమరముకంటెం బదసముదాయము విస్తరముగం గలదు. అమరమునందులేని పసిముట్ల పేరులు జాతీయవాచకములు వస్తునామములు నీకవి స్వయముగం బరిశోధించి సమకూర్చియుం గొన్నితావుల సంస్కృతపదముల వ్యుత్పత్తిభావాదుల గమనించి యాంధ్రీపదములను గల్పించియు గ్రంథాంతరములనున్న దేశ్యపదములను గూర్చియు నీగ్రంథమునం బదసముదాయమును బెంపొందించియున్నాడు, అందుచే నీనిఘంటువు ఆంధ్రలోకమునకుం బరమోపకారమనియు

వాంధ్రవాఙ్మయ ప్రత్యేకవ్యక్తిత్వమున కాదగ్గ ప్రాయమనియు విద్యార్థుల కవశ్యకర మీయమనియు మాతలంపు

ఆంధ్రవ్యాకరణ సహాయమున రూపాంతరములు సాధింపఁదగిన పగలు పవలు, కోడబుట్టువు తోఁబుట్టువు వెలది వెలఁది, పెనిమిటి పెన్మిటి, ఇగురుచు ఇఁగురుచు, మున్నగు పదములు ఇందుభిన్నపదములుగాఁ జెప్పఁబడినవి. పామసా, మస్తీ, హజారు, మున్నగు హిందూస్థాని వికృతిపదములు దేశ్యములుగఁ జెప్పబడినవి. ఆంధ్రవాఙ్మయమున నేయేపదముల కెన్నిపర్యాయపదములు కలవో దెలిసికొనుటకును సంస్కృతసంబంధములేని యాంధ్రభాషావిస్తృతి గ్రహించుటకును శుద్ధాంధ్రభాషాస్వరూపము నెఱుంగుటకును ఇరువదవశతాబ్దము నాటి కాంధ్రపదములుగ గ్రంథస్థములైన శబ్దములను గుర్తించుటకును నీనిఘంటువు పరమోపకారక మగునని మాతలంపు. మేము జూచినంతలోఁ బద్య నిఘంటువులలో నిదియే సమగ్రమైనది. లక్ష్మీనారాయణీయమను ప్రత్యేక శుద్ధాంధ్రాకార నిఘంటువొకటిగలదు గాని యిరువురుగ్రంథకర్తలు సమకాలికులు, భిన్నస్థలవాసులు, అపరిచితులు, నగుటచే నొకరిగ్రంథమువలని యుపయోగమును వేఱొకరు బడసియుండరని మాయుద్దేశము.

ఆంధ్రభాష ప్రత్యేకవ్యక్తిత్వము స్వతంత్రలక్షణములుగల ప్రత్యేక భాష. వికృతివివేకకారుఁడు "భాషేయమమితార్థతి దేశ్యావిచిత్ర స్వభావయుక్ తచ్ఛాత్రాతుంద్రష్టవ్యా పూజ్యపాదనుభాషితే" యనియాంధ్రభాషను బ్రశంసించినాఁడు (దీనిచే నాంధ్రభాషపరిమితరహితమైనదనియు దేశ్యములు చిత్రములుగనుండుననియు వ్యాకరణసహాయమున నాచిత్రములు గ్రహింపవగుననియుఁ దెలియవచ్చు) విశాలమగు నాంధ్రదేశమున నసంఖ్యాకజనులచే వ్యవహృతమగు నాంధ్రభాషలోఁ బదసముదాయ మమితముగఁ గలదు. ఎన్నియో పదము లింకను గ్రంథస్థము కావలసియున్నవి. అరణ్యకులగు చెంచులు, ఏనాదులు కోయలు, బోయలు, మాటలాడుపదములం దెన్నియో యాంధ్రపదములు గలవు. నిజాంరాష్ట్రమున మహమ్మదీయ సంపర్కములేని మండలములు కొన్నికలవు తన్మండలవాసులు వ్యవహరించు విలక్షణాంధ్ర వాఙ్మయమునుండి గ్రంథస్థము కాఁదగినపదము లెన్నియో గలవు. ఇటులేయాంధ్రవాఙ్మయ మమితమైనదను నిర్ణయమున కీయాంధ్రపదనిధానము తోడ్పడఁ గలదు. త్రిలింగములలో నొకటియగు కాళేశ్వరక్షేత్రమునకు చెంతనైన పశ్చిమాంధ్రదేశమున నెన్నియో యుత్తమగ్రంథములు నన్నయనాటినుండి నిన్నటి

వరకు బయలు వెడలినవి. అందు ఆంధ్రనగరమని పేరొందిన ఒరంగల్లు ఆంధ్రకావ్యరత్నములకు ఖని. భాస్కరరామాయణ భాగవత సీతారామాంజనేయాది గ్రంథరత్నముల కీఖనియే మాతృస్థానము. అదృష్టవశమునను ఆంధ్ర పరిశోధకుల సుకృతవశమునను లభించిన కోహినూరురత్న మీయాంధ్రపదనిధానము. ప్రకృతిసిద్ధమగు నీదివ్యరత్నమునకు సంక్రమించిన స్వల్పదోషముల సంస్కరించి మెఱుఁగుబెట్ట నవకాశమొందిన మేమెంతయు ధన్యులము.

రామదాసకవి యీనిఘంటువును బూర్తిచేసి చిరకాలమును సంస్కరించి టీకవ్రాయనారంభించి రాచపుండుచే బాధనొంది యచిరకాలమున స్వర్గతుఁడగుటచే నూతనసంస్కరణము తృతీయకాండమునందు విశేషించి జరుపవలసివచ్చినది. ఒరంగల్లులోని దర్శనీయప్రదేశములలో స్మారకచిహ్నమనదగు రామదాసకవిసమాధి యొకటి. ఇది బాలనగర సమీపముగా నున్నది.

ఆంధ్రనగరమని ప్రసిద్ధివహించిన ఒరంగల్లుమండలమున గ్రంథపరిశోధనము శాసనపరిశోధనము జరుపు తఱుణమున కొన్నిదినములు ఒరంగల్లున నివసించితిమి. స్థానికులును శబ్దానుశాసన గ్రంథాలయస్థాపకులును సౌజన్యభావులునగు తూము వరదరాజులు గారికి మాకు నవ్యాజమగుస్నేహము కుదిరెను. వారు మాయుద్యమమును దమయన్నగారును ధర్మస్వభావులును న్యాయవాదులునగు తూము రంగయ్యగారికిఁ జెప్పి పరిశోధనోద్యమమందు మాకు గొంతేని సాయంబు చేయించిరి. అనంతర మొకదినమున మీయింటనేమేని ప్రాచీన గ్రంథములు గలవాయని ప్రశ్నించ తమతండ్రియగు రామదాస కృతగ్రంథపేటిక మాముందుపెట్టిరి. జీర్ణాతిజీర్ణములగు నాగ్రంథములనుండి పుస్తకాకారముగనున్న యీయాంధ్రపదనిధానమును వెలికిఁదీసి పఠించితిమి.

గ్రంథకర్తకుమారులగు తూము రంగయ్యగారు మాప్రోత్సాహమున కామోదించి యాంధ్రభాషోపకారముగ నాంధ్రపదనిధానమును ముద్రించుట కవలయు నంతధనము నొసంగి ముద్రణభారము గ్రంథసంస్కరణభారము మాతలపయి బెట్టిరి. చివికి శీర్ణమైయున్న కాకితములకట్టను సంస్కరించి శుద్ధప్రతివ్రాసి నాలుగుసంవత్సరములు తీవ్రకృషిచేసి గ్రంథరూపముగ నీయాంధ్రపదనిధానము నాంధ్రలోకమునకు సమర్పింపఁ గలిగితిమి.

మేమొకతావునను ముద్రణాలయము వేఱొకతావునను నుండుటచే నెన్ని విధముల బరిశీలించినను దోషములు దొరలినవి. ద్వితీయముద్రణమున కవకాశము లభించినచో నిర్దుష్టతరముగ నీగ్రంథమును బరిష్కరింపఁ గలము.

ఈగ్రంథమును ముద్రించుపట్ల ప్రత్యేకశ్రద్ధగైకొన్న బెజవాడభవానీ ముద్రణాలయము వారికిఁ దొలుత కృతజ్ఞతఁ దెలుపుట మాప్రధానధర్మము.

ఆంధ్రపదనిధానమును ముద్రించి ప్రచురించినచోఁ బితౄణవిముక్తులమగుటయే గాక యాంధ్రలోకోపకారులమగుదుమని చెప్పినంతనె వ్యయభారమును కోర్చి గ్రంథప్రకటనమునకు దోడ్పడిన తూము రంగయ్యగారికిని — అభిమానపూరితులై ముద్రితభాగములఁ బరిశీలించుచు సంస్కరణముల కానందించుచు మాకుఁబ్రోత్సాహమిచ్చిన తూము వరదరాజులు గారికిని — సంతోషపూర్వకముగ ధన్యవాదముల నొసఁగుచున్నారము.

పితృగౌరవము నూఁతఁగొని యీయుత్తమగ్రంథము ప్రకటించి తమపితృవరుఁడగు రామనాథకవి శ్రమ సార్థకమొనర్చిన తూము రంగయ్య సత్యేశము, వరదరాజులు గారల యుదారభావముపై నింకఁ గొంతగ్రంథప్రచురణ మాధారపడియున్నది.

ఇట్లు భాషాసేవకులు,

నందిగామ,
శుక్ల సం॥ మాఘ బ ౧౨

శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

శ్రీమతేరామానుజాయనమః.

ఆంధ్రపదనిధానము

శా. శ్రీమించన్ గరిరాజుకై మకరమున్ శిక్షించి తద్వైభవో
ద్దామం బిచ్చుటఁజూపుదంచు రమనత్యంతంబు లాలించి త
ద్ధామాద్విస్తనమధ్య నొక్కమకరిన్ వాలెంబుఁ జిత్రించి లీ
లాహర్షంబును మాన్పు శౌరిగొలుతున్ లావణ్యమొప్పారఁగన్

చ. కలుములపట్టు శౌరిగుణగాథలబిట్టు మునీంద్రకోటిహృ
జ్జలరుహపాళినట్టు జలజాతకదంబకమాటపట్టు లే
ములతడకట్టు శక్రసతిమోసలపాలిటి పెట్టుఁజెట్టు ము
క్తులతలకట్టునౌ రమను గోరికలూర భజింతునెప్పుడున్. 2

సీ. సకలకల్మషఘోరశర్వరీపటలత్వి
షాంపతియగు సుదర్శనము నెంతు
నరితతిడెందంబు లవియంగ రొదసేయు
పాంచజన్యంబును బ్రస్తుతింతు
హరిపదంబులకసురాళియాదలలకు
ఘటకత్వమగు నందకముభజింతు
దైవతావనితాళి తాళికినభయప్ర
దాయియా శార్ఙ్గంబుఁ దలతుఁనెపుడు

గీ. మదముపొదలఁగ మొదలుబెట్టిదుల పొదల
మొదల దరిబెడఁదపుఁ బదనెమగుకుదిరి
చదలుకాపుల మదిమెద నెదరఁద్రోలి
ముదమొదవు బల్లిదపుగద నెదఁదలంతు. 3

కం. మురవైరిశయ్యయాఫణి
వరునిపదాంబురుహములను బక్షీంద్రునిప
త్సరసిజముల సూత్రవతీ
శ్వరునిచరణకమలములను వర్ణింతుమదిన్. 4

సీ. హరిగుణామృతసంగ్రహము నాథమునిగిరి
వర్షించు శఠకోపవారిదమును
గురుపఙ్క్తిమౌక్తిక సురుచిరహారశో
భితతరళంబగు యతిపతులను
వచనభూషణ గోప్యవాక్సుధారస విశ
దీకరవరయోగి దేశికులను
ప్రణవాంతరవిహారవాధూలగోత్రదు
గ్ధాబ్ధీందులగు సింగరార్యమణులఁ
గీ. దలఁచి స్తుతియించి భజియించి కొలిచి వినతి
జేసి రంగార్యులకు వేడ్క దోసిలొగ్గి
సకలభాగవతాంఘ్రికంజాతజాత
రసమిళిందాయమానమానసుఁడనయ్యు. 5

సీ. ఆంధ్రభాషాపటిమాభ్యాసమొనరించు
బాలుర కతిసులభంబుగాఁగ
అఖిలాంధ్రమిళితవాక్యస్వరూపంబగు
శబ్దరత్నాకరసఖ్యమునను
బ్రతిశబ్దమునుగూర్చి పదములురాసుల
సమరించి నామలింగానుశాస
నముగతి వర్గాళి నామాళిసమకూర్చి
తనరార తెలుఁగువృత్తములఁగూర్చి
గీ. యాంధ్రపదనిధానమనియెసు నొకనిఘం
టువురచింతు పేళ్ల చివరలందు
జాడఁదెల్పనిడుదు సంస్కృతపదములఁ
జిత్తగింపు మానిచిత్తహారి.

సీ. స్వర్గవర్గను వ్యోమవర్గ దిక్కాలధీ 6
వాక్ఛబ్దముఖనాట్యవర్గులు బలి
వాసవర్గను భోగివర్గ నారకవారి
వర్గులు భూపురవర్గులు గిరి
వర్గ వనౌషధివర్గ సింహాదిన్న
వర్గులు బ్రాహ్మణవర్గ భుజజ
వైశ్యవర్గులు శూద్రవర్గ విశేష్యని
ఘ్నాఖ్య సంకీర్ణనానార్థవర్గ

గీ. లవ్యయముగూడ నిరువదియారు నివియు
బారపది తిగ వంచగాఁ బంచి మూఁడు
కాండములఁ జేసి నీకిత్తుకట్టనంబు
వేడ్కతో బాలనగరీశ వేంకటేశ. 7

వ. అందు స్వర్గాది ప్రథమకాండం బెట్టులనిన. 8

క. హితపుర హరనత సురవర
హతసురపర నుతకరివర యతివరవరదా
శతఖరకరజితసురుచిర
ధృతవరధర జితమురశర స్థితగరుడరథా. 9

క. ధరఁ దూముకులవనధిశశ
ధరుఁడగు సర్వేశదాస తనయుండ భవ
చ్చరణాంబుజాతరసహృ
ద్భరితోన్మత్తుఁడను రామదాసాహ్వయుఁడన్. 10

చ. సుకవుల వేఁడుకొందు నొకచో నొకటంగలతప్పులెన్నకే [ల్
వికటముమాని యొప్పులను వేగ్రహియింపను రాజహంసము
నికమగు పాలు గైకొనుచు నీళ్లనుమానినభంగి యంచుఁ నేఁ
గుకవులవాతరట్టులయి కూసెదువారిఁ దలంపనేటికిన్. 11

ఉ ఏనువచించు పల్కులను హ్యాప్తిగతిన్మది తప్పులెన్నకే
పూనిగ్రహింప నొప్పులని పుత్రుఁడుకందువమాటలాడినన్

మానుగఁ దేనెలూఱ బలుమత్తిలి తద్రసపంక్తిజాత స
న్మానసుఁడైనతండ్రికొను మాదిరిఁ గైకొనవే రమావరా. 12

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా భవదీయపాదారవిందనిస్రుత మరందబిందుసందోహ తుందిలేందిందిరాయమానమానసుండనై రచియింపంబూనిన యాంధ్రపదనిధానం బను నిఘంటువుక్రమం బెట్టిదనిన. 13

స్వర్గవర్గ

క. విను ప్రోలన జేజేప
ట్టనవిన్వాలననఁగ జేజెయండ యనంగన్
మినువీడన మినువలనన
వనజభవాశ్రితపదాబ్జ! స్వర్గాఖ్యలగున్. 1

వినుప్రోలు, జేజేపట్టు, విన్వాలను, జేజేయండ, మినువీడు, మినువలను ఇవి స్వర్గమునకుఁ బేళ్లు.

సీ. తెఱగంట్లు జేజేలు దేవుళ్లు చదలుకా
పులు బాసవాళ్లు వేల్పులును మింటి
తెఱవర్లు జన్నపుదిండ్లు జేజెల్ విను
తెరవరులును గంగిదిండులనఁగ
వినుద్రిమ్మరులనంగ వేలుపులనఁగను
దేవతాహ్వయములౌ దేవదేవ
దేవుఁడు దయ్యంబు దేవర ముప్పేక
లాడన భవదాహ్వయమ్ములౌను
గీ. వెలయు నప్సరసలకు నభిఖ్యలయ్యె
యచ్చరలనంగఁ దెఱగంటులనఁగ వేల్పు
గరితలనఁగను బుడమిలోఁ గలుషవార్ధి
తరణిచరణాంబుజాత విధాతృనేత. 2

వెఱగంట్లు, జేజేలు, దేవుళ్లు, చదలుకాపులు, బాసవాళ్లు, వేల్పులు, మింటితెరవర్లు, జన్నపుదిండ్లు, జేజెలు, పినుతెరవరులు, గంగిదిండ్లు, వినుత్రిమ్మరులు, వేలుపులు ఇవిదేవతలకుఁ బేర్లు. దేవుఁడు, దయ్యము, దేవత ముప్పోకలాడు, ఇవిభగవంతునిపేళ్లు. అచ్చరలు తెఱగంటులు వేల్పుగరితలు ఇవియప్సరసలకుఁ బేళ్లు.

సీ. రక్కసి రాకాసి రక్కసీఁడును రక్క
సుండు రేద్రిమ్మరి సోకునల్ల
ద్రావుడు వేలుపుదాయ సోఁకుఁడు తోలు
వేలుపనంగ ప్రావేల్పు, పొలసుఁ
దిండియనంగ రేద్రిమ్మరీఁ డీరువుఁ
దిండినా మానిసిఁదిండి యెఱచి
మేఁపరియన పొలమేఁతరి యనఁగను
రాక్ష సాఖ్యలు ఘోరరాక్షసారి
తే. రక్కసియనంగ రాకాసి రక్కసలనఁ
దిండివెలఁదియనఁగఁ బొలదిండినాఁగ
నవని రాక్షసకన్యక కాఖ్యలగుచు
వఱలె బాలపురాధీశ భవవినాశ. 3

రక్కసి, రాకాసి, రక్కసీఁడు, రక్కసుఁడు, రేద్రిమ్మరి, సోకునల్లఁద్రావుడు, వేలుపుదాయ, సోఁకుఁడు, తోలువేల్పు, ప్రావేలుపు, పొలసుతిండి, రేఁద్రిమ్మరీఁడు, ఈరువుఁదిండి, మానిసిఁదిండి, ఎఱచిమేఁపరి, పొలమేఁతరి, ఇవి రాక్షసునిపేర్లు, రక్కసి, రాకాసి, రక్కస, తిండివెలఁది, పొలతిండి ఇవిరాక్షస స్త్రీకిఁ బేరులు.

సీ. బొ మ్మంచరౌ తుడుపుమోము వేలుపు తాత
తొలువేల్పు దుఁగినుఁడు నలువ బమ్మ
చదువులముదుకఁడు చదువులవేలుపు
పెద్దవేలుపు వేల్పుపెద్ద మొదటి
వేలుపు పొక్కిలిచూలి తామరచూలి
తమ్మిపుట్టువు ముళ్లతబసి తండ్రి
నిక్కపుజగమేలునేర్పరి యనవివి
ధాత్రభిఖ్యలుజెల్లు ధరణిఁబలుక
తే. చెలియ పొత్తువు చదువులచేడియయును
మినుకుగుబ్బెత చదువులమిన్న యన్ను
నలువ పడఁతి యనంగను జలరుహాయ
తాక్ష! వాణి కభిఖ్యలై యలరుభువిని. 4

బొమ్మ, అంచరౌతు, ఉడుపుమోము వేలుపు, తాత, తొలువేల్పు, దుగినుఁడు, నలువ, బమ్మ, చదువులముదుకఁడు, చదువులవేలుపు, పెద్దవేలుపు, వేల్పుపెద్ద, మొదటివేలుపు, పొక్కిలిచూలి, తామరచూలి, తమ్మిపుట్టువు, ముళ్లతబసితండ్రి, నిక్కపుజగమేలునేర్పరి, ఇవి బ్రహ్మదేవునిపేర్లు. పలుకుచెలియ, పొత్తువు, చదువులచేడియ, మినుకుగుబ్బెత, చదువులమిన్న అన్ను, నలువపడఁతి, ఇవి సరస్వతీదేవి పేర్లు.

క. నారదునకాఖ్యలౌ నా
ర్వేఁగపురుసి ముళ్లతపసి వేల్పుతపసి నా
సారెలెప్పుడు మీటెడు జడ
దారియన౯ బోరుతిండి తపసి యన హరీ. 5

ఆర్వేరపురుసి, ముక్లతపసి, వేల్పుతపసి, సారెలెపుడుమీటెడుజడదారి, పోరుతిండితపసి, ఇవి నారదునికి పేర్లు.

సీ. నలమేనిదొర పచ్చవలువదాలుపు గట్టు
తాలుపు కరివేల్పు తమ్మికంటి
గరుడిరా తాలకాపరి వలమురితాల్పు
పక్కిడాల్వేలుపు పసిఁడివల్వ
దారి రక్కసిగొంగ తమ్మిపొక్కిలి లచ్చి
మగఁడు వెన్నుఁడు మామమామ చుట్టు
వాలుజో దుడ్వనకేల్వేల్పు ముజ్జగం
బులబొజ్జదేవర నలువతండ్రి
తే. యనఁగ భవదీయనామంబులౌను శౌరి
మరునిఁగన్నయ్య నలమేనిదొర యనంగ
వెన్నదొంగ కన్నయ్యనాఁ వెన్నుఁడనఁగ
నవని భవదవతార కృష్ణాహ్వయములు. 6

నల్లమేనిదొర, పచ్చవలువదాలుపు, గట్టుతాలుపు, కరివేల్పు, తమ్మికంటి, గరుడిరాతు, అలకాపరి, వలమురితాలుపు, పక్కిడాల్వేలుపు, పసిఁడివల్వదారి, రక్కసిగొంగ, తమ్మిపొక్కిలి, లచ్చిమగఁడు, వెన్నుఁడు, మామమామ, చుట్టువాలుజోదు, ఉడ్వనకేల్వేల్పు, ముజ్జగంబులబొజ్జదేవర, నలువతండ్రి ఇవి విష్ణుదేవునిపేళ్లు. మరునిగన్నయ్య, నల్లమేనిదొర, వెన్నదొంగ, కన్నయ్య, వెన్నుఁడు ఇవి కృష్ణునిపేళ్లు.

క. సింగఁడనంగను మానిసి
సింగఁడు కంబముదొర నరసింగఁడనంగ

రంగద్విహంగతుంగతు
రంగ.నృసింహాఖ్యలగు మ రాజిలునుర్విన్. 7

సింగఁడు, మానిసిసింగఁడు, కంబముదొర, నరసింగఁడు, ఇవి నృసింహ దేవుని పేళ్లు.

తే. నేలకూఁతురు నాగటిచాలుపేరి
యతివ యన సీత; సీరాము డనఁగ రాముఁ
డొప్పు; తిమ్మప్పఁ డనఁగఁ దిమ్మప్పయనఁగ
వెంకటేశాఖ్యలైయొప్పు వేదవేద్యు. 8

నేలకూఁతురు, నాగటిచాలుపేరియతివ ఇవి సీతాదేవి పేళ్లు. సీరాముఁడు ఇది శ్రీరాముని పేరు. తిమ్మప్పఁడు, తిమ్మప్ప ఇవి వెంకటేశ్వరుని పేళ్లు.

ఆ. నాగటిదొర యొంటిప్రోగును దెలిమేని
వాఁడు వెట్టినీలిప్రోడ దుక్కి
వాలుజోదు నల్లవలువతాల్పు
తాటిపడగదారి యనఁగ బలుఁడు దేవ. 9

నాగటిదొర, ఒంటిప్రోగు, తెలిమేనివాఁడు, వెట్టినీళ్లప్రోడ, దక్కివాలుజోదు, నల్లవలువతాల్పు, తాటిపడగదారి, ఇవిబలరాముని పేర్లు.

చ. కలిమినెలంత లచ్చిచెలి కల్మిపొల్తుక తమ్మియింటిపై
దలి సిరి తల్లితల్లియును దామరనట్టువ పైఁడిచాన పూ
విలుతునితల్లి లచ్చి కరివేలుపుటాలు జగంబుతల్లి త
మ్ములకయిచానయుంగడలిబుట్టువు లక్కిమి నాఁగ లక్ష్మియా.

కలిమిచెలంత, లచ్చిచెలి, కల్మిపాల్తుక, తమ్మియింటిపైదలి, సిరి, తల్లితల్లి, తామరసట్టువ, పైడిచాన, పూవిల్తునితల్లి, లచ్చి, కలిమివేలుపుటాలు, జగముతల్లి, తెమ్మలకైచాన, కడలిఁబుట్టువు, లక్కిమి యనునివి లక్ష్మీదేవికిఁ బేర్లు

సీ. అలరువిల్తుఁడు కమ్మవిలుకాఁడు చక్కెర
విలుకాఁడు మరుఁడుపూవింటిజోదు
వలదొర సిరిచూలి వాలుగడాలించు
విలతుండు వలపులవేఁటకాఁడు
తుంటవిల్తుఁడు వెడవింటి నెయ్యపుఱేఁడు
తామరతూపరి తలఁపుచూలి
వలపురాయఁడు తావివిలుకాఁడు బేసికై
దువుజోదు ననవిలుతుండు తీఁగె

గీ. విలుతుఁడుగురులవిలుకాఁడుచిలుకరౌతు
పచ్చవార్వపుజోదునులచ్చికొడుకు
పచ్చవిలుతాలుపుమొసలిపడగదారి
యనఁగనివిమన్మథునకాఖ్యలంబుజాక్ష. 11

అలరువిల్తుఁడు, కమ్మవిలుకాఁడు, చక్కెరవిలుకాఁడు, మరుఁడు, పూవింటిజోదు, వలదొర, సిరిచూలి, వాలుగడాలు, ఇంచువిలుతుఁడు, వలపువేఁటకాఁడుఁ, తుంటవిల్తుఁడు, వెడవింటినెయ్యపుఱేఁడు, తామరతూపరి, తలఁపుచూలి, వలపురాయఁడు, తావివిల్కాఁడు, బేసికైదువుజోదు, ననవిలతుఁడు, తీఁగెవిలుతుఁడు, ఇగురులవిల్కాఁడు, చిలుకరౌతు, పచ్చవార్వపుజోదు, లచ్చికొడుకు, పచ్చవిల్తాలుపు, మొసలిపడగదారి అనునివిమన్మథునిపేర్లు.

గీ. చుట్టుకైదువు గుదుసగ్గు చుట్టువాలు
కంటివాలువేయంచులకైదువు సుడి

వాలు బటువల్లు నాఁ బిల్లవా లనంగ
నఘనిశాభాస్కర! సుదర్శనాఖ్యలౌను. 12

చుట్టుకైదువు, గుదుసల్లు, చుట్టువాలు, కంటివాలు, వేయంచుల కైదువు, సుడివాలు, బటువల్లు, బిల్లవాలు, అను నివి చక్రమునకుఁ బేర్లు.

ఆ.వె. బిల్లవాల్‌జోడనఁగఁ గఱివేల్పుబూర
గొమ్ము వలమురి పాంచజన్యంబుపేళ్లు;
నీటియిక్కయనంగనునీటిపుట్టు
వనఁగఁ గౌస్తుభమునకాఖ్య లచ్యుతాఖ్య. 13

బిల్లవాలుజోడు, కరివేల్పు. బూరఁగొమ్ము, వలమురి, యనపాంచజన్యముపేర్లు. నీటియిక్క, నీటిపుట్టువు, అనని వికౌస్తుభమణికిఁ బేర్లు.

పంచపాది.గీ. పాఁపమేపరి గురుడినాఁబక్కిఱేఁడు
బొల్లిగ్రద్ద చిలువతిండి బొల్లఁడు గరు
టాలమంతుఁడు వెన్నునిడాలు పులుఁగు
మన్నియఁడు గరుటామంతుఁడన్న పులుఁగు
బొల్లఁడన గరుడాఖ్యలై చెల్లె శౌరి. 14

పాఁపమేపరి, గరుడి, పక్కిఱేఁడు, బొల్లిగ్రద్ద, చిలువతిండి, బొల్లఁడు, గరుటాలమంతుడు, వెన్నునిడాలు, పులుఁగుమన్నియఁడు, గరుటామంతుడు, పులుఁగుబొల్లఁడు, ఇవిగరుడుని పేర్లు.

సీసమాలిక. అయిదుమోములవేలుఁ బాబోతురా తంగ
మొలవేల్పు నెలతాల్పు చిలువతాల్పు
తిగకంటి ముక్కంటి దిసమొలవేలుపు
మినుసిగదేవర మిత్తిగొంగ

కాఱ్ఱేఁడు మిక్కిలికంటిదేవర యగ్గి
కంటి పునుకతాల్పు కాటిఱేఁడు
గట్టువిల్తుఁడు వేఁడికంటి తెల్లనిసామి
విసపుమేతరి మిత్తివేఁటకాఁడు
జంకతాల్పరి నింగిసిగ కఱకంఠుఁడు
కొండయల్లుఁడు వెండికొండవిడిది
వేలుపు మిన్వాఁకతాలుపువలదొర
సూడు జన్నపుగొంగ కోడెరౌతు
జడముడిజంగంబు కుడుములతిండిదే
వరతండ్రి ముమ్మొనవాలుదారి
తోలుఁదాల్పరి వాఁకతాలుపు చిచ్చఱ
కంటిదేవర బేసికంటిసామి
గీ. వలమలల్లుఁడు గంగకైయలుగువాఁడు
నాఁగ బూచులయెకిమీఁడునాఁగ శివున
[illegible] లబ్ధినివేశ మహాప్రకాశ
బాలనగరేశ యళికేశ భవవినాశ. 15

అయిదుమోములవేల్పు, ఆబోతురౌతు, అంగమొలవేల్పు, నెలతాల్పు, చిలువతాల్పు, తిగకంటి, ముక్కంటి, దిసమొలవేల్పు, మినుసిగదేవర, మిత్తిగొంగ, కాఱ్ఱేఁడు, మిక్కిలికంటిదేవర, అగ్గికంటి, పునుకతాల్పు, కాటిఱేఁడు, గట్టువిల్తుఁడు, వేఁడికంటి, తెల్లనిసామి, విసపుమేఁతరి, మిత్తివేఁటకాఁడు, జంకతాల్పరి, నింగిసిగ, కఱకంఠుఁడు, కొండయల్లుఁడు, వెండికొండవిడిది, మిన్వాఁకతాలుపు, వలదొరసూడు, జన్నపుగొంగ, కోడెరౌతు, జడముడిజంగము, కుడుములతిండిదేవరతండ్రి, ముమ్మొనవాలుదారి,

తోలుదాల్పరి, వాఁకతాల్పు, చిచ్చరకంటిదేవర, జేసికఁటిసామి, వలమ లల్లుఁడు, గంగిక్రైయలుగువాడు, బూచులయెకిమీడు అనినివి శివునకుఁజేర్లు.

గీ. దుగ్గి మలయమ్మ యమ్మికదుగ్గ జండి
సత్తి కలికంఠునిల్లాలు సామితల్లి
గట్టుచూలి గట్రాచూలి గట్లతేని
పట్టి సింగమెక్కుడుజంత పార్వతియగు. 16

దుగ్గి, మలయమ్మ, అమ్మిక, దుగ్గ, చండి, సత్తి, కలికంఠు, నిల్లాలు, సామితల్లి, గట్టుచూలి, గట్రాచూలి, గట్లతేనిపట్టి, సింగమెక్కుడు, జంత, అనినివి పార్వతీదేవిపేర్లు.

క. దనుజారి నందికగు బస
వనయనఁగా నాలతేఁడు బసవఁ డనఁగఁ జే
ర్గాను భువిని; త్రిశూలము ము
మ్మొనవాలనఁ దెనుఁగునందు ముదమొప్పారన్.

బసవన, ఆలతేఁడు, బసవఁడు, అనినివి నందికిపేర్లు. ముమ్మొనవాలు ఇదిత్రిశూలముపేరు.

సీ. కందుండు వేలుపుగమికాఁడు పుంజుఁదా
ల్పరి సామి యమ్మికపట్టి యగ్గి
చూలిముద్దియ తెల్లుచూలి కొమరసామి
కొంచగుబ్బలిర్వక్కలించుమేటి
నెమ్మిరా తార్గుసునెలఁతలబిడ్డఁడు
నెమ్మితాల్పరియును నెమ్మితేఁడు

తిగజంటమోముల దేవరయన శక్తి
ధరునినామంబులౌ; చెఱుపుఱేఁడు

గీ. గుజ్జువేలుపు పిళ్లారి కొక్కురౌతు
బొజ్జదేవర యేనుఁగు మోమువేల్పు
నొంటికొమ్మయ్య వెనకయ్య జంటతలుల
బిడ్డకుడుములతిండినా విఘ్నరాజు. 17

కందుఁడు, వేలుపుగమికాఁడు, పుంజుదాల్పరి, సామి, అమ్మకపట్టి, అగ్గిచూలి, ముద్దయ, ఱెల్లుచూలి, కొమరసామి, క్రౌంచగుబ్బలిప్రక్కలించు మేటి, నెమ్మిరౌతు, ఆఱుగురినెలతలబిడ్డఁడు, నెమ్మితాల్పరి, నెమ్మిఱేఁడు, తిగజంటమోములదేవర, అననివి కుమారస్వామికిఁ బేళ్లు. చెఱుపుఱేఁడు, గుజ్జువేల్పు, పిళ్లారి, కొక్కురౌతు, బొజ్జదేవర, ఏనుఁగుమోమువేల్పు, ఒంటికొమ్మయ్య, వెనకయ్య, జంటతల్లులబిడ్డఁడు, కుడుములతిండి, అననివి వినాయకునిపేళ్లు.

గీ. మలపగతుఁడు వేఁగంటియు మబ్బురౌతు
నొడలిచూపొడయఁడు వేల్పుటొడయఁడు సుర
తాణియును తూర్పుఱేఁడన దనుజవైల
వజ్రి వజ్రికభిఖ్యలై వఱలె శౌరి. 19

మలపగతుఁడు, వేఁగంటి, మబ్బురౌతు, ఒడలిచూపొడయఁడు వేల్పుటొడయఁడు, సురతాణి, తూర్పుఱేఁడు, అనఁగనివి, యింద్రునకుఁ బేళ్లు

క. మలపగతునిరాణియనం
జెలఁగెను సురతాణియనఁగఁ జెల్లె శచికి; వే
ల్పులబోనము సుధపేరై
విలసిల్లెను కలుషభంగ విహగతురంగా. 20

మలపగతునిరాణి, సురతాణి, అననివి శచీదేవికిఁ బేళ్లు. వేల్పుల బోనము, ఇది అమృతమునకుఁ బేరు.

గీ. వేలుపులగారు చౌదంతి వెలిగవురన
నిలను నైరావతాఖ్యలాయె; వెలిమావు
నిక్కువీనులఁజక్కి నా నెలవుకొనెను
ధరణి నుచ్చైశ్రవాఖ్యలై దనుజవైరి. 21

వేల్పులగారు, చౌదంతి, వెలిగవురు, అననివి యైరావతమునకు పేళ్లు. వెలిమావు, నిక్కువీనులజక్కి, అననివి నుచ్చైశ్రవమునకు పేళ్లు.

సీ. వెలిమ్రానువినుమ్రాను వేలుపుఁజెట్టీవి
మ్రాననంగఁ బుడుకుమ్రాను పెట్టు
పెట్టును మెచ్చులఁజెట్టనఁ గల్పకా
ఖ్యలు; పుడుకుదోడుకు వెలిమొదవును
వేలుపుగిడ్డియు వెలిగిడ్డియావుల
మొదవన నామముల్ కుదిరె కామ
ధేనువునకు; వేల్పుమానికం బీవుల
రతనంబునా జాగరతనమనఁగఁ

గీ. దలఁపుఱాయి పుడుకుగల్లు తలఁపుమిన్న
యనఁగఁ జింతామణికి నాఖ్యలౌను; పిడుగు
వాలు నాఁగ నూఱంచులవాలు ఱాతి
వాలు మగఱాతివాలన వజ్రమగును. 22

వెలిమ్రాను, వినుమ్రాను, వేలుపుఁజెట్టు, ఈవిమాను, పుడుకుఁమ్రాను, పెట్టుపెట్టు, మెచ్చులజెట్టు, అననివి కల్పవృక్షమునకుఁ బేళ్లు. పుడుకుదోడుకు

నెలిమొదవు, వేలుపుగిడ్డి, వేల్గిడ్డి, యీవులమొదవు ఇవి కామధేనువునకు పేళ్లు. వేల్పుమానికము, ఈవులరతనము, చాగరతనము, తలఁపుతాయి, పుడుసుగల్లు, తలఁపుమిన్న అననివి చింతామణికిఁ బేళ్లు. పిడుగువాలు, నూఱంచులవాలు, దాలివాలు, మగదాలివాలు అననివి వజ్రాయుధమునకు పేళ్లు.

సీ. జంటమోముల వేల్పు చౌఁగంటి కరువలి
వింధు తగరురౌతు వేఁడివేల్పు
నీఁటికానుపు గాడ్పునెచ్చెలి సెగఱేఁడు
కప్పుతెరువరియుగాలిమిత్త
యనఁగ నెట్టనివేలు పననీరుపాఁపనా
నంటగిట్టనివేలు పనఁగ నగ్గి
సతనాలుకలజేజె సవి యగ్నిదేవుని
నామధేయంబులై భూమినలరు;
గీ. వారువపుట్టగ్గి యనఁగను, నీరుచిచ్చు
నాఁగ బడబానలమునకు నామములగు;
నెరగలియనఁగఁ గారగ్గి యెరవలియనఁ
ధరణి దావానలాఖ్యలు గరుడగమన. 23

జంటమోములవేల్పు, చౌఁగంటి, కరువలివిందు, తగరురౌతు, వేఁడివేల్పు, నీటికానుపు, గాడ్పునెచ్చెలి, సెగఱేఁడు, కప్పుతెరువరి, గాలిమిత్త, ఎట్టనివేల్పు, నీరుపాఁప, అంటగిట్టనివేల్పు, అగ్గి, సతనాలుకలజేజె, సవిఅనని యగ్నిదేవుని పేళ్లు. వారువపుట్టగ్గి, నీరుచిచ్చు, అననివి బడబానలము పేర్లు. ఎరగలి కారగ్గి ఎరవలి అననివి దావానలముఁ పేర్లు.

క. కణఁ కగ్గి కిత్తి యింగల
మన నింగిలమనఁగ నిప్పు నగిని నిపుక చి
చ్చన నిప్పుకయన నిద్దర
ననహూ యివియగ్నికాఖ్యలై విలసిల్లున్. 24

కణఁకు, అగ్గి, కిత్తి ఇంగలము, ఇంగిలము, నిప్పు, అగిని, నిపుక, చిచ్చు, నిప్పుక అనునివియగ్నికిఁ బేర్లు.

ఆ.వె. మిడుఁగు నిప్పుకల దరులు మిణుఁగుఋులన
విస్ఫులింగాఖ్యలౌను గోవింద;కనలు
మెలకు మండనజ్వాలాఖ్యలలరుచిచ్చు
అయనచిచ్చుఅనానగ్నిమయము పేళ్లు. 25

మిడుఁగులు, నిప్పుకలు, మిడుఁగుఋలు, అనవిస్ఫులింగముల పేర్లు. కనలు మెలకు, మండు, అనునివిజ్వాలల పేళ్లు. చిచ్చుఅ, చిచ్చుఅ, అనునివి అగ్నిమయము పేళ్లు.

క. బుసి బుగ్గి బూది వెల్మిడి
బసుమము నీఱు నిగురనఁగఁ బదడనఁగా నీ
వసుమతిభస్మాభిఖ్యలు
భసలాలక కమలనేత్ర భవ్యచరిత్రా. 26

బుసి, బుగ్గి, బూది, వెల్మిడి, బసుమము, నీఱు, నిగురు, పదడు అనునివి భస్మమునకు పేళ్లు.

తే.గి. జమునసైదోడు పితరులసామి గుదియ
తాలుపరి జము డనప్రొద్దుచూలిఁ దక్కి

సంపుదారదుంతకాతనసంగయము ని
కాఖ్యలైయొప్పు సురపక్షయసురశిఖ. 27

జమునసైదోడు. పితరులసామి, గుదియతాల్పరి, జముడు, ప్రొద్దుచూలి, దక్కినంపుఁజేడు, దుంతకాఁగు, అననివి యముని పేళ్లు.

క. ధరకేటుత్రాడు త్రాడును
బరగె నివియెరెండు యమునిపాశంబునకుఁ;
మరియును మృత్యువునామము
హరిహయనుతచరణ మిత్తి యన నగుసుమ్మా. 28

కేటుత్రాడు, త్రాడు అనునివియమపాశము పేర్లు. మిత్తి, అనగా మృత్యువునకు పేరు.

గీ. రక్కసుండన సోఁకులరాయఁడనఁగ
మూలజేఁడన నైఋతిపొదలెఁ;గడలి
జేఁడువల్లెతాల్పరినీటిజేఁడు త్రాడు
తాల్పనఁగ వరుణాఖ్యలైతనరె శౌరి. 29

రక్కసుఁడు, సోఁకులరాయఁడు, మూలజేఁడు, అనునివి నైఋతి పేర్లు. కడలిజేఁడు, వల్లెతాల్పరి, నీటిజేఁడు, త్రాడుతాల్పు, అనునివివరుణుని పేర్లు.

సీ. ఈఁదర తెమ్మెర యీఁద కర్వలి గాలి
కరువలి పయ్యెర గాడ్పు పైర
వలపు మోపరి సుర చలినట్టు సుడిగొట్టు
వినుచూలిచలియిక్కపీవలియును

దావిమోపరి పోఁకుదయ్యంబు మబ్బుమే
పరి జింకరవుతును పయర నీటి
తాత యనంగ సదాగతికాఖ్యలై
విలసిల్లె; వడగాలి వేఁడిగాలి
గీ. యనఁగనుష్ణవాయువభిదలు జెల్లును
కమ్మగాలినాఁగ తెమ్మెర చలి
గాలినాఁగ వాడగాలి యనఁగ శీత
వాయువనకు పేళ్లు వాసుదేవ 30

ఈఁదర్, తెమ్మెర్, ఈఁద, కర్వాలి, గాలి, కరువలి, పయ్యెర్, గాడ్పు
వైర్, వలప్రమోపు, సుర్, చలినట్టు, సుడిగొట్టు, విసుచూలి, చలియిక్క, వీ
వలి, తావిమోపరి, పోఁకదయ్యము, మబ్బుమేపరి, జింకరౌతు, పయర్, నీటి
తాత, అనునివివాయుదేవునకు పేళ్లు. వడగాలి, వేఁడిగాలి, అనునివి ఉష్ణవాయువు
నకు పేళ్లు. కమ్మగాలి, తెమ్మెర్, చలిగాలి, వాడగాలి, నివి శీతవాయునకు పేళ్లు.

క. వసువసనధారి ఝంఝా
శ్వసనమున కభిఖ్యలయ్యె జగతి మెలుఁగును
న్వ్యసనాఁగెఁ దెలుఁగున నివియన
కసపు తువానన గఁనోరు గాలియనంగన్. 31

తుపర్, తుపాను, ఓరుగాలి అనునివి ఝంఝామారుతమునకు పేళ్లు.

సీసమాలిక. అస్త్రరం బడఁచిపాటూత్ర మటిముటి యు
త్తలము క్రచ్చర తమి తమకము వడి

గోరగోర తురితంబు దురము జరీలున
బిరబిర బోరన బిఱబిఱ వెస
తుఱుతు తటాలున తుట్టు తటక్కున
నెప్పరంబు తుఱీన నెప్పళంబు
వేగిరంబు జరీన వేళంబు వైళంబు
బిసబిస వైడంబు బిట్టు బిళ్లు
తీవరము బిఱాన తెప్పతెరలగ వే
దురుసు పొటుక్కున తొరర చెరచెర
సరగ పదరు బిట్టు జట్టున సరగున
క్రచ్చర గొబ్బున క్రన్న వేగ
గ్రక్కున గ్రక్కన గ్రిమ్మన గ్రద్దన
తటకున దబ్బున దారున తడు
కున బిఱీన తటాన గుబ్బన పొటుకున
చివ్వన జివ్వన చెచ్చెరయును
గీ. చయ్యన బిఱీల్న జట్టున చట్టనయును
తెప్పునయును దిగ్గునయును దిగ్గన యన
త్వరితమునకాఖ్యలై యొప్పు దనుజగోత్ర
గోత్రహంతగోత్రి ధృతగోత్రి చిత్రగాత్ర. 32

అత్తరము, అడచిపాటు, ఆతురము, అతిముఖ్[illegible], తమి,
తమకము, వడి, గొరగొర, తురితము, దురము, జరీలున, బిరబిర, [illegible]
బిఱ, వెస, తుఱుతు, తటాలున, తుట్టున, [illegible]క్కున, నెప్పరము, తుఱీన, నెప్పళ[illegible]

ము, వేగిరము, జరీన, వేగము, వైళము, బిరబిర, వైదఖు, బిట్టు, బిఱ్ఱ, తీవరము, ఓటాన, తెప్పతెఱలఁగ, వేదురుసు, పాటుకుర్కున, తొరఁ, చెఱచెఱ, సరగ, పదరు, బిట్టు, జఱ్ఱున సరగున, క్రచ్చర, గొబ్బున, క్రన్న, వేఁగ, గ్రక్కున, గ్రక్కున, గ్రమ్మన, గ్రద్దన, తటకున, దబ్బున, దారున, తడుమున, ఔ కీన, తటాన, గుబ్బున, పాటుపున, చివ్వన, జివ్వన, చెచ్చెర, చయ్యన, బిఱ్ఱలున, జిఱ్ఱున, చట్టన, తెప్పున, దిగ్గన, డగ్గన అననిత్వరితమునకు పేళ్లు.

సీ. తమకించు గొదకొను తమిఁగొను త్తలపాటు
  తివురు నువ్విళులూరు తమురుతరము
నురవడియును మఱియుత్తలపడుచు వి
  ళ్లుగొలుపునొక్క విళ్లుగొనుననను
వెలయు పనుం బుఁ గ్రిస్సునిత్వరపడుటకు
  నలములుచనములుదులుచనాఁగ
త్వరయుతకార్యలోతడపుజాఁఁముజాగు
  జాఁపుజడనన్ల బుజాపిరంబు
గీ. తడయుదామసమనఁగనుధరణిలోన
బరఁగెనాలస్యమునకు జంపారుమొనక
మసలికయనంగవాఖ్యలైమాంద్యమునకు
నలరెవాలూర యాలస్యమగుటకాఖ్య. 33

తమకించు, గొదకొను, తమిఁగొను, ఉత్తలపాటు, తివురు, ఉవ్విళులూరు, తిసురు, తఱుకు, ఉరవడి, ఉత్తలపడు, ఉవిళుగొల్పు, ఉవిళ్ళుగొను, ఉవిళ్లూరు, అనవివిత్వరపడుటకు పేళ్లు. తులుచు తులుచ అనత్వరితముతోఁ గూడినపేళ్ళు తడవు, జాలము, జాగు, జప్ప, జడను, నట్టు, జాపిరము, తడయు,

తామసము, అననివి ఆలస్యమునకు పేళ్ళు. జంపాలు, మెదుక, అననివి, మాంద్యమునకు పేళ్ళు. వాలూర అన ఆలస్యపడుటకు పేరు.

గీ. మస లలయునంటగొట్టన నుసలునట్టు
గొట్టసర వేయు నన నందగొనను నామ
నికరములరె నాలస్యించుటకును; తెలిపి
బిడువెడమనాఁగ నవకాశమడరె శౌరి. 34

మసలు, అలయు, అంటగొట్టు, నుసలు, నట్టుగొట్టు, అసరవేయు అందగొను, అన ఆలసించుటకు పేళ్లు. తెలిపి, బిడువు, ఎడమ, అన అవకాశమునకు పేళ్లు.

క. ఎడతెగనిది సత మెల్ల
ప్పుడు జోంపము నిచ్చ వాలెము నెపు డనంగా
జడి వాలాయమనంగన్
పుడమి నిరంతము పేళ్లు పుణ్యచరిత్రా. 35

ఎడతెగనిది, సతము, ఎల్లప్పుడు, జోంపము, నిచ్చ, వాలెము ఎప్పుడు, జడి, వాలాయము, అననివి నింతరమునకు పేర్లు.

సీ. ముక్కంటిచెలికాఁడు రొక్కపుదొర లచ్చి
రాయఁడు వానీఁడు కాయకంటి
పసిఁడిరాయండు మానిసిరౌతు వడచక్కి
సామి బాబారౌతు జక్కిసీఁడు
జక్కులరాయఁడు చాగకాఁడనఁగు బే
రాఖ్యలు, జక్కులు యక్షులకగు;

పక్కియొడలుఁవాఁడు పక్కిమైతాలుపు
కిన్నరాఖ్యలునయ్యెఁ; గింపురుషుని

గీ. కాఖ్యగుజ్జుపు మోము వేల్పనఁగఁజెల్లు;
జక్కినియనఁగు బేరునిసతికిపేరు;
నిధికి లిబ్బియనంజెల్లు నిజము; వేల్పు
గాణ గంధర్వునకుపేరు గానలోల. 36

ముక్కంటిచెలికాఁడు, రొక్కపుదొర, లచ్చిరాయఁడు, వాసిడు కాయకంటి, పసిఁడిరాయఁడు, మానిసిరవుతు, వడచక్కిసామి, బాబారౌతు, జక్కిసీఁడు, జక్కులరాయఁడు, చాగకాఁడు, అనగనివి కుబేరుని పేర్లు. జక్కులు, అన యక్షులకుపేరు. పక్కియొడలువాఁడు, పక్కిమెడ తాల్పు అనగాకిన్నరునిపేర్లు. గుజ్జుపుమోము వేల్పు, కింపురుషునిపేరు. జక్కిని, ఇదికుబేరునిభార్యపేరు. లిబ్బి, ఇదినిధికిపేరు. వేల్పుగాణ, అనఁగా గంధర్వునిపేరు.

క. కడదెసగాపరియనఁగా
వడచక్కటిఱేనిమిత్త పాఁపతొడవుదే
వుఁడు జడముడిజంగంబన
నడరివి యీశాన్యునాఖ్యలై మురవైరీ! 37

కడదెసఁగాపరి, వడచక్కటిఱేనిమిత్త పాఁపతొడవుదేవుఁడు జడముడిజంగము, అనగా యీశాన్యునకు పేర్లు.

క. దేవళము దద్దళముఁగు డి
కోవెల దద్దడము నగరు కోయిలయనఁగా

దేవాలయనామములౌ
పావనచారిత్ర స్వర్గవర్గిలముగిసెన్. 38

దేవళము, దద్దళము, గుడి, కోవెల, దద్దడము, నగరు, కోయిల, అనగా దేవాలయమునకు పేర్లు.

స్వర్గవర్గు ముగిసెను.

వ్యోమ వర్గ

గీ. బయలు చద లాకసము నింగి బైలు విన్ను
విను మొగులు దారి యుప్పరవీది వేల్పుఁ
దెరువు మిను మిన్ను చుక్కలతెరువు మబ్బు
దారి యుప్పరమన ననంతంబు పేళ్లు
వఱలముగిసె ధరణి వ్యోమవర్గశౌరి. 39

బయలు, చదలు, ఆకసము, నింగి, బైలు, విన్ను, విను, మొగులుదారి, ఉప్పరవీది, వేల్పుఁదెరువు, మిను, మిన్ను, చుక్కలతెరువు, మబ్బుదారి, ఉప్పరము అననివి ఆకాశమునకుఁ బేళ్లు.

వ్యోమ వర్గ ముగిసెను .

దిగ్వర్గ

గీ. కెలఁకు చక్కటి కడ దెస కెలను చెఱఁగు
వలను వలఁకు వలంకువు చెలఁగె దిశకు;
దక్కినము వలకడనాఁగ దక్షిణంబు,
తూరుపనఁ బూర్వదిశకౌను తోయజాక్ష 40

కెలఁకు, చక్కటి, కడ, దెస, కెలను, చెఱఁగు, వలను, వలఁకు, వలంకవు, అనని వి దిశకుఁ బేర్లు. దక్కినము, వలకడ, అనఁగా దక్షిణముఁ బేర్లు. తూరుపుఅనగా పూర్వదిశకుఁ బేర్లు.

ఆ.వె. పడమర వెనుకనఁబశ్చిమనామముల్;
కోన మూల రోక గొంది యనఁగఁ
బుడమికోణంబౌను;వడచక్కియనఁగ ను
త్తరముదిక్కగును దానవారి. 41

పడమర, వెనుక అనని వి పశ్చిమదిశకు పేర్లు. కోన, మూల, రోక గొంది, అనని వి కోణమునకు పేర్లు. వడచక్కి అనగా ఉత్తరదిశకు పేరు.

క. ఎగువ పయి మీఁదు నుప్పర
మగునూర్ధ్వదిశకు; నధోది గాఖ్యలు భువిలోఁ
దిగువాటు క్రిందు క్రిందల
దిగపన దిగువయనఁ జెల్లు దీనశరణ్యా. 42

ఎగువ, పయి, మీఁదు, ఉప్పరము అన ఉపరిభాగమునకు పేర్లు. దిగువాటు, క్రింద, క్రిందల, దిగసన, దిగువ, అనని వి అధోభాగము పేర్లు.

సీ. చక్కియ బగి బరి సంగడి దెస కోపు
పఱగడ మే మెయి పఱగడంబు
పక్క పక్కియ వైపు ప్రక్క వలను కెడ
చాయ కెలను క్రేవ చాయతట్టు
వంకయనఁగ నిత్య బహువచనంబున
నూరెలనంగ వసుమతినౌను
పార్శ్వభాగముపేళ్లు; వలపల కుడి వల
నసఁగ దక్షిణభాగమునకుఁబేళ్లు;
గీ. డా యెడమ పుఱ్ఱ డాకడ డాపలయన
దాపలయునంగఁ దెలుఁగునఁ దనరె వామ
భాగమునకు నభిఖ్యలై బాలనగర
నిలయ సుమనఃకిరీట మణీగణపరి
చుంబితనఖాళియుత చరణాంబుజాత. 43

చక్కియ, బగి, బరి, సంగడి, దెస, కోపు, పఱగడ, మే, మెయి పఱగడము, పక్క, పక్కియ, వైపు, ప్రక్క, వలను, కెడ, చాయ, కెలను క్రేవ, సాయ, తట్టు, వంక, బ నూరెలు, అనగా పార్శ్వభాగమునకు పేళ్లు. వలపల, కుడి, వలను, అనగా దక్షిణభాగమునకు పేర్లు. డా, ఎడమ, పుఱ్ఱ, డాకడ, డాపల, దాపల. అనఁగా వామభాగమునకు పేర్లు.

గీ. బిల్ల బింబికయన రవిబింబమునకు
నగు;గుడి గుడుసు పరిది గాలిగుడి వఱద
గుడియనగఁ బరివేషాఖ్యలడరె; మోడ
మనఁగ మందారమనఁగ మేఘావరణము. 44

బిల్ల, బింబిక, అనఁగా సూర్యాదిబింబములపేళ్లు. గుడి, గుడుసు పరిది గాలిగుడి, వలదగుడి, అనఁగా పరివేషము పేళ్లు; మోడము, మందారము, అనఁగా మేఘావరణము పేళ్ళు.

సీ. నీరుమోఁపరి మబ్బు నీరుతాల్పరి మ్రబ్బు
నాఁగ మొఁగులు నీఁటిచాగియనఁగ
నభ్రాఖ్యలౌ; నుఱుమనగర్జితాఖ్యయౌ;
మించుమెఱుపు మించు మించు మెఱము
నాఁగశంపాఖ్యలౌ; తీఁగెమెఱుంగన
శంపాలతాఖ్యయౌ; జడియనంగ
వానసోనవా వర్షంబునకుఁ బేళ్లు;
తొలుకు కురియు చినుకు తొలకరించు
గీ. వనఁ దువర తూర తుప్పరయనఁదుసార
నామములు;నిత్యబహు వచనమునవాన
కాళ్లనఁగవర్షధారల పేళ్లు బాల
నగరసౌధవిహార కంధరశరీర. 45

నీరుమోపరి, మబ్బు, నీరుతాల్పరి, మ్రబ్బు, మొఁగులు, నీటిచాగి, అనఁగా మేఘము పేళ్ళు. మించు, మెఱుపు, మించుమించు, మెఱుము, అనఁగా మెఱుపు పేళ్ళు. తీఁగమెఱుఁగు, అనఁగా శంపాలతపేరు. జడి, వాన, సోన అనఁగా వర్షము పేళ్ళు. తొలుకు, కురియు, చినుకు, తొలకరించు, తువర, తూర, తుప్పర, అనతుసారము పేళ్ళు. వానకాళ్ళు, అనఁగా వర్షధారల పేళ్ళు.

గీ. చినుకనఁగవర్షబిందువయ్యోను; రతనపు
విల్లు సింగిణి ముప్వన్నెవిల్లనంగ

వజ్రధన్వనభిఖ్యలు; వానరాయి
యనఁగవడగల్లనఁగ కరకాఖ్యలౌను. 46

చినుకు ఇది వర్షబిందువు పేరు. రణనపువిల్లు, సింగిణి, మువ్వన్నె విల్లు, అనగా ఇంద్రధనుస్సు పేళ్ళు. వానరాయి, వడగల్లు, కరకల పేళ్ళు.

సీ. కలువలవిందు చుక్కలఱేఁడు రేఱేఁడు
చందు చందురుమామ చందమామ
నెల చందురుఁడు వెన్నెలగుత్తి చలువల
ఱేఁడు పైరులయెకిమీఁడు జింక
తాల్పరి జాబిల్లి తమ్మిపగతుఁడు జా
బిలి జక్కవఁగొంగ వలివెలుఁగు
వెన్నెనిడాకన్న వేల్పులబువ్వ వె
న్నెలఱేఁడు వలిముద్ద నిసివెలుఁగు
గీ. చలివెలుఁగు కలువలఱేఁడు చలువజ్యోతి
కడలివెన్న యనంగ జక్కవలగొంగ
తపసికన్నాఁపయనఁగను దనరుచంద్రు
నాఖ్యలై తెలుఁగునఁ గలుషాబ్ధితరణి. 47

కలువలవిందు, చుక్కలఱేఁడు, రేఱేఁడు, చందు, చందురుమామ, చందమామ, నెల, చందురుఁడు, వెన్నెలగుత్తి, చలువలఱేఁడు, పైరులయెకిమీఁడు, జింకతాల్పరి, జాబిల్లి, తమ్మిపగతుఁడు, జాబిలి, జక్కవలగొంగ, వలివెలుంగు, వెన్నెనిడాకన్న, వేల్పులబువ్వ, వెన్నెలఱేఁడు, వలిముద్ద, నిసివెలుఁగు, చలివెలుఁగు. కలువలఱేఁడు, చలువజ్యోతి, కడలివెన్న, జక్కవలగొంగ, తపసికన్నాప అనునివి చంద్రునిపేళ్ళు.

గీ. అవని నెలవంక నెలకూన యనఁగ బాల
శశికభిఖ్యలు; పాలు వీసమనఁగ కళకు
వఱలె పరదు పరసు సమభాగమునకును;
మఱక నుచ్చనైల్య మరయనొకటి. 48

నెలవంక, నెలకూన అనఁగా బాలచంద్రునకుఁ బేళ్ళు పాలు వీసము అనఁగా కళకుఁ బేళ్ళు. పరద, పరసు అనఁగా సమభాగమునకుఁ బేళ్ళు. మచ్చ మఱక అన నైల్యమునకుఁ బేళ్ళు

గీ. చిన్నె యడియాల మానాలు చిన్నియ గుఱి
కతము పులు గానవాలు లక్కనము గుఱుతు
లచ్చనము డాగు మచ్చనాఁ లక్షణాఖ్య
లలరె మునిహృదయానంద హరిముకుంద 49

చిన్నె, అడియాలము, ఆనాలు, చిన్నియ, గుఱి, కతము, పులుగు, ఆనవాలు, లక్కనము, గుఱుతు, లచ్చనము, డాగు, మచ్చ ఇవి లక్షణము పేరులు.

గీ. కళుకు మిస పోసనము డాలు గచ్చు నిగ్గు
రంగు జిగితంబు మిసిమి మెఱుంగు దారు
బాజు దవురు రువాణంబు తేజనంగ
నమరగణనుతపాద శోభాఖ్యలగును. 50

కళుకు, మిస, పోసనము, డాలు, గచ్చు, నిగ్గు, రంగు, జిగి, దంబు, మిసిమి, మెఱుఁగు, దారు, బాజు, దవురు, రువాణము, తేజు, అన శోభకు పేళ్లు.

ఆ. పాసుఁగు గాజువాఱు పాసుపడు మక్కనాఁ
గాంతిహీనమునకుఁ; గౌముదికిని
వెలసె నెలవెలుంగు వెన్నెల రేయెండ
చందిరిక యనంగ జలజనాథ. 51

పాసుఁగు, గాజువాఱు, పాసుపడు, మక్క అనగా కాంతిహీనముఁ పేళ్లు. నెలవెలుఁగు, వెన్నెల, రేయెండ, చందిరిక అనగా కౌముదికి పేళ్లు.

చ. చలిమిరి సీతు ఈము వలి చల్మిరి సీతు సిరం బిగంబు నాఁ
జలువడి చల్వడిం జలువ చల్లన చల్వ యివంబునాఁ గుఱిఁ
వలిపిరినాఁగ నా నివక బల్కిననా చలినాఁగనా నభి
ఖ్యలు ధరలోన శీతమున కబ్దనిభాంగ తెలుంగుమాటలన్. 52

చలిమిరి, సీతువు, ఈము, వలి, చల్మిరి, సీతు, సిరము, ఇగము, చలువడి చల్వడి, చలువ, చల్లన, చల్వ, ఇవము, వలిపిరి, ఇవక, చలి ఇవి శీతము పేర్లు.

గీ. ఇగ మివము మంచు మను ఈము హిమము పేళ్లు;
నివతళిం పివతాళింపు నెగడ్డ శైత్య
మునకుఁ బేళ్లు; గామన గ్రహమునకుఁ బేరు;
కలిగెఁ జుక్క రిక్క యన నక్షత్రము హరి. 53

ఇగము, ఇవము, మంచు, మనుచు, ఈము, అనఁగా హిమమునకు పేళ్లు. ఇవతళింపు, ఇవతాళింపు, అన నివి శైత్యమునకు పేళ్లు. గాము అనగా గ్రహమునకుఁ బేరు. చుక్క, రిక్క అనగా నక్షత్రము పేరు.

గీ. నెగడె హరి! కెంపుగామన నేలపట్టి
యనఁగ నంగారకున కాఖ్యలయ్యె; బుధున

కాఖ్య నెలచూలి; గురునకాఖ్యలగు వేల్పు
టొజ్జ నుడుగుఱేఁడన భువినొప్పి చెలఁగె. 54

కెంపుగాము, నేలపట్టు ఇవి అంగారకుని బేళ్లు. నెలచూలి బుధునిఁ బేరు. వేల్పుటొజ్జ, నుడుగు ఱేఁడు ఇవి బృహస్పతికిఁ బేర్లు.

క. చుక్క తెలిగాము వేఁగుఁ
జుక్కయనన్ సోఁకుటొజ్జ సుకురుఁడనఁగ వాల్
జుక్కొంటికంటి వేఁగుం
జుక్కయనఁగనాఖ్యలగును శుక్రునకు హరీ. 55

చుక్క, తెలిగాము, వేగురుఁజుక్క, సోఁకుటొజ్జ, సుకురుఁడు, వాలు జుక్క, ఒంటికంటి, వేఁగుజుక్క అననివి శుక్రునకుఁ బేళ్ళు.

గీ. శనికి సని కప్పు మేనిగా మనఁగఁ గుంటి
గామనఁగఁ జాయపట్టినా నామధేయ
ములు చెలఁగె; కేతువునకభిఖ్యలగు మిత్తి
చూలు టెక్కెపుగామన నీలగాత్ర. 56

సని, కప్పుమేనిగాము, కుంటిగాము, చాయపట్టి అనఁగా శనేశ్వరునిఁ బేళ్ళు. మిత్తిచూలు, టెక్కెపుగాము అనఁగా కేతువునకుఁ బేళ్ళు.

క. వనజాక్షా! చీఁకటిగా
మనఁ దలగాము నెలతిండి యన మొండెపుగా
మన రాహువునకభిఖ్యలు
తెనుఁగునవిలసిల్లె భువిని తెల్లమిగాఁగన్. 57

చీఁకటిగాము, తలఁగాము, నెలతిండి, మొండెపుగాము అఁ
రాహువునకు పేళ్ళు.

సీసమాలిక. అలరె గుఱ్ఱపుఁదొక్క దొలుచుక్కయన నశ్వి
నికిని, బరనిచుక్క నెగడె భరణి;
కత్తెర మంగలకత్తిఁగా ఘనఁగను
కృత్తికాహ్వయలు; బండిదొక్క రోహి
ణీనామధేయంబు, నెలదొక్కయన జింక
తలచుక్క యనఁగను దనరె మృగశి
రాఖ్య; లార్ద్రాహ్వయునౌ సగడపుదొక్క;
క్షోణిని బావదెంక్లె చుక్క యనఁ బు
నర్వసునక్షత్ర నామధేయంబయి
యేపుమీరెను; తోఁడసూపుదొక్క
పొట్లపూచుక్క నాఁ బుష్యమికాఖ్యలౌ;
నిక్కంబు సప్పుదొక్క నాఁగ
నసిలేరు నాశ్లేష కాఖ్యలగు; పిదరుల
చుక్క నా జన్నపుదొక్క నాఁగ
మఘకాఖ్యలౌ; నిల నుఱికి సామికంటిచు
క్కయన పుబ్బకుఁ బేళ్లనమరు, గ్రొద్దు
చుక్క యుత్తర పేరుకెక్కెను; గైసాటి
చుక్క నా హస్తకుఁ జోద్యముగను;
ముత్తెపుసవతిన చిత్తనాఁ జిత్రాఖ్య
లగు; కరువలిదొక్క యనఁగఁ గెంపు
సవతన గనుపేళ్ళ స్వాతికినగు; చేట
దొక్క ఘుమ్మరిగారెచుక్క జోడు

పేలుపుంజుక్కనా వెలసె విశాఖకా
ఖ్యలు; తోరణపుదిక్కు చెలిమిచుక్క
యన ననూరాధకాఖ్యలు; పెద్దపేరిటి
చుక్కనాఁగను తాటి దిక్కనాఁగ
జ్యేష్ఠ కభిఖ్యలై జెల్లును; సోఁకుఁజు
క్కయు మూల నీఁటి చుక్క తొలునీఁటి
దిక్కనాఁగను పేరు కెక్కెఁ బూర్వాషాఢ;
యేచకంకటి దిక్కు తోఁచెనుత్త
రాషాఢ కాఖ్యలునగు, కటిసేల్పుచు
క్కయనఁగ తూపు దిక్కయన శ్రవణ
నెక్కె మద్దెలరూపు దిక్కు ధనిష్ఠకా
ఖ్యయు; నీటిజేని దిక్కయన శతభి
షమునకు నాఖ్యమైయమరె; నెన్మిడికాళ్ల
చుక్క పూర్వాభాద్ర కెక్కెఁగీర్తిఁ
గీ. బూనె; ముక్కంటిచుక్కనాఁ బ్రొద్దుదిక్కు
యనఁగ నుత్తరాభాద్రకాఖ్యలు చెలంగి
మెలఁగెఁ; గొనదిక్కు కడ మక్కమీనుగూపు
చుక్కయన రేవతికిఁ బేళ్లు సురనుతాంఘ్రి. 58

గుఱ్ఱపుదిక్కు, తొలుదిక్కు అనఁగా అశ్వనికి పేర్లు. భరని అనఁగా భరణికి పేరు. కత్తెర, మంగలకత్తిరూపు అనఁగా కృత్తికా నక్షత్రమునకు పేర్లు. బండిదిక్కు అన రోహిణికిఁ బేరు. నెలదిక్కు, జింకతలచుక్క అనఁగా మృ

గశీర్షా నక్షత్రము ఁబేర్లు. పగడపురిక్క అనఁగా ఆర్ద్రకు ఁబేరు. పొదరిండ్లచుక్కయన పునర్వసు ఁబేరు. తొండరూపురిక్క, పొట్లపూఁజుక్క అనఁగా పుష్యమికిఁ బేళ్ళు. సప్పపురిక్క, అసిలేరు అన ఆశ్లేషకుఁబేర్లు. పితరులచుక్క, జన్నపురిక్క అనఁగా మఘకుఁబేళ్ళు. సామికంటిచుక్క అనఁగా పుబ్బఁబేరు. ప్రొద్దుచుక్క అన ఉత్తర. కైసాటిచుక్క అనఁగా హస్తమి. ముత్తెపుసవతు, చిత్త అనఁగా చిత్తానక్షత్రముఁబేళ్ళు. కరువలిరిక్క, కెంపుసవతు అనఁగా స్వాతీనక్షత్రము. చేటరిక్క, కుమ్మరిసారెచుక్క, జోడువేల్పురిక్క అనఁగా విశాఖానక్షత్రము. తోరణపురిక్క చెలిమిచుక్క అనఁగా అనూరాధనక్షత్రము. పెద్దకంటిరిక్క, తాటిచుక్క జ్యేష్ఠానక్షత్రము. సోఁకుఁజుక్క అన మూలానక్షత్రము. నీఁటిచుక్క, తొలునీటిరిక్క అనఁగా పూర్వాషాఢకుఁబేళ్ళు. ఏచకంకటిరిక్క అన ఉత్తరాభాద్ర బేరు. కటివేల్పుచుక్క, చూపురిక్క అనఁగా శ్రవణానక్షత్రము. మద్దెలరూపురిక్క ధనిష్ఠకుపేరు. నీఁటికొనిరిక్క అనఁగా శతభిషము. ఎనిమిదికాళ్లచుక్క అనఁగాపూర్వాభాద్రకుపేరు. ముక్కంటిచుక్క, ప్రొద్దరిక్క అనఁగా ఉత్తరాభాద్రనక్షత్రము. కొనరిక్క, కడచుక్క, మీనురూపు, ఇవిరేవతీ నక్షత్రముపేళ్లు.

ఆ. అవని నభిజిదాఖ్యలమరియొప్పెను బొమ్మ
చుక్క కానరానిరిక్కయనఁగ;
తెలుఁగునం దరుంధతికిని నారంజోతి
యనఁగ కీర్తిమీఱె నంబుజాక్ష. 59

బొమ్మచుక్క, కానరానిరిక్క అనఁగా అభిజిన్నక్షత్రముపేళ్లు. ఆరంజోతి ఇది అరుంధతి పేరు.

సీ. మేకరాసియనంగ మేషరాశికిపేరు;
ఋషభరాశికినిఁ బేర్గిబ్బయనఁగ;

మిధునాహ్వాయము ప్రతిమెలఁగె సంగడిరాసి;
రాజిలె నెండ్రికరాసి కటక
మునకు; సింగపురాసి తనరె సింహాఖ్యమై;
కన్యాఖ్యలౌ కన్నె కన్నెరాసి
నాఁ; ద్రాసుగాసియనఁగ తుల; తేలురా
సియన వృశ్చికరాశి చెలఁగె; వింటి
గీ. రాసినాఁ వెలసెను ధనూరాశిపేరు;
మొసలిరాసియన మకరమునకు; కుండ
రాసి కుంభమునకు; చేఁపరాసి చేఁప
నాఁగ మీనంబునకుపేళ్లు నలిననాభ. 60

మేఁకరాసి అన మేషరాశికిపేరు. గిబ్బరాసి అన ఋషభము. సంగడిరాసి మిథునము. ఎండ్రికరాసి కర్కాటకము. సింగపురాసి సింహరాశి. కన్నె, కన్నెరాసి కన్యారాశి. త్రాసురాసి తులకుపేరు. తేలురాసి అన వృశ్చికరాశి. వింటిరాసి అనగా ధనూరాశి. మొసలిరాసి అన మకరరాశి. కుండరాసి అన కుంభరాసి. చేఁప, చేఁపరాసి అన మీనరాశి.

సీ. గాములఱేఁడు రేకంటు కాఁకవెలుంగు
పచ్చవార్వపుజోదు పగటివేల్పు
తామరచెలి ప్రొద్దు తమ్మివిం దివముల
మేపరి వినుకెంపు మింటిదారి
జమునయ్య చెయ్వులసాకిరి మినుకుల
యిక్క యిరులగొంగ యిగమునూఁడు

ఛాయమగఁడు తమ్మిసామి జక్కవఱేఁడు
కలువలదాయ వేవెలుఁగు వేఁడి
గీ. వెలుఁగు మిన్నుకలబరణియు వేఁడివేల్పు
సెగవెలుఁగు వెలుఁగులఱేఁడు జగముకన్ను
చదలుమానికమన నెండసామి యనఁగ
రవికినామంబులై యొప్పె భవవినాశ. 61

గాములఱేఁడు, రేకఁటు, కాఁకవెలుఁగు, పచ్చవాఁగ్వపుఱోద, పగటివేలుపు, తామరచెలి, ప్రొద్దు, తమ్మివిందు, ఇవములమేఁకరి, పినుకెంపు మింటిదారి, జమునయ్య చెయ్వులసాకిరి, మినుకులయిక్క, ఇరులగొంగ ఇగముసూఁడు, ఛాయమగఁడు, తమ్మిసామి, జక్కవఱేఁడు, కలువదాయ, వేవెలుఁగు, వేఁడివెలుఁగు, మిన్నుకలబరణి, వేఁడివేల్పు, సెగవెలుఁగు వెలుఁగులఱేఁడు, జగముకన్ను, చదలుమానికము, ఎండసామి అన నివి సూర్యునకు పేళ్లు.

గీ. పిచ్చుకుంటన బిచ్చుకకుంటు పిచ్చి
కుంటనంగను పిచ్చికకుంట నంగ
నమరియొప్పె ననూరునకాఖ్యలగుచు;
వెలుఁగుమినుకన కిరణ మాఖ్యలు మురారి. 62

పిచ్చుకుంటు, పిచ్చుకకుంటు, పిచ్చికుంటు, పిచ్చికకుంటు అనఁగా అనూరునకు పేళ్లు. వెలుఁగు, మినుకు అనఁగా కిరణమునకు పేళ్లు.

క. వేఁడిమి తీండ్రము వెచ్చన
వాఁడియొకెఱ వెచ్చ తీండ్ర వడ యొక్కెఱనాఁ

వేఁడి మిడి వెట్ట వెక్కయు
కూడియుతీక్ష్ణాఖ్యలయ్యె గోవిందహరీ. 63

వేడిమి, తీండ్రము, వెచ్చన, వాడి, ఒకెఱ, వెచ్చ, తీండ్ర, వడ, ఉక్క, వేఁడి, వెక్క, వెట్ట, మిడి అనఁగా తీక్ష్ణమునకు పేళ్లు.

గీ. వెలుఁగనఁగ నెండ వెలుతురు వెల్తురనఁగ
నలరె నాతపమున కాఖ్యలగుచు; కొద్ది
యెండ యీరెండ యనఁనొప్పునెలమి యలఁతి
జ్యోతమునకాఖ్యలై కందశోభితాంగ. 64

వెలుఁగు, ఎండ, వెలుతురు, వెల్తురు, అనఁగా ఆతపమునకుఁ బేళ్లు. కొద్దియెండ, ఈరెండ అనఁగా అల్పజ్యోతికిఁ బేళ్లు.

క. తళుకు పిసాళము వాఁడిమి
జెళుకు మెఱుపు తేజు మించు వేడి పగటునాఁ
పొలప మొరపు తీండ్రము తుఱుఁ
గలి విడి బిత్తరమనఁగఁ బ్రకాశాఖ్యలగుఁ. 65

తళుకు, పిసాళము, వాడిమి, జెళుకు, మెఱపు, తేజు, మించు, వేఁడి, పగటు, పొలపము, ఒరపు, తీండ్రము, తుఱుఁగలి, విడి, బిత్తరము అనఁగా ప్రకాశమునకు పేళ్లు.

సీ. తిలకించ లరుతను, తళుకొత్తు తీండ్రించు
తొలఁకాడు హావణిల్లు తొలుకు వఱలు
తులకించు నలరారు తళుకించు వెలుఁగొందు
చెలఁగు వెలయు మండు చెంగలించు

వఱగలించు కొఱలు నుఱళించు తలరు చి
త్తరములాడనఁగను తనుకుననఁగఁ
దేజరిల్లుననంగఁ దీడిరించనఁగను
తొంగలించనఁగను రంగుమీఱ
గీ. క్షితిని వెలుగుననగు బ్రకాశించుట కని
యెంచి కావ్యమ్ములను బ్రయోగించిరమరి
బాలనగరవిహార గ్రావవరధీర
కలుషసాలకుఠార దిగ్వర్గ ముగిసె. 66

తిలకించు, అలరు, తన్కు, తళుకొత్తు, తీండ్రించు, తొలుకాడు, హొవణిల్లు, తొలుకు, వఱలు, తులకించు, అలరారు, తళుకించు, వెలుగొందు, చెలఁగు, వెలయు, మండు, చెంగలించు, వఱగలించు, కొఱలు, ఉఱళించు, తలరు, చిత్తరములాడు, తనుకు, తేజరిలు, తీడిరించు, తొంగలించు ఇవి ప్రకాశించుటమునకు పేళ్లు.

దిగ్వర్గ ముగిసెను.

కాలవర్గ

ఆ.వె. ప్రొద్దు కారు పూఁట పొద్దనకాలంబు
దనరె; ప్రొద్దు పూఁట దినముపేళ్లు;
పట్టబవలనంగఁ బవలన మధ్యాహ్న
మునకు వెలసె పేళ్లు మునినుతాంఘ్రి. 67

ప్రొద్దు, కారు, పూఁట, పొద్దు అనఁగా కాలమునకుఁ పేళ్లు. ప్రొద్దు, పూఁట అనఁగా దినమునకుఁ బేళ్లు. పట్టబవలు, పగలు అనఁగా మధ్యాహ్నమునకు పేళ్లు.

క. వేఁకువనా వేఁగన వే
బోఁకయనం బ్రేపనంగ బ్రొద్దన వేఁగుం
బోఁకయనఁ వేఁగుజామన
శ్రీకర! ప్రత్యూషమునకుఁ జెల్లునభిఖ్యల్. 68

వేకువ, వేఁగు, వేఁబోఁక, ప్రేప, ప్రొద్దు, వేఁగుఁబోఁక, వేఁగుజాము, అనఁగా (ప్రత్యూష) ప్రభాతమునకు పేర్లు.

ఆ.వె. పూఁట పుంట సంజ పురఁటు నెత్తురుఁబ్రొద్దు
సందె నాఁగనొప్పె సంధ్య పేళ్లు;
క్రుంకు నింగిఁబడన క్రుంకుడనఁగ నస్త
మయమునకును బేళ్లు మదనజనక. 69

పూఁట, పుంట, సంజ, పురఁటు, నెత్తురుఁబ్రొద్దు, సందె అనఁగా సంధ్యానామములు. క్రుంకు, క్రుంకుడు, నింగిపడు అనఁగా అస్తమయమునకుఁ బేళ్లు.

గీ. ఉదయ సంజకు తొలుసంజ యొప్పెను; నెఱ
సంజ మలుసంజనాఁ బరసంధ్యపేళ్లు;
నిత్యబహువచనంబున నీరుకాళ్లు
నలరె సంధ్యాకిరణములకాఖ్య శౌరి. 70

తొలుసందె అనఁగా పూర్వసంధ్యకుపేరు. నెఱసందె, మలుసంజ అనఁగా అపరసంధ్యకుపేళ్లు. బ నీరుకాళ్లు అనఁగా అరుణపీతవర్ణమైన సంధ్యాకిరణములకు పేరు.

క. ధాత్రృపతి! రేయి రెయి రే
రాతిరి నిసి మాపనంగ రాత్రికభిఖ్యల్;
భూతలమున మునిమాపన
ఖ్యాతిఁగొనెఁ బ్రదోషనామమగుచు మురారీ. 71

రేయి, రెయి, రే, రాతిరి, నిసి, మాపు అనఁగా రాత్రికిపేళ్లు. మునిమాపు అనఁగా ప్రదోషకాలమునకుపేరు.

గీ. అగును కాఁదారిమాఁదారి యనఁగ ముచ్చు
ప్రొద్దు కాఁదారి నిసి సరిప్రొద్దన నడు
రేయినాఁగను మరి నడిరేయనంగ
నర్థరాత్రికిపేళ్లగు నమరపోష. 72

కాఁదారిమాఁదారి, ముచ్చుప్రొద్దు, కాఁదారి, నిసి, సరిప్రొద్దు, నడురేయి, నడురే అనఁగా అర్థరాత్రికిపేళ్లు.

గీ. ధాత్రి రేవగలన నహోరాత్రమునకు
నాఖ్య; నెలయన పున్నమయనఁగఁ బౌర్ణి

తెలువాఱు, తొలుకరించు, జొబ్బిల్లు, జొబ్బిలు, ఉప్పతిల్లు, చిప్పిల్లు, పొంపిపోవు, పొటము, పిచ్చిల్లు, ఆవతిల్లు, గండరించు, పొడతెంచు, తోఁచు అననివి గుణవస్తువాద్యుత్పత్తికిపేర్లు. చావు, పొలయిక అనఁగానివి మరణమునకుఁబేర్లు.

క. కొల యనఁగను దోసంబనఁ
గలుచయనఁగ కొడిమెయనఁగ కసటనఁగను గా
వలమనఁగను బాపంబున
కలరె నభిఖ్యలు మురారి యసురవిదారీ. 86

కొల, దోసము, కలుచ, కొడిమె, కసటు, కావలము అననివి పాపమునకుఁబేర్లు.

చ. కసటు నెపంబు తప్పు కొఱగామియు నేరమి యెగ్గు నేరముం
మసటును దప్పిదంబు కుసుమాలముముల్కువ ముక్కు దోసముం
మసదును కల్పయుం గొడిమె మాగుడు నా నెరసన్న నౌ గదా
యసురకుల వ్రజాటవిదవానల ద్రోహముపేళ్లు నిద్ధరణ్. 87

కసటు, నెపము, తప్పు, కొఱగామి, నేరమి, ఎగ్గు, నేరము, మసటు, తప్పిదము, కుసుమాలము, ముల్కువ, ముక్కు, దోసము, మసదు, కలుచ, కొడిమె, మాగుడు, నెరసు అనఁగానివి ద్రోహమునకుఁజేర్లు

గీ. పున్నెమన మేలనంగను పునె మనంగఁ
బున్నియంబన నాఖ్యలౌ పుణ్యమునకు;
పంతు వావిరి మేలు సోబనము లగ్గు
మంచియన శుభమునకు పేళ్లంచితముగ. 88

పున్నెము, మేలు, పునెము, పున్నియము అనఁగానివి పుణ్యమునకుఁ

పేర్లు. పంతు, వావిరి, మేలు, సోబనము, లగ్గు, మంచి అనఁగానివి శుభమునకుఁ బేర్లు.

గీ. సేగి యొప్పమి కోల్పాటు చేఁతలికము
చేటు కీడోగు డగరము చెఱపు చెఱుపు
చెట్ట దుండగ మెగ్గును జెడ్డ దగర
మన నశుభమగు; కాల వర్గమ్యె శౌరి. 89

సేగి, ఒప్పమి, కోలుపాటు, చేఁతలికము, చేటు, కీడు, ఓగు, డగరము, చెఱపు, చెఱుపు, చెట్ట, దుండగము, ఎగ్గు, చెడ్డ, దగరము అనఁగా అశుభమునకుఁ బేర్లు.

కాలవర్గము ముగిసెను.

ధీవర్గు

గీ. బుద్ది మది నెఱి కఱద నాబుద్ధిపేళ్లు;
పగ్గెయన నెఱ యనఁగను బ్రజ్ఞపేళ్లు;
గొనము గుణమునకగు; తలిటనఁగ తుంట
యనఁగ మూర్ఖత్వమునకాఖ్య లౌను శౌరి. 91

బుద్ది, మది, నెఱి, కఱద అనఁగానివి బుద్ధికిపేర్లు. పగ్గె, నెఱ అనఁగా ప్రజ్ఞకుఁ బేర్లు. గొనము అనఁగా గుణమునకుపేరు. తలిటు, తుంట అనఁగా మూర్ఖత్వమునకుపేర్లు.

గీ. కలుదు నేరుపు పోహణ మెఱవడియును
నేర్పు విన్ననువు చదురు నేరిమియును
వలను విన్నాణమనఁగను వనజనాభ
యవని ప్రౌఢిమమున కాఖ్య లౌను ధరణి. 91

కలుదు, నేరుపు, పోహణ, మెఱవడి, నేర్పు, విన్ననువు, చదురు, నేరిమి, వలను, విన్నాణము అనఁగానివి ప్రౌఢిమముఁబేర్లు.

క. కుదిరికయును కుదురన నె
మ్మదియనఁగను నెమ్మియనఁగ మదిమది యనఁగన్
బొదలెను స్వస్థము పేళ్లుగ
సదమలరాజీవనయన సదయాహృదయా. 92

కుదిరిక, కుదురు, నెమ్మది, నెమ్మి, మదిమది అనఁగా స్వస్థమునకు పేర్లు.

గీ. అరమరిక యురియా పాన లరమర పుయి
లోట మరగలి మలికిత మోటు కొంకు
సందియంబు నంజాయించు సందు ముదము
దయును బిమ్మిటి యనఁగ సంశయము పేళ్లు. 93

అరమరిక, ఉరియా, పానలు, అరమర, పుయిలోటము, (రూ॥ పుయిలోట) అరగలి, మలికితము, ఓటు, కొంకు, సందియము, అంజాయించు, సందు, ముదముద, బిమ్మిటి అననివి సంశయమనకు పేళ్ళు.

క. కాంచనచేలధర! కొదుకు
కొంచు కొసరు గగ్గు ముదుఁగు కొంజు కొతుకు కొం
చించు పుయిలోడు స్రుక్కని
మెంచిన నాంధ్రమున సంశయించుట పేర్లో. 94

కొదుకు, కొంచు, కొసరు, గగ్గు, మడుఁగు, కొంజు, కొతుకు, కొంచించు, పుయిలోడు, ప్రుచ్చు అనఁగా సంశయించుటకుఁ బేళ్లు

క. నిచ్చయము నిజము నిక్కము
నిచ్చలు ప్రెబ్బొత్తి నికము నేటు నికువముఁ
నిచ్చలమన నిశ్చయమున
కచ్చుపడఁగ నాఖ్యలయ్యె నాంధ్రమున హరీ. 95

నిచ్చయము, నిజము, నిక్కము, నిచ్చలు, ప్రెబ్బొత్తి, నికము, నేటు, నికువము, నిచ్చలము అనఁగా నిశ్చయమునకు పేర్లు.

గీ. కమ్మ తియ్య తీపి కమ్మన తీయ తీ
యన యనంగ మధురమునకుఁ బేర్లు;
తొగర కనరు తొవర యొగరను నివియెల్ల
తువరమునకుఁ బేళ్లు తోయజాక్ష. 96

కమ్మ, తియ్య, తీపి, కమ్మన, తీయ, తియ్యన అనఁగా మధురమునకు పేర్లు. తొగర, కనరు, తొవరు, ఒగరు అనఁగానివి తువరమునకుపేళ్లు.

గీ. కటువునకుఁ బేళ్లు నొజ్జన కాఱ మొజ్జ
యనఁగఁ; దిక్తమునకుఁ జేఁదు; నామ్లమునకుఁ
బులుసు పుల్లన యనఁ బేళ్లుబోలె; లవణ
మునకు నుప్పన యనఁజెల్లు మురవిదారి. 97

ఒజ్జన, కాఱము, ఒజ్జ యనఁగా కటువునకుఁబేళ్లు చేఁదు, అన తిక్తము. పులుసు, పుల్లన అనఁగా ఆమ్లము. ఉప్పన అనఁగా లవణరసము.

క. పొలపంబు కమ్మ కమ్మన
వలపుం గడి తావి నాఁగ వల్పని యనినన్

జలజాయ తేక్షణా! పరి
మళమున కాఖ్యలయి వెలయు మహిలో నెప్పుడుఁ. 98

పొలపము, కమ్మ, కమ్మన, వలపు, కడి, తావి, వల్పు అనఁగానివి పరిమళమునకుఁ బేళ్లు.

గీ. ఎఱుక యెఱుకువ తెలివి నా వఱలె జ్ఞాన
ముకభిఖ్యలునై; బైజయును మఱకువ
మబ్బు నేరమి మఱపన మహిఁ జెలంగె
వనజభవనుత యజ్ఞానమునకుఁ బేళ్లు. 99

ఎఱుక, ఎఱుకువ, తెలివి అనఁగా జ్ఞానమునకు పేళ్లు బైజ, మఱకువ మబ్బు, నేరమి, మఱపు అనఁగా అజ్ఞానమునకు పేళ్లు.

గీ. ముగితి ముక్తియనఁగఁ బేళ్లు మోక్షమునకు;
బరగె సుకృతంబునకు మేలు బాగె మనఁగ;
వెలసె దుష్కార్యమునకుఁ గ్రొవ్విదము కీడు
పని యనఁగఁ బేళ్లు భవసిశాపాళిహేళి. 100

ముగితి, ముక్తి అనఁగా మోక్షమునకుఁ బేళ్లు మేలు, బాగెము అనఁగా సుకృతము పేళ్లు. క్రొవ్విదము, కీడుపని అనఁగ దుష్కార్యమునకుఁ బేళ్లు.

ఆ. వె. వన్నె రంగు చాయ వన్నియ నాఁగ వ
ర్ణంబు పేళ్లు; కౌరనంగ కవురు
నాఁగ నొప్పె తెనుఁగునందు వర్ణాధిక్య
మునకభిఖ్యలగుచు దనుజవైరి.

వన్నె, రంగు, చాయ, వన్నియ అనఁగా వర్ణమునకు పేళ్లు. కౌరు, కవురు అనఁగా వర్ణాధిక్యమునకుఁ బేళ్లు.

క. తెల తెల్ల తెల్పు తెలి వెలి
వెలరు వెలుక వెల్లి బొల్లి వెల్ల యనంగ నా
ఖ్యలు శుభ్రమునకు తెలుఁగున
నలరె; పలుకఁ బాఱు శుభ్ర మగుటకు పేరౌ. 102

తెల, తెల్ల, తెలు, తెలి, వెలి, వెలరు, వెలుక, వెల్లి, బొల్లి, వెల్ల అనఁగా శుభ్రవర్ణమునకుఁ బేళ్ళు. పలుకబాఱు శుభ్రమగుటకుఁ బేరు.

చ. కఱి నల కందు చామనము కావిరి నల్లన చామ నీలియుం
గఱ కసిసంబు నల్ల కసుఁగందన కఱ్ఱ యనంగ నింకనుం
గఱియయనంగ కప్పనఁగ కారనఁగన్ భువి నీలవర్ణమై
వఱలెను వాసవాదిసురవందితపాదసరోరుహద్వయా.

కఱి, నల, కందు, చామనము, కావిరి, నల్లన, చామ, నీలి, కఱ, కసినము, నల్ల, కసుగందు, కఱ్ఱ, కఱియ, కప్పు, కారు అనఁగా నీలవర్ణము.

ఆ.వె. అళఁది పసిమి పచ్చ హాళఁది పసుపు పస్పు
కవిల పచ్చన యన భువిహారిద్ర
వర్ణమునకు బేళ్లు; పాటలమునకును
బరగె పయ్య పస్నె పల్ల యనఁగ. 104

అళఁది, పసిమి, పచ్చ, హాళఁది, పస్పు, పసుపు, కవిల, పచ్చన అనఁగా హారిద్రవర్ణముఁ బేళ్ళు. పయ్య, పస్నె, పల్ల అనఁగా పాటలవర్ణమునకుఁ బేళ్ళు.

ఎఱ యెఱ్ఱ కెంపు గవరన
యెఱుపును కావి తొగరు తొవ రెఱ్ఱన విడి జే

గుఱు కావి లాలు తోఁపును
వఱలెను జొత్తనఁగ రక్త వర్ణముపేళ్లై. 105

ఎఱ, ఎఱ్ఱ, కెంపు, గవరన, ఎఱుపు, కావి, తొగరు, తొవరు, ఎఱ్ఱన, విడి, శేగుఱు, కావి, లాలు, తోఁపు, జొత్తు అనఁగ రక్త వర్ణము పేళ్ళు.

గీ. ఎఱ్ఱనగు నెత్తురువాఱు నెఱుపుబాఱు
తొగరుకొను జాజువాఱును జిగురువాఱు
నెఱ్ఱవాఱు చిగుర్చన కృష్ణదేహ!
రక్తవర్ణంబగుటపేళ్లు రమణమీరె. 106

ఎఱ్ఱనగు, నెత్తురువాఱు, ఎఱుపుఁబాఱు, తొగరుకొను, జాజువాఱు జిగురువాఱు, నెఱ్ఱవాఱు, చిగురుచు అనఁగా రక్తవర్ణమగుటకుఁ పేళ్ళు.

గీ పచ్చ పచ్చన మదుపును పసిమి యనఁగ
హరితవర్ణంబు పేళ్లయి యలరె; చంద్ర
కావి చందురుకావినా శబ్దజాతి
నెగడె సింధురవర్ణాఖ్య లగుచు శౌరి. 107

పచ్చ, పచ్చన, మదుపు, పసిమి అనఁగా హరితవర్ణమునకుఁ పేళ్ళు. చంద్రకావి, చందురుకావి అనఁగా సింధురవర్ణము పేళ్ళు.

క. మాదవళంబని పల్కన
మాదావళమనఁగనొప్పె మాదళమనఁగన్
మాడావళియన బుధనుత
పాదాంబుజయుగ్మ కపిల వర్ణముపేళ్లౌ. 108

మాదవళము, మాదావళము, మాదళము,మాదావళి అనఁగా కపిల వర్ణము పేళ్ళు.

క. బొమ్మంచన రక్తిమమగు
నిమ్మహి, కత్తళియనంగ నిది నానావ
ర్ణమ్మున కాఖ్యయగు, కదం
బమ్మొ కదంబకము మిశ్ర వర్ణము పేర్లౌ. 109

బొమ్మంచు అన రక్తిమమగుటకు పేరు. కత్తళి అనఁగా నానావర్ణముపేరు. కదంబము, కదంబకము, మిశ్రవర్ణముఁ పేళ్ళు.

క. ఇల పంచవన్నియ యనఁగా
నలరె మఱియుఁ బంచవన్నె యనిబల్కినచోఁ
జెలఁగెనివి పంచవర్ణా
ఖ్యలతో ధీవర్గుముగిసె ఖగరాట్తురగా. 110

పంచవన్నియ, పంచవన్నె అనఁగా పంచవర్ణములఁ పేళ్ళు.

ధీ వ ర్గు ము గి సె ను .

వా గ్వ ర్గు

గీ. నుడి పలుకు సుద్ది ముస్కాను నొడి మునుకన
వాక్యనామంబులగు; వ్యర్థభాషణమున
కాఖ్యయగు రజ్జనంగ; రహస్యవాక్కు
కిద్ధరణి పేరుగానె కమ్మసుద్ది యనఁగ. 111

నుడి, పలుకు, సుద్ది, మునుక్కు, నొడి, మునుకు అనఁగా వాక్యమునకుపేర్లు. రజ్జ అనఁగా వ్యర్థభాషణమునకు పేరు. కమ్మసుద్ది అనఁగా రహస్యవాక్కు పేరు.

గీ. హాటకాంబర! వంకరమాట యనఁగ
వఱలె వఱగొడ్డమన బహువచనమందు
సడుగులన దోషవాక్యులకడరిపేళ్ళు
గలిగె; వాగ్వాదమునకు వాకాటనంగ. 112

వంకరమాట, వఱగొడ్డము, బ సడుగులు, అనఁగా దోషవాక్యులకు పేళ్లు. వాకాటు యనఁగా వాగ్వాదనకు పేరు.

క. ఒంటరము కరుసు పరుసన
కంటసమును కాఱు కఱకు కాఱోడ్డెంబున్
గంటునుడి కంటగించును
కంటనఁగ విరోధవాక్య గణము మురారీ. 113

ఒంటరము, కరుసు, పరుసన, కంటసము, కాఱు, కఱకు, కాఱోడ్డెము, కఁటునుడి, కంటగించు, కంటు యనఁగా విరోధవాక్యము పేళ్ళు

గీ. గండ్రలు తుటారమును గొడ్డ కాఱు బెట్టి
దంబు బేరజమును బెడిదంబు గెంట
సం బనంగను పరుషవాక్యంబుపేళ్లు;
మిడియ యన వేదవాక్యమై యడరు శౌరి. 114

గండ్రలు, తుటారము, గొడ్డ, కాఱు, బెట్టిదము, బేరజము బెడిదము, గెంటసము అనఁగా పరుషవాక్యము పేళ్ళు. మిడియ యనఁగా వేదవాక్యము పేరు.

గీ. కలిగె నొఱగొడ్డెమన మనోఘాతవాక్య
మునకుపేరు: గయ్యాళంబు ననఁ గయాళి

మనఁగ నివి తిరస్కారోక్తి తనరె; నామ
మునకుఁ బేరనఁ జెల్లును మునివిలోల. 115

ఒఱగొడ్డెము అనఁగా (మనోఘాతవాక్యము)మనసునొప్పించెడుమాట. గయ్యాళము, గయాళము అనఁగా తిరస్కారోక్తికిపేర్లు. పేరు అనఁగా నామమునకుసంజ్ఞ.

ఆ. వె. కఱుకన కరుసన కాఱొడ్డెమనఁగను
కాఱనంగ నీఱతాఱ లనఁగ
పరుసన యనఁగను పరుస నఁగను కఠో
రోక్తి కాఖ్య లొప్పు నురగశయన. 116

కఱుకు, కరుసు, కాఱొడ్డెము, కాఱు, ని బ ఈఱతాఱలు, పరుసన, పరుసు అనఁగా కఠోరోక్తికిఁ బేళ్ళు.

గీ. మోసమన మఱపనఁగను మోస యనవి
తాకనఁగ పరాకన ప్రమాదంబుపేళ్లు;
దనరె మొఱకడమన గొఱతన మనంగ
నలరె దుష్టత్వమున కాఖ్య లంబుజాక్ష. 117

మోసము, మఱపు, మోస, వితాకు పరాకు, అనఁగా ప్రమాదముఁ బేళ్ళు. మొఱకడము, గొఱతనము అనఁగా దుష్టత్వమునకుఁ బేళ్ళు.

క. పొరపడు నా నేమఱుచన
పొరపాటన నేమఱనఁగ పొలమారన నే
మరుపాటన నేమరిలన
నురగశయానా ప్రమాద మొందుట కాఖ్యల్. 118

పొరపడు, ఏమఱుచు, పొరపాటు ,ఏమఱు, పొలమారు , ఏమరుపాటు, ఏమరిల్లు అనఁగా ప్రమాదపడుటకుఁ బేళ్ళు.

గీ. తగువు పెనకువ యన వివాదంబుపేళ్లు
స్థిరము; శపియించుటకు పేళ్లు తిట్టన శపి
యించనఁగ జెల్లె; వాకట్టు మించియొప్పె
ధరణి వాగ్బంధనమునకు దానవారి. 119

తగువు, పెనఁకువ అనఁగా వివాదముఁ బేళ్ళు. తిట్టు అన, సపియించు అనఁగా శపియించుటకుఁ బేర్లు. వాకట్టుఅనఁగా వాగ్బంధనమునకుఁ బేరు.

గీ. చెడగరము వాఁడి ప్రామిడి చెదుగు చెండి
బెరసు బెట్టిదమనఁనొప్పె పేళ్లు క్రూర
మునకు; రచనకభిఖ్యలుఁ దనరె భువిని
పన్నుగడ పన్నకంబును పన్నికయన. 120

చెడగరము, వాఁడి, ప్రాఁమిడి, చెదుఁగు, చెండి, బెరసు, బెట్టి దము అనఁగా క్రూరమునకుఁ బేళ్ళు. పన్నుగడ, పన్నకము, పన్నిక అనఁగా రచనకుఁ బేళ్ళు.

గీ. కుమ్ము సుద్దియనంగను కొమరుమిగిలి
దనరె సంకేతవృత్తాంతమునకుపేరు;
ధరణి నుడికారమన చమత్కారవాక్య
మునకు పేరొప్పె మునికుల వనజమిత్ర. 121

కుమ్ము, సుద్ది సంకేతవృత్తాంతమునకు బేరు. నుడికారము అనఁగా చమత్కారవాక్యమునకు బేరు.

క. తొలిచదువులు ప్రామిన్కులు
తొలుఁబల్కులు ప్రాఁజదువులు తొల్చదువులు ప్రాఁ

బలుకులు పెనుమినుకులు మిను
కులు ప్రాఁగబ్బము తొలుమినుకులు వేదాఖ్యల్. 122

తొలిచదువులు, ప్రామిన్కులు, తొలుఁబల్కులు, ప్రాఁజదువులు, తొల్చదువులు, ప్రాఁబల్కులు, పెనుమిన్కులు, మినుకులు, ప్రాఁగబ్బము, తొలుమిన్కులు అనఁగా వేదములకుఁబేళ్ళు.

గీ. కైత కబ్బము కయితము కయిత యనఁగ
పొసఁగె కవిత కభిఖ్యలు; పొత్తము వహి
యనఁగ పుస్తకనామంబు లౌను; కబ్బ
మనఁగ కావ్యంబునకుపేరు దనరె శౌరి. 123

కైత, కబ్బము, కయితము, కయిత అనఁగా కవిత్వమునకుఁబేళ్ళు. పొత్తము, వహి అనఁగా పుస్తకముఁబేళ్ళు. కబ్బముఅనగా కావ్యమునకుఁబేరు.

గీ. అసమనంగను పొగడితయనఁ బొగడ్త
యనఁగ కీరితినాఁగను యశముపేళ్లు;
సడి యనెడు నుడి యనియెడు శబ్దమున క
కీర్తి పేళ్లంబుధరరుచిపూర్తి మూర్తి. 124

అసము, పొగడిత, పొగడ్త, కీరితి అనఁగా కీర్తికిఁబేళ్ళు. సడి, నుడి అనఁగా అపకీర్తికిఁబేళ్ళు.

గీ. నీతమును తనవ ముదల నీతకంబు
నేమమును కట్టడ యనంగ నిర్ణయంబు
బొంచెపేళ్లు వకాణంబు పోలుపొందు
సుద్దియనఁగ వృత్తాంతాఖ్య లుద్దిగొనెను. 125

నీతము, తనవ, ముదల, నీతకము నేమము అనఁగ నిర్ణయము పేళ్ళు. వకాణము, పోలుపొందు, సుద్ది అనఁగా వృత్తాంతముపేళ్ళు.

సీ. అంగ మం గొప్పిద మంచు మైవడి కైపు
కైవడి కట్టడ కరణి కోపు
తమ కెసకం బోజ యమరిక పాటుమై
పగిది తెఱఁగు పఱి పదురు తీరు
మొగి జోక తోయంబు తొగ పొల్పు మైలాగు
పంతం బనువు రేవ పఱుసు చెన్ను
మాడికి గనునిక మాడ్కి వైనము మెయి
వెరవు సంగడి వీఁక వితము వెంట
గీ. నెరవు చందము బల్విడి నెఱి వగ వహి
పోఁడిమి బలువిడి వరుస పొలము రూపు
సంచు విన్ననువు వడుగు సౌరు సూటి
నాఁగ విధమున కాఖ్యలు నాగశయన. 126

అంగము, అఁగు, ఒప్పిదము, అంచు, మైవడి, కైపు, కైవడి, కట్టడ, కరణి, కోపు, తమకు, ఎసకము, ఓజ, అమరిక, మై, పాటు, పగిది, తెఱఁగు, పఱి, పదురు, తీరు, మొగి, జోక, తోయము, తొగ, పొల్పు, మే, లాగు, పంతము, అనువు, రేవ, పరుసు, చెన్ను, మాడికి, గమసిక, మాడ్కి, వైనము, మెయి, వెరవు, సంగడి, వీఁక, వితము, వెంట, నెరవు, చందము, బల్విడి, నెఱి, వగ, వహి, పోఁడిమి, బలువిడి, వరుస, పొలము, రూపు, సంచు, విన్ననువు, వడుగు, సౌరు, సూటి అనవిధముపేళ్లు.

ఆ.వె. స్రావి సరవి సోఁది వావిరి పదకఁబు
పరువడి లలిమేర వరుస యనఁగఁ
బరగె క్రమముపేళ్లు; పొరి యొగి దారనాఁ
గ్రమముగా ననుటకు గలిగెపేళ్లు. 127

సాగ్రివి, సరవి, సొరిది, వావిరి, పదకము, పరువడి, ఉలి, మేర, వరుస అనఁగా క్రమమునకుపేళ్లు. పొరి, ఒగి, దార అనఁగా క్రమముగా అనుటకుఁపేళ్లు.

క. వెర వన నిమ్మన వలనన
సరియన నొడికంబనఁగ పొసగన నొనరునాఁ
నెరవన ప్రావయనంగ పొ
నరునన తిన్నయన యుక్తనామములు హరీ. 128

వెరవు, ఇమ్ము, వలను, సరి, ఒడికము, పొసఁగు, ఒనరు, నెరవు ప్రావ, పొనరు, తిన్న యుక్తమునకుఁబేళ్ళు.

గీ. యుక్తమగుటకుఁ బేళ్లగు నొదవు పోలు
సరిపడు తగుననంగ నిర్ధరణి ; యనుపు
ననుచు కట్టడసేయు నంచనఁగఁ బేళ్లు
నార్యవినుత ! యాజ్ఞాపించు మనుట కగుకు. 129

ఒదవు, పోలు, సరిపడు, తగు అనఁగా యుక్తమనుటకుపేళ్ళు. అనుపు, అనుచు, కట్టడసేయు, అంచు అనఁగా ఆజ్ఞాపించు మనుటకుపేళ్ళు.

క. ఆనయన దురాయి యనఁగ
నానతియన ముదలయు సెలవన నోజయనం
గా నిమితమన దురాయన
నొ నుత్తరువనఁగ నాజ్ఞ కగునామంబుల్. 130

ఆన, దురాయి, ఆనతి, ముదలయు, సెలవు, ఓజ, నిమితము, దురా, ఉత్తరువు అనఁగా ఆజ్ఞకుపేళ్ళు.

క. మొదలన నెత్తనగోలన
పొదలెను ప్రారంభమునకు ; మొదలుపెటుడనగ

మొదలుకొనన తొడఁగనఁ దె
ల్పెద ప్రారంభించుటకును పేళ్లగును హరీ. 131

మొదలు, ఎత్తనగోలు అనఁగా ప్రారంభమునకు పేళ్ళు. మొదలు పెట్టు, మొదలుకొను, తొడఁగు అనఁగా ప్రారంభించుటకుఁ బేళ్ళు.

గీ. మొదలుకొను నన తొట్టనాఁ మొదలగునన
ప్రముఖమున కాఖ్యలగును ; మోచు మొదలుకొని
కొలె తొడఁగి కోలె యన మునినిలయయాది
కొని యనుట కాఖ్యలై కీర్తిఁగానిమె భువిని. 132

మొదలుకొని, తొట్టు, మొదలగు అనఁగా ప్రముఖమునకుఁ బేళ్ళు. మోచు, మొదలుకొని, కొలె, తొడఁగి, కోలె అనఁగా ఆదికొని యనుటకు బేళ్ళు.

గీ. కడ చివర యంచు తుదయును కడపలయన
నంత్యమున ; కంత పిమ్మట యంతట పద
పడి వెనుక పదంపడి తరువాత వెండి
పిదపనా ననంతరమున కొదవె పేళ్లు. 133

కడ, చివర, అంచు, తుద, (రూ)తుది, కడపల అనఁగా అంత్యమునకుఁ బేళ్ళు. అంత, పిమ్మట, అంతట, పదపడి, పదంపడి, వెనుక, తరువాత, వెండి, పిదప అనునివి అనంతరమునకుఁ బేళ్ళు.

క. మునుపన తొంటియనఁగ తొలి
యనఁగను తొలు తొల్లి తొల్త యన మున్ననఁగన్
వెనుకటు నన తొలుత యనన్
దనుజాంతక పూర్వమునకు దనరెను పేళ్లై. 134

మునుపు, తొఁటి, తొలి, తొలు, తొల్లి, తొల్త, మున్ను, వెనుకటి, తొలుత అనఁగా పూర్వమునకుఁ బేళ్లు.

సీ. పాఱిపాఱి సారె వేమరు పలుమరు పలు
మారు పల్మారు వేమారును పలు
మాఱు పల్మాఱు వేమా ఱన యము పలు
మఱు తోడితోడియు వేమరు పలుమరు
మఱిమఱి చీటికిమాటికి పల్మఱు
సారెకందంద నాఁ బేరుమీఱె
నామ్రేడితమునకు నాఖ్యలై తెనుఁగున ;
వినుకలి విన్కలి విన్కి వినికి
గీ. యనఁగ నాకర్ణనమునకు నాఖ్యలయ్యె ;
ఆలకించు నాలకించన నాఖ్యలయ్యెఁ
బరగె నిల నాకర్ణించు పదమునకును
మదరిపువిహార శ్రీవధూహృదయచోర. 135

పాఱిపాఱి, సారె, వేమరు, పలుమరు, పలుమారు, పల్మారు, వేమారు, పలుమాఱు, పల్మాఱు, వేమాఱు, అనయము, పలుమఱు, తోడితోడి, వేమరు, పలుమరు, మఱిమఱి, చీటికిమాటికి, పల్మఱు, సారెకు, అందంద అనఁగా ఆమ్రేడితమునకు బేళ్లు. వినుకలి, విన్కలి, విన్కి, వినికి అనఁగా ఆకర్ణనముఁ బేళ్లు. ఆలకించు, ఆలించు అనఁగా ఆకర్ణించుటకుఁ బేళ్లు.

గీ. ఆమతించుసన జీరునన పిలుచన
పేర్మి నివి యాహ్వానించు పేళ్లు; మంత
నమన గుంజిలిపెట్టన మఱియు దాఁప
ఱిక మనంగ రహస్యంబునకును బేళ్ళు. 136

ఆమంత్రించు, చీరు, పిలుచు,(గ్రా)పిల్చు అనఁగా ఆహ్వానించుటఁ బేళ్లు. మంతనము, గుంజిలిపెట్టు, దాఁపరికము అనఁగా రహస్యమునకుఁ బేళ్ళు.

ఆ.వె. నుడుఁగు నుడువు నొడుగు నొడువు వక్కాణించు
వక్కణించు పలుకు వాకొను వివ
రించు చెప్పు నుగ్గడించు వ్రాకుచ్చున
నికరమగా వచించుటకును పేళ్లు. 137

నుడుగు, నుడువు, నొడుగు, నొడువు, వక్కాణించు, వక్కణించు, పలుకు, వాకొను, వివరించు, చెప్పు, ఉగ్గడించు, వ్రాకుచ్చు అనఁగా వచించుటకుఁ బేళ్ళు.

గీ. తెలియుననఁ బసఁగు నాఁగను దెల్విడియన
విశదమగుటకు నాఖ్యలై వెలసె; తలఁచు
ననఁగ ధ్యానించుటకుఁ బేరు; ధ్యానమునకు
దలఁపనఁగఁ బేరు చెల్లును జలజనాభ. 138

తెలియు, పసఁగు, తెల్విడి అనఁగా విశదమగుటకుఁ బేళ్లు. తలఁచు అనఁగా ధ్యానమునకుఁ బేరు.

గీ. పొగడిక పొగడ్త కైవారము పొగడితయు
గణుతి యనఁగను స్తుతికి భిఖ్యలు; పొగడ్త
పొగడు నగ్గించు కొండాడనఁగ స్తుతించు
టకు నభిఖ్యలు మణిమయమకుటభూష. 139

పొగడిక, పొగడ్త, కైవారము, పొగడిత, గణుతి అనఁగా స్తుతికి బేళ్ళు. పొగడ్త, పొగడు, అగ్గించు, కొండాడు అనఁగా స్తుతించుటకుఁ బేళ్లు.

క. వేఁడుకొనన కొసరనఁగా
వేఁడికొనన వేఁడనంగ విలసిల్లె నిలన్

బోఁడిమిఁ బ్రార్థించుటకే
వాడ్కా నామగణమగుచు పాలితదేవా. 140

వేఁడుకొను, కొసరు, వేఁడికొను, వేఁడు అనఁగా ప్రార్థించుటకుఁ బేళ్లు.

గీ. వదరు వాపో వడ రఱచు వాకొనఁగ
ఘోషణాఖ్యలు; కుయి కుయ్యి కూయి మొఱ్ఱ
వాచఱు మొఱ యనంగను వన్నెకెక్కె
వెలసె నార్త్తధ్వనికి బేళ్ళు వేదవేద్య. 141

వదరు, వాపోవు, అడరు, అఱచు అనఁగా ఘోషణమునకుఁ బేళ్లు. కుయి, కుయిన, కుయ్యి, మొఱ్ఱ, వాచఱు, మొఱ అనఁగా ఆర్త్తధ్వనికిఁ బేళ్లు.

గీ. గువ్వఁ గుత్తిక పడన డగ్గుత్తికయని
యనఁగ తీఁగెయెలుంగనియనఁగ
నీ రెలుంగనంగను ఘోరకలుషవితాన
భంగ తెలుఁగున గద్గదస్వరముపేళ్ళు. 142

గువ్వ, గుత్తిక, డగ్గుత్తిక, తీఁగయెలుఁగుఁ, ఈఱెలుఁగు ఇవి గద్గదస్వరము బేళ్లు.

చ. సడి యగ డాడికోలును దిసంతును సెగ్గము ఱట్టురట్టునా
ఱడి తెగ డాట యాడికయు ఱవ్వయు పల్కును తిట్టువాటునీ
సడమును ప్రబ్బునుం గొడిమె సంహాతి నింద కభిఖ్యలయ్యెని
ప్పుడమిని పేరుగాంచె స్ఫుటపుష్కరలోచన పాపమోచనా

సడి, అగడు, ఆడికోలు, దిసంతు, సెగ్గము, ఱట్టు, ఆఱడి, తెగడు, ఆట, ఆడిక, ఱవ్వ, పల్కు, తిట్టువాటు, ఈసడము, ప్రబ్బు, కొడిమె ఇవి నిందకుఁ బేళ్లు.

గీ. తెగడునాఁ బ్రబ్బనఁగ దూఱనఁగ నొదరని
యన కరాళించునాఁగ నెగ్గాడనంగ
నెగ్గులాడన పోనాడు నింక గోస
డచు ననఁగను అవ్వాడన డంబుమీఱ
యొప్పనిందించుటకుపేళ్ళు నురగశాయి. 144

తెగడు, ప్రబ్బు, దూఱు, ఒదరు, కరాళించు, ఎగ్గాడు, ఎగ్గులాడు పోనాడు, గోసడచు, అవ్వాడు అనఁగా నిందించుటఁ బేళ్లు.

క. నిక్కువము నికము నిజమును
నిక్కము సత్తును నిబద్ది నిబ్బద్దియనఁగా
గ్రక్కన సత్యముపేళ్లై
నిక్కె భువిని దనుజజైత్ర నీరదగాత్రా. 145

నిక్కువము, నికము, నిజము, నిక్కము, సత్తు, నిబద్ది, నిబ్బద్ది అనఁగా సత్యమునకుఁ బేళ్లు.

చ. రవణెయు లేదుబంతి బురుడా మూసి బద్దుర కాఱు కల్లయుం
దవళిహుళక్కియుఁ బిజాగు దబ్బఱ సున్నయుబొల్లుజల్లియుఁ
రవడి యబద్ధముం హుళికి డబ్బఱనాఁగ నసత్యనామముల్
భవసముదాయవార్ధితరి పాదబిసప్రసవా రమాధవా. 146

రవణి, లేదుబంతి, బురుడా, మూసి, బద్దుర, కాఱు, కల్ల, తవళి, హుళక్కి, బిజాగు, దబ్బఱ, సున్న, బొల్లు, జల్లి, తవడి, అబద్ధము, హుళికి దబ్బఱ అనఁగా అసత్యమునకుఁ బేళ్లు.

క. తలఁపనఁగ నాంధ్రపదమున
నలరె నభిప్రాయమునకు నాఖ్యలగుమ; మా
టలబంతి దొంతిచేఁక
కలిగిన వాగ్వర్గుముగిసె కంధిశయానా. 147

తలఁపు అనఁగా అభిప్రాయమునకుఁ బేరగును.

వాగ్వర్గు ముగిసెను.

శబ్దాదివర్గ

గీ. అలికిడి రవాళి మొరయిక యలుకువ రొద
మ్రోఁత సద్దు రొదాళంబు మొరపము మెడి
దంబు నా దుర వళియనఁ దనరె పేళ్ళు
ధ్వనికి కల్మషదూర కంధరశరీర. 148

అలికిడి, రవాళి, మొరయిక, అలుకువ, రొద, మ్రోఁత, సద్దు, రొదాళము, మొరపము, మెడిదము, రవళి, నాదు అనఁగా ధ్వనికిఁ బేళ్లు.

క. ఉలియును జడియును క్రందును
నులివు తివుట గిలకరించు నొఱలు మొరయు క్రం
దిలు మ్రోయు మ్రోగునన
నలరెధ్వనించుటకుపేళ్లు హాటకచేలా. 149

ఉలియు, జడియు, క్రందు, మొరయు, ఉలివు, తివుట, గిలకరించు ఒఱలు, మ్రోఁగు, క్రందిల్లు, మ్రోయు అనఁగా ధ్వనించుటఁ బేర్లు.

మాఖ్యలుజెలంగె; నమవస యన నమాస
యన నమావాశ్యకాఖ్యలై యలరశౌరి. 72

రేవగలు అనఁగా అహోరాత్రమునకుపేరు. నెల, పున్నమ అనఁగా పూర్ణిమపేళ్లు. అమవస, అమాస అనఁగా అమావాశ్యకుపేళ్లు.

క. తెలిపక్కము తొలుపక్కం
బలరారెను శుక్లపక్ష మగుచుఁ దెలుఁగునఁ
ములుపక్కము కటిపక్కము
వెలసె బహుళపక్షమునకుఁ బేళ్లగుచు హరీ. 74

తెలిపక్కము, తొలుపక్కము అనఁగా శుక్లపక్షమునకుపేళ్లు. ములుపక్కము, కటిపక్కము అనఁగా బహుళపక్షమునకు పేర్లు.

గీ. యామమునకాఖ్య జామననౌను; మాస
మునకు నెలయననౌ; ఋతువునఁకుఁ గందు
వయననగు నామధేయంబు వాసవాది
బుధనికరపాల మునిలోల మదనహేల. 75

జాము అనఁగా యామముపేరు. నెల అనఁగా మాసమునకు పేరు. కందువ అనఁగా ఋతువునకు పేరు.

క. ననకారన పూఁదరి యా
మని యన విరిహాద ననంగ మండు నెలయనం
దనరె వసంతాభిఖ్యలు
మనసిజశతశతవిలాస మణినిభహాసా. 76

ననకారు, పూఁదరి, ఆమని, విరిహాదను, మండునెల అనఁగా వసంతఋతువునకు పేర్లు.

పంచపాదిగీ. వెట్ట వేసఁగి వేసవి వెట్టకార
నంగ గ్రీష్మాఖ్యలౌను; వానతఱి కారు
తొల్కరి తొలుకారనఁగను దొలకరియనఁ
జిత్తఱియన నీరామని చెలఁగియొప్పె
వర్షఋత్వాఖ్యలై భువి వాసుదేవ. 77

వెట్ట, వేసఁగి, వేసవి, వెట్టకారు అనఁగా గ్రీష్మఋతువుపేర్లు. వానతఱి, కారు, తొల్కరి, తొలుకారి, తొలకరి, చిత్తఱి, నీరామని అనఁగా వర్షఋతువుపేర్లు.

గీ. ధరణి వెన్నెలకారన శరదృతువున
కాఖ్య; హేమంతమునకు జేరౌను మంచు
కారు; శిశిరంబునకుఁ జలికారు పేరు
వఱలె; నేఁడాది యేఁడన వత్సరంబు. 78

వెన్నెలకారు అనఁగా శరదృతువుపేరు. మంచుకారు అనఁగా హేమంతఋతువుపేరు. చలికారు అనఁగా శిశిఋతువుపేరు. ఏఁడాది, ఏఁడు సంవత్సరమునకుపేర్లు.

గీ. వెలసె తుదిరేయి పెనువెల్లి ప్రళయమునకు;
క్షేమమునకొప్పె నెమ్మినా సేమమనఁగ;
బుత్తియన సుకమనఁగను భోగమునకు
నాఖ్యలలరెను శ్రీమానసాబ్జభృంగ. 79

తుదిరేయి, పెనువెల్లి అనునివి ప్రళయరాత్రమునకుఁ బేర్లు. నెమ్మి, సేమము అనగా క్షేమముపేర్లు బుత్తి, సుకము యివిభోగమునకుఁ బేర్లు.

క. తరవాయి హదను తతి తల
తరుణ మదను సామి ప్రొద్దు తఱి తోయమనన్
బరగె సమయమునకాఖ్యలు
సురమునిచిత్తాపహార సురగిరిధీరా. 80

తరవాయి, హదను, తతి, తల, తరుణము, అదను, సామి, ప్రొద్దు, తఱి, తోయము అననివి సమయమునకుఁ పేర్లు.

గీ. బుత్తి సొం పిమ్ము పోఁడిమి బులియ బులుపు
సో ముసులు హాయి సుకమును సోము సుగమ
నంగ సుఖమునకాఖ్య లుప్పొంగె; బులియు
ననఁగ సొగియించునా సుఖించాఖ్యలగును. 81

బుత్తి, సొంపు, ఇమ్ము, పోఁడిమి, బులియ, బులుపు, సోము, ఉసులు, హాయి, సుకము, సోము, సుగము అనఁగా సుఖమునకు పేర్లు. బులియు, సొగియించు అనఁగా సుఖించుటకు పేర్లు.

ఆ. వె. నెపము కతము కోపు నేవము వైనంబు
నెవమనంగ వెలసె భువిని దెనుఁగు
నందుఁ గారణమున కాఖ్యలై కల్హార
మిత్రమిత్రనేత్ర చిత్రగాత్రి. 82

నెపము, కతము, కోపు, నేవము, వైనము, నెవము అనఁగానివి కారణమునకు పేర్లు.

క. మది యిచ్చ గుండె తలఁ పెడ
యెద డెందం బుల్లమనఁగ నెడ్డ యనఁగ నె

మ్మది గుండియనా డెందమె
డఁద యన హృదయాఖ్యలగుచు డంబువహించెన్. 83

మది, ఇచ్చ, గుండె, తలఁపు, ఎడ, ఎద, డెందము, ఉల్లము, ఎడ్డ, నెమ్మది, గుండియ, డెందము, ఎడఁద అనఁగా హృదయమునకుఁ బేర్లు.

క. పుట్టన బామన మేనన
పుట్టుకయన పుట్టువనఁగ పుట్టుగనంగన్
దిట్టరి హారి జననాఖ్యలు
నెట్టనఁగొనికీర్తిమించి నెలకొనెభువిఁగోన్. 84

పుట్టు, బాము, మేను, పుట్టుక, పుట్టువు, పుట్టుగు జననమునకుఁ బేర్లు.

సీ. తెలువాఋ ననఁగను తొలుకరించుననంగ
జొబ్బిల్లనంగనుజొబ్బిలనఁగ
నుప్పతిల్లనఁగను జిప్పిల్లనంగను
బొంపిరివోవనఁ బొటమనంగ
నలరె పిచ్చిల్లన నామతిల్లన గండ
రించనంగను బొడతెంచెనాఁగ
వసుధఁదోఁచన నివి వాస్తవాద్యుత్పత్తి
యాహ్వాయంబులు నయ్యెనాంధ్రమునను

ఆ. భువినినొప్పె జావు పొలయిక యనఁగను
మరణమున కభిఖ్య లరసిచూడ
కమలసదృశనేత్ర కంధరనిభగాత్ర
దనుజరాజజైత్ర ధర్మమిత్ర. 85

గీ. కేఁక బొంగయు నాఱుపు కేఁకరింత
యనఁగ కాకుస్వరధ్వని కౌను పేళ్లు;
క్రోల్చు నెలగించు కూఁపెట్టు కుఱ్ఱు కెరలు
నార్చునన ధ్వనిపెట్టుట కాఖ్యలౌను. 150

కేఁకఁ రూ. కూక, బొంగ, అఱుపు, కేఁకరింత అనఁగా కాకుస్వరధ్వనికిఁ బేర్లు. క్రోలుచు, ఎలిగించు, కూఁపెట్టు, కుఱ్ఱు, కెరలు, ఆర్చు అనఁగా ధ్వనిపెట్టుటకుఁ బేర్లు.

గీ. పాట గీతంబునకు పేరు; స్వరము సారము
సొంపఁగెను; కిలార్చు అంకెయు బొబ్బరింత
యనగ వెలసెను సింహనాదాఖ్యలగుచు;
వనజభవపాల! శబ్దాదివర్గముగిసె. 151

పాట అనఁగా సంగీతమునకుఁ బేరు. సారము అనఁగా స్వరమునకుఁ బేరు. కిలార్చు, అంకె, బొబ్బరింత అనఁగా సింహనాదమునకుఁ బేళ్లు

శబ్దాదివర్గముగిసెను.

నాట్యవర్గ

ఆ.వె. పాటకాఁడు గాణ బయకాఁడు సీకారి
గాణుఁ డనఁగ పేళ్లు గాయకునకు;
గాణకత్తె పాటకత్తె గాణియనంగ
గాయకికగు పేళ్లు కమలనాభ. 152

పాటకాఁడు, గాణ, బయకాఁడు, సీకారి అనఁగా గాయకునకుఁ బేళ్లు. గాణకత్తె, పాటకత్తె, గాణి అనఁగా స్త్రీకిఁ బేళ్ళు.

గీ. గొండ్లి యన నాట నాఁగను గొండిలియన
నట్టువ యనంగ పచరణనాఁగ చిందు
నాఁగ మలపుగొమనని యనంగ కేళి
కయున నాట్యమునకుపేళ్లు కమలనాభ. 153

గొండ్లి, ఆట, గొండిలి, నట్టువ, పచరణ, చిందు, మలపుగొను కేళిక ఇవి నాట్యమునకుఁ బేళ్ళు.

గీ. ఆడు తెడవాడు పింపిసలాడు చిందు
ద్రొక్కు నట్టాడు చిందులుద్రొక్కు ననఁగ
మఱియు తుంపెసలాడన మహిని వెలసె
నర్తనముసేయుటకు పేళ్లు నలిననాభ. 154

ఆడు, తడవాడు, పింపిసలాడు, చిందులుద్రొక్కు, తుంపెసలాడు ఇవి నర్తించుటకుఁ బేళ్ళు.

క. క్రోవియు వాసెయు పిల్లనఁ
గ్రోవి మయిలక్రోవి తూఁతకొమ్మును పిల్లం
గ్రోవియు పిల్లంగ్రోల్ నా
మావళి భువి మురళికౌను హాటకచేలా. 156

క్రోవి, వాసె, పిల్లనఁగ్రోవి, మైలక్రోవి, తూఁతకొమ్ము, పిల్లంగ్రోవి, పిల్లంగ్రోలు అనఁగా మురళీవాద్యమునకుఁ బేర్లు.

క. వీణెయనఁగ దండియయన
వీణియయన వీనెయనఁగ వీనియయనఁగా
వీణకు పేళ్లౌ; నొకవన
వీణాదండంబు పెరు విహగతురంగా. 156

వీణె, ఓణియ, దండియ, వీనియ, వీణ అనఁగా వీణకుఁ బేర్లు. ఒళవు అనఁగా వీణాదండమునకుఁ బేరు.

గి. కరివెన వీణెకాయనాఁ గకుభమునకు
మొనసె బేర్లు; తంత్రీభేదమునకుఁ బేర్లు
తంబుఱా తంబుఱ యనఁగఁ దనరె, సరము
తంతి సరికట్టు సారె నాఁదంత్రిపేళ్లు. 157

కరివె, వీనెకాయ అనఁగా కకుభమునకుఁ బేర్లు. తంబుఱా, తంబుఱ అనఁగా తంత్రీభేదము. సరము, తంతి, సరికట్టు, సారె అనఁగా తంత్రికి బేర్లు.

గి. తుడుము నరగజము దముకు గిడియ డోలు
నాఁగనొప్పెను తమ్మటనామపంక్తి;
రవణి డంకా డవిణ డక్క ఢువిని ఢక్క
కాఖ్యలౌ మదదనుజారి యఘవిదారి. 158

తుడుము, నరగజము, దముకు, గిడియ, డోలు అనఁగా తమ్మటముఁ బేర్లు. రవణి, డంకా, డవిణ, డక్క అనఁగా ఢక్కకుఁ బేర్లు.

గీ. నాగసరమన్న సన్నాయినాఁగ సింగి
నాదమనఁగను తెనుఁగుననామపంక్తి
యలరె మురళివిశేషంబునలఘు దురిత
దూర దనుసుతవారసంహార శూర. 159

నాగసరము, సన్నాయి, సింగినాదము అనఁగా మురళివిశేషమునకు బేర్లు.

గీ. ఉడుకు యావజము కవడె యురుమ కాళె
కనకతప్పెట గుమ్మెట కాళియ కయి

ముడి యుడుక్క గుమ్మెతయు కైముడియుచెంగు
కరిదియు గడవ టీటును నరగయనఁగ
నమరెవాద్యభేదంబుల కాఖ్యఁగుము. 160

ఉడుక, ఆవజము, కవడె, ఉరుమ, కాళె, కనకతప్పెట, గుమ్మెట, కాళియ, కయిముడి, ఉడుక్క, గుమ్మెత, కైముడి, చెంగు, కరిది, కడవ టీటు, నరగి అనఁగా వాద్యవిశేషములపేర్లు.

గీ. సంతసం బరుసము రహిసంబరంబు
సంభ్రమ మెల ర్పెలరుపు సంతోసంబు
వెంట మెలమి సంతోసంబు వేడుకయరు
సంబు కొంటాటమును హరుసంబుసొంపు
నెమ్మియన సంతోషముపేరు లిమ్మహిహరి. 161

సంతసము, అరుసము, రహి, సంబరము, సంభ్రమము, అలరు, ఎలర్పు, ఎలరుపు, సంతోసము, వెటము, ఎలమి, సంతోసము, వేడుక, అరుసము కొండాటము, హరుసము, సొంపు, నెమ్మి అనఁగా సంతోసమునకుఁబేర్లు.

క. తలిరు చెలర్చును కేరును
చెలఁగు తలిర్చెలరుచు హరుసించు తలిర్చుక్
వెలసెను సంతోషించుట
కిల నాఖ్యలగుచు మురారి కృతకవివాక్ 162

తలిరు, చెలర్చు, కేరు, చెలఁగు, తలిర్చు, ఎలరుచు, హరుసించు, తలిరుచు, వెలను అనఁగా సంతోషించుట పేర్లు.

సీసమాలిక.

అసలారు అం... ...లిం చేసార
నన గు ...రు చగ్గలికయు

కడలు నెక్కు నెసఁగును కడుకొను క్రేళ్లుబ్బు
కదు రసలారును కడలుకొనును
మూరిఁబోవు నెలర్చు మూరు నడరువాలు
కొదరు కెడలు వ్రాలు కొప్పరించు
తనరారు జడిఁగొను తనరు తనర్చును
తొంగలించు తలిర్చు తుఱఁగలించు
తనరుచు తలికుచు దైవారు దుద్దెక్కు
నిక్కు పం బెసలారు నిబ్బరించు
పరిడవించు ననుచు బలకొను పమ్మును
ప్రబలు మిటారించు ప్రబ్బుతేయు
ముడివడు మేటిల్లు మురియంబడును మెండు
కొను నివ్వటిలు క్రిందుకొను తొలంకు
గుబ్బతిలును గండుకొనును పొంపిరివోవు
పొంగారు పొనకాడు చెంగలించు
గీ. నుట్టిపడును పొటకరించు నొడ్డగిల్లు
మించి యాగుబ్బుకొను మమ్మరించు పెంపు
మీఱు సందడించనఁగను మేఘశోభి
తాంగ! యతిశయించుట కాఖ్యలయ్యెధరణి. 163

అసలారు, అంపిల్లు, అగ్గలించు, ఏపారు, గుబ్బతిల్లు, ఎలరుచు, అగ్గలిక, కడలు, ఎక్కు, ఎసఁగు, కడుకొను, క్రేళ్లుబ్బు, కదురు, ఎసలారు, కడలుకొను, మూరిఁబోవు, ఎలర్చు, మూరు, అడరు, వాలు, కొదరు, కెరలు, వ్రాలు, కొప్పరించు, తనరారు, జడిఁగొను, తనరు, తనర్చు, తొంగలించు, త

లిరు, మఱుఁగలించు, తనరుచు, తలిరుచు, దైవాఱు, దుద్దుస్కు, నిక్కు, పంఱు, ఎసలారు, నిబ్బరించు, పరిడవించు, ననుచు, బలకొను, పమ్మ, ప్రబలు, మిటారించు, ప్రబ్బు, ఓయు, ముడివడు, మేటిల్లు, మురియబడు, మెండుకొను నివ్వటిల్లు, క్రందుకొను, తొలఁకు, గుబ్బతిల్లు, గడ్డుకొను, పొంకోవోవు, పొంగారు, పొనకాడు, చెంగలించు, ఉట్టిపడు, పొటకరించు, ఒడ్డగిల్లు, అగుబ్బుకొను, మమ్మరించు, పెంపుమీఱు, సందడించు అనఁగా అతిశయించుట పేళ్లు.

సీ. కడిమి యెడ్రెఱ యేచు కడ్మి ననుపు పిక్క—
టిల్లు పెల్చన పెల్చు పెల్లుపేర్మి
పెలుచన తనరుపు పెలుచ మిటారంబు
బెట్టు పంచారంబు పెంపు నెలరు
వఱలు సందడి మెండు పరిడవం బెసకంబు
పేరిమి మెఱవడి పెల్లిదంబు
నిబ్బరం బాగుబ్బు నుబ్బరం బనఁగను
దనరారె నతిశయమునకుఁ బేళ్లు;
గీ. నంగవించు నంకించు నుప్పొంగును మొన
కట్టు వీఁగు కేరును కిలకొట్టును వసి
గొనును కొలాఁకును ననఁగను దనరె నుల్ల
సిల్లుటకుఁ బేళ్లు హాఁహాయ సేవితపద. 164

కడిమి, ఎడ్రెఱ, ఏచు, కడ్మి, ననుపు, పక్కటిల్లు, పెల్చన, పెల్చు, పెల్లు, పేర్మి, పెలుచన, తనరుపు, పెలుచ, మిటారము, బెట్టు, పంచారము, పెంపు, ఎలరు, వఱలు, సందడి, మెండు, పరిడవము, ఎసకము, పేరిమి, మెఱవడి, పెల్లిదము, నిబ్బరము, అగుబ్బు, ఉబ్బరము ఇవి అతిశయమునకు పేళ్లు. అంగవించు, అలకించు, ఉప్పొంగు, మొనకట్టు, వీఁగు, కేరు, కిలకొట్టు, వసిగొను, కొలాఁకును అనఁగా ఉల్లసిల్లుట పేళ్లు.

గీ. అచ్చలం బారడము వీఁక యంగద లలి
యోజ యొడికారమును జోక యుబ్బకంబు
నగ్గలిక మొనకట్టు కొమ్మనఁగ భువిని
వెలసె నుత్సాహమునకు నాఖ్యలు మురారి. 165

అచ్చలము, అరడము, వీఁక, అంగద, లలి, ఓజ, ఒడికారము, జోడు, ఉబ్బకము, అగ్గలిక, మొనకట్టు, కొమ్ము అనఁగా ఉత్సాహమునకు పేళ్లు

క. నగవనఁగ నవ్వన నగు న
నఁగ హాసము పేళ్లు; చిన్ని నగవనఁగను చి
ర్నగ వనఁగ ముసిముసినగ వ
నఁగ చిఱునగవనఁగ స్మితమునకు పేళ్లొప్పున్. 166

నగవు, నవ్వు, నగు అన హాసము పేళ్లు. చిన్నినగవు చిర్నగవు, ముసిముసినగవు, చిఱునగవు అనఁగా స్మితము పేళ్లు.

క. ఎగతాళి గేలితిస్త్రరి
నగుబాటు పిసాళి క్రేణి నవ్వును మేలం
బగు మఱియుఁ దచ్చనయున
నగు పరిహాసంబుపేళ్లు హరిహయరక్షా. 167

ఎగతాళి, గేలి, తిస్త్రరి, నగుబాటు, పిసాళి, క్రేణి నవ్వు, మేలము, తచ్చన అనఁగా పరిహాసముఁ బేళ్లు.

గీ. క్రేణిసేయు సంయాటించు గేలిగొట్టు
గుంజ నుసుఁగుడనంగను కుముదమిత్ర
సూర్యలోచన పరిహరించుటకుపేళ్లు
నాంధ్రభాషనువిలసిల్లె నవనియందు. 168

క్రేళిసేయు, సంయాటించు, గేలిగొట్టు, గుంజనునుఁగుడు అనఁగా పరిహసించుటకు పేళ్లు.

క. తమి యనఁగ కుతూహలమున కమరెఁ దమిఁగొ
ను నన తివురన తిలకించు నన కుతూహా
లపడుటకు నొప్పు; తీక్ష్ణంబు నపుడెయయ్యె
బెట్ట యొక్కటి పేళ్లచే బిసరుహాక్ష. 169

తమి అనఁగా కుతూహలముపేరు. తమిఁగొను, తివురు, తిలకించు అనఁగా కుతూహలపడుటపేళ్లు. బెట్ట, ఒక్కటి అనఁగా తీక్ష్ణమునకు పేళ్లు.

క. అక్కటికముఁగ నిబ్బరికం
బక్కటికయుఁ గనికరమన నగు దయ కాఖ్యల్;
నిక్కముఁ దెలిపెద సైరిం
చౌక్కటి క్షమించుననుట నొప్పుమురారీ. 170

అక్కటికము, నిబ్బరికము, అక్కటిక, కనికరము అనఁగ దయకు పేళ్లు. సైరించు అనఁగా క్షమియించుటకు పేరు.

క. ఓరిమి యోపిక తాళిక
యోరుపు నోపోర్పు తాల్మి యోర్పును మఱియున్
సైరణ యన క్షమ కాఖ్యలు
ఘోరదితికుమారజాల కుంజరసింహా. 171

ఓరిమి, ఓపిక, తాళిక, ఓరుపు, ఓపోర్పు, తాలిమి, ఓర్పు, సైరణ అనఁగ క్షమకు పేళ్లు.

క. తనుకట్టుం దనము ని యని
తను, తాంతాళంబనుచు ననఁగవీరననా

గ నసూయ కాఖ్యలగుచుం
దనరె రమాహృదయవికచ తామరసాళీ. 172

కసుకుట్టుఁ దపము, కాంతారము, ఈరస అనఁగ అసూయపేళ్ళు.

సీ. అద టసం బెగ ఫుదు టుదురు గరువమును
గబ్బియు గబ్బును గబ్బితనము
డంబును మఁర్వును డబడబ టెక్కువ
టెక్కును కచ్చును తెక్కు తెగటు
త్రుక్కును నిక్కును త్రుళ్లును నెగపును
బింకంబు పొగరును బిలుకు వీఁక
మురువు హుంకారంబు మురిమిడి ముతికంబు
జెట్టు మిటారంబు జెట్టిదంబు

గీ. వీఁకనఁగ గర్వమునకు నభిఖ్యలొప్పు
వీఁకనఁగ మిటారించన వీఁగుననఁగ
విక్కుననఁగ పొంగారన నిక్కుననఁగ
పొంగళించన త్రుళ్లన పొసఁగె నాంధ్ర
మునను గర్వించు పేళ్లగు మునివిలోల. 173

అదటు, అసము, ఎగపు, ఉదుటు, గరువము, గబ్బి, గబ్బిదనము, డంబు, మురువ్వు, డబడబ, టెక్కువ, టెక్కు, కచ్చు, తెక్కు, తెగటు, త్రుక్కు, నిక్కు, త్రుళ్ళు, నెగపు, బింకము, పొగరు, బిలుకు, వీఁక, మురువు, హుంకారము, మురి, మిడి, ముతికము, జెట్టు, మిటారము, జెట్టిదము, వీఁకుఅనఁగా గర్వమునకుఁ పేళ్ళు. వీఁకు, మిటారించు, పొంగారు, నిక్కు, పొంగళించు, త్రుళ్ళు అనఁగా గర్వించుటకుఁ పేళ్ళు.

తే. గీ. వెలసె నీటనఁగను మురిపెంబనంగ
నుర్వరఁ జెలంగె శృంగారగర్వమునకుఁ
బేళ్లు; కన రిత మెక్కును వేడుకయును
బాళి యితవన నిష్టమౌ పాశనాశ. 174

నీటు, మురిపెము శృంగారగర్వమునకుఁ బేళ్ళు. కనరు, ఇతము ఏక్కు, వేడుక, బాళి, ఇతవు అనఁగా ఇష్టమునకు పేళ్ళు.

తే. గీ. ఓటుపాటన నెడరన నోటమి యన
బాదుదల నాఁగ నోటన భంగమునకు
మొక్కచెడు బన్నపడు నోటుపోవనంగ
భంగపడుట కభిఖ్యలౌ సంకజాక్ష. 175

ఓటుపాటు, ఎడరు, ఓటమి, బాదుదల, ఓటు అనఁగా భంగమునకుఁ బేళ్ళు. మొక్కచెడు, బన్నపడు, ఓటపోవు అనఁగ భంగపడుట బేళ్ళు.

గీ. ఓటుసేయు నోటమిసేయు మాటలవని
భంగపఱచుటకగు తలవంపు కేర
డంబు కాకును లొచ్చును డంబుమీఱి
యగు తిరస్కారమున కాఖ్య లంబుజాక్ష. 176

ఓటుసేయు, ఓటమిసేయు అనఁగా భంగపఱుచుటకుఁ బేళ్ళు. తలవంపు కేరడము, కాకు, లొచ్చు ఇవి తిరస్కారమునకుఁ బేళ్ళు.

గీ. తెగడనంగ రాకొట్టన తెవడన మురఁ
ళించనఁగ కేరనఁగ తుటారించనంగ
గోడగించనఁగను నామకోటి కీర్తి
మించియలరారెను దిరస్కరించుటకును. 177

తెగడు, రాకొట్టు, తెవడు మురళించు, కేరు, తుటారించు, గోడగించు, ఇవి తిరస్కరించుటకుఁ బేర్లు.

గీ. బిడెము బిడియంబు సిగ్గు సిబ్బితియు నాన
యీల యన వ్రీడ కాఖ్యలయ్యెను; తివురన
వలచు నా వేఁడు ననఁగను వఱలె తెనుఁగు
నం దపేక్షించుటకు పేర్లు నలిననాభ 178

బిడెము, బిడియము, సిగ్గు, సిబ్బితి, నాన, ఈల అన లజ్జకుఁ బేర్లు. తివురు, వలచు, వేఁడు అనఁగ అపేక్షించు పేర్లు.

క. తఱితీపు కచ్చు నేఁకట
యుఱిమిలి యుడియూస యాస యర్మిలి తమిహా
ళి రహియు మచ్చిక నర్మిలి
నఱిమిలి మచ్చిగ యపేక్ష నామములు హరీ. 179

తఱితీపు, కచ్చు, ఏఁకట, ఉఱిమిలి, ఉడియూస, ఆస, అర్మిలి, తమి హాళి, రహి, మచ్చిక, నర్మిలి, నఱిమిలి, మచ్చిగ అనఁగ అపేక్షకుఁ బేర్లు.

గీ. ఆస యాసక్తి చనవిచ్చ యర్మిలియును
తలఁపు కోర్క తివుటయు వలపు కోర్కి
కొసరు నాఁగను జెలువొందె దెనుఁగునను వాం
ఛాఖ్యలగుచును దనుజారాతివక్త్ర! 180

ఆస, ఆసక్తి, చనవు, ఇచ్చ, అర్మిలి, తలఁపు, కోర్క, తివుట, కొసరు, కోర్కి, వలపు అనఁగా వాంఛకు పేర్లు

గీ. వెఱఁగు నివ్వెఱ నివ్వెర వెఱఁగు నౌడు
కొట్టు నివ్వెఱఁగు నవుడుకొట్టు తేఁకు

వమిణకరమును వెఱవెఱపాటు ఱిచ్చ
యుతటకాయన నిశ్చేష్టకొప్పపేళ్లు. 181

వెరఁగు, నివ్వెఱ, నివ్వెఱ వెఱఁగు, నాదుకొట్టు, నివ్వెఱఁగు, నవ్వుడు కొట్టు, తేఁకువ, మిణకరము, వెఱవెఱపాటు, ఱిచ్చ, తటకా అన నిశ్చేష్టకుఁ బేళ్ళు.

గీ. మఱపు సొగయిక సొలపు సుమ్మోళము మయి
మఱపు నుబ్బరపోవు నివ్వెఱ విఠాకు
బెగ్గలంబును సొగయు నివ్వెరయు సొగపు
బిమ్మిటి యనంగ పరవశం బిమ్మహినగు. 182

మఱపు, సొగయిక, సొలపు, సుమ్మోళము, మైమఱపు, ఉబ్బరపోవు, నివ్వెఱ విఠాకు బెగ్గలము, సొగయు, నివ్వెర, సొగపు, బిమ్మిటి అనఁగ పరవశముఁ బేళ్ళు.

గీ. సొగయు పుతపుతపోవును చొక్కను మఱి
బెగ్గలముపడు వెరగొను బెగ్గిలు నన
పారవశ్యంబునకుఁ బేళ్లు బరగె; ఱిచ్చ
బడు విఠాకన నిశ్చేష్ట పడుటపేళ్ళు. 183

సొగయు, పుతపుతపోవు, చొక్కు, బెగ్గలముపడు, ఎరగొను, బెగ్గిలు అనఁగా పారవశ్యముఁ బేళ్ళు. ఱిచ్చపడు, విఠాకు అన నిశ్చేష్ట పడుటకుఁ బేళ్ళు.

గీ. కవుదు కువ్వాడమును పెద్ప కొదు కీటుకు
పొచ్చెము కువాళమును నట తచ్చన యుకి

వంబును కువాడమును చిట్టకంబు వైసి
కియు బవంతబవఁగఁ బేళ్ళు కపటమునకు 184

కవుదు, ఖవ్వాడము, వెద్దు, కాదు, కిటుకు, పొచ్చెము, కూవా
శము, నటు, కచ్చన, ఉరవము, కువాడము, చిట్టకము, వైసికము, బవం
తము అనఁగా కపటము పేర్లు.

జంకియయును వంచాడింపు జంకెన బెద
రింపు జంకెనయనఁగ విహ్వాలింపు పేళ్లు;
జంకు బెగ్గిలు గ్రక్కుతిల్ జళ్కు బెదరు
ననఁగ విహ్వాలమున కాఖ్యలౌను శౌరి 185

జంకియ, పంచాడింపు, జంకెన, బెదరింపు, జంకె అన విహ్వా
లింపుఁబేర్లు. జంకు, బెగ్గిలు, గ్రక్కుతిల్లు, జళుకు బెదరు అనఁగా విహ్వా
లించుఁబేర్లు.

గీ. అలమటయుఁ గలవరము చింతాఖ్యలయ్యె;
వరయికయు వగ యాదట యరయుట తల
పోత తుందుడుక నగను పొసఁగె భువి వి
చారమున కాఖ్యలై జలజాతనాభ. 186

కలవరము, అలమట అనఁగా చింత పేర్లు. అరయిక వగ, ఆదట
అరయుట, తలపోత, తుందుడుకు అనఁగా విచారమునకు పేర్లు.

గీ. తలరు స్రుక్కును బెగ్గిల్లు నల్లమటించు
నలమ రనఁగ చింతించుట కాఖ్యలయ్యె
వెలసె తడుము నాలోచించు పేరుఁబొంది
మించె; పాటించు నా విచారించుటకగు. 187

తలరు, స్రుక్కు, శెగ్గిల్లు, అల్లమటించు, అలమరు అనఁగ చింతించుటకు పేళ్లు. తుదముట్టలేక ఆలోచించుటకు పేరు. [illegible] అనఁగా విచారించుటకు పేరు.

గీ. అదయునన తలపోతయుననఁగ నేక
తంబనఁగ వగయన మంతనంబనంగఁ
దనరె నాలోచనకు; నెగ్గతంబు మంత
నంబు కందువ యేకాంత నామమిలను. 188

అదయు, తలపోత, ఏకతము, వగ, మంతనము అనఁగా ఆలోచనకు పేళ్లు. ఎగ్గతము, మంతనము, కందువ అనఁగా ఏకాంతమునకుఁ బేళ్లు

గీ. చెమట చెమ్మట చెమరనఁ జెల్లు ఘర్మ
మునకభిఖ్యలు; చెమ్మరించనఁ జెమర్చు
ననఁగఁ జెమరించు ననియన నావిరిల్లు
ననఁగఁ జెల్లు ఘర్మోత్పత్తి కాఖ్యలగుచు. 189

చెమట, చెమ్మట, చెమరు అనఁగా ఘర్మమునకుఁ బేళ్లు. చెమ్మరించు, చెమర్చు, చెమరించు, ఆవిరిల్లు అనఁగా ఘర్మోత్పత్తిఁ బేళ్లు.

గీ. గగురు గగ్గురు పులకించు గగురువొడుచు
గరు పులకరించు గరుపాటు గన్గురు గరు
పాటు నిడువెంట్రుకయు బహువచనమందుఁ
బులకలనఁ బులకాంకురాఖ్యలు మురారి. 190

గగురు, గగ్గురు, పులకించు, గగురువొడుచు, గరు, పులకరించు, గరుపాటు, గన్గురు, గరుపాటు, నిడువెంట్రుక, బ॥ పులకలు అనఁగా పులకాంకురముల పేళ్లు

క. ఓజ యోటమి కనుకని యోట కోఁచ
జంకు బెగ్గల మెద భీతు జలదరంబు
బెగడు బెగ్గడు తలఁకును బెగ్గలికము
నదలు వెఱ వెఱపన భయాఖ్యలు హరి. 191

ఓజ, ఓటమి, కనుకని, ఓట, కోఁచ, జంకు, బెగ్గలము, ఎద, భీతు, జలదరము, బెగడు, బెగ్గడు, తలఁకును, బెగ్గలికము, అదలు, వెఱ, వెఱపు, ఇవి భయమునకు పేళ్ళు.

ఆ.వె. బెగడు పిచ్చలించు బెగ్గిల్లు బెగ్గడు
వెఱచు నదలును వెఱచఱచు తలఁకు
పుల్లగిల్లు స్రుక్కుఁ జెల్లెఁ బల్కులు
భయపడుటకు పేళ్లు భవ్యచరిత. 192

బెగడు, పిచ్చలించు, బెగ్గిల్లు, బెగ్గడు, వెఱచు, అదలు, వెఱచఱచు, తలఁకు, పుల్లగిల్లు, స్రుక్కు ఇవి భయపడుటకుఁ బేళ్ళు.

క. పేదపడు పంద పేదర్మి పేదఱిమియు
పిఱికి యనఁబేళ్ళుదనరెను భీరువునకుఁ;
బరగె విప్వచ్చమనఁగ భీభత్సమునకు
సకలమునిజనాభయపాణి చక్రపాణి 193

పేదపడు, పంద, పేదర్మి, పేదఱిమి, పిఱికి అనఁగా భీరువునకు పేళ్ళు. విప్వచ్చము అనఁగా భీభత్సమునకుఁ బేరు.

క. గలతరించును పెల్కుఱు పెలుకుఱనఁగ
వెలసె భయవికారాఖ్యలై; బెడిదము చల

జంపు గోరగింతయు నాఁగ జలరుహానయ
నా! భయంకరమునకును నామపంక్తి. 194

గలతరించు, పెల్కుటు, పెలుకుటు అనఁగా భయవికారమునకుఁ బేళ్ళు. జెడిదము, చలజంపు, గోరగింత అనఁగా భయంకరమునకు పేరు.

గీ. అరులు మాలిమి యర్మిలి యర్లనంగ
వెలసె వాత్సల్యనామముల్; చలపకార
మనఁగ పటికిరింతయు చలమనఁగఁ బేళ్ళు
దనరె మాత్సర్యమునకు మదనవిలాస. 195

అరులు, మాలిమి, అర్మిలి, అర్లు అనఁగ వాత్సల్యమునకుఁ బేళ్లు. చలపకారము, పటికిరింత, చలము అనఁగ మాత్సర్యమునకుఁ బేళ్ళు.

సీ. అరితి ప్రేముడి బాళి యర్మిలి యాదట
మచ్చిక గాదిలి మక్కువయును
గారాము తీయము గారాబమును నెమ్మి
నెమ్మిక తియ్యము నెనరు పెరిమ
యుచ్చకమును గూర్మి ముచ్చట గారవం
బును లలి కూరిమియు నరి మిలియు
పేరిమి యనఁగను బళ్లౌను ప్రేమకు;
రమణనా రాణనా రవణయనఁగఁ
గీ. దనరె ప్రియమునకాఖ్యలై; చనువనంగ
కాయువన చిగురొత్తన కాయ్వు నాఁగ
నను వనఁగ ననురాగంబునకును పేళ్ళు
జలరుహాయతనయన భుజంగశయన.

అఱితి, ప్రేముడి, ఝాళి, అర్మిలి, అదట, మచ్చిక, గాదిలి మక్కువ, గారాము, తీయము, గారాబము, నెమ్మి, నెమ్మిక, తియ్యము, నెనరు, పెరిమ, ఇచ్చకము, కూర్మి, మోచ్చట, గారవము, లలి, కూరిమి, అరిమిలి, పేరిమి అనఁగా ప్రేమకు పేళ్ళు. రమణ, రాణ, రవణ అనఁగా ప్రియమునకు పేళ్ళు. చనువు, కాయువు, చిగురొత్తు, కాయ్వు, ననుపు అనఁగా అనురాగమునకు పేళ్లు.

సీ. అచ్చలం బంగద యుక్కసు తుకతుక
కినుక యీసును కాఁక కినుపుకసరు
కలుచ యీసరమును గాతాళమును గిన్క
పెలుచన యీసర పెలుచ యరుసు
చిఱ్ఱ యఱఁగొనును జిఱ్ఱు చిరాగును
గనలు రోసంబును కసియుఁ జలము
బైడాలమును నిత్యబహువచనంబున
గలిగె సంకాపాంకములును మఱియు

గీ. సంకపాంకంబులని యన సల రౌద్ర
మునకు పేళ్లుక్కసును చలమువిడి మచ్చ
రంబు వేరమి మచ్చరికంబు వేర
మనఁగ ద్వేషంబునకు నభిఖ్యలు మురారి. 197

అచ్చలము, అంగద, అక్కసు, తుకతుక, కినుక, ఈసు, కాఁక, కినుపు, కసరు, కలుచ, ఈసరము, కాతాళము, కిన్క, పెలుచన, ఈరస, పెలుచ, అరుసు, చిఱ్ఱ, అఱఁగొను, చిఱ్ఱు, చిరాగు కనలు, రోసము, కసి, చలము, బైడాలము, బ॥ అంకాపాంకములు, అంకపాంకములు అనఁగా రౌద్రమునకుఁ బేళ్లు. ఉక్కసు, చలము, విడి, మచ్చరము, వేరమి, మచ్చరికము, వేరము అనఁగా ద్వేషమునకుఁ బేళ్ళు.

గీ. అలుగు కనలును గాసిల్లు నలుపు కసరు
కినియు రొప్పు కనారిలు కింకిరిపడు
పదరు కిన్వడు తిపురును పనుకు ననఁగ
నొప్పు కోపించుటకుపేళ్ళు నురగశయన. 198

అలుగు, కనలు, గాసిల్లు, అలుపు, కసరు, కినియు, రొప్పు కనారిలు, కింకిరిపడు, పదరు, కిన్వడు, తిపురు, పనుకు అనఁగా కోపించుటకుపేళ్ళు

గీ. రంజిలుట కగు రాగించు రాగిలనఁగ;
నిద్ర కగు కూర్కు నిద్దుర నిదుర కూరు
కనఁగ నొప్పెను; జృంభణమునకు నావు
లింతయననామమగును పాలితమునీశ. 199

రాగించు, రాగిల్లు అనఁగా రంజిల్లుటకుపేళ్ళు. కూర్కు, నిద్దుర నిదుర, కూరుకు అనఁగా నిదురకుఁబేళ్ళు. ఆవులింత అనఁగా జృంభణమునకు పేరు.

క. తూఁగనఁగ కునికిపాటన
తూఁగిపడన తందరయన తూఁగుపడు ననం
గాఁ గలిగె భువి తెలుంగున
నాగశయానా! ప్రమీల నామములగుచున్ 200

తూఁగు, కునికిపాటు, తూఁగిపడు, తందర, తూఁగుపడు అనఁగా ప్రమీలకు పేళ్ళు.

గీ. ఉపవడంబును మెలకువ యుప్పవడము
మేలుకాంచును మేల్కొలు మేలుకోలు

మేలుకొనునన విలసిల్లె మేషుశోభి
తాంగ యవబోధమునకు నామాళియగుచు. 201

ఉపవడము, మెలకువ, ఉప్పవడము, మేలుకాంచు, మేలొక్కలు, మేలుకోలు, మేలుకొను అనఁగా అవబోధమునకుఁ బేళ్ళు.

గీ. రింబ యున్మాదమును కైపు రిమ్మ కయిపు
వెఱ్ఱి వేదురు తిక్క నా విఱ్ఱవీగె
ధరణి యున్మాదమునకు; తబ్బిబ్బు తెఱపు
మఱపునా విపర్యయ నామమాలిక హారి. 202

రింబ, ఉన్మాదము, కైపు, రిమ్మ, కయిపు వెఱ్ఱి, వేదురు, తిక్క ఇవి ఉన్మాదమునకు పేళ్లు. తబ్బిబ్బు, తెఱపు, మఱపు ఇవ్వి విపర్యయము పేళ్ళు.

గీ మంపు లాహిరి సోలంబు మత్తు మయిద
మదురువును లాహిరీ కైపు మైదు కైవు
మైకము మఱి మత్తా యు నున్మాదగుణము
మంపిలన మత్తుగొనునా మదింపుపేళ్ళు. 203

మంపు, లాహిరి, సోలము, మత్తు, మయిద, మదురవు, లాహిరీ కైపు, మైదు, కైవు, మైకము, మత్తా ఇవిఉన్మాదగుణమునకుఁ బేర్లు. మంపిల్లు, మత్తుగొను అన మదింపుపేర్లు.

గీ. మ్రాలుదెంచును మ్రాఁగును మ్రాలన విప
శత్వమున వ్రాలుటకుఁ బేళ్ళు; శ్వాస కావి
యగును; నిశ్వసించుటకు రోజనఁగఁజెల్లె;
నూర్పు నూరుపు నుచ్ఛ్వాస కొప్పెపేళ్ళు 204

క్రమాలుదెంచు, క్రమగు, క్రమాలు అనఁగా వివశత్వమున్నవాలుట పేర్లు
ఆవి అన శ్వాసమునకు పేరు. రోజు అనఁగా నిశ్వసించుటకు పేరు. ఊరుపు,
ఊర్పు అన ఉచ్ఛ్వాసము పేరు.

పంచపాది గీ. రోజు నిట్టూరుపును వగరుచు వగర్చు
నాఁగ నొప్పును నిశ్వాస నామపంక్తి;
యూఁబడిలు సాకతము సేయు నూఁబ దూఁబ
డించు నోదార్చు నూరార్చు నంచుబల్క
నుపశమించుట కాఖ్యలై యొప్పె శౌరి. 205

రోజు, నిట్టూరుపు, వగరుచు, వగర్చు అనఁగ నిశ్వాసమునకు
పేర్లు. ఊఁబడిలు, సాకతము సేయు, ఊఁబడు, ఊఁబడించు, ఓదార్చు,
ఊరార్చు అనఁగ ఉపశమించుటకు పేర్లు.

ఆ. వె. చెండు బంతి పుట్టచెండు పొటనబంతి
యనఁగ కందుకాఖ్యలయ్యె; కొట్ట
మనఁగ స్త్రీల మండలాకారనృత్యంబు;
నాట రంతు క్రీడకౌను పేళ్ళు. 206

చెండు, బంతి, పుట్టచెండు, పొటనబంతి అనఁగ కందుకము పేర్లు.
కొట్టము, అనఁగ స్త్రీలు మండలాకారముగ నృత్యము సేయుట పేరు. ఆట,
రంతు అన క్రీడకు పేరు.

క. చెరలాటలాడనంగను
చెరలాట యనంగ నొప్పె చెర్లాటయనం
జెరలాడన చిట్టాడన
ధరధర క్రీడించుటకును దనరె నభిఖ్యల్. 207

చెరలాటలాడు, చెరలాట, చెల్గాట, చెరలాడు, చిట్టాడు అనఁగ క్రీడించుటకు పేర్లు.

సీ. అలఁగు నలఁచు నలఁత యలకువ యలయిక
యలసట యిజాకు బడలిక డయ్యు
లంపట యోలాము లంపటమును సేద
యల్లట తవతవ యలపు సోమ
వేసట చీకాకు వేసరమును దయ్యు
నలకువయు సరమ యలవనంగి
శ్రమకునభిఖ్యలౌ; సరముఁగొను సేద
పడు వేసరము శ్రమ పడుటపేళ్ళు;
గీ. తిమ్మనా స్వస్థమునకాఖ్య తెనుఁగునందు
నలరె; తిమ్మన తిమ్మవడనఁగ నొప్పు
స్వస్థపడుట కభిఖ్యలై సారసారి
మిత్రలోచన యాశితపత్రనేత్ర. 208

అలఁగు, అలచు, అలత, అలకువ, అలయిక, అలసట, ఇజాకు, బడలిక, డయ్యు, లంపట, ఓలాము, లంపటము, సేద, అల్లట, తవతవ అలపు, సోమ, వేసట, చీకాకు, వేసరము, దయ్యు, నలకువ, సరమ అలపు అనఁగా శ్రమమునకు పేర్లు. సరమఁగొను, సేదపడు, వేసరము, అనఁగ శ్రమపడుటకు పేర్లు. తిమ్మ అనఁగా స్వస్థమునకు పేర్లు. తిమ్మన తిమ్మవడు అనఁగ స్వస్థపడుటకు పేర్లు.

గీ. అరుదు విసుమానమును వింత యచ్చెరువును
వెరఁగు నబ్బుర మబ్రంబు వెఱఁగు చిట్ట

యక్కజము వెఱ సొద్దెము నమరు సోదె
మనఁగ నాశ్చర్యమున కాఖ్యలౌ మురారి. 209

అరుదు, బినుమానము, వింత, అచ్చెరువు, వెరఁగు, అబ్బురము అబ్రము, వెఱఁగు, చిట్టు, అక్కజము, వెఱ, సొద్దెము, అమరు, సోదము అనఁగా ఆశ్చర్యమునకు పేర్లు.

గీ. సిబ్బియము సోబె సోబియ సిబ్బెమనఁగ
నంగజనితశృంగారాంక మౌ; విలాస
చేష్ట కొప్పెను సంయాట; శీలమునకుఁ
దనరె యాలుడియన నాఖ్య ధర్మమూర్తి. 210

సిబ్బియము, సోబె, సోబియ, సిబ్బెము అన అంగజనితశృంగారమునకు పేరు. సంయాట అన విలాసచేష్టకు పేరు. ఆలుడి అన శీలమునకు పేరు.

సీ. చిన్నె యొయ్యారంబు చిన్నియ హొయసును
చీటకం బెమ్మెయు చిట్టకంబు
హొయ లొయారము వగ యోయారమును రువా
రంబు టెక్కరము హొయారంగు కోడి
గంబు మసయు బిటారంబనంగ విలాస
మునకాఖ్యలైయొప్పె; గునిసియాడు
గునిసాడు గునియును గునుపు కులుకు ఠీవి
బెడఁగు చీటకమును బిత్తరంబు

గీ. కోడిగము చిట్టకంబును గున్పు వగయు
హొయలు బయకారమనఁగ పేళ్ళొప్పె ధర వి

లాపచేష్టావిశేషాఖ్యకీసు లేక
హాటకాంబర శ్రీమానసాబ్జమిత్ర. 211

చిన్నె, ఒయ్యారము, చిన్నియ, హావము. చీటకము, ఎమ్మె, చిట్టకము, హొయలు, ఒయారము, వగ, ఓయారము, దువారము, తెక్కరి ము హొరంగు, కోడిగము, వస, బిటారము, అనఁగా విలాసము నకుఁ బేర్లు. గులిసిమూడు, కునిసాము, గులియు, గుములు, కులుకు, శీల, శెకంగు, చీటకము, బిత్తరము, కోడిగము, చిట్టకము, గుములు, వగ హొయ లు, బడుకారము అనఁగా విలాసచేష్టావిశేషములకు పేర్లు.

క. వడకాఁడు నాఁగ యదరున
వడఁకనఁగను గులుకనంగ వలపిరి యనఁగన్
పుడమిని కంపము పేర్లై
యడరెను ఫణిరాజశయన యంబుజనయనా. 212

వడకాఁడు, అదరు, వడఁకు కులుకు, వలపిరి అనఁగా కంపమునకు పేర్లు.

సీ. అరటంబు బక్కసం బారాట మొలుపును
తెనుకు మంత్రాటంబు తమ్కు వంత
మల్లడి వేంబ్రడంబు మఱుకువ యుత్తలం
బరియు వేఁడిమి వగ యుదిల కందు
సెక వేఁడి తుకతుక సెగ యావి యెరియును
గొబరును తుందుడుకును దగయు ను
నాఁగ సంతాపంబునకుఁ బేర్లు; నుత్తల
పాటు తన్కారటుపడును వందు

గీ. మునుకు మంద్రాడు దురపిల్లు తనుకు మఱుఁగు
నుదిలఁగొను నారటింపన నుత్తలపడు
నా నుదిరఁగొను నాఁగను నామధేయ
నికరమలరె సంతాపించుటకు మురారి. 213

ఆరటము, అక్కసము, ఆరాటము, ఒలుపు, తనుకు, మంద్రాటము, తన్కు, వంత, మల్లడి, కేంద్రము, మఱుపవ, ఉత్తల, ఉరియు కేఁడిమి, వగ, ఉదిల, కందు, సెక, వేఁడి, తుకతుక, సెగ, ఆవిరి ఎరియు, గొబరు, తుందుడుకు, దగ, ఇవి సంతాపముపేర్లు. ఉత్తలపాటు, తన్కు, ఆరటపడు, వందు, మునుకు, మంద్రాడు, దురపిల్లు తనుకు, మఱుఁగు, ఉదిలగొను, ఆరటించు, ఉత్తలపడు, ఇవి సంతాపించుటకుపేర్లు.

గీ. తనుకు దూపించు దూపిల్లు తన్కు దూప
టిల్లు పొగలును మలయును మల్లడిఁగొను
క్రేఁగు వెమ్మను వేగన వెలసెభువి త
పించుటకు నామధేయముల్ విష్ణుదేవ. 214

తనుకు, దూపించు, దూపిల్లు, తన్కు, దూపటిల్లు, పొగలు, మలయు, మల్లఁడిగొను, క్రేఁగు, వెమ్మ, వేఁగు అనఁగా తపించుటకుఁబేర్లు.

గీ. తమియు బెంగయు మంద్రాడ తనుకును తహ
తహాయు మండాటమన పరితాపమునకు
దనరెనాఖ్యలు; ననగూఁషు తమకము తమి
యనఁగ వెలసె కామోద్రేకమునకు పేళ్లు. 215

తమి, బెంగ, మండ్రాడ, తనుకు, తహతహ, మండాటము అనఁగా పరితాపమునకుఁ బేర్లు. నసగూడు, తమకము, తమి అనఁగా కామోద్రేకమునకుఁ బేర్లు.

క. మరులు వల చొక్కు మేలుక
విరాళి వలపునన మోహా విధికాఖ్యలగుక
వెరవేఁకియు వలకాఁకయు
విరాళి వలవంతయనఁగ విరహాగ్నియగుక. 216

మరులు, వల, చొక్కు, మేలు, విరాళి, వలపు అనగ మోహమునకు పేరు. వెరవేఁకి, వలకాఁక, విరాళి, వలవంత అన విరహతాపమునకుఁ బేర్లు.

గీ. కుములు లోలోకుములును లోకుమరిలును కు
మారిలనఁగ నంతర్దుఃఖమౌను; కందు
ననఁగ కసుగందునాఁ గములునన దేహ
తాపమునకునభిఖ్యలౌ దనుజవైరి. 217

కుములు, లోలోకుములు, లోకుమరిలు, కుమారిలు అనఁ అంతర్దుఃఖమునకుఁ బేర్లు. కందు, కసుగందు, కములు అనఁగా దేహతాపమునకుఁ బేర్లు.

గీ. నొవ్వియును నొవ్వు నోవియు నోవనంగ
వేదన కభిఖ్యలైయొప్పు వేదనపడు
పేరు; చుమ్మలు వారన వెలసెనొకటి
మత్తియన కామమునకు నామంబు శౌరి. 218

నొవ్వి, నొవ్వు, నోవి, నోవ అన వేదన పేర్లు చుమ్మలువాఱు అనఁగా వేదనపడుటకు పేరు. మత్తి అనఁగా కామమునకుఁ బేరు.

క. వలపని యన శైత్యగుణం
బులుగల శైత్యోపచారమునకును పేరౌ
వలచుననఁగ మోహించుట
కలరుచు నీనాట్యవర్గు కంతముశౌరీ. 219

వలపని అనఁగా శైత్యోపచారము పేరు. వలచుననఁగా మోహించుటఁ బేరు

నాట్యవర్గముగిసెను

పాతాళవర్గు

ఆ. వె. పాఁపజగమనంగఁ బాతాళమునకాఖ్య;
మబ్బు కప్పు నిరులు మైల చీకు
వాలు చీఁకటియన వఱలియొప్పె తమిస్ర
మునకు నాఁలుపేళ్ళు దనుజవైరి. 220

పాఁపజగము అనఁగ పాతాళమునకు పేరు. మబ్బు, కప్పు, ఇరులు, మైల, చీకువాలు, చీఁకటి అనఁగా తమిస్రమునకు పేళ్ళు.

గీ. అవని గాఢాంధకారమై యలరెఁ జిమ్మ
చీఁకటియనఁ జెల్లెను; పొడిచీఁకటి మస
కనయు మునిమునిచీఁకటియును మసమస
కన యనఁగ నవతమసమౌ నంబుజాక్ష. 221

చిమ్మచీఁకటి అనఁగా గాఢాంధకారముపేరు. పొడిచీఁకటి, మసకన, మునిమునిచీఁకటి, మసమసకన అనఁగా నవతమసమునకుపేళ్ళు

క. తొలి దొండి క్రంత దుంకము
తొలిక యొడిపి గొయ్యి బొక్క తూఁటు బొరియయుఁ
బిలి లాఁగ బొఱ్ఱెయనఁగను
వెలసెను రంధ్రంబుపేళ్లు విధిముఖవినుతా. 222

తొలి, దొండి, క్రంత, దుంకము, తొలిక, ఒడిపి, గొయ్యి, బొక్క, తూటు, బొరియ, బిల, లాఁగ, బొఱ్ఱె అనఁగా రంధ్రమునకుపేర్లు

గీ. చిలులువడు తొఁటలువాఱు చిల్లులుబడు
ననఁగ రంధ్రంబులగుటకు నాఖ్యలయ్యెఁ
దనరె తెనుఁగున వరదాయి వనధిశాయి
స్వర్గిపతినుత పాతాళవర్గమ్ముగిసె. 223

చిల్లులువడు, తొఁటలువాఱు, చిల్లులుబడు అనఁగా రంధ్రింబు లగుటకుపేళ్ళు.

పాతాళవర్గు ముగిసెను.

భోగివర్గు

గీ. పుడమితాలుపు నాగఁడు తడవులనిడు
పడును జిలువలరాయఁడు పాఁపఱేఁడు
చిలువఱేఁడన నొప్పెను శేషునకు న
భిఖ్యలై కలుషాచలభిదురనామ. 224

పుడమితాలుపు, నాగఁడు, తడవులనిడుపడు, చిలువలరాయఁడు, పాఁపఱేఁడు, చిలువఱేఁడు అనఁగా శేషునకు పేళ్ళు.

సీ. గాలిమేపరి త్రాఁచు కనువిన్కి విసదారి
పడగదారియు బోరప్రాఁకు పాము
నిడుపడు లాఁగ డాఁగుడు సీదరంబును
వెలుచయు సీంద్రంబు వెల్చ చిలువ
వినుకలికంటియు కనువినికియు నాగుఁ
బాము సప్పంబును పడగతాల్పు
కానరానడుగులకాఁడు నిడుదవెన్ను
నాగువు బహువచనమున నాగు
గీ. లనఁగ సర్పంబునకుపేళ్లుదనరె; నంజు
విసము చిలుమనఁగను బేళ్లువిషమునకగు;
పడగ పటమనఁగను పేళ్లు ఫణమునకగు
శ్రీవధూస్తనకాశ్మీరచిహ్నితాంగ. 225

గాలిమేపరి, త్రాఁచు, కనువిన్కి, విసదారి, పడగదారి, బోరప్రాఁకు, పాము, నిడుపడు, లాఁగడాఁగుడు, సీదరము, వెలుచ, సీంద్రము, వెల్చ, చిలువ, వినుకలికంటి, కనువినికి, నాగుబాము, సప్పము, పడగతాల్పు, కానరానడుగులకాఁడు, నిడుదవెన్ను, నాగువు, బ॥ నాగులు అనఁగా సర్పమునకు పేళ్ళు. నంజు, విసము, చిలుము అనఁగా విషమునకు పేళ్ళు. పడగ, పటము అనఁగా ఫణమునకుఁ బేళ్ళు.

గీ. కుబుసమన కూసమనఁగను గుప్పసమన
సీదరంబనియనఁగను సీద్రిమనఁగ

కుపసమనఁగను విలసిల్లెఁ గోటిసూర్య
తేజ! ఫణికంచుకాఖ్యలై తెలుఁగునందు 226

కుబుసము, కూసము, కుప్పసము, సీదసము, సీ్రసము, కాపసము అనఁగా సర్పకంచుకము బేళ్ళు.

గీ. గారడీఁడును బరిజోగి గారడియును
కుడిమివాఁడన నహితుండికునకుఁ బేళ్లు;
చిలువకూడికపలుకులు గలుగుభోగి
వర్గముగిసెను మునిజన వర్యపోష. 227

గారడీఁడు, బరిజోగి, గారడి, కుడిమివాఁడు అనఁగా అహితుండికునకుఁ బేళ్ళు.

భోగివర్గముగిసెను.

న ర క వ ర్గ

గీ. బిద్దె బిస్తమనంగను బేళ్లునరక
మునకు; కాఁతియ నొవ్వి నొవ్వనఁగ యాత
నంబు పేరులు బహువచనమునఁ గష్ట
మునకుఁ గడగండ్లనఁగ పేరు దనుజవైరి. 228

బిద్దె, బిస్త అన నరకమునకుఁ బేళ్ళు. కాఁతియ, నొవ్వి, నొవ్వ అన యాతనముఁ బేళ్ళు. బ॥ కడగండ్లు అన కష్టమునకుఁ బేరు.

గీ. బండిగిలు వందురన కష్టపడుటకౌఖ్య
లొప్పు; కోడాడు గాసించు దెప్పరిల్లు
చేడ్పడును బ్రేముడించు గాసిల్లనంగ
బాధపడుట కభిఖ్యలు స్వర్ణచేల. 229

బండిగిలు, వందురు అనఁగా కష్టపడుటకుఁ బేళ్ళు. కోడాడు, గాసించు, దెప్పరిల్లు, చేడ్పడు, బ్రేముడించు, గాసిల్లు, అనఁగా బాధపడుటకుఁ బేళ్ళు.

సీ. అలుఁగులం బలతయు నంజలి గుంజలి
నలకువ చేడ్పాటు నలుకువయును
పిరువీఁకు కిసమస పిర్వీఁకు కఱకతె
కుసిగుంపులును ద్రిక్కు కుతిల బెడఁద
నొవ్వును ద్రిమ్మట నొవ్వి నెగులు వంత
దునుకు గొడ్డగ మేపు సణుగనంగ
బాధకభిఖ్యలు బరగెను; కసుగుగా
లించన పేళ్లు బాధించుటకును
గీ. గలిగె;వాలాయమనఁగ నిక్కచ్చి యనఁగ
నికటమన ముట్టడంబన నెగడియొప్పె
పేళ్ళు నిర్బంధమునకును వేదవేద్య
విపులభవరోగవైద్య సంవిజితచైద్య. 230

అలుగులము, అలఁత, అంజలిగుంజలి, నలకువ, చేడ్పాటు, నలుకువ, పిరువీఁకు, కిసమస, పిర్వీఁకు, కఱకతె, కుసిగుంపులు, త్రిక్కు, కుతిల, బెడఁద, నొవ్వు, త్రిమ్మట, నొవ్వి, నెగులు, వంత, దునుకు

గొడ్డగము, ఏపు, సణుగు అనఁగా బాధకుఁ బేళ్ళు. కసుగు, గాలించు, అన బాధించు బేళ్ళు. వాలాయము, నిక్కచ్చి, నికటము, ముట్టడము, అనఁగా నిర్బంధమునకుఁ బేళ్ళు.

గీ. వాలయించు వాలాయించు వఱలెభువిని
ప్రకటనముగ నిర్బంధించుటకును బేళ్లు
నింట్రపడు తొక్కటపడన నెసఁగెసంక
టంబుపడుటకుఁ బేళ్ళు ఫుల్లాంబుజాక్ష. 231

వాలయించు, వాలాయించు అనఁగా నిర్బంధించుట బేళ్ళు. ఇంట్రి పడు, తొక్కిటపడు ఇవి సంకటపడుటకుఁ బేళ్ళు.

సీ. తొక్కటం బిఱుకటం బిక్క మిక్క ట్టిక్కిక్కు
పా టింట్రమును ముట్టుపా టొఱకట
మొడుదొడు కింటరం బొఱకం బిజుకు త్రొ
క్కట యిమ్ముదప్పు త్రొక్కట మఱి యిఱు
కాటంబనఁగను సంకటమునకాఖ్యలు;
చదియ యిఱియు నజ్జు చదియు కసుగు
నలియు నలుగు నుగ్గు నల్గుడు సదమద
మగుచు నలఁగును నలుగుడు వెంప

గీ. రయును మల్లామడియును మఱియునలుంగు
డీంద్రమన పీడనంబున కెసఁగిపేళ్ళు
మించె; పసగరగొనన బీడించుటకును
పేరు; పొట్టపొరలునాఁగ పీడితమగు. 232

త్రొక్కటము, ఇఱుకటము, ఇక్కట, ఇక్కట్టు, ఇరుకుపాటు, ఇంట్రటము, మట్టుపాటు, ఒఱకటము, ఒడుదుడుకు, ఇంటరము, ఒఱకము, ఇఱుకు, త్రొక్కట, ఇమ్మ్రదప్పు, త్రొక్కటము, ఇఱుకాటము, ఇవి సంకటమునకుఁ బేళ్ళు. చదియ, ఇఱియ, నజ్జు, చదియు, కసుగు, నలియు, నలుగు, నుగ్గు, నల్గుడు, సదమదమగు, నలఁగు, నలుగుడు, వెంపర, వల్లామడి, నలుగుడు, ఈంద్రము ఇవి పీడనమునకుఁ బేళ్ళు. పసగరఁగొను, అనఁగా పీడించుటకుఁ బేరు. పొట్టపొరలగు అవ పీడితమగుటఁ బేరు.

చ. ఇడుమయు డెప్పరం బెదరు నెడ్డమి యంగద డెప్పరంబనన్
బడపబెడందయున్ సెరగు బన్నముదబ్బఱ నెవ్వనొప్పియున్
గొడవదొసంగు నంకిలియు గోరము నుప్పలి నొవ్వునాలం
జడి యగచాట్లనంగ మునిసన్నుతయాపద పేళ్ళనొప్పెదున్

ఇడుమ, డెప్పరము, ఎదరు, ఎడ్డమి, అంగద, డెప్పరము, బడపబెడఁద, సెరగు, బన్నము, దబ్బఱ, నెవ్వ, నొప్పి, గొడవ, దొసఁగు అంకిలి, గోరము, ఉప్పలి, నొవ్వు, అలజడి, అగచాట్లు అనఁగా ఆపద పేళ్ళు,

సీ. గోడాడనంగఁ జూఱుకురునన దురపిల్లు
నాఁగుందనఁగ గ్రందునాఁగ పలవ
రించనంగను పలవించన పలవన
పలుమన ఱోలన పల్వరించు
నాఁగను వందురనంగ సళించన
బ్రేముడించనఁగను వెనుబడునన
మనికితపడునన వనరన ముచ్చిరు
నా నొఱలన సుఁకున్నాఁగనొప్ప

గీ. నవని విలపించుటకుఁ బేళ్ళు; నలఁతయనఁగ
నలఁగనఁగ వాచారనియనఁగ గ్రుక్క-
నాఁగ కనికర మనఁగను నవఁతయనఁగ
వగయనంగను శోకాఖ్య లగును శౌరి. 234

గోడాడు, చూకురు, దురపిల్లు, కుందు, క్రందు, కలవరించు, పలవు, పలుము, ఆోలు, పల్వరించు, వందురు, పరించు, శ్రేముడించు, వెసుఱడు, మనికితపడు, వనరు, ముచ్చిరు, . ఒఱలు, గ్రుక్కు అనఁగా విలపించుటకుఁ బేళ్ళు. అలఁత, అలఁగు, వాచారు, గ్రుక్కు, కనికరము, నవత, వగ అనఁగా శోకమునకుఁ బేళ్ళు.

పంచపాది గీ. అఱచు నలజడి యంగద యడలు గోడు
కస్తి యడజడి వగ వెత కన్నఱ గొడ
వయు వెతారము నుమ్మలికయును బాము
నంగలార్పును కుందు పొక్కనఁగ దుఃఖ
మున కభిఖ్యలు మునిపాళి వనజహేళి. 235

అఱచు, ' అలజడి, అంగద, అడలు, గోడు, కస్తి, అడజడి వగ, వెత, కన్నఱ, గొడవ, వెతారము, ఉమ్మలిక, బాము, అంగలార్పు, కుందు, పొక్కు అనఁగా దుఃఖమునకుఁ బేళ్ళు.

గీ. నెగులనఁగ పిమ్మటయన నెంజలియన
నగునివి మనోవ్యథకు పేళ్ళు; నలదురనఁగ
వెలసె దుఃఖించుదురనుట పేరు; చికిలు
ననఁగ ననురాగదుఃఖితమునకుపేరు. 236

నెగులు, పిమ్మట, నెంజలి అనఁగా మనోవ్యథకుఁ బేళ్ళు. అల దురు అదుఃఖించుదురనుటఁ పేరు. చికిలు అన దుఃఖితమునకు పేరు.

గీ. రొంచుడును పంచకరపాటు రొంజుడనఁగ
రొల్లుడన ప్రలాపమునకు జెల్లిపేళ్ల
గాంచె; రొంజు రొల్లన ప్రలాపించుటకు న
భిఖ్యలగుచు నరకవర్గు వెలసిముగిసె. 237

రొఁచుడు, పంచకరపాటు, రొంజాడు, రొల్లుడు అనఁగా ప్రలాపము పేళ్ళు. రొంజు, రొల్లు అన ప్రలాపించుటకు పేళ్ళు.

నరకవర్గు ముగిసెను.

వారివర్గు

గీ. నీటిఱేఁడు కడలియును నీటికుప్ప
నీరువామి సంద్రంబు మున్నీరు సంద
రంబు నీర్వామి సంద్రుఁడు రతనపుగని
యేటిఱేఁడన నబ్ధిపే ళ్లెసఁగె శౌరి. 238

నీటిఱేఁడు, కడలి, నీటికుప్ప, నీరువామి, సంద్రము, మున్నీరు, సందరము, నీర్వామి, సంద్రుఁడు, రతనపుగని, ఏటిఱేఁడు అనఁగ సముద్రమునకు పేళ్ళు.

గీ. పాలకుప్పయు పాలేఱు పాలవాఁగు
పాలనీర్వామి యును మఱి పాలవెల్లి
వెలసె క్షీరాబ్ధికాఖ్యలై; విసమునీరు
జలకమన నుదకముపేళ్ళు జలరుహాక్ష. 239

పాలకుప్ప, పాలేఱు, పాలవాఁగు, పాలనీర్వామి, పాలవెల్లి అన క్షీరాబ్ధిపేళ్ళు. విసము, నీరు, జలకము అనఁగ ఉదకముపేళ్ళు.

గీ. ధరణి యేనాదమనఁగ వాగరతయనఁగ
మఱియు రాగర్త యనఁగ నామంబు లబ్ధి
తీరమునకొప్పియుండు; తత్తీరజాత
భూమికగు కరవాఁకయు భోగిశయన. 240

ఏనాదము, వాగరత, రాగర్త అనఁగ అబ్ధితీరమునకుఁ పేళ్ళు. కరవాఁక, అనఁగా అబ్ధితీరసామీప్యభూమి పేరు.

క. కరడన యలయన తెరయన
కరడము నక్కలియనంగ కడలును తొలఁకుల్
తరగయు బహువచనంబున
నరయఁగ వాఁగులన నూర్మికగు నామంబుల్. 231

కరడు, అల, తెర, కరడము, అక్కలి, కడలు, తొలఁకు, తరగ బ వాఁగులు, ఇవితరంగముల పేళ్ళు.

గీ. దొరగడలు ననఁగను పోతుకడలనంగ
నిత్యబహువచనంబున నెత్తులన
నీమహిం వెలింగె కల్లోలనామధేయ
ములు మనోజాతశతకోటిలలితరూప. 242

దొరగడలు, పోతుకడలు, ని బ। నెతరులు అనఁగా కల్లోల, ములకుపేళ్ళు.

గీ. చిఱుతయల పెంటికరడుఁను జిన్నితరగ
నిత్యబహువచనంబున నొకడు తఘ 71856

కలసి సూక్ష్మతరంగమై యలరె; చిమ్మ
యనఁగ బిందుసమూహమై యలరె శౌరి. 243

చిఱుతయల, పెంటికరడు చిన్నితరగ, బ॥ తళ్ళు అనఁగా సూక్ష్మ తరంగముల పేళ్ళు. చిమ్మ అన బిందుసమూహము పేరు.

గీ. తిరుగుడన సుడియనఁగను తిరియనంగఁ
దనరె భువిలో జలావర్తమునకుపేళ్లు;
త్రోట్టు తెకొట్టు నా నెగదట్టు ననఁగ
నగు జలోల్బణమున కాఖ్య లసురవైరి. 244

తిరుగుడు, సుడి, తిరి అనఁగా జలావర్తమునకు పేళ్ళు. త్రోట్టు, తెకొట్టు, ఎగదట్టు అనఁగా జలోల్బణమునకు పేళ్ళు.

గీ. తుంపురును దుంపరయు జిన్కు తుప్పరయనఁగ
పొసఁగు బహువచనమున తుంపుళ్లనంగ
కలిగె బింద్వాఖ్యలును; నీరుకాయ నీటి
బుగ్గ నీర్బుగ్గనాఁగ బుద్బుదముపేళ్లు. 245

తుంపురు, తుంపర, చిన్కు, తుప్పర, బ॥ తుంపుళ్ళు అనఁగా సీకరముల పేళ్ళు. నీరుకాయ, నీటిబుగ్గ, నీర్బుగ్గ అన బుద్బుదము పేళ్ళు.

గీ. దిమ్మ దీవియు తిప్పయు దిబ్బ కొణఁగె
దిన్నె లంకయనఁగ పేళ్ళు ద్వీపమునకు;
కరయు నొడ్డును దరి యెడ గడ్డ యనఁగఁ
దీరమునకాఖ్యలెయొప్పె సారసాక్ష. 246

దిమ్మ, దీవి, తిప్ప, దిబ్బ, కొణఁగె, దిన్నె, లంక అనఁగా ద్వీపమునకు పేళ్ళు. కర, ఒడ్డు, దరి, ఎడ, గడ్డ అనఁగ తీరమునకు పేళ్ళు.

క. జలజాక్ష! యాంధ్రమున యు
బ్బలి యడుసును చదుకు బురద బాడె యసలు ను
మ్మలి యూబి పంకి దమ్మన
వెలసెను జంబాలమునకుఁ బేళ్లగుచు భువిన్. 247

ఉబ్బలి, అడుసు, చదుకు, బురద, బాడె, అసలు, ఉమ్మలి, ఊబి, పంకి, దమ్మ, అనఁగా పంకమునకు పేళ్ళు.

క ఉసుక కఱుకుదు మ్మిసుకయు
నిసుమనఁగను సికతమునకు నెసగెఁను పేళ్లై;
ఇసుక గొణిఁగె యనఁ పేరై
పొసఁగెను సికతామయంబు భోగిపశయనా. 248

ఉసుక, కఱుకుదుమ్ము, ఇసుక, ఇసుము అనఁగా సికతమునకు పేళ్ళు. ఇసుక కొణిగె అనఁగా సికతామయమునకు పేరు.

ఆ.వె. వెలసె చెలమనాఁగ పిల్లనూయియనగ
నాంధ్రమున విదారకాఖ్యలగుచు;
కలము జోగు నోడ కప్పలి యనఁగను
నాగరాజశయన నావపేళ్ళు. 249

చెలమ, పిల్లనూయి, అనఁగా విదారకము పేళ్ళు. కలము, జోగు, ఓడ, కప్పలి అనఁగా నావ పేళ్లు.

గీ. కట్టుమ్రానన తెప్పయు పుట్టి నాఁగ
తేపయన హరిగోలన తేటిక యన
నరడయన సంగడియనియనంగ దోనె
యనఁగ నరిగోలన నుడువమునకు పేళ్లు. 250

కట్టుమ్రాను, తెప్ప, పుట్టి, తేప, హరిగోలు, తేటిక, నరడ, సంగడి, దోనె, అరిగోలు అనఁగ ఉడుపమునకుఁ బేళ్ళు.

ఆ.వె. పుడమి యోడ తెడ్డు కడపుఁజై చుక్కాను
నా నరిత్రమునకు నామములగు;
నోడకూలి కేవు నొప్పను తరపణ్య
మున కభిఖ్యలగుచు మురవిదారి. 251

ఓడతెడ్డు, కడపుఁజై, చుక్కాను అనఁగా అరిత్రమునకుఁ బేళ్ళు. ఓడకూలి, కేవు అనఁగా తరపణ్యమునకుఁ బేళ్ళు.

గీ. పీలికాఁడు తండెలును తండేలు నార
కాటి యోడంగియును మరకాఁడు రేవు
బోయయు సరంగనఁగ నామధేయరాజి
కర్ణధారున కలరారె కమలనాభ. 252

పీలికాఁడు, తండెలు, తండేలు, అరకాటి, ఓడంగి, మరకాఁడు, రేవుబోయ, సరంగు అనఁగా నావికుని పేళ్ళు.

గీ. కొఱయు కొఱ్ఱయు చోఱయు చాఱయు చేఁప
వాలుగయు మీను బేడిస వాలువ తెర
గంటి తూలయు మచ్చెంబు గండ యనఁగ
మత్స్యమునకగు మునిలోల మదనహేల. 253

కొఱ, కొఱ్ఱ, చోఱ, చాఱ, చేఁప, వాలుగ, మీను, బేడిస, వాలువ, తెరగంటి, తూల, మచ్చెము, గండ అనఁగా మత్స్యముఁ బేళ్ళు.

సీ. ఇంగలాయి యు రుజ యుల్లవ యుల్లెంబు
సొరంగి యొల్లెంక తూరయు తెర

గంటి ఓఁకి యు చేఁప కల్లరుజాను కొమ్ము
చేఁప యిసుక దొందు చీరచింపు
నొల్లికుచ్చుశమును గొల్లగొందునుమఱి
యరుజాను కాగిస యల్లెదమ్మ్ము
పాఁపమీనును తౌటి పామును దాసరి
కొయ్యయు మీనును కుంటముక్కు
పాము చేఁప యులుచ చందమామపక్కె
యీసపిట్టయు రొయ్యయు దాసరీఁడు
నాఁగ మత్స్యభేదంబుల నామములగు
ద్వీపవరావనభావన విహగజవన. 254

ఇంగలాయి, ఉరుజ, ఇల్లవ, ఇల్లేగు, సోరంగి, ఒల్లెంక, తూర, గొరగంటి, ఓఁకి, చేఁప, కల్లరుజా, కొమ్ముచేఁప, ఇసుకదొందు, చీరచింపు, ఒల్లికుచ్చుశము, గొల్లదొండు, అరుజా, కాగిస, అల్లెదమ్మ, పాపమీను, తౌటిపాము, దాసరికొయ్య, మీను, కుంటముక్కు, పాముచేఁప, ఉలుచ, చందమామపక్కె, ఈసపిట్ట, రొయ్య, దాసరీఁడు, ఇవి మత్స్యకుల భేదములకుఁ బేర్లు.

గీ. ఆకుజెల్లయు జెల్ల యుల్లాకు చేఁప
కొరద యుల్లాకు నిల్లెంబు బరగగండ
కాఖ్యలై; బహువచనంబునమరె మొప్ప
లనఁగ మత్స్యకపోలాఖ్య యచ్యుతాఖ్య. 255

ఆకుజెల్ల, జెల్ల, ఉల్లాకుచేఁప, కొరద, ఉల్లాకు, ఇల్లెము అనఁగా గండకముల పేర్లు. బ| మొప్పలు అనఁగా మత్స్యకపాలములకుఁ బేరు.

గీ. ఎత్తెల యనంగ వలయన నెసఁగెజాల
మున కభిఖ్యలు; కోడిమెయు బుట్టయనఁగ
వెలసెను కువేణికాఖ్యలై తెలుఁగునందు
వనజభవపాల మునిలోల వరదశీల. 256

ఎత్తెల, వల అనఁగా జాలముఁ బేళ్ళు. కోడిమె, బుట్ట అనఁగ కువేణి పేళ్ళు.

గీ. ఎండ్రికయు నెండ్రికాయయు నెండ్రిపీఁత
యన కుళీరాఖ్యలౌ; కప్పయన నభిఖ్య
యలరె మండూకమునకు; కించులకమునకు
నెఱ్ఱియన పేరుజెల్లు మునీశరక్ష. 257

ఎండ్రిక, ఎండ్రికాయ, ఎండ్రి, పీఁత అనఁగా కుళీరమునకుఁ బేళ్ళు కప్ప అన మండూకము పేరు. ఎఱ్ఱి అన కించులకము పేరు.

గీ. మొసలినా మకరముపేరు; మొగపిటికియు
దాసరయ్య తాఁబేలును దాసరీఁడు
ననఁగ తామేలనంగఁ గూర్మాఖ్యలౌను
భోగిశయన ముకుంద త్రిభువనతుంద. 258

మొసలి అనఁగ మకరమునకు పేరు. మొగపిటికి, దాసరయ్య, తాఁబేలు, దాసరీఁడు, తామేలు అనఁగ కూర్మమునకు పేళ్ళు.

గీ. కప్పచిప్ప యనంగనుగాకిచిప్ప
యనఁగ మఱియాలిచిప్పనా నాఖ్యలుగానె
కుతలమునను శంబూకంబు; గుల్ల నత్త
గుల్లనాఁ క్షుద్రశంఖాఖ్య లుల్లసిల్లె. 259

కప్పచిప్ప, కాకిచిప్ప, ఆలిచిప్ప అనఁగా శంబూకముపేళ్ళు. గుల్ల, నత్తగుల్ల అన క్షుద్రశంఖముపేళ్ళు.

గీ. చుట్టుగుల్ల చిందము నీరుపుట్టువు వెలి
గుల్లయును సంకునాఁగను కూఁతకైదు
వనఁగ శంఖంబున కభిఖ్యలమరెను; గతి
చిప్ప ముత్తెపుఁజిప్పనా నొప్పె శుక్తి. 260

చుట్టుగుల్ల, చిందము, నీరుపుట్టువు, వెలిగుల్ల, సంకు, కూఁతకైదువు అన శంఖమునకు పేళ్ళు. గతిచిప్ప, ముత్తెపుఁజిప్ప అన శుక్తికి పేళ్ళు.

క. కేళకుళి కేళాకూళియు
కొలఁకువు కేళకుళి గుంట కొలఁకును కేళా
కుళి దొరవి దొరువు కొల్కును
కొలను మడుగనగ సరస్సగుఁ మురవైరీ. 261

కేళకుళి, కేళాకూళి, కొలఁకువు, కేళకుళి గుంట, కొలఁకు, కేళాకుళి దొరవి, దొరువు, కొల్కు, కొలను, మడుగు అనఁగా సరస్సు పేళ్ళు.

గీ. పడియ నీరుటెంకి మడువు పడె మడుంగు
వెంచ పల్వలమయి వెలసె; నుయ్యి
బావి నుయియునూయి నాఁగను బరగె నుధరకూప
మున కభిఖ్యలుగను మోహనాంగ. 262

పడియ, నీరుటెంకి, మడువు, పడె, మడుఁగు, వెంచ అన పల్వలము పేళ్ళు. నుయ్యి, బావి, నుయి, నూయి అనఁగా కూపమునకు పేళ్ళు.

గీ. ఆటడిగ్గియ నా దొరువనఁగ డిగ్గి
య యన నడబావియన వాపి కలరెఁ బేళ్లు;

చెఱువునాఁ దటాకము పేరుజెల్లె; స్వామి
పుష్కరిణికాఖ్య కోమరేఱు పుష్కరాత్మ. 263

అటడిగ్గియ, దోరువ, డిగ్గియ, నడబావి అనఁగా వాపికి పేళ్లు. చెఱువు అన తటాకము పేరు. కోమరేఱు, అన స్వామిపుష్కరిణి పేరు.

గీ. తమ్మికొలను కోనేరనఁ దనరె పేళ్లు
పుష్కరిణికిఁ దెలుంగునఁ బూనె; నోల
లాడు తెప్పలఁదే లోలలార్చు ననఁగ
ధరణి మగ్నప్లవంతికా దానవారి. 264

తమ్మికొలను, కోనేరు అనఁగా పుష్కరిణి పేళ్లు. ఓలలాడు, తెప్పలఁదేలు, ఓలలార్చు అనఁగా మగ్నప్లవంతులకు పేళ్లు.

గీ. అగడిత యనంగ కందకమన యగడ్త
యన దవంతియనఁగ పరిఘాఖ్యలగును
కాల్వయన క్రయ్యనా నోడికయన చింక
యనఁగ కుల్యంబు పేళ్లగు నసురవైరి. 265

అగడిత, కందకము, అగడ్త, దవంతి అన పరిఘము పేళ్లు. కాలువ క్రయ్య, ఓడిక, చింక అన కుల్యము పేళ్లు.

గీ. వాఁకయన జాలనంగను వ్రింతయనఁగ
జక్కరయనంగ నేఱన జాల్వనంగ
వరఁతయన వంతయనఁగను వఱలె నదికి
భిఖ్యలగు భువనవిహారి యసురవైరి. 266

వాఁక, జాలు, వ్రంత, జక్కర, ఏఱు, జాల్వ, వరఁత, వంత అనఁగా నదికి పేర్లు.

గీ. మిన్నువాఁకయు మిన్నేఱు మిన్నుకొలఁకు
తెలివఱఁతయును ముత్త్రోవదిమ్మరి చద
రేఱు పాఁగుమడువును ముయ్యేఱు వేల్పు
టేఱు మిన్వాఁకనా గంగకెసఁగె పేళ్ళు. 267

మిన్నువాఁక, మిన్నేఱు, మిన్నుకొలఁకు, తెలివఱఁతి, ముత్త్రోవ ద్రిమ్మరి, చదరేఱు, పాఁడుగుమడువు, ముయ్యేఱు, వేల్పుటేఱు, మిన్వాఁక ఇవి గంగకు పేళ్ళు.

గీ. జమున జమునిసైదోడన యమునపేళ్ళు
వెలసె; జమ్మేఱనంగ జంబేఱనంగ
నగును జాంబూనదికి పేళ్లు; నట్టెడయున
సారువయు వంతెనయున సారిసాఁకు
సేతువునకు నభిఖ్యలై చెల్లె భువిని. 268

జమున, జమునిసైదోడు ఇవి యమునానది పేర్లు. జమ్మేఱు, జంబేఱు ఇవి జాంబూనదికి పేరు. నట్టెడ, సారువ, వంతెన అనఁగా సేతువునకు పేర్లు.

క. పఱదయు నంపాచారము
పఱతియు నోడికయు వెల్లిపట్టు పఱదయుఁ
పఱతయు వెల్లుక వెల్లువ
పఱవయు నిట్టయనఁగను బ్రవాహముపేళ్ల. 269

పఱద, అంపాచారము, పఱతి, ఓడిక, వెల్లిపట్టు, పఱద, పఱత, వెల్లుక, వెల్లువ, పఱవ, నిట్ట అనఁగా ప్రవాహమునకు పేళ్ళు.

గీ. తొట్టువైవాఱు జాల్కాలను తొరఁగు నోడి
గల్లు వెల్లువగట్టును వెల్లివిరియు

వెల్లిపోవమును పరగును వెలివిరియు న
నంగ ప్రవాహంబునకు పేళ్లు నలిననాభ. 270

తోట్రు దైనాలు జాలొాను, తొంగు ఒడిగల్లు, వెల్లువగట్టు
తలిరయు వెల్లిపోడును పరగు, వెలివిరియు అన ప్రవహించుట పేళ్ళు

ఆ. వె. చిలుప కొద్దినీరు జెల్లె స్వల్పోదక
మన నగుఁ, నురుగన నురువనఁగ
నొరు బహువచనము నిత్యంబు నుచ్చిళ్లె
నాఁగ ఫేనమునకు నామములగు 271

చిలుప కొద్దినీరు అన స్వల్పోదకము పేళ్ళు. నురుగు, నురువు, బ
నుచ్చిళ్లు అన ఫేనమునకు పేళ్ళు

గీ. తమ్మియన నీటిబుట్టువు తామరయన
నసలుబుట్టువనఁగ బేళ్ళు నబ్జమునకు
నెసఁగె, చేఁదమ్మి చెందమ్మి యెఱ్ఱదమ్మి
యు మఱి కెందమ్మి నాఁ రక్తకమలమగును. 272

తమ్మి నీటిబుట్టువు తామర, అసలుబుట్టువు అన కమలమునకు
పేళ్ళు చేఁదమ్మి, చెంతమ్మి, ఎఱ్ఱదమ్మి, కెందమ్మి అన రక్తాబ్జము పేళ్ళు

గీ. కలువ తొంగ తోవ కల్వ యుత్పలము పేళ్ళు;
చెంగలువ యెఱ్ఱకలువయు చెందోవయును
చేఁగలువయు ననంగను జెల్లె హల్ల
కమున కాఖ్యలు సంఫుల్ల కమలనేత్ర. 273

కలువ తొంగ, తోవ కల్వ అన ఉత్పలము పేళ్ళు చెంగలువ
ఎఱ్ఱకలువ చెందోవ, చేఁగలువ అన హల్లకమునకు పేళ్ళు.

క. తామరతంప యనంగన్
దామరతంపరి యనంగ దంపర యనఁగన్
నామాళి షండమునకౌ
స్వామీ తూఁడన మృణాల సంజ్ఞ వెలుంగున్ 274

తామరతంపరు, తామరతంపర తంపర అన షండమున పేళ్ళు.
తూఁడుఅన మృణాలము పేరు.

క రేకనఁగను కచ్చనఁగను
రేకన సుమదళములను గుఱించిన పేళ్లౌ
ఆకరుపువ్వన నాకరు
వాకరనం గేసరముల కాఖ్యలుశౌరీ. 275

రేకు, కచ్చు, రేకు అనఁగా పుష్పదళము పేళ్ళు ఆకరుపువ్వు ఆకరువు, ఆకరు అన కింజిల్కములపేళ్లు

గీ. ప్రాఁచి నీరాకు నాచన వారిపర్ణి
పేళ్ళు; దిమ్మ దుద్దనఁగను వెలసె కర్ణి
కాఖ్యలగు; కైవడిముస్తెయనఁగ ముస్తె
యనఁగ కైవర్తికాఖ్యలౌ నంబుజాక్ష. 276

పాఁచి, నీరాకు, నాచు అన వారిపర్ణి పేరు దిమ్మ, దుద్దు అన కమలకర్ణిక పేళ్ళు కైవడిముస్తె ముస్తె అన కైవర్తి పేళ్లు

గీ. చల్లు చిల్లించు పిఁజించు పేళ్లగు జల
సేకమునకు; చిందనఁగను చిల్లనంగ
నుత్కిరము పేళ్లు, కలమరి యొప్పనొకటి
యవని నౌకావరోహకుఁ డగుచు శౌరి. 277

చిల్లు, చిల్లిచు పెంజి చు అనఁగా జలసేకమునకు పేళ్ళు. చిందు, చిల్లు అన ఉత్సర్గము పేళ్ళు. కలమరి అన శాకాగ్రహమునకు పేరు.

గీ. వఱలె చిమ్మనఁగ్రోవినాఁ బుఱటకొమ్ము
యనఁగ బుఱ్ఱటకొమ్మనియనఁగ కొమ్ము
నాఁగ పింజనఁగ్రోవి యనంగనొప్పె
జలవినోదశృంగము పేళ్ళు జలజనాభ. 278

చిమ్మనఁగ్రోవి, బుఱటకొమ్ము, బుఱ్ఱటకొమ్ము, కొమ్ము, పింజనఁ గ్రోవి అనఁగా జలవినోదశృంగము పేళ్ళు.

సీ. పుడమి జంబూద్వీపమునకును తొలుదీవి
దనరు; ప్లక్షద్వీపమునకు జువ్వి
దీవియౌ; పుష్కరద్వీపంబునకుఁ దమ్మి
దీవియౌ; శాల్మలద్వీపమునకు
బూరుగుదీవినాఁ బొసఁగె; క్రౌంచద్వీప
మెన్న దీనికి క్రౌంచెదిన్నెయనఁగ
పేరుజెల్లెను; కుశద్వీపంబునకు ఱెల్లు
దీవియౌ; సింహళద్వీపమునకు

గీ. సింగళంబనఁగను పేరు జెల్లె నాంధ్ర
మునను జేరు; శాకద్వీపమునకు టేకు
దీవియనగు నిగ్గతి తెనుఁగునందు
స్వర్గపతిసుత పద వారివర్గముగిసె 279

తోలుదీవి అనఁగా జంబూద్వీపమునకు పేరు. జువ్విదీవి అన ప్లక్షద్వీపము పేరు. తమ్మిదీవి అన పుష్కరద్వీపము పేరు. బూరుగుదీవి అన శాల్మలద్వీపము పేరు క్రౌంచెదిన్నె అన క్రౌంచద్వీపము పేరు. ఱెల్లుదీవి అనకుశద్వీపము పేరు. సింగళము అన సింహళద్వీపము. టేఁకుదీవి అన శాకద్వీపము పేరు.

వారివర్గుముగిసెను.

కలహంసోత్సాహవృత్తము

సురవితానమకుటరత్న సురుచియుక్తపాదుకా
సురసపత్నగహన వర్గ శుచిశితాంకితాయుధా
సురమునీశహృదయపద్మ సుమరసౌఘబంభరా
సురనదీజనితపదాబ్జ సుగుణరాజిపేటికా 280

గద్య

ఇది శ్రీమదలర్మేలంగోత్తుంగ శృంగారస్తనశృంగసంగత
ధారాధర వేంకటేశ్వర కృపాపాంగలబ్ధ వాగ్వైభవనిరం
తరభాగవతారాధనాధేయతూముకులపవిత్రసర్వేశా
భిధానపుత్త్ర రామదాసప్రణీతంబైనయాంధ్ర
పదనిధానంబను నిఘంటువునందు స్వర్గవ్యో
మదిక్కాలధీవాక్ఛబ్దాదినాట్యపా
తాళభోగినరకవారివర్గకలి
తప్రథమకాండము

సంపూర్ణము.

శ్రీమతే రామానుజాయ నమః.

ఆంధ్ర పదనిధానము.

ద్వితీయకాండము.

భూవర్గు

క. శ్రీరమణీ కుచయుగకా
శ్మీరాంకితకౌస్తుభవిలసిత గరిమా సం
ధ్యారాగ సంయుత సజల
ధారాధర సదృశవక్ష దానవశిక్షా.

వ ఆవధరింపుము. ద్వితీయకాండంబునందలి భూవర్గాది దశ వర్గములను వివరించెద.

ఆ వె. పంటవలఁతి నేల పైఁడిచూలాలును
పుడమి మన్ను మనన భువికభిఖ్య
లలరె; పైర్ల నేల పొలమన నుర్వర
కాఖ్యలౌను శౌరి యసురవైరి. 2

పంటవలఁతి నేల, పైఁడిచూలాలు, పుడమి, మన్ను మను అన భూమిపేర్లు. పైర్లనేల, పొలము అన ఉర్వరపేళ్ళు.

గీ. చౌటనేలయు మఱియు నూసరము కారు
నేల యొద్దడినేలనా నెగడె నూష
రాఖ్యలై; మిత్తినాఁగ మన్ననఁగ మృత్తి
కాఖ్యలౌ భక్తమందార యఘవిదార. 3

చౌటనేల, ఊసరము, కారునేల, ఎద్దడినేల అనఁగ ఊషరభూమి పేళ్ళు. మిత్తి, మన్ను అనఁగా మృత్తికపేళ్ళు.

ఆ.వె. నలుచదరము నంకణంబన స్థలికాఖ్య
లలరె, నొడ్డుమిట్ట వెలిగడయును
మెట్ట మిఱ్ఱునేల మెరకనా నున్నత
భూమికాఖ్యలౌను బుధనుతాఖ్య. 4

నలుచదరము, అంకణము అన స్థలముపేర్లు. ఒడ్డు, మిట్ట వెలిగడ మెట్ట, మిఱ్ఱునేల, మెరక అన ఉన్నతభూమిపేళ్ళు

క. పంగిడి యొగ్గం బోదము
పంగెన గోయి గొల్లమునవపాతముపేళ్లు
ప్పొంగఁదెలుంగున; పుట్టయ
నంగను వల్మీకమౌను నాళీకాక్షా. 5

పంగిడి, ఒగ్గము, ఓదము, పంగెన, గోయి, గొల్లము అన అవపాతముపేర్లు. పుట్ట అన వల్మీకముపేరు.

ఆ.వె. బడువ వ్రంత గోయ్యి బాడువ గొల్లంబు
నొరకమనఁగ గర్తమొప్పు; కనుమ
యోనికట్టు నరవ యొప్పుకుధరమధ్య
నంధిమార్గమునకు సారసాక్ష. 6

బడువ, వ్రంత, గోయ్యి, బాడువ, గొల్లము, ఒరకము అన గర్తముపేళ్ళు. కనుమ, ఓనికట్టు, నరవ అన కుధరమధ్యసంధిమార్గముపేళ్ళు

ఆ.వె. గరుము గరుపనేల గరుసు గులకఱాతి
నేల గరువు మొరపునేల యనఁగ
శర్కరిలముపేళ్లు; జగమనంగ జగత్తు
నామధేయమౌను నలిననాభ. 7

గరుము, గరుపనేల, గరుసు, గులకతాలినేల, గరువు మొరపనేల ఇవి శర్కరిలముపేళ్ళు. జగము ఇదిజగత్తుపేరు.

గీ. మేరయన యెల్లనాఁ బొలిమేరయనఁగ
సరుదనఁగ గడియనఁగను కరియనంగ
సీమకునభిఖ్యలై భువిచెలఁగెను; పెను
మసనమన వారణాసినామంబు శౌరి. 8

మేర, ఎల్ల, పొలిమేర, సరుదు, గడి, కరి ఇవిసీమకుపేళ్ళు. పెనుమసనము అన వారణాసిపేరు.

గీ. వఱలె మసనం బొలికిమిట్ట వల్లెకాడు
నా శ్మశానాఖ్యలౌ; తెన్ను నంగ నడవ
నాఁగ తెరువన దారియనంగ త్రోవ
నాఁగ తెర్వన మార్గంబునకును పేళ్ళు. 9

మసనము, ఒలికిమిట్ట, వల్లెకాడు అనఁగా శ్మశానముపేళ్ళు, తెన్ను నడవ, తెరువు, దారి, త్రోవ, తెర్వు అనఁగా మార్గమునకు పేళ్ళు

గీ. వీది క్రంత సందును సంది వెలసె సంధి
వీధిపే; ర్లగ్రహారంబు పేరగు బహు
వచనమునను నల్లిండ్లన వాసవాది
వందితపదాంబుజాత భూవర్గ ముగిసె. 10

వీది, క్రంత, సందు, సంది అనఁగ సంధిమార్గముపేళ్ళు. బ॥ నల్లిండ్లు అనఁగా అగ్రహారముపేరు.

భూవర్గముగిసెను.

పురవర్గ

గీ. వెలసె పట్నము ప్రోలును వీడన నగ
రమునకగుచు; శాఖానగరమున కాఖ్య
పేఁటయననొప్పె; గ్రామంబుపేళ్లు నూరు
కుప్పమన కొట్టికయనంగ కొటికయనఁగ. 11

పట్నము, ప్రోలు, వీఁడు అనఁగా నగరమునకుపేళ్ళు. పేఁటఅన శాఖానగరముపేరు. ఊరు, కుప్పము, కొట్టిక, కొటిక అనఁగా గ్రామమునకుపేళ్ళు.

గీ. పల్లె పల్లియు పాలమును పాళెమనఁగ
పల్లికాఖ్యలుదనరె; వ్రేపల్లె గొల్ల
పల్లెయన ఘోషకాఖ్యలుబరగె రాచ
వీడనఁగ రాజధానికిపేరు శౌరి 12

పల్లె, పల్లియ, పాలము, పాళెము అనఁగా పల్లెకుపేళ్ళు. వ్రేపల్లె గొల్లపల్లి అన ఘోషకుపేళ్ళు. రాచవీడు అన రాజధానికిపేరు.

గీ. గూడెమనఁగ కాగూరన గోడెమనఁగ
కుప్పమన పక్కణముపేళ్ళునొప్పె; నగరు
నాఁ వటారమనంగను నవరనంగ
నగు వటారన రాజగృహంబుపేళ్లు. 13

గూడెము, కాగూరు, గోడెము, కుప్పము అనఁగా పక్కణముపేళ్ళు. నగరు, వటారము, నవరు, వటారు అన రాజగృహముపేళ్ళు.

గీ. కొలువు కూటా మజారంబు కూట మోల
గంబు హాజార మంగడి క్రంత మఱియు

రచ్చయును దివాణము హజారంబు కొలువు
కూటమన సభకాఖ్యలౌ కోమలాంగ. 14

కొలువు, కూటాము, అజారము, కూటము, ఓలగము, హజారము, అంగడి, క్రంతి, రచ్చ, దివాణము, హజారము, కొలువుకూటము అనఁగా సభకుపేళ్ళు.

గీ. రచ్చపట్టన చదురన రచ్చకొట్ట
మనఁగ పడసాల యనఁగను హజురనంగ
బరగె ధరణిసభామండపంబుపేళ్ళు;
నదితిసుతపతినుతపాద యఘవిభేద. 15

రచ్చపట్టు, చదురు, రచ్చకొట్టము, పడసాల, హజురు అనఁగా సభామండపమునకుపేళ్ళు.

క. మేలిల్లన మేడయనన్
మాళిగయన యుప్పరిగయు మాడువనంగన్
మాలెయు మాడుగు నోవరి
నా లక్ష్మీనాథ! సౌధ నామంబులగున్. 16

మేలిల్లు, మేడ, మాళిగ, ఉప్పరిగ, మాడువ, మాలె, మాడుగు, ఓవరి అనఁగా సౌధమునకుపేళ్ళు.

ఆ.వె. ఇల్లు గిము సాల యిక్కయండ యనంగ
గృహమున కభిఖ్యలెసఁగె, మిద్దె
మిద్దెయిల్లు మచ్చు మిద్దియయన నర్ధ
సౌధమునకుపేళ్లు చక్రహస్త. 17

ఇల్లు గిము, సాల, ఇక్క, అండ అనఁగా గృహమునకుపేళ్ళు. మిద్దె, మిద్దెయిల్లు, మచ్చు, మిద్దియ అన అర్ధసౌధము (పైనకప్పులేక చెక్కలు గచ్చుతో కప్పినది).

క. కోలారము కొల్లారును
సాలయునం దొట్టికట్టు చౌసాలయు నల్
సాల బవంతి కొలారన
పోలె చతుశ్శాలపేళ్లు భోగిశయానా. 18

కోలారము, కొల్లారు, సాల, తొట్టికట్టు, చౌసాల, నిల్సాల, బవంతి, కొలారు అన చతుశ్శాలపేళ్ళు.

గీ. అంగడియు దుకాణంబని యన పసారు
నాఁగ మఱి పచారంబనినం బసార
మనఁగ నాపణమునకుపే; ళ్లంకణంబు
ముంగిలియునంగ నంగణమునకుపేళ్ళు. 19

అంగడి, దుకాణము, పసారు, పచారము, పసారము అనఁగా అపణముపేళ్ళు. అంకణము, ముంగిలి అన అంగణముపేళ్ళు.

గీ బానసం బడసాలయు వంటసాల
యనమహానసమున కాఖ్యలయ్యె; నాకుఁ
జవికె రుసిసాల యన పర్ణశాలకాఖ్య
లగును తెమ్మఁగున శాతకుంభాంబరధర. 20

బానసము, అడసాల, వంటసాల అనఁగ మహానసమునకుపేళ్ళు. అవి జవిక, రుసిసాల ఇవిపర్ణశాలకుపేళ్ళు.

క. వనరుహాలోచన కొట్టడి
యన యుగాణింబన గదియన యఱ్ఱయునం
గనుపంటసాలయనఁగను
దనరెను కోష్ఠంబుపేళ్ళు దానవవైరీ. 21

కొట్టడి, ఉగాణము, గది, అఱ్ఱ, పంటసాల ఇవి కోష్ఠమునకు పేళ్ళు.

క. కావలియిలు కొణజా తల
చావడి పాదికట్టు మఱి వసారాయనఁగన్
దేవనుత గృహాంగణసభ
కీవసుమతి పేళ్లుఁదనరి యెసఁగెఁ దెలుఁగునన్ 22

కావలియిలు, కొణజా, తలచావడి, పాదికట్టు, వసారా అనఁగా గృహాంగణసభకు పేళ్ళు.

గీ. వారిజాక్ష! వసారా వసార యోర
పాక పంచాదియును పంచపాక యన గృ
హాంగణకుటీరమునకాఖ్యలగు సురారి
త్రిభువనవిహారి శ్రీవధూహృద్విహారి. 23

వసారా, వసార, ఓరపాక, పంచాది, పంచపాక అనఁగా గృహాంగణకుటీరమునకుఁ బేళ్ళు.

గీ. అశ్వశాలకుపేళ్ళు లాయంబు సాహి
ణంబు మందడియనఁగ న్యాయంబయియల
రారె; యెకరాయనంగ సజ్జారమనఁగ
వెలసె గజశాలకాఖ్యలు జలదమూర్తి. 24

లాయము, సాహిణము, మందడి అనఁగా అశ్వశాలకు పేళ్ళు. ఎకరా సజ్జారము అనఁగా గజశాలకు పేళ్ళు.

క. మొగసాలయు మోసాలయు
మొగసల మోసల హజారము నజారంబున్
నెగడె ప్రఘణంబునకు పే
ళ్లగుచు దెలుంగునను దివ్యహాటకచేలా. 25

మొగసాల, మోసాల, మొగసల, మోసల, హజారము, నజారము అనఁగ ప్రఘణముపేళ్ళు.

గీ. లోఁగడయు కుందకంబును లోఁగలి యడ
కంబునా గృహాంతర్భాగ మంబుజాక్ష!
యమరెఁ; నట్టిల్లు నైనిల్లు నయినిలనఁగ
నలరె నంతర్గృహంబున కాఖ్యలగుచు. 26

లోఁగడ, కుందకము, లోఁగలి, అడకము అన గృహాంతర్భాగము పేళ్ళు. నట్టిల్లు, ఐనిల్లు, అయినయిలు అన అంతర్గృహంబునకు పేళ్ళు

క. అంతఃపురమున కాఖ్యలు
నంతిపురము రాణివాస మంతిపురియనఁగా
వంతుగానె తెలుఁగునను శ్రీ
కాంతాహృదయాబ్జభృంగ ఖగపతురంగా. 27

అంతిపురము, రాణివాసము, అంతిపురి అనఁగా అంతఃపురమునకు పేళ్ళు

గీ. తలదువారము మొగలివాకిలి యుఁదల
సాల దలవాకిలియనంగ నాలుగిలను
వెలసె భువిముఖద్వారంబుపేళ్లు; నట్ట
మునకు నట్టడియనిపేరు మురవిదారి. 28

తలదువారము, మొగలివాకిలి, తలసాల, తలవాకిలి అన ముఖద్వారమునకు పేళ్ళు. అట్టడి అనఁగా అట్టమునకు పేరు.

గీ. గుంబమన సరబడియన గుమ్మమనఁగ
వసుధపై దోరమనఁగ దువారమనఁగ
ద్వారమైయొప్పు; గోపురద్వారమునకు
గవఁకు గవనన పేళ్లొప్పు కంధిశయన. 29

గుంబము, సరబడి, గుమ్మము, వాకిలి, దోరము, దువారము అనఁగా ద్వారమునకు పేళ్ళు. గవఁకు, గవను అనఁగా గోపురద్వారమునకు పేళ్ళు.

గీ. ఆమువఱియు సలంగంబు నాళువఱియు
కోట ప్రహరియనంగ నెన్నఁగను సాల
మునకభిఖ్యలు; క్రొత్తడమనఁగ కోట
బురుజనంగ నట్టాలకమునకు పేళ్లు. 30

ఆమువఱి, అలంగము, ఆళువఱి, కోట, ప్రహరి అన సాలమునకు పేళ్ళు. క్రొత్తడము, కోటబురుజు అనఁగా అట్టాలకమునకు పేళ్ళు.

గీ. కంపకోటయు కట్టువ కాట్రగడయు
నలవ యనప్రాంతతముపేళ్లు; వెలుగు వెనుగు
తడుకు నాఁగను స్వల్పప్రాంతతముపేళ్ళు;
గోడయన కుడ్యనామమౌ కోమలాంగ. 31

కంపకోట, కట్టువ, కాట్రగడ, అలవ అన ప్రాంతతము పేళ్లు. వెలుగు రూ. వెల్గు వెనుగు, తడుక అనఁగ స్వల్పప్రాంతతము పేళ్లు. గోడ అన కుడ్యమునకు పేరు.

గీ. ఇడుపనఁగ కుడ్యపార్శ్వాఖ్య యొసఁగెభువిని;
భిత్త్యధోపార్శ్వభాగంబు పేళ్లు తిన్నె
యోరనాఁ జెల్లె; సోదయు గారయనఁగ
గచ్చనఁగ కుడ్యలేప్యాఖ్య లెచ్చెశౌరి. 32

ఇడుప అన కుడ్యపార్శ్వము పేరు. తిన్నె, ఓర అనఁగా కుడ్యమున కధోపార్శ్వభాగము పేళ్లు. సోద, గార, గచ్చు అనఁగా కుడ్యలేప్యమునకు పేళ్ళు.

గీ. కొప్పనఁగ వెన్నునా నడికొప్పనంగ
మొగడునా గృహోపరిశృంగమగును; నిడుప
కమ్మి చేరడు దారసాకయును దార
బందమన ద్వారబంధమౌ భవవిదారి 33

కొప్పు, వెన్ను. నడికొప్పు, మొగడు గృహోపరిశృంగమునకు పేళ్ళు. నిడుపకమ్మి చేరడు, దారసాక, దారబంధము అన ద్వారబంధముపేళ్లు.

ఆ.వె. క్షితిని సోరణంబు కిటికీయనంగను
నిత్యబహుపచనమున నెలకొనినను
సోర్ణగండ్లనంగ సోరణగండ్లన
వఱలె పేళ్లు భువి గవాక్షమునకు 34

సోరణము, కిటికీ, బ సోర్ణగండ్లు, సోరణగండ్లు, ఇవిగవాక్షులపేళ్లు

గీ. చూరనంగ కోణిగయు వాచూరనంగ
వెలిసె యనఁగ వలీకంబుపేళ్లు; చూరు
కమ్మియన చూరుమొగ్గనాఁగ మఱిచూరు
పట్టెయనఁగ గోపానసివడసెపేళ్లు. 35

చూరు, కోణిగ, వాచూరు, వెలిసె ఇవి వలీకమునకుపేళ్లు. చూరు కమ్మి, చూరుమొగ్గ, చూరుపట్టె ఇవి గోపానసికిపేళ్ళు.

క. తిన్నెయు జగ్గిలె యరుఁగును
తిన్నియ జగ జవిలె జగిలె తీనియ తీనెఁ
బన్నుగ నెన్నుగ వేదిక
కు న్నామములమరె కలుషకుంజరసింహా. 36

తిన్నె, జగ్గిలె, అరుఁగు, తిన్నియ, జగ, జవిలె, జగిలె, తీనియ, తీనె అనఁగా వేదికకు పేళ్ళు.

గీ. దోరణయును బిబ్బియన దోరణమన
తోరణాఖ్యలగు; మొసలిదోరణమన
మొసలిబిబ్బియనంగను మొనసె మకర
తోరణమునకభిఖ్యలు తోయజాక్ష. 37

దోరణ, బిబ్బి, దోరణము అనఁగా తోరణమునకు పేళ్ళు. మొసలిదోరణము, మొసలిబిబ్బి అనఁగా మకరతోరణము పేళ్ళు.

గీ. చప్రమన కురాళంబన చప్పరమన
పందిరియు పందిలియనంగ బరగకాయ
మానమునకొప్పె; తమగంబు మంచెయనఁగఁ
దనరెమంచాఖ్యలై ఘోరదానవారి. 38

చప్రిము, కురాళము, చప్పరము, పందిరి, పందిలి అనఁగా కాయమానము పేళ్ళు. తమగము, మంచె అన మంచకు పేళ్ళు.

గీ. కుందయన కంబమనఁగను కూచమనఁగ
మొక్కరంబన గడయన మొకరమనఁగ
నిట్టనా రాడనంగను నెగడె భువిని
స్తంభమునకాఖ్యలై శాతకుంభచేల. 39

కుంద, కంబము, కూచము, మొక్కరము, గడ, మొకరము, నిట్టి, రాడు అనఁగా స్తంభమునకు పేళ్ళు.

గీ. పరికనా ముగ్గనఁగ రంగవల్లికాఖ్య
లగు; గడప కడపయన దేహలికిపేళ్ల
లరె తెలుఁగున; కప్పుబల్లయన నుత్త
రాసియనగ నాసాఖ్యలౌ వాసుదేవ. 40

పరిక, ముగ్గు అన రంగవల్లి పేళ్ళు. గడప, కడప అన దేహలికి పేళ్ళు. కప్పుబల్ల, ఉత్తరాసి అనఁ నాసకు పేళ్ళు.

గీ. తూపురాణి యొప్పరమును తూపురాణ
తూపురాణము జలదారితూమన జల
ధారకాఖ్యలగును; దుంధుమారమునకు
నౌను దూగలి కలిదూపమనఁగ పేళ్ళు. 41

తూపురాణి, ఒప్పరము, తూపురాణ, తూపురాణము, జలదారి, తూము అనఁగా జలధారకు పేళ్ళు. దూగలి, కలిదూపము అనఁగా దుంధుమారమునకు పేళ్ళు.

గీ. ఓల మంతరు వంతస్తు నోలిమియును
బుఱ్ఱంగు మఱుఁగుచోటియును బరఁగె వేశ్మ
భువి రహస్స్థలమునకు నివియు పేరు
తెలుఁగుబ సనుపింపిల్లె దేవదేవ. 42

ఓలము, అంతరువు, అంతస్తు, ఒలిమి, బ్రుంగు, మఱుఁగచోటు, ఇయును అనఁగా రహస్యస్థలమునకు పేర్లు.

గీ. ఆసరా యండయును దెస యాటపట్టు
నూఁత యానిక యును బ్రాపు నూఁతమనఁగ
నాశ్రియంబునకాఖ్యలు; నండగాను
ప్రాపుగాను నాశ్రయించుటకోపు పేళ్లు. 43

ఆసరా, అండ. దెస, ఆటపట్టు, ఊఁత, ఆనిక, ప్రాపు, ఊఁతము అన ఆశ్రయమునకు పేళ్ళు. అండగాను, ప్రాపుగాను అన ఆశ్రయించు పేళ్ళు

సీ. ఇక్క యిక్కువ యండ యిమ్ము కలఁకు చక్కి
యెడ యునుకువ బస యిరువు మనికి
యునికి యిరవు రావు మనకువ తానంబు
నెల వాటపట్టును కలను తెంకి
తానకంబును టెంకి తావలంబు బిడారు
విడిమట్టు చక్కటి వీడుపట్టు
నట్టు బిడారంబు పట్టు టెంకియు తావు
నన నివాసస్థానమునకు పేళ్ళు;
గీ. చక్కి నెలఁకువ చోటును చక్కటి నెల
నట్టు పొలము బిడారును నిట్ట నెప్పు
వలతి నెలవును సీమయు పట్టు మనికి
తావన ప్రదేశపుంబేళ్లు దానవారి. 44

ఇక్క, ఇక్కువ, అంక, ఇమ్మ, కలఁకు చక్క, ఎడ, ఉనుకువ, బస ఠావు, మనికి, ఉనికి ఇరవు, గావు మనువు, తానకు, నెలవు, ఆటపట్టు కలను, తెంకి, తానకం, టెంకి, తావలము బిడారు, విడిపట్టు, చక్కటి, వీడుపట్టు, నట్టు బిడారము, పట్టు టెంకియ, తావు అనఁగ వాసస్థానమునకు పేళ్ళు. చక్కి, నెలకువ, చోటు చక్కటి, నెల నట్టు, పొలము, బిడారు, నిట్టు, నెప్పు, నలువు, నెలవు, సీమ, పట్టు, చవికి, తావు ఇవి ప్రదేశమునకు పేళ్లు.

గీ. కాణయాచి కాణాచియు పూనె పేళ్ళు
పుడమిని చిరకాలస్థానమునకు నొప్పు
తెలుఁగుపల్కులను పురప్రదేశమునకు
నామధేయంబు తలపీడు నాఁగ శౌరి. 45

కాణయాచి, కాణాచి ఇవి చిరకాలస్థానమునకు పేళ్ళు తలపీడు ఇది పురప్రదేశమునకు పేరు.

పంచపాదిగీ. మెట్టు మేటికి పావంచ మేలుకట్టు
నింక మెట్టిక సోపనం బేకవచన
మందు తాప బహువచనమందు తంతి
యలును పావటీలనఁగను తెలుఁగునందు
నొప్పు సోపానమార్గ యుగశయన. 46

మెట్టు, మేటిక, పావంచ, మేలుకట్టు, మెట్టిక, సోపనము, ఏ తాప, బ తంతియలు, పావటీలు అన సోపానములకు పేళ్ళు

క. అణియము నాడు సీమయు
నాడెమును విలాతి నేల యన నాడిక మా
గానియనఁ దేశాఖ్యలు
దానవరాణ్మత్తగజ వితానమృగేంద్రా. 47

అణియము, నాడు, సీమ, అణెము, విలాతి, నేల నాడిక, మాగాని అనఁగా దేశమునకు పేళ్ళు.

గీ. గుజరాతి గుజ్జరాతియు
గుజరీయును గుజ్జరీయగును ఘూర్జరముౘ
నిజముగ; నొడ్డాదియనఁగ
నజనుత యోఢ్రంబుపేరు లాంధ్రముననగుౘ. 48

గుజరాతి, గుజ్జరాతి, గుజరీ, గుజ్జరీ అన ఘూర్జరదేశము పేళ్లు. ఒడ్డాది అన ఓఢ్రదేశము పేరు.

సీ. అవని హరుముంజి హర్ముంజియనఁగ దివ్య
పశ్రాక్తికోత్పత్తిదేశ నామంబులయ్యె
చెలఁగెను; సిరాజియును సిరాజీయననఁగు
దివ్యఖడ్గకృతోత్పత్తి దేశమునకు. 49

హరుముంజి, హర్ముంజి అనఁగా దివ్యశాక్తికోత్పత్తియగుదేశము పేళ్ళు. సిరాజి, సిరాజీ అనఁగాదివ్యమైనఖడ్గములు చేపెడునొకానొకదేశము పేరు

గీ. వస్తువసన! గృహచ్ఛేదనవస్తువునకు
నలరె నోడబిల్లయు గూనయనఁగ నాఖ్య
నికరమలరుచు వీడుచేరికపలుకుల
వరుసతో తెలుఁగున పురవర్గ ముగిసె. 50

ఓడబిల్ల, గూన అనఁగా గృహము కప్పెడువృత్తికాది వస్తువునకు పేళ్లు.

పు ర వ ర్గ ము గి సె ను.

శైలవర్గు

గీ. వేజెగట్టు పొంగట్టు జేజేలకొండ
పైఁడిగుబ్బలినాఁగను బఁగ మేరు
ప్రసకభిఖ్యలు; కొంచగట్టనఁగ కొంచ
నాఁగ క్రౌంచాద్రిపేళ్ళు నాగవరద. 51

జే గట్టు, పొంగట్టు జేజేలకొండ, పైఁడిగుబ్బలి అన మేరుపర్వతము పేళ్ళు కొంచగట్టు, కొంచ అనఁగ క్రౌంచాద్రిపేళ్ళు.

క. చలికొండ యీమదరి వలి
మలయు వడఁకుకొండ మంచుమలయనఁగ మఱిఁ
తెలికొండ గట్లఱేఁడన
నలరె హిమాద్రికి నభిఖ్యలగుచు ముకుందా. 52

చలికొండ, ఈమదరి, వలిమల, వడఁకుకొండ, మంచుమల, తెల్లికొండ, గట్లఱేఁడు అనఁగా హిమాచలము పేళ్ళు.

గీ. కప్పుమల కాటుకమలయునొప్పు నంజ
నాద్రిపేళ్లయి; తావిగట్టనఁగ గంధ
పుమలనా గంధమాదనమునకు పేళ్లు;
మందుమలయన ద్రోణాద్రిచెందెపేరు. 53

కప్పుమల, కాటుకమల అనఁగ అంజనాద్రిపేళ్ళు. తావిగట్టు, గంధపుమల అన గంధమాదనము పేళ్ళు. మందుమల అన ద్రోణాద్రిపేరు.

గీ. తరిమలయును కవ్వపుగొండ తనరె మంథ
రాద్రికాఖ్యలు; చక్రవాళాఖ్యయు సుడి

గట్టనఁగనొప్పెనిల; చేఁతగట్టనంగ
వెలసె కృతకాద్రినామంబు విమలచరిత.

తరిమల, కవ్వపుఁగొండ అనఁగ మంథరాచలము పేళ్ళు. సుడ
[illegible] చక్రవాళము పేరు. చేఁతగట్టు అనఁగా కృతకాద్రి పేరు.

గీ. పుట్టుగట్టు పొడుపుకొండ మునుమలయనఁ
దనరె నుదయాద్రికాఖ్యలు ధరణిఁ దెనుఁగు
నందుఁ గ్రుంకుడుగట్టన నామధేయ
మమరె నస్తాచలంబున కమరవినుత. 56

పుట్టుగట్టు, పొడుపుకొండ, మునుమల అన ఉదయాద్రి పేళ్ళు
క్రుంకుడుగట్టు ఇది యస్తాద్రికి పేరు.

క. కరువయు కొండయు గుబ్బలి
దరిగుండును మెట్టు నేలతాల్పు మలయుఁగ
ట్టరయఁగ తిప్పయనంగ కు
ధరమునకు నభిఖ్యలలరె దనుసుతవైరీ. 57

కరువ, కొండ, గుబ్బలి, దరిగుండు, మెట్టు, నేలతాల్పు మల
గట్టు, తిప్ప ఇవి కుధరము పేళ్ళు.

గీ. కొప్పరంబన క్రేపన కొప్రమనఁగ
కొమ్మనఁగ సిగరంబన కొపురమనఁగ
పేటనఁగ మోరనంగను పేళ్లు శృంగ
మునకు దనరారె సజలవార్ముక్ఛరీర. 57

కొప్పరము, క్రేపు, కొప్రము, కొమ్ము, సిగరము, కొపురము,
పేటు, మోరు అనఁగా శృంగమునకు పేళ్ళు.

పంచపాది గీ. కలు చలుప రాయి ఱా ఱాయి కల్లు చట్టు
నా శిలకు పేళ్లు; చట్రాయి నాఁగ మిడుగు

నాఁగ కఠినోపలముపేళ్లు; నాఁపరాయి
చలుప చట్రాయి బండయు చాఁపఱాయి
యన విశాలోపలముపేళ్లు హరిహయనుత. 58

కలు, ఎలుప, రాయి, ఱా, ఱాయి, కల్లు, చట్టు అన శిలకుపేళ్ళు. [illegible], మిడు అనఁగా కఠినశిలకు పేళ్ళు. నాఁపరాయి, చలుప, చట్రా బండ, చాఁపఱాయి అన విశాలమైనశిలకు పేళ్ళు.

కలుఁగు గవి బొఱియ గని గొబ
బెలము సొరంగము పడఁక బిలమునకాఖ్యల్;
సెల మలకాలువ వాఁగును
సెలజాల్మలయేఱనంగ చెలఁగె ఝురాఖ్యల్. 59

కలుఁగు, గవి, బొఱియ, గని, గొబ, బెలము, సొరంగము, పడఁక [illegible]గా బిలమునకు పేళ్ళు. సెల, మలకాలువ, వాఁగు, సెలజాలు, మల ఱు అన ఝురమునకు పేళ్ళు.

చఱియయన కొండచఱియన చఱియనఁగ ప్ర
పాతనామంబులగు; గిరిపల్వలమున
కాఖ్య దోనయననొ; దడియ ననుపత్య
'కాఖ్యయగు భువనవిహారి యఘవిదారి. 60

చఱియ, కొఁడచఱియ, చఱి అనఁగ ప్రపాతముపేళ్ళు. దొన రిపల్వలము పేళ్ళు. దడియ అన ఉపత్యక పేరు.

రువయన కుధరోపరిసరణిపేరు
రగె; నెత్తమునా ధరోపరివిశాల
భూమికాహ్వయమా దితిపుత్రరాజ
నదవానల యీశైలవర్గు ముగిసె. 61

కురువ అనఁగా పర్వతముమీదిమార్గము పేరు. నెత్తము అనఁగా పర్వత దివిశాలభూమికి పేరు. శైలవర్గు ముగిసెను.

వనౌషధివర్గ

ఆ. వె. కారు కోన యడవి కాన పొలము డొంక
యనఁగ పేళ్ళదనరె యటవికిలను;
పేరడవియు లొంక వెలసె మహారణ్య
మున కభిఖ్యలగుచు దనుజనాశ. 62

కారు, కోన, అడవి, కాన, పొలము, డొంక అనఁగా అరణ్యము పేళ్ళు. పేరడవి, లొంక అన మహారణ్యము పేళ్ళు.

గీ. తోఁట యెలతోఁట యారెము తోఁపనంగ
నలరె నారామమునకాఖ్యలగుచు; నాట
తోఁటయనఁగ సింగారపుఁదోఁటయనఁగ
నమరె నుద్యానవనమున కాఖ్యలు హరి. 63

తోఁట, ఎలతోఁట, ఆరెము, తోఁపు అనఁగా ఆరామమునకు పేళ్ళు. ఆటతోఁట, సింగారపుఁదోట అన ఉద్యానవనమునకు పేళ్ళు.

ఆ.వె. మ్రాను పుడమిబుట్టు మాఁకును మ్రాఁకన
వృక్షమునకుపేళ్ళు వెలసె; కవట
కొమ్మ మండ లేట కొమయన శాఖ క
భిఖ్యలౌను భోగిభిత్తురంగ. 64

మ్రాను, పుడమిబుట్టు, మాఁకు, మ్రాఁకు అన వృక్షమునకు పేళ్ళు. కవట, కొమ్మ, మండ, లేఁట, కొమ అన శాఖకు పేళ్ళు.

ఆ.వె. రెమ్మ రివట రివ్వ రెంబ రెబ్బయు జొంప
మన నిలనుపశాఖ కాఖ్యలౌను;

చివ్వ చివక సురిగ చువ్వ చువకయన
మృదులతరుణశాఖకొదవె పేళ్ళు. 65

రెమ్మ, రివట, రివ్వ, రెంబ, రెబ్బ, బొంవము అన ఉపశాఖ పేళ్ళు. చివక, చివ్వ, సురిగ, చువ్వ, చువక అన మృదుత్వమైనలేఁత శాఖపేళ్ళు.

గీ. కొమ్మ చివరయు సుదియును కొన యనంగ
నమరె వృక్షాగ్రమునకాఖ్యలగుచు భువిని;
మోటు మ్రోఁడును మోడన నేటుకొనెను
స్థాణువున కాఖ్యలై ఫుల్లసారసాక్షి. 66

కొమ్మ, చివర, సుది, కొన అనఁగ వృక్షాగ్రమునకు పేళ్ళు. మోటు మ్రోఁడు, మోడు అనఁగా స్థాణువు పేళ్ళు.

గీ. కందయన దుంపనాఁగను గడ్డయనఁగ
కందమునకు నభిఖ్యలుగలిగె భువిని;
వేఱనంగను మొదలన వృక్షమూల
మునకుపేళ్లగు కలుషారి మురవిదారి 67

కంద, దుంప, గడ్డ ఇవి కందముపేళ్ళు. వేఱు, మొదలు ఇవి వృక్షమూలమునకుపేళ్ళు.

క. తీఁగయనం దీవియనాఁ
దీఁగియయన దీవెనాఁగ తీవయనంగన్
దీఁగెయనన్ లతకాఖ్యలు
నాగశయన మానిపక్షు నాళీకాక్షా. 68

తీఁగె, తీవియ, తీఁగియ, తీవె, తీవ, తీఁగె ఇవిలతకుపేళ్ళు.

గీ. పర్ణమునకాఖ్య యాకౌను; బంక బంద
న యన వృక్షసారమునకునామమగును;

చొక్కు నెండాకు చొక్కాకు చొరగనంగ
శుష్కపత్రంబునకుపేళ్లు సుందరాంగ 69

ఆకు అన పర్ణముపేరు. బంక, బందన అన వృక్షసారముపేళ్ళు. చొక్కు, ఎండాకు, చొక్కాకు, చొరగు అన శుష్కపత్రముపేళ్ళు

౧. పక్వపర్ణంబునకుపేళ్ళు పండుటాకు
నాఁగ పండాకు కారాకు నాఁగ నొప్పు;
తొఱ్ఱ తొఱ తొఱటయు డొంగు తొఱ్ఱయనఁగ
కోటరమునకభిఖ్యలు కోమలాంగ. 70

పండుటాకు, పండాక, కారాకు అన పక్వపర్ణముపేళ్ళు. తొఱ్ఱ, తొఱ, తొఱట, డొంగు, తొఱ్ఱ అనఁగా కోటరముపేళ్ళు.

ఇవురన నిగురన చిదుమన
చివురన ననయన తలిరన చిగురనఁగను ప
ల్లవమునకు పేళ్ళుదనరెను
జలముగ్గణలలితగాత్రి సంగరజైత్రీ. 71

ఇవురు, ఇగురు, చిదుము. చివురు, నన, తలిరు, చిగురు అనఁగ పల్లవమునకు పేళ్ళు.

మొవ్వనఁగ మొవనంగను మోవనంగ
తరుణకిసలాంకురముపేళ్ళు దనరె; మొలవ
మొలక యీఁరిక మోకయు మోసునాఁగ
నగు నవీనాంకురమున కాఖ్యలుమురారి. 72

మొవ్వ, మొవు, మోవు అనఁగా తరుణకిసలయాంకురముపేళ్ళు. లవ, మొలక, ఈరిక, మోక, మోసు అన నవీనాంకురముపేళ్ళు.

కనువు గనుపన పర్వాఖ్యలొనరెను; తల
మెత్తు గోరగించును మొలకెత్తు పొటమ

ఱించనఁగ నొప్పు పేళ్లంకురించుటకును;
సదయనంగను పత్త్రజంబుపేరు. 73

కనుపు, గనుపు అన పర్వము పేళ్ళు. తలయెత్తు, కోరగించు, మొలకెత్తు పాటమఱించు అన అంకురించు పేళ్లు. పవ పత్త్రంజము పేరు.

గీ. పువ్వలరు నన పూఁ బువు పుష్పము విరి
యన లతాంతాఖ్యలౌ; మొగ నన యరవిరి
మొగడ మొగ్గనాఁ గోరకమునకుఁ బేళ్ళు
దనరె; రేకు ఱేకన పుష్పదళము పేళ్ళు. 74

పువ్వు, అలరు, నన, పూ, పువు, పుష్పము, విరి అన పుష్పము పేళ్ళు. మొగ, నన, అరవిరి, మొగడ, మొగ్గ అన కోరకమునకు పేళ్ళు. రేకు, ఱేకు అన పుష్పదళము పేళ్ళు.

గీ. పూప పూఁబిందెనాఁగను పుష్పజాల
కమునకాఖ్యలువిలసిల్లె; కాయయన శ
లాటుపేరగు; పండుఫలంబుపేరు;
పృథుఫలముపేరు గొబ్బండు కృష్ణవర్ణ. 75

పూప, పూఁబిందె అనఁగా పుష్పజాలకము పేళ్ళు. కాయ అనఁగా శలాటు పేరు. పండు అనఁగా ఫలము పేరు. గొబ్బండు అనఁగా పృథుఫలము పేరు.

గీ. కనియు మాఁగును మదురును కమియు నుదుర
బండనఁగ పరిపాకాంతఫలముపేళ్లు
నలరె; పిందెయు పిందియ యనఁగ జాల
కంబునకుపేళ్లగును లసితాంబుజాక్ష. 76

కనియు, మాఁగు, మదురు, కమియు, నుదురఁబండు అన పరిపాకాంతఫలము పేళ్ళు. పిందె, పిందియ అనఁగా జాలకము పేళ్ళు.

గీ. పుప్పొడియును బుక్కాయన పుష్పరజము
బూనెపేళ్ళు; పూఁదేనె పూఁదేనియ నన
నీరు కమ్మనీరనఁగను నెగడెను మక
రందంబుపేళ్లయి; తొడిమె వృంతంబు పేరు.

పుప్పొడి, బుక్కాము అనఁగా పుష్పరజము పేళ్ళు. పూఁదేనె, పూఁదేనియ, ననీరు, కమ్మనీరు అన మకరందము పేళ్ళు. తొడిమ యన వృంతము పేరు.

గీ. ఫలరసంబునకాఖ్యయౌ పానకంబు
కందుకముపేరగును గుత్తి చెండు బంతి
నాఁగ నెసఁగున; గుచ్ఛంబునకును పేళ్లు
గుత్తి గుది గొల గెల నాఁగ కోమలాంగ. 78

పానకము అన ఫలరసము పేరు. గుత్తి, చెండు, బంతి అనఁగ కందుకము పేళ్ళు. గుత్తి, గుది, గొల, గెల అనఁగ గుచ్ఛము పేళ్ళు

క. ఇగిరిం చిగుర్చు తలిర్చును
చిగుర్చు తలిరించును ననుచును చిగురుకొను ననన్
జిగిరించన గవిరించన
నగరాద్ధర పల్లవించు నామంబులగున్. 79

ఇగిరించు, ఇగుర్చు, తలిర్చు, చిగుర్చు, తలిరుచు, ననుచు, చిగురుకొను, చిగిరించు, ఇవిరించు అన పల్లవించు పేళ్ళు.

గీ. విరియు నను మను పూచును పిందులు పొదురు
నంచనామంబులయ్యె పుష్పించుటకును
లలి పిసాళి యువ్వాయి న వ్వేలరు రోకు
నెలమి నాఁగ వికాసాఖ్యలెసఁగె శౌరి. 80

విరియు, నసుమ, పూచు, పిక్కుసలు, పొదురు అన పుష్పించుటపేళ్లు. లలి పిసాళి ఉవ్వాయి, నవ్వ, ఎలరు, రోకు, ఎలమి ఇవి వికాసమునకు పేళ్ళు.

గీ. అలరెలర్చును మొగ్గవి చ్చెలరుచు మఱి
విచ్చు తొంగలించును నవ్వ విప్పు విరియు
విరియఁబాఱు విడంగును విక్క_విరియు
చెలఁగునన నామములు వికసించుటకును. 81

అలరు, ఎలర్చు, మొగవిచ్చు, ఎలరుచు, విచ్చు, తొంగలించు, నవ్వ విప్పు, విరియు, విరియఁబాఱు, విడంగును, విక్క_విరియు, చెలఁగు ఇవి వికసించుటకు పేళ్ళు.

క. మొగడించు మోడ్చు మోడుపు
మొగుచు మొవుడు కోరగించు ముడుఁగు మొగుడ్చుక్
మొగుడనఁగా ముకుళించుట
కగు నామము లబ్జనయన యంబుధిశయనా. 82

మొగడించు, మోడ్చు, మోడుపు, మొగుచు, మొవుడు, కోరగించు, ముడుఁగు, మొగుడ్చు, మొగుడు అనఁగ ముకుళించుటపేళ్లు.

ఆ.వె. వడలు స్రుక్కు సొగటు వాడును బహువచ
నమునను పసివాళ్లునాఁగ మ్లాన
మునకు పేళ్లు; తఱపి పూప కవట లేఁత
పసి యన తరుణాఖ్యలెసగెశౌరి. 83

వడలు, స్రుక్కు, సొగటు, వాడు, బ॥ పసివాళ్ళు అనఁగ మ్లానము పేళ్ళు. తఱపి, పూప, కవట, లేఁత, పసి అనఁగా తరుణమునకు పేళ్ళు.

గీ. ఈరగును పొదరిలు తీఁగెయిల్లనంగ
కుంజమునకాఖ్యలౌ; స్వల్పకుంజమునకు

చెలఁగె నామాళి పొద తుప్ప చిట్టపొదరు
నాఁగ భక్తాళివరదాయి నాగశాయి. 84

ఈరము, పొదరిలు, తీఁగెయిల్లు అనఁగ నికుంజమునకుపేర్లు పొద తుప్ప, చిట్ట, పొదరు అనఁగా స్వల్పకుంజముపేర్లు.

గీ. జీబు జొంప యీఱమి యన చెలఁగె తెలుఁగు
నందు గుల్మపుటాఖ్యలై; చిందుదోరు
విదురు రాలు విదులు పాటు విద్రుననఁగ
పతనమునకు నభిఖ్యలు పాపనాశ. 85

జీబు, జొంపము, ఈఱమి అనఁగా గుల్మనిపేర్లు. చింద, దోరు విదురు, రాలు, విదులు, పాటు, విద్రు అనఁగా పతనమునకుపేళ్ళు

క. దొంతి పరి యంచె చాలును
బంతి వరుస యోలి బారు పోఁ జనఁగను శ్రీ
కాంతాధిప. పంక్తికి నా
మాంతరమౌ; కాత్రమాని కగుఫలినంబుల్. 86

దొంతి, పరి, అంచె, చాలు, బంతి, వరుస ఓలి, బారు, పోఁజ అనఁగా పఙ్క్తికిపేళ్ళు. కాత్రమాను అన ఫలినముపేరు.

గీ. పొన్న సురపొన్న పున్నాగమునకుపేళ్లు;
పొగడనాఁగను వకుళంబుబొందె పేరు;
నెమ్మియన వంజుళంబయ్యె నెగడె ధరణి,
నేలకాహ్వాయమేలకి నీలగాత్ర. 87

పొన్న, సురపొన్న అన పున్నాగవృక్షముపేళ్ళు. పొగడ అన వకుళముపేరు. నెమ్మి అన వంజుళముపేరు. ఏలకి అన ఏలకిపేరు

క. సంపెఁగ తుమ్మెదకంటును
సంపెంగము సంపెఁగెయును చమ్పక మనఁగన్

సంపఁగియనాఁగ జిలుఁగన
చంపకనామంబులొను నారసనాభా. 88

సంపెగ, తుమ్మెదకంటు, సంపంగ, సంపెఁగె, చనుపకము, సంపఁగియ జిలుగు అనఁగా చంపకమునకు పేళ్ళు

ఆ వె రేఁగు రేను రేవు నాఁగ బదరికాఖ్య
లమరె; లికుచమునకు నాఖ్యలొను
కమ్మరేఁగనంగ గజనిమ్మయనఁగను
కమ్మరేను నాఁగ కమలనేత్ర. 89

రేఁగు, రేను, రేవు అన బదరికాఖ్యలు. కమ్మరేఁగు గజనిమ్మ, కమ్మరేను అనఁగా లికుచమునకు పేళ్లు.

గీ. ధరణి కాంచనమన కోవిదారమునకు;
కలిగె కెంగేలియన నశోకంబుపేరు;
యీడ నారింజ కిత్తలి యీడె యనఁగ
నొప్పునారంగమునకాఖ్య లురగశయన. 90

కాంచనము అన కోవిదారముపేరు. కెంగేలి అనఁగా అశోకవృక్షము పేరు. ఈడ, నారింజ, కిత్తలి, ఈడె అనఁగ నారంగముపేళ్లు.

గీ. ధరణి దాడిమ్మ నాఁగను దాడినిమ్మ
యనఁగ దానిమ్మ దాళిమ్మయనఁగ దాడి
మాఖ్య; లొట్టికసిందయునన కచోర
మనఁగ కచ్చూరకాఖ్యలు వనజనాభ. 91

దాడిమ్మ, దాడినిమ్మ, దానిమ్మ, దాళిమ్మ అనఁగా దాడిమము పేళ్లు ఒట్టికసిందు, కచోరము అన కచ్చూరి పేళ్లు.

క. విరిజాజిసుమము జాజియనఁ
[illegible] జాజియనఁ [illegible] జాజియనఁ

చెలఁగె నామాళి పొద తుప్ప చిట్టపొదరు
నాఁగ భక్తాళివరదాయి నాగశాయి. 84

ఊరము, పొదరిలు, తీఁగెయిల్లు అనఁగ నికుంజమునకుపేళ్లు పొద తుప్ప, చిట్ట, పొదరు అనఁగా స్వల్పకుంజముపేళ్లు

గీ. జీబు జొంప వీఱమి యన చెలఁగె తెలుఁగు
నందు గుల్మపుటాఖ్యలై; చిందుదోరు
విదురు రాలు విదులు వాటు విద్రుననఁగ
పతనమునకు నభిఖ్యలు పాపనాశ. 85

జీబు, జొంపము, ఊఱమి అనఁగా గుల్మనిపేళ్లు. చింద, దోరు విదురు, రాలు, విదులు, పాటు, విద్రు అనఁగా పతనమునకుపేళ్ళు

క. దొంతి పరి యంచె చాలును
బంతి వరుస మోలి బారు పోఁ జనఁగను శ్రీ
కాంతాధిప! పంక్తికి నా
మాంతరమౌ; కాత్రమాని కగుఖలినంబుల్. 86

దొంతి, పరి, అంచె, చాలు, బంతి, వరుస ఓలి, బారు పోఁజ అనఁగా పఙ్క్తికిపేళ్ళు. కాత్రమాను అన ఖలినముపేరు.

గీ. పొన్న సురపొన్న పున్నాగమునకుపేళ్లు;
పొగడనాఁగను వకుళంబుపొందె పేరు;
నెమ్మియన వంజుళంబయ్యె నెగడె ధరణి,
నేలకాహ్వయమేలకి నీలగాత్ర. 87

పొన్న, సురపొన్న అన పున్నాగవృక్షముపేళ్ళు. పొగడ అన వకుళముపేరు. నెమ్మి అన వంజుళముపేరు ఏలకి అన ఏలకిపేరు

క. సంపెఁగ తుమ్మెదకంటును
సంపెంగము సంపెఁగెయును చంపక మనఁగన్

సంపఁగియనాఁగ జిలుఁగన
చంపకనామంబులొను సారసనాభా. 88

సంపెగ, తుమ్మెదకంటు, సంపంగ, సంపెఁగె, చనుపకము, సంపఁగియ జిలుగు అనఁగా చంపకమునకు పేళ్ళు.

ఆ వె రేఁగు రేను రేవు నాఁగ బదరికాఖ్య
లమరె; లికుచమునకు నాఖ్యలొను
కమ్మరేఁగనంగ గజనిమ్మయనఁగను
కమ్మరేను నాఁగ కమలనేత్ర. 89

రేఁగు, రేను, రేవు అన బదరికాఖ్యలు. కమ్మరేఁగు గజనిమ్మ, కమ్మరేను అనఁగా లికుచమునకు పేళ్లు.

గీ. ధరణి కాంచనమన కోవిదారమునకు;
కలిగె కెంగేలియన నశోకంబు పేరు;
యీడ నారింజ కిత్తలి యీడె యనఁగ
నొప్పు నారంగమునకాఖ్య లురగశయన. 90

కాంచనము అన కోవిదారము పేరు. కెంగేలి అనఁగా అశోకవృక్షము పేరు. ఈడ, నారింజ, కిత్తలి, ఈడె అనఁగ నారంగము పేళ్లు.

గీ. ధరణి దాడిమ్మ నాఁగను దాడినిమ్మ
యనఁగ దానిమ్మ దాళిమ్మయనఁగ దాడి
మాఖ్య; లొట్టకసిందయునన కచోర
మనఁగ కచ్చూరకాఖ్యలు వనజనాభ. 91

దాడిమ్మ, దాడినిమ్మ, దానిమ్మ, దాళిమ్మ అనఁగా దాడిమము పేళ్లు ఒట్టకసింద, కచోరము అన కచ్చూరపేళ్లు.

క. విరజాజియు జాజియనఁ
[illegible]

విరవాదియనఁగ సప్తల
కరుదుగ పేళ్లొను తెలుఁగునందు మురారి. 92

విరజాజి, జాజి, విరజాది, జాది, విరవాజి, విరవాది అనఁగా సప్తలకు పేళ్లు.

ఆ.వె. దేవదారినాఁగ దేవదారువు పేరు;
పారిభద్రమునకు బారిజమన
బారిదమ్మునాఁగ వారిదమనఁగను
వారిజంబనంగ వాసుదేవ. 93

దేవదారి దేవదారువు పేరు. బారిజము, బారిదమ్ము, వారిదము, వారిజము అనఁగా పారిభద్రము పేళ్ళు.

ఆ.వె. దాసనంబనంగ దాసానియన జపా
వృక్షసంజ్ఞయు; కరవీరమునకు
కలిగె పేళ్ళు భువిని గన్నేరు గన్నేరు
నాఁగ తెలుఁగునందు నాగశయన. 94

దాసనము, దాసాని అన జపావృక్షము. గన్నేరు, గన్నేరు అనఁగా కరవీరమునకు పేళ్ళు.

ఆ.వె పాదిరి కలిగొట్టు పాదిలినాఁగను
పాటలికాఖ్యలై పరఁడవిల్లె;
బొట్టుగు బొట్టువు బొటుగనంగను పేళ్ళు
తిలకవృక్షమునకు దేవదేవ. 95

పాదిరి, కలిగొట్టు, పాదిలి ఇవి పాటలికి పేళ్ళు బొట్టుగు, బొట్టువు, బొటుగు అనఁగా తిలకవృక్షము పేళ్ళు.

ఆ వె. గేదఁగి మొగిలియన కేతకి పేళ్లొను;
మల్లె మల్లియయన మల్లికాఖ్య

లౌను; మరువకాఖ్యయా మరువంబన;
కుందమునకు మొల్ల కునలయేశ. 96

గదఁగి, మొగిలి అన కేతకిపేళ్ళు మల్లె, మల్లియ ఇవి మల్లికపేళ్ళు. మరువము అనఁగా మరువకముపేరు. మొల్ల అన కుందమునకుపేరు.

క. మోరటినాఁగ పియాళము
పేరగుచున్వెలసె; ద్రాక్ష పేళ్లదనరె నం
గూరు కిసుమిసు దాకయు
నారింజలె; యేపె సాల నామమగుహరీ. 97

మోరటి అనఁగా పియాళముపేరు. అంగూరు, కిసుమిసు, దాక అనఁగా ద్రాక్షకుపేళ్ళు. ఏపె అనఁగా సాలమునకు పేరు.

క. నేరేడన జంబువునకు
పేరు; తపసి గారయనఁగ పేళ్లింగుదికౌ;
మారెడు మారేడన మా
లూరంబునకాఖ్యలౌ కలుషకరిసింహా. 98

నేరేడు అన జంబువునకు పేరు. తపసి, గార అనఁగ ఇంగుదికిపేళ్ళు. మారెడు, మారేడు అనఁగా మాలూరముపేళ్ళు.

చ. అరఁటి యనంటి యంటి యనవౌ కదళీతరు నామధేయముల్
దొరలె;యనంటియూఁచయనదూఁటయనంగననంటిచువ్వనా
నరటిగడన్న పేళ్ల నలరారెభువిన్ గదళీకహారముల్;
మఱియును మావి మామిడియు మావిడినాఁగరసాలమౌహరీ

అరఁటి, అనంటి, అంటి అనఁగా కదళీవృక్షముపేళ్ళు. అనంటి యూఁచ, దూఁట, అరఁటిచువ్వ, అనఁటిగడ అన కదళీకహారముపేళ్ళు. మావి, మామిడి, మావిడి అనఁగా రసాలవృక్షముపేళ్ళు.

ఆ. వె. కొరవి క్రోవి క్రొమ్మి గోరంటయు కురువ
కమునకాఖ్యలౌను; కదిరమునకు
చంద్ర యుంద్ర యుంద్రసయు నలిమానన
నామధేయములును నాగశయన 100

కొరవి, క్రోవి, కొమ్మి, గోరంట అనఁగా కురువకమునకు పేళ్ళు
చంద్ర ఉంద్ర, ఉంద్రస, నల్మాను అనఁగా కదిరమునకు పేళ్ళు.

ఉ. అందుగునాఁగ నందువన నాఖ్యలు సల్లకికొప్పిమీఁదె; ని
ల్లెందయు నింద్రవల్లికిని లెక్కగానె స్మృతిఁ; చిల్లచెట్టునా
నిందువు నిందుగన్నను మహాంగతకాఖ్యలు; మేడి యత్తి య
న్నంబున నౌదుంబరమునాముము; లర్జునసంజ్ఞ మద్దినాఁ.

అందుగు, అందువు అనఁగ సల్లకి పేళ్ళు. ఇల్లెంద అన ఇంద్రవల్లి
పేరు. చిల్ల, ఇందువు, ఇందుగు అనఁగా కతకమునకు పేళ్ళు. మేడి, అత్తి
అన ఉదుంబరము పేళ్ళు. మద్ది అనఁగా అర్జునము పేరు.

చ. గిరిసెము నా శిరీషమగు; కింశుకి మొప్పెను మోదువన్న ప
ప్పరయన మోదుగన్ననగు, బంధురనామము మంకెనన్న నౌ;
కరకయనన్ హరీతకికి గ్గలెను పేరు; మధుద్రుమాఖ్యయై
పరగొనె నిప్పమ్రానఁగ పాతకభూజకురారపద్యగా. 102

గిరిసెము అనఁగ శిరీషము పేరు మోదువు, పంపర, మోదుగు
అనఁగ కింశుకము పేళ్ళు. మంకెన అనఁగా బంధురము పేరు. కరక అనఁగా
హరీతకి పేరు. ఇప్ప అనఁగా మధుద్రుమము పేరు.

క. ఉశీరకము న నామంకం
వెసఁగె నభి వృగ్రా యిరుగు డిరువుడనం॰
వెసగొనె కింశుపవృక్షము;
నిలిపియుకం గొరగు విను మ్ముప్పికి నాక్. 103

ఉసిరిక అన ఆమలకము పేరు ఇరుగుడు ఇరువుడు అనఁగా శింశుపకు పేళ్ళు ముసిడి అన విషముష్టికి పేరు.

క. వాసంతికి తెలుఁగున పే
రౌ సరి పూఁలగురివెంద యగు, కర్కటికిన్
దోసయగు, తినిశమునకు తి
నాసము నెమ్మియనఁ బేళ్ళు నాళీకాక్షా. 104

పూఁలగురివెంద అన వాసంతికి పేరు దోస యనఁగా కర్కటికి పేరు తినాసము, నెమ్మి అనఁగా తినిశమునకు పేళ్ళు

క. గురివెంద గురిజయనఁగం
జెలఁగెను గుంజాఖ్యలగుచు, సింధుకమునకున్
బరగెను వావిలియన సిం
దురమన పేర్లగుచు శౌరి దురితవిదారీ. 105

గురివెంద గురిజ అనఁగా గుంజాఖ్యలు వావిలి సిందురము అనఁగా సిందుకమునకు పేళ్లు

క గిలక గిలగింత గిలగిల
యలరెను ఘంటారవమున కాఖ్యావళిమై;
కలజువ్వినాఁగ తెలుఁగున
తలకొనె భువికందరాళ తరువునకుహరీ. 106

గిలక గిలగింత, గిలగిల అనఁగా ఘంటారవమునకు పేళ్లు కలజువ్వి అనఁగా కందరాళము పేరు

ఆ వె. తీఁగెమొలుఁగు ప్రొద్దుతిరుగుఁడునాఁగ సూ
ర్యానువర్తినికిని నాఖ్యలౌను,
మోదెనంబనంగ మోదెన యన శివ
మల్లిపేళ్ళ దనరె మదనజనక. 107

తెగెమెఱుగు పొడ్డలికడు అనగా సూర్యావర్తికి పేర్లు మోదన, మోదన అనగా శివమల్లిపేర్లు

గీ. రేగునఁగ గొట్ల నాఁగను రేవనంగ
బదరికాఖ్య, లనాసనాఁ బనసయనఁగ
పణసనామాళి, కాసమర్దనముపేరు
లెనఁగున కసిందయనఁ జెల్లె దేవదేవ 108

రేగు గొట్లి రేవు అన బదరికపేర్లు అనాస పనస అన పణస వృక్షముపేర్లు కసింద అన కాసమర్దనముపేరు

క. మొరటయు రాజాదనమగు,
విరిగియు నుద్దాలకముగు • వెలఁగ కపిత్థం
బరయ కొడిసె కుటజంబగు
కరిరమునకు వెణుతురగును కందనిభాంగా 109

మొరట అన రాజాదనముపేరు విరిగి అనఉద్దాలము పేరు. వెలఁగ అన కపిత్థముపేరు కొడిసె అన కుటజము పేరు వెణుతురు అన కరీర ముపేరు

క. ఉలిమిరి మొగలింగయనం
బెఱఁగె వరుణనామపంక్తి, శ్రీపర్ణికి చే
కలరె, మఱి మఱ్ఱియన నా
ఖ్యలు వటవృక్షమున కలరె కలుషవిదారీ 110

ఉలిమిరి మొగలింగ అనగా వరుణవృక్షముపేర్లు చేపు అన శ్రీపర్ణిపేరు మఱి మఱ్ఱి అనగా వటవృక్షముపేర్లు

గీ. వెదురనఁగను వేణువౌ, బదనికయన
వెలసె వృక్షాదనికి, కుబు వేరనంగ

బాలమునకౌను; వేగి జీవకమునకును,
వేఁప వేమన నింబమౌ వేదవేద్య. 111

వెదురు అన వేణువుఁబేరు బదనిక అన వృక్షాదనికిఁబేరు. కురు వేరు అన బాలకునకుఁబేరు వేగి అన జీవకమునకుఁబేరు వేఁప, వేము అన నింబముఁబేళ్ళు

గీ. ప్రేంకణము పేఁకడంబును బ్రేంకనంబు
నాఁ బ్రియాళాఖ్యలౌ; దొండనాఁగ బింబి
కాఖ్య, చీఁకటిమ్రానననగు తమాల
మునకు, గోలీధకాఖ్యయౌ మొక్కమనఁగ. 112

ప్రేంకణము, ప్రేంకడము ప్రేంకనము అనఁగా ప్రియాళముఁబేళ్ళు. దొండ అనఁగా బింబికకుఁబేరు. చీకటిమ్రాను అన తమాలముఁబేరు. మొక్కము అన గోలీధముఁబేరు

గీ. రావి అశ్వత్థమౌ, గంగరావి బ్రహ్మ
దారువౌ, పక్కె పిచులమౌ, తాండ్ర తాడి
యన విభీతమునకు నాఖ్యలౌను; గొలుగు
నాఁగ పీలువునకుపేరు నాగశయన. 113

రావి, అన అశ్వత్థముఁబేరు. గంగరావి అన బ్రహ్మదారువుఁబేరు. పక్కె అన పిచులముఁబేరు తాండ్ర తాఁడి అన విభీతకముబేళ్ళు గొలుగు అన పీలువుబేరు

గీ. ఆయిటియనంగనగు బూరుగనఁగ నిలను
శాల్మలికినామములు, నదీసర్జమునకు
నేఱుమద్ది, భల్లాతకికేసగె జీడి
మ్రానఁగ, నక్తమాలకు కానుగు హరి. 114

ఆయిటి బూరుగు అనఁగా శాల్మలీవృక్షముఁ పేళ్ళు ఎఱుగ్ర అన నవీసర్జముఁ పేరు జీడి అనఁగా భల్లాతకిఁ పేరు కానుగు అనఁగా నక్తమాలకుఁ పేళ్ళు

గీ. ధరణి నేలతామర మెట్టతమ్మియనఁగ
పైఁడితామరయన స్థలపద్మినికిని
జెల్లె తింత్రిణి నామంబు చింత యనఁగ,
పాల మ్రానుకు క్షీరిక బరిగె శౌరి 115

నేలతామర మెట్టతమ్మి పైడితామర అనఁగా స్థలపద్మినిపేళ్ళు, చింత అనఁగా తింత్రిణికి పేరు పాలమాని అన క్షీరిక పేరు

గీ కుంకుడనఁగ నరిష్టంబు, కొండగోఁగు
నాఁగ కర్ణికారమునకు నామమయ్యె,
తుమికి తుమ్మికియన తిందుకమునకాఖ్య
లలరె, గుగ్గులు నాఁగ గుగ్గిలెపుమ్రాను. 116

కుంకుడు అన అరిష్టము పేరు. కొండగోగు అన కర్ణికారము పేరు తుమికి తుమ్మికి అన తిందకము పేర్లు గుగ్గులపుమ్రాను అన గుగ్గిలు పేరు

క టెంకాయ నారికడమును
తెంకాయయు కొబ్బరియును తేఁజెట్టన ని
శ్శంకనగు నారికేళా
ఖ్యాంకములౌ తెలుఁగునందు హరిహయరక్షా. 117

టెంకాయ నారికడము, తెంకాయ, కొబ్బరి తేఁజెట్టు అనఁగా నారికేళమునకు పేళ్ళు.

క. ఏవరకడ యనిబల్కిన
దావరడంగియన దేవతాడియనంగ

డావగడంగియనఁగ జన
తావిపతిఎదాఁజ దేవతాళముఁజెల్లె. 118

ఎవఁగడ దావగడంగి దేవతాడి, డావగడంగి అనఁగా దేవతాళ ముపేళ్ళు

గీ. గిరికతాడు హింతాళమైబరగె తాడు
త్రాడనఁగ తాళనామముల్ దనరి తెనుఁగు
మీఱె, ఖర్జూరమునకు కర్జూరమనఁగ
నింక గర్జూరమనఁగ పేరీదనంగ 119

గిరికతాడు అన హింతాళము పేరు తాడు త్రాడు అన తాళము పేళ్ళు కర్జూరము గర్జూరము, పేరీదు అనఁగా ఖర్జూరము పేళ్ళు

గీ. తుంట రసదాడి ముత్తెపుఁబంట యుఁచు
చెఱకు కన్నులభ్రమానన జెల్లె పేళ్ళు
నిక్షువునకు, నిక్ష్వగ్రాఖ్యలెసఁగె చెఱకు
కొనయనఁగ వాడెదవయన కోపలాంగ. 120

తుంట రసదాడి, ముత్తెఁపుబంట ఇఁచు చెఱకు కన్నులభ్రమాను అన ఇక్షువు పేరు చెఱకుకొన, వాడెదవ అన ఇక్ష్వగ్రమునకు పేళ్ళు

క. కవను కసవు గాదంబును
గవతంబును పూరి పుల్లు గడ్డియనంగన్
భువి తృణమునకాఖ్యలు, కను
మవు తెల్లగు కాచగడ్డి యగు శరమునకున్. 121

కవను కసవు, గాదము గవతము, పూరి, పుల్లు గడ్డి అన తృణము పేళ్ళు కసుము తెల్లు, కాచగడ్డి అనఁగా శరమునకుఁ బేళ్ళు

గీ. కుసుమ చందిరపూవన వెసకుసుంభ
పుష్పమునకు నభిఖ్యలు భోగిశయన

తెనుఁగుసను కోనచేరికపలుకులుగల
వరుసతోడ వనౌషధివర్గు ముగిసె. 122

కుసుమ, చందిరపూవ అనఁగా కుసుంభపుష్పము పేళ్ళు

వనౌషధివర్గుముగిసెను

సింహాదివర్గు

సీ. తెఱవాయిమెకమును తెలిమెకమును పచ్చ
కన్నులమెకము సింగంబు బొబ్బ
మెకము వెడఁదమోముమెకము తెల్లమెకంబు
మెకములఱేఁడు నేనికలగొంగ
బాకినోటిమెకంబు బాకినోటియు రెంట
ఁ ద్రాఁగుడుతిండియునాఁగ జడల
మెకమన సింహంబునకు నభిఖ్యలుజెల్లె,
కటకరంబు కడంతి కడతి నాఁగ
గీ. నమరె గంధర్వమృగమున కాఖ్యలగుచు,
సివఁగి మెకములతిండియు చివఁగియును సి
వంగియును సివ్వఁగియును చివ్వంగియనఁగ
ధర తరుక్షువుపేళ్లౌను దానవారి. 123

తెఱవాయిమెకము తెలిమెకము, పచ్చకన్నులమెకము, సింగము బొబ్బమెకము వెడఁదమోముమెకము తెల్లమెకము మెకములఱేఁడు, ఏనికలగొంగ, బాకినోటిమెకము, బాకినోటి రెంటఁద్రాగుడుతిండి జడల

మెకము అనఁగా సింహమునకుఁ బేళ్ళు. కటకారు కదండి కదలి అనఁగా గంధర్వమృగము పేళ్ళు సివగి మెకములతిండి చివఁగి సివంగి సివ్వఁగి, చివ్వంగి అన తరక్షువు పేళ్ళు

క. పులి మువ్వన్నె మెకము బె
బ్బులియును పసితిండి కోలుపులి వాలము చా
ఱలమెకము వేఁగి దువ్వియు
జలజాయతనేత్రియుఁగ శార్దూలాఖ్యల్. 124

పులి మువ్వన్నె మెకము బెబ్బులి పసితిండి, కోలుపులి వాలము చాఱలమెకము వేఁగి, దువ్వి అనఁగ శార్దూలము పేళ్ళు

క. చిఱుతపులి చిఱుతపులియన
చిఱుతయు పొన్నాడ దువ్వి చిన్నపులియనఁ
వఱలెను చిత్రక నామము
లఱమర లేకయె మురారి యసురవిదారీ. 125

చిఱుతపులి చిఱుతపులి, చిఱుత పొన్నాడ, దువ్వి చిన్నపులి అనఁగా చిత్రక నామములగును

ఆ. వె. శరభమునకుపేళ్లు చౌగంటియనఁగఁ జౌ
గండ్లమెకమనంగఁ గలిగె, ఖడ్గ
మృగముపేళ్లు కటికెమెకమన నడిదపు
మెకమనంగ నొప్పె మేఘవర్ణ. 126

చౌగంటి చౌగండ్లమెకము అనఁగా శరభమునకుఁ బేళ్ళు. కటిక మెకము అడిదపుమెకము అనఁగ ఖడ్గమృగము పేళ్ళు

ఆ. వె. ఎలుఁగుబంటి యెలుఁగు నెల్లు నెలుగ్గొడ్డు
పుట్టకూడుతిండి బొల్లిమోర

మెకము వెనుకచూపుమెకము నేదడి లేదు
పుట్టకాఁపు భల్లమునకుపేళ్లు. 127

ఎలుగుబంటి, ఎలుగు, ఎల్లు ఎలుగొడ్డు పుట్టకూడుతిండి భల్లిమో మెకము, వెనుకచూపుమెకము, ఏదడి లేదు, పుట్టకాఁపు అనఁగ భల్లూకము పేళ్ళు

గీ. వాలుమెక మేకలీడును పందికొమ్ము
కాఁడు చుల్లర మొంటరికాఁడు నొంటి
కాడు ముట్టెమెకంబనఁ గలిగె పేళ్లు
తెలుఁగున వరాహమునకౌను దేవదేవ. 128

వాలుమెకము, ఏకలీడు పంది కొమ్ముకాఁడు చుల్లరము, ఒంటరి కాఁడు ఒంటికాఁడు ముట్టెమెకము అనఁగా వరాహమునకు పేళ్ళు

కం. ములుపంది యేదుపందియు
సలు గాళుగ యేదనంగ శల్యకమునకా
ఖ్యలు, గురుబోతన గవయం
బలరెను, కేసరియు రోహితాఖ్య మురారీ. 129

ములుపంది ఏదుపంది సలుగు ఆళుగ ఏదు అనఁగా శల్యకమునకు పేళ్ళు గురుబోతు అనఁగా గవయమునకు పేరు కేసరి అనవగా రోహిత నామమగు.

ఆ వె. కారుపోతు దున్న కారెనుబోతెను
బోతు పోతు దున్నపోతు దుంత
నాఁగ సైరిభంబు, నక్క సృగాలియు
వఱదు నరియడన శివకును పేళ్లు. 130

కారుపోతు, దున్న కారెనుబోతు, ఎనుబోతు పోతు, దున్నపోతు దుంత అనఁగా సైరిభము పేళ్ళు. నక్క, సృగాలి, వఱదు, నరియడు అనఁగా శివ అన జంబుకముపేళ్ళు

గీ. కొమ్మతిమ్మరి క్రోతియు కొమ్మమెకము
చెట్టునట్టు మ్రాన్దిమ్మరి చింకలిక్క
తఱుల మెకము మలమనికి తఱుల మోర
మెకమనఁగ వానరాఖ్యలు మేఘవర్ణ. 131

కొమ్మ తిమ్మరి కోతి కొమ్మమెకము చెట్టునట్టు మాన్దిమ్మరి చింకలిక్క, తఱుల మెకము మలమనికి, తఱులమోర మెకము అనఁ వానరమునకు పేళ్లు

గీ. చెవులపిల్లి కుందేలును చెవులపోతు
నాఁగ కుందెలనఁగ శశనామపంక్తి;
చమరియగు జల్లిమెకమన సవరపుమెక
మనఁగఁ గుచ్చులమెకమన నాఖ్యలు హరి 132

చెవులపిల్లి కుందేలు చెవులపోతు కుందెలు అనఁగా శశకమునకు పేళ్లు జల్లిమెకము సవరపుమెకము కుచ్చులమెకము అనఁగా చమరీమృగము పేళ్లు

ఆ వె. లేటి యిఱ్ఱి జింక లేడి మెకంబన
హరిణమునకుఁ బేళ్లు; నాఁడుజింక
నాఁగ పిడిమెకంబునా లేటి గా లేడి
నాఁగ స్త్రీహరిణమునకును బేళ్లు. 133

లేటి ఇఱ్ఱి జింక, లేడి మెకము అనఁగా హరిణము పేళ్లు ఆడుజింక పిడిమెకము, లేటి లేడి అనఁగా స్త్రీహరిణము పేళ్లు

క. కడఁ జనఁగను కణఁజనఁగను
కడితియునాఁగ గణితియనఁగా గోకర్ణం;
బడకారు కొమ్ముమెకమును
పొడలమెకము దుప్పియన చమూరువుపేళ్లౌ. 134

కడఁజు కణఁజు, కడితి కణితి అనఁగా గోకర్ణమృగము పేళ్ళు కారు కొమ్ము మెకము పొడల మెకము, దుప్పి అనఁగా చమూరువు పేళ్ళు

గీ. మనుఁను ముక్కొమ్ము మెకమును మనుమెకంబు
మన్నునంగను ఋష్యనామంబులయ్యె;
చీలి నాసియు పిల్లినాఁ జెల్లె పేళ్లు
ధరణి మార్జాలమునకును దానవారి 135

మను ముక్కొమ్ము మెకము మను మెకము మన్ను అనఁగా ఋష్యమృగము పేళ్ళు చీలి నాసి పిల్లి అనఁగా మార్జాలము పేళ్ళు

గీ. కమ్మపిల్లి కస్తురిపిల్లి కమ్మమెకము
పునుఁగుపిల్లియునంగను దనరె తెలుఁగు
నందు కస్తూరిమృగమున కాఖ్యలు; మెక
మనఁగ మెగమన మృగమున కాఖ్యలు హరి. 136

కమ్మపిల్లి కస్తురిపిల్లి కమ్మమెకము పునుఁగుపిల్లి అనఁగా కస్తూరిమృగము పేళ్ళు మెకము, మెగము అనఁగ మృగము పేళ్ళు.

పంచపాది గీ. కొక్కు నాఁగను గరిమిడికొక్కు పంది
కొక్కనఁగ మూషికాఖ్యలైనిక్కు; నెలుక
యెలిక యన మూషకము పేళ్లు చెలఁగె, కొఁడ
ముచ్చు కొండెంగయును కొండముసువు నాఁగ
దనరె ధరణి గోలాంగూలమునకు పేళ్లు 137

కొక్కు గరిమిడికొక్కు, పందికొక్కు అనఁగా మూషికాఖ్యలు ఎలుక ఎలిక అన మూషకము పేళ్ళు కొండముచ్చు కొండెంగ, కొండముసువు అన గోలాంగూలము పేళ్ళు

గీ. ఖురమగును గిట్ట డెక్కయు గొరిసె గొరిజ
యనఁగ, వాలంబునకు తోఁకయనఁగ మట్ట

నాఁగ, రోమంథము సేయునామసంజ్ఞ
నెమరువెట్టు నెమర్చును నెమరుచనఁగ 138

గిట్ట, డెక్క, గొరిసె గొరిజ అనఁ ఖురమునకుపేళ్ళు తోక, మట్ట అనగా వాలముపేళ్ళు నెమరువెట్టు నెమర్చు నెమరుచు అన రోమంథము సేయుటపేళ్ళు

క. నెలత్రావుడనఁగ వెన్నెల
పులుగనఁగను చందమామపులుఁగు చకోరం
బలరెను, జక్కవయు గుడుసు
పులుఁగుపు జక్కవయు కోకమునకు నభిఖ్యల్. 139

నెలత్రావుడు, వెన్నెలపులుఁగు చందమామపులుఁగు అనఁ చకోరము పేళ్ళు జక్కవ గుడుసుపులుఁగు జక్కవ అనఁ చక్రవాకము పేళ్ళు

గీ. పావురంబును కూకీయు పారువంబు
పల్లటి కూకియును నేలపల్లటీయు
పావురాయి లకోరీయు పార్వము బక
దారినాఁగను పారావతంబుపేళ్లు. 140

పావురము కూకి పారువము పల్లటీ కూకి నేలపల్లటీ పావురాయి లకోరి పార్వము బకదారి అనఁగా పారావతము పేళ్ళు

పులుకాసిపులుఁగు చదువుల
పులుఁగు చిలుక రామతమ్మ పూవిల్దొరక
త్తళమును చక్కెరతిండియు
పలుకుందత్తడి యనంగబరగె శుకాఖ్యల్ 141

పులుకాసిపులుఁగు, చదువులపులుఁగు చిలుక రామతమ్మ పూవిల్దొరకత్తళము చక్కెరతిండి పలుకుఁదత్తడి అనఁగా శుకమునకు పేళ్ళు.

క. తలిరులతిండియనఁగ కో
యిలయనఁగను కెంపుకంటి యొసఁగెమఱియు కో
గెలయన పరితంబన కో
వెలయన ననమేపరియనఁ బికమున కాఖ్యల్. 142

తలిరుతిండి కోయిల, కెంపుకంటి కోగెల పరితఱు కోవెల ననమే పరి అనఁగా కోకిలముపేళ్ళు

ఆ వె. గోరువంక గోర గొరువంక గోర్వంక
సారె బట్టికాఁడు శారికయగు,
వానకోయిలయును వాననెచ్చెలియన
చాతకంబుపేళ్లు పాతకాంత. 143

గోరువంక, గోర గొరువంక గోర్వంక, సారె, బట్టికాఁడు అనఁగా శారికపేళ్ళు వానకోయిల, వాననెచ్చెలి అనఁగా చాతకమునకుపేళ్ళు

ఆ వె. అజ్జవాలు కోడియగు మెట్టవాల్పిట్ట
యనఁగ కుక్కుటమున కాఖ్యలయ్యె,
పెగ్గురును వలికియు బెగ్గురు వానకో
యిలయు సారసమున కెసఁగె శౌరి 144

అజ్జవాలు, కోడి మెట్టవాల్పిట్ట అనఁగా కుక్కుటముపేళ్ళు పెగ్గురు, వలికి, బెగ్గురు వానకోయిల అన సారసపక్షిపేళ్ళు

క. కలహంసాభిఖ్యలు హరి
తెలుఁగుననగు తూఁడుఁదిండి తెలిపిట్ట యనం
దొలకరిసూఁడును తెలినెఱి
పులుఁగును మఱి వానజాలిపులుఁగంచ యనన్ 145

తూఁడుతిండి తెలిపిట్ట తొలకరిసూఁడు తెలినెఱిపులుఁగు, వానజాలిపులుఁగు అంచ అనఁగా కలహంసముపేళ్ళు

ఆ వె. రాజహంసమౌను రాయంచనా, టిట్టి
భమునకౌను లకుముకి, మఱియును క
పోతమౌను గువ్వ పొల్లపార్వ మ్మన,
లావుకంబు పేరు లావుకయన. 146

రాయంచ అన రాజహంసము పేరు లకుముకి అన టిట్టిభము పేరు గువ్వ, పొల్లపార్వము అన కపోతము పేళ్ళు లావుక అనఁగా లావుకము పేరు

గీ. బొల్లికోడియు బుడకోడి పుల్లకోడి
గుడ్డఁగి చిలవనా జలకుక్కుటాఖ్య
లగును, గండభేరుండాఖ్యలగు నిరుదల
పులుఁగు దుగమోములపులుంగు నలరె శౌరి. 147

బొల్లికోడి బుడకోడి పుల్లకోడి గుడ్డఁగి చిలవ అనఁగా జలకుక్కుటము పేళ్ళు ఇరుదలపులుఁగు దుగమోములపులుఁగు అన గండభేరుండము పేళ్ళు

ఉ. నట్టువు పక్కినా నమిలినాఁగను నమ్మియు కప్పుగొంతు మేల్
పిట్టయు నెమ్మినా నెమిలిపిట్టయనన్ పురిపుల్గునా మఱిన్
నట్టుపులుంగు నెమ్మిలియునాఁగను పించెపుకుంచెపిట్టనా
జుట్టుపులుంగునాఁగ మధుసూధన బర్హికి నామధేయముల్.

నట్టువుపక్కి, నమిలి నమ్మి కప్పుగొంతుమేల్పిట్ట నెమ్మి, నెమిలి పురిపుల్గు నట్టుపులుంగు నెమ్మిలిపిట్ట, పించెపుకుంచెపిట్ట జుట్టుపులుఁగు అనఁగా మయూరము పేళ్ళు

క. పించియమన పురియనఁగా
పించెంబన పింఛమునకు పేళ్లు; బకాఖ్యల్
కొంచయును కొక్కరాయన
క్రొంచయనన్ వక్కపులుఁగు కొంగయన హరీ 149

పించియము, పురి, పించెము అనఁగా పింఛమునకు పేళ్ళు కొంచ కొక్కరాయి, క్రొంచ వక్కపులుఁగు, కొంగ అనఁగా బకమునకు పేళ్ళు

గీ. కాకి గుమికాడనంగను కాకమునకు
గలిగె, రాపుల్లు రాబందు కంకమునకు
కోటడును గ్రుడ్లగూబయు కొరడు నలుగు
పిట్టయన ఘూకమునకగు పేళ్లు [illegible]. 150

కాకి, గుమికాడు అనఁగా కాకమునకు పేళ్ళు రాపుల్లు, రాబందు అన కంకము పేళ్ళు కోటడు గుడ్లగూబ కొరడు నలుగుపిట్ట అనఁగా ఘూకమునకు పేళ్ళు

గీ. పైఁడికంటియు సకినాలపక్కి గుబిలి
గుమిలినాఁగను కనకాక్షికమరె
గాఁడు పచ్చపిట్టయు గిజిగాఁడునా హా
రీత, తిత్తిరికినిపేరు తీతువనగ 151

పైడికంటి సకినాలపక్కి గుబిలి గుమిలి అనఁగా కనకాక్షికి పేళ్ళు గిజ్జిగాడు పచ్చపిట్ట గిజిగాడు అన హారీతము పేళ్ళు తీతువు అనఁగా తిత్తిరి పక్షి పేరు

సీ. ఏటిరింతయనంగ నేత్రింతనాఁగ మం
గలపిట్ట నల్లచ్పిగాఁడనంగ
నలరె, భారద్వాజమై భువి కుమ్మరి
గువ్వ కాటుకపిట్ట యువ్వఁబులుఁగు
ఖంజరీటము, కంజు కొంజు కముజన కపిం
జలము, కేరజమన కేర్జమాను
జావడం బక్షజును జాలియ నేలాఁపు
జాలె యోరణమును సాళువంబు

గీ. సాళ్వమణుజును లగడును సారణంబు
బాజు చెంచడము కుకుజు బైరి వైల

రిక్షీయును వేసడంబును గిద్దనంగ
శ్యేనభేదంబులకుఁ బేళ్ళు శేషశయన. 152

ఏటిరంత ఎటిరింత మంగలపిట్ట నల్లచ్చిగాడు అన భారద్వాజ పేళ్ళు కుమ్మరిగువ్వ కాటుకపిట్ట ఉవ్వంబుల్లు అనఁగా ఖంజరీటము పేళ్ళు [illegible]జు కౌంజు కముజు అనఁగా కపింజలము పేళ్లు [illegible]జము అన [illegible] పేరు జావడగు అడుజు జాలియ ఎలాఁప్రు జాలె ఓరి సాళువము సాళ్వము అణుజు లగడు సాళువు బాజు చెంచపిట్ట కురుజు డేగ డేగ గిద్ద వేసడము గిద్ద, అనఁగా శ్యేన విశేషముల పేళ్ళు

సీ. భరతపక్షికి పేళ్ళు బరిగెను కూఁకటి
గుడ్డంగి కూఁకటికువ్వ మఱియు
కూఁకటిమూఁగనాఁ గూడెను, కారండ
వమునకు కన్నెలేడి మఱికరడు
కల్లేడునాఁగను జెల్ల, నింకను కళిం
గము పేళ్ళు కైజని కైదునాఁగ
నుల్లంకి కక్కెర యుల్లాము చిదచీ
పురుపిట్ట దోరువా పరజు చీఁద
యనఁగ పక్షివిశేషంబులౌను, కంక
మాయి మోదెకోలుకు కంకణంబునోదె
కొంగ యాఁడే లడెలునా విహంగపతిర
ధాంక యగు జలపక్షిభేదాఖ్యలవని 153

కూఁకటిగుడ్డంగి కూఁకటికువ్వ కూఁకటిమూఁగ అన భరతపక్షికి పేళ్ళు కన్నెలేడి, కరడు కల్లేడు అనఁగా కారండవము పేళ్ళు కైజా, కైదు అనఁగా కళింగపక్షికి పేళ్ళు ఉల్లంకి, కక్కెర, ఉల్లాము చిఁద పురుపిట్ట దోరువా పరజా చీఁద అన పక్షివిశేషములు కంకణాయి

ఓదకొలుకు కంకణము ఓదకోంగ, ఆడేలు, అడెలు అనఁగా జలపక్షి విశేషములు.

క పిట్ట యనం బులుఁగన నిరు
పుట్టువు పక్కి యన గుడ్డుపుట్టువనఁగ గూ
డుబ్బుట్టువన గూడుకాన్పన
దిట్టరి హరి పక్షిపేళ్ళు తెనుఁగున వెలసెన్. 154

పిట్ట, పులుఁగు ఇరుపుట్టువు, పక్కి గుడ్డుపుట్టువు, గూడుకానుపు గూడుకాన్పు అనఁగ పక్షికి పేళ్ళు

గీ. తేఁటియును మొగరంబంబు తేనెతిండి
జంటముక్కాలి తుమ్మెద సంజ్ఞ భ్రమర
మునకు, మిడుఁగుఱు మిణుఁగుఱుబురువు మిణుఁగు
ఱనఁగ ఖద్యోతమున కభిఖ్యలు మురారీ 155

తేఁటి, మొగరంబము, తేనెతిండి జంటముక్కాలి తుమ్మెద అనఁగా భ్రమరమునకు పేళ్ళు మిడుఁగుఱు మిణుఁగుఱుబురువు, మిణుఁగుఱు అన ఖద్యోతమునకు పేళ్ళు

గీ గబ్బిడాయియు జిబ్బటీ గబ్బిలాయి
జిబ్బిడాయియు గబిలంబు గబ్బిలంబు
తైలపాయి కభిఖ్యలై తనరె, నీవ
యీఁగ యన మక్షికాఖ్యలౌ నింద్రరక్ష. 156

గబ్బిడాయి జిబ్బటీ, గబ్బిలాయి, జిబ్బడాయి, గబిలము గబ్బిలము అనఁగా తైలపాయికకు పేళ్ళు ఈవ, ఈఁగ అన మక్షికకు పేళ్ళు

క. ఉరిడె యనంగను కుమ్మరి
పురుగన మృత్కీటమౌను; భువి ఝల్లికపే

రరయ యిలకోడి చిమ్మట
పురువనఁగను మఱియు నీల పుర్వన శౌరీ. 157

ఉరిడె కుమ్మరిపురుగు అనఁగా మృత్కీటముపేళ్ళు ఇలకోడి చిమ్మటపురువు ఈలపుర్వు అన ఝల్లికపేళ్ళు

ఆ వె పురుషమృగము పోతు, పురుషపక్షికి పుంజు
చెల్లు, పెంటి పిడియు స్త్రీమృగంబు,
పెట్టనాఁగ వెలసె పేరు స్త్రీపక్షికి
విమలకమలనేత్ర వేదపాత్ర 158

పోతు అన పురుషమృగముపేరు. పుంజు అనఁగా పురుషపక్షికిపేరు. పెంటి, పిడి అనఁగా స్త్రీమృగముపేర్లు పెట్ట అనఁగా స్త్రీపక్షికిపేరు.

ఆ.వె పిలుక కొదమ బోద పిల్లనా శిశువౌను;
జోడు దొందు దోయి జోక కవయు
యుగ్మమౌను, ద్వంద్వయుతమౌను జతగూడు
పెంటిపదును మఱియు దంటకట్టు. 159

పిలుక, కొదమ బోద పిల్ల అనఁగా శిశువునకుపేళ్ళు జోడు, దొందు, దోయి జోక కవ అన యుగ్మమునకుపేళ్ళు జతఁగూడు పెంటిపదు, దంటకట్టు అనఁగా ద్వంద్వమగుటపేళ్ళు

క. దంటయు సంగడి జమిలియు
జంటయు నుద్ది కవ నెట్టె జతయును గెడయుఁ
బొంటయనఁ సంగతమన
మింటియడుగువేల్ప తోఁచె మిథునముపేళ్లై. 160

దంట సంగడి జమిలి జంట, ఉద్ది కవ, వెట్టె, జత గెడ, పొంట సంగతము అనఁగా మిథునముపేళ్ళు.

గీ. మిట్టిపడు మిడిమేలంబు మిడిసిపడన
నాంధ్యమున నుద్గమించుటకౌను, తొంగు
నాఁ దొరంగన తొంగలినాఁగ తొరఁగు
ననఁగ వ్రాలన సంకీర్ణమునకు పేళ్లు 161

మిట్టిపడు మిడిమేలు మిడిసిపడు అనఁగా ఉద్గమించుట పేళ్లు తొంగు తొరంగు తొంగలి తొరఁగు వ్రాలు అన సంకీర్ణమునకు పేళ్లు

గీ. ఎగురు రెవయు నుంకొడియు నెగ వెగయు దూఁటు
కొను నెగయు డెంచు పల్లటీల్గొను నెగయును
మిట్టు పల్లటీల్వైచును మిడియు పల్ల
టీలుదాటన నుద్గమాఖ్యాళి శౌరి 162

ఎగురు ఎవయు ఉంకు ఒడియు, ఎగవు. ఎగయు దూఁటుకొను ఎగయుడెంచు పల్లటీల్గొను ఎగయు మిట్టు పల్లటీల్వైచు మిడియు పల్లటీల్దాటు అనఁగా ఉద్గమము (ప్రడీనము) పేళ్లు

గీ. రెక్క చెట్టుప చట్టుప ఱెక్క రేకు
గఱి నెఱి నెరక గరుదభిఖ్యలగు, ఱేకు
లాఁక గోటాపనయు మఱి యీఁకయనఁగ
పత్త్రమగు, లావు లవిటినా బక్షతి యగు. 163

రెక్క, చెట్టుప చట్టుప ఱెక్క రేకు గఱి నెఱి నెరక అన గరుత్తు పేళ్లు ఱేకు లాఁక గోటాపన ఈఁక అనఁగా పత్త్రము పేళ్లు లావు, లవిటి అన పక్షతి పేళ్లు

గీ. ముక్కనఁగ చంచువగు, నీఁక చిక్కన నెఱి
యనగ ఛదపాళిసంకీర్ణమగును, మేఁత
పొంగిలి యనంగ నాహారమునకుఁ బేళ్లు;
నారెనా గోరనంగ నఖాఖ్యలౌను. 164

ముక్కు అన చంచువుపేర్లు ఈఁకచిక్కు ఱెటె అనఁగా ఛద పాళిసంకీర్ణముపేర్లు మేఁత పొఁగలి అనఁగా పక్షుల ఆహారముపేర్లు. ఆ= గోరు అన నఖరముపేర్లు

గీ. అంతు రొదయు హాళాహాళి అంపనంగ
కలకలధ్వనిపేళ్ళు, అంపిలునన రొద
సేయు అంతిల్లు నా ధ్వనిసేయుట, పొది
పదుపునా స్వజాతిగణంబు పరమపురుష 165

అంతు రొద హాళాహాళి, అంపు అనఁగా కలకలధ్వనిపేర్లు అంపిల్లు రొదసేయు అంతిలు అన ధ్వనిసేయుటపేర్లు పొది, పదుపు అన స్వజాతిగణముపేరు

సీ. అట్టియ గుమి గమి యంట జంజా దాటు
కూటువ కూటువు గుబురు గుముదు
తుటుము తుట్టియ తొగ త్రుట్టియ తెగ తెవ
దండు గోలా పరి దడము తుడుము
కదుపు చేరువ తుట్టె గడ పొది బిందెంబు
మూఁక సంగడి పిండు ముంపు లేక
తెరలిక దిమ్మన బరగె సమూహంబు,
కుప్ప కూటువ కువ్వ లప్ప తెప్ప
గీ. కుటుకు తిట్టయు దోరయు కువయు లోద్ద
ప్రోవు ప్రోకయు వామియు ప్రోగనంగ
నొప్పె రాశికి; కుప్పంబు కుప్పతిల్లు
కుప్పఁగూర యనఁగ రాశిగూడుటకును. 166

అట్టియ గుమి, గమి అంటు, దాటు, కూటువ, కూటువు గుబురు, తుటుము, తుట్టియ, తొగ, త్రుట్టియ, తెగ, తెవ, దండు

తోలా పరి దడము తుముర కదుపు చేయన, సొట్టై గడ పొది బింబము, మూఁక సంగడి పిండు ముంపు లేక, తెరలిక దిమ్ము అనఁగా సమూహము పేళ్ళు. కుప్ప కూటువ కుప్వ లప్ప, ెప్ప కుఱుప ఒట్టు దోర కువ లొద్ద ప్రోవు పోఁక వామి ప్రోగు అనఁగా రాశిపేళ్ళు కప్పము కుప్పతిల్లు కుప్పఁగూర అన గాలిఁగూడు టకు పేళ్ళు.

గీ. గబ్బులుంగన సకినాలగ్రద్దనాఁగ
సకినపు పులుంగనంగను శకునపక్షి
భేదములకయ్యె తెలుఁగున నాదితేయ
దుర్గనుతపాద సింహాదివర్గమునిసె 167

గబ్బులుఁగు, సకినాలగ్రద్ద సకినపుపులుఁగు అనఁగా శకునపక్షివిశేష్యములపేళ్ళు.

సింహాదివర్గము ముగిసెను

మనుష్యవర్గు

క. మగడనఁగను మగవాఁడన
మగబుట్టువు మొగయనంగ మానిసియనఁగన్
నెగడెడి మనుష్యునకును పే
రగు, పజయన ప్రజకునామ మానుమురారీ 168

మగఁడు మొగ, మగవాఁడు మొగబుట్టువు మానిసి అనఁగా మనుష్యునిపేళ్ళు పజ అన ప్రజకుపేరు.

సీ॥ మాలిక. అతివ పొలంతుక యాఁడది యాఁడుది
యాఁటది యుగ్మలియన్ను కన్నె
యింతి యువిద మెత్త యెలనాగ పయిదలి
కొమ్మ కొమిరె కొమ యెమ్మెలాడి
చెలియ గుబ్బెత చెలి చెల్వ చేడియ చేడె
చాన కన్నియ కల్కి చామ చెలువ
తొయ్యలి నెలఁతుక తోయలి పడఁతుక
నవలా నవల పొల్తి నాతి గోతి
పడఁతి తెఱవ బోటి పైదలి నాతుక
పొలఁతుక నెలఁతయు పొలఁతి మగువ
మెల్తుక పొల్తుక మెలఁత మెలంతుక
వలఁతి బిత్తరి లేమ వెలఁది జోటి
గీ. ముదిత ముద్దియ మడఁతుక ముదియ మడఁతి
సకియ వెలఁదుక జోటిక సకి మడంతి
యనఁగ తెలుఁగున స్త్రీలనామాళి వెలసె
భర్మవృదుచేల మునిలోల ధర్మశీల. 169

అతివ, పొలంతుక, ఆఁడది, ఆఁడుది, ఆఁటది ఉగ్మలిక అన్ను కన్నె ఇంతి ఉవిద మెల్త ఎలనాగ, పయిదలి కొమ్మ కొమరె కొమ ఎమ్మెలాడి చెలియ గుబ్బెత చెలి చెల్వ, చేడియ, చేడె చాన కన్నియ కల్కి, చామ చెలువ తొయ్యలి నెలఁతుక తోయలి పడతు నవలా నవల పొల్తి నాతి గోతి పడఁతి తెఱవ బోటి, పైదలి నాతుక పొలఁతుక, నెలఁత పొలఁతి మగువ మెల్తుక.పొల్తుక మెలఁత మెలంతుక వలఁతి బిత్తరి, లేమ వెలఁది జోటి, ముదిత ముద్దియ మడఁతుక మదియ మడఁతి, సకియ వెలఁదుక, జోటిక సకి మడంతి అనఁగా స్త్రీలకుపేర్లు

సీ. అందకత్తె యొయారి యలరుఁబోఁడి మిటారి
యొయ్యారి యోయారి యొప్పులాడి
కొమరాలు జవరాలు కుల్కులాడియు మచ్చె
కంటి వాలుఁగకంటి కలువకంటి
తెలిగంటి వాల్గంటి తీఁగబోఁడియు లేడి
కంటి యొప్పులకుప్ప క్రాలుఁగంటి
చిల్కలకొలికియు చిగురుఁబోఁడియు తమ్మి
కంటియు లతకూన కపురగంది
గీ. ముద్దులాడియు సింగారి ముద్దుగుమ్మ
మించుఁబోఁడియు ననఁబోఁడి మెఱుఁగుఁబోఁడి
చిన్నెలాడి యొఱపులాడి వన్నెలాడి
యనఁగ స్త్రీవిశేషాఖ్యలౌ నమరవినుత. 170

అందకత్తె ఒయారి అలరుబోఁడి, మిటారి ఒయ్యారి, ఒయారి ఒప్పులాడి, కొమరాలు జవరాలు, కుల్కులాడి మచ్చెకంటి వాలుకంటి కలువకంటి తెలిఁగంటి వాల్గంటి తీగబోడి లేడికంటి ఒప్పులకుప్ప, క్రాలుఁగంటి, చిల్కలకొలికి చిగురుబోణి తమ్మికంటి తకూన, కపురగంది ముద్దులాడి, సింగారి ముద్దుగుమ్మ, మించుబోణి ననబోఁడి, మెఱుఁగుబోఁడి చిన్నెలాఁడి ఒఱపులాడి వన్నెలాడి అనఁగా స్త్రీవిశేషణనామములు.

క. అయిదువరాలైదువ ము
త్తయిదువ ముత్తోయనంగ నగును చిరంట్యా
హ్వయములిల, పేరఁటాలు న
రయ జక్కిని నాఁగ మృతచిరంటికభిఖ్యల్. 171

అయిదువరాలు, ఐదువ, ముత్తైదువ, ముత్తో అనఁగా మువాసినికి పేర్లు. పేరంటాలు, జక్కిని అనఁగా మృతసువాసినికి పేళ్ళు.

గీ. జాణెత గయ్యాళి గయాళి జంత గట్టి
వాయి గొంటెయనఁగ ధూర్తవధువగు, జవ
రాలు నా జవ్వనియు కొమరాలనంగ
యౌవనస్త్రీ కభిఖ్యలౌ నంబుజాక్ష. 172

జాణెత గయాళి గయ్యాళి జంత గట్టివాయి, గొంటు అన ధూర్త స్త్రీ పేళ్ళు జవరాలు జవ్వని కొమరాలు అనఁగా యౌవనస్త్రీ పేళ్ళు

గీ ముద్ద ముగుదయు ముద్దరాల్ ముగ్ధపేళ్లు
కన్నియ పడుచు చిఱుతుక కన్నె గోల
కన్యకాఖ్యలగున, వంజకత్తె గొంజ
కత్తె గొడ్డది నా వంధ్య కమలనాభ. 173

ముద్ద ముగుద ముద్దరాలు అనఁగా ముగ్ధకు పేళ్ళు కన్నియ, పడుచు, చిఱుతుక కన్నె గోల అన కన్యక పేళ్ళు వంజకత్తె గొంజకత్తె గొడ్డుకత్తె అనఁగా వంధ్యకు పేళ్ళు

గీ. రాణివాసంబనంగను రాణివాసి
యనఁగ నంతఃపుర స్త్రీకి నలరెను; దొర
సాని దేవేరి దేవెర రాణి దుండి
నాఁగ రాజమహిషిపేళ్లు నలిననాభ. 174

రాణివాసము రాణివాసి అనఁగా అంతఃపురస్త్రీకి పేళ్ళు దొరసాని, దేవేరి దేవెరి రాణి దుండి అన రాజమహిషి పేళ్ళు.

గీ గట్టువాలన సైరంధ్రి, కుట్టనికిని
కుంటనియు పొంతకత్తె నాఁ గూడె పేళ్లు,
తాపికత్తియనాఁగ సంధానవధువు;
దొడవనాఁగ కురూపియౌ జడధిశయన. 175

గట్టువాలు అన సైరంధ్రిపేరు కంటని పొంతకత్తె అన కుట్టనిపేళ్ళు తాపికత్తె అనసంధానస్త్రీపేరు దొడవ అన కురూపిపేరు.

గీ. ఇలన హెగ్గడికత్తియ హెగ్గడియును
పక్కిరాలు నంత పురపాలనియగు,
చదుర చదురాలును సమగ్ధవధువుపేళ్లు;
దూతికకు జూజి యెడకత్తె ఖ్యాతిమీరె. 176

హెగ్గడికత్తె, హెగ్గడి పక్కిరాలు అనఁగా అంతఃపురపాలనిపేళ్ళు చదర చదురాలు అన సమగ్ధురాలిపేరు జూజి ఎడకత్తె అన దూతిపేళ్లు

క. చెలికత్తె జోటికత్తియ
చెలి సకియయు బోటికత్తె చెల్మివెలఁదియుం
జెలిమరి గమికత్తియ సకి
చెలఁగెను సఖికాహ్వయములు శేషశయానా. 177

చెలికత్తె, జోటికత్తియ చెలి సకియ బోటికత్తె, చెల్మివెలఁది చెలిమరి గమికత్తియ, సకి అనఁగా సఖికిపేళ్ళు.

గీ. పారికయు దాసురాలును బానిసయును
తొత్తనఁగ దాసియగు, తాఁటకత్తె మోస
కత్తెయన వంచనాకృతకాంత పేర్లు,
ఖంకయన బాలవిధవయౌ పంకజాక్ష. 178

పారిక దాసురాలు, బానిస తొత్తు అనఁగా దాసికిపేళ్ళు తాఁటకత్తె మోసకత్తె అనఁగా వంచనాకృతస్త్రీకిపేళ్ళు ఖంక అన బాలవిధవ పేరు.

క. మేలరి గరితయు క్రొత్తడి
వాలెంబు పతివ్రతయగు, బాలెంతయనఁ

బాలెంతరాలనఁగ పురు
టాలనఁగ ప్రసూతికాఖ్యలగును ముకుందా 179

వేలరి గరిత క్రొత్తడి అనఁగా పతివ్రతపేళ్లు బాలెంత బాలెంతరాలు పురటాలు అన ప్రసూతపేళ్ళు

గీ. చెడిప దిచ్చరి నసఁగూచి చెదుగు బసివి
అంకులాడియు అంకెత ఱాఁగ నను పు
కత్తె విటుకులాడియు విటకత్తె అంకు
టాలు మిండత జారిణికాఖ్యలు హరి 180

చెడిప దిచ్చరి, నసఁగూచి చెదుగు బసివి అంకలాడి అంకెత ఱాఁగ ననుపుకత్తె విటుకులాడి విటకత్తె అంకుటాలు మిండంత అన జారిణిపేరు

క. తెమఁగువనగు మగడనఁగను
పెనిమిటియన సామియనఁగ పెన్మిటియన తే
డన నొడయండన నొడయుం
డన భర్తకుపేళ్ళు వినుత హంసతురంగా 18

మగడు పెనిమిటి సామి పెన్మిటి, తేఁడు ఒడయఁడు ఒడయుఁడు అన భర్తకుపేళ్ళు

గీ. అలు పెండ్లాము పెండ్లమిల్లాలు గరిత
రాణి ప్రోయాలనఁ భార్యకౌను, తోడి
కోడ లేరాలు యాత్రాఖ్యకోటికగు, స
వతియు సవతాలునాఁగ సపత్ని శౌరి. 182

అలు పెండ్లాము, పెండ్లము, ఇల్లాలు గరిత రాణి, ప్రోయాలు అన భార్యపేళ్ళు తోడికోడలు, ఏరాలు అన యాతకుపేళ్ళు సవతి సవతాలు అన సపత్నిపేళ్ళు

గీ. అమ్మ యమ యవ్వ యవ యప్ప యపయుఁ దల్లి
తాయి తలి నాఁగ జననియౌ, తండ్రి యయ్య
యప్ప యయ తండిరియు నప యబ్బ పితరుఁ
డన బితృవు భ్రాతృవున కన్న యనయు శౌరి. 183

అమ్మ అమ అవ్వ అవ అప్ప, అప తల్లి, తాయి, తలి అను జననికి పేళ్ళు తండ్రి అయ్య, అప్ప అయ తండిరి, అప అబ్బ, పితరుఁడు అన జనకునకుఁ బేళ్ళు అన్న, అన అనఁగ భ్రాతృనిఁ బేళ్ళు.

గీ. తోడబుట్టు తోఁబుట్టు సైదోడు తమ్ముఁ
డన సహోదరుఁడగు, నప్ప యక్క యపయు
నాఁగ జ్యేష్ఠభగినిపేళ్ళు, నాగశయన
దాది దాదిలియన స్తన దాయిజనని 184

తోడబుట్టు తోఁబుట్టువు, సైదోడు, తమ్ముడు అన సహోదరునిఁ బేళ్ళు అప్ప అక్క అప అనఁగా జ్యేష్ఠభగినిపేళ్ళు దాది దాదిలి అన ధాత్రికి పేళ్ళు

గీ. చెల్లియలును తోఁబుట్టువు చెల్లెలాడు
తోఁడు చెలియలు చెల్లె సైదోడనంగ
సోదరికిపేళ్లగును, తోఁడిచూలు తోఁడు
నాఁగ సహజన్మునకుపేళ్ళు నలిననాభ. 185

చెల్లియలు తోఁబుట్టువు చెల్లెలు ఆఁడుతోడు చెల్లియలు, చెల్లె సైదోడు అనఁగా సోదరికి పేళ్ళు తోఁడిచూలు తోఁడు అనఁగా సహజన్మునకు పేళ్ళు

క. పట్టి కొమారుఁడు కొమరుఁడు
బొట్టె కొడుకు కుఱ్ఱ కూన బొట్టియఁడును తో

పుట్టువు బిడ్డడు కుఱ్ఱఁడు
బొట్టియ బిడ్డ యనవెలసె పుత్రునిపేళ్లై 186

పట్టి కొమారుఁడు కొడుకుఁడు బొట్టె, కొడుకు కుఱ్ఱ, కూన, బొట్టియఁడు మేపుట్టువు, బిడ్డడు కిఱ్ఱడు బొట్టియ బిడ్డ అనఁగా పుత్రునకుపేళ్ళు.

గీ. కూతురు కొమార్తె కొమరిత కూన కూఁతు
పట్టి మేపుట్టువు కొమారి బొట్టె యాఁడు
బిడ్డ కన్నె కొమారిత బిడ్డయనఁగ
జెల్లె పుత్రికాభిఖ్యలై శేషశయన 187

కూతురు కొమార్తె కొమరిత కూన కూఁతు పట్టి, మేపుట్టువు కొమారి బొట్టె అఁడుబిడ్డ, కన్నె కొమారిత బిడ్డ అనఁగా పుత్రికకుపేళ్ళు.

ఆ వె అల్లువాఁడనంగ నల్లుడనంగ జా
మాతృసంజ్ఞ; మామ మాతులుండు
తాతనాఁగ తండితండ్రియనఁగ పితా
మహుని కాఖ్యలౌ రమాహృదీశ 188

అల్లువాడు, అల్లుఁడు అనఁగా జామాతృపేళ్ళు మామ అన మాతులుని పేరు తాత తండ్రితండ్రి అనఁగా పితామహునిపేళ్ళు

గీ. జగిలెడన సడ్డకుండన జగిలెకాఁడు
నాఁగ మఱి తోఁడియల్లుండునాఁగ షడ్ఢ
కాఖ్యలౌ, బావ యన దేవరాఖ్య; వదినె
నాఁగ భ్రాతృజాయ, మఱఁదినాఁగ స్యాల 189

జగిలెడు, సడ్డకుఁడు, జగిలెకాఁడు తోఁడియల్లుఁడు అన షడ్ఢకుని పేళ్ళు. బావ అన దేవరకుపేరు వదినె అన భ్రాతృభార్యకుపేరు మఱఁది అన స్యాలనామము.

గీ. చూలు వేఁకటి కరువును చూఁడినాఁగ
గర్భిణికి పేళ్లు, ప్రసవాఖ్య కానుపౌను,
గర్భమౌయిచ్చులకు పేరు గంట్లుమాను,
సంతనంగ సంతానమౌ సత్యశీల. 190

చూలు వేకటి, కరవు చూఁడి అనఁగా గర్భిణికి పేళ్ళు కానుపు అనఁగ ప్రసవముపేరు గఁట్లుము అన గర్భముఁయిచ్చుపేరు సంతు అనఁగా సంతానముపేరు

గీ. వెలసె బయ్యంకలనఁగ వేవిళ్లనంగ
దౌహృదము, రజస్వలకగు తలగు ముట్టు
చెఱఁగుమాయు ననఁగఁ బేళ్లు చెల్లె, మావి
నాఁగ గర్భాశయముపేరు నలిననాభ. 191

బయ్యంకలు వేవిళ్లు అనఁగా దౌహృదముపేళ్ళు తలగు, ముట్టు చెఱఁగుమాయు (ఋతుమతి) అనఁగా రజస్వలకుపేళ్లు మావి అన గర్భాశయముపేరు

ఆ.వె. పాప బుడుత బిడ్డ పట్టి బురుక కందు
కుఱ్ఱ కున్న సిసువు కూన నిసుగు
నిసువునా శిశువగు, కసుగందు నెఱగందు
చూలి పూప తరుణ శిశువుపేళ్ళు. 192

పాప బుడుత బిడ్డ పట్టి, బురుక, కందు కుఱ్ఱ కన్న సిసువు, కూన, నిసుగు నిసువు అన శిశువుపేర్లు కసుగందు, ఎఱగందు చూలి పూప అన తరుణశిశువుపేళ్ళు

ఉ. బొట్టెఁడు పిల్లకాయ చొఱ బోడిక కొండొక పైద రింగఁడా
బొట్టియ పాపఁడుం బసుచు బుర్కడు కొండిక పిల్లవాఁడనన్

పొట్టెయనంగ బోటియును బ్రాయనంగను పిల్లఁడన్న నా
పట్టియనంగఁ గుఱ్ఱఁడన గాలినకాఖ్యలు పోటకాంబరా 193

బొట్టెయు పిల్లకాయ బోటి బోడిక కొండాక, పైద తింగణా బొట్టియు, పాపడు పసుగు బొంగడు కొండిక పిల్లగాడు, పొట్టె చోటి పూప పిల్లఁడు పట్టి కఱ్ఱడు అనఁగా బాలునిపేళ్ళు

గీ. చనుఁగుడుచు గుఱ్ఱ నిముడన స్తన్యపాన
మూన, తడవాఁడు దోఁగు దోఁగాడు దోఁగి
యాడు నంబాడు తడవన నొప్పు జాను
కరతలగమనమున కభిఖ్యలు మురారి 194

చనుఁగుడుచు కుడుచు నిగుఱు అనఁగా స్తన్యపానముపేళ్ళు తడవాడు దోఁగు, దోఁగాడు దోఁగియాడు అంబాడు తడవు అనఁగా జానుకరతలగమనముపేళ్లు

గీ. పారడయు నుగ్గుచిప్పయు పాలడయున
సంజ్ఞయగు శిశుస్వాదితశంఖుకంబు
నకును, బోరుకాడించన నామధేయ
మౌ శిశుస్నానకృత్యం బహోర్త్యభరణ 195

పారడ ఉగ్గుచిప్ప పాలడ అనఁగా శిశుస్వాదితశంఖుకముపేళ్ళు బోరుకాడించు రూ వోరాడించు అనఁగా శిశుస్నానకృత్యంబునకుపేరు.

ఆ.వె. కొమరుఁదనమునంగ కొమరన తలిపినా
పాయమనఁగ నీరుపాయమనఁగ
జవ్వనంబనంగ పరిపాయమనఁగను
గోవనాఁగనొను యౌవనంబు. 196

కొమరుఁదనము కొమరు, తలపి, పాయము, నీరుపాయము, జవ్వనము పరిపాయము, గోవ అన యౌవనముపేళ్ళు.

క. ముదిమియనఁగ కారనఁగను
ముదుసలినా ముసలినాఁగ ముదుకయనంగన్
ముదినాఁగను వృద్ధాప్యము
పొదిగొనె, నన్నగళ యన నపుంసకుఁడు హరీ 197

ముదిమి, కారు ముదుసలి ముసలి ముదుక, ముది అనఁగా వృద్ధాప్యముపేళ్ళు అన్నగళ అన నపుంసకునిపేరు

గీ. కోడెకాఁడన బొజుఁగన కోడెనాఁగ
జొమ్మఁడన నన్పుకాఁడన జుమ్మకాఁడు
నాఁ జెలువుఁడన మిండఁడనాఁగ వెచ్చ
కాఁడు విటకాఁడునా విటాఖ్యలు ముకుంద 198

కోడెకాఁడు, బొజుఁగు కోడె జొమ్మఁడు నన్పుకాఁడు జొమ్మకాఁడు చెలువుఁడు, మిండఁడు, వెచ్చకాఁడు విటకాఁడు అన విటునకు పేళ్ళు

గీ. తొత్తు వెలయాలు వేసుకత్తె లంజ
యాటవెలఁది గోవెలఁదియు నాటకత్తె
గడనకత్తె గణకత్తె పడపుఁగొమ్మ
వేల్పుబానిస లంజెత వేశ్యపేళ్ళు 199

తొత్తు, వెలయాలు, వేసుకత్తె, లంజె ఆటవెలఁది గోవెలఁది, ఆటకత్తె, గడనకత్తియ గణకత్తె, పడపుఁగొమ్మ వేల్పుబానిస లంజెక అన వేశ్యకుపేళ్ళు

గీ. తొంద తొందు లందయు దొడ్డు తుందిలాఖ్య
లౌను; బంబోతునా మొక్కుఁడన బలసిన

వాఁడనంగ స్థూలాంగుఁడౌ బక్కవాఁడు
బక్కనాఁగ కృశాంగుఁడౌ పద్మనేత్ర 200

తొంద తొందు లంద దొడ్డు అనఁగా తుందిలుని పేళ్ళు బంబోతు మొక్కడు బలసినవాఁడు అనఁగా స్థూలాంగుని పేళ్ళు బక్కవాఁడు బక్క అన కృశాంగుని పేళ్ళు

క ఆబూతికాఁడు తిండీ
డాబూతీడు పెనుతిండి హాబూతియు నా
నాబూతి తిండిపోతన
నాఁబడె నతిభక్షకునకు నాఖ్యలు శౌరీ. 201

ఆబూతికాఁడు, తిండీడు ఆబూతీడు, పెనుదిండి హాబూతి ఆబూతి, తిండిబోతు అన అతిభక్షకుని పేళ్ళు

క పొటి రింగణా బుడుతయును
గిటక పొదరు పొట్టి గుజ్జు గిడ్డ బుడుగనఁగా
వటునకు నభిఖ్య, లవిటు కొ
నటినా హరి యంగహీనునకు నామంబుల్. 202

పొటి రింగణా, బుడుత గిటక పొదరు, పొట్టి గుజ్జు, గిడ్డ బుడుగు అనఁగా వటువునకు పేళ్ళు అవిటు కొనటి అన అంగహీనుని పేళ్లు

క. చెవుటియన చెవుటివాఁడన
నవి బధిరునకు నభిఖ్యలగు, చీకనక
న్నవిటియును గ్రుడ్డివాఁడన
నవు నంధునకాహ్వయంబు లాంధ్రమున హరి. 203

చెవుటి చెవుటివాఁడు అన బధిరునకు పేళ్ళు. చీకు, కన్నవిటి, గుడ్డివాఁడు అనఁగా అంధునకు పేళ్ళు.

గీ కుంటినాఁ గుంటవాఁగ పిచ్చుగుంటనంగ
కుఱుఱ పిచ్చుక పిచ్చుకకుంటనంగ
పంగువగు, నోరు మెదఁగయు ముంగ మూఁగ
యెడ్డినాఁగను మూకాఖ్యలెసఁగె శౌరి 204

కుంటి కుంటు పిచ్చుగుంటు కుఱుటు పిచ్చుక పిచ్చుకకుంటు అన పంగువు పేళ్ళు నోరుమెదంగ, ముంగ మూఁగ, ఎడ్డి అనఁగా మూకకు పేళ్ళు

క నలుకువయన తెగులనఁగా
నలినాఁ తెవులనఁగ రోగనామంబులగున్,
తెలుఁగున వెజ్జన వైద్యుం
డలరెను, మందనఁగ నౌషధాఖ్యము రాక్షి 205

నలుకువ తెగులు, నలి తెవులు అనఁగా రోగమునకు పేళ్ళు వెజ్జ అనఁగా వైద్యునకు పేరు మందు అన ఔషధము పేరు

ఆ వె పాలివాఁడు దాయ పాలిచుట్టము పాలి
పాలికాఁపునాఁగఁ బరగె జ్ఞాతి;
వావి చుట్టఱికము బంధుత్వమునకౌను;
వావి వరుస బాంధవక్రమంబు 206

పాలివాఁడు దాయ, పాలిచుట్టము పాలి, పాలికాఁపు అనఁగా జ్ఞాతికి పేళ్ళు వావి చుట్టఱికము అన బంధువుల పేళ్లు వావి, వరుస అన బాంధవ్యక్రియము పేళ్లు

క బందువుడన చుట్టంబన
బందుగుడన విందనంగ బహువచనంబుం
జెందిన చుట్టలు చుట్టా
లుం దగు బంధువునకాఖ్యలును శ్రీరమణా. 207

బందువు చుట్టము బందుగు విందు చుట్టాలు, అన బంధువునకుపేర్లు

క. మేనన మైనా నొడలన
మేనాఁగను బొందినాఁగ మేయియు నోలం
బానన దేహముపేర్లగు
దానవకులవన సమూహ దావానలమా 208

మేను మై ఒడలు మే బొంది మేయి ఓలము అనఁగా దేహమునకుపేర్లు.

క. జడనిధిశయనా యుడువన
నడయనఁగా జోకయనఁగ నొప్పొడవనఁగన్
పొడయనఁగా రూపనఁగను
వడసెను రూపంబుఁ బేర్లు వసుధఁ దెలుఁగునన్. 209

ఉడువు అడ జోక పొడలు పొడ రూపు అనఁగా రూపమునకుపేర్లు

ఆ వె. పుర్రె పుఱ్ఱియ పునుక పుట్టియ నాఁగ పా
లంబుపేర్లు; పోతరంబు మస్తు
పీచ మామికయును పించంబు హామిక
మంపు క్రొవ్వు నాఁగ మదముపేర్లు. 210

పుర్రె పుఱియ, పునుక, పుట్టియ అనఁగా కపాలముపేర్లు పోతరము, మస్తు, పీచము ఆమిక, పించము, హామిక, మంపు క్రొవ్వు అన మదముపేర్లు

గీ. ఎముక యెమ్ముక యెమ్మను బొమికె బొఁకె
ముదుసు నాఁగ బహువచనమునను మక్కె

లనఁగ శల్యాఖ్యలౌ హృదయంబుపేళ్లు
గుండెకాయ కండనకాయ గుండెయనఁగ. 211

ఎముక, ఎమ్ముక, ఎమ్మ బొమికె, బోఁకె ముదుసు ఇ॥ మక్కలు అనగ శల్యములపేళ్ళు. గుండెకాయ కండనకాయ గుండె అన హృదయముపేళ్ళు.

కం. మూలుగనగ నెమ్మూటయు
పూలుగునా జెక్కమనఁగ పూల్గును నెనదుర్
వాలెంబు మజ్జమంబా;
నీలాంగా బక్కయనఁగ నెగడె త్వగాఖ్యల్. 212

మూలుగ ఎమ్మూట పూలుగు చెక్కను, పూల్గు నెనదు అన మజ్జముపేళ్ళు బక్క అన త్వక్కుపేరు.

క. అడు గడ్డు మెట్ట యజ్జయు
నడువును హొజ్జయన నంజయన నంఘ్రికి పే
ళ్లడరెను, మీగాలనఁగను
బడసె ప్రపదమునకుపేరు పంకజనాభా 213

అడుగు అడ్గు మెట్ట అజ్జ అడువు, హజ్జ, అంజ అనఁగా అంఘ్రికిపేళ్ళు. మీగాలు అనఁగా ప్రపదముపేరు

క. కుడికాలు మించుకాలన
బడె దక్షిణపాదమునకు, ప్రసృతముపేళ్లే
బడసెను పిక్కయనఁగ చిఱు
తొడనా జంగయన భువిని తోయజనాభా. 214

కుడికాలు, మించుకాలు అన దక్షిణపాదముపేర్లు పిక్క, చిఱు తొడ, జంగ అనఁగా ప్రసృతముపేళ్ళు

క. ముడుమనఁగను మోకాలన
నడరెను జానువున కాఖ్యలగుచు తెనుఁగునన్,
తొడయనఁగను కురువన మఱి
యొడినా నూరువున కాఖ్యలొప్పె మురారీ. 215

ముడుము, మోకాలు అన జానువునకు పేళ్లు తొడ, కురువు ఒడి యన యూరువునకు పేళ్లు.

ఆ. ఆరు నూగారు రోమాళికౌను; బొడ్డు
పొక్కిలి యనంగ నాభియౌ; పొట్ట బొఱ్ఱ
కడుపు బొఱ్ఱ డొక్క బొజ్జయు కద్పునాఁగ
గర్భమున కాఖ్యలైయొప్పె కమలనాభ. 216

ఆరు, నూగారు అన రోమాళిపేళ్ళు బొడ్డు పొక్కిలి అన నాభికి పేళ్ళు పొట్ట, బొఱ్ఱ, కడుపు, బొఱ్ఱ, డొక్క, బొజ్జ కద్పు అనఁగా గర్భమునకు పేళ్ళు.

క. మడతయు మడుపును తఱియును
ముడుతయు నిత్యబహువచనమున స్రుక్కులనం
బడె వళులకుపేళ్లున్; మొల
నడుము కవును కౌను నడ్మ నాఁగటి పేళ్లౌ. 217

మడత, మడుపు, తఱి, ముడుత, బ॥ స్రుక్కులు అన వళులకు పేళ్ళు. మొల, నడుము, కవును కౌను, నడ్మ అన కటిపేళ్లు.

క. వెనునా వెన్నన వీఁపన
గను పృష్ఠము; కొప్పర మఱికయు పుత్తయు మూ

పన స్కంధము పేళ్లగు, పిఱుఁ
దన పిఱ పిఱ్ఱయన నగు నితంబము శౌరీ. 218

వెను, వెన్ను, వీఁపు అన పృష్ఠమునకు పేర్లు కొప్పరము, అఱక, పుత్రె మూపు అనఁగా స్కంధమునకు పేర్లు. పిఱుఁదు పిఱ, పిఱ్ఱ అన నితంబము నకు పేర్లు

క. చనునాఁ జన్నన గుబ్బయ
నను చాచియనఁగ బహువచనంబున పాలిం
డ్లన కుచసంజ్ఞయు; చనుమఱ
యన చూచుకవృత్తనీలమగు మధువైరీ. 219

చను చన్ను, గుబ్బ చాచి బ పాలిండ్లు అన కుచము పేర్లు చను మఱ అన చూచుకముచుట్టువుండు నీలవర్ణమునకు పేరు

క. కాము బొగడ యంచును చ
నొమ్మును చనొమ్మనయు బొడ్డె మొన చన్ముక్కు
నామములు చూచుకమునకు
సామజరాడ్వినుతనామ సంగరభీమా. 220

కాము, బొగడ, అంచు, చనొమ్ము, చనొమ్మన, బొడ్డె మొన చన్ముక్కు అనఁగా చూచుకమునకు పేర్లు

గీ. భువిని కోలెమ్మునా బూసబొక్క కోలె
ముకయునాఁగ కశేరు పేళ్లు; టికమనఁగ గు
దోపరితటిశల్యము, చంకయు మడిసందు
చక్కిలియుఁ జంకిలియనఁ గక్షంబు పేళ్ళు 221

[illegible] పక్కలు అన [illegible] పేళ్లు. [illegible], [illegible], [illegible] అన [illegible]

౧. చక్కుళుకుఁ గౌఁగిలియు బాహుయుగళ మొప్పు
నాఁగ వక్షంబు; వక్షోరుహంబు చన్ను
నాఁగ నంటిన రొమ్మునవమును
యురిక పార్శ్వంబునకుఁ బ్రక్క ఐలమనాఁగ.

[illegible] వక్షస్సుపేళ్లు. [illegible], [illegible], [illegible] అనఁగ పార్శ్వమునకుపేళ్లు.

౧. బాహు బాజ రెట్ట యెఱుక బుజమన భుజము;
చెయ్యి చే చెయి కై చేయి చెట్ట కేలు
కయి యనఁగ బాహువునకు; ప్రగండమునకు
దండచేయియు సందిలి దండనాఁగ. 223

బాహు, బాజ, రెట్ట, ఎఱుక, బుజము అనఁగా భుజముపేళ్లు. చెయ్యి చే, చెయి, కై, చేయి, చెట్ట, కేలు, కయి అన బాహువుపేళ్లు. దండచేయి సందిలి దండ అనఁగా ప్రగండముపేళ్లు.

౧. కూర్పరంబు మోఁచెయ్యి, ప్రకోష్ఠమునకుఁ
పేళ్లు ముంగేలు ముంజెయ్యిఁ జెల్లెను; మణి
బంధమగు మణికట్టన; పాణిపేళ్లు
కేలు క్రేఁగయినాఁగను ఫాలదేవ 224

మోఁచెయ్యి అన కూర్పరముపేరు. ముంగేలు, ముంజెయ్యి, అన ప్రకోష్ఠముపేళ్లు. మణికట్టు అన మణిబంధముపేరు. కేలు, క్రేఁగయి అన పాణిపేళ్లు.

సీ. అంగుళసంజ్ఞ వేలనఁగ వ్రేలనఁగ; నం
గుష్ఠంబుసంజ్ఞ యంగుటము బొటన
వేలు పెద్దనవ్రేలు వెలసె; తర్జనినామ
వివరంబు చూపుడువ్రేలనంగ
జుత్తనవేలన జుట్టనవ్రేలన;
దనరె మధ్యాంగుళమునకు నడిమి
వ్రే; లనామికసంజ్ఞ విలసిల్లె భువి, దబ్బ
వే, ల్కనిష్ఠకమగు పిల్లవ్రేలు
గీ. నాఁగ చిటుకువేలు చిటికెన నాఁగ; నఖము
గోరనఁగ పేరునొందె; నంగుష్ఠ తర్జ
నిని మధ్యభాగముపేరు నెగడెఁ దనుజ
వంశమర్దన యుప్పలవాయినాఁగ. 225

వేలు, వ్రేలు అన అంగుళము పేళ్లు. అంగుటము, బొటనవేలు, పెద్దనవ్రేలు అన అంగుష్ఠమునకు పేర్లు. చూపుడువ్రేలు, జుత్తనవ్రేలు జుట్టనవేలు అన తర్జనికి పేర్లు. నడిమివ్రేలు అన మధ్యాంగుళము పేరు దబ్బవేలు అన అనామికము పేరు. పిల్లవేలు, చిటుకువేలు చిటికెన అనఁగా కనిష్ఠమునకుఁ బేర్లు గోరు అనఁగా నఖము పేరు ఉప్పలవాయి అనఁగా అంగుష్ఠతర్జనీమధ్యభాగమునకు పేరు.

గీ. దోయిలియు పట్టిలియు నాఁగ దోసిలియన
నంజలికి పేళ్లు; కొడిదిలియన కొణిదిలి
యనఁగ చేరయనాఁ బ్రతాఖ్యలు; పిడికిలి
గుప్పిలియు పిడినాఁగ నిక్షజ్జవమాను. 226

దోయిలి పట్టిలి దోసిలి అన అంజలికి పేర్లు కొడిగిలి, కొణిదిలి అనఁగా ప్రతిను పేర్లు పిడికిలి గుప్పిలి పిడి అన నిముష్టము పేర్లు

పుడిసిడియన కమియనఁగను
కొడిదిలియన కమికిలియును కొణిదిలియనఁగఁ
బడసె ప్రసృతినామంబులు
జడధితరంగగణాశయన సారసనయనా. 227

పుడిసిడి, కమి కొడిదిలి, కమికిలి, కొణిదిలి అనఁగా ప్రసృతికి పేర్లు.

శిరము తల యవుఁదల నాఁగ శిరముపేళ్లు;
వాయి నోరును వా నాఁగ వక్త్రసంజ్ఞ;
యట్లు కుత్తిక గొంతుక యటు కుతికయు
గొంతు మెడ యన గళమాను కోమలాంగ. 228

సిరము తల అవుఁదల అన శిరము పేర్లు. వాయి, నోరు వా అన వక్త్రము పేర్లు అట్లు కుత్తిక గొంతుక, అటు, కుతిక, గొంతు మెడ అన గళము పేర్లు

క ముకు ముక్కన నాసికయగు
మొకము మొగము మోమనంగ ముఖమౌ; పొటముఁ
ముకుఁ జెమర చెరమ పొడము
న్ముకుఁజెఱమయుఁ జెఱమ ఘ్రాణపుటమౌ శౌరీ. 229

ముకు, ముక్కు అన నాసిక పేర్లు మొకము, మొగము మోము, అన ముఖము పేర్లు. పొటము ముకు, జెమర, చెరమ, పొడము ముకుజెఱమ (రూ॥ ముంజెఱమ) జెఱమ అన నాసాపుటము పేర్లు.

గీ. సోణమనఁగ నాసామూలమౌను; సోను
నాఁగ చోడన నుచ్చియువంగ బ్రహ్మ

రంధ్రమగును; మొక్కట్టన రాజిలె భువి
నాంధ్రమున ముఖవైఖరి కాఖ్య శౌరి. 230

సోణము అన నాసామూలముపేరు. సోడు, చోడు ఉచ్చి బ్రహ్మరంధ్రముపేర్లు మొక్కట్టు అన ముఖవైఖరిపేరు.

క. పలుకప్పన పెదవియనం
బలుఁదెరయన మోవినాఁగ వాతెరయన ప
ల్వాలువయనఁగ వాతెఱయన
నలినాయతనేత్ర యధర నామంబులగుణ. 231

పలుకప్పు పెదవి పలుదెర, మోవి, వాతెర, పల్వాలువ వాతెఱ అనఁగ అధరముపేర్లు

క. గరువనఁగను చెక్కిలియన
చెరపయు చెక్కునఁగ చెంక చెంపయనంగణ
బ్బరగె కపోలాఖ్యలు ని
ద్ధర దాళువ దవుడ దౌడ తాలువు పేర్లౌ. 232

గరువు, చెక్కిలి చెరప, చెక్కు, చెంక, చెంప అనఁగా కపోలము పేర్లు దాళువ, దవుడ దౌడ అన తాలువుపేర్లు.

గీ. పణఁతనా పడఁతయు బహువచనమందు
కటమరలునాఁగ హనువౌను; గద్దువయన
వెలసె చుబుకంబు; చెలిమెయు సెలవి సృక్వ
మౌను, పలు పల్లు రదనాఖ్యలౌ మురారి. 233

పణఁత, పడఁత బ కటమరలు, అనఁగా హనువుపేర్లు. గద్దువయన చుబుకముపేరు. చెలిమె, సెలవి అన సృక్వముపేర్లు. పలు పల్లు అన రదనముపేర్లు.

గీ. నాలికయు నాలుకయు నాల నాఁగ జిహ్వ;
నొసలు నుదురన ఫాలాఖ్యలెసఁగె; చూడ్కి
కన్ను కన్నను నేత్రమౌ; కందెరయును
రెప్ప ఱెప్పయు పక్ష్మాఖ్యలొప్పె శౌరి 234

నాలిక, నాలుక, నాల్క అన జిహ్వకుపేర్లు నొసలు నుదురు అన ఫాలముపేర్లు. చూడికి, కన్ను, కను, కణ్ అన నేత్రము పేర్లు. కందెర రెప్ప ఱెప్ప, అన పక్ష్మముపేర్లు.

గీ. పాప యాబయు తారకాప్రతిమకాఖ్య
లౌను; క్రేఁగన్ను కడఁగన్నపాంగమౌను,
బొమ్మ బొమయన భ్రూసంజ్ఞఁబొందెను; పెర
యనఁ దృగంతర రక్తరేఖాఖ్య శౌరి. 235

పాప, ఆబ అన తారకలోబింబములపేర్లు. క్రేఁగన్ను, కడఁగన్ను అన అపాంగముపేర్లు. బొమ్మ బొమ అన భ్రూవుపేర్లు. పెర అనకను గ్రుడ్డురక్తరేఖపేరు.

క. కనుకలి యన చూపనఁగను
కనుఁబాటన చూడికియనఁ గనుపాడనాఁగన్
గనుచూపన చూడ్కియనన్
దినకర తుహినాంశునేత్ర దృష్టికిపేర్లౌ. 236

కనుకలి, చూపు, కనుఁబాటు చూడికి, కనుపాడ, కనుచూపు, చూడ్కి అనఁగా దృష్టికిపేర్లు.

గీ. గొంతు గుంతయనఁగ యెతగూతనాఁగ
వాపికయునాఁగ కంఠకూబరము; వీను

నాఁగ జానుగునాఁ జెవినాఁగ లాఁగ
రియన కర్ణంబునకుఁబేళ్లు కృష్ణవర్ణ. 237

గొంతుగుంత, అతగుంట వావిక అనఁగ కంఠకూపము పేళ్లు. జానుగు, చెవి లాఁగరి అనఁగా కర్ణము పేర్లు.

గీ. గిల్లచూపును మెల్లయు గిల్లకన్ను
నాఁగ కేకరమౌను, కణంత కడఁత
యనఁగ భువిని శిరఃపార్శ్వమౌను,
కొలికి నాసికాగ్ర భాగాక్షకోణంబు పేరు. 238

గిల్లచూపు, మెల్ల, గిల్లకన్ను అనఁగా కేకరము పేళ్లు కణఁత, కడఁతి అన శిరఃపార్శ్వము పేళ్లు కొలికి అనఁగా నేత్రాగ్రము పేరు

కం. నెఱికలనఁగ నెరులనఁగను
వెఱికలనం గురులనంగ వెండ్రుకలనఁగన్
వఱలెను కేశాభిఖ్యలు
కఱి వేలుప బొచ్చు నింద్యగతద్రోమాళిన్. 239

నెఱికలు. నెరులు, వెఱికలు, కురులు, వెండ్రుకలు అన కేశముల పేళ్లు. బొచ్చు అన నింద్యగతమైన రోమాళి పేర్లు.

గీ. కురులు ముంగురులనఁగను కుంతలములు
వేనలియు కీలుజడనాఁగ వేణిసంజ్ఞ;
కూఁకటియు పిల్లజుట్టన కాకపక్ష
సంజ్ఞ; సిక సిగనా శిఖసంజ్ఞ శౌరి. 240

కురులు, ముంగురులు అన కుంతలముల పేళ్లు. వేనలి, కీల్జడ అన వేణి పేళ్లు. కూఁకఁటి పిల్లజుట్టు అన కాకపక్షము పేళ్లు. సిక సిగ అన శిఖకు పేళ్లు.

గీ. కొప్పు పెద వేనలియు మూల క్రొవ్వెదయును
తుఱుమునాఁగను కబరియైవఱలె; నూనె
ముడియు వేనలినాఁగ క్రొమ్ముడియు కీలు
గంటనఁగను ధమ్మిల్లమా కమలనాథ. 241

కొప్పు పెద, వేనలి, మూల, క్రొవ్వెద తుఱుము అనఁగా కబరి పేళ్లు. నూనెముడి, వేనలి, క్రొమ్ముడి, కీలుగంటు అనఁగా ధమ్మిల్లము పేళ్లు

క. తొడవన నగయన సొమ్మన
తొడువన రవణంబనంగ తొడ్వన్న మఱిం
దొడగన దొడ్గన తెలుఁగున
వడరెను భూషణము పేళ్లు హాటకచేలా 242

తొడవు, నగ, సొమ్ము, తొడువు, రవణము తొడ్వు తొడగు, తొడ్గు అనఁగా భూషణము పేళ్లు.

చ కులగిరిధీర! కమ్మలును కుంచెనకుచ్చులు బావిలీలు జం
పులు బవిరెల్ మఱిన్ పడగపూలును పంజులకమ్మ లింక గొ
లుసులు జుమికీలు ప్రోగులును లోలకులాంపులు గుమ్మతీలు పం
జులు మఱి కమ్మపంజులన సొంపుగ స్త్రీతతి కర్ణభూషలౌ.

కమ్మలు, కుంచెనకుచ్చులు, బావిలీలు, జంపులు, బవిరెలు, పడగపూలు, పంజాలకమ్మలు గొలుసులు, జుమికీలు, ప్రోగులు, లోలకులు లాంపులు, గుమ్మతీలు, పంజులు, కమ్మపంజాలు అన స్త్రీ కర్ణభూషావిశేషముల పేళ్లు.

క. ధర నాసాభూషణము
కఱ్ఱయన ముక్కఱయు ముక్కుకమ్మియనఁగ ముం

గరయున ముకుపోగన బే
సరియన నాసాశిరోల్లె సారసనాభా 244

ముకర, ముకరి ముక్కెకమ్మి ముంగర, ముకుపోగు వేసరి అన నాసాభూషణము పేర్లు

క. నెలవంక సూసకము జా
బిలిపువ్వు చిన్నిపువ్వు నొడబిల్ల రాకిడియుం
దలమానికంబనంగను.
వెలసె శిరోభూషణాలి భేదములగుచున్ 245

నెలవంక సూసకము, జాబిలిపువ్వు, చన్నపువ్వ, ఒడబిల్ల రాకిడి, తలమానికము అన వేర్వేరశిరోభూషణముల పేర్లు

క. ముంగామురారి కడియము
ముంగామురువును మురుగును ముంగామురమున్
ముంగమురము సూడిగమును
ముంగమురా మనఁగ కటక మునకునభిఖ్యల్. 245

ముంగామురారి కడియము, ముంగామురువు, మురుగు ముంగామురము ముంగమురము సూడిగము ముంగమురాయి అనఁగా కటకమునకు పేర్లు

గీ. బాజుబందులు పోఁచీలు పట్టెలు మురి
డీగొలుసులు నొత్తులును పాటీలు బొద్దు
లనఁగ హస్తభూషణములౌ; నంగుళీయ
మునకునుంగ్రంబు నుంగరమును సికాయు. 247

బాజుబందులు, పోఁచీలు, పట్టెలు మురిడీగొలుసులు ఒత్తులు పాటీలు బొద్దులు అన హస్తభూషణవిశేషములు ఉంగ్రము ఉంగరము సికా అనఁగా అంగుళీకము పేర్లు

ఆ వె అందెపాగడంబు నందియ పాడగ
మనఁగ నూపురాఖ్యలౌను; జంగి
యలునునంగ బరుజులన గజ్జెలన కింకి
ణికి కభిఖ్యలౌను నీలదేహ. 248

అందె పాగడము, అందియ పాడగ అన నూపురము పేళ్ళు జంకి యలు, బరుజులు గజ్జెలు అనఁగా కింకిణినామములు

ఆ వె సరిగె యెత్తు మాలె సరి సోఁగు క్రోవయు
దండ తావళంబు దామనామౌను;
తాళి పతక మింక తాళీయనంగను
తరళమునకు పేళ్లు పరమపురుష. 249

సరిగె, ఎత్తు, మాలె సరి సోఁగు, క్రోవ దండ తావళము అన దామముపేళ్ళు తాళి, పతకము తాళీ లన తరళము పేళ్ళు.

• చెంపసరి గౌడసరము చెంపకల్లి
నాఁగ పడగలదండ బన్నసరి ముత్తె
సరియు హారవిశేషముల్, విరిసరియును
మాలె దండయునాఁ బువ్వుమాల శౌరి 250

చెంపసరి, గౌడసరి, చెంపకల్లి, పడగలదండ, బన్నసరి, ముత్తెసరి అనఁగా హారవిశేషముల పేళ్ళు. విరిసరి మాలె, దండ అన పుష్పమాలిక పేళ్ళు.

క. నేవడమన మానికపుం
దావడమన బన్నసరము నా గుబ్బసరిన్
నేవళమన నేహారము
నా విలసిల్లె మణిహారనామములు హరీ 251

చేసరము, మానికపుఁదావడము, బన్నసరము, కుత్తుసరి, చేసరము
హేసారము అన మణిహారము పేళ్ళు.

క. సరపణి యుత్తంసములున్
సరిపెణ యును వాన్మురోవి సరము సరిపణీ
పరిగెను భువి వెలుఁగును హా
ముర గళభూషావిశేషముల నామంబుల్. 252

సరపణి, ఉత్తంసములు, సరిపెణ, వాన్మురోవి, సరము, సరపణి
అనఁగా కంఠభూషణవిశేషముల పేళ్ళు.

క. కటిసూత్ర మొడ్డాణము క
మరు నొడిదారంబు తీఁగ మఱి మొలనూల్క
మ్మరు మొలకట్టొడికట్టన
హారువుగ వెలుఁగునను మేఖలాఖ్యలు ధరణిన్. 253

ఒడ్డాణము, కమరు, ఒడిదారము, తీఁగ, మొలనూలు, కమ్మరు,
మొలకట్టు, ఒడికట్టు అన మేఖల పేళ్ళు.

గీ. హావణికయనంగ కైసేతయనఁగ నొప్పి
దంబు సింగారము కయిసేతయన పాట
న యన హావళింపు నాఁగను నళిననాభ
యాంధ్రమున నలంకారాఖ్య లలరెభువిని. 254

హావణిక, కైసేత, ఒప్పిదము, సింగారము, కయిసేత, పాటన, హావ
ళింపు అనఁగా అలంకారముల పేళ్ళు.

సీ. పావడ బట్ట కప్పడము వల్వము పుట్టము దుప్పు పాఁత హే
రావళి చీర చేరవళి ప్రాఁతయు వీణము కోక వల్వ చే

లా వలువంబు వల్వ్యా కపశంబును మగ్గడితం బనంగ వే
ల్గా వసజాక్ష వస్త్రమున కాంధ్ర పదావళి నిర్ధరాస్థలిన్. 255

పాతక, జట్టి, కప్పడము, వల్వాము, ఘట్టము, దుప్పు, పాఠ, పాగా వళి, చీర, పావడలి, ప్రాతం, సీనము, దూ॥ సీనాము, కోక, వల్వ, వలా వలువము, వల్వ్య, కపశము, మగ్గడితము అనగా వస్త్రముల పేళ్లు.

క. జరి జలతారును తగటీ
జరబాజున తగటు తెగటి జంటీయు జరీ
బురుసా మాతాలి సరిగ
జరతయు నాఁ గనక లంతు సంజ్ఞలు శౌరీ. 256

జరి, జలతారు, తగటీ, జరబాజా, తగటు, తెగటి, జంటీ, జరీ బురుసా, మాతాలి, సరిగ, జరత అనగా కనకలంతువు పేళ్లు.

సీ. కుతినీయు పట్టును ఒకినీ యనంగ కా
శేయ నామంబులై చెలఁగె; కౌపి
తా వెలిపట్టును తాపిత నా శ్వేత
కౌశేయమున కభిఖ్యలగు; నెఱ్ఱ
పట్టు బుర్నా రక్తవర్ణకౌశేయమై
తనరెను పేళ్లు; మాందాళి మాద
ళంబును మాదావళంబు మాదావళి
పచ్చపట్టన పీతవర్ణచీన
గీ. చేలమగు; సకలాతును సాలువయును
వాలు సాల్వాయు రాంకవాఖ్యాళియౌను;
రేటమన గెంటమనఁగను రెంటమనఁగ
ద్వంద్వ లంత్వంబరముపేళ్లు దానవారి. 257

కుతినీ పట్టు బతినీ అన కౌశేయముపేళ్ళు తాపితా, వెలిపట్టె తాపిత అనఁగా శ్వేతకౌశేయముపేళ్ళు. జీపట్టు బుర్నా (రూ) బురుసా అనఁగా రక్తకౌశేయముపేళ్ళు మాందాళి మాదళము మాదావళిక మాదాళి, పచ్చపట్టు అనఁగ పీతకౌశేయముపేర్లు. సకలాతు సాలుప సాలు, సాల్వ అనఁగా రాంకవముపేర్లు రేఁటము, రెంటము రెంటకు అనఁగా జమిలినేత ద్వంద్వతంత్వంబరముపేర్లు

క. కంబళియున గొంగడియున
కంబడియున వెలసెపేర్లు కంబళమునకు
శంబరరిపుజనకా మో
దంబున నేరాజు కనక తంత్వంబరమౌ 258

కంబళి గొంగడి, కంబడి అనఁగా కంబళముపేర్లు నేరాజు అనఁగా కనకతంత్వంబరముపేరు.

గీ. దట్టముఁ గాగరయు నంగదట్టమనఁగ
పావడయున తాబందన పరికిణయుని
యనఁగ నెరికియు చల్లాడమనఁగ నొప్పు
వలిభయుత వలయాకార వస్త్రమునకు 259

దట్టము గాగర, అంగదట్టము, పావడ, తాబందు పరికిణి, నెరిక, చల్లాడము అనఁగా వలిభయుతవలయాకారవస్త్రమున [లంగ]కుపేర్లు.

పంచపాదిగీ. చీర దువ్వల్వ కోకయు జేబు జీబు
నాఁగ స్త్రీబంధనాంబరి నామములగు,
కుప్పసము చన్నుకట్టును కువసము చను
గప్పుచన్నులువును తైక కంచెలయును
అంగిక నాఁ గంచుకముపేర్లు భవవినాశ. 260

చీర దువ్వల్వ కోక జేబు జీబు అన స్త్రీలు ధరించు వస్త్రము పేళ్లు
కుప్పసము, చన్నుగట్టు, కుసనసు చనుకట్టు చన్నడావు రైక అవిక
అన కంచుకము పేళ్లు

క. వలిపంబన కోకయనఁ
జిలుగన సాలువమనంగ జిగ్గనఁగ మఱిఁ
వెలిపంబన వలువయనం
గులపర్వతధర భువిని దుకూలము పేళ్లౌ. 261

వలిపము, కోక, జిలుగు సాలువము జిగ్గు వెలిపము, వలువ
అనఁగా దుకూలము పేళ్లు

గీ. దుప్పటియు దుప్పటీయన దువ్వలువయు
బైరవాసంబునాఁగ జామారునాఁగ
నౌను పల్లాయు పోరువయనఁగ దుప్ప
టంబనంగ నుత్తరీయమౌ నంబుజాక్ష. 262

దుప్పటి దుప్పటీ, దువ్వలువ బైరవాసము, జామారు, పల్లా పో
రువ దుప్పటము అనఁగా ఉత్తరీయము పేర్లు.

గీ. వసుధ చింగన నిత్యైకవచనమందు
నెఱియు నెఱికయు పింజెనా నిత్యబహువ
చనమునందున కుచ్చెళ్లు ననఁగ రింగు
లనఁగ వలిథమ్మాయంబులు వనజనాభ. 263

చింగ, నిత్యైకవచనమున నెఱి నెఱిక పింజె, నిత్యబహువచనమున
కుచ్చెళ్లు, రింగులు అనఁగా వలిథముల పేళ్లు.

గీ. పయఁట పయ్యోఁట పయ్యెద పైఁట పయిఁట
చెలఁగె నంశుకమై, కొంగు చెంగును చెఱఁగు

గనఁగ చేలాంచలము; నీవికాఖ్యలౌను
భువి వలపుకీలు గవయంబు పోఁకముడియు 264

పయఁట, పయ్యెఁట, పయ్యెద, పైఁట, పయిఁట అన అంశుకము పేర్లు. కొంగు, చెంగు, చెఱఁగు, అన చేలాంచలము పేర్లు. వలపుకీలు, గవయము, పోఁకముడి అనఁగా నీవికి పేర్లు

గీ. బొట్టు తిలకంబగు; పుదియబొట్టు నూర్ధ్వ
పుండ్రమౌ; మోదమన జలపోత నాఁగ
నౌను జంటియు స్వర్ణలేప్యంబు లత్తు
కయన పారాణినా నలక్తకము శౌరి. 265

బొట్టు అనఁగా తిలకముపేరు. పుదియబొట్టు అన ఊర్ధ్వపుండ్రముపేరు. మోదము, జలపోత, జంటి అనఁగా స్వర్ణలేప్యము (మొలాము) పేర్లు. లత్తుక, పారాణి అన అలక్తకముపేర్లు.

క. పడకయు పానుపు పఱపును
దడిబంబును మెత్త సెజ్జ తలిమంబు మఱిఁ
బడుకయు పక్కయు పఱుపన
నడరెను శయ్యాఖ్యలగుచు నంబుజనాభా. 266

పడక, పానుపు, పఱపు, దడిబము, మెత్త, సెజ్జ, తలిమము పడుక, పక్క, పఱుపు అన శయ్యకు పేర్లు.

క. అరపయు కంకటి కంగటి
పరియంకము పానుపనఁగ పర్యంకంబౌ;
నరయఁగ మంచము పలకయు
పరగ తెలుఁగునందు స్వల్పపర్యంకంబౌ 267

అరప కంకటి కంగటి, పరియంకము, పాన్పు అన పర్యంకము పేళ్లు, మంచము, పకక అనఁగా శయ్యాపర్యంకము పేళ్లు.

గీ. తేఁకు తెన్నండు తొన్నండు తెండు తొంగు
పండు పన్నండు పవళించు పవ్వళించు
పవ్వడించు పయ్యండును పండుకొనన
వెలసె శయనించుటకు పేళ్లు వేదవేద్య 268

తేఁకు తెన్నండు తొన్నండు తెండు, తొంగు పండు, పన్నండు పవళించు పవ్వళించు పవ్వడించు పయ్యండు పండుకొను అన శయనించు పేళ్లు.

క. చేరా గొల్లైన వీసు గు
డారము గూడారమును గుడారును మఱియుఁగా
దేశిజ చప్పరము గూ
డారును వేలంబునాఁ బటకుటీరంబౌ. 269

చేరా, గొల్లైన వీడు గుడారము గూడారము, గుడారు దేశిజ చప్పరము, గూడారు వేలము అనఁగా పటకుటీరము పేళ్లు

గీ. పృథ్వి నవగోజ పెన్వీడు పెద్దవేల
మనఁ మహాద్వాస్యమౌను; జవనిక గండ
పటము తెరయనఁగా కాండపటముగు; పట
కుడ్యమునకు సరాతియౌ కోమలాంగ. 270

నవగోజ, పెన్వీడు పెద్దవేలము అనఁగా మహద్వాస్యము పేళ్లు. జవనిక, గండపటము, తెర అనఁగా కాండపటమునకు పేళ్లు సరాతి అన పటకుడ్యము పేరు

క. వనరుహాలోచన యుల్లడ
యనఁగను మేల్కట్టునాఁగ నగు చందువనాఁ
గను చందువా యనఁగ తెలుఁ
గున నుల్లాభంబు పేర్లు కుంభినివెలసెఁ. 271

ఉల్లడ మేలుకట్టు చందవ చందివా అనఁగా ఉల్లాభము పేళ్ళు

క. తలయుంపి జీనపటమును
తలాడయును బిళ్లదిండు తల్గడ ద్రిండుం
దలగడయు బటువుబిళ్లయు
నలరుచు నుపధానము హాటకచేలా .72

తలయంపి, జీనపటము తలాడ బిళ్ల దిండు, తల్గడ, ద్రిండు తలగడ, బటువుబిళ్ల, అన ఉపధానము పేళ్లు

పంచపాదిగీ ఒఱగుబిల్ల దూరాడంబు నొరగు బిల్ల
యొఱగు శాలీసు లోడన నొప్పె మత్త
వారణము పేళ్లి తెలుఁగు వఱలెను తల
యంపినాఁగను తల్లఁపియన తలాఁపి
యనశిరస్థానమున కాఖ్యలౌను శౌరి 273

ఒఱగుబిల్ల దూరాడము ఒరగుబిల్ల ఒఱగుశాలీసు. లోడు అనఁగా మత్తవారణము పేళ్ళు తలయంపి తల్లఁపి తలాఁపి అనఁగ శిరస్థానమునకు పేళ్ళు

క. గంబురమును చలియిసుకయు
గంబూరము కప్పురంబు క్రమము వెలయఁగా
గంబూర గంబురాయును
గంబుర కపురంబనంగ కర్పూరంబా 274

గంబురము చలియుపుక, గంబూరపు కప్పురపు కప్రపు చెల
గంబూర గంబురా గంబుర, కపురము అన కర్పూరము పేళ్లు

క. పునుఁగనఁగ నిట్టిగోరజ
మనఁగ మెకపుటామనంగ నగు కస్తురినాఁ
గను జింకపొక్కిలి యనం
గను కస్తూరికిని పేళ్లు కాంచనచేలా. 275

పునుఁగు ఇట్టిగోరజము, మెకపుటాము కస్తురి, జింకపొక్కిలి
అనఁగా కస్తూరిపేళ్లు

గంధము మలాక వేదన చందనంబు,
పచ్చకప్పురమున నెలవత్తినాఁగ
నగును భువి మహాత్కర్పూర, మార్ద్రచూర్ణ
మునకు బుగ్గుండినాఁ గులాలనఁగ శౌరి 276

గంధము మలాక వేదు అన చందనము పేళ్లు పచ్చకప్పురము, నెల
వత్తి అనఁగా మహాత్కర్పూరపు పేళ్లు బుగ్గుండి గులాలు అనఁగా ఆర్ద్రచూ
ర్ణమునకు పేళ్లు

గీ. అత్తరన కమ్మనూనెనా నత్తరవన
నంబరన తావినూనియనఁ బ్రబోధ
నంబు, పూనీరు పన్నీరునా హిమాంబు
వౌను, కొడియన దీపశిఖాఖ్య శౌరి 277

అత్తరు కమ్మనూనె అత్తరువు అంబరు తావినూనె అన ప్రబోధన
ము పేళ్లు పూనీరు పన్నీరు అన హిమాంబువు పేళ్లు. కొడి అనఁగా
దీపశిఖపేరు.

క. చెందిరమన చందురమన
సిందురమన చంద్రమనఁగ సిందూరము పెం
పొందెను, పీఁటయనఁగ పే
రొందెను పీఠంబు భువిని యురగశయానా. 278

చెందిరము, చందురము, సిందురము చంద్రము అనఁగా సిందూరము పేళ్ళు. పీఁట అన పీఠముపేరు

పంచపాదిగీ. దివియ దిబ్బెంబు దీవియ దివ్వెయు దివె
దివ్య జోతియనంగను దీపమౌ, జ
వాజనా జవాదియన జవ్వాజినా జ
వాదు జవ్వాదు నాఁగ జవ్వాదియనఁగ
సంకుమదమున కాఖ్యలౌ సారసాక్ష 279

దివియ దిబ్బెము దీవియ దివ్వె దివె దివ్య జోతి అన దీపము పేళ్లు. జవాజి జవాది, జవ్వాజి జవాదు జవ్వాదు, జవ్వాది అన సంకుమదము పేళ్లు.

గీ. తమ్మలపుటాకు తెలనాకు తములపాకు
కమ్మరాకును తెల్లనా కిమ్ముమీనగు
నాగవల్లీదళంబు, తద్భాగబంధ
నమగు మావటమన మోద నాఁగ శౌరి 280

తమ్మలపుటాకు తెలనాకు, తములపాకు, కమ్మరాకు తెల్లనాకు అన నాగవల్లీదళము పేళ్లు మావటము, మోద అన తద్భాగబంధనము (తములపాకులకట్ట) పేళ్లు

గీ. అడపమన సంబెళయన వక్కాకుసంచి
యనఁగ తాంబూలపటపేటికౌను, తబుకు

కంపెయును జాలవల్లిక కుంపెయునఁగ
నలరె తాంబూలపాత్రాఖ్యలగుచు శౌరి 281

అడపము సంబెళ, వక్కాకుసంచి అనఁగ తాంబూలపుటపేటికకు పేళ్లు
తబుకు కంపె జాలవల్లిక కుంపె అన తాంబూలపాత్రికునకు పేళ్లు

క. విడెమును తములము వీడెము
విడియంబును తమ్మలంబు విడ్యమును మఱిన్
విడియయు వీడ్యము వక్కా-
కడరెను తాంబూలమునకు నాఖ్యలు శౌరీ. 282

విడెము తములము వీడెము విడియము తమ్మలము విడ్యము విడియ వీడ్యము, వక్కాకు అన తాంబూలము పేళ్లు

పృన్వె తాంబూలవస్తు కల్పితగుళికకు
కవిరి యన కైరవడియన గల్గెపేళ్లు,
పడిగమున తమ్మపడిగంబు పడిగ తమ్మ
తసుకు కాళంజినాఁగ పతద్గ్రహణము 283

కవిరి, కైరవడి అనఁగా తాంబూలవస్తుకల్పితగుళికకు పేళ్లు పడిగము తమ్మపడిగము పడిగ తమ్మతసుక, కాళంజి అన పతద్గ్రహణముపేళ్లు

క. అకొత్తన నడకొత్తన
పోఁకొత్తన శంకులయగు, భువి వక్కయనన్
పోఁకయు వానారంబన
శ్రీకర పూగంబుపేళ్లు చెలఁగె తెనుఁగునన్ 284

అక్కొత్తు అడకొత్తు పోకొత్తు అన శంకులకుపేళ్లు వక్క పోఁక, వానారము అనఁగ పూగమునకు పేళ్లు.

క. జోటిపని పైసరంబును
కూటమి మసకంబు రంతు గూడ రతికిఁబే
ళ్లాటయు, మగపాడియు పై
కూటమి మగలాగ నఁగ నగు నుపరతి కిలన్ 285

జోటిపని పైసరము కూటమి మసకము, రంతు అన రతిక్రియకు పేళ్లు
మగపాడి పైకూటమి మగలాగు అన ఉపరతికి పేళ్లు

పంచపాది గీ. మసకఁగొను గండడాడన మరి రమించు
పేళ్లు, వెలిగ్రుక్క లోఁగ్రుక్క వెలసె మణిత
మగుచు, మసకంబునాఁ గెలవన రతేచ్ఛ
పొలయలుక నెయ్యపుటలుక చెలఁగె ప్రణయ
కోపమునకు నభిఖ్యలు కోమలాంగి 286

మసకఁగొన గండాడు అన రమించుటకు పేర్లు వెలిగ్రుక్క లోఁగ్రుక్క అన మణితముపేర్లు మసకము కెలవు అన రతేచ్ఛకు పేర్లు పొలయలుక నెయ్యపుటలుక అనఁగా ప్రణయకోపముపేర్లు

గీ. అలముకొను కౌఁగిలింతన నలము కవుఁగి
లింపునాఁగను పేళ్లు నాలింగనమున
కగును; పలుకెంపు పల్లొత్తునఁగ తెలుగు
నందు దంతక్షతంబున కాఖ్యలుహరి. 287

అలముకొను కౌఁగిలింత అలము కవుఁగిలింపు అన ఆలింగనముపేర్లు.
పలుకెంపు పల్లొత్తు అనఁగా దంతక్షతమునకు పేర్లు

క. నెలకూనలు చిట్టింటులు
నెలవంకలు గోటిగీట్లు నెలపిల్లలు జా

బిలిబుడుతలు గోటిచెనకు
లలరె నఖక్షతములగుచు నమరనుతాంఘ్రీ 288

నెలపూనలు చిట్టంటులు నెలవంకలు గోటిగీట్లు నెలపిల్లలు, జాబిలిబుడుతలు గోటిచెనకులు అనఁగా నఖక్షతములపేర్లు

గీ. అదుమునా నొక్కునాఁగ నొత్తఁగ పీడ
నాఖ్యలగు, గీఱు అక్కున నగునురేఖ
పేళ్లతోఁగూడి ఖండలిభిత్తురంగ
వసుధ నాంధ్రమున మనుష్యవర్గ ముగిసె 289

అదుము, నొక్కు ఒత్తు అనఁగా పీడనమునకుపేళ్లు గీఱు, అక్కు అన రేఖకుపేళ్లు

బ్రహ్మవర్గ

క వంగడమున కొలమనఁగను
వంగసమున సంతునాఁగ వంశముపేళ్లౌ,
రంగ ద్రాక్షసరాజవి
భంగా బాఁపన యనంగ బ్రాహ్మణకులమౌ. 290

వంగడము, కొలము వంగసము సంతు అనఁగ వంశముపేర్లు బాఁపన అన బ్రాహ్మణకులముపేరు

క. బాఁపనివాఁడరుపుట్టువు
బాఁపఁడుఁడును నేలవేల్పు పాఱుఁడును మఱిన్

బాఁపనయు పాఱువాఁడన
బాఁపఁడు బొమ్మఁడననౌను బ్రాహ్మణుఁడు హరీ.

బాఁపనివాఁడు ఇరుపుట్టువు బాఁపనుఁడు, నెలవెల్వ పాఱుఁడు బాఁపనయు పాఱువాఁడు, బాఁపఁడు బొమ్మఁడు అన బ్రాహ్మణునిపేర్లు

గీ. బాఁపతయు పాఱుటక్కయు బాఁపనక్క
పాఱుత యనంగ బ్రాహ్మణభామపేర్లు;
జన్నమన గంటియన యజ్ఞసంజ్ఞ, హోమ
మునకు వేలిమియౌ, యాజకునకు నొజ్జ 202

బాఁపత పాఱుటక్క బాఁపనక్క పాఱుత అన బ్రాహ్మణస్త్రీపేర్లు జన్నము, గంటి అన యజ్ఞముపేర్లు వేలిమి అన హోమముపేరు. ఒజ్జ అన యాజకునిపేరు

క. ఆపోసనమని యనఁగా
నాపోసానమన ధరణి నాపోశనమౌ,
నాపై వారఁబట్టన
నాపోశించుటకుపేరు హాటకచేలా 203

ఆపోసనము ఆపోసానము అన ఆపోశనముపేర్లు వారఁబట్టు అనఁగా ఆపోశించుపేరు.

గీ. పృథ్వి జన్నపుటొజ్జనా ఋత్విగాఖ్య
యలరె, యిగిరిక యివిరికయన హవిస్సు,
చిదుగు వేలమి కట్టెనాఁ జెలఁగి సమిధ
లయ్యె; సోమాసియన సోమయాజిపేరు 204

జన్నపుటొజ్జ అన ఋత్విక్కునిపేరు ఇగిరిక, ఇవిరిక అన హవిస్సుపేర్లు చిదుగు వేలిమి కట్టె అన సమిధపేర్లు సోమాసి అన సోమయాజి పేరు

గీ. ఒజ్జనా నొజ్జబంతినా నోజబంతి
యనఁగఁ జదువులయ్యయు నోజయనఁగ నాంధ్ర
మున నుపాధ్యాయునకు పేళ్ళదనరె, చట్టు
నాఁగ శిష్యునకాఖ్యయౌ నాఁగశయన 295

ఒజ్జ, ఒజ్జబంతి, ఓజబంతి, చదువులయ్య ఓజ అనఁగా ఉపాధ్యాయునకు పేళ్ళు చట్టు అన శిష్యునికిఁ పేరు

గీ. వేల్పుకై సేఁతనా పూజపేరు, దబ్బ
యనఁగ దర్భాఖ్యయగును, నోమనఁ బతమన
వ్రతమగును, తబమనఁగ తపస్సు తెనుఁగు
నను, వడుగు వడువన నుప యనమగును. 296

వేల్పుకై సేఁత అన పూజపేరు దబ్బ అన దర్భపేరు నోము బతము అన వ్రతముపేళ్ళు తబము అన తపస్సుపేరు వడుగు వడువు అన ఉపనయనము పేళ్ళు

క. చాగమునాఁ దేగమునా
ఈరియు పుడుకన నొసఁగన నీవియు నొసవుః
నాఁగ తెరువయును తెంపన
త్యాగముపేళ్ళగు, నెఱియన నాచారంబౌ 297

చాగము, తేగము, ఈరి పుడుకు, ఒసఁగు, ఈవి, ఒసగ్గ, తెరువ తెంపు అన త్యాగము పేళ్ళు నెఱి అన ఆచారము పేరు

గీ. బాసవాలును రుషి నిరాబారి జోగి
తపసి జడదారియున ఋషితనరె ౨౯౮
నాఁగ కావితాల్పనఁగ సన్యా[illegible]
నౌను విన్నాణియన పే[illegible]యతికి జెలు.

బాపనవాలు, రుసి నిరాబాని, జోగి, తపసి, జడదారి అన ఋషికిఁ పేళ్లు బోడ, కావితాల్పు, సన్నాసి విన్నాణి అనఁగా యతికిఁ బేళ్ళు

కం. వడుగును వడువు తెడుపుదా
ల్పుడు మొణకరి బొమ్మచారి ముంజీఁడు మరిన్
వడుగఁడును గోచిబాఁపఁడు
నడరెను భువిబ్రహ్మచారి కాఖ్యలయి హరీ 299

వడుగు, వడువు, తెడుపుదాల్పు, మొణకరి, బొమ్మచారి, ముంజీడు వడుగడు గోచిబాఁపఁడు అనఁగా బ్రహ్మచారికిఁ బేళ్ళు

గీ. గేస్తునాఁ గాఁపనంగ గృహస్థుపేళ్లు;
లంబి లంబీయు లెంబి కుటుంబమౌను;
ప్రాచితమన ప్రాయశ్చిత్త భావమౌను,
బొటియచూలినాఁ వాల్మీకివఱలె శౌరి. 300

గేస్తు కాఁపు అనగృహస్థుపేళ్ళు లంబి లంబీ లెంబి అన కుటుంబము పేళ్ళు ప్రాచితము అన ప్రాయశ్చిత్తముపేరు బొటియచూలి అనవాల్మీకులపేరు.

గీ. జడయు తిరినాఁగ జటపేళ్లు; జడలచుట్టు
చొళియమును చొళ్ళె మనఁగను తెలుఁగువదు
నిలఁ బెలఁగె జటాశిఖపేళ్ళు, ఇట్టిగోలు
నాఁగ కృష్ణాజనముపేరు నలినహాభ 301

జడ, తిరి అన జటకుఁ బేళ్ళు జడలచుట్టు, చొళియము, చొళ్ళెము అనఁగా జటాశిఖకుపేళ్ళు ఇట్టిగోలు అన కృష్ణాజినముపేరు.

గీ. కఱపాలకు కకపాల కక్కుపాల;
దండమునకు లాతాము లాతము, కమండ

లంబునకును జాఁకీయన దండంబుమీఁజె,
క్షౌరమునకు కొలుగు కోఁగు శ్యామలాంగ 302

కకపాల, కక్కపాల అన కక్షపాల పేళ్ళు లాతాము లాతెము అన దండము పేళ్ళు జారి అన కమండలము పేరు కొలుగు కోఁగు అన క్షౌరమునకుఁ బేళ్ళు

క. చెయిదంబన చెద్దియనం
జెయిదియు పనిచెయ్వనంగ చెద్దంబనఁగన్
జెయువని యనఁగా మానివ్ర
దయ వికచాంబురుహపత్పదా కర్మాఖ్యల్ 303

చెయిదము చెద్దియు చెయిగి పని చెయ్వ చెయుసు చెయువు అనఁగా కర్మ పేళ్ళు

గీ. జందియము జన్నిదంబును జందెమనఁగ
జంధ్యమునకు నామంబులౌ, జడకమనఁగ
బొంతనాఁగను కుచ్చలిగంత నాఁగ
కంథకు నభిఖ్యలౌ నీలకంధరాంగ. 304,

జందియము, జన్నిదము జందెము అన జంధ్యము పేళ్లు, జడకము బొంత, కుచ్చలి గంత అన కంథకుఁ బేళ్ళు

గీ. సోటముంజియు గోణంబు పుట్టగోఁచి
గోవణంబును గోఁశాము గోసి గోఁచి
బొట్టమును కచ్చడంబును పొట్టము తడ
పనఁగ కౌపీనమున కాఖ్యలౌను శౌరి 305

పోటముంజి గోణము పుట్టగోఁచి, గోవణము గోఁశాము గోసి గోఁచి, బొట్టము కచ్చడము, పొట్టము తడప అన కౌపీనము పేళ్ళు

గీ. గాస మెఱ యారగింపు గాలి తిండి
యన నాహారమున కాఖ్యలయ్యె; నిలియు
నిట్టు నిప్పస్తు నంకుమ నిట్రు మఱి యు
పాసమున పస్తనా నుపవాసమౌను. 306

గాసము ఎర, ఆరగింపు గాలి తిండి అన ఆహారము పేర్లు ఇలి నిట్టు నిప్పస్తు నుంకు నిట్రు ఉపాసము, పస్తు అన ఉపవాసము పేర్లు

గీ ఆకలియన గొదయన గ నంగదయన
క్షుధకు నాఖ్యలగును, వటించుసన నుపవ
సించుటకు పేరు వాకలిసేసెన నాకలి
గొనె నాకొనె నాంగ క్షుధగొను పేర్లు 307

ఆకలి గొద అంగద అనగా క్షుధకు పేర్లు వటించు అన ఉపవసించుటపేరు ఆకలిసేసె ఆకలిగొనె, ఆకొనె అనగా క్షుధగొను పేర్లు

గీ. డప్పి దగ దూప నీర్వట్టు దప్పి నీరు
వట్టు దప్పిక యనగ పిపాసయౌను
దూపటిల్లన దూపించు దూపిలునన
దప్పిగొనన దాహముగొను టొప్పు శౌరి 308

దప్పి దగ దూప నీర్వట్టు డప్పి నీరువట్టు డప్పిక అన పిపాసకు పేర్లు దూపటిల్లు, దూపించు దూపిలు దప్పిగొను అన దాహముగొను పేర్లు

గీ. పెండ్లియన చెట్టుబట్టన పెండిలియన
దనరె నుద్వాహమునకును, తాలిబొట్టు
నాఁగ మినుకన మూసకనాఁగ తాలి
యనఁగ మంగళసూత్రమౌ నసురవైరి 309

పెండ్లి చెట్టబట్ట పెండిలి అనఁగా వివాహ వస్త్రము పేర్లు. తాళిబొట్టు మిన్న మాసక తాళి అనఁగా మంగళసూత్రము పేర్లు

గీ. ఆమెతయు విందనఁగ బువ్వమనఁగ బంతి
నా వివాహబంధువ భోజనంబు పేర్లు
ప్రాకెనయును ప్రాకెన్నయు పాకెనయు న
నఁగ వివాహత్రిదిన భోజనంబు పేర్లు 310

ఆమెత, విందు, బువ్వము బంతి అన వివాహాదులలో జరుగు బంధు భోజనము ప్రాకెన ప్రాకెన్న పాకెన అన వివాహమున త్రిదిన భోజనము పేర్లు

గీ. పొసఁగె పెనువిందునాఁ హరిబువ్వమనఁగ
భువి వివాహ చతుర్దిన భోజనంబు
పేర్లు సుంకవ యోలినాఁ బేర్లు కన్య
కాశుల్కంబునకుఁ జెల్లు హరిమురారి. 311

పెనువిందు, హరిబువ్వము అన వివాహ చతుర్థ భోజనము పేర్లు సుంకవ ఓలి అన కన్యాశుల్కము పేర్లు

క. బికిరాలమారియనఁగను
బికారియు బికాసియనఁగ భిక్షుకుఁడౌ భి
క్షుకు జోగ్గి నాయవారము
బికిరము జోగు తిరిపమన పేళ్ళగు శౌరీ. 312

బికిరాలమారి బికారి బికాసి అనఁగ బిక్షుకుని పేర్లు జోగ్గి ఆయవారము బికిరము జోగు తిరిపము అనఁగా బిక్షుకు పేర్లు

సీ. జొహారువనఁగను జోహారనంగ జొ
హారువనంగ కోపనఁగ నౌరిగ

యనఁగ జోతంబు జోహారన జోతయన
గను జోతామన దండమనఁగ మ్రొక్కు
డనఁగ టెంకణమని యనఁగ జేజేయన
మ్రొక్కనఁగను కేలుమొగ్గనాఁగ
కై మోడుపన నమస్కారంబునకు బేర్లు,
చెంగనాల్ గొబ్బిళ్ళు చిన్నపువులు

గీ. కేకిసలు గిడిగిల్లు డింగిల్లును కయి
చాపులును కేలుదోయిల్లు చాగిలింత
లేటికోళ్లెరఁగుళ్ళన నిల నమస్సు
భేదమునకు నభిఖ్యలౌ వేదవేద॥ 313

జోహారువు, జోహారు, జొహరువు శో ౨౫౪ జోతము జోహారు జోత జోతాను దండము, మ్రొక్కుడు టెంకణము జేజే మ్రొక్కు, కేలుమొ॥ అనఁగా నమస్కారమునకుఁ బేర్లు చెంగనాలు, గొబ్బిళ్లు, చిన్నపువులు కేకిసలు, గిడిగిల్లు, డింగిల్లు కయిచాపులు కేలుదోయిళ్లు చాగిలింతలు ఏటికోళ్లు ఎరగుళ్లు అనఁగ నమస్కారవిశేషముల పేరులు

గీ. ఎరఁగనఁగ మ్రొక్కనియనఁగ నెఱఁగనంగ
నగు నమస్కరించుటకాఖ్య లాంధ్రమునను
బాఁపనకులపు చేరువపల్కులుగల
బ్రహ్మవర్గు ముగిసె స్వర్గపాలపతి. 314

ఎరఁగు మ్రొక్కు ఎఱఁగు అనఁగా నమస్కరించుట పేర్లు.

బ్రహ్మవర్గు ముగిసెను.

క్షత్రియవర్గ

సీ. అరసు దేవర యొడయఁడు సామి యేలిక
యొడయుఁడు ఱేఁడు రాయఁడును జియ్య
యెకిమీఁడు పాదుసా యేలినవాఁడును
పుడమిఱేఁడను మన్నియఁడును రావు
మన్నీఁడు మన్నెఁడు మన్నెకాఁడును దొర
నేలతాలుపు దణి నేలఱేఁడు
నాయఁడు మన్నియ నాయకుఁడును పాదు
సాహి యనఁగ రాజసంజ్ఞలు, ప్రభు
గీ. వు వరాడి వరర సమర్థునకు, మణివ
కాఁడునా ప్రభువన నధికారి తెలుఁగు
నందు రారాజు రాఱేఁడనంగ చక్ర
వర్తి కలరెను నామాళి వాసుదేవ. 315

అరసు, దేవర, ఒడయఁడు సామి ఏలిక ఒడయుఁడు ఱేఁడు, రాయఁడు జియ్య ఎకిమీఁడు, పాదుసా, ఏలినవాఁడు పుడమిఱేఁడు మన్నియఁడు, రావు, మన్నీఁడు, మన్నెఁడు మన్నెకాఁడు దొర నేలతాల్పు, దణి, నేలఱేఁడు నాయఁడు మన్నియ, నాయకుఁడు పాదుసాహి, అనఁగా రాజుపేళ్లు. ప్రభువు వరాడి, వరర అన సమర్థునిపేళ్లు. మణివకాఁడు, ప్రభువుఅనఁగా అధికారిపేళ్లు రారాజు రాఱేఁడుఅనఁగ చక్రవర్తికిపేళ్లు

గీ. పుడమిఁ గొంతి కుంతియగున; వడముడి వలి
మొలక తోఁటేటిబొజ్జ భీమునకుఁ జెల్లె;

కట్టి విప్పచ్చు క్రీడియు కవ్వడియన
ఫల్గునుఁడు ద్రోవదియును ద్రౌపది మురారి 316

గొంతి అన కుంతికి పేరు వడముడి వలిమొంక కోడెబొజ్జ అనఁగా భీమునికి పేర్లు కట్టి విప్పచ్చు క్రీడి కవ్వడి, అనఁగా అర్జునుని పేర్లు ద్రోవది అన ద్రౌపదికిఁ బేరు

క. చనువన నాయకరంబన
మణిగము పార్పత్తెమనఁగ మన్నెఱికమనన్
మణివంబు పారుపత్తెం
బనఁగా నధికారమునకు నాఖ్యలు [illegible] 317

చనువు, నాయకరము మణిగము, పార్పత్తెము, మన్నెఱికము మణివము, పారుపత్తెము అనఁగా అధికారమునకుఁ బేర్లు

గీ. రాచయనఁగను రానాఁగ రాజసంజ్ఞ
బుజముపుట్టువు నాఁ రాచపుట్టువనఁగ
రాచవాఁడన క్షత్రియవ్రాతము, తగ
వరియు తీర్పరి న్యాయాధిపతికి పేర్లు 318

రాచ, రా అన రాజసంజ్ఞకుఁ బేర్లు బుజముపుట్టువు రాచపుట్టువు రాచవాఁడు అన క్షత్రియునికిఁ బేర్లు తగవరి తీర్పరి అన న్యాయాధిపతికిఁ బేర్లు

క. ఏలుబడి యేలుటయునన
పాలనమునకాఖ్యలౌను, పాలించుటకౌ
నేలుకొను నేలుననఁ ముని
పాలితపద యొజ్జనాఁగ పౌరోహిత్యా 319

ఏలుబడి ఏలుట అనఁగా పాలనమునకుఁ బేర్లు ఏలుకొను ఏలు అనఁగా పాలించుటకుఁ బేర్లు ఒజ్జ అన పౌరోహితునిపేరు

క. పెగడయున మ్మంతిరియన
ప్రెగడయు హేజీబనంగ ప్రెగ్గడయనఁగా
నగు మంతిన ప్రెవడయన్
నగరాద్ధర ముఖ్యమంత్రి నామంబులగున్ 320

పెగడ మంతిరి, ప్రెగడ హేజీబు ప్రెగ్గడ మంతు ప్రెవడ అన మంత్రికిఁ పేర్లు,

గీ. మంత్రమన మాడెమనఁగ ను మండలాధి
పతి ధరామండలము పిడివాటునాఁగ
నగు నొడంబడికయునాఁగ నగును రాజ
శాసనమున కభిఖ్యలు శ్యామలాంగ 321

మండెము మాడెము అనఁగ మండలాధిపతి దేశమునకుఁ పేర్లు పిడివాటు ఒడంబడిక అనఁగా రాజశాసనమునకుఁ పేర్లు

గీ. ధర దణాపెద్ద దళవాయి దళవరి గమి
కాఁడు దడవాయి చేరువకాఁడును పడ
వాలు మొనకాఁడు దొరయు పడాలును దడ
వరి దణాయఁడు-సేనాధిపతికిఁ పేర్లు 322

దణాపెద్ద దళవాయి దళవరి, గమికాఁడు దడవాయి, చేరువకాఁడు పడవాలు మొనకాఁడు దొర, పడాలు దడవరి దణాయఁడు అన సేనాధిపతికిఁ పేర్లు

గీ. అవని కటుక కట్టుక నకీబనఁగ నిత్య
బహువచనమున కోలవారనంగ
నగును వేత్రహస్తులు, ప్రతీహారుఁడగును
గొల్ల పడిహారి పణిహారి కోమలాంగ. 323

కటుక కట్టిక నకీబు ని బ కోలలవారు అన వేత్రహస్తునిఁ పేర్లు గొల్ల పడిహారి, పణిహారి అనఁగా ప్రతీహారుని పేర్లు

గీ. లేఁక గుండఁడు బోడిక లెంక బంటు
వరవుఁడును డింగరీఁడన భటునికాహ్వ
యంబులొప్పను, బానిసీఁడనఁగను పడి
గాపునా సేవకునిపేర్లు గాఁ లోల 324

లేఁక గుండడు బోడిక లెంక బంటు వరవుఁడు డింగరీఁడు అనభటుని పేర్లు బానిసీఁడు పడిగాపు అన సేవకుని పేర్లు

క. పగవాఁడు గొట్టు మార్తుఁడు
పగతు పవతు దాయ గొంగ బరిమాఱుతుఁడున్
పగదారి సూడు వెట్టం
బగు బహువచనమునను పగఱన శత్రువ్రజా 325

పగవాఁడు గొట్టు, మార్తుఁడు పగతు, పవతు, దాయ, గొంగ బరి, మాఱుతుఁడు పగదారి సూడు, వెట్టము, ని బ పగఱు అన శత్రువుఁ పేర్లు

మ. అమరేంద్రాశ్రితపాద కూర్మి చెలి నేయంబంటు పొంతంబు నే
స్తము చెల్మిం జెలికారగుం జెలిమియున్ సంగాతముం బొందు నె
య్యమియున్ సంగడి నంటు ప్రేముడియు నెయ్యంబున్మరిన్ సంగడం
బనురేన్ క్షోణిని స్నేహనామములు నాంధ్రాభ్యాస వా
క్యంబులన్. 326

కూర్మి చెలి, నేయము, అంటు పొంతము, నేస్తము చెల్మి చెలికారము, చెలిమి, సంగాతము, పొందు నెయ్యమి సంగడి నంటు ప్రేముడి నెయ్యము, సంగడము అనఁగా స్నేహమునకుఁ పేర్లు

క. చెలిమరి నెయ్యరి నెయ్యుఁడు
చెలి సఖుఁడును నంటుకాఁడు చెలిమిఁ డుద్దీ
డల యిద్దికాఁడు మిత్త్రయు
చెలికాఁడును పొందుకాఁడు స్నేహితునాఖ్యల్ 327

చెలిమరి నెయ్యరి నెయ్యుఁడు, చెలి సఖుఁడు నంటుకాఁడు చెలిమీఁడు ఉద్దీడు ఉద్దికాఁడు మిత్త్ర చెలికాఁడు పొందుకాఁడు అనస్నేహితుని పేర్లు

గీ. ఆప్తతకును పల్లాయన మగును, మందె
మేలమగు ద్వేషమున కీసుమీఱిపేరు,
కంటు నొడ్డారమును నూడు కంటకంబు
పగయనంగ శత్రుత్వమౌ పంకజాక్ష. 328

పల్లాయనము అన ఆప్తత పేరు మందెమేలము అనద్వేషమునకుఁ బేరు కంటు ఒడ్డారము, నూడు కంటకము, పగ అన శత్రుత్వముఁ పేర్లు

గీ. జోస్యమన వేలుపనఁగను జ్యోతిషంబు,
జోసి జోస్యుఁడనంగను జ్యోతిషుండు,
తెరువరియు బాటసారియు తెర్వరియన
పథికునకుఁ బేళ్లు డెల్లును పద్మనాభ 329

జోస్యము, వేలుపు అన జ్యోతిషము పేళ్ళు జోసి జోస్యుఁడు అన జ్యోతిషుని పేళ్ళు తెరువరి, బాటసారి, తెర్వరి అనఁగా పథికుని పేళ్ళు.

గీ. వ్రాతసాకిరియనఁగను వ్రాఁతకాఁడ
నఁగను వాయసకాఁడనఁగును లేఖ
కునకుఁ బేళ్లున, వ్రాయసమనఁగ వ్రాఁత
యనఁగ లేఖనమునకౌను హరిముకుంద. 330

వ్రాఁతసాకిరి వ్రాఁతకాఁడు వ్రాయసకాఁడు అనఁగా లేఖకునకుఁ పేళ్ళు. వ్రాయసము వ్రాఁత అన లేఖనము పేళ్ళు

గీ. వేగునాఁ గోటినా వార్త వెలసె, కొట్టి
కాఁడు వేగరియును వేగుకాఁడు దాడి
కాఁడు కొటికాఁడు మఱి కోటికాఁ డనంగ
వెలఁగి యపసర్పునకుఁ బేళ్లు జెల్లె శౌరి. 331

వేగు, కోటి అన వార్త పేళ్లు కొట్టికాఁడు, వేగరి వేగుకాఁడు దాడికాఁడు కొటికాఁడు కోటికాఁడుఅన అపసర్పుని పేళ్ళు

సీ. ఉక్కడీఁడును బంటు నెక్కటీఁడును బంటు
మాసటి దునెదారి మాసటీఁడు
మగఁడు పోటరి పోటుమగఁడు దునేదారి
వాఁడిమగండును వాలుమగఁడు
మొక్కలి గండఁడు మొనకాఁడు నెఱసరి
వజ్రీఁడు సరదారు ప్రాయికాఁడు
వజ్జీరుఁడును జోదు ప్రాయీఁడును వజీరు
నాఁగ శూరునకగు నామపంక్తి
గీ. దావరీఁడు దావరియనఁ దనరె వీరు
నకును, గండరగండఁడు నాఁగ పేరు
గ్గలె నతిశూరునకు, నెడకాఁడు తార్చు
వాఁడు కాలరియన దూతవఱలె శౌరి. 332

ఉక్కడీఁడు బంటు నెక్కటీఁడు బంక మాసటి, దునెదారి మాసటీఁడు, మగఁడు పోటరి, పోటుమగఁడు, దునేదారి, వాఁడిమగఁడు వాలుమగఁడు మొక్కలి, గండఁడు, మొనకాఁడు నెఱసరి వజ్రీఁడు సర

దారు ప్రాయికాఁడు, వజ్జీరుఁడు జోదు ప్రాయీఁడు, వజీరు అన శూరు నకుఁ బేళ్ళు దావరీఁడు దావరి అనవీరునకుఁ బేళ్ళు గండరగండఁడు అనమహా శూరునకుఁ బేరు. ఎడకాఁడు తార్పువాఁడు కొలరి అనఁగ దూతకుఁ బేళ్ళు

క. పెండేరముఁ బెండారము
పెండెము పెండియము గండ పెండారంబుల్
పెండెరమున తెలుఁగున బ్ర
హ్మాండావన బిరుదనూపురాభిఖ్యలగున్ 333

పెండేరము పెండారము పెండెము పెండియము గండపెండార ము, పెండెరము అనఁగా బిరుదనూపురము పేళ్ళు

గీ కట్నమును కానుక పోరచి కట్నంబు
పావడము సూడిదయు నులుపా యులుపయు
దరిసెనము నుడుగరయును దర్శనంబు
కానికయునంగ నుపహారమాను దేవ. 334

కట్నము కానుక (కానిక) పోరచి కట్నము, పావడము, సూడి ద, ఉలుపా, ఉలుప దరిసెనము, ఉడుగర, దర్శనము, కానిక అనఁగా ఉపహారము పేళ్ళు

ఆ వె అప్పనంబనంగ కప్పంబునాఁ బంజి
యనఁగ పలచమనఁగ నరియనంగ
పగిదినాఁగ మఱియు పన్నన కానుక
నాఁగ రాజకరము నాగశయన. 335

అప్పనము కప్పము పంజి పలచము అరి, పగిది, పన్ను కానుక అన రాజకరము పేళ్ళు

గీ. గద్దె సింగపుఁబీఁటయు గద్దియ యన
నలరి సింహాసనంబు కౌను, గొడుగు
ఛత్త్రమగును, జాలీ జంపు జల్లి లాల
సరియు జాలరు లాలంబు ఝల్లరియగు 336

గద్దె సింగపుఁపీట గద్దియ అనఁగా సింహాసనముపేళ్ళు గొడుగు అనఁగా ఛత్త్రమనుపేరు జాలీ జంపు జల్లి లాలసరి జాలరు లాలము అన ఝల్లరిపేళ్ళు

పంచపాది గీ. సురటి సురటీయు సీవిరి సూరె పాను
నాఁగ తాళవృంతమ, జల్లినాఁగ జల్లె
డెయ్యు వీచోపులన సీవిరియుఁ మఱియు
సాగె వింజామరంబు వింజామరయనఁ
జెల్లె చామరనామముల్ శేషశయన 337

సురటి, సురటీ సీవిరి సూరెపాను అన తాళవృంతముపేళ్ళు జల్లి, జల్లెడె, బ వీచోపులు, వీశే సీవిరి వింజామరము వింజామర అనఁగా చామరముపేళ్ళు

చ. పముజు దడంబు రాణువయు పాళియముం జదలంబు దండుబ
ల్గము పరి యెట్టపోగు బలగంబును సంగడమున్ దణా పటా
లము దుముదారుకొమ్మునదళంబును వెల్లువమూఁక వాఁగుపా
శెము మొనపంజు తత్తబడ లీలను సైన్యముపేళ్లు మాధవా

పముజు, దడము, రాణువ, పాళియము చదలము, దండు, బల్గము పరి, ఎట్టపోగు, బలగము సంగడము, దణా పటాలము దుముదారు కొమ్ము దళము వెల్లువ మూఁక, వాఁగు, పాశెము మొన పంజు తత్తబడ అన సైన్యముపేళ్ళు

గీ. ఆరెకుఁడునాఁగ తలవరియన తలారి
నాఁగ నారక్షకున కాఖ్యలౌను, కాలి
బంటు కాల్మానిసియును కాల్బలము కాల్వ
రు నడజోదును కాలరియుం పదాతి 339

ఆరెకఁడు తలవరి తలారి అనఁగా ఆరక్షకుని పేళ్లు కాలిబంటు కాల్మానిసి, కాల్బలము, కాల్వారు నడజోదు కాలరి అన పదాతి పేళ్లు

గీ. ఎక్కుడుమెకంబు నేనిక యేనుఁగు బలు
హజ్జమెకమును గారును హత్తి గవుకు
చేఁగలమెకంబు మఱి గబ్బుచెంకి మెకము
రెంటఁద్రావుడనఁగ గజమంటి శౌరి 340

ఎక్కుడుమెకము ఏనిక, ఏనుఁగు బలుహజ్జమెకము గారు హత్తి గవుకు చేఁగలమెకము గబ్బుచెంకమెకము, రెంటద్రాగుడు అనఁగా గజము పేళ్లు

గీ. మదగజమునకు మస్తీయు మదపుటేనుఁ
గనఁగ నామంబులగు గజహస్తమునకు
చెయ్యి తొండంబు కేలనఁజెల్లెన, పరి
కాఁడు పట్టపేనుఁగు భద్రగజముపేళ్లు. 341

మస్తీ మదపుటేనుఁగు అనఁగా మదగజము పేళ్లు చెయ్యి తొండము కేలు అనఁగా కరిహస్తము పేళ్లు పరికాఁడు పట్టపేనుఁగు అన భద్రగజము పేళ్లు

గీ. మావటీఁడు మావంతుఁడును మావటి బరి
కాఁడు మావంతు మావటివాఁడు నాఁగ

హస్తిపకునాఖ్యలై చెల్లె, నంకుసమున
నంకుశమునకు నామధేయంబు శౌరి. 342

మావటీఁడు మావతు మావటివాఁడు బరికాఁడు మావంతు, మావటి అనఁగ హస్తిపకుని పేళ్లు అంకుసము అన అంకుశము పేరు

క. ఆమన మస్తన మత్తని
నామికయన క్రొవ్వన మద మగు, తోత్రముకు
న్నామంబులు బరిగోలయు
నా మాధవ బహువచనమునను సిల్లనఁగన్ 343

ఆము మస్తు మత్తు ఆమిక క్రొవ్వు అనఁగా మదము పేళ్ళు బరిగోల బ సిల్లు అన గా తోత్రము పేళ్ళు

సీ. తట్టువ తత్తడి తట్టువంబు గుఱ్ఱంబు
బాబా తురకి జక్కి వారువంబు
గోడా హుమాయును గుఱ్ఱంబు నడగఁడు
తేజీ కిలాతంబు తేజి కుదిర
వార్వంబును హుమాయి వారంబనంగను
తురగనామంబులై తొంగలించె;
కత్తలానియనంగ కత్తళఁడన గను
కర్తలాణమునకాఖ్యలు తనర్చు,
గీ. నత్తడియనంగ గోడికయనఁగ బడబ
యగును; సాంబ్రాణి సామ్రాణియనఁగ నుత్త
మాశ్వనామంబులు రవగాలన రవాలు
నాఁగ నశ్వగతికి పేళ్లు నాగశయన. 344

తట్టువ, తత్తడి, తట్టువము గుఱ్ఱము, బాబా, తురికి, జక్కి, వారువము, గోడా, హుమావు గుఱ్ఱము, నడగఁడు తేజీ కిలాతము, తేజి, కుదిర, వార్వము హుమాయి, వారము అన తురగము పేళ్ళు. కత్తలాని కత్తళఁడు అన కర్త్తలాణము పేళ్ళు అత్తడి గోడిక అన బడబ పేళ్ళు. సాంబ్రాణి సాబ్రాణి అన ఉత్తమాశ్వము పేళ్లు. రవగాలు, రవాలు అన అశ్వగతి పేళ్ళు.

ఆ వె అంకెవన్నె వన్నెయనఁగ నశ్వారోహ
సాధనంబగు; కయిజాయనంగ
నౌను తెలుఁగునను ఖలీనాంతవాలాగ్ర
బంధనంబు పేరు పరమపురుష. 345

అంకెవన్నె వన్నె అన అశ్వారోహసాధనము పేళ్ళు. కయిజా అనఁగా ఖలీనాంతవాలాగ్రబంధనము పేరు.

గీ. కల్లియంబును కళ్యంబు కళ్లెమనఁగ
నగు ఖలీనాఖ్యలును; లాడమనఁగలాళ
మన ఖురాంకితలోహసాధనము పేళ్లు;
గౌరపమనఁగను పేరౌను కురుపమునకు. 346

కల్లియము, కళ్యము, కళ్లెము అనఁగ ఖలీనము పేళ్ళు లాడము, లాళము అనఁగా ఖురాంకితలోహసాధనము పేళ్ళు గౌరపము అన కురుపము పేరు.

క. పల్లనయన పల్లంబన
పల్లనమన తెలుఁగునందు పల్యాయనమౌ;
నుల్లారన సగతనఁగా
పుల్లాంబురుహేక్షణ కుథమునకు నభిఖ్యల్. 347

పల్లన, పల్లము, పల్లనము అనఁగా పల్యాయనము పేళ్ళు. ఉల్లారు, సగతు అన కుథమునకు పేళ్ళు.

సీ. వాగె నా వల్గయగు; మొగవడమనంగ
జాలరన జల్లినా లాలసరియనంగ
నగు కుధాంచలఝుల్లరియగు, మఱి సకి
లింత సగిలింతనా హేష వంతుకెక్కె. 348

వాగె అన వల్గపేరు మొగవడము జాలర, జల్లి లాలసరి అనఁగ కుధాంచలఝుల్లరిపేళ్ళు సకిలింత సగిలింత అన హేషకుపేళ్ళు

గీ. ధర కరాళించు సకిలించు దనరె తెలుఁగు
నందు హేషించుటకు, బండి నాఁగ గాడి
యనఁగ తేరన కంచరమనఁగ కచ్చ
డంబనంగను శకటమా నంబుజాక్ష. 349

కరాళించు సకిలించు అన హేషించుటకుపేళ్ళు బండి గాడి తేరు, కంచరము కచ్చడము అనఁగా శకటముపేళ్ళు

గీ. అరదమనఁగను తేరననొ రథంబు,
తేరుకాఁడన రథికుఁడౌ, తేరు పూను
పరియనంగను సారథివఱలె, గీరె
కల్లు కలు కన్ను నాఁగ చక్రంబుపేళ్లు. 350

అదరము తేరు అన రథముపేళ్ళు తేరుకాఁడు అన రథికునిపేరు. తేరు పూన్పరి అన సారథిపేరు గీరె కల్లు, కలు కన్ను అన చక్రముపేళ్ళు

గీ. అందలము పల్లకీయు పల్యంకి కాఖ్య
లగును; పన్నాగమనఁగ పల్యంకికాచ్ఛ
దనమగును; ముసనాబన దనరె యాప్య
యానపార్శ్వభాగాచ్ఛాదనాంబరంబు. ౩51

అందలము పల్లకీ అన పల్యంకిపేళ్ళు పన్నాగము అన పల్యంకిపైక ప్పుపేరు ముసనాబు అన యాప్యయానమున శిరుభాగములకప్పు తెరపేరు

క. యతిమతపద రౌతన రా
వుతునా సరదారన గ రవుతునాఁగను రా
హుతునా రాహుత్తనఁగను
క్షితి వాహారోహకునకు జెల్లను పేళ్ళు 352

రౌతు రావుతు సరదారు రవుతు రాహుతు రాహుత్తు అనఁగా వాహానారోహకునకుఁ బేళ్ళు

గీ. ఎక్కిరింతయు నెకిరింత యెక్కుడును ప
టానియన వాహానంబు పేళ్లను, జోదు
దొరయు నుక్కలుఁడన యోధ పరగె, జెట్టి
మాసటీఁడు మాసటినాఁగ మల్లుఁడౌను 353

ఎక్కిరింత ఎకిరింత, ఎక్కుడు పటానిఅన వాహానముపేళ్ళు జోదు, దొర, ఉక్కలుఁడు అన యోధపేళ్ళు జెట్టి, మాసటీఁడు, మాసటి అన మల్లునిపేళ్ళు

గీ నెత్తైమును గుండుపాగయు నెట్టియమన
నగుశిరోవేష్టనం మగు లాగు గుడిగియు చ
లాడమును చల్లడంబు చల్లాడమనగ
జానుమితవస్త్రకవచంబు సారసాక్ష. 354

నెత్తైము, గుండుపాగ నెట్టియము అనఁగా శిరోవేష్టనముపేళ్ళు లాగు, గుడిగి, చలాడము చల్లడము, చల్లాడము అన జానుమితవస్త్రకవచము పేళ్ళు

క. ఉయ్యేలయనఁగ నుయేలయు
నుయ్యలనా లాలియనఁగ నూయేలయునా
నుయ్యేలయన నుయాలయు
నుయ్యాలయనంగ డోలకొప్పె నభిఖ్యల్. 355

ఉయ్యేల, ఉయేల, ఉయ్యల, లాలి, ఊయేల, ఉయ్యేల ఉయాల, ఉయ్యాల అన డోలకుపేళ్ళు.

క. వనజాక్ష జిరాయన జో
డన కత్తళమనఁగ చట్టయనఁగను జీరా
యన బొందళమన మేమఱు
వన మఱువన బొందడమవ నగు కవచంబుల్. 356

జిరా జోడు కత్తళము, చట్ట, జీరా, బొందళము మేమఱువు మఱువు బొందడము అనకవచము పేళ్ళు

ఉ. న్యాయముమీఱ వస్త్రకవచాఖ్యలు నంగియు కుప్పసంబుచొ
క్కాయియు కూసము న్మఱిచొకా కుపసంబును మేనికప్పుచొ
క్కాయరచట్టయు న్మరిచొగా నిడుచట్టయనంగచొక్కచొ
క్కాయయు కుప్పసంబనఁగ గ్రాలును ధారుణి యందు మాధవా.

అంగి కుప్పసము చొక్కాయి, కూసము చొకా, కుపసము, మేని కప్పు చొక్కా అరచట్ట చొగా, నిడుచట్ట చొక్క, చొక్కాయ, కుప్పసంబు అనఁగా వస్త్రకవచము పేళ్ళు.

క. టోపియనఁగ తాజనఁగను
తోపియు కుళ్ళాయనంగ తొప్పియనంగా

నాపై కుళ్ళాయయనం
గా పటకృతమకుటమౌను కాంచనచేలా. 358

టోపి, తాజు తోపె కుల్లా తొప్పి కుల్లాయ అన పటకృతమకుటము పేళ్ళు.

క. బొమిడికము బొమ్మిడికమును
బొమిడీకము బొమ్మిడీకమును సీసకముఁ
బొమికంబు బొమ్మికంబును
బొమిడికనాఁగను కిరీటమునకాఖ్యలగుఁ. 359

బొమిడికము, బొమ్మిడికము బొమిడీకము బొమ్మిడీకము, సీసకము బొమికము బొమ్మికము బొమ్మిడిక అన కిరీటము పేళ్ళు

గీ. ప్రోఁగు పోఁగును తమ్మంటు నాఁగ కుండ
లాఖ్యలగును; సందిడి దండయనఁగ సంది
కడియమన సందిదండనాఁగ మఱిబాహు
పురియనంగ కేయూరమౌ పుణ్యపురుష 360

ప్రోఁగు, పోఁగుఁ,తమ్మంటు అన కుండలము పేళ్ళు సందిడిదండ, సంది కడియము, సందిదండ, బాహుపురి అనఁగా కేయూరము పేళ్ళు.

గీ. ఇల తలాటంబనఁగ తురాయియు తురాయ
నంగ మకుటాంకకనకసూనంబు పేళ్లు;
డాలువారు చిల్లోటియు డాలు కేడె
మరిగ హరిగయనఁగ ఖేటకాఖ్యలు హరి. 361

తలాటము, తురాయి, తురా అనఁగా మకుటాంకకనకసూనము పేళ్ళు. డాలువారు, చిల్లోటి, డాలు కేడెము, అరిగ, హరిగ అకటఖేనము పేళ్ళు

సీ. జంజాడి యడిదంబు జముదాడి జంజాళి
తరవలి వేడంబు తరవరియును
కగ్గంబు వేలంబు కరవాలు కిరుసును
మోహదా పట్టియమును పటాయు
కత్తి పట్టెంబు తేగాకత్తి వాలును
నారాజియును కరాచూరియును క
రాచురి తేగా నరాజీ మఱియును నా
రాజీయు పట్టాన రాజియనఁగ
గీ. ఖడ్గమున కభిధానముల్; ఖడ్గముష్టి
పేళ్లుజెల్లును జరనాఁగ పిడియనంగ
పరుఁజునాఁగను నెమ్మలిపరుఁజునాఁగ
నౌను గాజాపరుంజన దానవారి. 362

జంజాడి, అడిదము, జముదాడి జంజాళి, తరవలి వేడము' తరవరి కగ్గము, వేలము కరవాలు కిరుసు మొహదా పట్టియ, పటా, కత్తి, పట్టెము, తేగాకత్తి, వాలు నారాజి కరాచూరి కరాచురి, తేగా, నరాజీ నారాజీ పట్టా నరాజి అన ఖడ్గమునకుఁబేళ్ళు జర పిడి, పరుఁజు నెమ్మలిపరుఁజు, గాజాపరుంజు అనఁగా ఖడ్గముష్టికి పేళ్ళు.

క. సురెనాఁగ చూరకత్తియు
సురియయు చూరీయనంగ చురకత్తియనం
జురియనఁగ చూరియనఁగను
ఛురికాభిఖ్యలుదనర్చు సూరినుతాంఘ్రీ 363

సురె చూరకత్తి, సురియ చూరీ చురకత్తి, చురి, చూరి అనఁగా ఛురికకు పేళ్ళు.

క. పిడెమనఁగను వంకిణియన
పిడియంబన బాఁకనంగ వెలసె మఱియు ము
ప్పిడినా వంకియనఁగ మను
బడెవక్రచ్ఛురికపేళ్లు భవహరివజ్రీ. 364

పిడెము, వంకిణి పిడియము బాఁకు, ముప్పిడి, వంకి అనఁగా వక్రచ్ఛురికపేళ్లు.

గీ. గుమితినాగుమ్మితియనంగ గుప్తఖడ్గ
మా కటారన చికటారియన కటారి
యనఁగ చిక్కటారియనంగ నౌ కటార
మునకు తెలుఁగున నామముల్ మునివిలోల. 365

గుమితి, గుమ్మితి అన గుప్తఖడ్గముపేళ్లు. కటారు, చికటారి, కటారి, చిక్కటారి అనఁగా కటారమునకుఁ బేళ్లు

గీ. కొఁఅడునాఁగ సామంతరాగోలనాఁగ
నుండసురియనాఁగ సబిడీయును సిరాణి
యనఁగ వాయిదారయనంగ దనరె ఖడ్గ
భేదమునకు నభిఖ్యలు వేదవేద్య. 366

కొఁఅడు, సామంతరాగోల ఉండసురియ సబిడీ, సిరాణి, వాయిదార అన ఖడ్గవిశేషములపేళ్లు.

గీ. తుప్పెకోల్ముల్కి కట్టియ కోల గసిక
యంబును లకోరియను జిరాయమ్ము చిల్కు
సరదు జీరా లకోరీయు గొరక తూఁపు
నారసము బరిగోలయనంగ శరము. 367

కుప్పెకోలు ములికి, కట్టియ గపిక, కోల, అంబు, లకోరి, జిరా అమ్ము చిలుకు, సరదు జీరా, లకోరీ గొరక, తూఁపు, వారసము బరిగో లఅన శరముపేళ్ళు.

గీ అంపకోలయు చిల్కుదోఁటమ్ము బొ్టౌ
కోలయును మఱి నెలవంకకోల మఱియు
గన్నెరాకమ్మనంగను కమలనాభ
శరవిశేషంబులకు పేళ్లు-గాగె ధరణి 368

అంపకోల, చిల్కు, దోఁటమ్ము బొట్టెకోల, నెలవంకకోల గన్నె రాకమ్ము అనఁగా శరవిశేషములకుఁ బేళ్ళు.

గీ. అలుగు చిల్లాణమును కైదు వల్లు కయిదు
వ యన బాణఫలాఖ్యలవని, ధనుస్సు
పేళ్లు సింగాణి సింగిణి విలు మఱియును
సింగిణీ సింగిడియనంగ శేషశయన 369

అలుగు, చిల్లాణము, కైదువు, కయిదువ అన బాణఫలముపేళ్ళు సింగాణి, సింగిణి, విలు సింగిణీ, సింగిడి అన ధనుస్సుపేళ్ళు.

గీ అల్లెయన గొనయంబన నల్లియయన
నారియన నెక్కనఁగ మోపునాఁగ నెక్కు
డనఁగ మౌర్వికి పేళ్లొప్పు; నరియనంగ
బాణసంధానమునకౌను పంకజాక్ష. 370

అల్లె, గొనయము, అల్లియ నారి, ఎక్కు, మోపు, ఎక్కుడు అన మౌర్వి పేళ్ళు. అరి అన బాణసంధానముపేరు.

గీ. పింజయన శరపుంఖంబుపేరు, వింటి
నడుము పిడికట్టు లస్త్రకనామమగును,
కొప్పనఁగ కోపనఁగ వింటికొనయనంగ
గనయమనఁగను ధన్వాగ్రమునకుఁ బేళ్లు. 371

పింజ అన శరపుంఖముపేరు వింటినడుమ్ము, పిడికట్టు అన లస్త్రకము పేళ్ళు కొప్పు కోపు వింటికొన గనయము అన ధన్వాగ్రముపేళ్ళు

క. గుఱి సూటినాఁగ లక్ష్యము;
గుఱివెట్టిన లెప్పమనఁగ గుఱ్ఱ్వెట్టనఁగన్
గుఱికొనుమన లెప్పయనన్
వఱలెను లక్షించుటకును వాసవవినుతా 372

గుఱి, సూటి అన లక్ష్యముపేళ్ళు గుఱివెట్టు లెప్పము, గుఱ్ఱ్వెట్టు గుఱికొను లెప్ప అన లక్షించుటకుపేళ్ళు

గీ. దెప్పమన కూటలక్ష్యంబునొప్పె; తూఁపు
దెబ్బ యేటన శరహతి కబ్బెపేళ్లు;
దనరె శింజినీసంధానమునకు నెక్కి-
డనఁగ మోపెట్టునా మోపిడనఁగఁ బేళ్లు. 373

దెప్పము అన కూటలక్ష్యముపేరు తూఁపుదెబ్బ ఏటు అన శరహతికి పేళ్ళు ఎక్కిడు మోపెట్టు మోపిడు అనఁగా శింజినీసంధానముపేళ్ళు

క. బత్తళికయు తరకసమును
బత్తడికయు దొనయు పొదియు పాణివడంబున్
బత్తళియు తరకసాయన
నత్తెను తూణీరమునకు నాఖ్యలుశౌరీ 374

బత్తళిక తర్కసము, ఒత్తడిక దొన పొది, పొదివడము బత్తళి తరకసా అనఁగా తూణీరమునకుఁ బేళ్ళు

క తెలుఁగున నీటియ బరిచి స
బళమును కొంతంబు నీటె బరిచి మఱియ
త్తలమును డొంకెఁ దొంకెన
చెలఁగెను కుంతముపేళ్లు చిన్మయమూర్తీ. 375

ఈటియ, బరిచి సబళము, కొంతము, ఈటె బరిచి అత్తలము డొంకెన దొంకెన అన కుంతము పేళ్ళు

గీ నేజమునఁగ నేజాయన నేజనాఁగ
చిల్లకోలయనంగను జెలఁగె తోమ
రాఖ్యలై, లౌడినా లౌణియనఁగ గుదియ
బరిసనాఁగను జెల్లెను పరిఘమునకు. 376

నేజము నేజా నేజ చిల్లకోల అన తోమరము పేళ్ళు లౌడి లౌణి గుదియ బరిస అనఁగా పరిఘమునకు పేళ్ళు

౧. కూచినా వాఁడినాఁగను క్రూరన పద
ననఁగ నైశిత్యమగున, వాయన గ వాద
రయనఁగా జెల్లు ఖడ్గధారకును, వాలి
కయును వాలారు వాఁడినాఁగను శితంబు 377

కూచి వాఁడి క్రూరు పదను అనఁగా నైశిత్యమునకుఁ బేళ్ళు వా వాదర అనఁగా ఖడ్గధారకు పేళ్ళు వాలిక వాలారు వాఁడి అన నిశితము పేళ్ళు

గీ పదనుసేయును తీడును వాఁడిసేయు
ననఁగ శితకృత్యమగు, గనిబన నొఱయన

ఖడ్గకోశంబగును; బాణగణముపేరు
జల్లె నంపఱయన గను శేషశాయి 378

పదనుసేయు తీడు వాఁడిసేయు అనఁగా శితకృత్యము పేళ్ళు గవిసెన ఒఱ అన ఖడ్గకోశము పేళ్ళు అంపఱ అన బాణగణముపేరు

శా. పోరాటన్న దురంబనం గలఁకనాఁ బోట్లాటనా నన్నినాఁ
బోరాటంబనఁగా పెనంకువయనం బోటన్న నాలంబు కం
గారన్నం గలనన్న నా పదవనాఁ గయ్యంబనంగా ననిం
బోరునాఁగను కంగిసన్న జగడంబుం జివ్వనా యుద్ధమౌ

పోరాట దురము కలఁకు పోట్లాట అన్ని పోరాటము పెనంకువ పోటు, ఆలము కంగారు కలను పదవ కయ్యము అని పోరు కంగిస జగడము చివ్వ అనఁగా యుద్ధమునకుఁ బేళ్ళు

క. పోరాటము జగడము నా
ర్వేరము మాటాట యారివేరంబు మఱియు
మారాట మటాటమునా
శ్రీరమణా కలహమునకు చెలఁగె నభిఖ్యల్. 380

పోరాట జగడము ఆర్వేరము మాటాట ఆరివేరము మారాట మటాట అన కలహము పేళ్ళు

సీ. ఉత్తరడాక్కారం బుప్పరించన కంద
ణంబు చాంగణ కందడంబు నోంటి
యడుగు గత్తెర యెడమునువు పరువడియు
విసరుమొనయు సరిబిత్తరంబు
నరసింగమును కళవర ముప్పళించును
చడికియు జోడింపు చప్పళింపు

కన్నాతయు తిణింగి కాసెనిల్కడ గళ
కత్తెర కొక్కెస గరిడియనఁగ
గీ. మల్లబంధవిశేషనామములసంజ్ఞ
కలిగె, నఱుకు పరువడియు గాయమాన
మనఁగ శస్త్రవిద్యావిశేషాఖ్యలగుచు
వెలసె బాలపురాధీశ వేంకటేశ 381

ఉత్తరడొక్కరము, ఉప్పరించు కందణము చాంగణ కందడము ఒంటి యడుగుఁగత్తెర, ఎడమడువుపరువడి విసరుమొన సకిబిత్తరము నరసింగము కళవరము, ఉప్పళించు చడికి జోడింప చప్పళించు కన్నాత, తిణింగి కాసెనిల్కడ గళకత్తెర కొక్కెస, గరిడి అనఁగా మల్లబంధవిశేషముల పేళ్ళు నఱుకు పరువడి, గాయమానము అనఁగా శస్త్రవిద్యావిశేషము పేళ్ళు

గీ. మల్లడించు మల్లాడును మల్లడిగొను
పెనఁగులాడును పెన్గను పెనఁగొను మెలి
గొను ముడివడును ముష్పిరిగొను పెనంగు
మెలయునా బాహురణకృత్యములసె శౌరి. 382

మల్లడించు మల్లాడు మల్లడిగొను, పెనఁగులాడు పెన్గు, పెనఁగొను మెలిఁగొను ముడివడు, ముష్పిరిఁగొను, పెనఁగు మెలయు అన బాహు యుద్ధము సేయుటకు పేళ్ళు

క. మెలయుఁన లాగులాటయు
మలయుటయును మల్లటయును మల్లాటయనఁ
మెలియయును పెనఁగులాటయు
చెలఁగెను భువిబాహురణము చిన్మయమూర్తీ. 383

మెలయు, లాగులాట మలయు మల్లాట, మల్లాట, పెలియ పెనఁగులాట అన బాహుయుద్ధమునకు పేళ్ళు.

గీ ఎడ తెఱఁగు తీఱు పొందును ముడియనంగ
సంధికగు, గెల్పు గెలువంబు జయముపేళ్లు
విఱుగుడోటము నోటోడు విఱుగు బన్న
మనఁగ నపజయమునకాఖ్యలౌ మురారి 384

ఎడ తెఱఁగు తీఱు, పొందు ముడి అన సంధికి పేళ్ళు గెల్పు గెలువము అన జయము పేళ్ళు విఱుగుడు, ఓటము, ఓట ఓడు విఱుగు అన అపజయము పేళ్ళు

గీ భంగపఱచుటకును జెల్లు చెంగగొట్టు
నొడుచు నోడించుననపేళ్లు; నుగ్గుడనఁగ
గడవనఁగ మేరయనఁగను గరుసన మరి
యాదనాఁగను జెల్లె మర్యాదకు వారి 385

చెంగగొట్టు ఒడుచు ఓడించు అనఁగా భంగపఱచుటకు పేళ్ళు. ఉగ్గుడు గడువు, మేర, గరుసు, మరియాద అన మర్యాద పేళ్ళు

క. రాపిడియన నొరయికనాఁ
రాపన నొరపిడియనంగ రాయిడియనఁగన్
తాపనఁగ రుద్దుడనఁగను
రాపుడునా ఘుర్షణంబు రాజీవాక్షా. 386

రాపిడి, ఒరయిక రాపు ఒరపిడి రాయిడి తాపు రుద్దుడు రాపుడు అన ఘర్షణము పేళ్ళు

గీ. అప్పళించుననంగనొప్పళింత
యనఁగ నౌ మల్లచఱపన ననని తెనుఁగు

నను భుజాస్ఫాలనంబయ్యె, నత్తెమనఁగ
హస్తకవచంబునకుఁ బేరు హరిహయనుత. '87

అప్పళించు అప్పళింత చప్పుచఱుపు అనఁగ భుజాస్ఫాలనము పేళ్ళు అత్తెము అన హస్తకవచము పేరు

గీ. రాయి ప్రాము తాచు రాచు కరి
సించు రుద్దనఁగాను కర్షితముపేళ్ల,
సంకులమునకు దొమ్మియు సందడియును
క్రందు కయ్యంబనంగను కమలనాభ. 388

రాయి, ప్రాము, తాచు రాచు కరిసించు, రుద్దు అన కర్షితము పేళ్ళు దొమ్మి సందడి క్రిందుకయ్యము అనఁగ సంకులయుద్ధము పేళ్ళు

గీ. ధరణి పోటోగ్గునాఁగ యుద్ధప్రయత్న
మౌను, సూయాణమన యుద్ధయాత్రపేరు;
మునుము పడవలమన సైన్యముఖమునకు, స
హాయమగు తోడు బాసట సాయమనఁగ 389

పోటొగ్గు రూ పోటోగు అన యుద్ధప్రయత్నము పేరు సూయాణము అన యుద్ధయాత్ర పేరు మునుము పడవలము అన సైన్యముఖము పేళ్ళు తోడు బాసట, సాయము అన సహాయము పేళ్ళు.

గీ. వెఱపు నంజిక యంజల్కు వెఱ యళుకన
భయమునకు, వీఁక వీఁగుడు బహువచనము
నాఁడు దిక్కుమొగంబులునాఁగ దిక్కు
మొగములనఁగ పలాయనమునకుపేళ్లు. 390

వెఱపు అంజిక అంజు, అలుక్రు, వెఱ అళుకు అన భయమునకు పేళ్ళు పీఁక, పీఁగు, బ దిక్కా మొగంబులు, దిక్కు మొగములు అన పలాయనమునకు పేళ్ళు

సీ. ఈడాడు డీకొను దాడియాడును తాకు
చెకు నెదుర్చును చెనయు తొడరు
మార్పెట్టు మెడ్డొడ్డు మార్కొను దీకొను
మాటొడ్డు మొగకొను మాఱుపెట్టు
తక్కరిం చెద్రుచు వక్కళిం చెదురుచు
ముదళించు పీడ్వడు మోహరించు
దొరలు ముదలకించు మఱి పీకుపడు మాఱు
కొను పరిఘూర్ణించు కొమ్మకెక్కు
గీ. ననఁగ ప్రతిఘటించుటకాఖ్యలౌను, కాలు
ద్రవ్వనాఁ గ్రాల్కొననఁగ కాల్ద్రవ్వనఁగ
కాలుకొనను కాలూదన కాలుకొల్పు
నాఁగ కలహప్రియమునకు నామపంక్తి. 391

ఈడాడు, డీకొను దాడియాడు తాక చెనకు ఎదుర్చు, చెనయు తొడరు మార్పెట్టు వెడ్డొడ్డు, మార్కొను దీకొను మాఱొడ్డు మొగకొను, మాఱువెట్టు తక్కరించు ఎద్రుచు వక్కళించు ఎదరుచు ముదళించు పీడ్వడు మోహరించు, దొరలు ముదలకించు పీడుపడు మాఱుకొను, పరిఘూర్ణించు కొమ్మకెక్కు అనఁగా ప్రతిఘటించుటకుఁ పేళ్ళు కాలుద్రవ్వు, గ్రాల్కొను, కాల్ద్రవ్వ కాలుకొను కాలూదు కాలుకొల్పు అనఁగా రణోద్యుక్తోత్సాహమునకుఁ పేళ్ళు

క. అడ్డంకి యాఁక యంకిలి
యడ్డము మఱి యడ్డపాటు నాటంకము సుం

కెడ్డము మన్నయు తగులం
బొడ్డుకొనె నిరోధనాఖ్యలొప్పి మురారీ. 392

అడ్డంకి ఆఁక అంకిలి అడ్డము, అడ్డపాటు, ఆటంకము, సుంకు ఎడ్డము, మన్న, తగులము అన నిరోధనము పేళ్ళు

సీ. నెట్టనయును వాలాయంబు నెట్టమనఁగ
వెలసె ననివార్యమున, కాఁకపెట్టు డెక్కు
ప డరిఁగొను తడకట్టరిపడన నింక
మించె నాఁకట్టునా నిరోధించుటకును 393

నెట్టన వాలాయము నెట్టము అనఁగా అనివార్యము పేళ్ళు ఆఁకపెట్టు డెక్కుపడు అరిఁగొను, తడకట్టు అరిపడు, ఆఁకట్టు అన నిరోధించుటకు పేళ్ళు

క. విలుకాఁడు నంపకాఁడన
విలుఁదాల్పన వింటివాఁడు విల్కాఁడనినం
జెలఁగె ధనుర్ధారికి నా
ఖ్యలు, నుక్కఱునాఁగ శౌర్యమణగుట పేరా. 394

విలుకాఁడు అంపకాఁడు విలుదాల్పు, వింటివాఁడు విల్కాఁడు అనఁగా ధనుర్ధారికి పేళ్ళు ఉక్కఱు అన శౌర్యమణఁగుట పేరు

క. అలకువ మాఱుమొగంబును
సొలపు మడువు లేటమొగము సొలయిక కొంకుం
జెలఁగె మఱియు నోహటు
బలరె పరాఙ్ముఖము పేళ్లు హాటకచేలా. 395

అలకువ మాఱుమొగము, సొలపు మడువు, లేటమొగము సొలయిక కొంకు, ఓహటము అన పరాఙ్ముఖము పేళ్ళు.

సీ. కొంకన గ్రుక్కన గుఱియ్యన నోహటి
ల్లన చెంగునాఁగ సొలయు నాఁగ
పిఱుతీయునాఁగను పిఱుతివ్రుచ్చన మఱి
పిఱుతివియుననంగ పిఱువడునన
పుయిలోటనాఁగను పుయిలోడనంగను
పట్రించునాఁగను పట్రిల్లున
వెనుదీయునన జాడుగన నోహటించన
పుయిలోటమన పరాఙ్ముఖమగుటకు
గీ. నామములగు, సేనావ్యాపనమునకలరె
తరుమునా డీకొనుననంగ పరవనంగ
పరువునాఁగను కవియునాఁ బర్వనంగ
పేళ్లు తెలుఁగున కోటిరవిప్రకాశ 396

కొంకు గ్రుక్కు గుఱియ్యు ఓహటిల్లు చెంగు సొలయు పిఱుతీయు పిఱుతివ్రుచు పిఱుతివియు పిఱువడు పుయిలోట పుయిలోడు, పట్రించు పట్రిల్లు, వెనుదీయు జాడుగు ఓహటించు పుయిలోటము అనఁగా పరాఙ్ముఖమగుటకు పేళ్ళు తరుము డీకొను, పరువు, కవియు, పర్వు అనఁగా సేనవ్యాపించుటకు పేళ్ళు

గీ. ముట్టడము ముట్టడియు లగ్గ ముట్టణంబు
శత్రుదుర్గావరితసైన్యసంజ్ఞ, మొగ్గ
రంబె మొనయు నొడ్డును మొగరంబు నొడ్డ
నంబు మోహరమనఁగ వ్యూహంబుపేళ్లు. 397

ముట్టడము, ముట్టడి, లగ్గ, ముట్టణము అన శత్రుదుర్గావరితసైన్యమునకుఁ బేళ్ళు మొగ్గరము, మొన ఒడ్డు మొగరము ఒడ్డనము మోహరము అన వ్యూహము పేళ్ళు

గీ దుమ్ము త్రుమ్ము దుమారంబు దుమన ధూళి
యౌను, డాలు పడగ టెక్కియంబు టెక్కె-
మన పతాకాఖ్యలౌ, సిడెమన కురుగడ
యనఁగ జెండాయనంగ ధ్వజాఖ్యలగును. 398

దుమ్ము త్రుమ్ము దుమారము దుము అన ధూళి పేళ్లు డాలు పడగ టెక్కియము టెక్కెము అనఁగా పతాకముపేళ్ళు సిడెము కురుగడ జెండాఅన ధ్వజముపేళ్ళు

పంచపాది గీ చేవ తట్టున తాలిమి చేగ తెంపు
తెగువ మెఱవడి దిటమును తేఁకువ బర
వసము గాతు వటారి దీమసము మొక్క-
లంబు మున్నెరకయు దీవసంబనంగ
ధైర్యమునకు నభిఖ్యలౌ దానవారి. 399

చేవ తట్టున తాలిమి చేగ తెంపు తెగువ, మెఱవడి దిటవు తేఁకువ, బరవసము, గాతు వటారి దీమసము మొక్కలము మున్నెరక దీవసము అనఁగా ధైర్యమునకుఁ బేళ్ళు

గీ అవని పిఱికికండయు నధైర్యంబు సంజ్ఞ
యలరె, నాకరమనఁగ నౌ నాగ్రహంబు
సంజ్ఞ· యోట ఓటాఱు నిస్సత్వసంజ్ఞ
యౌను, మడిమంచ బలహీనమౌ మురారి 400

పిఱికికండ అన అధైర్యముపేరు. ఆకరము అన ఆగ్రహముపేరు. ఓటఱు ఓటాఱు అన నిస్సత్వపేరు. మడిమంచ రూ మడిమంచము అన బలహీనముపేరు

ఉ. నారదజీవనా కలితనం బొఱపున్ వడి పెంపు గోహరిన్
బీరము సోమముం బొనుపు వీఁకయు నెడ్డెఱయున్ వటారియున్
వీరయు సోమయున్ నెఱియు వీకువుదండియు పాయినాఁగ గో
హారియు పంతమున్మగఁటిమన్న పరాక్రమ నామధేయముల్

కలితనము ఒఱపు వడి పెంపు గోహరి, బీరము, సోమము ప్రొను పు వీఁక ఎడ్డెఱ వటారి వీర సోమ నెఱి వీకు దండి ప్రాయి గోహరి పంతము మగఁటిమి అనఁగా పరాక్రమముపేళ్ళు

గీ. గండు డగర తుటారియు దాఁడిపోటు
మగఁటిమన్న పౌరుష్యనామంబులౌను;
వెనుకనాఁగ నండయునన వెంబడియనఁ
జెల్లు ననుగతికాఖ్యలై శేషశాయి. 402

గండు డగర, తుటారి, దండి, పోటు మగఁటిమి అన పౌరుష్యము పేళ్ళు వెనుక, అండ, వెంబడి అన అనుగతికి పేళ్ళు.

క. వాఁడియు మగఁటిమినా మగ
పాడియు నగ్గలికనాఁగ వడినాఁ బోటున్
వాఁడిమి డాకయు నుక్కన
నౌ డంబున శౌర్య మవని హాటకచేలా 403

వాఁడి మగటిమి మగపాడి అగ్గలిక, వడి, పోటు, వాఁడిమి, డాక, ఉక్క అనఁగా శౌర్యమునకుపేళ్ళు

క. ఇల నుత్సాహపరచుటకు
వెలసెను పురికొలుపునాఁగ పెడరేఁచన నె
క్కులుపెట్టు నెత్తుపెట్టన
కొలుపన దీకొనుపనంగ నెక్కొడనఁగన్. 404

పురికొల్పు, పెదరేచు ఎక్కలుపెట్టు, ఎత్తిపెట్టు ఎసకొలుప
డీకొను ఎక్కాడు అన ఉత్సాహపఱచుటపేళ్ళు.

క. కళ చొక్కు స్రుక్కు సొరుగును
సొలిమిడి యరచావు సొమ్మ సొగియిక సొగయుక్
సొలయును సొగపుననంగను
చెలఁగి భువి మూర్ఛపేళ్లు జెల్లె ముకుందా 405

కళ చొక్కు స్రుక్కు, సొరుగు సొలిమిడి అరసావు, సొమ్మ
సొగియిక, సొగయు, సొలయు సొగపు అన మూర్ఛపేళ్ళు

పంచపాది గీ. సొరుగు బాహిరపోవును సొలయును కొఱ
వోవు సొగయును బిమ్మిటివోవనంగ
నగును మూర్ఛిల్లుటకును; చావనఁగ మృతికి
నెసఁగె; కొఱప్రాణమనఁగ కట్టుసురనంగఁ
దనరె కంఠగతప్రాణమునకు శౌరి 406

సొరుగు బాహిరవోవు, సొలయు, కొఱవోవు, సొగయు బిమ్మిటవో
వ అనఁగా మూర్ఛిల్లుటకుపేళ్ళు చావు అన మృతికిపేరు. కొఱప్రాణము
కట్టుసురు అన కంఠగతప్రాణముపేళ్ళు

సీ. ఇలుకును కెడయిక యీల్గును కడచను
కడతేఱు కూలును కడచు క్రుంకు
తుదిముట్టు తెగటాఱు దోరు పిలుకుమారు
కడగొట్టు నీలుగు కెడయు గిట్టు
పొరిమాలు మడియును పొరిపోవు క్రుందును
రూపఱ చచ్చును రూపుమాయు

నుక్క మడఁగు డింకు నుక్కు గీటడఁగును
గండడఁగును తెగు గంతుకొనును
గీ. మనఁగు రూపడంగు మ్రగ్గును సమయును
పెద్దనిదురవోవు పిలుకుమాలు
మక్కు బిద్దునాఁగ మహిమృతించుట కాఖ్య
లలరె శ్రీకళత్రి యబ్జనేత్ర. 407

ఇలుగు కెడయిక, ఈల్గు కడచను, కడతేఱు కూలు కడచు క్రుంకు తుదిముట్టు తెగటాఱు దోరు, పిలుకుమాయు కడగొట్టు, ఈలుగు కెడయు గిట్టు పొరిమాలు మడియు పొరివోవు కుర్రిందు రూపఱ చచ్చు రూపుమాయు ఉక్కడుడుగు డింకు ,ఉక్కు, గీటడఁగు, గండడఁగు తెగు గంతుకొను మనఁగు రూపడంగు, మ్రగ్గు, సమయు పెద్దనిద్దురవోవు పిలుకుమాలు, మక్కు, బిద్దఅనఁగా మృతించుటకుఁ బేళ్లు

సీ. కడుపును నుఱుమాడు కెడపు చట్టలుచీరు
చదుపును కూల్చును చమరు తునుము
తెగఁజూచు త్రుంచును తెగటార్చు త్రెక్కను
మట్టుపెట్టును కసిమసగు తున్మ
బలివారు సరిగొను బలిపెట్టు పొలికొను
రూపుఁబాపును వంతుబాపు చంపు
దోరుచు పొరిమార్చు తునుమాడు పరిమార్చు
నఱుపు నామమడంచు నఱుము సంపు
గీ మన్నిగొను రూపడఁచు పొరిమాలుచు ఁబోలి
పుచ్చు తెగటాఱుచును పొరిపుచ్చు పిలుకు

మార్చునన మృతిఁబొందించుమాటలగును
తెలుఁగుబాసను మునిలోల దీనపాల 408

కడపు పుఱుమాడు కెడపు చట్టలు చీరు చదుపు కూల్చు చమరు తునుము తెగఋాచు త్రుంచు తెగటార్చు త్రెక్కొను, మట్టుపెట్టు కని మసగు, తున్మ, బలివారు, సరిగొను బలిపెట్టు, పొలిగొను రూపుఁబాపు వంతుబాపు చంపు దోరుచు పొరిమార్చు తునుమాడు, పరిమార్చు, నుఱుపు నామమడఁచు నుఱుము, సంపు, మన్నిగొను రూపడఁచు, పొరివుచ్చు పొలివుచ్చు తెగటారుచు, పొరిపుచ్చు, పిలుకుమార్చు అనఁగా మృతిబొందించుటకు పేళ్ళు.

సీ. ఉజ్జగిల్లోరసిల్లుడిపోవు నెడగిల్లు
నొదుఁగు నొదుఁగుపడు నోరసింపు
సంబరి యోసరు సంబడి యెడయు పే
డెత్తు బగళము కేడించు ప్రిదులు
తలఁగు తెఱలఁబాఱు తొలఁగు తెరలు తిల్గు
పాయు నూడనిబాడు పాయగిల్లు
జీరువాఱును పాచు చెంగు తొలంగును
జడియును విరియును బెడఁకు మఱియు
గీ. తలవునాఁగ తలంగన దారిబట్టు
నన బెడంకన నోసరిల్లని యనంగ
నొను గెంటననొను పేళ్ళపసరిల్లు
టకును జెల్లెను దేవతానికరపాల. 409

ఉజ్జగిల్లు ఓరసిల్లు, ఉడిపోవు ఎడగిల్లు, ఒదుఁగు ఒదుఁగుపడు ఓరసింపు సంబరి ఓసరు సంబడి ఎడయు పేడెత్తు, బగళము కేడించు,

పిఱిదులు తలఁగు తెఱలఁబాఱు, తొలఁగు తెరలు తల్గు పాయు ఊడని బాదు పాయగిల్లు జీరువాఱు పాచు చెంగు తొలంగు జడియు విరియు, బెదఁప తలవు తలఁగు దారిబట్టు, బెడంగు ఓసరిల్లు గెంటు అన అపసరిల్లుటపేళ్ళు.

గీ ఆలు గాత యడుపు వాటు వ్రేటు దెబ్బ
జవురు కొట్టన హాతియగును, చదుము మోదు
కొట్టు జవురుకొనను వ్రేలుకొనను మొత్తు
నాఁగ ప్రహరించుటకుపేళ్లు భోగిశయన 410

ఆలు, గాత, అడుప వాటు వ్రేటు దెబ్బ జవురు కొట్టు అన హాతికిపేళ్ళు చదుము, మోదు కొట్టు, జవురుకొను వ్రేటుకొను మొత్తు అన ప్రహరించుటకుపేళ్ళు

సీ చెండాడు నగను చెండుబెండాడన
చెలఁగన తున్మన చెక్కనంగ
నఱకన నుగ్గాడునా మురికొనునన
తుండించుననఁగను చెండుననఁగ
నఱుకన తునుమాడుననఁగ వందఱలాడు
ననఁగను మోడ్పఱచన తునుమన
పరిమార్చుననఁగను పొలాడునాఁగ క
సిమసఁగునాఁ జక్కసేయుననఁగ
గీ. నుత్తరించన తెఱుగనన్ వ్రేల్చ పేళ్లు
పుడమి ఖండించుటకు, జేకుమడఁచు చేక
మడచన నశింపసేయుట కడరెపేళ్లు
బాలనగరీశ భవనాశ నీలకేశ. 411

చెండాడు చెండుబెండాడు చెలగు, తున్మ చెల్గు నఱకు నుగ్గాడు మురికొన, తుండించు, చెండు, నఱుకు, తునుమాడు వండఱలాడు మోద్పఱచు, తునుము, పరిమార్చు పాలాడు కసిమెసఁగు చక్కఁజేయు ఉత్తరించు, తెఱుగు అనఁగా ఖండించుటకు పేళ్ళు తేఁకుమడచు రేఁకుమడచు అనఁగా నశింపసేయుటకు పేళ్ళు

గీ. ఆయమును కీలకము గుట్టు గాయకంబు
కీలు మారాము లోచెయ్యి కిటుకు నొలవు
నెఱను కొఱసంది గుఱికొండి వఱలెభువిని
మర్మమునకునభిఖ్యలు మదనజనక 412

ఆయము కీలకము గుట్టు గాయకము కీలు మారాము, లోచెయ్యి కిటుకు ఒళవు, నెఱను కొఱసంది, గుఱికొండి అనఁగా మర్మమునకు పేళ్ళు

గీ. ఆయువునకు నుగంబౌను; ప్రాణమునకు
నుసుఱు మన్ని మిడుకు జెల్లెను, సబఁబు బడు
గనఁగ శవము, జీవస్థానమునకు నెఱను
గురుసు గుఱికొండినాఁగను పరమపురుష 413

ఉగము అనఁగా ఆయువునకు పేరు ఉసుఱు మన్ని మిడుకు అన ప్రాణము పేళ్ళు సబము బడుగు అన శవము పేళ్ళు నెఱను గురుసు గుఱికొండి అనఁగా జీవస్థానమునకు పేళ్ళు.

గీ. బందె చెఱ యాఁక నాఁగ నిర్బంధ సంజ్ఞ
జెల్లె, చెఱసాల గిడ్డంగి చెఱయు బంది
గంబు గండారునాఁగ నామంబులడరె
నంబుజోదర కారాగృహంబుపేళ్లు 4 4

బందె చెఱ ఆఁక అన నిర్బంధము పేళ్ళు చెఱసాల గిడ్డంగి చెఱ, బందిగము గండారు అనఁగా కారాగృహము పేళ్ళు

గీ. బందెగొనె చెఱపెట్టెను బందిగమిడె
ననఁగ నిర్బంధపెట్టుటకౌను రాచ
చేరికగలపల్కులతోడఁ జేరి తెనుఁగు
బడసి ముగిసెను క్షత్రియవర్గు శౌరి 415

బందెగొనె చెఱపెట్టె బందిగమిడె అనఁగా నిర్బంధపెట్టుట పేళ్ళు

క్షత్రియవర్గు ముగిసెను

వైశ్యవర్గు

క. జేరియు తోడపుట్టనఁగ బె
హారియు కోమటియనంగ జేహారినా బే
హారియు బచ్చన సంపా
సారియు సెట్టియన వైశ్యసంజ్ఞ మురారీ. 416

జేరి, తోడపుట్టు బెహారి, కోమటి, బేహారి బేహారి, బచ్చు సంపాసారి, సెట్టి అన వైశ్యునకుఁ బేళ్ళు.

గీ. ఓరమన బెహారంబన బేహారమన
నెగడె బేహారమనఁగ వాణిజ్యసంజ్ఞ
యొరవు పరపత్తెమును రోయి పొరచియు మఱి
చేఁదులునాఁగఁజెల్లె యాచితకమునకు. 417

జేరము బెహారము బేహారము బేహారము అన వాణిజ్యముపేళ్ళు ఎఱువు పరపత్తైను ఱోయి పొరచి చేబదులు అన యాచితకముపేళ్ళు.

గీ. అచ్చుదలనాఁగ రవడినా నప్పనంగ
ఋణము, వడ్డి తమానంబు వృద్ధికౌను,
పెచ్చనఁగ నెచ్చుపెచ్చన సాచ్చెమనఁగ
నౌధనాధికమునకు మురాసురారి 418

అచ్చుదల రవడి అప్పు అనఁగా ఋణముపేళ్ళు వడ్డ, తమానము అన వృద్ధికిపేళ్ళు పెచ్చు ఎచ్చుపెచ్చు సాచ్చెము అనఁగా ధనాధికముపేళ్ళు

క. మకరాంకజనక ఱోనాఁ
గ కుదువనా గిరవనఁగ నగావనఁగా నా
హాకమన ఱోయి యనఁగ నా
యకమనఁగా బంధకమునకౌ నామంబుల్. 419

ఱో కుదువ గిరవు, అగావు, ఆహాకము ఱోయి ఆయకము అనఁగా బంధకముపేళ్ళు

గీ. ఆరుకలు నారుగలు నాళ్లు నౌను కోద్ర
వంబు, సజ్జలు గంటెలు కంబులనఁగ
కంగుభేదంబు, కొఱ్ఱలనంగ కొఱల
నంగ నొప్పెను భువినిప్రియంగు సంజ్ఞ. 420

ఆరుకలు ఆరుగలు, ఆళ్లు అనఁగా కోద్రవములపేళ్ళు సజ్జలు గంటెలు కంబులు అన కంగుపేళ్ళు కొఱ్ఱలు కొఱలు అన ప్రియంగువుపేళ్ళు.

సీ. ఇప్పపూరాజనా రేనుఁగుకొమ్ములు
నాకుసన్నఁబులు నాప్రెగడలు

కప్పురభోగులు కస్తురిపట్టియల్
కత్తిమల్లెలు చిటిముత్తెములును
రామసాగరములు రాజనములు తీవె
సరులు ముత్తెలు ముత్తెసరులు జెక్క
పాయలు నక్కుళ్లు బంగారుతీఁగెలు
మదనగందులు తీగమల్లియలును
గీ॥ కాకిజెక్కులు చిటిపూలు గరుడసరులు
చందమామపువ్వులు నాగసాగరాలు
పాలమీఁగడలును సుకవాసులనఁగ
ధాన్యభేదంబులై యొప్పు దాసవారి. 421

ఇప్పపూరాజనాలు ఏనుఁగుకొమ్ములు ఆకసన్నములు ఆర్జెగడలు కప్పురభోగులు కస్తురిపట్టెలు కత్తిమల్లెలు చిటిముత్తెములు, రామసాగరాలు, రాజనములు తీవెసరులు ముత్తెలు, ముత్తెసరులు జెక్కపాయలు, అక్కుళ్లు, బంగారుతీఁగెలు, మదనగందులు తీఁగమల్లెలు కాకిజెక్కలు, చిటిపూలు గరుడసరులు చందమామపూలు నాగసాగరాలు పాలమీఁగడలు సుకవాసులు అనఁగా ధాన్యభేదముల పేళ్ళు

గీ॥ ఆవ లావాలు సానువులనఁగ సర్ష
కంబులగు, పెనగలు చణకంబులగును;
నూలు నువులన తిలలగును, వెలిగార
మనఁగ గవ్వచౌకమన టంకణంబుపేళ్లు. 422

ఆవలు, ఆవాలు, సానువులు అనఁగా సర్షకముల పేళ్ళు పెనగలు అన చణకము పేరు నూలు నువులు అన తిలల పేళ్ళు. వెలిగారము గవ్వ చౌకము అనఁగా టంకణము పేళ్లు.

గీ. కరిసనంబును సేద్యంబు కర్సనంబు
కమతమును కమ్మతము కృషికమరె పేళ్లు,
కమ్మతీఁడరకాఁడును కమతకాఁడు
కరిసనీఁడన పేళ్లొప్పు కర్షకునకు 423

కరిసనము సేద్యము కర్సనము, కమతము కమ్మతము అన కృషికి పేళ్ళు. కమ్మతీఁడు, అరకాఁడు కమతకాఁడు కరిసనీఁడు అన కర్షకునకు పేళ్ళు

గీ. ఆబరము సని సస్సెంబు పైరు పయిరు
నాఁగ సస్యంబు, పొటకట్టనాఁగ పొట్ట
కట్టయు వరిపొట్టయు పొటకఱయనంగ
కలమగర్భంబునకు పేళ్లు కల్మపారి 424

ఆరబము, సని సస్సెము, పైరు పయిరు అనఁగా సస్యంబునకు పేళ్ళు పొటకట్టె పొట్టకట్టె వరిపొట్ట పొటకఱ కలమగర్భము పేళ్ళు.

పంచపాది గీ. తనరు మడి పొలమనఁగ కేదారభూమి;
చెలఁగె గుడ్డంబు పొలమన ఫలితభూమి;
గనిమనా వరుజనఁగ నొడ్డనఁగ నొను
క్షితిని కేదారకస్వల్పసేతువగుచు-
బరగె, మునికోల ములుగోల ప్రాజనమగు 425

మడి పొలము అన కేదారభూమి పేళ్ళు గుడ్డము, పొలము అన ఫలిత భూమి పేళ్ళు గనిమ వరుజు, ఒడ్డు అనఁగా కేదారకస్వల్పసేతువు పేళ్ళు మునికోలఁ ములుఁగోల అన ప్రాజనము పేళ్ళు

వైశ్యవర్గు.

పంచపాది గీ. నాగెలన కొండ్ర కైదువునాఁగ దుక్కి-
వాలు నాగలి నాఁగేలు వఱలె హాలము,
నేరరక మడుఁకయు బద్ధవృషహాలంబు,
వల్లెయనఁ ద్రాడఁసంగను వల్లియయన
రజ్జువగు, కొడవలి లవిత్రంబు పేరు.

నాగెలు, కొండ్రకైదువు దుక్కివాలు నాఁగలి నాఁగేలు హాలము పేళ్ళు ఏరు అరక, మడఁక అన బద్ధవృషహాము పేళ్ళు. త్రాడు, వల్లియ అన రజ్జువు పేళ్ళు కొడవలి అన లవిత్రము పేరు.

గీ. కందు బాణలి బంగల కంచుకట్టు
మంగలంబన భ్రాష్ట్రమౌ, మఱిహాసంతి
కౌను కుంపటి వయ్యాందియనఁగపేర్చ,
మూఁకుడనఁగ శరావమౌ .. నివిలోల

కందు బాణలి బంగల, కంచుకట్టు మంగలము అన భ్రాష్ట్ర పేళ్ళు కుంపటి, వయ్యాంది అన హసంతి పేళ్ళు మూఁకుడు అన శరావ పేరు

క. కుండ పరఁటి ప్రవ్వ పనఁటి
బాండువ కొడు మలికి పంటి బాన మఱువనాఁ
భాఁడమగును, పింగాణియు
మెండుకొనెన్ ధరణి చీనమృత్పాత్ర హరీ.

కుండ పర టి ప్రవ్వ పనఁటి బాండువ కొడుము అలికి, ప బాన, మారువ అన భాండము పేళ్ళు పింగాణి అన చీనామృత్పాత్రికే

గి గాదె రంజణి కాఁగును గాజె రంజ
ణయనఁ జెల్లు సలంజర నామపంక్తి;

చెంబు జారీ గరగ గిండి తంబుగయును
సగ్గెడయు గలఁతియునాఁగ స్వల్పపాత్ర. 429

గాదె రంజణి కాఁగు, గాణె రంజణ అనఁగా అలంజరము పేళ్ళు చెంబు జారి, గరగ, గిండి తంబుగ సగ్గెడ, గలఁతియ అన స్వల్పపాత్రము పేళ్ళు.

క. అరివాణము పేలా డ
బ్బుర గిన్నియ గిన్నెయును డబుర చిందువ ద
బ్బుర కోర దబురయన గా
మురదనుజవిఘాలఘసుకిమునకు సభిఖ్యల్ 430

అరివాణము పేలా డబ్బుర గిన్నియ గిన్నె డబుర చిందువ, దబ్బుర, కోర, దబుర అన చషకమునకుఁ బేళ్ళు

క. ఇలభోజనపాత్రయగుఁ
దళిగయు కంచంబు తట్టె తలియు తెలియయుం
దలె యరివాణము పళ్లెము
తళియయు పళ్లెరమనంగ దగు పళ్యమనఁ. 431

తళిగ, కంచము తట్టె, తలియ తెలియ, తలె, అరివాణము, పళ్లెము తళియ, పళ్లెరము పళ్యము అన భోజనపాత్రపేళ్ళు

గీ ఒందడము దొంతి దొంతర బందలంబు
నాఁగ ఘటపరంపరరాజినామములగు;
దొంతరయనంగ వరుసనాఁ దొంతియనఁగ
వెలసె భువిపరంపరసంజ్ఞ వేదవేద్య. 432

బండడము, దొంతి దొంతర, బండలము అన ఘటపరంపరపంక్తి పేళ్లు దొంతర వరుస దొంతి అనఁగా పరంపర పేళ్లు

గీ. సన్నెకలు సనె సనెకల్లు సాన సన్నె
సన్నియయునంగ శాణమౌ, చట్టువంబు
గరిఁటెనాఁగ పొన్నట్టన గంటెనాఁగ
యబకనాఁగ నగపనాఁగ నగును దర్వి 43

సన్నెకలు సనె సనెకల్లు, సాన సన్నె సన్నియ అన శాణముపేళ్లు చట్టువము గరిఁటె పొన్నట్టు, గంటె అబక అగప అన దర్వి పేళ్లు

గీ. సాద మోమటి బువ్వ ప్రసాద మోయి
రము పసాదము బోన మోరెమును వంట
కంబు దోమటి కూఁడోగిరంబనంగ
నన్నమగు; రెల్లనాఁ మెతుకనఁగ కణము. 43

సాదము, ఓమటి బువ్వ ప్రసాదము ఓయిరము పసాదము బోనము, ఓరెము వంటకము దోమటి కూడు, ఓగిరము అన అన్నముపేళ్లు రెల్ల, మెతుకు అన కణముపేళ్లు.

గీ. బానసంబును వంట సువారమనఁగ
పచనమునకౌను పే, ళ్లాడబాల బోన
కాఁడు వంటరియును వంటవాఁడు కుండ
గోకరి యనంగ నగు పాచకునకుఁ బేళ్లు. 435

బానసము వంట సువారము అనఁగా పచనమునకుఁ బేళ్లు ఆడబాల బోనకాఁడు వంటరి వంటవాఁడు కుండగోకరి అన పాచకునకుఁ బేళ్లు.

గీ. ఖండశర్కరకౌ పులకండయనఁగ
కండచక్కెరనాఁగను కండయనఁగ,
కూర్చికకు జున్ననంగను కురుజనంగ
దనరె మజ్జిగ చల్లనాఁ దక్రమౌను. 436

పులకండము కండచక్కెర, కండ అనఁగ ఖండశర్కరకు పేళ్ళు జున్ను, కురుజు అన కూర్చికకు పేళ్ళు మజ్జిగ చల్ల అన తక్రము పేళ్ళు.

గీ. తైరు పెరుఁగును తయిరన దధికిపేళ్లు;
పాలనఁగ పంకమన గను పాఁడినాఁగ
క్షీరసంజ్ఞ; వెన్నయన మిసిమియనంగ
తెలుఁగునను నవనీతమౌ దేవదేవ 437

తైరు పెరుఁగు, తయిరు అన దధికి పేళ్ళు పాలు, పంకము పాఁడి అన క్షీరముల పేళ్ళు వెన్న మిసిమి అనఁగా నవనీతము పేళ్ళు

గీ. అంబకళమన నంబలియనఁ నవాఁగు
వౌ, పయఃశర్కరికి బూదయనఁగ పాల
గరగనాఁ జెల్లె, లాజలౌ బొరుగు లనఁగ
పేలలనఁగ పేలాలన ప్రేలలనఁగ. 438

అంబకళము, అంబలి అన అవాగువు పేళ్ళు బూద, పాలగరగ అన పయఃశర్కరి పేళ్ళు బొరుగులు పేలలు, పేలాలు ప్రేలలు అన లాజల పేళ్లు.

గీ మెసఁగు మెసవు పసాపడు మెక్కు క్రోలు
తినుననంగ భుజించుటౌ ; తిండియు నెర

యనఁగ సాపాటునా బోనమనఁగ బూతి
యనఁగ నారోగిణమన భోజనముపేళ్లు 439

మెసఁగు మెసవు పసాపడు మెక్కు క్రోలు తిను అన భుజించుట పేళ్ళు తిండి, ఎరి, సాపాటు బోనము బూతి, ఆరోగిణము అన భోజనమునకుఁ పేళ్ళు

గీ క్రోలనఁగ త్రాగునాఁగ త్రెక్కొనుమనంగ
నౌను పానముసేయుట కాంధ్రమునను
గ్రుక్కునా మ్రింగనంగ త్రెక్కొనుననంగ
కముచునా గ్రుక్కిలియనంగ కబళనంబు 440

క్రోలు, త్రాగు, త్రెక్కొను అన పానముసేయుటపేళ్ళు. గ్రుక్కు మ్రింగు, త్రెక్కొను, కముచు, గ్రుక్కిలి అన కబళనముపేళ్ళు

క. వనజాక్షా మెలకువయన
మనికియనఁగ బ్రతుకనంగ మనుగడయనఁగన్
మనునా బ్రదిమియనఁగ బ్రదు
కన జీవనమునకుఁబేళ్లు హాటకచేలా 441

మెలఁకువ, మనికి, బ్రతుక మనుగడ మను, బ్రదిమి, బ్రదుకు అనఁగా జీవనముపేళ్ళు

గీ గొల్లకీలారి వ్రేఁడును గొల్లవాఁడు
గొల్లఁడు కిలారియనఁగను గోపకుండు;
వ్రేఁత మంద ప్రోయాలును వేఁత గొల్ల
తయును గొల్లదినా గోపికయగు శౌరి. 442

గొల్ల, కీలారి, వేఁడు, గొల్లవాఁడు, గొల్లఁడు, కిలారి అన గోపకుని పేళ్ళు వ్రేఁత, మందప్రోయాలు, వేఁత, గొల్లత, గొల్లడిఅన గోపికకుఁ బేళ్ళు

గీ. గొల్లనా వ్రేయనంగను గోపకులము;
పసియనంగను పశ్వాఖ్యపరగె; ఘోష
మునకు కీలారమన మందయన కిలార
మనఁగ తొట్టుపట్టనఁ జెల్లు వనజనాభ. 443

గొల్ల, వ్రే అన గోపకులము పేళ్ళు పసి అన పశువుపేళ్ళు కీలారము మంద, కిలారము, తొట్టుపట్టు అన ఘోషమునకుఁ బేళ్ళు

క నట్టియు మొదవన నావన
తొట్టనఁగను గిడ్డియనఁగ తొడుకనఁగ మఱికా
గుట్టియనఁగ నాబసియన
చిట్టున సురభికినిఁ బేళ్లు జెల్లె ముకుందా. 444

నట్టి, మొదవు, ఆవు, తొట్టు, గిడ్డి, రూ॥ గిడిపి తొడుసు, కట్టియ ఆబసిఅనఁగా సురభికి పేళ్ళు

గీ. అట్టి రొట్టియ పోట్లావు నఱవ నట్టి
నాఁగ కరటకుఁ బేళ్లగు, నట్టియు గడి
పోతు మఱి ముడిగిబ్బ యాఁబోతు నాల
పోతునాఁగను గోవృషంబునకు పేళ్లు. 445

అట్టి, ఒట్టియ, పోట్లావు, అఱవ నట్టి అన కరటకు పేళ్ళు. నట్టి గడిపోతు ముడిగిబ్బ ఆఁబోతు ఆలపోతు అన గోవృషభము పేళ్ళు

గీ. గోద యెద్దను గిబ్బయు గోణి గిత్త
కోడె నా వృషభంబగు దూడ క్రేపు
లేఁగ గోవత్సనామావళియగు; కవ్వ
మనఁగ తరిగోలనా మంథమగుమురారి 446

గోద, ఎద్దు గిబ్బ గోణి, గిత్త కోడె అన వృషభముపేళ్ళు దూడ క్రేపు, లేఁగ అన గోవత్సముపేళ్ళు కవ్వము, తరిగోల అన మంథముపేళ్ళు

గీ. ఆఁకత్రాడఁగ తరిత్రాడనఁగ త్రిప్పు
త్రాడనంగ మంథరరశ్మిదనరె, చిలుకు
నాఁగ త్రచ్చనయన తరినాఁగ తరుచు
నా మథించుట కాఖ్యలౌ నలిననాభ. 447

ఆఁకత్రాడు, తరిత్రాడు, త్రిప్పుత్రాడు అన మంథరశ్మికిపేళ్ళు కవ్వపుత్రాడు చిలుక, త్రచ్చు, తరి, తరచు అన మథించుటపేళ్ళు

గీ. మేఁక వేఁటయు చింబన మేషమౌను;
వేఁట చింబోతు పొట్టేలు వేఁటపోతు
నాఁగ ఛాగంబగును, గొఱ్ఱెనాఁగ గొఱియ
గొఱ్ఱియయనంగ నేడకగోపబాల 448

మేఁక, వేఁట, చింబు అన మేషముపేళ్ళు వేఁట, చింబోతు, పొట్టేలు, వేఁటపోతు అన ఛాగముపేళ్ళు గొఱ్ఱె, గొఱియ, గొఱ్ఱియ అన ఏడకపేళ్ళు

గీ. ఏడిక పొటేలు పొట్టేలు నేడి తగరు
వేఁటయును గొఱ్ఱెపోతన వెలసె నేడ

గొల్ల, కీలారి, వ్రేఁడు, గొల్లవాఁడు, గొల్లఁడు, కిలారి అన గోపకుని పేళ్ళు వ్రేఁత, మందప్రోయాలు, వేఁత, గొల్లత, గొల్లదిఅన గోపికకుఁ బేళ్ళు

గీ. గొల్లనా వ్రేయనంగను గోపకులము;
పసియనంగను పశ్వాఖ్యపరగ, ఘోష
మునకు కీలారమన మందయన కిలార
మనఁగ తొట్టుపట్టుఁ జెల్లు వనజనాభ. 443

గొల్ల, వ్రే అన గోపకులము పేళ్ళు పసి అన పశువుపేళ్ళు కీలారము మంద, కిలారము, తొట్టుపట్టు అన ఘోషమునకుఁ బేళ్ళు

క. నట్టియు మొదవన నావన
తొట్టనఁగను గిడ్డియనఁగ తొడుకనఁగ మఱికా
గుట్టియనఁగ నాబసియన
చిట్టున సురభికినిఁబేళ్లు జెల్లె ముకుందా. 444

నట్టి మొదవు, ఆవు, తొట్టు, గిడ్డి, రూ॥ గిడిపి తొడుసు, కట్టియ, ఆబసిఅనఁగా సురభికి పేళ్ళు.

గీ. అట్టి రొట్టియ పోట్లావు నఱవ నట్టి
నాఁగ కరటకుఁబేళ్లగు, నట్టియు గడి
పోతు మఱి ముడిగిబ్బ యాఁబోతు నాల
పోతునాఁగను గోవృషంబునకుపేళ్లు. 445

అట్టి, ఒట్టియ, పోట్లావు, అఱవ నట్టి అన కరటకు పేళ్ళు నట్టి గడిపోతు ముడిగిబ్బ ఆఁబోతు ఆలపోతు అన గోవృషభము పేళ్ళు

గీ. గోద యెద్దను గిబ్బయు గోణి గిత్త
కోడెనా వృషభంబగు దూడ క్రేపు
లేఁగ గోవత్సనామావళియగు, కవ్వ
మనఁగ తరిగోలనా మంథమగుమురారి 446

గోద ఎద్దు, గిబ్బ గోణి గిత్త కోడె అన వృషభముపేళ్ళు దూడ క్రేపు లేగ అన గోవత్సముపేళ్ళు కవ్వము, తరిగోల అన మంథముపేరు

ఆఁకత్రాడనఁగ తరిత్రాడనఁగ త్రిప్పు
త్రాడనంగ మంథరరశ్మిదనరె, చిలుకు
నాఁగ త్రచ్చనయన తరినాఁగ తరుచు
నా మథించుట కాఖ్యలౌ నలిననాభ. 447

ఆఁకత్రాడు, తరిత్రాడు, త్రిప్పుత్రాడు అన మంథరశ్మికిపేళ్ళు కవ్వపుత్రాడు చిలుక, త్రచ్చు, తరి, తరచు అన మథించుటపేళ్ళు

గీ. మేఁక వేఁటయు చింబన మేషమాను;
వేఁట చింబోతు పొట్టేలు వేఁటపోతు
నాఁగ ఛాగంబగును; గొఱ్ఱెనాఁగ గొఱియ
గొఱ్ఱియయనంగ నేడకగోపబాల 448

మేఁక, వేఁట, చింబు అన మేషముపేళ్ళు వేఁట, చింబోతు, పొట్టేలు, వేఁటపోతు అన ఛాగముపేళ్ళు గొఱ్ఱె, గొఱియ, గొఱ్ఱియ అన ఏడకపేళ్ళు

గీ. ఏడిక పొటేలు పొట్టేలు నేడి తగరు
వేఁటయును గొఱ్ఱెపోతన వెలసె నేడ

కంబు నామాళి, గాడిదె గాలిగాఁడు
నాఁగ గార్ధభమగు భోగిభోగశయన. 449

ఏడిక పాఁటేలు పొట్టేలు ఏడి, తగర వేఁట, గొఱ్ఱెపోతు అన ఏడకము పేళ్ళు గాడిదె, గాలిగాఁడు అన గార్ధభము పేళ్లు

క. లొట్టియనా నొంటియనా
లొట్టెనఁగ లొట్టిపిట్ట లొటిపిటయనఁగన్
లొట్టపిటయనంగను లొటి
పిట్టయనఁగ నుష్ట్రమునకు పేళ్లు మురారీ 450

లొట్టియ ఒంటియ లొట్టెనఁగ, లొట్టిపిట్ట లొటిపిట, లొట్టిపిట లొటిపిట్ట అన ఉష్ట్రమునకు పేళ్లు

పంచపాదిగీ విలువ వెలనాఁగ మూల్యంబుపేళ్ళు, సంచ
కరువు పంచకరము సంచకారమనఁగ
సంచకరమౌను; గడన రజనయనంగ
జెలఁగె సంపాదనము, కూడుదలయనంగ
లాభమునకాఖ్య మన్మథలలితదేహ 45

విలువ వెల అన మూల్యము పేళ్ళు సంచకరువు పంచకరము సంచకారము అన సంచకరము పేళ్ళు గడన రజన అన సంపాదనము పేళ్ళు కూడుదల అన లాభము పేరు.

గీ పైకమాస్తి బండాఁరంబు బండవలము
పసిఁడి బండారమును లిబ్బి బండరువును

కాసు వడిముడి సొమ్ము రొక్కంబు నెలగ
మొల్లము లపక ముడుపన జెల్లె ధనము 452

పైకము ఆస్తి బంటాలము బండవలము పసిండి బండారము లిబ్బి బండరవు కాసు వడిముడి సొమ్ము రొక్కము నెలగ మొల్లము లపక ముడుపు అన ధనముపేళ్ళు

సీ ఉదిరి చిన్నిదమును హొం పైండి సంచంబు
బంగారు బంగరు బంగరంబు
జాళువా పుత్తడి జాలువా పుత్తళి
బంగార మపరంజి బంగరువును
పొన్ను కడానియు పొన్నంబును పసిండి
పయిడి కుందనమును పసిడి హొన్ను
నా చెన్నంగున స్వర్ణనామధేయంబులౌ;
వరకు తగడునా సువర్ణపత్ర

గీ మగును; ప్రాదియనాఁ బూదియ యనఁ జెల్లె
కనక గుళికాఖ్యలై, మడికాసు వెండి
నాగ రజతాఖ్యలౌ రతనంబు మిన్న
మానికము వాసిపూసనా మణికిపేళ్ళు 453

ఉదిరి చిన్నదనము హొం పైండి సంచము, బంగారు, బంగరు, బంగరము, జాళువా పుత్తడి జాలువా, పుత్తళి బంగారము, అపరంజి బంగరువు పొన్ను కడాని సొన్నము, పసిండి, పయిడి కుందనము పసిండి హొన్ను అన సువర్ణముపేళ్ళు వరకు తగడు అనస్వర్ణపత్రముపేళ్ళు

పూదియ, పూదె అన కనకగుళిక పేళ్ళు మడికాసు, వెండి అన రజతము పేళ్ళు రతనము మిన్న మానికము వానిపూస రూ పూస అన మణికి పేళ్ళు

క మగతాయి మూలరాయియు
మగతా మఱి రవయును మగ మానికమనఁగా
నగు వజ్రము, నీలమణికి
నగు గొదుపన కప్పుతాయి యనఁగ మురారీ. 454

మగతాయి మూలతాయి మగతా రవ మగమానికము అన వజ్రము పేర్లు గొదపు కప్పుతాయి అన నీలమణి పేర్లు

గీ. కెంపుమానికము ను తమ్మికెంపు నాఁగ
పద్మరాగమణికి పేళ్లు బరగెను, పులు
తిండి తాయి పుల్లాటుతా తెనుఁగునందు
నింద్రనీలమణికిసంజ్ఞ యింద్రపాల 455

కెంపు మానికము, తమ్మికెంపు అన పద్మరాగమణి పేర్లు పులుతిండి తాయి పుల్లంటుతా అనఁగా ఇంద్రనీలమణి పేర్లు

గీ. మరకతమునకుఁ బేళ్ళొప్పు గరుడపచ్చ
పచ్చ పేరోదము కిరీటిపచ్చ పులుఁగు
తాయి పేరోజమనఁగ; రవాయి కృత్రి
మమణిపేరగు సురపాల మానిలోల. 456

గరుడపచ్చ పచ్చ పేరోదము, కిరీటిపచ్చ పులుగుతాయి, పేరోజము అన మరకతము పేర్లు రవాయి అన కృత్రిమమణి పేరు.

పంచపాదిక ఆణిపూసముత్తెంబు సుప్పాణిముత్తి
యంబు చినుకుఁబూసయును ముక్త్యము సుపాణి
యనఁగ మౌక్తికనామధేయంబు; పవడ
మనఁగ మెఱుఁగురిక్క పగడమనఁగ విద్రు
మంబుపేళ్లగు సురపక్ష యంబుజాక్ష. 457

ఆణిపూస ముత్తెము సుప్పాణి, ముత్తియము, చినుకుఁబూస ముత్యము సుపాణి అన మౌక్తికముపేళ్లు పవడము మెఱుఁగురిక్క పగడము అనఁగా విద్రుమముపేళ్లు

గీ. పిల్లిక్రన్నతనంబన్న బేరుజెల్లె
భువిని వైడూర్యమునకును, ప్రొద్దుగల్లు
నాఁగ సూర్యకాంతమణికి నామమగును,
పటికమన పలుగనఁగను స్ఫటికమౌను. 458

పిల్లిక్రన్నెనను అన వైడూర్యముపేరు ప్రొద్దుగల్లు అన సూర్యకాంతమణిపేరు, పటికము, పలుగు అన స్ఫటికముపేళ్లు

క. నెలచట్టు చలువఱాయియు
నెలఱా మఱి చందుఱాయి నెలచల్వయు జా
బిలిరాయనఁగా తెలుఁగున
నలరెను శశికాంతమణికి హాటకచేలా. 459

నెలచట్టు, చలువఱాయి, నెలఱా, చందురాయి, నెలచల్వ, జాబిలిరా అన చంద్రకాంతముపేళ్లు.

గీ. అవని రుదురక్క రుదురాక యనఁగఁ జేళ్లు
వెలసె రుద్రాక్షకై, యిడ్డెనలును కుడుము
లుండ్రములు మఱి యుండ్రాళ్లు నొప్పె మోద
కాఖ్యలై; పాసెమన పాయసాన్నమగును. 460

రుదురక్క, రుదురాకఅన రుద్రాక్షపేర్లు ఇడ్డెనలు, కుడుములు ఉండ్రములు, ఉండ్రాళ్ళు అన మోదకముపేర్లు పాసెము అన పాయసాన్నముపేరు

గీ కుధరరాడ్ధర గుజ్జెన గూళ్లనంగ
బాల్యకేళికావాగువౌ, భక్ష్యభేద
ములగు నిడికుడుకలు నవుగులు కజాయ
ములును బొబ్బట్లు కర్జకాయలును శౌః 461

గుజ్జెనగూళ్ళు అన బాలికలు కేళియందువండెడి అవాగువు పేర ఇడి కడుకలు, అవుగులు, కజాయములు, బొబ్బట్లు, కర్జకాయలు అన భక్ష్యభేదముపేళ్ళు

సీసమాలిక అఱ సగంబును సాము నఱ సాయనఁగ నర్ధ
మొప్పొందు నొక్కటి యొకటివంచ
యొక్కటి వంచంబు నెక్కంబు వంచినా
నేకంబగును; రెండు నిరుడు గదువ
యన ద్వయంబగుఁ, తిగయన తివనా మూఁడు
నాఁగ త్రయము నాల్గు చవును
తీవంచ యుడ్డ చౌ తిగవంచ యుడ్డా యు
నఁగ చతుర్థముపేళ్లునెగడె, నైదు

నరపది చవ్వంచ యఱపది యేనన
వెలసె పంచకమయ్యె; బేత్రి యూఱు
దుగమూఁడునా షట్కమగు, సతా సత యేడు
సత్తాయనఁగను సప్తకంబు;
నెనిమిదియును దచ్చి యిరుచౌకమన నష్ట
కమ్మగు; ముత్తిగ తొమ్మిదియన
నవసంఖ్యకివియానునామాళి, యీారేను
పదినాఁగ దశకమ్మైపరగెను; పద
కొండు నేకాదశముండెపేర; నిరాఱు
బార పన్నెండు నీరాఱు బద్ర
బారాయనంగను ద్వాదశమగు; పద
మూఁడు త్రయోదశమునకుఁ బేరు;
పద్నాలు గిరేడు పరగె చతుర్దశం
బునకగును; పదియేననఁగనయ్యె
పంచదశంబును; పదహారును పదారు
పదియాఱునాఁగను బరగె షోడ
శం; బగు పదియేడు సప్తదశంబు ము
య్యార్యరు పద్దెన్మిది యష్టదశము,
నెసఁగె పందొమ్మిది యేకోనవింశతి;
యిరువది యిరువంఱు యిరుపదియన

గీ. వఱలె వింశతి, నూఱన వందనాఁగ
నగు శతంబు; వే వెయి వేయి యన సహస్ర

మునకునగు, సున్న బుజనాఁగ బొట్టనంగ
బిందువునకునభిఖ్యలౌ కంధరాంగ. 462

అఱ సగము, సాము అర, సా అన అర్ధముపేళ్ళు ఒండు ఒక్కటి ఒకటి, వంచ ఎక్కటి వంచను ఎక్కము, వంచి అన ఏకముపేళ్ళు రెండు ఇరు దుగ, దువ అన ద్వయముపేళ్ళు తిగ తివ మూఁడు అన త్రయము పేళ్లు నాల్గు, చవును, తీవంచ ఉద్ద చౌ తిగవంచ ఉద్దా అన చతుర్థము పేళ్ళు ఐదు, అరపది చవ్వంచ అఱపది ఏను అన పంచకముపేళ్ళు. చేత్రి అరు, దుగమూఁడు అవ షట్కముపేళ్ళు సతా సత, సత్తా అన సప్తకము ఎనిమిది దచ్చి ఇరుచౌకము అన అష్టకము ముత్తిగ తొమ్మిది అన నవసంఖ్య ఈరేను పది అన దశకము పదకొండు అన ఏకాదశము ఇరారు బార పన్నెండు ఈరారు బద్ర, బారా అన ద్వాదశము పదమూఁడు అన త్రయోదశము పద్నాల్గు, ఈరేడు అన చతుర్దశము. పదియేను అన పంచదశము పదహారు, పదారు, పదియారు అన షోడశముపేళ్ళు పదియేడు అన సప్తదశము. ముయ్యారు, పద్దెనిమిది అన అష్టదశము పందొమ్మిది అవ ఏకోనవింశతి ఇరువది ఇరువయి ఇరుపది అన వింశతి నూఱు, వంద అన శతముపేళ్ళు వే వెయి వేయి అన సహస్రము. సున్న బుజ బొట్టు అన బిందువు పేళ్ళు

గీ. అడపమును సంచి సంచీయు హాడపమనఁగ
జెల్లు పటపేటికకును; నిచ్చెనయు తావ
వెలసెనిశ్రేణి, వ్రేఁకంబు వ్రేఁకనయును
బరువునా భారమై వైశ్యవర్గము పెసె 463

అడపము, సంచి, సంచీ హాడపము అన పటపేటికపేళ్ళు నిచ్చెన తాప అన నిశ్రేణికిపేళ్ళు. వ్రేఁకను వ్రేఁకన బరువు అన భారమునకుపేళ్లు

వైశ్యవర్గ ముగిసెను.

శూద్రవర్గ.

గీ. కాలిపుట్టువు బలిజెయు కాఁపు కలప
తాల్పు నాలవవాఁడన దనరె శూద్రు
నకు నభిఖ్యలు, మాకరినాఁగ మాల
కరియనఁగ మాలికునకు నాఖ్యలు మురారి. 464

కాలిపట్టువు, బలిజె, కాఁపు కలపతాల్పు నాలవవాఁడు అన శూద్రునకుఁ బేళ్ళు మాకరి, మాలకరి అన మాలికునకు పేళ్ళు

క. పంచాణమువాఁడనఁగా
నంచులవాఁడనఁగ శిల్పికౌ నామంబుల్,
కుంచియనా వాగఱయుఁ
కుంచెయునం గలమనఁగ నగును తూలికకుఁ. 465

పంచాణమువాఁడు, అంచులవాఁడు అనఁగ శిల్పికి పేళ్ళు కుంచియ, వాగఱ, కుంచె, కలము అన తూలికకుపేళ్ళు

క. బొమయనఁగ బొమ్మయనఁగ ప
తిమయనఁగ నకినయనఁగ బ్రతిమయౌ, పంచా
ణము కొఱ చిత్తరువనఁగా
పంచాయుధశిల్పమున ఁదిరగె నభిఖ్యల్. 466

బొమ, బొమ్మ, పతిమ సకిన అనఁగా ప్రతిమకుపేళ్ళు పంచాణము, కొఱ, చిత్తరువు, రూ చిత్తరు అన శిల్పునకుపేళ్ళు

గీ. కమ్మరీఁడును కమ్మరి కమరవాఁడు
నాఁగ లోహకారకునామములు చె

లఁగె, వర్ధ్రోజనంగ వడ్లంగినాఁగ
వడ్లవాఁడు వడ్రంగినా వర్ధకికగు. 467

కమ్మరీఁడు, కర్మ్మరి, కమరవాఁడు అనఁగ లోహకారకుని పేళ్లు వర్ధ్రోజు, వడ్లంగి, వడ్లవాఁడు, వడ్రంగి అనఁగా వర్ధకి పేళ్ళు

గీ. స్వర్ణకారకుఁడగు నగసాలె కొమ్మ
కాఁడు సొన్నారియును కమ్మటీఁడనంగ
కీలమునకగు గసి మేకు చీలయనఁగ
క్రకచమునకౌను అంపంబు కరగసమన 468

అగసాలె, కొమ్మకాఁడు, సొన్నారి, కమ్మటీఁడు అన స్వర్ణకారకుని పేళ్ళు గసి, మేకు, చీల అన కీలము పేళ్ళు అంపము, కరగసము అన క్రకచము పేళ్లు

గీ. మూస క్రోవియనంగను మూష పేళ్లు;
దాయి దాకలి డాకలి దాఁగలియన
నగు నిఘూతికకును; క్రోవి యండె గొట్ట
మనఁగ నాళంబునకుఁజెల్లు వనజనాభ. 469

మూస క్రోవి అన మూష పేళ్ళు దాయి దాకలి, డాకలి, దాఁగలి అన నిఘూతిక పేళ్ళు క్రోవి, అండె, గొట్టము అనఁగా నాళము పేర్లు

గీ. కమ్మటంబన నుదురన కమటమన న
వును కలాదహసంతి, యూస్ఫోటినికిని
సాగె బరమా యనఁగ పిడిసానయనఁగ;
మించె చివ్వి చెక్కనఁగ ఛేదించుటకును. 470

కమ్మటము, కుదురు, కమటము అన కలాదహసంతికిఁ బేర్లు. బరమా పిడిసాన అన ఆస్ఫోటనికి పేర్లు చివ్వ, చెక్కు అన భేదించు పేర్లు.

పంచపది గీ. గండరువు పడియచ్చనంగను ప్రతికృతి
ముద్రసాధనకగు పేళ్లు; పొదుగు తాపు
చెక్కు తాపించు నాఁగ ఖచించుటకగు
తరువడియు తఱిమెన తఱి తనరెదారు
ముఖమధనసాధనము పేళ్లు మునివిలోల 471

గండరువు, పడియచ్చు అన ప్రతికృతిముద్రసాధనము పేర్లు. పొదుగు, తాపు, చెక్కు తాపించు అన ఖచించుట పేర్లు తరువడి, తరిమెన తఱి అనఁగా దార్వాదిమధనసాధనముఁ బేర్లు

క. చిందుగ మజ్జగ పెట్టియ
మందస బదరికము పెట్టె మంజవ మఱియుఁ
మందసమును సందుగయును
చిందువనా పేటికకును జెల్లెమురారీ. 472

చిందుగ, మంజగ, పెట్టియ మందస, బదరికము, పెట్టె, మంజస, మందసము, సందుగ, చిందువ అన పేటిక పేర్లు

గీ బరణి పూనె కరాటంబు కరవటమన
భరణిపేళ్లౌను; కరసాన పట్టుసాన
సాన యన వజ్రభేదితశాణమగును;
జాటి చబుకు తఱట నాఁగ కశకును పేర్లు 473

బరణి, పూనె కరాటకు, కరపటము అన భరణిపేళ్ళు కరసాన పట్టుసాన, సాన అన వజ్రభేదతశాణము పేళ్ళు. జాటి చెబుకు, తలాట అన కశ పేళ్ళు

గీ. కుమ్మరీఁడు కుమ్మరినాఁగ కుంభకార
కాహ్వయంబులు; కచ్చివాఁడనఁగ సాలె
వాఁడు సాలీఁడు నాఁగ తంతువాయిపేర్లు,
గొలకుఁడన నీచునకు పేరు కోమలాంగ 474

కుమ్మరీఁడు కుమ్మరి అన కుంభకారకుని పేర్లు కచ్చివాఁడు సాలెవాఁడు, సాలీఁడు అన తంతువాయిపేర్లు గొలకుఁడు అన నీచుని పేరు

గీ. వసుధ మేఁడు కుట్టుపువాఁడునాఁగ
నగును వస్త్రచ్ఛదకునకాఖ్యలును, రేవఁ
డనఁగ జావడియు వెడవాలనఁగ చాఁక
లియన రజకుఁడు సారసనయనయుగ్మ 475

మేఁడు కుట్టుపువాఁడు అన వస్త్రచ్ఛదకుని పేర్లు రేవడు జావడి వెడవాలు చాకలి అన రజకుని పేర్లు.

గీ. మంగలియును మంగలవాఁడనంగ క్షౌర
కుండగును, తెంటసంబును తెండసంబు
నాఁగ కుటలికకొప్పు; నేనాది కోయ
యనఁగ గిరివాసమృగయునికయ్యె పేళ్లు. 476

మంగలి మంగలవాఁడు అన క్షౌరకుని పేర్లు తంటసము. తండసము అన కుటిలికకుఁ బేర్లు ఏనాది కోయ అన గిరినివాసమృగయునికిఁ బేర్లు.

కొరవంజి యెఱుక పిసుఁ గే
కరి బోయఁడు బోయయుఁ జోఅకాఁడు పిలుఁగు వేఁ
కరి యెఱుకు వేఁటగిరి యన
బరగెను లుబ్ధకునిపేర్లు పావనచరితా 477

కొరవంజి ఎఱుక పిసుఁగు ఏకరి, బోయఁడు బోయ పిలుఁగు, చోఅగాఁడు, వేఁకరి ఎఱుక, వేటగిరి అన లుబ్ధకునికిఁ బేర్లు

గీ చెంచునా శబరుండగు, చెంచతయన
సింగినా శబర స్త్రీకిఁజెల్లెపేర్లు,
బోయెతయు నెఱుకుదియును బోయతెయన
నగు కిరాతకులస్త్రీకి నిగమవేద్య 478

చెంచు అన శబరుని పేరు. చెంచత సింగి అన శబరస్త్రీకిఁ బేర్లు, బోయెత, ఎఱుకుది బోయత అనఁగా కిరాతస్త్రీకిఁ బేర్లు

క. బోయీయన జాలరియన
బోయియు బెస్తయననొప్పు భువిఁ గైవర్తుం
డై; యురియు గుబ్బికయు వల
నా నుచ్చునగాను జువ్వనా వాగురయా. 479

బోయీ జాలరి, బోయి బెస్త, రూ బెస్తవాఁడు అన కైవర్తుని పేర్లు ఉరి గుబ్బిక వల, ఉచ్చు జువ్వ అన వాగుర పేర్లు

ఆ. వె. బూటకంబు టక్కు బూకె బూమియు బూమె
బేడిజంబు బేలు వేడబంబు

మైదు మతకమనఁగ మాయయగు, చియ్యనాఁ
గను దనర్చు మాంసఖండమునకు. 480

బూటకము, టక్కు, బూక, బూమియ బూమె, బేడిజము, బేలు, వేదబము మైదు మతకము అన మాయపేర్లు చియ్య అన మాంసఖండము పేరు.

గీ॥ ఎఱచి కలిమంబు నంజుడు నీరువు పొల
పొలసు పెరసనఁగా మాంసమలరె, కఱ్ఱు
కుట్లు కఱకుట్లు కఱుకుట్లగును శలాక
కలిత పక్వమాంసంబగు కమలనాభ. 481

ఎఱచి, కలిమము, నంజుడు, ఈరువు పొల, పొలసు పెరసు అన మాంసముపేర్లు. కఱ్ఱుకుట్లు కఱకుట్లు, కఱుకుట్లు అన శలాకపూరిత పక్వమాంసముపేర్లు.

పంచపదిగీ॥ నల్ల నెత్తురు నెత్తురు నలయనంగ
రక్తమగు; కోపునాఁగ సారాయియనఁగ
మధురసంబగు, కలు కల్లు మఱియు చొక్క-
నీరు బహువచనము వెఱ్ఱినీళ్ళనంగ
మదిరపేళ్ళగు తెలుఁగున మదనజనక 482

నల్ల, నెత్తురు నెత్తురి నల, అన రక్తముపేళ్ళు కోపు సారాయి అన మధురసముపేళ్ళు కలు, కల్లు చొక్కనీరు ని బ॥ వెఱ్ఱినీళ్ళు అన మదిరపేళ్ళు.

గీ॥ తరుము జత జోక యొర వీఁక వరుస సవతు
నాఁగ సామ్యంబు, మాఱట నాఁగ మాఱు
నాఁగ ప్రతిబింబమగు, పోలికయన పోని
నాఁగ ననుకారమునకౌను భోగిశయన; 483

తరుము, జత, జోక, ఒర, వీఁక వరుస సవతు అన సామ్యము పేళ్లు మాఱట, మాఱు అన ప్రతిబింబము పేళ్ళు పోలిన పోని, అన అనుకారము పేళ్ళు

కం తరము సవతు సాటిక యెన
సరి యుద్దియు నీడు జోడు సాటియు దీటుం
బురుడను గలమును పాటియు
బర గసమానంబు పేళ్లు భవవనదహనా. 484

తరము, సవతు, సాటిక ఎన, సరి ఉద్ది ఈడు, జోడు సాటు దీటు పురుడు అనుగలము పాటి అన సమానము పేళ్ళు

కం॥ సరిమాఁగు నెత్తువచ్చును
దొరయును సోమించు నెత్తు తూఁగు నెనయఁగన్.
సరిపడు నుద్దిపడును వా
దరించన సమానమగుట దనరె ముకుందా. 485

సరిమాఁగు, ఎత్తువచ్చు దొరయు, సోమించు, ఎత్తు తూఁగు, ఎన యగు, సరిపడు ఉద్దిపడు, వాదరించు అన సమానమగుట పేళ్ళు.

గీ॥ బూమెనా మాఱటయనంగ బూమియాయన
నన్యవేషంబునకుఁ బేళ్ళు నవనితనరు;

దొరయు పురుడించు పోలనఁ బరగె ననుక
రించుటకు; పాదపెట్టు సూచించుటకును. 486

బూమె, మాఱట, బూమియ అన అన్యవేషము పేళ్ళు. తనదు దొర
యు పురుడించు, పోలు అన అనుకరించుట పేళ్ళు పాదపెట్టు అన
సూచించుట పేరు.

ఉ॥ అడపాడ పోలికిం బొలకు వన్నమఱిఁ సవడింక యాగడఁ
పడి సవ మాద్రి మాదిరియు సవ్వడి పోలిక పోల్కి జాడ పో
బడి పొలముం దరంబు మఱిపొరువయుఁ బడికోల సంచు పో
వడియన సూచనాఖ్యలగు వారిజలోచన యాంధ్రభాషలోఁ

అడపాడ పోలిక, పొలకువ, సవడి ఈగడ, పడి, పవ ' మాద్రి
మాదిరి, సవ్వడి, పోలిక, పోల్కి, జాడ పోబడి పొలము తరము, పొరువ
బడికోల, సంచు పోవడి అనఁగా సూచనపేళ్ళు

గీ॥ జూదమన ద్యూతమునకాఖ్య; జూదరియన
నెగడె కితవునిపేరయ్యె; పగడసాల
యనఁగనగును సోళాడొప్పి యనఁగ నెత్త
మనఁగ ద్యూతభేదములకు నాఖ్యలగును 488

జూదము అన ద్యూతము పేరు. జూదరి అనని కితవుని పేరు పగడసా
ల సోళాడొప్పి నెత్తము అన ద్యూతభేదమునకుఁ బేళ్ళు.

క॥ పాణియనాఁ బలకయనం
బాళియమనియనఁగ నెత్త పలకయనంగం

బాళియు నెత్తపుఁబలకయు
పాళియనఁగనొప్పు శారిఫలమునకాఖ్యల్. 489

పాళియ, పలక, పాళియను, నెత్తపలక, పాళి నెత్తపుఁబలక పాళి అనగా శారిఫలము పేళ్ళు

గీ॥ నట్టనాఁ బాఁచికయు సారెనాఁగ బహువ
చనమునను కవఱలు నడ్డుసాళ్ళు నామ
రులన నక్షములగు, పణాఖ్యలగు నెత్త
కమ్మయన పందెమునఁగ నెత్తమ్మనంగ. 490

నట్టు, పాఁచిక, సారె నిబ కవఱలు అడ్డుసాళ్ళు వామరులు అన అక్షములకు పేళ్ళు నెత్తకమ్మ, పందెము నెత్తము అనఁగా పణము పేళ్ళు.

గీ॥ కాయనాఁగను సారెనాఁగను తెలుంగు
నందు ద్యూతకేళీసాధనంబుపేళ్ళు,
వేఁట వీఁడివేటయును డేగవేఁటయనఁగ
శ్యేనమృగయకు పేర్లను శేషశాయి. 491

కాయ, సారె అన ద్యూతకేళీ ఫలముపేళ్ళు వేట విడివేట డేగ వేఁట అన శ్యేనమృగయకు పేళ్ళు.

గీ॥ వేఁటనా వెంటనాఁగ నాఖేటమాను
తీపుత్రా డొడ్డిత్రాడన తెలుఁగునను మృ
గవ్యసాధనాభిఖ్యలు గలిగె; దోశ
మనఁగ శ్యేనాంఘ్రిబంధరజ్జ్వాఖ్య శౌరి. 492

వేఁట, వెంట అన ఆఖేటము మృగయ పేళ్ళు తీపుత్రాడు ఒడిత్రాడు అన మృగవ్యసాధనమగురజ్జువు పేళ్ళు దోరెము అన శ్యేనాంఘ్రిబంధరజ్జువు పేరు

గీ॥ జమటపాతయనంగను జాడ తెల్పె
శ్యేననఖరాగ్రరక్షణపాణికవచ
మునకు, మఱియును తోపారమును తొాపార
మనఁగ శ్యేనముఖకవచమగును శౌరి 493

జమటపాత అన శ్యేననఖరాగ్ర రక్షణార్థమైన పాణికవచము పేరు తోపారము, తొాపారము అన శ్యేనముఖకవచము పేళ్ళు

గీ. క్షోణిఁ వేఁపన కుక్కనా శునకమయ్యె
జాగిలంబు నుదుపకుక్కనాఁగ మొఱస
డంబనఁగ వేఁటకుక్కనా డంబుమీఱె
విశ్వకద్రువునామము ల్విశ్వగర్భ

వేఁపు, కుక్క, అన శునకము పేర్లు. జాగిలము, ఉదుపకుక్క, మొఱసదము, వేఁటకుక్క అన విశ్వకద్రువు పేర్లు.

గీ సడికియ యనంగను మఱిసడి కెయనగ
శునకగళరశ్మికగు వరవనఁగ వరవు
డనఁగ దాసికినా కొలుచనఁగ నోల
గించనాఁగను జెల్లె సేవించుటకును.

సడికియ, సడికె అన శునక గళరశ్మికి పేర్లు వరవు, వరవుఁడు అన దాసికి పేర్లు కొలుచ, ఓలగించు, అన సేవించుటకు పేర్లు

పంచపదిగీ॥ వరవుడంబన దాస్యంబువఱలె; నూడి
గంబు నూడియమనఁగ నూడెంబనంగ
నొప్పు పరిచర్య; కామటి యూడిగీఁడుఁ
పారికాపుఁను పనివాఁడుపాలివాఁడు
నాఁగ కర్మకరునిపేళ్లు నలిననాభ 49౬

వరవుడము అన దాస్యముపేరు ఊడిగము,ఊడియము, ఊడెము అన పరిచర్యపేర్లు కామాటి ఊడిగీడు, పారికాపు, పనివాడు, పాలివాఁడు అన కర్మకరునిపేర్లు

గీ. ఈంఢ్ర కబ్బిలియును గాఁడు నీడిగయన
శౌండికునకునభిఖ్యలౌ; సాహిణియును
మందడీఁడును సాహిణీ మఱియు గులప
గుఱపువాఁడన మందురకుండుశౌరి. 497

ఈంఢ్ర, కబ్బిలి, గాఁడు, ఈడిగ అన శౌండికునకు పేర్లు- సాహిణి, మందడీడు, సాహిణీ గులప, గుఱపువాఁడు అన మందుర కుని పేర్లు

కం. అసాదియు గూబఱియును
గోసఁగిపాణసియు మాల గొడగయనఁగా
నొ సురియాళను మాదిగ
నాసురయాళునుగొడారి నా బుల్కసుఁడౌ 498

ఆసాది, గూబరి, గోసఁగి పాణసి, మాల, గొడగర, సురియాళు మాదిగ, సురయాళు, గొడారి అన పుల్కసునిపేర్లు

సీ. దొంగ తెక్కలికాఁడు దొంగ యెల్లాపియు
దొరకోలు సన్నాసి దోఁపికాడు
బందికాఁడును మ్రుచ్చు బరికాఁడు దోఁపరి
దొరకు సన్నాసియు దోఁపుకాఁడు
పచ్చెకాఁడును ముచ్చు బరి తెరవాటీఁడు
దాపరి మునుముచ్చు దోపరీఁడు
చేవాడకాఁడు ముచ్చిలికాఁడు మ్రుచ్చుగో
రయన నామాళిచోరకున కౌను;
గీ. దాఁపరము దొంగరికమును దోఁపిడియును
మోస తెరవాటు తెక్కలి ముచ్చిలియును
మ్రుచ్చిమి పిసాళమును దోఫ్డు పచ్చెము మఱి
దోఁగురనఁగ చోరత్వమా భోగిశయన 499

దొంగ, తెక్కలికాడు, డొంగ, ఎళ్లాపి, దొరకోలు సన్నాసి, దోఁపికాఁడు, బందికాఁడు, మ్రుచ్చు, బరికాడు, దోపరి, దొరకు, సన్నాసి, దోఁపుకాఁడు, పచ్చెకాఁడు, ముచ్చు, బరి, తెరవాటీడు, దాపర, మునుముచ్చు దోఁపరీడు, చేవాడకాఁడు, ముచ్చిలికాఁడు, ముచ్చుగొర అన చోరకుని పేర్లు దాఁపరము, దొంగరికము దోపిడి, మోస, తెరవాటు, తెక్కలి, ముచ్చిలి, మ్రుచ్చిమి, పిసాళము, దోఫడు, పచ్చెము, దోగురు అన చోరత్వము పేర్లు

గీ. దోఁచు కొల్లాడు మ్రుచ్చిలు దొంగలించు
నాఁగ తస్కరించుటకు పేళ్లౌను; దొడ్డ
కొల్ల వల్లడి చూఱయు కోలువీటి
నాఁగనగు నభ్యవస్కంధనంబు పేర్లు. 500

దోఁచు, కొల్లాడు, ప్రుచ్చిలు, దొంగిలించు, అన తస్కరించు పేర్లు
దొడ్డ, కొల్ల, వల్లడి, మూర, కోలు, పీటి, అన అధ్యవ స్కంధమునపేర్లు.

గీ. నెగడె యడిగట్టు యడియొత్తు నిత్యబహువ
చనమునందు సంబాళిగల్ సంబవులును
పావకోళ్లు పాగాలు పావాలు నింక
పావలు మఱిసమ్మాళిగల్ పాదుకలగు. 501

అడిగట్టు, అడియొత్తు, ని బ సంబాళిగలు సంబవులు పావ
కోళ్ళు- పాగాలు పావాలు పావలు సమ్మాళిగలు అన పాదుకల పేళ్ళు.

గీ. మలకడంబన చెప్పన మఱియు బహువ
చనమునందున వాళ్లన సంబవులన
దనరె నొరచ్చులనంగ నుద్దాలనంగ
మలకడాలన పాదరక్షలకుఁ బేళ్లు. 502

మలకడము, చెప్పు, ని బ అరవాన్లు సంబవు ఒరచ్చులు
ఉద్దాలు, మలకడాలు అన పాదరక్షల పేర్లు

కం. తెనుఁగున పార్ష్ణిత్రములకు
దనరెను పాపోసనంగ దగుముచ్చెయనం
గను పాయపోసన బహువ
చనమున సమ్మాళిగలన జగతివెలుంగెన్. 503

పాపోసు, ముచ్చె పాయపోసు ని బ సమ్మాళిగలు అన పార్ష్ణిత్ర
లకు పేర్లు.

కం. కమలాయతేక్షణ కడా
సమసఁగ తోలుకయు కళవసమసంగ
కళాసమసఁగ తోలసఁగ కడవ
సమసంగను గరుససంగ చర్మముపేళ్లా. 504

కడాసము, తోలుక కళవసము, కళాసము తోలు కడవసను గరుసు అన చర్మము పేర్లు.

గీ. గారడము కనుకట్టనంగ నగునింద్ర
జాలవిద్యకుపేళ్లును; జగతినిపారి
పొలియు గావన బలిపేళ్లుగలిగి వెలుగ
శూద్రవర్గముగించితి సుందరాంగ. 505

గారడము, కనుకట్టు అన ఇంద్రజాలవిద్య పేరు పారి పొలి గావు, అన బలి పేర్లు

శూద్రవర్గు ముగిసెను.

మాలినీ వృత్తము జలదతులితకాయా శర్వదేవేంద్రగేయా
జలరుహదళనేత్రా సజ్జనస్తోత్రపాత్రా
కలుషనిచయదూరా కంధిజాచిత్తచోరా
దళితరిపుశిరోధీ దానవౌఘావరోధీ.

గద్య శ్రీమదలర్మేల్మంగోత్తుంగ శృంగారస్తన శృంగసంగత ధారాధర వేంకటేశ్వర కృపాపాంగ లబ్ధవాగ్వైభవ నిరంత భాగవతారాధనాధేయ తూముకుల పవిత్ర సర్వేశాభిధాన పుత్ర రామదాసప్రణీతంబైన యాంధ్ర పదనిధానంబను నిఘంటువునందు భూపురగిరి వనౌషధి సింహాది బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర వర్గకలిత ద్వితీయకాండముసంపూర్ణము.

శ్రీమతేరామానుజాయనమః

ఆంధ్రపదనిధానము.

తృతీయకాండము.

విశేష్యనిఘ్నవర్గ.

క. శ్రీరమణీచపలాఁగం
భీరోక్తిస్తనితగరిమ పృథులకృపాధా
రారససంపాతావళి
శౌరివలాహకముభక్తసస్యముఁబ్రోచుఁ 1

వ. అవధరింపుము. తృతీయకాండంబునంగల విశేష్య నిఘ్నం
బాది వర్గులవివరించెద

గీ. భువిని పెద్దయు బాబన పూజ్యుపేరగును,
మాఁటెనంగ యనంగను మత్తికాఁడు
నాఁగ కాముకి; పులసరి తాఁగయు మురి
కాఁడు తలుసరియన గర్వికమలనేత్ర. 2

పెద్ద, బాబు అన పూజ్యునిపేర్లు మాటేఁనంగ, మత్తికాఁడు అనఁగా కాముకిపేర్లు పులసరి తాఁగ, మురికాఁడు, తలుసరి అనఁగా గర్వికిపేర్లు

సీ. అడిగొట్టు కల్లరి యలజాతి యణఁకుఁడు
చెన్నఁటి యేతరి చెనఁటి యాక
తాయ యులిపి పెఱఁగావు యాలరి గండ్రి
యుక్కివుసను కేడ యులిపిగొట్టు

గొంటు చిలుమువాలు గొంటరి టకటొంకు
నాలిబూతము తుల్వ నాలిముచ్చు
గుడుసరి బేలరి కూళుఁడు గట్టివా
కల్లరీఁడును మఱి సుళ్లమారి
గీ. కావరీఁడన కుత్సితభావకుఁడగు,
కఱటి టాటోటుకాఁడు టక్కరియు మోస
కాఁడు లయకారి తక్కిడికాఁడు ఠక్కు
డనఁగ తక్కరినా వంచకునకు పేళ్లు. 3

అడిగొట్టు కల్లరి, అఱజాతి, అణఁకుఁడు, చెన్నఁటి ఏతరి చెనఁటి ఆకతాయ, ఉలిపి, వెఱఁగాయ ఆలరి, గండ్ర, ఉక్కివుడు కేడ, ఉలిపి గొట్టు గొంటు, చిల్మువాలు, గొంటరి టకటొంకు నాలిబూతము తులువ, నాలిముచ్చు, గుడుసరి, బేలరి, కూళుఁడు, గట్టివ, కల్లరీఁడు సుళ్లమారి, కావరీఁడు అన కుత్సితునకు పేళ్ళు కఱటి, టాటోటుకాఁడు, టక్కరి, మోస కాఁడు, లయకారి, తక్కిడికాఁడు, ఠక్కుఁడు, తక్కరి అన వంచకుని పేళ్ళు

సీ. ఆకతాయ బిగాది యవదగాకి గరాసు
తూఁడరి తుంటరి దుండగీఁడు
తూఁటరి దుడుకడు తులువ పలువ ఱాఁగ
పలుగాకి పొడువడు పల్లదీఁడు
పొలువ వెంబరవిత్తు పొడువచెరికి దోసి
పల్గాకి నరకడు ప్రల్లదుండు
నటమటీఁడు చెనంటి యాఱవ వెంబర తిప్ప
కాయనా దుష్టుఁడా; కట్టిఁడి చెడ

గీ. గరుఁడు గెంటరియును గొంటుకాఁడు కేడ
కూళ ప్రామిడి చెడగఁసు కూళుఁడు మఱి
బెట్టిదుఁడు మల్లకుండన పేళ్లజెల్లె
క్రూరునకు మానినికరహృత్సారసాళి 4

ఆకతాయి, బిగది, అవదగాకి గగాను, తూఁదరి తుంటరి దుండ గీఁడు తూఁటరి, దుడుకదు కులువ పలువ తాఁగ పలుగాకి పొడువదు ప్రల్లదీఁడు పొలువ వెంబకవిత్తు పొడువ చెరికి, దోసి పగ్గాకి, నరకఁడు ప్రల్లదుండు, అటమటీఁడు చెనఁటి అఱవ, వెంబర తిప్పకాయ అనదుష్టుని పేళ్లు కట్టఁడి, చెడగరుఁడు, గెంటరి, గొంటుకాఁడు కేడ, కూళ, ప్రామి డి, చెడగడు కూళుఁడు బెట్టిదుఁడు మల్లకడు అన క్రూరునపేళ్లు

గీ చెనుకు బెట్టిదమును చండి చెడగరంబు
బెరసు ప్రామిడి వాఁడినా ధరణిక్రూర
మునకుజెల్లెను, గొరతనమనఁగ మొఱక
డంబునాఁగను దుష్టత్వమంబుజాక్ష. 5

చెనుగు, బెట్టిదము, ఎండి, చెడగరము, బెరసు ప్రామిడి వాఁడి అనక్రూరముపేళ్లు గొరతనము మొఱకదము అన దుష్టత్వముపేళ్లు

గీ. చిల్లగొండి జగడగొండి చిప్పలాడి
యన కలహకారికాఖ్యలౌ; నల్పురాలి
కౌను కొంచకత్తియనా భయంకరునకు
చల్లజంపన జెల్లెను సారసాక్ష 6

చిల్లగొండి, జగడగొండి చిప్పలాడి అన కలహకారికిపేళ్లు కొం చకత్తియ అన అల్పురాలిపేరు చల్లజంపు అన భయంకరునకుపేరు

గీ. చలపకారియు చలపాది చలమఱియన
నౌను మాత్సర్యశీలునకాఖ్య లవని;
చలముకొను చలపట్టును చలపాడుచు న
నంగ మాత్సర్యవంతుఁడౌ నరుని పేళ్లు 7

చలపకారి చలపాది చలమరి అనఁగా మాత్సర్యశీలుని పేళ్ళు చలముకొను చేపట్టు, చలపాడుచు అన మాత్సర్యము కలవాని పేళ్ళు

గీ. కలహశీలుఁడు కలపనగంపనాఁగ
నౌను క్రయ్యాలక్రచ్చనాఁ నౌను పేళ్ల;
వేఱిడియన వేడఁగునాఁగ వీఱిఁడియన
జెల్లె నజ్ఞానునకు పేళ్లు శేషశయన. 8

కలపనగంప క్రయ్యా క్రచ్చ అనఁగా కలహశీలునకు, శీలురాలకు పేళ్ళు వేఱిడి వేడఁగు వీఱిఁడి అన అజ్ఞానుని పేళ్ళు.

ఆ. వె. చలపకారియనఁగ చలపాదియనఁగను
మచ్చరీఁడనంగ మచ్చరియన
చలమరియన నివ్వెలసె ద్వేషికభిఖ్య
లగుచు దనుజవైరి యాంధ్రమునను. 9

చలపకారి చలపాది, మచ్చరీఁడు మచ్చరి, చలమరి అన ద్వేషి పేళ్ళు.

గీ. వసుధలో సిగ్గుమాలినవాఁడు నాఁగ
గండనాఁగ లజ్జావిహీనుండు తనరె,

సిగ్గరియు పుచ్ఛడీకయు జెల్లె లజ్జ
కల్గువానికి సురపాల గానలోల 10

సిగ్గుమాలినవాడు గంద అన లజ్జావిహీనునిపేళ్ళు సిగ్గరి పుచ్ఛడీక అన లజ్జగల్గువానికి పేళ్ళు

క. మనికిపతిపట మనుపరియన
మొనసెను రక్షించువాఁడు; మురియన మురిపం
బన మురిపెము కులుకనఁగ గ
మన లావణ్యంబుపేళ్లు గలిగె తెనుఁగునన్. 11

మనపతి అన రక్షించువానిపేరు మురి, మురిపము మరిపెము, కులుకు అన గమనలావణ్యము పేళ్ళు

గీ. తనరె మినుమింతుమనఁగ దీనునకు పేరు,
లావరియు బల్లిదుండు బళాయినాఁ గ
నౌను బలవంతునకు పేళ్లు, నాతిగుంజు
నాఁగ దుర్బలునకు జెల్లె నలిననాభ. 12

మినుమింతుడు అనదీనునిపేరు. లావరి, బల్లిదుఁడు, బళాయి అనఁగ బలవంతునిపేళ్ళు ఆతగుడు అన దుర్బలునిపేరు.

క. పలికటిలె పాలసుఁడనఁ మో
ఱకుఁడన పెచ్చారినా మొఱకుఁడనఁగను మో
ఱకు నక్కిడు పెళుచన మొ
ఱకునా మూకనఁగ భువిఁజెల్లె మూర్ఖునకున్ 13

పాలసుఁడు మోఱకుఁడు, పెచ్చారి మొఱకుఁడు మోఱకు పెళుచు ఉక్కిడు మొఱకు, మంకు అన మూర్ఖుని పేళ్ళు

ఉ. వెంగలినాఁగఁగూళుఁడును వెక్కలియున్మడియుండుముల్చయున్
వెంగళియన్న నా వెకలి వేదుఱునా మఱి యబ్బకాఁడునా
వెంగలివిత్తు బొప్పఁడును జేలయు నక్కిడికాఁడనంగ నా
నంగజకోటిరూప భువియాంధ్రపదావళి మూఢనామముల్.

వెంగలి, కూళుఁడు వెక్కలి, మడియఁడు ములుచ రూ ముల్చ వెంగళి వెకలి, వేదుఱు, అబ్బకాఁడు వెంగలివిత్తు, బొప్పఁడు జేల ఉక్కిడికాఁడు అన మూఢుని పేళ్ళు.

గీ. అభయునకు వెఱపిఁడియననౌను, ధైర్య
నకునభిఖ్యలు గుండాయనంగ తెంప
రియన దిట్టఁడునా నుటంకియన గాళ
కుండనఁగ దిట్టనా నుటంకుపలుకనగు. 15

వెఱపిడి అన అభయుని పేరు గుండా తెంపరి, దిట్టఁడు ఉటంకి గాళకుఁడు దిట్ట, ఉటంకు అన ధైర్యుని పేళ్ళు

గీ. జాణ నెప్పరి నేర్పరి జాణఁడు నెఱ
వాది గాళకుఁడును బోటి వలఁతి దంట
ప్రోడ వటగ రవరయును ప్రోడడనఁగ
ప్రౌఢునకు బేళ్లుజెల్లును భవవినాశ. 16

జాణ నెప్పరి నేర్పరి, జాణఁడు నెఱవాది గాళకుఁడు, బోటి వలఁతి దంట, ప్రోడ, వటగ రవర, ప్రోడఁడు అన ప్రౌఢుని పేళ్ళు

గీ. అళుకరియు కోచనాఁగ భయాత్రకు డగు,
నాగడీఁ డీబరియునకార్యకు; డొళవరి
యాణికాఁడన మర్మజ్ఞుడౌను; బీద
పేదయన దరిద్రునిపేళ్లువేదవేద్య. 17

అళుకరి కోచ అన భయశీలునిపేళ్ళు అగడీఁడు ఈబరి అన అకార్యకునిపేళ్ళు. ఒళవరి, ఆణికాడు అన మర్మజ్ఞునిపేళ్ళు బీద, పేద అన దరిద్రునిపేళ్ళు.

గీ భువిని దుశ్శీలునకుఁజెల్లు పోకిరియన
యొఱటునా సారదోఁకినా నొఱపిడియన
కల్లరియనంగ పావినాఁగను; మఱి యతి
భుక్తునకు తిండిబోతు నాబూతికాఁడు. 18

పోకిరి, ఒఱటు, సారదోఁకి ఒఱపిడి కల్లరి, పావి అన దుశ్శీలునిపేళ్ళు తిండిబోతు, ఆబూతికాఁడు అన అతిభుక్తునిపేళ్ళు

గీ. కొంచెగాఁడు కించుఁడు కించు క్రించు సన్న
గాఁడు పులుమానిసియు ననంగనగు నల్పు
కునకు పేళ్లొరుదలకాఁడు కొండియుఁడును
కొండెగాఁడనఁగ పిశునకుండుశౌరి. 19

కొంచెగాఁడు, కించుఁడు కించు, క్రించు, సన్నఁగాఁడు, పులుమానిసి అనఁగా అల్పునికిపేళ్ళు. ఒరుఁదలకాఁడు, కొండియుఁడు కొండెగాఁడు అన పిశునకునిపేళ్ళు

గీ. తొండు తొండారుసోమరి దుండుబలియు
నలుచు బయ్యఁడు దెరవిడియనఁగ మందు
డగు, నవఘళుఁడు వెరవఱియనఁగ వ్యాప
కుండు; బందాయనఁగ బంధకునకుఁబేళ్లు. 20

తొండు తొండారు సోమరి దుండుబలి, అలుచు, బయ్యఁడు దెర విడి అన మందునిపేరు అవఘళుఁడు వెరవఱి అన వ్యాపకునిపేళ్లు బందా అన బంధకునిపేరు

గీ. పాదలియు దూబ ద్రాబయు బట్టగుత్తు
తఱ్ఱ తఱ్ఱన నీచుఁడుఁదనరెభువిని,
వాతరట్టు ప్రేలరియును వదరుబోతు
నాఁగ జల్పాకునకు పేళ్ళు నలిననాభ. 21

పాదలి, దూబ ద్రాబ బట్టగుత్తు, తఱ్ఱ తఱ్ఱు అన నీచునిపేళ్లు వాతరట్టు, ప్రేలరి, వదరుబోతు అన జల్పాకునిపేళ్లు

క. ధర రూపసి చెన్నఁడు నొఱ
పరి చెలువుఁడు గొనబుకాఁడు బాగరియును రూ
పరి గోఁటుకాఁడు మఱి యొస
పరియు నెలమికాఁడన మనుబడె సుందరుఁడై. 22

రూపసి, చెన్నఁడు, ఒఱపరి, చెలువుఁడు, గొనబుకాఁడు, బాగరి రూపరి, గోఁటుకాఁడు, ఒసపరి, ఎలమికాఁడు రూ ఎమ్మెకాఁడు - అన సుందరునిపేళ్ళు

గీ. ఒరువు డెడవాఁడు పెరవాఁడు నొరుఁడులాఁతి
యనఁగ నన్యునిపేళ్లొప్పు; ననువరి యుప
మరి యొడికము నెప్పరి నేరుపరియనంగ
నగు నుపాయశాలికిపేళ్ళు హరిహయనుత, 23

ఒరువుఁడు, ఎడవాఁడు, పెరవాఁడు, ఒరుఁడు, లాఁతి అన అన్యునిపేళ్ళు. అనువరి, ఉపమరి, ఒడికము, నెప్పరి, నేరుపరి అన ఉపాయశాలిపేళ్ళు,

పంచపాది. గీ. త్రిమ్మరీఁడు త్రిమ్మటకాఁడు త్రిమ్మరియును
త్రిప్పరియనంగ సంచారి తెలుగునందు;
నత్తుఁడు తగినవాఁడన నుత్తముఁడగు;
నన్నకాఁడన జెల్లు నన్యాయకారి
యలరె కట్టుపకాసునా నచలుడు హరి. 24

త్రిమ్మరీఁడు, తిరిమ్మటకాఁడు, తిరిమ్మరి, త్రిప్పరి అనసంచారిపేళ్లు. ఉత్తుడు, తగినవాఁడు అన ఉత్తమునిపేళ్ళు. అన్నకాఁడు, అన అన్యాయకారిపేరు. కట్టుపకాసు రూ॥ కట్టిపకాసు అన ఒచలునిపేరు.

గీ. దిట్ట యుటియ గద్దరికాఁడు దుష్టుడగును;
బిత్తలియు నుచ్చమల్లియు పేళ్ళు నగ్న
కకగు దిసమొలవాడనంగనగు బిత్త
లి యనవొ దిగంబరునకు నయగుణాఢ్య. 25

దిట్ట, ఉటియ, గద్దరికాఁడు అన దుష్టునిపేళ్ళు. బిత్తలి, ఉచ్చమల్లి అన నగ్నకపేరు. దిసమొలవాఁడు, బింత్తలి అన దిగబరునిపేళ్ళు.

గీ. అంగమొలనాఁగ దిసమొలయనఁగ
దిస్సమొలయనఁగ బిత్తలయననొ నల దిగంబ
రత్వమున కభిఖ్యలును; తరపన గెబ్బ
నాఁగ పరిహారించుటకౌను నలినాభ. 26

అంగమొల, దిసమొల, దిస్సమొల, బిత్తల అన దిగంబరత్వము పేళ్ళు తరపు గెబ్బ అన పరిహరించు పేళ్ళు

గీ. నంగయనఁగను తాటయనంగ నంగ
నాచియన తనుకును టక్కునాఁగ పేళ్ళు
కపటచిత్తునకగు; మొనకాడనంగ
గండడన మేటరియన ముఖ్యుండు శౌరి. 27

నంగ, తాట, నంగనాచి, తనుకు, టక్కు అన కపటఅంతస్సుగల వానికి పేళ్ళు. మొనకాఁడు, గండడు, మేటరి అనఁగా ముఖ్యునకుఁ బేళ్ళు

క. అడియఁడును బంకుముచ్చన
నడియరియును పిలుఁగును పినుఁగన లోభికి పే
ళ్ళడరెను; మోపరియనఁగం
దొడరెను భారకునకాఖ్య దురితవిదూరా 28

అడియఁడు బంకుముచ్చు, అడియరి, పిలుఁగు పినుఁగు అన లోభికి పేళ్ళు మోపరి అన భారకుని పేరు

గీ. క్షోణి తెనుఁగున చేపట్టు కుంచమనన
భీష్టకామప్రదాయికి పేరుజెల్లె;

మతకరియనంగ మాయలమారియనఁగ
వెలసె మాయావినామముల్ వేదవేద్య. 29

చేపట్టు కుంచము అన అభీష్టకామప్రదాయి పేర మతకరి మాయల మారి అన మాయావి పేళ్ళు

పంచపాది. గీ. అంగవించు తఱియు మరి యతకరించు
మట్టుమిగులు మిక్కిలి వాలుమట్టు మీఱు
నెసరు పైకొను ములుసూపు నేసరు జవ
దాటు నొత్తరించును మీఱు తలకడుచన
నాఖ్యలు నతిక్రమించుటకయ్యె శౌరి. 30

అంగవించు, తఱియు, అతకరించు, మట్టుమిగులు, మిక్కిలి వాలు మట్టుమీఱు ఎసరు పైకొను ములుసూపు ఏసరు, జవదటు, ఒత్తరించు మీఱు, తలకడచు అన అతిక్రమించుట పేళ్ళు

గీ. ఒలుచు నంకించు గిలుబాడు నొడగొలుకొను
నటమటించు నడపు కవ్వ నడగొలుకొను
కొల్లలాడు మరియు లాగుకొను పఱిగొను
నాచికోలు నపహరించు నామములగు. 31

ఒలుచు, అంకించు, గిలుబాడు ఒడగలుకొను, అటమటించు, నడపు కవ్వ అడగొలుకొను, కొల్లలాడు, లాగుకొను పరిగొను, నాచికోలు, అన అపహరించుటకు పేళ్ళు.

ఆ.వె. ఒత్తరించు నత్తును నొత్తును మొగరించు
నా నతిక్రమించు నామములగు;
నంకకాఁడనంగ నగు పాముఱఁడు; బెండ
గిలు ప్రయాణమగుటకలరె శౌరి. 32

ఒత్తరించు, అత్తును ఒత్తు మొగరించు అన అతిక్రమించుపేళ్ళు. అంకకాఁడు అన పాముఱనిపేరు బెండగిల్లు అన ప్రయాణమగుటపేరు.

క. వనజాక్షా తొడుకను దూఁ
కొను గెబ్బును కముచు నందుకొను క్రోలును చే
కొన సేకరించు నందఁ
గ నగు గ్రహించుటకు పేళ్లు గలిగె తెలుఁగునన్. 33

తొడుక, దూఁకొను గెబ్బు కముచు, అందుకొను, క్రోలు, చేకొను, సేకరించు, అందు అన గ్రహించుటకు పేళ్ళు.

గీ. లంఁగగొను దుంకు దూఁకును జంగగొనును
గంతుఁగొను పుటమెగయును కడచు దాటు
పరిసెనము తతియును బహువచనమందు
చెంగనాలన లంఘించుచేష్టకగును. 34

లంగఁగొను, దుంకు, దూఁకు, జంగగొను, గంతుఁగొను, పుటమెగయు కడచు, దాఁటు, పరిసెనము, తతియు, ప-ఖ॥ చెంగనాలు అన లంఘించు పేళ్ళు.

గీ. అంగనాఁగను గంతన జంగనాఁగ
లంగనాఁగను దాటన లాఁగనంగ
లంఘనమునకభిఖ్యలౌ; లాఁగమనఁగ
లాఁగియన లివయనఁగను లఘువు పేళ్లు. 35

అంగ, గంతు, పంక, లంగ, దాఁటు, లాఁగు అన లంఘనము పేళ్లు లాఁగము, లాఁగి, లివ అన లఘువు పేళ్లు.

సీ. అల్లకల్లోలంబు హల్లకల్లోలంబు
తాఱుమాఱును విటతాటనంబు
విటతట మకటవికటము తాటాదూట
ముఁగను చిదిగొందయనఁగ పల్ల
టయనఁగను విటతాటంబన వ్యత్యస్త
మునకు; సంజ్ఞ తడబడఁగ పల్ల
టిల్లును తడబాటు జెల్లెను వ్యత్యాస
పడుటకు నామాళిపరగె; వీటు
గీ. తటము వీటతాటము వీటతాటన బు
తల్లక్రిందు తెలకిడవు తల్లకిడవు
వ్యధ్వనుత్క్రమమగు; భయపెట్టుటకును
పేళ్లు సంకించు జళిపించు జెల్లె శౌరి. 36

అల్లకల్లోలము, హల్లకల్లోలము, తాఱుమాఱు, విటతాటనము, విటతటము, అకటవికటము, తాటాదూటము, చిదిగొద, పల్లటి, విటతాటము, అన వ్యత్యస్తము పేళ్లు తడబడు, పల్లటిల్లు, తడబాటు అన వ్యత్యాసపడుట

పేళ్ళు. పీటతటము, పీటతాటము పీటతాటనము, తల్లక్రిందు, తలకెడపు తల్లి కెడవు అన ఉత్క్రమమగుటపేళ్ళు అంకించు జళిపించు అన భయపెట్టుటకు పేళ్ళు.

గీ. ఊను తలకొను మోచును పూను తాల్చు
తావుకొనును సవదరించు తాలుచును వ
హించుటకుబేళ్లగును; హావణించు చాతు
పరిఢవించు ధరించగు భవవినాశ. 37

ఊను, తలకొను, మోచు పూను, తాల్చు తావుకొను, సవదరించు తాలుచు అన వహించుపేళ్ళు హావణించు, చాతు, పరిఢవించు అన ధరించు పేళ్ళు.

క. పుటమిని రవణించును మ్రా
న్పడునన మానుపడు చెట్టుపడుననగను రా
పడు పుల్లపడుననంగను
దొడరెకు స్తంభించుటకును దురితదూరా. 38

రవణించు, మ్రాన్పడు, మానుపడు, చెట్టుపడు, రాపడు, పుల్లపడు అన స్తంభించుటపేళ్ళు

క. చాటువయున గోసనయున
చాటు నుపచరించుననఁగ చాటించుననన్

నేటుగ ప్రకటించుట కే
ర్వాడయ్యె విశేష్యనిఘ్నవర్గిల ముగిసెన్. 39

చాటువ, గోసన చాటు ఉపచరింపు, వాటించు అన ప్రకటించుటకు పేళ్ళు

విశేష్యనిఘ్నవర్గ ముగిసెను.

సంకీర్ణవర్గ.

గీ. మాసటియు మిన్న మిహి తలమానికంబు
బంతి కన్నాకు మేటి మేల్బంతి మీస
రము నిగారము నిగరము రకమును తల
కట్టనఁగ శ్రేష్ఠమునకభిఖ్యలు ముకుంద. 40

మాసటి, మిన్న, మిహి. తలమానికము, బంతి, కన్నాకు, మేటి, మేల్బంతి, మీసరము, నిగారము. నిగరము, రకము, తలకట్టు అనఁగా శ్రేష్ఠమునకు పేళ్ళు

క. ఒరపన జితమన నుటిదియు
తిరమనఁగా బేళ్లుఁజెల్లు స్థిరమునకును; తా
వరమన స్థిరమైనది; య
స్థిరమునకు నభిఖ్యయదుప జెల్లు మురారీ. 41

ఒరపు. జితము, ఉటిది, తిరము అనఁగా స్థిరమునకు పేళ్ళు. తావరము అన స్థిరమైనది. అదుప అన అస్థిరము పేరు

క. జితపడు కుదు రిరవారును
జితించు నిరువుకొను ననఁగ స్థిరపడుట; పతి
వ్రతమున కీలువనఁగ మగ
రతమనఁగాఁ బేళ్లు బెల్లు రాక్షసవైరీ. 42

జితపడు, కుదురు, ఇరవారు, జితించు ఇరువుకొను అన స్థిరపడుట పేళ్ళు. ఈలువు, మగరతము లన పతివ్రతము పేళ్ళు.

గీ. మహినిచీఁకటితప్పన మఱి వెలిచవి
యనఁగ అంకన జారత్వమునకుఁ బేళ్లు;
బైసుకయన ప్రతిజ్ఞకాంహ్వాయముచెల్లె;
ఖోమనఁగ బలత్కారమా భోగిశయన. 43

చీఁకటితప్పు వెలిచవి, అంకు అనఁగా జారత్వము పేళ్ళు. బైసుక అన ప్రతిజ్ఞపేళ్ళు ఖోము అన బలత్కారము పేరు.

క. చుమ్మనఁగ చూదుమాయన
చుమ్మాయని చూడ్మనంగ చువ్వాయు చూపే
చుమ్మియన చూడుమీయన
సుమ్మా సువ్వాయన నతసుర పశ్యాఖ్యల్. 44

చుమ్మ చూదుమా, చుమ్మా, చూడ్మ, చువ్వా, చూవే, చుమ్మి, చూడుమీ, సుమ్మా, సువ్వే అన పశ్యము పేళ్ళు

గీ. కూర్పనఁగ పోహణయనంగ కూరుపనఁగ
పొస గెసందర్భ సంజ్ఞలై; పోహణించు

వనఁగ నెడకట్టు నాఁగను తెనుఁగుబాస
నకలుషాత్మ సందర్భించుటకును పేళ్లు. 45

కూర్పు, పొహథ, కూరుపు, అనఁగ సందర్భముపేళ్లు పొహణించు, ఎడకట్టు, అనఁగా సందర్భించుటకుపేళ్లు.

గీ. అంటపిల్ల త్తుకలయిక యంట క్రయ్యు
పొందు పెనకువయనఁగను పొందిక మఱి
యొరుము పెనుఁగును దనివును సొరగు హత్తు
నాఁగ మేళనము నకౌను నలిననాభ. 46

అకటసిల్లు, అత్తు, కలయిక, అంట క్రయ్యు పొందు, పెనకువ, పొందిక ఒరుము, పెనఁగు, దనివు, సొరగు హత్తు అన మేళనముపేళ్లు.

క. అనగస దొరలన తొడరన
దనివన సక్తమగుపేళ్లుదనరె; వాటము
న్నను సక్తమెనదియు సో
మన నాసక్తంబుపేళ్లు హాటకచేలా. 47

అనగు, దొరలు, తొడరు, దనివు, అన సక్తమగుపేళ్లు, వాటము అన సక్తమైన దానిపేరు. సోము, అన సక్తముపేరు

సీ. అండ యందిక గెడ యఱుత యొలయుచెంత
కడ కుఱువలి యఱు గరిడి దండ

యందుపాటును చేర్వ యందుబడియు తఱి
సంగడి దగ్గఱ సంగడంబు
జంట చేయులతియు సరస వద్దను మ్రోల
తారసమును దరి దగ్గఱయును
మందట పొరుగును మందల దాపును
చేరువ పజ్జయు చెంగలియును
గీ. చేరుగడయును మఱియొద్ద చేరికయును
పొంత యరతయనంగను పొసగె తెనుఁగు
పలుకులను భువిలోసమీపంబు పేళ్లు
బాలనగరేశ భవనాశ నీలకేశ. 48

అంద, అందిక. కడ, అఱుత, ఒలయు, చెంత, కద, కుఱుఁగఱ, ఱుఱు గరిడి, దండ అందుపాటు చేర్వ అందుబడి, తఱి, సంగడి, దగ్గఱ, సంగడము, జంట, చేయలతి, సరస, వద్ద, మ్రోల, తారసము, దరి దగ్గఱ, మందట, పొరుగు మందల దాపు, చేరువ, పజ్జ, చెంగలి, చేరుగడ, ఒద్ద, చేరిక, పొంత, అరత అన సమీపము పేళ్లు

మ. కినియుం దారసమన్న తారసిలునాఁ గిట్టన్న తారన్న దా
కొనునన్నం దఱియున్మఱిం గదియు తార్కొల్పన్న నా తారసిం
చన గా తార్కొనుడాయు తారుకొనునాఁగా డాయునా దారిసి
ల్లనగా తాకొనునాఁగనాపొలయునాఁనాగా సమీపించుటల్.

కినియు, తారసము, తారసిలు కిట్టు, తారు, దాకొను, తఱియు. కదియు తార్కొల్పు, తారసించు, తార్కొను, డాయు, తారుకొను, దాయు. తారసిల్లు, డాకొను, పొలయు అనఁగా సమీపించుట పేళ్లు

క. వాచారన వాచఱమన
వాచాఱపమనిన భువిని పరివేదనపే
ర్లౌ; చేఁకురించు చీఁకన
నౌ చంద్రార్కాక్షియుగళ యంధత్వంబుల్. 50

వాచారు, వాచఱము, వాచాఱపము అన పరివేదన పేర్లు. చీఁకురించు చీఁకు అన అంధత్వము పేళ్ళు

గీ. మంతనప్రసిద్ధిపేరు; మిమ్మటమనంగ
మిక్కుటంబన పేర్లొప్పిమెలఁగె నుద్ధ
తంబు; గూఢమునకు గాయకంబుఁజెల్లె;
పిండమౌ గద్ద గఁర ముద్ద పిండిలియన. 51

మంతు అన ప్రసిద్ధిపేరు. మిమ్మటము, మిక్కుటము అనఁగా ఉద్ధతము పేళ్ళు. గాయకము అన గూఢము పేరు. గద్ద గర, ముద్ద పిండిలి అనఁగ పిండము పేళ్ళు

క. ఇల గడితంబును దప్పము
దళసరి చిక్కనయు విరివి దండడి తఱుచుల్
దళమును దట్టము తఱచన
చెలఁగెను స్నిగ్ధంబుపేళ్లు చిన్మయమూర్తీ. 52

గడితము, దప్పము, దళసరి చిక్కన, విరివి, దండడి, తఱుచు, దళము దట్టము, తఱచు అనఁగా స్నిగ్ధము పేళ్ళు.

క. కడయన్న దవ్వు దావన
యెడమనఁగను దాయనంగ నెడయు దవనఁగా
నెడవనిన కెళవనంగను
బుడమిని దూరంబునకును పొనఁగెను పేళ్లై. 53

కడ, దవ్వు, దావు ఎడము దా ఎడ దవు ఎడవు కెళవు, అన దూరము పేళ్ళు

గీ. కాలియము పోఁకుఁడవఁగను గాలియనఁగ
బూతమనఁగను డగరయు బూచియనఁగ
మరులనంగ నగామన మహిఁబిశాచ
మునకు నభిధానములుజెల్లెవనజనాభ. 54

కాలియ, పోఁకుఁడు, గాలి, బూడము, డగర, బూచి, మరులు, నగాము అన పిశాచము పేళ్ళు.

పంచపాది. గీ వసుధఁ గైపదమనఁ గయిపదమనంగ
జెల్లె పద్యసమస్యకుపేళ్లు; వెక్క
సంబు గగనమనఁగ దుర్లభంబుపేళ్లు
నలరె నపహరణమునకు గిలుబన నగు
నాఁచనంగ నపహరించు నామమగును. 55

కైపదము, కయిపదము అన పద్యసమస్యకు పేళ్ళు. వెక్కసము, గగనము అన దుర్లభము పేళ్ళు. గిలుబు అన అపహరణము పేరు. నాఁచు అన అపహరించు పేరు.

పంచపాది. గీ. ఊఁత కైలాగు కయిదండ యూఁతఁగోను న
నంగ హస్తావలంబమునకు నభిఖ్య
లడరె మట్టాడు నడచును నడుచనంగ
నడరె గమనించుపేళ్లు; పోకడయు నడక
నడ నడపు పోకయన గమనంబుపేళ్లు 56

ఊత కైలాగు కయిదండ, ఊఁతఁగోను అన హస్తావలంబము పేళ్ళు మట్టాడు, నడచు, నడుచు అన గమనించుట పేళ్ళు పోకడ, నడక, నడ, నడచు పోక అన గమనము పేళ్ళు

సీ. అక్కజం బగ్గలం బదన మీఱం బొట్టు
కడిమి కడిఁది యొడ్డు గమక మేపు
మెండు తఱుచు గుర్వు మేలు మొల్లము లాఁతు
పెలుచ యిట్టల మెస పెల్చ బెడగు
మలచ మెక్కువ పెల్లు వలదు వైమాలంబు
వెగ్గలం బనయంబు వెక్కసంబు
మిక్కిలి యురవును మీదుమిక్కిలి గొప్ప
హురుమత్తు వావిరి యుక్కడంబు

గీ. నెరవు పెలుచన తోరంబు నెరపు మీటు
బలము హుర్మత్తు దళము నిట్టలము నుబ్బ
కంబు నుగ్గడువును ముమ్మరంబు నెక్కు
డనఁగ నధికంబుపేళ్లౌను వనజనాభ. 57

అక్కజము, అగ్గలము, అదనము, ఈఱము, ఒఱ్ఱు, కడిమి కడిఁది ఒడ్డు గమకము ఏపు, మెండు, తఱుచు, గుర్వు మేలు, మొల్లము, లాఁతు పెలుచ, ఇట్టలము, ఎస, పెల్చు, బెడగు, మలచము, ఎక్కువ, పెల్లు, వల దు, వైమాలము, వెగ్గలము అనయము, వెక్కసము, మిక్కిలి, ఉరవు, మీదు మిక్కిలి, గొప్ప, హురుమత్తు, వావిరి, ఉక్కడము, నెరవు, పెలుచన, తో రము, దొరపు, మీటు, ఖలము, హుర్మత్తు, దళము, నిట్టలము, ఉబ్బకము, ఉగ్గడువు, మామ్మరము, ఎక్కుడు అనఁగా అధికమునకు పేళ్లు

గీ. నిడివి వాలిక నిడుపును నిడుద సోఁగ
వాలు నాదీర్ఘమునకగు; బలియు బలప
డనఁగ దృఢమగుటకు పేళ్లు; నబ్బరంబు
నా నపారంబునకు పేరు నలిననాభ. 58

నిడివి, వాలిక, నిడువు, నిడుద, సోఁగ, వాలు అన దీర్ఘమునకు పేళ్లు బలియు, బలపడు అన దృఢమగుట పేళ్లు అబ్బరము అన అపారము పేరు

క. నెరవును పఱపును వెడలువు
వరళియును వెడల్పు విఱివి వలము వెడఁదయుఁ
గరువము వెడఁదయు నిమ్మను
విరివియు వింగడమునంగ విస్తారంబౌ. 59

నెరవు, పఱపు, వెడలుపు, వరళి, వెడల్పు, విఱివి, వలము, వెడఁద గరువము, వెడఁద, ఇమ్ము, విరివి, వింగడము అన విస్తృతి విస్తారము పేళ్లు
క. వలుదయు తోరము లావన
బలితంబును వద్ద దొడ్డు బంబయునంగన్

వలమును బూరయనంగను
చెలఁగెను స్థూలంబుపేళ్లు చిన్మయమూర్తి. 60

వలంద, తోరము, లావు, బలితము, వల్ది, దొడ్డు, బంబ, వలము, బూర అనఁగా స్థూలముపేళ్ళు.

గీ. మట్టము సపాటయును సరిమట్టసము స
పాటమన సమానముపేళ్లుబరగె; రివ్వ
వెలితినాఁ గ్వచిత్న్యూనత్వమై వెలసె; నెతియ
నంగ పూర్తికిపేరు భుజంగశయన. 61

మట్టము, సపాట, సరి, మట్టసము, సపాటము అన సమానముపేళ్ళు. రివ్వ, వెలితి అన క్వచిత్న్యూనత్వమైనదానిపేళ్ళు. నెతి అన పూర్తికిపేరు.

సీ. కడమ యొసదు కుందు కడఁబడు దిగువాయి
కొదవ యొచ్చెము తగ్గు కొఱఁత కొదుక
యఱఁ గొఱతయు క్రించు గఱగొఱయును కొద
కుదియును కించును సఱుచ కొఱయు
తఱుఁగు మ్రిక్కడి నన్న తఱువు కనీనంబు
పొచ్చెంబు లొజ్జను లొచ్చు బెడికి
తగ్గుదలయు మఱి తక్కువయనఁగను
తెనుఁగుమాటల న్యూనమునకు బేళ్లు

గీ. తొచ్చెమును లొజ్జ లులివదు తొచ్చియంబు
చిలపినాఁగ నికృష్టమై చెలఁగె కొంత

కొండొకయన క్వచిత్కాలమండ్రు కుఱుచ
పొట్టి నన్నయనఁగ హ్రస్వమునకు బేర్లు. 62

కడమ, అసదు, కుందు, కడఁబడు, దిగువాయ, కొదవ, ఒచ్చెము, తగ్గు, కొఱఁత, కొదుక, అఱ్ఱగొరత, క్రించు, గఱగొఱ, కొద, కుదియు, కించు, కుఱుచ, కొఱ, తఱుఁగు, మ్రుక్కడి, నన్న, తఱువు, కనీసము, పొచ్చెము, లొజ్జ, లొచ్చు, బెరికి, తగ్గుదల, తక్కువ అనఁగా న్యూనమునకు పేర్లు. తొచ్చెము, లొజ్జ, ఉలిపిడు, తొచ్చియము, చిలిపి అన నికృష్టము పేర్లు. కొంత కొండొక అన క్వచిత్కాలము పేర్లు. కుఱుచ పొట్టి నన్న అన హ్రస్వము పేర్లు.

క. చిన చిన్ని చిఱుత చిటుయన
చిని కొండిక చిట్టి బుచ్చి చికిచికియనఁగన్
పిన పిన్న పిల్ల కొండొక
యనఁగ కనిష్టంబుపేర్లు హాటక చేలా. 63

చిన, చిన్ని, చిఱుత, చిటి, చిని, కొండిక, చిట్టి, బుచ్చి, చికిచికి, పిన పిన్న, పిల్ల, కొండొక అన కనిష్టము పేర్లు.

సీ. అల్లఁతి యలఁక మెలె యలుప మించుక యీరు
చిఱువు కొంచము లేత చిఱుత నుంత
యలకన కింగిరి యసదు తోఁడ్రము కొద్ది
బుడిబుడి యినుమంత చిడుగు కసిడి
కీసర గుడిగుడి కీస కొంచియమును
నఱుజా సన్నంబును ముటియు చిలిపి

పాటుపాటు సనకంబు గిటగిట చిటుపాటు
కుఱకుఱ కిముడు తక్కుఱయు వెడయు

గీ. తనియు సైకమనఁగ నల్పమునకు బేర్లు;
కొంత కొంతయు కొంచము కొంచమనఁగ
పాటపాట యనంగను బరగెపేర్లు
నిలక్వచిత్క్వ చిత్తున కాఖ్యలలరె శౌరి. 64

అలఁది, అలక, ఎల, అలుపము, ఇంచుక, ఈరు, చిఱువు, కొంచెము లేత, చిరుత, నుంత, అలకన, కింగిరి, అసదు, తోడెము, కొద్ది, బుడిబుడి, ఇసుమంత, చిదుగు, కసిడి, కీసర, గుడిగుడి, కీస, కొంచియము, నఱుజా, సన్నము, ము , చిలిపి, పాటిపాటి, పలికము, గిటగిట, చిటుపాటు, కుఱ కుఱ కిముడు తక్కుఱ, వెడ, తనియు, సైకము అన అల్పము పేర్లు. కొంత, కొంత, కొంచెము కొంచెము, పాటపాట అన క్వచిత్క్వ పేర్లుచిత్తు పేళ్ళు.

కం. నలికము దడివము దలిమము
పలిపెము రవ జంపు వల్ప వల్పము నలియుఁ
జిలుఁగు గిటగిటన జిల్గన
దనరెను సూక్ష్మంబుపేళ్ళు తామరసాక్షా. ౬౫

నలికము, దడివము, దలిమము, పలిపెము, రవ, జంపు, వల్ప, వవ ల్పము, నలి, జిలుఁగు, గిటగిటన (రూ) గిటగిటని జిల్గు అనగా సూక్ష్మము పేళ్ళు.

క. ముదుఁగును పొల్లువదును పొలు
వదు ప్రిదులును తగ్గు వట్రపను స్రుక్కును పొ

ల్పడు సగ్గు స్రగ్గు నెతుబో
వడరెను క్షీణమునకిల విహంగతురంగా. 66

ముడుఁగు, పొల్లుపడు, పొలువడు, ప్రిదులు, తగ్గు, వటిగిపడు, స్రుక్కు, పొల్పడు, సగ్గు, స్రగ్గు, ఎతుబోవు అన క్షీణము పేళ్లు.

గీ. అక్కళించన తగ్గించు నసఁగ మట్టు
చేయునన ప్రేళ్లు క్షీణము సేయుటకును
చెలఁగె రవపాళమనఁగ మిక్కిలిజిలుంగు
నాఁ సుసూక్ష్మముపేళ్లౌను నలిననాభ. 67

అక్కళించు, తగ్గించు, మట్టుచేయు అన క్షీణము సేయుటకు పేళ్లు. రవపాళము, మిక్కిలిజిలుఁగు అనఁగా సుసూక్ష్మము పేళ్లు.

క. బూరటిలు నిండుకొను నిం
పారు నెరయు జొబ్బిలు నిను పారు నెరవునిం
డారును పిక్కటిలనఁగా
నారదనుత పూర్ణమగుట నామములు భువిన్. 68

బూరటిల్లు, నిండుకొను, నింపారు, నెరయు, జొబ్బిలు, నినుపారు, నెరవు, నిండారు, పిక్కటిలు అన పూర్ణమగుటకు పేళ్లు.

గీ. నిండనఁగ రెప్పమనఁగను నెరయుననఁగ
నారనఁగ పూర్ణమునకునామాళి నెరపు
నింపనఁగను పూర్ణించుటౌసంపతిల్లు
ననఁ సమృద్ధమగుటకాఖ్య వనజనాభ. 69

నిండు, రొప్పము, నెరయు, అరు అన పూర్ణమగుటకు పేళ్లు. నెరవు, నింపు అన పూర్ణించు పేర్లు. సంపతిల్లు అన సమృద్ధమగుట పేరు.

గీ. ఒదుగు బడియన పుంజినా నొదుగనంగ
పెంపనఁగ తోరహత్తన సొంపును పస
యనఁగ సంపనఁగ సమృద్ధమునకు పేళ్లు
ముగియు మూడనఁగ సమాప్తమునకు పేళ్లు. 70

ఒదుగుబడి, పుంజి, ఒదుగు పెంపు, తోరహత్తు, సొంపు పస సంపు అన సమృద్ధము పేళ్లు: ముగియు, మూఁడు అన సమాప్తము పేర్లు.

కం. అరుదెంచును విచ్చేయును
తరలును వేంచేయు పోవు తారుసరించుం
బరియును విజయముచేయును
ధరణీశ గచ్ఛాఖ్యలగును ధర్మచరిత్రా. 71

అరుదెంచు, విచ్చేయు తరలు, వేంచేయు, పోవు, తారు సరించు పరియు, విజయముచేయు అన గచ్ఛతికి పేర్లు.

గీ. అరుగుదెంచన విచ్చేయుననఁగ వచ్చు
నాఁగ విజయము సేయుననఁగ నగు నరు
దెంచనఁగను వేంచేయునాఁ జెనఁగునందు
నాగతమునకు పేళ్లొప్పె నంబుజాక్ష. 72

అరుగుదెంచు, విచ్చేయు, వచ్చు, విజయముచేయు అరుదెంచు వేంచేయు అన ఆగతము పేర్లు.

క. తిరుగు తలారించును క్ర
మ్మరుమళ్లును మడఁగు మగుడు మసలును మఱలుఁ
మరలునన వక్రించుట
కిరవయ్యెను తెలుఁగుబాస నిద్ధర శౌరీ 73

తిరుగు, తలారించు, క్రమ్మరు మళ్ళు మడఁగు, మగుడు, మసలు, మఱలు అన వక్రించుటకు పేర్లు.

గీ. తూఁకొనును చొచ్చుననఁగను తూఱునన ప్ర
వేశమునకౌ ప్రవేశించుపేళ్లు పొలయు
ననఁగ నొలయుననఁగ నాంధ్రమందు జెల్లె
తవనయున క్లప్తకాలమౌ భవతివినాశ. 74

తూఁకొను, చొచ్చు, తూఱు అన ప్రవేశమునకు పేర్లు పొలయు, ఒలయు అన పరివేశించు పేర్లు. తవన, అన క్లుప్తకాలము పేరు.

ఆ. వె. వెలలు బయలుపేలు వెడలుననఁగ నిర్గ
మించుపేరు మఱకటించు కెలుకు
ముఱుకటంబు త్రిప్పు మురియును నంకించన
జెల్లెను భ్రమరించు పేళ్లుశౌరి. 75

వెలలు బయలుతేలు, వెడలు అన నిర్గమించుపేర్లు మఱకటించు కెలుకు, ముఱుకటము, త్రిప్పు, మురియు, అంకించు అన భ్రమరించుపేర్లు.

గీ. పరగె తిరుగు వర్తిల్లన భ్రమముపేళ్లు
వేడెమనఁగ మండలగతిపేరు చిమ్మ

దిరుగుననఁగను గిరగిరదిరుగుననఁగ
నెగడె మండలగతి గమనించుపేళ్లు. 76

తిరుగు, వట్రిల్లు అన భ్రమముపేర్లు, పేడెము అన మండలగతిపేరు చిమ్మఁదిరుగు గిరగిరఁదిరుగు అన మండలగతిగమనించుపేరు

సీ. పరిఁగొనుమన గువ్వకరిఁగొనుమన గుండు
కొనుమన తిరుగన పెనకువయన
చుట్టువాఱనఁగను సుడిఁగొనుమనఁ గువ్వ
కోలోర్కనుమన క్రిచ్చుకొనుమనంగ
వ్రేడపెట్టనఁగను వేండించుమన గిఱి
కొనుమనగను పాదిఁగొనుమనంగ
గ్రుక్కనా పాలయునా సుడియునఁగ ప్రమ్మ
ననపెనఁగన క్రిచ్చుననఁగ బలయు
గీ. ననగ చుట్టుకొనన నాంధ్రమునను పేళ్ల
గాంచె మండలగత్యావరించుటకును
వలగొనును డాపరించన వెలసెపేళ్లు
ధర ప్రదక్షిణించుటకును కంధరశరీర. 77

పరిఁగొను, గువ్వకరిఁగొను, గుండుకొను, తిరుగు, పెనకువ, చుట్టువాఱు, సుడిఁగొను, గువ్వకోర్కలోర్కను క్రచ్చుకొను, వ్రేఁడీపెట్టు, వేడించు గిఱికొను పాదిఁగొను, గ్రుక్కు, పాలయు, సుడియు, ప్రమ్మ, పెనఁగు క్రచ్చు, బలయు, చుట్టుకొను అన మండలగత్యావరణముపేర్లు. వలఁగొనుఁ డాపరించు అన ప్రదక్షిణముపేర్లు.

సీసమాలిక. అంకిలి యక్కిలి యదవదయారివే
రము తికమక యుత్తలమును గలబ
యటిముటి లొగ్గిడి యార్వేరమును గొంద
లము కలఁత కలవరమును గొడవ
కలఁగుండు కలకువ కలపఁ బిండియు
గగ్గోలు గబ్బాటు కళవళంబు
కలఁక తుండుడుకును కలుచ చోపుడనంగ
క్షోభంబునకు పేర్లు; కొందలపడు
కొందలపాటును కొందలించును లొగ్గి
డిల్లు తెరలు దురపిల్లు తలరు
కలగుండుగును నింక కలఁగు కారాకూర
మును తెగచును పోటివోవు కలఁత
బడును తరివడును కలగంబారుననఁగ
క్షోభ వడుపేళ్ళుజెల్లెను; క్షోభపడిన
దానికాహ్వాయములు నొప్పె తటమట యవ
గ తలబీకన కాయనాఁగను మురారి. 78

గీ. పొరలు కూరట తొల్లును పొర్లు దొర్లు
ననఁగ లుంఠనసంజ్ఞయా నంకమనఁగ
బరగ నాక్షేపమున కాఖ్య పదరు ననఁగ
వెలసె ధరణినాక్షేపించుపేరు శౌరి. 79

అంకిలి, అక్కిలి, అదవద, ఆరివేరము, తికమక, ఉత్తలము, గలబ
అటిముటి, ప్రొగ్గిడి, ఆర్వేరము, కొందలము, కలఁత, కలవరము గొడవ

కలఁగుండు, కలకువ, కలపనఁబింది, గగ్గోలు గప్పాటు కళవళము కలఁక, తుందుడుకు కలుచ, చోపుదు అన క్షోభము పేర్లు.

కొందలపడు, కొందలపాటు, కొందలించు, లోగ్గిడిల్లు, తెరలు, దరపిల్లు, తలరు, కలగుండుగొను, కలఁగు కారాకూరము, తెగచు, పొతి వోవు, కలఁతఁబడు, తరివడు, కలగంబారు అన క్షోభపడు పేర్లు.

తటమట, తలబీకనకాయ అన క్షోపపడినదాని పేర్లు. పొరలు, కూరట, డొల్లు, పొర్లు, దొర్లు అన లుంఠనము పేర్లు అంకము అన అక్షేపము పేర్లు. పదరు అన అక్షేపించు పేరు.

గీ. చాచునన పచరించన చాపుననఁగ
నొగ్గుననఁగ ప్రసారాఖ్యలొప్పు నంకె
యనగ నంకీయయన వశమునకు పేర్లు
నంతకం బంతునాఁగనా నాతమునకు. 80

చాచు, పచరించు, చాపు, బగ్గు అన ప్రసారము పేర్లు అంకె అంకియ అన వశమునకు పేర్లు అంతకము, అంతు అన అసాంతము పేర్లు.

క. నడపన మనువన నడుపన
నడువడియన వెంటనాగ నడవడియన పో
కడయు మెలకువయు పోకయు
నడతయనంగా బ్రవర్తనము పేర్లు హరీ. 81

నడపు, మనువు, నడుపు, నడువడి, వెంట, నడవడి, పోకడ, మెల కువ, పోక, నడత అన ప్రవర్తనము పేర్లు

క. మెలఁగు పచరించుచును పరిఢ
విలు నుపచారించుపరిఢ వించును మను వ
ట్రిలు పరగు వఱలు ప్రబ్బును
మెలయుననఁ ప్రవర్తిలుటకు మేదినిపేర్లా. 82

మెలఁగు, పచరించు, పరిఢవిల్లు పచరించు, పరిఢవించు, మను, వట్రిలు, పరగు, వఱలు, ప్రబ్బు, మెలయు అన ప్రవర్తిల్లు పేర్లు,

గీ. ఊఁగులాడన నూఁగననూవన నసి
యాడుననగను తుంపెసలాడనంగ
నూఁకయనఁగ నూఁగాడన నొప్పుభువిని
పేళ్లు నాందోళనము నకు వేదవేద్య. 83

ఊఁగులాడు, ఊఁగు, ఊవు, అసియాడు, తుంపెసలాడు, ఊఁక, ఊఁగాడు అన ఆందోళనము పేర్లు.

క. గునిసాడన తుంపెసలా
డన పువ్వాటనఁగ గునిసి యాడనతూఁగా
డన కదలాడన నూఁగా
డననాందోళించుపేళ్ళు హాటక చేలా. 84

గునిసాడు, తుంపెసలాడు, పువ్వాటు, గునిసియాడు, తూఁగాడు, కదలాడు, ఊఁగాడు అన ఆందోళించు పేర్లు.

సీ. అసియాడు నటమట యాదలు నల్లలలాడు
నల్లాడు కదలిక యల్లలాడు

పల్లట యఱియాడు తల్లడం బదరును
బిత్తరం బులివును బెళకు బెడకు
మినుకు తుంపెసలును తొనకు తలఁకు గెంటు
కుదు లిసిరింతలు కదలు తమకు
చిందును నుక్కట చెదరు ననంగను
చలనంబునకు నభిఖ్యలు వహించె;
గీ. చెల్లచెదరన మిక్కిలి చెదరుననఁగ
నిత్యబహువచనంబున నెలవుకొనును
గ్రక్కసలనంగ నివిమూడు గలిగెనధిక
చలనమునకు నభిఖ్యలు సారసాక్షి. 85

అసియాడు, అటమట, అవలు, అల్లలలాడు, అల్లాడు, కదలిక, అల్లలాడు, పల్లటి, అఱియాడు, తల్లడము, అదరు, బిత్తరము, ఉలివు, బెళకు, బెడకు, మినుకు, తుంపెసలు, తొనకు తలఁకు, గెంటు, కుదులు, ఇసిరింతలు, కదలు, తమకు, చిందు, నుక్కట, చెదరు అన చలనము పేర్లు. చెల్లచెదరు, మిక్కిలి, చెదరు, ని బ। గ్రక్కసలు అన అధికచలనము పేర్లు.

సీ. కుదిలక యూటాడు కదలు తుప్పలుదూలు
తలఁకించు బెగ్గిలు తలఁకు తలరు
తూఁగు తుంపెసలాడు తుంపెసలు గిఱియు
లెమకించు గొంటించు తమకు తఱుచు
చంగలించును గొంటు జవ్వాడు తెమలును
కత్తరిలును గ్రాలు కసరు పదరు

చిట్టాడు నట్టాడు చిందిలు తోలకాడు
నడయాడు సురగును బెడఁకు వీఁగు
గీ. తొనఁకు వీఁగియాడు తోలఁకు సలించన
నగుచలించు పేళ్లు నవని; వెడఁగు
పాటనగ వెడగురుపాటనఁగా జడ
త్వంబునొందు పేళ్ళు వాసుదేవ. 86

కుదిలిక, ఊటాడు, కదలు, తుప్పలుదూలు, తలఁకించు, బెగ్గిలు, తలఁకు, తలరు, తూఁగు, తుంపెసలాడు' తుంపెసలు, గినియు, తమకించు గొంటించు, తమకు, తఱలు, చంగలించు, గెంటు, జవ్వాడు, తెమలు కత్తరిల్లు, క్రాలు, కసరు, పదరు, చిట్టాడు, నట్టాడు, చిందిలు, తోల కాడు, నడయాడు, సురగు, బెడఁకు, వీఁగు, తొనఁకు, వీఁగియాడు తొలఁకు, సలించు అన చలించు పేర్లు. వెడఁగుపాటు, వెడగురు పాటు అన జడత్వము పేర్లు.

సీ. కుదుకనగోలన గుబుసన కల్లనా
దటమట నాఁగను తటవటయన
బెల్లినా లయనాఁగఁ బెల్లింపనఁగ మోప
మానఁగి లూలామానమనఁగ జూటు
దసమన దబ్బఱయన జజారయనంగ
వెడ్డన కుదుపన వేడబమన
టాటోటనంగను తాటోటనంగను
డంబన జూటన తవళియనఁగ

టక్కు-న-గను జజ్జరయన తక్కిడియన
మొఱగనంగ తెక్కలియన మోసయనఁగ
వంచనాభిఖ్యలై భువివఱలె తెనుఁగు
బాసను భవాంబునిధితరి పాదయుగళ. 87

కడకనఁగోలు, గుబును, కల్ల, తటచుట, తటవట, బెల్లి, లయబెల్లింపు, మోసము, లాలామానము, జూటదనము, దబ్బఱ, జబార, వెడ్డు, కుదుపు, వేడబము, టాటోటు, తాటోటు, డంబు, జూటు, ఠవళి టక్కు, జజ్జర, తక్కిడి, మొఱఁగు, తెక్కలి, మోస అనగా వంచనపేళ్ళు.

సీ. ఉలయునా నురియునా నూటించనంగను
కన్నుమెఱంగన కను మొఱఁగన
పటమటించనఁగను తటమటించనఁగ క
న్నొత్తుఅగన కికురన మొఱఁగనంగ
కనుమూయుననఁగను కన్నుబ్రామనంగను
కిక్కురించనఁగను కిక్కురనఁగ
కికురువెట్టనఁగను గినుమాడుఁనన నలి
వాడన నగుసు జూటాడన కికు
గీ. రించనఁగ గినుమన కికురింతయనఁగ
కిక్కురింతయనంగను కికురుపడుచు
ననఁగ దాగురించనఁగ పేళ్లలరె తెనుఁగు
నఁదు వచించుటకు ముచికుందవరద. 88

ఉలయు, ఉరియు, ఊటించు, కన్నుమొఱఁగు, కనుమోఱఁగు, అట మటించు, తటమటించు, కన్నొత్తుఅఁగు, కికురు, మొఱఁగు, కనుమూయు, కను

బ్రాము, కిక్కుఱించు, కిక్కుఱు, కికురువెట్టు, గినుమాడు, ఉలివాడు, జూటాడు, కికురించు, గినుము, కికురింత, కిక్కుఱింత, కిసురుపడుచు, దాగురించు అనఁగా వంచించుటపేళ్ళు.

ఉ. ఆవడి రాయిడిన్ రహటు హావడిచీఁదఱయుం గడిందియున్
హావళి లూటియున్ సిలుగు నావలియుం బులుగాకువేఁకరం
బావళి క్రందు రట్టును గోహఱును రాటన భూతలంబునన్
పావననామసంచయ యుపద్రవ సంజ్ఞలకున్ దెఱంగునన్.

ఆవడి, రాయిడి, రహటు, హావడి, చీఁదఱ, కడిఁది, హావళి, లూటి, రూ| లూటీ, సిలుగు, ఆవలి, పులుఁగాకు, వేఁకరము, ఆవళి, క్రందు, రట్టు, గోహఱు, రాటు అనఁగా ఉపద్రవముపేళ్ళు.

గీ. ధరణి హోరామియన నుపద్రవము సేయు
పనికి పేరగు; కవబిడ్డలనఁగ కవల
నంగ నమడలునాఁగ జోడనఁగ యమము
బేళ్ళుజెల్లెను హతదైత్య వేదవేద్య. 90

హోరామి అన ఉపద్రవముసేయువనిపేరు. కవబిడ్డలు, కవలు, అమడలు జోడు అన యమముపేళ్ళు.

సీ. వమ్మన కుందేటికొమ్మన నిప్పచ్చ
రంబనంగను లేబరంబనంగ
చెన్నఁటియనఁగను చెనఁటియనంగను
తెక తేరయనఁగను తేరనాఁగ

బీఱన నీటన కాఱనఁగను విశా
యన విశయన రిత్త యనఁగ వయ్య
మనఁగ పచ్చనపాడనఁన వెడయన వాయ
మనఁగను దోయివి యనఁగ సున్న
గీ. యనఁగ పొరచియనఁగ శూన్యంబు పేళ్లు;
వెంబడిం చెద్దు నెయిదన విలసిలె నను
గామికాఖ్యలగుచు; పర్వు కవియు కలియ
జను పరుగు పరువన ప్రభావనముఁ బేళ్లు. 91

ఏన్మి, కుందేటికొమ్ము, నిప్పచ్చరము, లేబరము, చెన్నంటి, చెనఁటి, తెకతేర, తేర, బీఱు, ఈటు, కాఱు, విశా, విశ, రిత్త, వయ్యము, పచ్చనపాడు, వెడ, వాయము, దోయివి, సున్న అన శూన్యము పేళ్లు. వెంబడించు, ఎద్దు, ఎయిదు అన అనుగామి పేళ్లు. పర్వు, కవియు, కలియఁజను, పరుగు, పరువు అన ప్రభావనము పేళ్లు.

క. వనజాక్షా యెగుచన నెవు
చనఁగను చోపనఁగను తఱు మనఁగను కొప్ప
న్నను పాఱదోలనంగను
దనరె ప్రధావింపసేయు తనమాలభ్రవమునఁగా. 92

ఎగుచు, ఎవుచు, చోపు, తఱుము, కొప్పు, పాఱఁదోలు అన ప్రధావింపసేయుటకు పేళ్లు.

క. తనివన నాదటవోవన
తనివియు నాపోకయనఁగ తన్వియు నాపో

వన తఁపన తృప్తికి తను
పన తనునాఁ దృప్తిసేయు టౌను ముకుందా. 93

తనివు, అడటవోవు, తవివి, ఆపోక, తన్వి, ఆపోవు, తనుపు అనఁగా తృప్తికి పేళ్ళు. తనుపు, తను అన తృప్తిసేయుట పేళ్ళు.

క. తెనియునన తుప్పటిల్లన
తనివోవన తనిచనునన తన్వారునన౯
దనుపారన తనిసనునన
దనరెను తృప్తిపడుపేళ్లు తామరసాక్షా. 94

తనియు, తుప్పటిల్లు, తనివోవు, తనిచను, తన్వారు, తనుపారు, తనిసను అన తృప్తిపడు పేళ్ళు.

క. బరువడి పదఁపడి యింకను
మఱియు పదంపడియు వెండి మఱియనఁగా నై
బరగెను పునరభిధానము
లరె పగటన సొంపనంగ లావణ్యాఖ్యల్. 95

బరువడి, పదపడి, ఇంక, మఱియు, పదంపడి, వెండి, మఱి అన పునః పేళ్ళు. వగటు, సొంపు అన లావణ్యము పేళ్ళు.

క. చెలువం బంగము హౌసును
చెలువు మురుపు సిస్తు జాను సింగారము కో
మలికము చందము సొబఁగన
వెలసెను శృంగారమునకు పేళ్లు ముకుందా. 96

చెలువము, అంగము, హళాను, చెలువ్వు, మురువు, పిస్తు, జాను, సింగారము, కోమలికము, చందు, సొబఁగు అన శృంగారముపేళ్లు.

సీ. అవుసన నౌసన హళాసన నంగన
యమరికనాఁగ సోయగమనంగ
నైపన నొఱపన కోపన దుస్తన
గరగరికయనంగ కయిపునాఁగ
హావుసన నెఱియన సంగంబనంగ నొ
య్యారంబనఁగ బెడగారునఁగ
సొరన చెన్నునా సవురన సంచన
వింగడంబనఁగ నొప్పిదమనంగ
గీ. నయమనంగను సొగసన నయ్యనంగ
నందమన బెడఁగనఁగను సుందరంబు
దనరె హరువనఁగా చమత్కారమునకు
నామమగు మునిహృదయాభిరామనామ. 97

అవుసు, ఔను, హళాసు, అంగు, అమరిక, సోయగము, నైపు, ఒఱపు, కోపు, దుస్తు, గరగరిక, కయిపు, హావుసు, నెఱి, అంగము, ఒయారము, రూ॥ ఒయ్యారము, బెడగారు, సొరు, చెన్ను, సవురు, సంచు, వింగడము, ఒప్పిదము, నయము, సొగసు, నయ్యు, అందము, బెడఁగు అన సుందరముపేళ్లు. హరువు అన చమత్కారమునకుఁ బేరు.

సీ. అరజంబన కొమరన నొడికంబన
నింపునా నిమ్మన నించనఁగ

నరుఁగన కలికినా ననుపన చిన్నారి
పొన్నారియనఁగను పొన్నరియన
చిన్నినాఁ మానన చిన్నారియనఁగను
పొన్నారినాఁగను తిన్ననాఁగ
సజ్జకంబనఁగను సొరన నింబన
నెయ్యమి నాఁగను నెయ్యమనఁగ

గీ. గొనబునాఁగను హొంగన గోవయనఁగ
ప్రన్ననయనంగ చిన్నరి పొన్నరియన
చినియనఁగ నొప్పిదమన తీపనఁగ జెడఁగ
నఁగ మనోహరమునకౌను ఖగతురంగ. 98

ఆరజము, కొమరు, ఒడికము, ఇంపు, ఇమ్ము, ఇంచు, అనుగు, కలికి, అనిపు, చిన్నారిపొన్నారి, పొన్నరి, చిన్ని, మాను, చిన్నారి, పొన్నారి, తిన్న, సజ్జగము, సొరు, ఇంబు, నెయ్యమి, నెయ్యము, గొనబు, హొంగు, గోవ, ప్రన్నన, చిన్నరిపొన్నరి, చిని, ఒప్పిదము, తీపు, జెడఁగు అన మనోహరము పేళ్ళు.

క. భువిలోన శేవ రాణయు
రవణను పోఁడిమియు పోఁడి రమణయువలపుల్
హావణున విన్నాణమును న
లువునానగు నంచితాఖ్యలును మురశౌరీ. 99

శేవ, రాణ, రవణ, పోఁడిమి, పోఁడి, రమణ, వలను హావణ, విన్నాణము, నలువు అన అంచితమునకుఁ బేళ్ళు.

సీ. ఎనయు నందును కూడు నెయిదు దూఁకొనునగు
నడరు రక్కొను మూఁడు హత్తు నత్తు
నుడ్డా డెలయు చొప్ప డొలయు తొడరు తేరు
చెందొనరును కూరు నొందు నొదవు
తన్కు తనుకు పన్ను దనుకు మేకొను నూను
పాటించు తలకొను పడయు పొఱయు
పొరయు కుదురు కను బెరయు పొందును బెర
కొఱలు పైకొను నొట్టుదొఱయు పొనరు
గీ. ముడివడును మొలతెంచును మొనయుతొట్ట
గిల్లు పన్నుపడును నివ్వటిల్లు కలుఁగు
ననఁగ ప్రాపించుటకుపేళ్ళు తెనుఁగునందు
గలిగె కందాంగ భవభంగ ఖగతురంగ. 100

ఎనయు, అందు, కూడు, ఎయిదు, దూఁకొను, అగు, అడరు, రక్కొను, మూఁడు, అత్తు, హత్తు, ఉడ్డాడు, ఎలయు, చొప్పడు, ఒలయు, తొడరు, తేరు, చెందు, ఒనరు, కూరు, ఒందు, ఒదవు, తనుకు, తన్కు, పన్ను, దనుకు, మేకొను, ఊను, పాటించు, తలకొను, పడయు, పొఱయు, పొరయు, కుదురు, కను, బెరయు, పొందు, బెర, కొఱలు, పైకొను, ఒట్టు, దొఱయు, పొనరు, ముడివడు, మొలతెంచు, మొనయు, తొట్టగిల్లు, పన్నుపడు, నివ్వటిల్లు, కలుఁగు అన ప్రాపించుటకు పేళ్ళు.

గీ. ననుచునాఁగను తీపారుననఁగ సొగియు
ననఁగ హారువన నింపితమన నభీష్ట
మునకుపేళ్ళు వెల్లాటకమును వెలడియు
వెల్లడియన బ్రసిద్ధికిపేళ్ళు వెలసె. 101

ననుచు, తీపారు, సాగియు, హరువు, ఇంపితము అన అభీష్టమునకు పేళ్ళు. వెల్లాటకము, వెలడి, వెల్లడి అనఁగా ప్రసిద్ధికి పేళ్ళు.

పంచపాదిగీ. అమరు నలరారు నొప్పారు నలరు తలరు
పొసఁగు నెలరారు నిగుడును పోలు తనరు
పొలుపొనరు రవణిల్లొప్పు పొల్చును పొన
రారును రహించు రాణించు ననఁగ పూజ్య
మునకు పేళ్ళొప్పె మానిహృద్వనజభృంగ. 102

అమరు, అలరారు, ఒప్పారు, అలరు, తలరు, పొసఁగు, ఎలరారు నిగుడు, పోలు, తనరు, పొలుపు, ఒనరు, రవణిల్లు, ఒప్పు, పొల్చు, పొనరారు, రహించు, రాణించు అన పూజ్యమునకు పేళ్ళు.

సీ. ఈడేరుననఁగను మూఁడన నెక్కున
కొనసాగునన తలకూర్చుననఁగ
నెఱవేరుననఁగను నివ్వటిల్లనఁగఁ జే
కూఱుననంగ చేకుఱునన తల
కూడుననఁగ సమకూడుననఁగ సమ
కూరుననఁగ దొరకొనునన నొడ
గూడుననఁగ నొనగూడుననంగ ప్రా
బడుననంగను నెఱపడుననంగ

గీ. నలవడుననఁగ ననువుపడనఁగను సమ
కట్టనఁగ ముగియును కడముట్టునఁగ

నివ్వటిలునాఁగ భువిలోన నెగడె తెలుఁగు
నందు సిద్ధించుటకుపేళ్ళు కందమూర్తి. 103

ఈడేరు, మూఁడు, ఎక్కు, కొనసాగు, తలకూర్చు, నెఱవేఱు, నివ్వటిల్లు, చేకూఱు, చేకుఱు, తలకూడు, సమకూడు, సమకూరు, దొరకొను, ఒదగూడు, ఒనగూడు, ప్రాబడు' నెఱిపడు, అలవడు, అనువుపడు, సమకట్టు, ముగియు, కడముట్టు, నివ్వటిల్లు అనఁగా సిద్ధించుపేళ్ళు.

గీ. సజ్జకట్టును ముస్తీదు సజ్జ యాయి
తంబు నాయిత్తమనఁగ సిద్ధంబుపేళ్లు
పన్ను సమకట్టు నాయితపఱచు ననువు
పఱచు నలవమునన సిద్ధపఱచుపేళ్లు. 104

సజ్జకట్టు, ముస్తీదు, సజ్జ, ఆయితము, ఆయిత్తము అన సిద్ధముపేళ్ళు. పన్ను, సమకట్టు, అయితపరుచు, అనువుపరుచు అన సిద్ధపరుచుపేళ్ళు.

గీ. ఒప్పు చక్కబడును గిట్టు నురువడు పొసఁ
గైరకొను నెఱవేఱును తీరు నెఱయు
ననఁగ ననుకూలమగు నాహ్వాయములు సడ్డ
అక్క ఱపనితీఱమియు కార్యంబుపేళ్లు. 105

ఒప్పు, చక్కఁబడు, గిట్టు, ఉరువడు, పొసఁగు, అయిరకొను, నెరవేఱు, తీరు, నెఱయు అన కార్యానుకూల్యమగుటకుపేళ్ళు సడ్డ, అక్కర. పని, తీరమి అన కార్యముపేళ్ళు.

క. పుడమిని దృశ్యమగుట కగ
పడునన నగ్గపడు నగ్గ పాటనగను కో
ల్పడునన కోలుపడన కను
పడునన పేళ్లొప్పె ఘోర పాతకనాశా. 106

అగపడు, అగ్గపడు, అగ్గపాటు, కోల్పడు, కోలుపడు, కనుపడు: అన దృశ్యమగుటకు పేళ్ళు.

ఆ॥ వె॥ తారకాణయనఁగ తార్కాణయనఁగను
కరియనంగ తారకాణమనఁగ
నగ్గము సరిదాకుఁన గుఱియనఁగ దృ
ష్టాంతమునకు పేళ్లు నారసాక్షి. 107

తారకాణ, తార్కాణము, కరి, తారకాణము, అగ్గము, సరిదాకు- గుఱి అనఁగా దృష్టాంతము పేళ్ళు.

క. వనజాక్ష యుపాయము పే
ళ్ళైనరెనుపమవలను వజ్జ యొరపును కీల్ నె
ప్పును మేవడి తెరకువ యి
మ్మును మఱిదీమసము వైన మును వెరవనఁగన్. 108

ఉపమ, వలను, వజ్జ, ఒరపు, కీలు, నెప్పు, మేవడి, తెరకువ, ఇమ్ము దీమసము, వైనము, వెరవు అన ఉపాయము పేళ్ళు,

క. ధారుణి వయ్యాళియు నసి
వారును చరలాట మీరు వా ఱబిసీలున్

స్వ్యారి వయాళి మలయిక వ
చేరమన విహారమునకుఁ జెల్లె మురారీ. 109

వయ్యాళి, అసివారు, చాలాటము, ఈరువాలు, అబిసీలు, స్వ్యారి వయాళి, వలయిక. పచేరము అన విహారము పేళ్ళు.

సీ. క్రుమ్మరుననఁగను క్రుమ్మరిల్లనఁగను
కుమ్మరుననఁగను త్రిమ్మరనఁగ
పోలయుననంగను పాలసాడుననఁగను
మట్టాడుననఁగను మసలుననఁగ
మిట్టాడుననఁగను మిడుకుననంగను
చెరలాడుననఁగను తిరుగుననఁగ
నడయాడునన తారసంగను పరఁగన
మెలగుమెలంగన నలరెసంచ

గీ. రించుటకుఁజెల్లగును విహరించుటకును
దనరె యత్తాడు చెరలాడుననఁగ భువిని
మలయునన మెలఁకువయన పోలయికయన
నలరె సంచారమునకభిఖ్యలు మురారి 110

క్రుమ్మరు, కుర్మిమ్మరిల్లు, కుమ్మరు, త్రిమ్మరు, పోలయు, పాలసాడు, మట్టాడు, మసలు, మిట్టాడు, మిడుకు, చెరలాడు, తిరుగు, నడయాడు, తారు, పరఁగు, మెలగు, మెలంగు, అనఁగా సంచరించు పేళ్ళు. అత్తాడు, చెరలాడు అన విహరించు పేళ్ళు మలయు, మెలఁకువ, పోలయిక అనఁగా సంచారము పేళ్ళు.

గీ. అణఁకువయు కుఱుమట్టంబు నడఁకువయును
మండటము మేవడియు నతమందుపేళ్లు
బరగె తెక్కలిపాటు విపత్తుపేరు
నిచ్చలం బప్పసంబన నిత్యమునకు. 111

అణఁకువ, కుఱుమట్టము, అడఁకువ, మండతట్టు, మేవడి అన విన్నపము పేళ్ళు. తెక్కలిపాటు అన విపత్తుపేరు. నిచ్చలము, అప్పసము అన నిత్యము పేళ్ళు.

గీ. నేయమన చక్కటియనంగ నెఱియనంగ
న్యాయమున కాహ్వయము లవనాయమనఁగ
నన్నెమన నపపాడినా నమరెనాహ్వ
యంబు లన్యాయమునకు విహంగతురగ. 112

నేయము, చక్కటి, నెఱి అన న్యాయముపేళ్ళు అవనాయము, అన్నెము, అపపాడి అన అన్యాయముపేళ్ళు.

సీ. కసమసయనఁగను కసిమసియనఁగను
కళవళమనఁగను కపరమనఁగ
తడవాడుననఁగను తత్తఱమనఁగను
జూకించుననఁగను జూఁకయనఁగ
తొట్రుపాటనఁగను తొనఁకన తొట్రిన
బమ్మరపోకనా బమ్మెరయన
సంబరంబనఁగను సంబ్రమనంగను
మెలపన క్రేటన మేల్పనంగ

గీ. పదటమన చిడిముడినాఁగ పదటనంగ
తమకమన తికమకయన తత్తఱయన
తొడియనఁగ దిగ్గనయనంగ తొందరయన
సంభ్రమముపేళ్లుజెల్లెను సారసాక్షి. 113

కసమస, కసిమసి, కళవళ, కపరము, తడవాడు, తత్తఱము, జూకించు టాఁక, తొట్రుపాటు, తొనఁకు, తొట్రు. బమ్మెరపోక, బమ్మెర, సంబరము, సంబ్రమము, మెలపు, క్రేఁటు మెల్పు, పదటము, చిడిముడి, పదటు. తమకము, తికమక, తత్తఱ, తొడి, దిగ్గన, తొందర అన సంభ్రమము పేళ్లు.

క. తడఁబడు దిమ్మయు దిమ్మను
తడఁబాటును వీడువడును తట్బాడును వీ
ద్వడు నివ్వెఱ నివ్వెఱఁగు వె
గడు తబ్బిబు నివ్వెరయన గను భ్రాంతికిన్. 114

తడఁబడు, దిమ్మ, దిమ్ము, తడఁబాటు, వీడువడు, తట్బాడు, వీద్వడు నివ్వెఱ, నివ్వెఱఁగు, వెగడు, తబ్బిబు, నివ్వెర అన భ్రాంతికి పేళ్లు.

సీ. బాతళించనఁగ నబ్బాలాడుసనఁగను
తడబడుననఁగను తొడరుననఁగ
బొమ్మరవోవన బొమ్మరిల్లన బుడి
వడుచన చిట్టలు వొడచుననఁగ
తత్తఱపడునన తేఱలన తలరన
క్రాలనకెరలన బ్రమయుననఁగ

తొట్రుల్లునఁగను తొడివడునఁగను
సంభ్రమించుటపేళ్లు జగతినొప్పె

గీ. యలపడఁ నలవాటన నబ్బెసమన
నామకంబులభ్యాసంబునకును పొన్న
యనఁగ పొవయన దృగ్గోచరాఖ్యలాంధ్ర
మం దసడ్డ యశ్రద్ధాఖ్య కందదేహ. 115

బాతలించు, అబ్బాలాడు, తలఁబడు, తొడరు, బొమ్మరవోవు, బమ్మరిల్లు, బుడివడు, చిబ్బిలువడచు, తత్తఱపడు, తఱలు, క్రాలు, కెరలు, బ్రమయు, తొట్రిల్లు, తొడివడు అన సంభ్రమించు పేళ్ళు అలపడు, అలవాటు అబ్బెసము అన అభ్యాసము పేళ్ళు పొన్న పొన అన దృగ్గోచరము పేళ్ళు అసడ్డ అన అశ్రద్ధ పేరు.

ఉ. తునియయనంగ బిల్లయన తుండన వ్రక్కయనంగముక్కయ
న్నను మఱితూటనా మురియనాఁగనుతుండెమనంగతుండనా
దునుకయనంగ వ్రయ్యయన త్రుంపుడనంగనుతుండమన్న త్రుం
పనఁగనుపేళ్లు ఖండమునకయ్యె భవాంబ్ధితరీపదంబుజా.116

తునియ, బిల్ల, తుండు, వ్రక్క, ముక్క, తూఁట, మురియ, తుండెము, తుండ, తునుక, వ్రియ్య, త్రుంపుడు, తుండము, త్రుంపు, అనఁగా ఖండము పేళ్ళు.

క. పలుకులు తుందునుకలు చిదురు
పలు తుత్తునియలును చిదురుపలు మఱి తుందు

న్కలు నఱవఱలు చిదురలన
నలరె సుసూక్ష్మశకలముల కాఖ్యలు శౌరీ. 117

పలుకులు, తుందునుకలు, చిద్రుపలు, తుస్తురియలు, చిదురుపలు, తుందునకలు, అఱవలు, చిదుకలు అన సుసూక్ష్మశకలము పేళ్ళు.

గీ. చిదుకుపయనంగ రవనాఁగ చిదురనాఁగ
నణువుపేళ్లు; పొడియు నురుమనఁగ నుఱుము
నాఁ దుమురన చూర్ణంబు; చూర్ణంబు సేయు
పేళ్లు నుఱుమాడు నుఱుమన వెలసె శౌరి. 118

చిదురుప, రవ, చిదుర అన అణువు పేళ్ళు. పొడి, నురుము, నుఱుము, దుమురు అన చూర్ణము పేళ్ళు. నుఱుమాడు, నురుము అన చూర్ణము సేయు పేళ్ళు.

గీ. ఇండె చీలిక చీఱిక యిడుపు పాయ
పరియ వ్రప్పును బ్రద్దయు పఱియ యనఁగ
దనరె నాస్ఫోటనముపేళ్లు; తునుకలగును
త్రుంగునన ఖండములగుటతోఁచె పేళ్లు 119

ఇండె, చీలిక, చీఱిక, ఇడుపు, పాయ, పరియ, వ్రప్పు, బ్రద్ద, పఱియ అన ఆస్ఫోటనము పేళ్ళు. తునుకలగు, త్రుంగు అన ఖండములగు పేళ్ళు.

గీ. తెగును మురియును ఖండితమగుటకొప్పె
వెదకు తడవుడు నెమకును వెతకు వెనకు

సరయుననఁగ నన్వేషించుబరగె; నెందు
ననఁగ శుష్కించుటకుపేరు దనుజవైరి. 120

తెగు, మఱియు అన ఖండితమగుపేళ్ళు. వెదకు, తడవుడు, సెమకు, వెతకు, వెసకు, అరయు అన అన్వేషించుటకుఁ పేళ్ళు ఎండు అన శుష్కించుటకుపేరు,

గీ. కలిగెబహువచనమున శుష్కంబుపేరు
నరవరలనంగజెల్లె నౌ; నలదు కలుకు
మేఁగు పూయును మ్రేఁగును మ్రేవనంగ
నలరె లేపనమునకాఖ్య లంబుజాక్ష. 121

అరవరలు అన బహువచనమున శుష్కంబుపేరు. అలదు, కలుకు, మేఁగు,పూయు, మ్రేఁగు, మ్రేవు అన లేపనముపేళ్ళు.

గీ. అలముకొను క్రమ్ము పురి యఱు మలయు లాచు
కలయు పురికొను పైకొను కవియు తఱుము
కమియు డీకొను నిగు డఱుక్రిమ్మనంగ
నాక్రమణమునకాఖ్యలౌ నంబుజాక్ష. 122

అలముకొను, క్రిమ్ము, పురి, అఱుము, అలయు, లాచు, కలయు, పురికొను, పైకొను, కవియు, తఱుము, కమియు, డీకొను, నిగుడు, అఱు, క్రమ్ము, అన ఆక్రమణముపేళ్ళు.

క. అలమనఁగ కమియుననగా
నలముకొనన కవియుననఁగ నఱుక్రమ్మనఁగం

గలయునన సక్తసుగుపే
ళ్లలరె; యసము చనువనంగ ననురాగంబౌ. 123

అలము, కమియు, అలముకొను, కవియు, అరుక్రమ్ము, కలయు అన సక్తమగుపేళ్ళు. అసము, చనువు అన అనురాగముపేళ్ళు.

గీ. అలవి తరము వసము తలమనఁగ శక్య
మునకభిఖ్యలు; పసపోవునన వసపడు
ననఁగ శక్యమగుటసంజ్ఞ; యరిది డెప్ప
రంబు తలముదప్పన నశక్యంబుపేళ్లు. 124

అలవి, తరము, వసము, తలము అన శక్యమునకుపేళ్ళు. పసవోవు వసపడు అన శక్యమగుటపేళ్ళు.అరిది, డెప్పరము, తలముదప్పు అన అశక్యముపేళ్ళు.

క. వనరుహాలోచన! యవఘుళ
మన పొలపంబన పిసాళి యన పంచారం
బన కారాటయనఁగ పస
రన నెరపన వ్యాపనమున కాఖ్యలు శౌరీ. 125

అవఘుళము, పొలపము, పిసాళి, పంచారము, కారాట, పసరు, నెరపు అన వ్యాపనముపేళ్ళు.

సీ. ఒలయును కడలొత్తు కలఁగొను చెరలాడు
చిందును పసరించు జీరువారు

నిగిడారు సోమించు నిగుడు వ్రొంపిరివోవు
వెదజల్లు మట్టాడు వెల్లివిరియు
తీఁగెలువాఱుచు తివురుకట్టును విజ్జ
తొట్టను నివ్వటిల్ తొట్టుకొనును
పరఁగు ఱంపిలు పర్వ్వ పఱఁగు పరవు తార
సిల్లు పొలయు పిక్కటిల్లు ప్రబ్బు

గీ, బలకరించు కడలుకొను మలయు పెలయు
బెరయు సందుకొనును వెలవిరియు నెరయు
విరియబాఱుననంగను వెలసియొప్పె
నాంధ్రమున ప్రసరించుట కాఖ్యలగుచు. 126

ఒలయు, కడలొత్తు, కలఁగొను, చెరలాడు, చిందు, పసరించు, జీరువారు, నిగిడారు, సోమించు, నిగుడు, వ్రొంపిరివోవు, వెదజల్లు, మట్టాడు వెల్లివిరియు, తీగెలువారు, తివురుకట్టు, విజ్జు, తొట్టుఁ నివ్వటిలు, తొట్టుకొను, పరఁగు, ఱంపిలు, పర్వు, పఱఁగు, పరవు, తారసిల్లు, పొలయు పిక్కటిల్లు, ప్రబ్బు, బలకరించు, కడలుకొను, మలయు, బెలయు, బెరయు, సందుకొను, వెలివిరియు, నెరయు, విరియఁబారు అన ప్రసరించుటకు పేళ్ళు.

గీ. క్షితిని నెరపన వ్యాపింపసేయుటౌను;
కంచుమించనఁగా పటాపంచమనఁగ
నౌ పటాపంచయనన భిఖ్యలు నగోచ
రంబునకుఁజెల్లె మునిపక్ష యంబుజాక్ష. 127

నెఱపు అన వ్యాపింపజేయుటకు పేర్లు కంచుమించు, పటాపంచలు, పటాపంచ అన అగోచరము పేళ్ళు.

క. ఆరతియనఁగా మంగళ
హారతియు నివాళి మంగళారతియనఁగన్
హారతియు నివాళికయన
నీరాజనమునకుఁ బేర్లు నెగడె ముకుందా. 128

ఆరతి, మంగళహారతి, నివాళి, మంగళారతి, హారతి, నివాళిక అన నీరాజనము పేళ్ళు.

క. ఉవెత్తుఁడయు నుదియు కడఁకయు
కదలికయును తొడరు కణఁత గమకమనంగన్
కదలును నెత్తికోలన పొదలెను
యత్నంబు పేళ్లు భుజగశయానా. 129

ఉదియ, ఉద్దె, కడక, కదలిక, తొడరు, కణఁత, గమకము, కదలు ఎత్తికోలు అన యత్నము పేళ్ళు.

పంచపది॥ కొనకొనును దొరకొను తలకొనును తివురు
గొనకొనను పయికొను గుఱికొను గొదకొను
తఱిఁగొనును కడఁగు గుంకించు పెఱుఁగు పెటనఁ
బెట్టు తొడరెత్తికొను నొడికట్టును గమ
కించు ననఁ బేర్లెల్ల యత్నించుటకును. 130

కొనకొను, దొరకొను, తలకొను, తివురు, గొనకొను, పైకొను, గుఱికొను, గొదకొను. తఱిఁగొను, కడఁగు, గుంకించు, పెఱుఁగు, పెటనబెట్టు తొడరు, ఎత్తికొను, ఒడికట్టు, గమకించు అన యత్నించుటకు పేళ్ళు.

గీ. వసుధ నవచాట మేమరుపాటు నదిరి
పా టదురుగడ యద్దిరిపాటనంగ
నగు నకస్మాత్తునకు బేళ్లు. నపరిమితము
నకు నవారి యవ్వారియనంగ శౌరి. 131

అవచాటము, ఏమరుపాటు, అదిరిపాటు, అదురుగడ, అద్దిరపాటు అ॰ ఆకస్మికము పేళ్ళు. అవారి, అవ్వారి అన అపరిమితము పేళ్ళు.

గీ. ఆదుకొనునన పాటించుననఁగ నాల
కించు నాలించునన నాదరించుపేళ్లు
గరగరని గరగరకయు గరగరయును
వెలఁదియన నిర్మలముపేళ్లు వేదవేద్య. 132

ఆదుకొను, పాటించు, ఆలకించు, ఆలించు అన ఆదరించు పేళ్ళు గరగరని గరగరక, గరగర, వెలది అనఁగ నిర్మలము పేళ్ళు.

సీ. గారాబమనఁగను గఱుపమనఁగ గొప్ప
తనమనఁగను దొడ్డతనమనంగ
గారవంబనఁగను గారామనఁగ నుబ్బ
కంబన వాసినా గారమనఁగ
పెరిమెయనంగను పెంపన పెమ్మినా
మలపనంగను మించుదలయనంగ
మించుననంగను మిండఁడనఁగ బటా
బూరమనంగను గారబమన

గీ. మేలిమియనంగ లావన మెండనంగ
దళమనంగను దొడ్డనా దళసరియన
పంతనంగను లంబనఁ బరగెపేళ్లు
గౌరవమునకు తెనుఁగున కమలనాభ. 133

గాఢాబము, గలుపము, గొప్పతనము, దొడ్డతనము, గారవము
గారాము, ఉబ్బకము, వాసి, గారము, పెరిమె, పెంపు, పెమ్మె, మలపు'
మించుదల, మించు, మిండఁడు, బిగాబూరము, గాఢబము, మేలిమి, లావు,
మెండు, దళము, దొడ్డ, దళసరి, పంతు లంబు అనఁగా గౌరవము పేళ్ళు

క. గనుపయన గలువయన పఱి
యన మలచమనంగ గొప్పయన పెడయన దొ
డ్డన దొడ్డనాఁగ దరపణం
బన దండియనంగ నాఖ్య లగు ఘనమునకున్. 134

గనుప, గలువ, పఱి, మలచము, గొప్ప, పెడ, దొడ్డు, దొడ్డరపణము
దండి అన ఘనమునకు పేళ్లు

గీ. ఆలమును కన్నడయు మందమేలమనఁగ
క్రేణిసేయును క్రేడించు కేరడమన
కన్నకవు తెగడన నుపేక్షకునభిఖ్య
లగు; సరకు సడ్డయనఁగ లక్ష్యమునకౌను. 135

ఆలము, కన్నడ, మందమేలము. క్రేణిసేయు, క్రేడించు, కేరడము.
కకన్నవు, తెగడు అన ఉపేక్షకు పేళ్ళు. సరకు, సడ్డ అన లక్ష్యము పేళ్ళు

గీ. ఉరవనంగ నుఱవునాఁగ నుచితములరె
నిలువడియు మంచినడతయు నిల్వడియన
సచ్చరితములయ్యె; నిడుగడ నుచ్చరింప
తెలుఁగున ననూయపేరగు జలజనాభ. 136

ఉరవు, ఉఱవు అన ఉచితమునకు పేళ్ళు. ఇలువడి, మంచినడత, ఇల్వడి అన సచ్చరిత్రకు పేళ్ళు. ఇడుగడ అన అనూయ పేళ్ళు.

గీ. తలఁపనంగను జ్ఞప్తికిదనరె నావ
పాటనఁగను జ్ఞప్తికివచ్చుపేరు
నుక్కు యుబ్బయు వావిరి యుమ్మయనఁగ
నూష్మమునకు నభిఖ్యలౌ నురగశయన 137

తలపు అన జ్ఞప్తికి పేరు. ఆవపాటు అన జ్ఞప్తికివచ్చు పేరు. ఉక్కు, ఉబ్బ, వావిరి, ఉమ్మ అనఁగా ఊష్మమునకు పేళ్ళు

క. ఇమిడికయును కుదిరిక నే
డము పొందిక యొనరు సంగడం బొమ్మిక పొం
కము చేరిక యావటమునఁ
గ్రమమున ననుగుణము పేళ్లు కర్బురచేలా. 138

ఇమిడిక, కుదిరిక, నేడము, పొందిక, ఒనరు, సంగడము, ఒమ్మిక, పొంకము, చేరిక, ఆవటము అన అనుగుణము పేళ్ళు.

గీ. ఇదిగో తీసికొనన నింకయిందమనఁగ
నగు నిదంగ్రాహ్యమునకాఖ్యలయ్యె సీఁత

యీనుఁటయు నీనికయునంగ నిలపశుప్ర
సూతిపేళ్లగు మునిపాల నుగుణశీల 139

ఇదుగోతీసుకో, ఇందము అన ఇదంగ్రాహ్యమునకు పేళ్ళు ఈఁత, ఈనుట, ఈనిక అన పశుప్రసూతికి పేళ్ళు,

క. ఇసడిల్లు కళాసించుచు
విసుగను వేసారు డయ్యు వేసరు డయ్యున్
విసుమాలన భవహతసా
హన నిర్వేదించుపేళ్లు నలరె తెనుఁగునన్ 140

ఇసడిలు, కళాసించు, విసుగు, వేసారు, వేసగు, డయ్యు, దయ్యు విసుమాలు అన నిర్వేదించుటకు పేళ్ళు.

సీ. ఈడేఱు నెచ్చిరి లెచ్చిర్లు కొనలిడు
రెక్కలను కొనలొత్తు నిక్క నిట్ట
రేదును తలమెత్తు నెచ్చిఱు నొదలును
కోల్లలను కొనసాగు కోలుకొనును
రక్కలను పురడించు పిక్కటిల్లు రహించు
పొంపిరివోవును పొటకరించు
పొదలు పురాయించు పొదలాడు పెంపగు
ప్రదలు మూరింబోవు ప్రబ్బునెగడు

గీ. హెచ్చినలు అంపిలును పెరు గెదగు తీఁగ
సాగు రెక్కలు రేకెత్తు సరగు లొంగ

లించు రూపగు మఱియు రాణించుననఁగ
వెలసె వర్ధిల్లుటకు పేళ్లు వేదవేద్య. 141

ఈడేఱు, ఎచ్చరిల్లు, ఎచ్చర్లు, కొనలిడు, కళుకొను, కొనలొత్తు-
పోకుకొను, నిట్టవీడు, తలయెత్తు, ఎక్కలు, ఒదలు, కోల్కొను, కొనసాగు,
నిలుకొను, రక్కొను ప్రురడించు, పిక్కటిల్లు, రహించు, వాఁచిరివోవు
పోటకరించు, పొదలు, ప్రురాయించు, పొదలాడు, పెరపగు ప్రవలు మూరి,
పోవు, ప్రబ్బు, నెగడు, హెచ్చిలు, అంపిలు, పెరుగు, ఎదుగు, తీఁగసాగు
కళుకులు, రేకెత్తు, పరగు, తొంఁగలించు, రూపగు ఉరాణించు రూ॥ ఉర
ణించు అన వర్ధిల్లుపేళ్ళు

గీ. హెచ్చనఁగ పొడలికయన నెచ్చనఁగ
వర్ధనము పేళ్లు; చేగ చేవయన సార
మౌను; బెండన నిస్సారమౌను మఱియు;
మైవడియు నియ్యకోలు సమ్మతికి పేళ్లు 142

హెచ్చు, పొదలిక, ఎచ్చు అన వర్ధనము పేళ్ళు. చేగ, చేవ అన సార
మునకు పేళ్ళు. బెండు అన నిస్సారముపేరు. మైవడి, ఇయ్యకోలు అన
సమ్మతికి పేళ్ళు.

గీ ఇచ్చగించన క్రోలన నియ్యఁగొనన
నియ్యకోలన మేకొను నిచ్చఁగొనున
నంగ మెయికొను నొడఁబడునాఁగ సమ్మ
తించుటకు పేళ్లు దనరెను దీనపాల 143

ఇచ్చగించు, కోరిలు, ఇయ్యఁగొను, ఇయ్యకోలు, మేకొను, ఇచ్చఁ
గొను, మెయికొను, బడఁబడు అన సమ్మతించు పేళ్ళు.

గీ. ఇలను సందుకొను పరిగ్రహించుటలరె;
నీఱతాఱులు మొఱకొను కాఱు చిడిపి
పరుసమును బెట్టిదము గొడ్డ పలుసమనఁగ
పరుషమునకుఁ నభిఖ్యలు పరమపురుష. 144

సందుకొను అన పరిగ్రహించుపేరు. ఖ॥ ఈఱతాఱలు, మొఱకు కాఱు, చిడిపి, పరుసము, బెట్టిదము, గొడ్డ, పలుసము అన పరుషమునకు పేళ్ళు

చ. కడిఁదియనంగ మొప్పియయు కర్కశయు౯ గఱకన్న మొప్పెనాఁ
జడమన బిర్సనం గరకసా బిరును౯ దురుసన్న పెల్చని
గ్గడి గడుసన్న బెట్టిదము కర్కరము౯ బిఱుసన్న గట్టినాఁ
జెడిదము గర్కసంబనఁగ పేళ్లిలలో కఠినంబున౯ హరీ. 145

కడిది, మొప్పియ, కర్కశ, కసు, మొప్పె, జడము, బిర్సు, కరకసా, బిరుసు, దురుసు, పెల్చ, నిగ్గడి, గడుసు, బెట్టిదము, కర్కరము, బిఱుసు, గట్టి, జెడిదము, గర్కసము అనఁగా కఠినమునకు పేళ్ళు.

క. జవరన నయగారంబును
నవకంబును మెత్తపాటు నొరును మెదువు౯
మవము మవ్వము మెత్తన
నవురనియనఁగా మృదుత్వనామములు హరీ. 146

జవరన, నయగారము, నవకము, మెత్తపాటు, నొరు, మెదువు, మవము, మవ్వము, మెత్తన, నవురు అన మృదుత్వము పేళ్ళు.

క. చెమ్మయు తడి పంకెనయున
తెమ్మయు నీమిరియు చొదుకు తేమయనంగం
నెమ్మన పదనన నార్ద్ర
త్వమ్మునకు నభిఖ్యలగును దనుసుతవైరీ. 147

చెమ్మ, తడి పంకెన తెమ్మ ఈమురి, చొదుక, తేమ, నెమ్మ పదను అనఁగా ఆర్ద్రత్వమునకుఁ బేళ్ళు

గీ. వాఁక నెరి యీఁటఱాలు వక్కరంబు
వంకరయు నెఱి మలకనా వక్రమునకు
దనరె; నున్నన నునుపు నిద్దంబు నున్ను
మఱియు నిద్దాయనంగను మసృణమగును. 148

వాఁక నెరి, ఱ ఈటతాఱలు, వక్కరము వంకర, నెఱి, మలక అన వక్రమునకు బేళ్ళు. నున్నన, నునుపు, నిద్దము నున్ను నిద్దా అన మసృణముపేళ్ళు. మసృణము

క. వరగిరిధర యీఁటంబు గు
మురు దప్పము దళము దడము మొల్లమియును పొం
పిరియును కద్దుము కాఱు గు
బురు దట్టంబనఁగ సాంద్రమునకు నభిఖ్యల్. 149

ఈటము, గమురు, దప్పము, దళము, దడము, మొల్లమి పొంపిరి, కద్దము, కాఱు, గుబురు దట్టము అన సాంద్రమునకు బేళ్ళు

గీ. ఎత్తరవు తనరువు కొవు రెత్తరంబు
వీక యెగుడు పొడుగు నిక్క వీకు క్రెళ్లు
మిట్ట మిడియు ను రాణియు మిఱ్ఱు నిక్క
డనఁగ నున్నతమున కాఖ్యలౌను శౌరి. 150

ఎత్తరవు తనరవు కొవుసు, ఎత్తరసు, వీఁక, ఎగుడు, పొడుగు-నిక్కు, వీకు, క్రెళ్ళు మిట్ట మిడి, ఉరాణి, మిఱ్ఱు నిక్కుడు అని ఉన్నతమునకు పేళ్ళు

క గుండ్రనయన బటువనఁగా
గుండ్రంబన వట్రయనఁగ గుడుసును వట్రం
బుఁ ద్రంబన వట్రువయన
గుండ్రయనఁ వర్తులంబు కుంజరవరదా. 151

గుండ్రన బటువు, గుండ్రము, వట్ర, గడుసు, వట్రము, ఉండ్రము వట్రువ గుండ్ర అన వర్తులము పేళ్ళు.

గీ కాపుగడ యుక్కణము కుయ్యి కావలియును
మనుపు బలకరమును కుయి తోనయనంగ
పొసఁగె రక్షణమునకును; ప్రోచు ప్రోది
ప్రోవనఁగ పోషణముపేళ్లు పుణ్యచరిత. 152

కావగడ ఉక్కణము, కుయ్యి కావలి మనుపు బలకరము, కుయి తోన అన రక్షణపేళ్ళు ప్రోచు ప్రోది, ప్రోవు అన పోషణము పేళ్ళు

గీ. సామజావన యోమన సాఁకుననఁగ
ప్రోదిగొనునన కాచునాఁ బ్రోదిసేయు
ననఁగ రక్షించుపేళ్లొప్పె నాంధ్రభాష;
నుల్లటంబనఁగ సహింపనొల్లనిదియు. 153

ఓము, సాఁకు, ప్రోదిఁగొను, కాచు, ప్రోదిసేయు అన రక్షించుపేళ్ళు ఉల్లటము అన సహింపరానిదానిపేరు

క. జడనిధి శయనా దొరలును
కెడయికయును దుల్లు త్రెళ్ళు కెడవును దులుచుం
గెడయును చిందును డొల్లును
పడు రాలును తొరఁగుననఁగ పతనముపేళ్లౌ. 154

దొరలు, కెడయిక, దుల్లు, త్రెళ్ళు, కెడవు, దులుచు, కెడయు, చిందు, డొల్లు, రాలు, తొరఁగు అన పతనముపేళ్ళు.

క. విడివోవనఁగా యూడన
సడలన నూడన ప్రిదులన జాఱుననంగా
విడివడుననంగ నగులనఁ
దొడరెఁ గళదభిఖ్యలవని తోయజనాభా. 155

విడివోవు, ఈడు, సడలు, ఊడు, ప్రిదులు, జాఱు, విడివడు, అగులు అన జాఱిపడుటకుపేరు

గీ. ఉట్టనఁగ తొంగళించన నురలన తొరఁ
గనఁగ గీలన తొట్టన చినుకన దిగు
వాఱనంగ జల్లించన కాఱనంగ
జొబ్బిలనఁగ స్రవించుటౌ సుందరాంగ. 156

ఉట్టు తొంగళించు, ఉరలు, తొరఁగు, గీలు, తొట్టు చినుకు దిగువాఱు, జల్లించు. కాఱు, జొబ్బిలు అన స్రవించు పేళ్ళు

గీ విరియఁబాఱును విడు వీడు విరియు వదలి
పడుననఁగ పేళ్లును ముక్తపాతమునకు;
నుజ్జనంబన తఱలన నులుచు విడుపు
నా నురువు నులుపన మోచనంబు శౌరి. 157

విరియఁబాఱు, విడు వీడు, విరియు, వదలిపడు అన ముక్తపాతము పేళ్ళు ఉజ్జనము, తఱలు, ఉలుచు విడుపు ఉరువు, ఉలుపు అన మోచనము పేళ్ళు

క. వనధిశయన వదలన వ
ద్దన మానన విడువన వదులన మామాయ
న్నను మానుమానసంగను
తెనుఁగున త్యజియించుపేళ్లు తెల్లమియయ్యెన్. 158

వదలు, వద్దు, మాను, విడువు, వదులు, మామా మానుమాను అన వర్జించు పేళ్ళు

గీ. ఇలను జీరాడు తారాడు నీదులాడు
జీరులాడు వ్రేలాడన చెలఁగె లంబి
తమునకాఖ్యలగుచు; హస్తతాడనమున
కలరె చప్పట్లు కేకిసలనఁగ శౌరి. 159

జీరాడు, తారాడు, ఈదులాడు జీరులాడు వ్రేలాడు అన లంబితమునకు పేళ్ళు చప్పట్లు కేకిసలు అన హస్తతాడనము పేళ్ళు

క. ఉలకనయన చులకనయన
నెలిదము నేలిదము నులక యొల్లిదమనఁగన్
సుళువన సన్ననయనఁగ
సులభమునకభిఖ్యలయ్యె సూర్యావనపదా. 160

ఉలకన చులకన, ఎలిదము, ఏలిదము ఉలక ఎల్లిదము సుళువు సన్నసన అన సులభము పేళ్ళు

గీ. అగవనఁగ కొఱయనఁ బెరుకనఁగ వెంట
యనఁగ చక్కటునాఁ బ్రయోజనము పేళ్లు;
నాగడంబన తీఁపురమన నవగడ
మనఁగ నప్రయోజనమున కాఖ్యలలరె. 161

అగవు కొఱ, బెరుకు, వెంట చక్కటి అన ప్రయోజనము పేళ్ళు ఆగడము, తీఁపురము అవగడము అన అప్రయోజనము పేళ్ళు

క. ఊటుసిలుటయనఁగా మఱి
యూఱటయన నుపశమనకు నొప్పును పేర్లై;
యూఱడిలన నూరార్చన
నూఱడు నూరాఱుచనఁగ నుపశమిలుటకా. 162

ఊఱడిలు, ఊఱట అన ఉపశమనపేళ్ళు ఊఱడిలు, ఊరార్చు ఊఱడు, ఊరాఱుచు అన ఉపశమిల్లుటపేళ్ళు

గీ. అంచియయు నంచెయన ఘట్టమౌను క్రుంకు
నాఁగ తొప్పదోఁగన దోఁగునాఁగ క్రేలు
ననఁగ స్రుక్కన క్రుంగన మునుకనంగ
మునుగనంగను మగ్నత్వమునకు పేళ్లు. 163

అంచియ అంచె అన ఘట్టముపేళ్ళు క్రుంకు, తొప్పదోఁగు దోఁగు క్రేలు స్రుక్కు, క్రుంగు, మునుకు మునుఁగు అన మగ్నత్వముపేళ్ళు

గీ. తేలుననఁగ ప్లవంతియౌ; తికమకలగు
ననఁగ నగుతొట్రుపాటన నలరెనుద్వే
గుదుపనఁగ బహువచనంబుగూడి సరిప
మగిసలన బంధితశ్వాసమగ్నమగును. 164

తేలు అన ప్లవంతికిపేరు. తికమకలగు, తొట్రుపాటు ఉద్వేగదుపు బగి సరిసమగిసలు అన బంధితశ్వాసమగ్నముపేళ్ళు

సీ. ఊపరిల్లుననంగ నూచబోనసంగ
నొగుడు కఱచునన నూఁచపడన

ఎక్కసమనఁగ పీకెబాఱు ననంగను
క్రియ్యనవంగను క్రుయ్యనవఁగ
బక్కటిల్లన త్రాడుపడుననంగను వగ్గు
ననఁగను సన్నగిల్లనఁగ డయ్యు
నంగను వట్టన నకనకల్బడునన
నలరె కృశించుట కాఖ్యలవని;

గీ బడుగుబడున న సారవునాఁ బడువుననఁగ
బడుగనన కృశత్వంబున కాఖ్యలడరె; బొక్క
ణంబనఁగ బొంకడంబన నంబుజాక్ష
వెలసెను విభూతిసంచికాఖ్యలు తెలుఁగున. 165

ఊపరిల్లు, ఊఁచఁబోవు, ఒడుగు, కఱచు, ఊఁచబడు, ఎక్కు, పీకెబాఱు, క్రియ్య క్రుయ్య బక్కటిల్లు, త్రాడుపడు, వగ్గు, సన్నగిల్లు, డయ్యు, వట్టు, నకనకల్పడు అను కృశించుటకు పేళ్ళు. బడుగుబడు సారపు బడుపు, బడుగు అను కృశము పేళ్ళు బొక్కణము బొంకణము అను విభూతిసంచి పేళ్ళు.

క. అనుగల మొద్దిక యొందిక
యనవాటము వంటువాకమనఁగ సమేళం
బనఁగ సరాగం బాదవన
ననుకూలమునకు నభిఖ్య లలరె మురారీ. 166

అనుగలము, ఒద్దిక, ఒందిక, వాటము, వంటు. వాకము, సమేళము, సరాగము, ఒదవు అను అనుకూలము పేళ్ళు.

క. మనసిజజనకా వల్లవ
డన సరిపడు సంబళించునన నౌను పొసం
గన పొందుపడన వాటప
డన ననుకూలించుపేళ్లు నలరె ముకుందా. 167

వల్లవడు, సరిపడు, సంబళించు, పొసఁగు, పొందుపడు, వాటపడు అనఁగా అనుకూలించుపేళ్లు.

గీ. లేక యుల్లాకు కిల్లాకు రేక జాబు
చీటియన పత్రికకు పేళ్లుజెల్లె భువిఁ;
యేలియన కృత్రిమమునకు నెసఁగె; వంటు
కామియన ప్రతికూలమౌ కంతుజనక. 168

లేక, ఉల్లాకు, కిల్లాకు, రేక, జాబు, చీటి అన పత్రికకు పేళ్లు. ఏలి అన కృత్రిమము పేరు. వంటుకామి అన ప్రతికూలము పేరు.

పంచపాది. గీ. సవరయును సవరణయును చక్కఁబడన
నయమునకు బేళ్లు; నెఱవేర్చు నాఁగ నెరప
నంగ సవరణసేయు ననఁగను నెఱ
వేఱుచన చక్కఁబఱచు నాఁ వెలసె పేళ్లు
నయముసేయుటకొప్ప పన్నగశయన. 169

సవర, సవరణ, చక్కఁబడు అన నయమునకు పేళ్లు. నెఱవేర్చు, నెరపు, సవరణసేయు, నెఱవేఱుచు, చక్కఁబఱచు అన నయముసేయుట పేళ్లు.

ఆటవెలది. ఎట్టకేని యెట్టకే లెట్టకేలకు
నన నతిప్రయాసమునకుఁ బేళ్లు
బరగె; వాలెమనఁగ వాలాయమనఁగ న
వశ్యమునకుఁ బేళ్లు వాసుదేవ. 170

ఎట్టకేని, ఎట్టకేలు, ఎట్టకేలకు అనఁగా అతిప్రయాసము పేళ్లు. వాలెము, వాలాయము అనఁగా అవశ్యము పేళ్లు.

సీ. ఒఱపన జీనినా నోగితంబనఁగను
చొక్కయనంగను సుద్దమనఁగ
చొక్కాటమనఁగను చొక్కారమనఁగ చొ
కాటంబనఁగ చొకారమనఁగ
చొక్కతరంబన చొక్కంబనంగ ని
గారంబనంగ జగాయనంగ
నాణెంబనఁగ జగ నాఁ నాడెమన చందు
నాఁగను వావిరినాఁగ స్వచ్ఛ
గీ. మునకు పేళ్లొప్పు; యుత్తమమునకు రోత
యేవ యెబ్బెటికము వాజ యొఱబటికము
సెగ్గమేవంబు సెగ్గనఁ జెలఁగెఁ బేళ్ళు;
దేవురనఁగ దీనత్వమౌ దేవదేవ. 171

ఒఱపు, జీని, ఓగితము, చొక్కు, సుద్దము, చొక్కాటము, చొక్కారము, చొకాటము, చొకారము, చొక్కతరము, చొక్కము, నిగారము, జగా, నాణెము, జగ, నాఁడెము, చందు, వావిరి అన స్వచ్ఛమునకుఁ బేళ్ళు.

కోఁత, ఏవ, ఎబ్బెతికము, వాజ, ఎఱబతికము, సెగ్గము, ఏవము, సెగ్గు అన అర్తనమునకుఁ బేళ్ళు. దేవరు అన దీనత్వము పేరు.

క. దనుజారి యెరవనఁగ పెఱ
యన పెరయన లాఁతియనఁగ యన్నెమనఁగ వే
రనఁగా వింతయనఁగ మా
ఱనఁగా నన్యమునకాఖ్యలగు నాంధ్రమునన్. 172

ఎరవు, పెఱ, పెర, లాఁతి, అన్నెము, వేరు, వింత, మాఱు అన అన్యము పేళ్ళు.

గీ. ఎపిక యెన్నిక లెక్కనాఁ గణనమయ్యె;
నెన్ను నాఁగ గణించుటౌ; నెడయిక నెడ
బాటనంగ వియోగమౌ; కూటమియన
కూడికయన సంయోగమౌ కోమలాంగ. 173

ఎవిక, ఎన్నిక, లెక్క అన గణనము పేళ్ళు. ఎన్ను అన గణించు పేళ్ళు. ఎడయిక, ఎడఁబాటు అన వియోగము పేళ్ళు. కూటమి, కూడిక అన సంయోగము పేళ్ళు.

గీ. బెడిసె బుసిబోయె చెడిమెను చెడెననంగ
నాశమగు పేళ్లు; చెడ్డతనంబు సెబ్బ
చెడుగు పాళంబు పాకును సెబ్బరయన
దుష్టమునకు నభిఖ్యలౌ దురితదూర.

చెడిసి, బుసిబోయె, చెడియు, చెడె అన నాశమగు పేళ్ళు. చెడ్డతనము, సెబ్బ, చెడుగు, పాకము, పాకు, సెబ్బర అనదుష్టత్వము పేళ్ళు.

క. చెడుపని తలమాటును పో
కడ పెంపును వేరువిత్తు కాడు చెడుగు త్రుం
గుడు రుత్త చేటుపాలయిక
తొడరెను నాశంబుపేళ్లు తోయజనాభ. 175

చెడుపని, తలమాటు, పోకడ, పెంపు, వేరువిత్తు, కాడు, చెడుగు త్రుంగుడు, రుత్త, చేటు, పాలయిక అనఁగా నాశము పేళ్ళు.

సీ. ఎత్తువోవ ననంగ నేదన కడచన
కడవోవు ననఁగను కడచనునన
సమయునాఁ గచ్చువిచ్చయ్యెనాఁ బ్రుయ్యునాఁ
రూపుమాయుననంగ రూపఱునన
మచ్చుమాయుననంగ మలుగన గిట్టన
పఱివోవునన కోలుపడన త్రుంగు
నన మూఁడిఁబోవన నాఱుమూడయ్యెనా
గను మాలునాఁ బ్రుగ్గునఁగ పఱియు

గీ. ననఁగ పొలియును పొలివోవునన పోకారు
ననఁగ రూపడగును తీఱుననఁగ మాఱు
నంగ పోకాడు పోకారునాఁగ రూపు
సెడుననఁగ చెడుననఁగ నశించుపేళ్లు. 176

ఎత్తుపోవు, ఏదు, కసచు, కడపోవు, కడచను, సమయు, గచ్చువిచ్చు
ఱ్ఱ్య, బ్రుయ్యు, రూపుమాయు, రూపఱు, మచ్చుమాయు, మలుగు, గిట్టు,
పటివోవు, కోలుపడు, రూ॥ కోల్పడు, త్రుంగు, మూరిఁబోవు, అఱుమాడవు,
మాలు, బ్రుగ్గు, పరియు, పొలియు, పొలివోవు, పొకారు, రూపడగు, తీఱు,
మాఱు, పోకాడు, పోకారు, రూపుపెడు, చెడు అన నశించుపేళ్ళు.

గీ. చెఱుచునాఁ లసుకన పరిసేయుననఁగ
నఱిచియాడనఁగ పొరిగొనుసన నాశ
మొనరుచుటకొను; మునుగోలు మొదటిదియన
ప్రాథమికమునకాఖ్యలౌ భవవినాశ.　　177

చెఱుచు, లసుకు, పరిచేయు, నఱిచియాడు, పొరిగొను అన నాశ
మొనర్చుటకు పేళ్ళు. మునుగోలు, మొదటిది అన ప్రాథమికమునకుపేళ్ళు.

గీ. పేదఱిమి నెవ్వ పేదర్మి బీదతనము
సీద్ర మెద్దడి లేవడి సీదరంబు
లేమి నిప్పచ్చరంబును లేమిడియన
దనరె దారిద్రమున కాఖ్యలై మురారీ.　　178

పేదఱిమి, నెవ్వ, పేదర్మి, బీదతనము, సీద్రము, ఎద్దడి, లేవడి, సీద
రము, లేమి, నిప్పచ్చరము, లేమిడి అనఁగా దారిద్రమునకుఁ బేళ్ళు.

గీ. కలిమి పోఁమిడి సిరి లచ్చి కల్మియనఁగ
నెనఁగ సంపత్తుపే; క్లేట యేటమనఁగ

పక్షమున; కేటవాలన పక్షపాత
మునకు; మ్రింగన కబళించుదనరె శౌరి. 179

కలిమి, పోఁడిమి, సిరి, లచ్చి, కల్మి అన సంపత్తుపేళ్ళు. ఏట, ఏటము అన పక్షమునకుపేళ్ళు ఏటవాలు అన పక్షపాతముపేరు. మ్రింగు అన కబళించుపేరు.

క. ఎరవు విరిపాటు లవలన
మెరమెర విజ్జోడు వేఱిమియు వేఱును వెం
పర యెడ వాసియు పొరవును
బెరుసు తేఁడమునంగ భేదముపేళ్లా. 180

ఎరవు, విరిపాటు, లవలవ, మెరమెర, విజ్జోడు, వేఱిమి, వేఱు, వెంపర, ఎడ, వాసి పొరవు, బెరుసు, తేఁడము అన భేదముపేళ్ళు.

పంచపాది గీ. అగలుచన చిట్టుముట్టాడునన నఁగ వ్రచ్చు
ననఁగ వేటాడు వ్రేండించుననఁగ చీల్చు
ననఁగ చించన భేదించుటౌనరె; మాఱు
పడును గాతుకలఁగు వేఱుపడుననంగ
భేదపడుపేళ్లు కుండలిభిత్తురంగ. 181

అగలుచు, చిట్టుముట్టాడు, వ్రచ్చు, వేటాడు, వ్రేండించు, చీల్చు, చించు అన భేదించుపేళ్ళు. మాఱుపడు, గాతుకలఁగు, వేఱుపడు అన భేదపడుటకుపేళ్ళు.

ఇతవు, ఇతము, హితవు అన హితముపేర్లు. సాజము అన స్వభావము పేరు. సోదియ, సోదె అన భవిష్యత్ప్రశ్నముపేర్లు. తీలు, అదకము అన అంతర్ధానముపేర్లు.

గీ. మూరుకొనుసు మూచూచును మూర్కొనునన
వెలసె మూర్ధమాఘ్రాణించుపేళ్లు; తెలుపి
యెడ యనఁగ నవకాశమా నెచ్చు తచ్చు
వాసినాఁ దారతమ్యంబు వాసుదేవ. 193

మూరుకొను, మూచూచు, మూర్కొనుఅన మూర్ధమాఘ్రాణించుపేర్లు తెలుపి, ఎడ అన అవకాశముపేళ్ళు. ఎచ్చుతచ్చు, వాసి తారతమ్యముపేళ్ళు.

సీసమాలిక. అక్కిబిక్కిదండ యప్పచ్చి దూబూచి
యాలంకిగుడి యంజి యప్పచి సిరి
సింగణాలావత్తి సిరిసింగణావత్తి
కుందెనగుడి యుప్పు గుంద మిటికి
రోటిల్లు చిందఱ యువ్వలపోటి కం
బాలాట గంజనగాలు దూటు
దుంకెన తనుబిల్ల తూనరతుక్కంబు
బిత్తి గొబ్బియు తన్నుబిళ్ళ యక్కి
బిక్కిదండయు నోడుబిల్ల బహువచనం
బున తూరకోల లచ్చనలు కుంది
కాళ్ళు కుప్పిలు పింపిళ్ళు దాఁగనమూఁత
లచ్చనకాయలు నమ్మనలును

దాఁగిలిముచ్చులు దాఁగుడుమూఁతలు
గుడిగుడిగుంచాలు గూనవాలు
నుప్పనఁబట్టెలు నోమనగుంటలు
గొబ్బిళ్లు నచ్చనగుండ్లు కుప్పి

గీ. గంతులు లాలంకలును దాఁగురింతలు గుజ
గుజ్జరేకులు జాబిళ్ళు గుంజమల్లు
గీరనంగింజలన నలరారెపేళ్లు
శ్రీవ బాలికా క్రీడా విశేషములకు. 194

అక్కిబిక్కిరిదండ, అప్పచ్చి, దూబూచి, ఆలంకిగుడి, అంజి, అప్పచి, సిరిసింగణాలావతి రూ॥ సిరిసింగణాలవత్తి, సిరిసింగణావత్తి, కుందెనగుడి, ఉప్పుగుందము, ఇతికి, ఓటిల్లు, చిందటి, ఉయ్యాలపోటి, కంబాలాట, గంజనగాలు, దూఱుదుంకెన, తనుబిల్ల, తూనరతుక్కము, బిత్తి, గొబ్బి, తన్నుబిల్ల, అక్కిబిక్కిదండ, ఓడుబిల్ల బ॥ తూరకోలలు' అచ్చనలు, కుందికాళ్ళ కుప్పీలు, పింపిళ్ళు, దాఁగనమూఁతలు, అచ్చనకాయలు, అమ్మనలు, దాఁగిలిమ్రుచ్చులు. దాఁగడుమూఁతలు, గుడిగుడిగుంచాలు,గూనవాలు, ఉప్పనఁబట్టెలు, ఓమనగుంటలు, గొబ్బిళ్లు, అచ్చనగుండ్లు, కుప్పిగంతులు, అలంకలు, దాఁగురింతలు. గుజగుజ్జరేకులు, రూ॥ గుజగుజరేకులు, జాబిళ్ళు, గుంజమల్లు, గీరనగింజనలు అన బాలికాక్రీడావిశేషముల పేర్లు.

గీ. క్రమ్ము గుడికొను ముసు రాముకవియు ముసరు
మూఁగబాఱును మూఁగు దిమ్ముగొని యావ
రించుటకుఁ బేళ్ళగును; సురాళించనంగ
దృష్టి ద్రిప్పుటనామమౌ కృష్ణవర్ణ. 195

క్రమ్ము, గుడికొను. ముసురు, అముకవియు, ముసరు, మూఁగబాఱు, మూఁగు అన గుంపుగనావరించుట పేళ్ళు. కురాళించు అన దృష్టిద్రిప్పుట పేరు.

గీ. ఉవ్వనఁగ విసరనఁగను ఊవనంగ
ఉప్పనంగను ప్రక్షేపమొప్పు; వెక్క
సంబనంగ నశక్యనామంబు; మొట్టి
మొటికి నౌకు క్వచిల్లోపమునకు పేళ్లు 196

ఉవ్వు, విసరు, ఊవు, ఉప్పు అనఁగా ప్రక్షేపము పేళ్ళు. వెక్కసము అన అశక్యము పేరు. మొట్టి, మొటికి, నవుకు అన క్వచిల్లోపము పేళ్ళు.

క. ఇల గెంటు త్రోయు నెట్టన
చెలఁగి జడియున నపసరింప జేయుటపేళ్లౌ;
తొలఁగన తలఁగన తలవన
నలరె నపసరిల్లుపేళ్లు హాటకచేలా. 197

గెంటు, త్రోయు, నెట్టు. జడియు అన అపసరింపజేయు పేళ్ళు. తొలఁగు, తలఁగు, తలవు అన అపసరిల్లు పేళ్ళు.

గీ. కడపనఁగ త్రోలుననఁగను కెడపనంగ
వెలుచనఁగ చోదనత్వమా బీగమనఁగఁ
దాళమునకాఖ్యయగు: కుంచెకోలయనఁగ
నంకుటంబన కుంచికాఖ్యలుముకుంద 198

కడపు, త్రోలు, కెడపు, వెలుచు అన చోదనత్వము పేళ్ళు. బీగము అన తాళము పేరు. కుంచెకోల, అంకుటము అన కుంచికకు పేళ్ళు.

గీ. చిక్కు చికమక జిలుఁగును జిలువుమలఁక
వరకు నులియును స్రుక్కును వరను మఱియు
తనకలియును వేళాకోలమనఁగ పేళ్లు
దనరు కేళాదిసంకీర్ణమునకు శౌరి. 199

చిక్కు, చికమక, జిలుఁగు, జిలువు, మలఁక, వరకు, నులి, స్రుక్కు, వరను, తనకలి, వేళాకోలము అన కేళాదిసంకీర్ణము పేళ్ళు.

క. అచ్చుదల యచ్చివ చ్చయి
వచ్చన పూర్వానుకూల్య వాసనపేళ్లౌ;
నచ్చుప డేర్పడుననఁగా
నిచ్చలు నియమింపుపేళ్లు నిర్మలచరితా. 200

అచ్చుదల, అచ్చివచ్చు, అయివచ్చు అనపూర్వానుకూల్యవాసనపేళ్ళు. అచ్చుపడు, ఏర్పడు, అన నియమింపుపేళ్ళు.

క. ఎనయునన కల్పుకోలని
యన నచ్చికబుచ్చికయని యన పేళ్ళగు మే
ళనకృత్యమునకు సాగర
తనయాకుచకుంభ గంధధవళోరస్కా. 201

ఎనయు, కల్పుకోలు, అచ్చికబుచ్చిక అన మేళనకృత్యముపేళ్లు.

గీ. మ్రొగ్గు మడఁగు మడుఁగు వంగు మొగ్గతిల్లు
వ్రాలు మోకరిలనఁగ నమ్రంబుపేళ్లు;
సూరెగిల్లారగును ప్రక్కసాలుడనఁగ
పార్శ్వనమ్రత్వమున కౌను పావనాఖ్య. 202

మ్రొగ్గు, మడఁగు, మడుగు, వంగు, మొగ్గతిల్లు, వ్రాలు, మోకరిల్లు అన నమ్రము పేళ్ళు. నూరెగిల్లు, ఒరగు, ప్రక్కవోలుదు అన పార్శ్వనమ్రత్వము పేళ్ళు.

గీ. మున్నడియును మున్నాఁడియు ముందుగనఁగ
దనరె ప్రథమతకాఖ్యలై; మునుపడు మును
కోలు ముందు పడును మునుకొను మునుచన
దనరె కార్యావలంబితమునకు శౌరి. 203

మున్నడి, మున్నాడి, ముందుఁగ అన ప్రథమతకు పేళ్ళు. మునుపడు, మునుకోలు, ముందుపడు, మునుకొను, మునుచు అనఁగా కార్యావలంబము పేళ్ళు.

గీ. కఱుఁగడయనంగ నగునుండ్రకోవియనఁగ
నగును చేఁగట్టియనఁగను హస్తదండ
మునకభిఖ్యలు; పట్టు బచ్చెనయుఁ బూఁత
యనఁగ కుడ్యలేపనమగు దనుజవైరి. 204

కఱుఁగడ, ఉండ్రకోవి, చేఁగట్టి అన హస్తదండము పేళ్ళు. పట్టు బచ్చెన, పూఁత అనఁగా కుడ్యలేపనము పేళ్ళు.

క. ఉబ్బును పోటు విరియు పుట
ముబ్బు నుబుకు వెల్లివిరియు నుప్పొంగుటయుఁ గ
నిబ్బరి కించును పొంగన
నుబ్బులిలనఁ దెలుఁగునందు నుల్బణమగుటా. 205

ఉబ్బు, పొటు, విరియు, పుటముబ్బు, ఉబుకు, వెల్లివిరియు, ఉప్పొంగు, నిబ్బరికించు, పొంగు, ఉబ్బతిల్లు అన ఉల్బణమగుటకు పేళ్ళు.

క. అడఁగన మందటిలనఁగఁ దొ
గడు క్రుంగును మట్టుపడనఁగను తాఱనఁగన్
మడుఁగన డిందన సగ్గన
నడరెను క్రుంగన నిరుల్బణాఖ్యలు శౌరీ. 206

అడఁగు, మందటిల్లు, తొగడు, క్రుంగు, మట్టుపడు, తాఱు, మడుగు, డిందు, సగ్గు, క్రుంగు అన నిరుల్బణము పేళ్ళు.

క, అంబుజలోచనయుగ! ది
ట్టంబన గద్దఱియనఁగ తుటారియనఁ దుటా
రంబన దిట్టయు డంకత
నంబన దార్ఢ్యంబుపేళ్లు వాళీకాక్షా. 207

దిట్టము. గద్ద , తుటారి, తుటారము, దిట్ట, డంకతనము అన దార్ఢ్యతకు పేర్లు.

క. తిరికయన మెలికయనఁగను
పిరియన తాళికయనంగ పెననా మెలినాఁ
బురియన మలఁకయనంగను
సరకుగా నెం బాశతంతు సంకీర్ణంబై. 208

తిరిక, మెలిక, పిరి, తాళిక, పెన, మెలి. పురి, మలఁక అన పాశతంతుసంకీర్ణమునకు పేర్లు.

క. తూకము పూపును పూనిక
యూఁకువ మొనసేయు బోగు నొడపును మొగియుం
దూకును తాచును తలయును
మేకోలన నుద్యమమగు మేదిని శౌరీ. 209

తూకము, పూపు, పూనిక, ఊఁకువ, మొనసేయు, బోగు, ఒడపు, మొగి, తూకు, తాచు, తల, మేకోలు అన ఉద్యమము పేర్లు.

గీ. ఊఁకువగు తాచు పాల్పడు నూఁకు నుసలు
పూను పూన్కొను తూకొను మొనయు నొగ్గు
మొగియు తక్కొను వసిఁగొను మొనకొను మఱి
మేకొను మెయికొను నన నుద్యమించు పేళ్లు. 210

ఊఁకువ, తాచు, పాల్పడు, ఊఁకు, నుసలు, పూను, పూన్కొను, తూకొను, మొనయు, ఒగ్గు, మొగియు, తక్కొను, వసిఁగొను, మొనకొను, మేకొను, మెయికొను అన ఉద్యమించు పేళ్ళు.

గీ. పొందుకొను నిల్కడయును నెప్పుకొను నెట్టు
కొను నిలుచు పాదుకొను నట్టుకొను నెలకొను
తావుకొనును నెక్కొలనఁ దనరె పేళ్లు
స్థాయిఁగొనుటకు మానిహృజ్జలజమిత్ర. 211

పొందుకొను, నిల్కడ, నెప్పుకొను, నెట్టుకొను, నిలుచు, పాదుకొను, నట్టుకొను, నెలకొను, తావుకొను, నెక్కొలు అన స్థాయిగొనుటకు పేళ్ళు.

గీ. ఎచ్చరిక యెచ్చరింతయు హెచ్చరికఁ బ
రాబరిక హెచ్చరింత బరాబరి యనఁ
దనరి నవధానమునకు; మాఁకొనుననంగ
కఱచుననఁగ దష్టించుట కమలనాభ. 212

ఎచ్చరిక, ఎచ్చరింత, హెచ్చరిక. బరాబరిక, హెచ్చరింత, బరాబరి అన అవధానముపేళ్ళు మాఁకొను, కఱచు అన దష్టించుపేళ్లు,

తే. ఎరఁగనఁగ డిగ్గన దిగ్గన నెఱఁగనంగ
వెలసె భువి నవతీర్ణించుపేళ్లు; నెక్కు
డనఁగ నారోహణము; మాలుగనఁగ ప్రాలు
మాలు సోమరితనమన మందబుద్ధి. 213

ఎరఁగు, డిగ్గు, దిగ్గు, ఎఱఁగు అనఁగా అవతీర్ణమునకుపేళ్ళు. ఎక్కుడు అన ఆరోహణమునకుపేరు. మాలుగు, ప్రాలుమాలు, సోమరితనము అన మందబుద్ధిపేళ్ళు.

చ. మొఱఁగన లాఁచునాఁ బొరయు పొంచిక నాఁగను పొంచు దుక్కునన్
మఱుపడుడాఁగు డొంగనఁగ మాటుపడన్ననుదాఁగుదొంగనన్
మఱుఁగగు నోలమాసగొను మాటగుదూఁకొను తాఱునాఁగనై
వఱలె తిరోహితంబగుచు వాసవవందిత పాదపంకజా. 214

మొఱఁగు, లాఁచు, పొరయు, పొంచిక, పొంచు, దుక్కు, మఱుపడు, డాఁగు, డొంగు, మాటుపడు. దాఁగు, దొంగు, మఱుఁగు ఓలమాసగొను, మాటగు దూఁకొను, తాఱు అన తిరోహితమగుపేళ్ళు.

గీ. చాటనంగను మఱుఁగన మాటనంగ
గూఢమునకు నభిఖ్యలగును; మఱియును
నచ్చికయు నచ్చిగయునఁగ నమ్మికయన
నమ్మకం బాత్మనిశ్చయనామములగు 215

చాటు, మఱుఁగు. మాటు అనఁగా గూఢమునకు పేళ్ళు. నచ్చిక నచ్చిగ, నమ్మిక, నమ్మకము అన ఆత్మనిశ్చయము పేళ్ళు.

క వనజాక్షా యడరన పద
రన వస్తుప్రీతివేగమగు నాంధ్రార్థం
బున నిట్టిపదసమూహము
గాని సంకీర్ణమనువర్గ కానయిది శౌరీ. 216

అడరు, పదరు అన వస్త్వపేక్షావేగము పేళ్ళు.

సంకీర్ణవర్గముఁగిసెను.

నానార్థవర్గ.

గీ. అంకణంబన గేహాకత్యకు చతుర్శ్ర
వస్థలంబునకగు; బహువచనముగుచు
నంకపాంకములన కోపమగు విరోధ
మునగు మఱియు నంకాపాంకములు నవియగు. 217

అంకణము అనగేహాకత్యకు చతుర్శ్రవస్థలంబునకుఁ బేరు. అంకపాంక ములు అంకాపాంకములు అన కోపమగును. విరోధమగును.

గీ. పృథ్వినంకించుటన ఝళిపించుటాప్వా
నపహరించుటకును ౹ భామయంబు నుల్లి

సిల్లుటకుఁజెల్లు క్రీడింప సేయుటకగు
నడయనఁగ పిండమగు మఱి యాకృతియగు. 218

అఁకించు అనఘుళించు, అపహరించు, భ్రామయము, తల్లపిల్లి క్రీడింపసేయు పేరు. అడ అన పిండము, ఆకృతి అగును.

క. బుధనుతయంకిలియన నా
పదకును క్షోభము నిరోధవర్గంబున; కం
గదయన దుఃఖోత్సాహ
క్షుధాపద మఱి విప్లవంబు కోపము చెల్లుఁగా 219

అఁకిలి అన ఆపద, క్షోభము, నిరోధము అగును. అఁగద అన దుఃఖము, ఉత్సాహము, క్షుధ, ఆపద, విప్లవము, కోపము అగును.

క. అంగడియన నాపణమా
నంగడియనఁగా ప్రతోళి యగు సభపేరా
నంగడియన నావేశన
మంగడియన న్యాయసభకు నాఖ్యమురాఁకీ. 220

అంగడి అనఆపణము, ప్రతోళి, సభ, ఆవేశనము,న్యాయసభ అగును.

ఆ. వె. అంగవింపనంగనగు నుత్సహించు ట
తిక్రమించుటకును; తెనుఁగునందు
నంగమంగనంగ నగు నివి రెండు సుం
దరము విధముపేరు దైత్యదమన. 221

అంగవింపు అన ఉత్సహించు, అతిక్రమించు అగును. అఁగము అంగు అన సుందరము, విధము అగును

క. అంచన వాజ్ఞాపించుట
కంచన చరమంబు విధమునౌ వరమునకా
నంచన కుద్యార్థస్థల
మంచన వస్త్రాగ్రమునకునౌ ముర వైరీ. 222

అంచు అన అజ్ఞాపించు, చరణము, పథము, అరము, కుడ్యాశేషస్థలి, వస్త్రాగ్రము అగును

గీ. అంచయాన ననుగతిసమీపాశ్రయముల
కెసఁగె; నండఁగొన నాశ్రయించు టాల
సించుటౌ; నందుననఁగ గ్రహించుటకును
మఱియు ప్రాపించుటకుఁ జెల్లు మాధవాఖ్య. 223

అండ అన అనుగామి, సమీపము, ఆశ్రయము అగును. అండఁగొను అన ఆశ్రయించు, ఆలసించు అగును. అందు అన గ్రహించుట ప్రాపించుట అగును.

క. అక్కజమన నాశ్చర్యం
బక్కజమనగా నశక్య మధికమునకుఁ జె;
ల్లక్కయనం బూజ్యస్త్రీ
యక్కయనఁ భగినికౌను హాటకచేలా. 224

అక్కజము అన ఆశ్చర్యము, అశక్యము, అధికము అగును. అక్క అన భగిని, పూజ్యస్త్రీ అగును

క. అంటన స్పర్శించుటకౌ
నంటన సంయోగమునకు నగు స్నేహంబౌ;
నంటయనఁ వాక్సూచన
యంటయనఁగ పర్ణపాత్ర కగు పిండలికా. 225

అంటు అన స్పర్శించు, సంయోగము, స్నేహము అగును. అంట అన వాక్యసూచన, పర్ణపాత్రి, పిండలి అగును.

గీ. అంతరువనంగ తారతమ్యంబునకును
మఱి విధానస్థలమునకు బరగెభువిని;
యక్కఱయన నవశ్యకార్యం బపేక్ష
శ్రద్ధ కలరెను రణభీమ సార్వభౌమ. 226

అంతరువు, అన తారతమ్యము, పిధానస్థలము అగును. అక్కఱ అన అవశ్యకార్యము, అపేక్ష, శ్రద్ధ అగును.

క. అగ్గలికయు నుత్సాహం
బగ్గలికయు నతిశయంబు నగు శౌర్యంబౌ;
నగ్గంబన దృష్టంబగు
నగ్గంబనఁగా నధీనమగు మురవైరీ. 227

అగ్గలిక అన ఉత్సాహము అతిశయము శౌర్యము అగును అగ్గము అన దృష్టము, అధీనము అగును.

గీ. అగ్గలించన నుత్సహించు నతిశయించు
దనరె; నచ్ఛంబనంగను ధవళమగును
స్వచ్ఛమగు కేవలమగు; నజ్జయనఁ బాద
మునకు సమయమునకుఁ జెల్లు దనుజవైరి. 228

అగ్గలించు అన ఉత్సహించు, అతిశయించు అగును, అచ్ఛము అన ధవళము, స్వచ్ఛము, కేవలము అగును. అజ్జ అన పాదము, సమయము అగును.

గీ. అటమటయనంగ వంచనకౌను దుఃఖ
మునకసత్యంబునకు వ్యర్థమునకు జెల్లు;
నటమటించన వంచించు నపహరించు
మఱిచలించుటకును జెల్లు మదనజనక. 229

అటమటఅన వంచన, దుఃఖము, అసత్యము, వ్యర్థము అగును. అటమటించు అన వంచించు, అపహరించు, చలించుట అగును.

క. అడఁగుటన నుపశమిల్లుట
కడఁగుననఁగ నమ్రమగుట కగు క్షీణంబౌ
నడఁగుటన నశించుటకగు
నడఁగన నాధీనమగుటకౌ మురవైరీ. 230

అడఁగు అన ఉపశమిల్లు, నమ్రమగు, క్షీణమగు, నశించు, ఆధీనమగుట అగును.

గీ. అడరనఁగ విజృంభించు నతిశయిల్లు
వర్ధిల్లాధిక్యమగు మఱి త్వరప డుద్య
మించు వ్యాపించు నింక బ్రాపించఁగ; నడ
కించన నపహసించు వంచించుటలరు. 231

అడరు అన విజృంభించు, అతిశయిల్లు, వర్ధిల్లు, ఆధిక్యమగు, త్వరపడు, ఉద్యమించు, వ్యాపించు అగును. అడకించు అన పరిహసించు, వంచించు అగును.

గీ. అడిచిపడునన త్వరపడుటౌ జ్వలించు
టౌను; తెనుఁగున భువిలోన నత్తమిల్లు
ననఁగ వ్యాపించు శయనించు నస్తమించు
పార్శ్వనమ్రత్వమున కౌను భవవినాశ 232

అడిచిపడు అన త్వరపడు, జ్వలించు అగును. అత్తమిల్లు అన వ్యాపించు, శయనించు, అస్తమించు, పార్శ్వనమ్రము అగును.

క. అదటనఁగ గర్వమునకును
మదమునకును జెల్లు తెలుఁగు మాటలనెనుచో;
నదవదయన క్షోభంబగు
నదవద వ్యత్యస్తమగును హాటకచేలా. 233

అదటు అన గర్వము, మదము అగును. అదవద అన గర్వము, మదము అగును.

గీ. అత్తనంగను సంయోగమౌను మిశ్ర
మగును ప్రాప్తించుటకు పేరు; ననయమనఁగ
సతత మామ్రేడితము నవశ్యంబునకును
మఱియు నత్యంతమునకౌను మాధవాఖ్య. 234

అత్తు అన సంయోగము, మిశ్రమగు, ప్రాప్తించు అగును. అనయము అన సతతము, ఆమ్రేడితము, అవశ్యము, అత్యంతము అగును.

క. అసరన జీవస్థానం
బునకును సంకటము మర్మమునకు తెలుఁగు పే;
రనుఁగన ముఖ్యుండాది
మనోహరమునకును జెల్లు మన్మథజనకా. 235

అసరు అన జీవస్థానము సంకటము మర్మము అగును. అనుఁగు అన ముఖ్యుఁడు, ప్రియము, మనోహరము అగును.

ఆ. వె. అతకరించఁగ నగు నధీనమున క
తిక్రమించుటకును తెనుఁగునందు;
ననువనఁగ నుపాయమగు విధమగు నవ
కాశయుక్తములగు కమలనాథ. 236

అతకరించు అన అధీనము, అతిక్రమించు అగును. అనువు అన ఉపాయము, విధము, అవకాశము, యుక్తము అగును.

క. అన్ననఁగ స్త్రీపేరా
నన్ననఁగను పారవశ్య మాంధ్రంబున నౌ;
నన్నెంబన నన్యాయం
బన్నెంబన నితరమగును హాటకచేలా. 237

అన్ను అన స్త్రీకి, పారవశ్యమునకు పేరు. అన్నెము అన అన్యాయము ఇతరము అగును.

క. అప్పయన మాతృపితృవు
లప్పయనన్ జ్యేష్ఠభగినికౌ పూజ్యునకౌ
నప్పయన ననుమతియగు;
నప్పనయన నాజ్ఞకౌను హాటకచేలా. 238

అప్ప అన మాతృవు, పితృవు, భగిని, పూజ్యులకు పేరు. అప్పన అన అనుమతి, ఆజ్ఞ పేరు.

క. కాంచనచేలా! భువి స్పృశి
యించు భుజాస్ఫాలనము గ్రహించు ఛదము య
త్నించు క్రమించు నివియా
రంచితముగ నప్పళించు ననఁగను బేరా 239

అప్పళించు అన స్పృశించు, భుజాస్ఫాలనము, గ్రహించు, ఛదము యత్నించు, ఆక్రమించు అగును.

సీ. అబ్బురంబనఁగ భయంబు నాశ్చర్యమూ;
నబిసీలు మృగయా విహారమగును;
నమరిక యన విధమగు సుందరంబగు;
నరిశరసంధానమగు కరమగు
నమరన నంచితమగు ప్రాప్యమగు సిద్ధ
మగుటయు నగుస్వస్థమగుట కలరె;
యరవాయియనఁగ ధైర్యంబు సందేహంబు;
నక్కిలి ప్రేమేచ్ఛలందు జెల్లు
గీ. నరమర యరమరకయు నఱమరయన
వెలసె నివిమూడు సందేహభేదములకు;
నరిదియన దుర్లభము నశక్యంబు దుస్స
హంబునకు జెల్లు మానిహృదబ్జమిత్రి. 240

అబ్బురము అన భయము, ఆశ్చర్యము అగును. అబిసీలు అన మృగయా విహారము అగును. అమరిక అన విధము, సుందరము అగును. అరి అన శరసంధానము, రాజకరము అగును. అమరు అన అంచితము, ప్రాప్యమగుట, సిద్ధమగుట, స్వస్థమగుట అగును. అరవాయి అన అస్థైర్యము, సందేహము అగును. అక్కిలి అన ప్రేమము ఇచ్ఛ అగును. అరమరక, అరమర అఱమర అన సందేహము, భేదము అగును. అరిది అన దుర్లభము, అశక్యము, దుస్సహము అగును.

గీ. అఱిగయన ఖేటకము పౌరుషాంకమునకు
నలరె; నఱచన విలపించుటను ఘోష
ణాఖ్యయౌ తెనుఁగున; నఱుమనఁగ నాక్ర
మించుటయు ప్రతీక్షించుట మేరువర్ణ. 241

అఱిగ అన ఖేటకము, పౌరుషచిహ్నము అగును. అఱచు అన విలపించుట, ఘోషణ అగును. అఱుము అన ఆక్రమించుట, పరీక్షించుట అగును.

కం. అఱయన కరాగితలమగు
నఱయన న్యూనంబు సంశయం బర్థంబౌ
నఱయన భేదము వంచన
యఱనౌ దోషంబు కోష్ఠమగు మురవైరీ. 242

అఱ అన హస్తాదితలము, న్యూనము, కొఱఁత, సంశయము, అర్థము, భేదము, వంచన, దోషము, కోష్ఠము అగును.

గీ. క్షితిని ఖండించుటకును ధ్వంసించుటకును
జెల్లె తెనుఁగున నఱవఱల్ సేయుననఁగ;
కంఠమౌ సమీపంబగు క్షయముసేయు
టౌ నశించుట కలరారె యఱన శౌరి. 243

అఱవఱలు అన ఖండించుట, ధ్వంసించుట అగును. అఱ అన కంఠము, సమీపము, క్షయముసేయు, నశించుట అగును.

కం. అఱ్ఱాఁకయు నిర్బంధము
నఱ్ఱాఁక పిధానమునకు నలరెను క్షితిలో;
నఱ్ఱాడన విహరించుట
కఱ్ఱాడనఁగా చరించుటౌ మురవైరీ. 244

అఱ్ఱాఁక అన నిర్బంధము, పిధానము అగును అఱ్ఱాడు అన విహరించుట, చరించుటకేరు.

పంచపాదిగీ. అలఁగనఁగను సంకోచించుటౌ శ్రమపడు
టౌను శోకించుటౌ; మఱి యలయనంగ
జెల్లెను తరంగమునకు ప్రసిద్ధిదెల్పు
టకును సంబోధనము దెల్పుటకును పేరు
నలఁతి యాపాతమును సూక్ష్మ మల్పమగును. 245

అలఁగు అన సంకోచించుట, శ్రమపడుట, శోకించుట అగును, అల అన తరంగము ప్రసిద్ధిదెల్పుట, సంబోధనముదెల్పుట అగును. అలఁతి అన ఆపాతము. తేలిక, సూక్ష్మము, అల్పము అగును.

గీ. అలఁతయన బాధయగు శోకమౌ శ్రమమగు;
నలమనఁగ మేళనంబగు నాక్రమించు
టౌ పరిగ్రహించుటకు పేరౌను మఱియు
చెలఁగె నాలింగనము సేయుటలరి శౌరి. 246

అలఁత అన బాధ, శోకము, శ్రమముపేరు. అలము అన మేళనము, ఆక్రమించు, పరిగ్రహించు, ఆలింగనముసేయు, పేరు

క. అలరారు ప్రకాశించుట
కలరారన నంచితత్వ మగు నలయునన్
వెలసెను నిర్వేదించుట
కలరె శ్రమపడుటకు మాంద్య మగుచు మురారీ. 247

అలరారు అన ప్రకాశించుట అంచితత్వమునకుపేరు, అలయు అన నిర్వేదించుటకు శ్రమపడుటకు మాంద్యమునకుపేరు.

క. అలరన సంతోషించుట
కలరన సంతోషమునకు నగు పుష్పంబౌ
నలరన వికసించుటకౌ
నలరు ప్రకాశించునామ మలరె మురారీ. 248

అలరు అన సంతోషించుట, సంతోషము, పుష్పము, వికసించు, ప్రకాశించు, పేరగును.

క. అలరనగ పరిశ్రమమగు
బలమగు శ్రమమగును ధరణి నలవియనంగన్
వెలసెను పరిమితశక్యము
నలవడు యుక్తమగు సిద్ధమభ్యాసంబౌ. 249

అలరు అన పరిశ్రమము, బలము, శ్రమము పేరు. అలవి అన పరిమితి శక్యమునకు పేరు. అలవడు అన యుక్తము, సిద్ధము, అభ్యాసము పేరు.

గీ. అలవరించన వహింయించు నభ్యసించు
సిద్ధపఱచు స్వాధీనముసేయు నయము
సేయుటయు నలంకారము సేయుటకగు
నలుగన తటాక శృంగాంత మాయుధంబు. 250

అలవరించు అన వహించు, అభ్యసించు, సిద్ధపరచు, స్వాధీనము సేయు, నయముసేయు, అలంకారముసేయు అలుగు ఆయుధము; మరగొమ్ము,

క. అసమన కీర్తియు దర్పం
బసమన ననురాగమియ్యె నవఘళమనగా
వెసనధికము వ్యాపనమా
నసలనగా మూలధనము నగుపంకంబౌ. 251

అసము అన కీర్తి, దర్పము, అనురాగము అగు. అవఘళము అన అధికము వ్యాపనము పేరు. అసలు అన మూలధనము, పంకము పేరు.

క. ఆఁకయన నిరోధనమా
నాకయనంగా నిషేధ మగుబంధనమా
నాకన చక్రాంబగు
నాకన రేఖయును పర్ణ మగుదనుజారీ 252

అక అన నిరోధము, నిషేధము, బంధనముపేరు. అక అన చక్రాకారము. (బండిగల్లు) రేఖ, ఖడ్గముపేరు.

ఆ.వె. ఆటయనఁగ నిందయగు క్రీడనర్తనం
బలరె నాటవెలదియన్న పద్య
భేదమునకు నటికి వేశ్యకు తెనుఁగున
పేర్లుజెల్లె సర్వభిత్తురంగ 253

ఆట నింద, క్రీడ, నర్తనముపేరు. ఆట వెలది అన పద్యభేదము, నటి, వేశ్యపేరు.

గీ. ఆటపట్టన వాసనాట్యస్థలంబు
లాదరువనంగ నాధార మాశ్రయంబు
నానవాలన లాంఛనంబగును తప్త
దుగ్ధములకౌను నామంబు దురితదూర. 254

ఆటపట్టు అన వాసస్థలము, నాట్యస్థలముపేరు. ఆనవాలు అన లాంఛనము, తప్తక్షీరముల పేరు.

క. ఐనుఁడానన స్పర్శయు స్వా
దనమును భుజియించుటయును ధరియించుట యా
మనియన వసంతఋతువా
మనియనఁగ సమృద్ధిపేరు మన్మథజనకా 255

అను అన స్పర్శ, ఆస్వాదనము, భుజించుటపేరు. ఆమని అన వసంతఋతువు, సమృద్ధిపేరు.

క. ఆరన లభియించుట పే
రారనగా రోమపంక్తి కగుపూఁటెమా
నారజము కలకలధ్వని
యారజమనగా మనోజ్ఞమగు మురవైరీ. 256

అరు అన లభించు, గోమపంక్తి, ప్రాంతము పేరు. అంజము అన కలకల ధ్వని, మనోజ్ఞము పేరు.

సీ. ఆర్వేరమన ద్వేషమగు కలహంబగు
నారడి నిందకు వ్యర్థమునకు
నాఱునశించుటౌ నార్ద్రిహారంబున
నుపశమించుట పేరొప్పుభువిని
అలియనంగను నాలియనగ హీన
మును దుష్టుఁడును మందమున చెలంగు
నాలంబునా యుద్ధమౌ నుపేక్షకుజెల్లు
నావి తాపంబు శ్వాసాఖ్యతనరు
గీ. ఇంచనంగ మనోజ్ఞమౌ నిక్షువౌను
మఱియు నిచ్చించుటకు పేరువఱలె నీంద్ర
యనఁగ నాస్ఫోటనంబునకౌను శల్య
సంధియంత్రంబునకుజెల్లు సారసాక్ష. 257

ఆర్వేరము అన ద్వేషము, కలహము పేరు. అఱు అన నశించుట, అర్ద్రిహారము, ఉపశమించుట పేరు. అలి నాలి అన హీనము, దుష్టుఁడు మందము పేరు. అలము అన యుద్ధము, ఉపేక్ష పేరు. అవి అన తాపము, శ్వాస పేరు. ఇంచు అన మనోజ్ఞము, ఇక్షువు, ఇచ్ఛ కొందుటకు పేరు. ఈంద్ర అన ఆస్ఫోటనము. శల్యసంధికి, అగును.

గీ. ఇచ్ఛయానందమిష్టమౌ నింపసంగ
నెసగె సూచనయును స్థాన మిక్కవనఁగ
నిచ్ఛచిత్తం బభీష్టమౌ నిచ్ఛయనఁగ
శ్రమము సంకట· మిఱుకన సారసాక్ష, 258

ఇంపు అన ఇచ్ఛ, ఆనందము, ఇష్టము పేరు. ఇక్కువ అన సూచన, స్థానము అగును. ఇచ్చ అన ఇచ్ఛ, చిత్తము, అభీష్టము పేరు. ఇఱుకు అన శ్రమము, సంకటము అగును.

క. ఇగురొత్తనను రక్తం
బిగురొత్తన పల్లవించు నిదుపన్నను చే
రగు నాస్ఫోటనమగుటకు
నగధరణా కుడ్యపార్శ్వ నామంబునకా. 259

ఇగురు అన అనురక్తము, పల్లవించు పేరగును. ఇదుపు అన ఆస్ఫోటన మగుట, కుడ్యపార్శ్వమునకు పేరు.

క. ఇమ్మన ననుకూలము పా
యమ్మగు స్పష్టంబుసుఖము నామూలము యు
క్తమ్ము విశాలమ్ము మనో
జ్ఞమ్మును స్థానంబుపేరు సారసనాభా. 260

ఇమ్ము అన అనుకూలము, ఉపాయము. స్పష్టము, సుఖము, ఆమూలము, యుక్తము, విశాలము, మనోజ్ఞము, స్థానము పేరు.

గీ. ఇముడు నిమిడిక యివిరెండుభుజావధీన
మైనదానికిపేరు బ్రాహ్మణుడు పక్షి
పరగ నిరుపుట్టువందును పల్లవించు
రక్తమయమగు నిగురించు నుక్తి నిమిడె. 261

ఇముడు ఇమిడిక అన భుజావు అధీనమైన దానికి పేరు. ఇరుపుట్టువు అన ద్విజుడు, పక్షి అగు. ఇగురించు అన పల్లవించు, రక్తమయమగు పేరు.

గీ. వసుధ సిలువడియన సుప్రవర్తనంబు
మఱిసులీనత నామమూ మహినియూర

సంబు నీరసయనఁగ నీర్ష్యంబు ద్వేష
మలరు కోపంబు చెలఁగును జలజనేత్రి. 262

ఇలువడి అన సుప్రవర్తన, కులీనత పేరు. ఈరసము ఈరస అన ఈర్ష్యము, ద్వేషము, కోపము పేరగును.

సీ. ఈఱు లిక్షయుస్వల్ప మీడేఱనఁగ సి
ద్ధించుటపేరు వర్ధిల్లుపేరి
బహువచనంబునఁ బడి యీఱతాఱలు
వక్రంబు నిష్ఠురవాక్యములగు
ఈఱమియన కుంజమింక బాహుళ్యమౌ
నీసనకోపమౌ నీర్ష్యమునకు
వగు నీసడించననగు వర్తనంబు కో
పించుటకు మఱినిందించుటలరు
గీ. నుంకువనగను సమ్మతి యుద్గమంబు
నుక్కనఁగ స్థైర్యమగు మృతినొందు పీడ
నంబయస్సారముఁగు శౌర్యంబు నుగ్గ
డించనఁగ వచియించు ధ్వనించుపేరు 263

ఈఱు అన లిక్ష, అల్పము పేరు. ఈడేఱు అన సిద్ధించు, వర్ధిల్లు. ఈఱతాఱలు అన ని, బ, వక్రము, నిష్ఠురవచనము. ఈఱమి అన నికుంజము. బాహుళ్యము. ఈసు అన కోపము, ఈర్ష్యము పేరగును. ఈసడించు అన వర్తనము, కోపించు, నిందించుటకు పేరు. ఉంకువ అన సమ్మతి, ఉద్గమము. ఉక్కు అన స్థైర్యము, మృతినొందు, పీడనము, అయస్సారము, శౌర్యము. ఉగ్గడించు అన వచియించు, ధ్వనియించు పేరు.

క. ఉత్తలమన వ్యత్యాసం
బుత్తలమన క్షోభమునకు నొప్పనుత్వరయగా
నుత్తలమన పరితాపం
బుత్తలపాటవియె పడుట కొప్పెమురారీ. 264

ఉత్తలము ఉత్తలపాటు అన వ్యత్యాసము, క్షోభము, త్వర, పరితాపము అగును.

సీ. ఉదిరిసువర్ణమగా నుదిరితప్తంబగు
నుద్దిసమానమగా నుద్దియమము
నుఱుము మేఘధ్వని యుఱుము హూంకారంబు
నురువు పరిహరించు నునువురూప
ముబ్బన స్ఖాలించు టుబ్బసంతోష
మురలుస్రవించుట యురలుచ్యుతము
నుప్పరంబు పరిదిక్కుప్పరంబు గగన
మునికిస్థానంబయ్యె నునికిస్థితియు
గీ నుమ్మడియనంగ నవిభక్తముమ్మడియన
నియమమగు నురియాటనా నెగడెసంశ
యంబు నురియాట యాందోళనంబుపేరు
నుఱిదియన స్థిరమునయ్యె నురుదిదృఢము 265

ఉదిరి అన సువర్ణము, తప్తము, ఉద్ది అన సమానము, యమము. ఉఱుము అన మేఘగర్జనము, హూంకారము. ఉరువు అన పరిహరించు, రూపము. ఉబ్బు అన స్ఖాలించు, సంతోషము. ఉరలు అన స్రవించు, చ్యుతమగు. ఉప్పరము అన ఉపరిదిశ, ఆకాశము. ఉనికి అన స్థానము, స్థితి. ఉమ్మడి అన అవిభక్తము, నియమము. ఉరియాట అన సంశయము, ఆందోళనము. ఉఱిది అన స్థిరము, దృఢము.

క. ఉరియన నఁపక్వమగుటకు
పరితాపించుటకు కేశ పక్వంబునకుఁ
మఱియు చలించుట పేరగు
నరవన నౌచిత్యమధిక ముచితంబునకౌ 266

ఉరియు అన పక్వము, పరితపించు, కేశపక్వము, చలించుటకు పేరు. ఉరవు అన ఔచిత్యము, అధికము, ఉచితము పేరు.

ఆ. వె. ఉలియునన ధ్వనించు చలియించుటౌ నూస
రము కృశత్వ మూషరంబుదనరి
నూఱటయన నొప్పు నొయ్యన నాశ్వాస
మునుసహాయమగుచు మునివిలోల 267

ఉలియు అన ధ్వనించు, చలించు అగును. ఊసరము అన కృశత్వము, ఊషరము. ఊఱట అన ఆశ్వాసము, సహాయము పేరు.

క. ఎకసక్కె మెక్కసక్కెము
నెకసెక్కెంబివియు మూడు నెసగె తెనుగునఁ
వికటవచన మవమానము
వికటంబును వంచనకును వెలసి ముకుందా 268

ఎకసక్కెము ఎక్కసక్కెము ఎకసెక్కెము అన వికటవచనము, అవమానము, వికటము, వంచన, అగును.

క. ఎక్కనఁగ నతిశయించుట
కెక్కన సిద్ధించు మార్వ్యి యిష్టంబును జె
ల్లెక్కన పేరిణమునకౌ
నెక్కటి యసహాయమునకు నేకంబునకౌ॥ 269

ఎక్కు అన అతిశయించు, సిద్ధించు, మార్వ్య, ఇష్టము, పేరిణమునకు పేరు. ఎక్కటి అన అసహాయము, ఏకము.

క. ఎక్కుడనఁగ నారోహణ
మెక్కుడనగ మార్వియధిక మెసనుత్కృష్టం
బెక్కుడన వాహనంబగు
నెక్కంబన క్షేత్రసేతు వేకము పేశా॥ 270

ఎక్కుడు అనఆరోహణము, మార్వి, అధికము, ఉత్కృష్టము, వాహనము పేరు. ఎక్కము అన క్షేత్రము, సల్పసేతువు, ఏకము,(గనిమ.)

క. ఎగ్గన దూషణ దోషము
నెగ్గనగా నశుభ వాక్కు నెసన శుభంబా
నెగ్గన నపరాధంబగు
నెగ్గన నపకారమాను హేమసుచేలా॥ 271

ఎగ్గు అన దూషణ, దోషము, అశుభవాక్యము, అశుభము, అపరాధము అపకారము అగును.

క, ఎడయన స్థానముభేదము
నెడ యవకాశంబు సంధి హృదయము దూరం
బెడ వ్యవహారము విఘ్నం
బెడ నిర్ణయకాలమయ్యె సిభపతివరదా॥ 272

ఎడ అన స్థానము భేదము అవకాశము సంధి హృదయము దూరము వ్యవహారము విఘ్నము నిర్ణయకాలము పేరు.

సీ. వ్యత్యస్థమునకును వైషమ్యమునకు పె
రెడమడుగనజెల్లు నెడమనంగ
నవకాశమగు స్థానమగు నెడరనభగ్న
మగును భంగంబగు నాపదయగు

నెడలుననఁగ కనుబడె విసర్జించుట
విచ్ఛిన్నమగుటయు వికలమగుట
ఎత్తికొనుననంగ నెసగె వహించు య
త్నించుటయు నపహరించుటయ్యె,
గీ. నలరె నెత్తనగా నుపాయము గ్రహించు
యుద్ధసన్నద్ధమును మరి యున్నతము వ
హించు ప్రుష్పసరము బ్రియత్నించుటకు వి
కారజనితంబునకు పేరు కలుషభంగ, 273

ఎడమడుగు అన వ్యత్యస్థము, వైపర్యము పేరగు. ఎడము అన అవకాశము స్థానము. ఎడరు అన భగ్నము భంగము ఆపద అగు. ఎడలు అన విసర్జించు, విచ్ఛిన్నమగు, వికలమగు. ఎత్తికొను, అన వహించు, యత్నించు అపహరించు, ఎత్తు అన ఉపాయము గ్రహించు యుద్ధసన్నద్ధము ఉన్నతము వహించు ప్రుష్పసరము ప్రయత్నించు వికారజనితమునకు పేరు.

గీ. ఎత్తికోలన సంకల్ప మిలబ్రయత్న
మెదయనఁగ భయమును పశుబుతువు హృదయ
మయ్యె నెదురు పురోభాగమయ్యెను ప్రతి
వాదియగా నన్యుడా హరి వాసుదేవ 274

ఎత్తికోలు అన సంకల్పము, ప్రయత్నము పేరు. ఎద అన భయము, పశుబుతువు, హృదయమునకు పేరు. ఎదురు అన పురోభాగము, ప్రతివాది అన్యుడు అగును.

క. ఎనయిక సామ్యము మేళన
మును మరియొదపి దరిద్రమునుశూన్యంబౌ
నెనయు నన సామ్యమగుటకు
నెనయుననగా మేళనమున కెసగెముకుందా 275

ఎనయిక అన సామ్యము, మేళనము. ఎద్దడి అన దరిద్రము, శూన్యము పేరు. ఎనయు అన సామ్యమగుట. మేళనము పేరు.

గీ. ఎనిక నాఁ గణనంబున కెసఁగె మఱియు
నగు చతుర్థాంశమునకు నాహ్వాయము నెమ్మి
యన విలాసంబునకు మనోహరమునకు నెర
యన నహారవ్యసన బలికాఖ్య శౌరి 276

ఎనిక అన గణనము, చతుర్థాంశమునకు పేరు. ఎమ్మె అన విలాసము, మనోహరము పేరు. ఎర అన ఆహారము, వ్యసనము, బలి పేరగును.

క. ఎఁగన నవతీర్ణత్వం
బెఱఁగనఁగ నమస్కరించు నెఱగన నివెయా
నెరవన భేదం బన్యము
నెరవన యాచితకవస్తు వెసఁగ మురారీ 277

ఎరఁగు ఎఱఁగు అన అవతీర్ణత్వము, నమస్కరించు అగు. ఎరవు అన భేదము, అన్యము, యాచితక వస్తువునకు పేరు.

క. ఎరగొను నన క్రుంగుటకా
నెరగొను పరవశమగుటకు నెరియు తపింపా
నెరియు జ్వలించుట యెఱ్ఱయు
బరగెను కించులము రక్తవర్ణంబునకున్ 278

ఎరగొను అన క్రుంగుట, పరవశ[illegible] ఎరియు అన తపించు, జ్వలించు పేరు. ఎఱ్ఱ అన కించులము, రక్తవర్ణము పేరు.

క. ఎఱక భుజము పక్షంబగు
నెఱగొను నన కోపపడుట కెన నరుణత్వం
బెఱుకయు దైవజ్ఞ వా
క్కెఱుకయు జోస్యంబు జ్ఞాన మెస చిహ్నంబా 279

ఎఱక అన భుజము, పక్షిం పక్షముపేరు. ఎఱగొను అన కోపపడు, అరుణత్వముపేరు. ఎఱుక అన దైవజ్ఞావాక్కు, జోస్యము, జ్ఞానముచిహ్నము పేరు.

పంచపాది గీ. ఎలయనగ సాక్షియౌ వనోత్కృష్ట మల్ప
మలరె నెలగోలనంగను కలకలంబు
ప్రాథమికము నగ్ర ప్రసరణము నగ్ర
గమనమగును వర్షాగ్ర నామమగు నెలమి
యన వికాసంబు సంతసమునకుపేరు 280

ఎలఅన సాక్షియౌవనోత్కృష్టము, అల్పమునకుపేరు. ఎలగోలుఅనకల కలము, ప్రాథమికము, (మొదటిది,)అగ్రప్రసరణము, అగ్రగమనము, (ముందు నడచు,)వర్షాగ్రము, మొదటిచినుకులు అగును. ఎలమి అన వికాసము, సంతసము.

క. ఎలుఁగు స్వరము భల్లుకమౌ
నెలరుచునన నతిశయించు నెస వికసించౌ
నెలయునన ప్రవేశించుట
కెలయునన లభించుటగు నహీశ్వరశయనా 281

ఎలుఁగు అన స్వరము, భల్లుకము. ఎలరుచు అన అతిశయించు, వికసించు. ఎలయు అన ప్రవేశించు లభించు.

క. ఎల్ల సమస్తం బవధియు
నెల్లియనఁగ ఛత్రమయ్యె నేకవచనమం
దల్లన రేపట యననౌ
నల్లన నెసయనఁగ నధిక మత్యంతంబౌ 282

ఎల్ల అన సమస్తము, అవధి. ఎల్లి అన ఛత్రము, రేపుపేరు. ఎస అన ఆధిక్యము, అత్యంతము.

క. ఎసకంబన నతిశయమునా
నెసకంబనగా విధము విజృంభణమునకా
నెసగనఁగ నతిశయించుట
కెసగనగా నంచితత్వ మెసగె మురారీ 283

ఎసకము అన అతిశయము, విధము, విజృంభణమునకు పేరు. ఎసఁగు అన అతిశయించుట, అంచితత్వము.

క. ఎసరన నతిక్రమించుట
కెసరనఁగు పచనజలము నేచుననగ బెం
పెసగె విజృంభించుటకుఁ
వసుధ నతిశయించుటకును వర్ధిల్లుటకుఁ 284

ఎసరు అన అతిక్రమించుట, పచన జలమునకు పేరు. ఏచు అన విజృంభించు, అతిశయించు.

గీ. ఏడ్తెఱ పరాక్రమంబు విజృంభణంబు
నతిశయమున కభిఖ్య యేదనగనొ వ
శించు కల్యంబు వర్ధిలసేయుట మఱి
యేపన నధికత్వమును విజృంభణంబు 285

ఏడ్తెఱ అన పరాక్రమము, విజృంభణము, అతిశయము. ఏదు అన వశించు, కల్యకము. వర్ధిలసేయు. ఏపు అన అధికత్వము, విజృంభణము.

క. ఏరాశమన నసంఖ్యం
బేరాశం బధికమునకు నేర్పడెభువి నే
పారు విజృంభించుట కే
పారు నతిశయించుటను భవగణభంగా 286

ఏరాశము అన అసంఖ్యము, అధికము. ఏపారు అన విజృంభించు, అతిశయించు.

గీ. మహిని యేమరుపా టకస్మాత్తునకును
వంచనకు పేరు జెల్లేవగించు ననగ
నిందసేయుట కర్తన మొందుటకును
మఱిచ్యుతత్వంబునకు పేరు మదగజనక 287

ఏమరుపాటు అన అకస్మాత్తు, వంచన పేరు. ఏవగించు అన నింద సేయుటకు, అర్తనమొందుటకు, చ్యుతత్వమునకు పేరు.

గీ. ఏసయనగ వక్రమగును జృంభణమగు
నైదు పదిసేయుననిపల్కు నపజయము న
మస్కరించుటకును పేరు మరియు నొంజి
లియన దుఃఖంబునకు దుఃఖితయగు శౌరి 288

ఏస యన వక్రము, విజృంభణము పేరు. ఐదు పదిసేయు అన అపజయమునకు, నమస్కరించుటకు పేరు. ఒంజిలి అన దుఃఖము, దుఃఖితకు పేరు.

సీ. ఒందలియన దుఃఖ మొప్పు దుఃఖితుడగు
నొక్కఱ యుగ్రమా నుగ్రభావ
మొంటరికాడన నొప్పు శూరుడు క్రోడ
మొండన నన్యమై యొప్పు నేక
మొగ్గుప్రసారించు నుద్యమించుట యొగ్గ
మనగ దానికి రూపమునుఱజెల్లె
యొజ్జనా యాజకుం డొప్పె పురోహితుం
డొప్పె నుపాధ్యాయు డొప్పె నొచ్చె
గీ. మనగ నవమానమగు న్యూనమునకు జెల్లు
నొడబడిక నిబంధమునకు నొప్పె సమ్మ
తికగు నొడబడునన సమ్మతించుటయును
కూల్యసంతోషమొందుటకా కోమలాంగ 289

ఒంది లి అన దుఃఖము, దుఃఖితుడు అగు. ఒక్రాలు అన ఉగ్రము, ఉగ్రభావము పేరు. ఒంటరికాఁడు అన శూరుడు, వరాహము పేరు. ఒండు అన అన్యము, ఏకమునకు పేరు. ఒగ్గు ఒగ్గము అన ప్రసారించు, ఉద్యమించు పేరు. ఒజ్జ అన యాజకునకు, పురోహితునకు, ఉపాధ్యాయునకు పేరు. ఒచ్చెము అన అవమానమునకు, న్యూనమునకు పేరు. ఒడఁబడిక అన నిబంధనమునకు, సమ్మతమునకు పేరు. ఒడఁబడు అన సమ్మతమగు, అనుకూలమగు, సంతోషమొందుటకు పేరు.

క. ఒడగూడన సిద్ధించుట
కొడగూడనగా ప్రవేశమొందుట పేరా
నొడయడన భర్తరాజగు
నొడయుడనగ రూపభేద మొందుటపేగా 290

ఒడగూడు అన సిద్ధించుటకు, ప్రవేశించుటకు పేరు. ఒడయడు ఒడయుఁడు అన భర్తకు, రాజునకు పేరు

క. ఒడి పశుయోనియు నూర్వగు
నొడికట్టన మేఖలయగు నొగి యత్నించా
నొడికంబనగ నుపాయము
నొడికమన మనోజ్ఞమగును యుక్తంబునకా 291

ఒడి అన పశుయోనికి, ఊర్వుకు పేరు. ఒడికట్టు అన మేఖలకు, యత్నించుటకు పేరు. ఒడికము అన ఉపాయమునకు, మనోజ్ఞమునకు, యుక్తమునకు పేరు.

క. ఒడికారమన విజృంభణ
మొడికారంబనగనొప్పు నుత్సాహంబై
యొడుపన లక్ష్యతలంఘణ
మొడుపన లాభంబుపేరు నుద్యమమునకా 292

ఒడికారము అన విజృంభణము, ఉత్సాహము పేరు. ఒదుపు అన లక్ష్యతము, లంఘనము, లాఘము, ఉద్యమము పేరు.

గీ. ఒడ్డగిల్లన శీకరాద్యుద్గమంబు
నతిశయించుటకును నామమగును పార్శ్వ
నమ్రమునకయ్యె నొడియున నంగ నుద్గ
మంబు నాకర్షణించుటౌ నంబుజాక్ష 293

ఒడ్డగిల్లు అన శీకరాది ఉద్గమము, అతిశయించుట, పార్శ్వనమ్రము పేరు, ఒడియు అన ఉద్గమము, ఆకర్షణించుటకు పేరు.

క. ఒడ్డనమన వ్యూహంబగు
నొడ్డనమన ఖేటకమున కొప్పె పణంబౌ
నొడ్డాణమనగ మేఖల
యొడ్డాణము యోగపట్టె యొప్పె ముకుందా 294

ఒడ్డనము అన వ్యూహము, ఖేటకము. పణము అన పందెము పేరు. ఒడ్డాణము అన మేఖల, యోగపట్టె పేరు.

గీ. ఒడ్డనగ తీరమును పణ ముద్యమంబు
నుద్యమించు నిరోధించు వ్యూహమన్యు
డౌ ప్రసారించు లంఘించు నధికము పణ
మిడుట వాగురయిడుటకౌ జడధిశయన. 295

ఒడ్డుఅన తీరము, పణము, పందెము, ఉద్యమము. ఉద్యమించు నిరోధించు, వ్యూహము, అన్యుడు, ప్రసారించు, లంఘించు, అధికము, పందెమిడుట, వాగురయిడుట పేరు.

గీ. ఒత్తిడియనంగ బాహుళ్యమొప్పు ఘర్ష
ణంబునమరు నొడ్డారంబనంగ ప్రతిఘ

టించు ద్వేషంబు పేరొత్తరించనంగ
నాక్రమించు నతిక్రమించయ్యె శౌరీ 296

ఒత్తడి అన బాహుళ్యము, ఘర్షణము. ఒడ్డారము అన ప్రతిఘటించు, ద్వేషము. ఒత్తరించు అన ఆక్రమించు, అతిక్రమించు పేర్లు.

క. ఘనమగుట కాక్రమణ ఘ
ర్షణ మృదుబాహుళ్యములకు శంఖాదిరవం
బున కాక్రమించునఖ ఘ
ర్షణమగు సాధించుటకగు రాయొత్తనగన్ 297

ఒత్తు అన ఘనమగుటకు, ఆక్రమణ, ఘర్షణము, మృదువు, బాహుళ్యము, శంఖాదిరవము, ఆక్రమించు, నఖఘర్షణము, సాధించు పేరు.

క. ఒదరన నిందించుటకా
నొదరనగా సంభ్రమించు టొప్పు విజృంభిం
చొదవన నుపయోగించుట
కొదవన సిద్ధించుటకును యుక్తమగుటకా 298

ఒదరు అన నిందించుటకు సంభ్రమించుటకు విజృంభించుటకు పేరు. ఒదవు అన ఉపయోగించుటకు సిద్ధించుటకు యుక్తమగుటకు పేరు.

క. ఒనరన సిద్ధించుటకా
ననుకూలించుట మనోజ్ఞమౌ సమ్మతి క
య్యెను మఱి యొదవు సమృద్ధం
బును వ్యాపించుటకుఁ జెల్లు బుధనుతచరణా. 299

ఒదరు అన సిద్ధించుటకు అనుకూలించుటకు మనోజ్ఞమునకు సమ్మతి పేరు. ఒదవు అన సమృద్ధము వ్యాపించుటకు పేరు.

క. ఒప్పిదమన సుందరమౌ
నొప్పిదమనగా మనోజ్ఞ మొప్పు విధంబౌ
నొప్పమియన నశుభంబౌ
నొప్పమియన దోషమునకు నొప్పె మురారీ. 300

ఒప్పిదము అన సుందరము మనోజ్ఞము విధమునకు పేరు. ఒప్పమి అన అశుభము దోషము పేరు.

క. ఒప్పనఁగ నంచితత్వం
బొప్పనగా సమ్మతించు టొప్పననుకూలిం
చొప్పన సమ్మతి సుందర
మొప్పన నిర్దోషమునకు నొప్పె ముకుందా 301

ఒప్పు అన అంచితత్వము, సమ్మతించు. అనుకూలించు. సమ్మతి, దరము, నిర్దోషమునకు పేరు.

క. ఒరయుననఁగ నన్వేషిం
చొరయు విచారించు టాఖ్య యొప్పు పరీక్షిం
చొరయును ఘర్షించుటకౌ
నొర స్వర్ణపరీక్ష సామ్యమొప్పె మురారీ 302

ఒరయు అన అన్వేషించు, విచారించు, పరీక్షించు, ఘర్షించు పేరు. ఒర అన స్వర్ణపరీక్ష, సామ్యమునకు పేరు.

క. ఒఱపన సౌందర్యంబౌ
నొఱపనగ నుపాయమునకు యోగ్యంబునకౌ
నొఱపన స్థయిర్యము దృఢమౌ
నొఱపు ప్రతాపంబు తాపమొప్పె మురారీ 303

ఒఱపు అన సౌందర్యము, ఉపాయము, యోగ్యము, స్థైర్యము, పృథము, ప్రతాపము, తాపము పేరు.

క. ఒఱయన ప్రత్యాకారం

బొఱయన నిచోళంబు పేరు నొఱకము గర్తం

బొఱకము సంకటముసకా

నొఱగడ్డము సంకటంబు నొప్పువిషమమగా 404

ఒఱ అన ప్రత్యాకారము, నిచోళము పేరు. ఒఱకము అన గర్తము సంకటము పేరు. ఒఱగడ్డము అన సంకటము, విషమము పేరు

గీ. ఒత్తె వక్రింపు సుకతయగా నొలయునన ల

భించు వ్యాపించుటకు ప్రవేశించుటకు స

మానమగుట ప్రదక్షించు మాటలొప్పు

మఱియు ననుకూలమునకౌను మదనజనక 405

ఒత్తె అన వక్రము, సుకతల్పు పేరు ఒలయు అనలభించు వ్యాపించు ప్రవేశించు సమానమగుట ప్రదక్షించుట అనుకూలమునకు పేరు.

క. ఒలుకన వ్యాపించుటకా

నొలుకనగను పతనమగుట కొప్పు స్రవించా

నొళువన వీణాదండం

బొళువన మర్మం బధీనములయును శౌరీ 406

ఒలుకు అన వ్యాపించుటకు పతనమగుటకు స్రవించుటకు పేరు. ఒళువు అన వీణాదండము మర్మము అధీనము పేరు.

గీ. ఒల్లబోవస మూర్ఛిల్లు టొప్పు స్థాన

మగుటకయ్యె ననాదరమగా నొసంగవ

దానమిడుటకు బహుమాన త్యాగములకు
దగు నొసపరి యుత్కృష్ట సౌందర్యులకును 307

ఒల్లఁబోవు అన మూర్ఛిల్లుటకు, మ్లానమగుటకు అనాదరమగుటకు పేరు. ఒసఁగు అన దానమిడుటకు బహుమానమునకు త్యాగమునకు పేరు. ఒసపరి అన ఉత్కృష్టగుణకలదికలవాడు సుందరి సుందరుడు.

క. ఓజయన క్రమము నాజ్ఞయు
నోజ యుపాధ్యాయుడయ్యె నుత్సాహంబౌ
నోజ స్వభావము భయమగు
నోజయనఁగ విధముపేర నోహో శ్రీరమణా 308

ఓజ అన క్రమము ఆజ్ఞ ఉపాధ్యాయుడు ఉత్సాహము స్వభావము భయము విధము పేరు.

గీ. ఓటమి భయంబు భంగమౌ నోటయనఁగ
నౌను సంకోచమున కుభయంబునకును
పేరుమరి యోడిగిల్లన వెలసెను ప్రవ
హించగును స్రవించగు ప్రధావించుటగును 309

ఓటమి అన భయము భంగము పేరు. ఓట అన సంకోచము భయము పేరు. ఓడిగిల్లు అన ప్రవహించు, స్రవించు ప్రధావించు పేరు.

క. ఓడన సంకోచించుట
కోడుభయము పరాజయత్వ మొందు ప్రధావిం
చోడు ఘటధార పేరౌన
గూడోపికయనఁగ క్షమకగును శక్తికగుఁ 310

ఓడు అన సంకోచించు భయము పడు అపజయత్వము ప్రధావించు; ఘటధార కుండలోనగువాటిచిల్లికి పేరు. ఓపిక అన క్షమకు శక్తికి పేరు.

గీ. ఓలలాడన నోలాడు నోలలార్చు
నన(గ జెల్లెను మగ్నత్వమునుప్లవంతి
యోలియన క్రమమును శుల్క మోవరియన
చంద్రశాలయు గర్భకోష్ఠంబునుహరి 311

ఓలలాడు
ఓలాడు } అన మగ్నత్వము ప్లవంతికి పేరు.
ఓలలార్చు

ఓలి అన క్రమము శుల్కము పేరు. ఓవరి అన చంద్రశాలకు గర్భకోష్ఠము నకు పేరు.

క. జంజాట్లా బహువచనం
బోఁసి శుభాశుభములగును యుక్తాయుక్తం
బులు సంపద్దారిద్ర్యం
బులునగు నోగాములనగ పుణ్యచరిత్రా 312

ఓగాములు అన శుభాశుభములకు యుక్తాయుక్తములకు సంపద్దారిద్ర్యములకు పేరు.

క. కందన నశితం బశితం
బొందుననటుకును తపించుటొప్పను శిశువా
కందన పరితాపంబా
కందనికర శోభితాంగ గరుడతురంగా 313

కందు అన అశితము అశితమగుట తపించుట శిశువు పరితాపము నకు పేరు.

గీ. కందువయనంగ సాంకేతికంబు ఋతువు
సామ్య మేకాంతమును ప్రదేశంబు విధము

క్రమము సామర్థ్యమును చమత్కారమౌను
కక్కసము కఠినము బాధ కళకుజెల్లు 314

కందువ అన సానికేతికము. యుక్తి సామ్యము ఏకాంతము ప్రదేశము విదము. క్రమము సామర్థ్యము చమత్కారము పేరు. కక్కసము అన కఠినమునకు బాధకు కళకు పేరు.

క. కచ్చన గర్వమపేక్షయు
కచ్చన పుష్పదళ మక్ష గమనత్వంబౌ
కచ్చన శేఖరమునకౌ
కచ్చడమన శకటమౌను కౌపీనంబౌ. 315

కచ్చ అన గర్వము అపేక్ష పుష్పదళము అక్షగమనము (సారెలనడక) శేఖరము (సిగబంతి] పేరు. కచ్చడము అన శకటము కౌపీనము పేరు

గీ. ఆంధ్రమునను కక్ష్యాంబరమౌను కక్ష్య
యౌను కౌపీనమౌ కచ్చయనగ భువిని
మించె కటకటంబడన కోపించుటకును
బాధపడుటకు భవనిశాపాళిహేళి 316

కచ్చ అన కక్ష్యాంతరము(కాశె) కక్ష్య కౌపీనము పేరు కటకటబడు అన కోపించుటకు బాధపడుటకు పేరు.

గీ. కట్టుకయనంగ మాంసవిక్రయుగు నేత్రి
హస్తుడౌ కటికెయనంగ నధికమగును
సాంద్రమగు కట్ట బంధిత సమిధలకును
వఱలెనేసెను సంతాపవాక్కు శౌరి 317

కట్టికె కటిక మాంసవిక్రియుడు క్షేత్రహస్తుడు. కటికి అన అధి
కము సాంద్రికముపేరు కట్టె కట్టా అన శారబంధితసమిదలు (కట్టెలమోపు)
సేతువు సంతాపవాక్కు దెల్పునది.

సీ. కట్టనంగ యూపమును పశుగర్భభరము
బంధము నిబద్ధమగుట సంపాదనంబు
మితియు బద్ధించు బంధించు టటికే మాటియు
మించె నారోపణంబు నిర్మించుటయును 318

కట్టు అన యూపము పశుగర్భము భరము బంధము నిబద్ధమగుట
సంపాదనము మితి బద్ధించు బంధించు ఆరోపణము నిర్మించుటకు పేరు.

గీ. కట్టడయనంగ నియమప్రకారములకు
నమరె కట్టనమన బంధన ముపహార
మగును కట్టుముట్టన నిర్ణయము నివాస
భూమికగు శ్రీహృదంబుజ సీమధామ 319

కట్టడ అన నియమము ప్రకారముపేరు కట్టనము అన బంధనము ఉప
హారముపేరు కట్టుముట్టు అన నిర్ణయము వాసభూమికిపేరు

క. కడయన నంతం బంత్యము
కడయన దూరంబు దిక్కు కడ పార్శ్వంబౌ
కడయన సమీపమునకౌ
కడయన స్థానంబుదనరు కంసవిదారీ 320

కడ అన అంతము అంత్యము దూరము దిక్కు పార్శ్వము సమీ
పము స్థానమునకు పేరు

క. కడచుమనన నుత్తరించుట
కడచునన గతించుట కధికంబు మృతించౌ

కడచన నతిక్రమించుట
కడచునన నశించుటౌను కరివరవరదా 321

కడచు అన ఉత్తరించు గతించు అధికము మృతించు అతిక్రమించు నశించుటకు పేరు.

క. కడచనునన మరణించుట
కడచను నశియించుటయును కడచను లంఘిం
చుటయును సమాప్తమగుట కగు
కడమయనగా శేషమౌను కడున్యూనంబౌ 322

కడచను అన మరణించు నశియించు లంఘించు సమాప్తమగుట పేరు
కడమ అన శేషము న్యూనము పేరు.

క. కడపన కాలహరణమగు
కడపన మృతిపనియు చోదకత్వము జెల్లగ
కడముట్టన సిద్ధించుట
కడముట్టనగా సమాప్తకంబగు శౌరీ 323

కడపు అన కాలహరణము మృతింపసేయు చోదకద్వము పేరు
కడముట్టు అన సిద్ధించు సమాప్తము పేరు.

గీ. మహిని కడతేఱనంగ సమాప్తమగుట
కౌను మరణించు నశియించుటౌను కడలు
కొనునన నగ్గను వ్యాపించు టుల్బణమగుటకు
నౌ నతిశయించుటకు దనరారె శౌరి 324

కడతేఱు అన సమాప్తమగు మరణించు నశించు పేరు కడలుకొను అన
వ్యాపించు ఉల్బణమగు అతిశయించు పేరు

క. కడిఁది యన నశక్యంబా
కడిఁది యధిక మాపదయగు కఠినత్వముగన్
కడిమియన నతిశయంబగు
కడిమియు నాధిక్యము ప్రియకద్రుమమునకా. 325

కడిది అన అశక్యము అధికము ఆపద కఠినత్వము పేరు. కడిమి అన అతిశయము ఆధిక్యము ప్రియకద్రుమము (కడపచెట్టు) పేరు.

సీ. కదురు తంతువు యంత్ర కంటకంబగు విజృం
భించు సిద్ధించు త్సహించుటాను
కనలనంగను కోపమునకు కోపించుట
కును జ్వలించుటకు జ్వలనమున కగు
కదలికయన యత్న మొదవె చలనమగు
కతనున చిహ్న మా కారణమగు
కసరనంగను హితమును తువరము జెల్లు
కనికరంబనఁగ శోకంబు కరుణ

గీ. కనువనంగ దృష్టించుట దనరె విదిత
మగుట ప్రసవించుటొప్పె సిష్యాదిపర్వ
నేత్రమగును ప్రాపించుటా నేత్రమగును
తెనుఁగునందున మానిహృద్వనజమిత్ర. 326

కదురు అన తంతువు యంత్రకంటకము విజృంభించు సిద్ధించు ఉత్సహించు పేరు. కనలు అన కోపమునకు కోపించుటకు జ్వలించుటకు జ్వలనమునకు పేరు. కదలిక అన యత్నము చలనము పేరు. కతము అన చిహ్నము కారణము పేరు. కసరు అన హితము తువరము పేరు. కనికరము అన శోకము కరుణ పేరు. కను అన దృష్టించు విదితము ప్రసవించు ఇష్యాది పర్వనేత్రము ప్రాపించు నేత్రమునకు పేరు.

గీ. దృష్టిదోషంబునకు మఱిదృష్టికిఁ గను
బాటుజెల్లెను ఖండించు భంగపఱచు
టౌ కనుపుగొట్టనంగ కన్నాకు ముఖ్యు
డౌను తాంబూలముఖపత్రమౌను శౌరి. 327

కనుబాటు అన దృష్టిదోషమునకు దృష్టికి పేరు. కనుపుగొట్టు అన ఖండించు భంగపఱచు పేరు. కన్నాకు అన ముఖ్యునకు తాంబూలముఖపత్రమునకు పేరు.

గీ. కన్నునగ నేత్రమగు చంద్రకంబు దృష్టి
జాలనేత్రంబగును రథచక్రమగును
మర్దలముఖంబు సూచన మఱియుఁబర్వ
నేత్రమునకు నభిఖ్యయౌ నీలవర్ణ. 328

కన్ను అన నేత్రము చంద్రకము దృష్టి జాలనేత్రము రథచక్రము మర్దళముఖము సూచన (జాడ) పర్వనేత్రము పేరు.

క. కన్నెయన నూతనంబౌ
కన్నెయన కనిష్ఠమగును కన్యక పేరౌ
కన్నెయు షష్ఠకరాశియు
కన్నెయనం దనయయౌను కామిని పేరౌ 329

కన్నె అన నూతనమునకు కనిష్ఠమునకు కన్యకకు షష్ఠకరాశికి తనయకును కామినికి పేరు.

క. కప్పన దంతక్షతములు
కప్పన ఛాదనము నంధకార మసితియౌ
కప్పెర భిక్షాపాత్రయు
కప్పెరయు కపాలమౌను కందనిభాంగా. 330

కప్పు అన దంతక్షతము ఆచ్ఛాదనము అంధకారము అసితికి పేరు. కప్పెర అన భిక్షాపాత్రమును కపాలమునకును పేరు.

సీ. కమరనఁగ దహింపు కటిసూత్రమగు వింక.
దహితదుర్వాసన దనరె భువిని
కముచన గబళించు గ్రహియించుటౌ కమ
లన తపించుటకు దహనమగుటకు
కమ్మయనంగను కర్ణభూషణమగు
పత్రిక మధురంబు పరిమళమగు
కమ్మరియన లోహకారుడు వాణకా
రుడు కరకర ద్వేషక్రూరములగు
గీ. కరయనఁగ తీవ్రమౌను తీక్ష్ణంబగు కరి
యన నిదర్శనమును సాక్షి యవిధికి వి
సిలె కరాళించుననఁగ హేషించు నింద
సేయుటకు సింహనాదము సేయుటకగు. 331

కమరు అన దహింపు కటిసూత్రము దహితదుర్వాసనకు పేరు. కముచు అన కబళించు గ్రహించు పేరు. కమలు అన తపించు దహనమగు పేరు. కమ్మ అన కర్ణభూషణము పత్రిక మధురము పరిమళము పేరు. కమ్మరి అన లోహకారుడు బాణకారుని పేరు. కరకర అన ద్వేషము క్రూరము పేరు. కర అన తీవ్రము తీక్ష్ణమునకు పేరు. కరి అన నిదర్శనమునకు సాక్షికి అవిధికి పేరు. కరాళించు అన హేషించు నిందసేయు సింహనాదము సేయుటకు పేరు.

గీ. కఱకన పరుషవచనమౌ కఠినమౌను
కఱచుననఁగను దష్టంబువఱ లెనభ్య
సించుటౌ కఱతయన దుశ్చేష్టచేష్ట
కఱి యసితి పశుయోనికో కంధరాంగ. 333

కఱకు అన పరుషవచనము కఠినము పేరు. కఱచు అన దష్టము అభ్యసించుటకు పేరు. కఱత అన దుశ్చేష్ట చేష్టకు పేరు. కఱి అన అసితికి పశుయోనికి పేరు.

క. తృణగేహ గోపసమితికి
కెను ఝాపంబునకు కఱవు పేరగును దుర్బో
ధనమునకును బోధించుట
కును కఱపన జెల్లె కలుష కుంజరసింహా. 333

కఱవు అన తృణగేహసమితికి [యిండ్లుకప్పెడుపలక] ఝాపము పేరు. కఱపు అన దుర్బోధనము బోధించుటకు పేరు.

గీ. కత్తి యసితంబు దండంబు కత్తియనగ
నర్జునుండగు నీలాంగుఁడౌను కలఁకు
నాఁగ కలనన ఖలము స్థానంబు యుద్ధ
మౌ కలపతాల్పన శూద్రుఁడగు బలుఁడఁగు. 334

కత్తి అన అసితము దండము పేరు. కత్తి అన అర్జునుడు నీలాంగనికి పేరు. కలకు కలను అన ఖలము స్థానము యుద్ధము పేరు. కలపతాల్పు అన శూద్రునికి బలునకు పేరు.

ఆ.వె. కలము ద్వాదశాఢక ప్రమాణంబు లే
ఖని తెఱయుగును కలఁగొనుననంగ
నౌను క్షోభమొందుటౌను వ్యాపించుటౌ
కలుగనంగ రంధ్రములరె గుహయు. 335

కలము అన ద్వాదశాఢకప్రమాణము లేఖిని తరి [ఓడ] పేరు. కలఁగొను అన క్షోభమొందుట వ్యాపించుట పేరు కలుగు అన రంధ్రము గుహ పేరు.

క. కలవరము చింత క్షోభము
కలికి మనోజ్ఞంబు వనితకలవాఁడనఁగా
నిల ధనవంతుం డాప్తుం
డలరె మఱియు శక్తుడగుచు హాటకచేలా. 336

కలవరము అన చింత క్షోభము పేరు. కలికి అన మనోజ్ఞమునకు వనితకు పేరు. కలవాడు అన ధనవంతుడు ఆప్తుడు శక్తునకు పేరు.

క. కల్లన రథచక్రంబగు
కల్లన పాషాణమగును కల్లనసురయౌ
కల్ల యసత్యము వంచన
కల్ల పరుషవాక్కు దోషగణమౌ శౌరీ. 337

కల్లు అన రథచక్రము పాషాణము సురకు పేరు. కల్ల అన అసత్యము వంచన పరుషవాక్యము దోషము పేరు.

గీ. కలుచయన క్షోభమగు దోషగణము కోప
మలరు గల్లరియన దోషుడౌ నసత్య
వాదియగు దుష్టునకుపేరు వఱలె కవయు
నంగ మిథునంబు యమళంబు రంగదాంగ. 338

కలుచ అన క్షోభమునకు దోషమునకు కోపమునకు పేరు. కల్ల అన దోషునకు అసత్యవాదికి దుష్టునకు పేరు. కవ అన మిథునము యమళము పేరు.

గీ. కవ్వనఁగ కబళించుకు గలిగె పేరు
నపహరించుటకౌ కసటనఁగ కలుష
మౌను మాలిన్యమౌ కసరన చలించు
కోపగించును ఝంఝయౌ కోపమగును. 339

కవ్వ అన కబళించు అపహరించు పేరు. కసటు అన కలుషము మాలిన్యము పేరు. కసరు అన చలించు కోపగించు ఝంఝా(మారుతము) కోపము పేరు.

క. కసుగం దసితియు శిశువగు
కసియన కోపంబు నిచ్ఛ కండూతికగుఁ
కసుగం దధికమ్లానం
బౌనగె మఱితపించు పేరు విపతితురంగా. 340

కసుగందు అన అసితి శిశువు పేరు. కసి అన కోపము ఇచ్ఛ కండూతికి పేరు. కసుగందు అన అతిమ్లానము తపింపు పేరు.

సీ. కసిమసగనగను ఖండించు మరణ మొం
దించుటకగు విజృంభించుటగును
కస్తురిపట్టెలు కళుకొత్తి పుష్పవి
శేషమై ధాన్యవిశేషమగుచు
కళయన మూర్ఛయగు దళమగును కాంతాళి
మెసగె నక్షమమయ్యె నీర్ష్యయయ్యె
కాపన శూద్రుడా కాపురంబగు గృహ
స్థుండు కర్షకజీవితుండు నొప్పె
గీ. కళుకు పక్షివిశేషంబు కాంతి చూర్ణ
మగును కాకన శూన్యమగు వ్యర్థమగును
మఱి తిరస్కారమునకు శ్రమంబునకగు
కానుపన ప్రసవము దృష్టికగును శౌరి. 341

కసిమసగ అన ఖండించు మరణమొందించు విజృంభించు పేరు. కస్తురిపట్టెలు అన పుష్పవిశేషము ధాన్యవిశేషము పేరు. కళ అన మూర్ఛకు దళమునకు పేరు. కాంతాళము అన క్షమమునకు ఈర్ష్యకు పేరు. కాపు అన శూద్రునకు గాపురమునకు గృహస్థునకు కర్షకజీవితులకు పేరు. కళుకు అన పక్షివిశేషము కాంతి చూర్ణముకు పేరు. కాకు శూన్యమునకు వ్యర్థమునకు తిరస్కారమునకు శ్రమమునకు పేరు. కానుపు అన ప్రసవము దృష్టికి పేరు.

క. కాల మరణ్యము వర్షా
కాల మసితి క్షారవృత్తికయు వృద్ధాస్యం
బోలిగ కండూతియగుఁ
గాలాయము కారనంగ వాసవవరదా. 342

కారు అన కాలము అరణ్యము వర్షాకాలము అసితి క్షారవృత్తిక వృద్ధాప్యము కండూతి పేరు.

గీ. కాఱనగ పరుషము క్రిమికము ప్రసవించు
సాంద్ర మజ్ఞానము కలాదసాధనంబు
వ్యర్థమునకాఖ్య మఱి బహువచన మాట
సిల్లి యనృతంబునకు జెల్లె శేషశయన. 343

కాఱు అన పరుషము క్రిమికము ప్రసవించు సాంద్రము అజ్ఞానము కలాదసాధనము వ్యర్థము బహువచనము అనృతవాక్యములకు పేరు.

గీ. కార్తెయన సూర్యయుక్త నక్షత్రమునకు
పేరగును మఱి కృత్తికాతారయగును
కాలనంగ చతుర్థభాగంబు పదము
దగ్ధమునకౌను దనుజవిదారి శౌరి. 344

కార్తె అన సూర్యయుక్తనక్షత్రము కృత్తికానక్షత్రము పేరు. కాలు అన చతుర్థభాగము పాదము దగ్ధమునకు పేరు.

గీ. అవనికి కింకిరినా కోప మార్తనంబు
కిటుకు కపటంబు మర్మంబు కిసరన శిశు
రోగభేదంబు కోపస్వరూపమౌను
కినియు కోపించు సామీప్యమునకు జెల్లు. 345

కింకిరి అన కోపము ఆర్తనము పేరు. కిటుకు అన కపటము మర్మము పేరు. కిసరు అన శిశురోగభేదము కోపరూపము పేరు. కినియు అన కోపించు సామీప్యము పేరు.

గీ. కీడనగ దోష మశుభంబు కిల్బిషంబు
దుష్ట మధమంబునకు పేరు దోచె కీలు
తనరె మర్మ ముపాయసూత్రంబులకును
తూలికకు చామరమునకు తోచె కుంచె. 346

కీడు అన దోషము అశుభము కిల్బిషము దుష్టము అధమము పేరు. కీలు అన మర్మము ఉపాయము సూత్రము పేరు. కుంచె అన తూలిక చామరము పేరు.

గీ. కుంటుపడుననగను మునుకొని నశించు
పంగునగు క్షీణమగు పేరబరగె కుందు
నాగ దుఃఖించు దుఃఖంబునకును శోక
మునకు క్షీణించుటకుజెల్లె దనుజవైరి. 347

కుంటుపడు అన నశించుటకు పంగువగుటకు క్షీణమగుటకు పేరు. కుందు అన దుఃఖించు దుఃఖము శోకము క్షీణించుటకు పేరు.

గీ. కుదిరికయునంగ స్థైర్యానుకూల్యమునకు
నొదవు మతి మనఃపూర్తికి కుదియుననగ
జెల్లు క్షీణించుటకు నివర్తిలుట కుప్ప
సంబనగ కంచుకము కవచంబు శౌరి. 348

కుదిరిక అన స్థైర్యము ఆనుకూల్యము మనఃపూర్తికి పేరు. కుదియు అన క్షీణించుటకు నివర్తిలుటకు పేరు. కుప్పసము [కూపసము] అన కంచుకము కవచము పేరు.

గీ. కుదురనగ స్థైర్యమున కానుకూల్యమునకు
స్వస్థమగుట కలాదహసంతి యాల
వాలమునకు మనఃపూర్తి ప్రాపగు స్థిర
మగుటకాఖ్య వహించె సురారిమథన. 349

కుదురు అన స్థైర్యము అనుకూల్యము స్వస్థమగుట కలాదహసంతి ఆలవాలము మనఃపూర్తి ప్రాపగు స్థిరమగు పేరు.

క. కురుచన కూర్చిక శ్యేనము
కురుజు గళిత పక్ష్మ పక్షి కుయ్యోయనంగన్
ధర రక్షణ మార్తధ్వని
బరగెను కుఱ్ఱ మహిషమగు బాలుడు సుతుడా. 350

కురుజా అన కూర్చిక [పెన్న] శ్యేనము గలితపక్ష్మపక్ష్మి [ఈకెలు రాల్చినపిట్ట] పేరు. కుట్టి అన దుహితము బాలుఁడు సుతుని పేరు.

గీ. కులుకనంగ శృంగారంపు కదులుటకును
లేపనంబును కంపించు వ్యాపనంబు
సేయుటకును, విక్షేపించుటాయె నింక
వెలసె నిక్షిప్తమునకును వేదవేద్య. 351

కులుకు అన శృంగారపుకదలిక లేపనము కంపించు వ్యాపనము సేయుట విక్షేపించుట నిక్షిప్తము పేరు.

క. కుసుమయన కుసుంభసుమము
కుసుంభవర్ణమును వృక్ష కులభేదంబా
వసుమతి బహువచనంబున
వెన ధాన్యవిశేష సస్య భేదంబులకా. 352

కుసుమ అన కుసుంభపుష్పము కుసుంభవర్ణము వృక్షవిశేషము బహు ధాన్యవిశేషము బహు సస్యవిశేషము

గీ. కుసుమమన నొప్పెను కుసుంభ కుసుమమునకు
దనరి బహువచనంబున ధాన్యభేద
మగుచు కూకటియన శిఖయాను కాక
పక్షమగును ప్రధానమౌ పంకజాక్ష. 353

కుసుమము అన కుసుంభపుష్పము బ॥ ధాన్యవిశేషము పేరు. కూకటి అన శిఖ కాకపక్షము ప్రధానము పేరు.

గీ. క్షితిని కూచియనంగ నైశిత్యము రణ
వాద్యమునకౌను కూరవ ప్రాప్యమగుట
కును లభించుట కొప్పెను కూటమియన
సంగతము సురతంబౌను సారసాక్ష. 354

కూఁత అన నైశిత్యము రణవాద్యము పేరు కూఁకు అన ప్రాప్యమగుట లభించుటకు పేరు కూఁమి అన సంగతమునకు సుగతమునకు పేరు.

గీ. కూఁకకన నిద్ర నిద్రించు కూలియుఁగ
భాగధేయంబునకుఁజెల్లు భరణమునకు
దవరు కూలనఁజొప్పు పతనమగుటకు
మఱి మృతించౌను మునిలోల మదనలీల. 355

కూఁకక అన నిదుర నిద్రించుటకు పేరు కూలి అన భాగధేయము (కప్పము) భరణము పేరు కూలు అన పతనమగు మృతించు పేరు

గీ. అరుణమయమౌను శోణిమంబగును పద్మ
రాగ మణిపేరగును కెంపునాఁగ సంక
మృతియొనర్చుటకును మఱి పతనమొనరు
చుటకు పేరౌను కెడపన పూర్వవరద. 356

కెంపు అన అరుణమయము అరుణము పద్మరాగమణి పేరు కెడపు అన పతనమగు మృతి పసేయు పేరు

గీ. అతిశయించు విజృంభించు నాగ్రహించు
సంభ్రమించు ప్లుతధ్వని సల్పుటకును
కెరలనంగను జెల్లౌను కెరలువాఁడచు
నన విజృంభించు వర్ధిల్లుదనరె శౌరి. 357

కెరలు అన అతిశయించు విజృంభించు ఆగ్రహించు సంభ్రమించు ప్లుతధ్వనిసల్పుటకు పేరు కెరలువాఁడచు అన విజృంభించు వర్ధిల్లు పేరు.

క. కెలకన నమ్మాలించగు
కెలకిన దిశపేరుజెల్లు కేకిసలన సం
జలులగును హస్తతాడన
మలరెను కేలనగ కరము హస్తికరంబౌ, 358

కెలకు అన ఉచ్చ్యాలి ను దిశకు పేరు కేకిసలు అన అంజాలు హస్త తాడనము పేరు. కేలు అన హస్తము హస్తికరము పేరు

క, కేరుత్సహించుట తిర
స్కారము సేయుటకు పరిహాసనమున కొప్పెన్
కేరడ ముపేక్షయు తిర
స్కారంబును కుటిలవాక్కు సారసనేత్రా. 359

కేరు అన ఉత్సహించుట తిరస్కారము సేయుట పరిహాసము పేరు కేరడము అన ఉపేక్ష తిరస్కారము కుటిలవాక్యమునకు పేరు

గీ. విధము సుందరము మదవిహ్వలము వి
జృంభణమునకు కైపనజెల్లె నింద
పాపమునకును కొడిమెనాఁ బరగె సంశ
యించగు మలినస్వేదమౌ కొంచనంగ, 360

కైపు అన విధము సుందరము మదవిహ్వలము (లాహిరి) విజృంభణము పేరు. కొడిమె అన నిందకు హితమునకు పేరు కొంచు అన సంశయించు మలినస్వేదమునకు పేరు

క. కొంకనగ భయపడుటకా
సంకోచించుట భయంబు సంకోచము ని
శ్శంకయు కొపున నున్నతి
యింక శిఖరమునకు జెల్లు నిభరాజసుతా 361

కొంకు అన భయపడు సంకోచించు భయము సంకోచము నిశ్శంక పేరు కొపురు అన ఉన్నతి శిఖరము పేరు

గీ. కొదమనా మృగశిశువునకు నజడింభ
ముంకును గుయౌవనారంభమునకు దృఢము
నకును కొదరన వ్యాపించుటకగు నతిశ
యించు జృంభించుటకు జెల్లు నింద్రవరద. 362

కొదమ అన మృగశిశువు అజడింభము [అడుమేకపిల్ల] యౌవనారంభము దృఢమునకు పేరు కొదరు అన వ్యాపించు అతిశయించు జృంభించు పేరు

గీ. క్షితిని కొనియాడుననగను స్తుతికి నాద
రించుటకుఁజెల్లు నింక రక్షించుటకును
జెల్లు కొనసాగుననగ వర్ధిల్లుటకును
మఱియు సిద్ధించుటకునొప్పు మదనజనక. 363

కొనియాడు అన స్తుతికి ఆదరించుటకు రక్షించుటకు పేరు కొనసాగు అన వర్ధిల్లు సిద్ధించు పేరు

గీ. కొప్పరంబన నంసమైయొప్పు శిఖర
మునకునగును విజృంభణమునకు జెల్లు
కొమ్మకాడనఁగా వరాహమ్ము శృంగ
వాద్యుఁడగును కలాదుఁడౌ వాసుదేవ 364

కొప్పరము అన అంసము శిఖరము విజృంభణము పేరు. కొమ్మకాడు అన వరాహమునకు శృంగవాద్యునకు కలాదునకు పేరు

క. కొమ్మన జలకేళీ శృం
గమ్మును శిఖరమ్ము సేన గజదంతం బం
తమ్మును శాఖయు నుత్సా
హమ్మునకగు వాద్యభేద మగు కరివరదా. 365

కొమ్ము అన జలకేళీశృంగము శిఖరము సేన గజదంతము అంతము శాఖ ఉత్సాహము వాద్యవిశేషము పేరు.

క. కొమ్మయన సాలశృంగము
కొమ్మయనఁ స్త్రీకి శాఖకును కొఱయన మ
త్స్యమ్మును శిల్పము న్యూన
త్వమ్ము ప్రయోజనముపేరు దనుసుతవైరి. 366

కొమ్మ అను పుల్లకు (కొటకొమ్మ) స్త్రీ శాఖకుపేరు. కొఱ అన మత్స్యము శల్యము న్యూనత్వము ప్రయోజనము పేరు.

సీ. దుర్లక్ష్యమునకును దోషంబునకు నకా
ర్యమునకు కొఱగామియనఁగఁజెల్లె
మత్స్యవిశేషంబు మఱి బహువచనంబు
ననుకంగువును కొఱ్ఱయనఁగఁజెల్లె
స్థితమునకౌను ప్రాప్తించుటకౌ ప్రకా
శించుటకును కొఱలంచుఁజెల్లె
నాయుధభేదమై యలరెను దారువు
నకు నభిఖ్యకొఱడు నాఁగఁజెల్లు
గీ. కొలయనఁగ హింస పాపమౌ కొలదియనఁగ
పరిమితికి శక్యమునకౌను మరియు కొలికి
యనఁగ హారాంతబంధనమునకగు పరి
పాకమునకౌను నేత్రాంత భాగమగును. 367

కొఱగామి అన దుర్లక్ష్యము దోషము కార్యము పేరు. కొఱ్ఱ అన మత్స్యవిశేషమునకు బహువచనాంగువులకు పేరు కొఱలు అన స్థితమునకు ప్రాప్తించుటకు ప్రకాశించుటకు పేరు కొఱడు అన ఆయుధవిశేషము దారువు పేరు. కొల అన హింస పాపము పేరు కొలది అన పరిమితికి శక్యమునకును పేరు. కొలకు అన హారాంతబంధమునకు పరిపాకమునకు నేత్రాంతము (కనుకొలికి) పేరు

క. కొసరన సంకోచించగు
కొసరు విజృంభించు నిచ్చకును ప్రార్థనకౌ
కొసరన ప్రార్థించుటకౌ
కొసరన సంకోచమౌను కోమలదేహా. 368

కోసరు అన సంకోచించు విజృంభించు ఇచ్ఛ ప్రార్థన ప్రాశిక్షించు సంకోచము పేరు

ఆ. వె. కోనయన నదృశ్యకుధర గహ్వరమగును
గోసమూహ మటవి కోణమంత
మునకు దేవభేదమునకౌను కోమనా
వల్లికాంతమగు వనితయగును 369

కోన అన అదృశ్యగిరిగహ్వరంబు (కురుగుదాని) గోసమూహము అడవి కోణము అంతము దేశభేదము పేరు కోమ అన వల్లికాంతము వనిత పేరు

సమయంబు నిమిత్తమును వి
ధము పార్శ్వము సుందరంబు ధనురగము నా
ట్యము తీరుపగును బహువచ
నమున నమస్కారమునకు నామము కోపా. 370

కోప అన సమయము నిమిత్తము విధము పార్శ్వము సుందరము ధనురగ్రము నాట్యము తీర్పు బ॥ వ నమస్కారములకు పేరు

గీ. కోవెలయన కోయిలయన కోకిలంబు
నమరి శ్రీరంగమనగ దేవాలయంబు
నౌను కోరగించనగను నంకురించు
మఱియు ముకుళించుటకుజెల్లు మదనమదన. 371

కోవెల కోయిల అన కోకిలము శ్రీరంగము దేవాలయము పేరు కోరగించు అన అంకురించు ముకుళించు పేరు

గీ. కోరయన కలశంబునకును పటమున
కాఖ్య కోఱడమన నపహాస్యమగును
బహువచనమున నపహాస్యవాక్యములకు
దనరె కోలనాఁ బాణమగు దండమగును. 372

కోర అన కలశమునకు పటమునకు పేరు కోఱడము అన అపహాస్యము బ॥వ॥ అపహాస్యవాక్యములకు పేరు కోల అన బాణము దండము పేరు

గీ. ఇలను కోల్కొనుదన నుత్సహించుటకును
జెల్లు నారోగ్యమగుట వర్ధిల్లుటౌను
కోల్పడంగ క్షయించుటకును నగించు
టలరె దృశ్యమగుటకగు జలజనేత్ర 373

కోల్కొను అన ఉత్సహించు ఆరోగ్యమగు వర్ధిల్లు పేరు కోల్పడు అన క్షయించు నశించు దృశ్యమగు పేరు.

గీ, కౌననగ కటియగు లస్తకంబు పేరు
గ్రంతయన సంధివీథికా రంధ్రము సభ
యగు వివాహప్రధాన ద్రవ్యంబు పేరు
గ్రచ్చర యకల్మషంబు శీఘ్రంబుశౌరి, 374

కౌను అన కటి లస్తకము పేరు. గ్రంత అన సంధివీథి రంధ్రము సభ వివాహప్రధానద్రవ్యము పేరు గ్రచ్చర అన అకల్మషము శీఘ్రము పేరు

క. క్రిందన ధ్వనియించుటకా
సందష్టముపద్రవంబు స్వనమునకును పే
రందె నధికంబు శోకం
బొందుటకు దయానిధాన యురగశయానా 375

క్రిందు అన ధ్వనించు సందష్టము ఉపద్రవము స్వనము అధికము శోకించు పేరు

గీ. క్రిన్నయన తదుపరికి శీఘ్రమునకు పున
రర్థమునకౌను గ్రాలన నౌను సంభ్ర
మించు ధ్వజచలనము సంచరించు వ్యాప
నమగు వర్తిల్లుటకుజెల్లు నలిననాభ. 376

క్రన్నన అన తదుపరి శీఘ్రము పునరర్థము పేరు క్రాలు అన సంభ్రమించు ధ్వజచలనము సంచరించు వ్యాపించు వర్తిల్లు పేరు.

గీ. క్రుంకనంగ మగ్నంబునకును మృతించు
నస్తమించుటకగును కుయ్యన కృశించు
టను సంకోచమగును క్రేపనగ వత్స
మను గిరిశిఖరంబు కొను శౌరి. 377

క్రుంకు అన మగ్నము మృతించు అస్తమించు పేరు. క్రుయ్యు అన కృశించు సంకోచమగు పేరు క్రేపు అన వత్సము శిఖరము పేరు.

గీ. అవని క్రీడించుననిబల్కు నపసరిల్లు
టనలక్షించుటా క్రొత్తయన నవీన
మును నపూర్వంబునకును క్రొవ్వనగ ముదము
మరియు మేదస్సునకుచెల్లు మదనజనక. 378

క్రీడించు అన అపసరిల్లు అలక్షించు పేరు, క్రొత్త అన నవీనము అపూర్వము పేరు క్రొవ్వు అన మదమునకు మేదస్సునకు పేరు.

గీ. అవని క్రోలన భుజియించు ననుభవించు
స్వాదనత్వంబు క్రోవినా వఱలె నాళ
మను కురవకమా మూషయును గంటి
యనగ దుఃఖంబు క్షతికి పేరౌ ముకుంద. 379

క్రోలు అన భుజియించు అనుభవించు స్వాదనత్వము పేరు క్రోవి అన నాళమునకు కురవకమునకు మూషకు పేరు గంటి అన దుఃఖమునకు క్షతమునకు పేరు

గీ. గంటనగ కేశబంధంబు గ్రంధి క్షతము
పర్వమగు గండరించనబరగె నుద్భ
వింపజేయుటకా నుద్భవించుటకును
గంతుకొను మృతిసేయు లంఘనముసేయు. 380

గంటు అన కేశబంధము గ్రంథి క్షతము పర్వముపేరు గండరించు అన ఉద్భవింపసేయు ఉద్భవించుపేరు. గంతుకొను మృతిసేయు లంఘించుపేరు

క. గండడుగన మరణించగు
గండడుగన శౌర్య హీనకము పేరొప్పెఁ
గండన పౌరుషమునకగు
గండన బలమగు పురుష మృగంబగుశౌరీ. 381

గండడుగు అన మరణించు శౌర్యహీనకు గండు అన పౌరుషము బలము పురుషమృగము.

గీ. గండ్రియన ఖండమునకు దీర్ఘంబునకును
వరలె ధృష్టునకును బహువచనమందు
పరుషవాక్యములగు గచ్చు పరగెకాంతి
కాను లేప్యంబు న్యూనవాక్యంబుశౌరి. 382

గండ్ర అన ఖండమునకు దీర్ఘమునకు ధృష్టునకు బ-వ పరుషవాక్యములకుపేరు గచ్చు అన కాంతికి లేప్యమునకు న్యూనవాక్యమునకుపేరు

గీ. గగ్గనంగను సంతోష గద్గదంబు
నకును సంకోచమును సేయుటకు గజిబిజి
యనఁగ క్షోభకు సంకులమునకుఁజెల్లు
మఱియు జెల్లె ఛిందీచింది మదనజనక. 383

గగ్గు అన సంతోషగద్గదమునకు సంకోచించుటకుపేరు. గజిబిజి అన క్షోభకు సంకులమునకును ఛిందీచిందికి పేరు.

క. గడయనఁగ లంబదండము
గడయన స్తంభమగు కూపకంబు గణంబా
గడుసన ధైర్య మసాధ్యము
గడుసన కాఠిన్యమగున కడుకుత్సితమా. 384

గడ అన లంబదండము స్తంభము కూపకము (ఓడకంబము) గాము పేరు. గడుసు అన ధైర్యము అసాధ్యము కాఠిన్యము కుత్సితము పేరు

గీ. గడననాఁగను స్తోత్రంబు గణనకగుచుఁ
డనరె సంపాదనముపేరు గణుతియనఁగ
గణన స్తోత్రంబగును గద్దెయనఁగ పీఠ
మౌను సింహాసనము వరాహాంకముద్ర. ౨౮౫

గడన అన స్తోత్రమునకు గణన (ఎన్నిక) సంపాదనమునకు పేరు గణుతి అన గణన స్తోత్రముపేరు గద్దెఅన పీఠము సింహాసనము వరాహాంక ముద్ర (వరహా) పేరు.

సీ. గనయంబనఁగ నీవి ధనురగ్రమునకౌను
గనియన గుహకును ఖనికిపేరు
గబ్బు దుర్గంధంబు గర్వంబగును గమ
కము యత్నమగు నధికమునకగును
గమికాఁడనంగ నిక్కముగ రాజునకు పే
రలరె ముఖ్యునకు సేనాధిపతికి
గరగనాఁగను స్వల్పఘటమౌను భృంగార
మగు గరిత సతి భార్యకును జెల్లు

గీ. గరువమన గౌరవమునకు గర్వమునకు
మఱి విశాలంబునకు జెల్లె గరుసనంగ
చర్మమునకును మర్యాద శర్కరిలము
బరగె గఱి శరపత్రమౌ పక్షమగును. ౨౮౬

గనయము అన నీవి ధనురగ్రముపేరు. గని అన గుహకు ఖనికి పేరు గబ్బు అన దుర్గంధము గర్వముపేరు. గమకము అన యత్నము అధికముపేరు. గమికాఁడు అన రాజునకు ముఖ్యునకు సేనానాయకునకు పేరు గరగ అన స్వల్పఘటము భృంగారముపేరు. గరిత అన పతికి భార్యకు

పేరు గరువము అన గౌరవమునకు గర్వమునకు విశాలమునకు పేరు గరుసు అన చర్మమునకు మర్యాద శర్కరిలకు పేరు. గఱిఅన శరపక్షము వక్షము పేరు.

గీ. గరువనఁగ శర్కరిలమును గండభాగ
మౌ గఱువయన నధికత్వ మధికునకగు
గసికనా బాణమగు శలాకయును గాము
నగ పిశాచంబు గ్రహమును నలినయన. 387

గరువు అన శర్కరిలము గండభాగము పేరు. గఱువ అన అధికత్వము అధికునకు పేరు గసిక అన బాణము శలాక పేరు గాము అన పిశాచము గ్రహమునకుఁ బేరు

గీ. తనరె గాయకమన గూఢమునకు మర్మ
మునకునగుచును గావు పట్టన మృతింప
సేయుటకు మఱి నాశము సేయుటకగు
గాళకుఁడు ధీరుఁడును ప్రౌఢ నీలదేహ. 388

గాయకము అన గూఢమునకు మర్మమునకుఁ బేరు గావుపట్టు అన మృతింపఁజేయు నాశము సేయు పేరు గాళకుఁడు అన ధీరుడు ప్రౌఢుని పేరు.

గీ. బాధపడు శ్రమపడు కోపపడుటకిలను
గాసిలననొప్పు గిట్టనంగా నశించు
టౌ మృతించనుకూలించుటౌను గీటు
నాఁగ దంత ఘట్టనమును నయనసంజ్ఞ. 389

గాసిలు అన బాధపడు శ్రమపడు కోపపడు పేరు. గిట్టు అన నశించు మృతించు అనుకూలించు పేరు గీటు అన దంతఘట్టనము నయనసంజ్ఞ పేరు.

గీ. గుండ చూర్ణంబు వస్త్రంబు గుంపెనయన
వెలసెను విజృంభణంబును వృక్షభేద
మగుచు గుజరాతియనగ పేరౌను నాట్య
భేదమును ఘూర్జరంబగు వేదవేద్య. 390

గుండ అన చూర్ణము వస్త్రముపేరు గుంపెన అన విజృంభణము
వృత్తివిశేషము గుజరాతి అన నాట్యభేదము ఘూర్జరదేశము పేరు

గీ. గుజ్జనఁగ వామనంబగు గుబ్బనగును
ఖర్వబుషభంబునకు పేరుగల్గె గుట్ట
నాఁగ రాశికి కుధరంబునకగును గుడు
సనఁగ వలయంబు పరివేషమౌను శౌరి. 391

గుజ్జు అన వామనము ఖర్వబుషభము గుట్ట అన రాశి పర్వతము
గుడుసు అన వలయము పరివేషము పేరు

గీ. గుడియన వలయాకారము
గుడియన దేవాలయంబగును పరిధియగుఁ గ
గెడయన మృగయాసాధన
మడరె సమీపంబునకు సురారిజిదారి. 392

గుడి అన వలయాకారము దేవాలయము పరిధి పేరు గెడ అన
మృగయాసాధనము సమీపము పేరు.

గీ. గుత్తియన గను గుల్ఫమౌ గుచ్ఛమౌను
గుదియనఁగ వనమాలికి గుచ్ఛమౌను
గుబ్బయన స్త్రీశిరోభూష కుచము ఛత్ర
శిఖరమౌ వర్తులత్వమౌ శేషశయన 393

గుత్తి అన గుల్ఫము గుచ్ఛమునకుఁ బేరు గుది అన వనమాలిక గుచ్ఛ
మునకుఁ బేరు గుబ్బ అన స్త్రీశిరోభూషణమునకు కుచమునకు ఛత్రశిఖర
మునకు వర్తులత్వమునకు పేరు

గీ. ఇలను గుదిగొనునన నుత్సహించుటకును
నాంద్రమునకౌ గురియన లక్ష్యంబు నిర్ణ
యంబు చిహ్నంబు దృష్టాంతరంబు మిఱియు
నమరె గుఱుతన చిహ్నమౌ నవధి యగును. 394

గుదిగొను అన ఉత్సహించుటకు సాంద్రమునకు పేరు గుఱి అన లక్ష్యమునకు నిర్ణయమునకు చిహ్నమునకు దృష్టాంతరమునకు మితికి పేరు గురుతు అన చిహ్నమునకు అవధికి పేరు

గీ. గూబయన కర్ణమూలమా ఘూకమాను
గెంటనగ చలనము ప్రయోగించు నపస
రిల్లుట చలించుట యపసరిల్లసేయు
టౌను గొబ సంధి వీథియౌ గుహకుజెల్లు. 395

గూబ అన కర్ణమూలమునకు ఘూకమునకు పేరు గెంటు అన చలనమునకు ప్రయోగించుటకు అపసరిల్లుటకు చలించుటకు అపసరిల్లసేయుటకు పేరు గొబ అన సంధికి వీధికి గుహకు పేరు

గీ, గొడవ యాపద దోషంబు క్షోభమగును
దుఃఖమునకౌను గొట్టన దుష్టమునకు
కఠినము విరోధి గొడ్డ నాఁగను పరుష వ
చనము కాఠిన్యమునకౌను చక్రహస్త. 396

గొడవ అన ఆపదకు దోషమునకు క్షోభమునకు దుఃఖమునకు పేరు గొట్టు అన దుష్టమునకు కఠినమునకు విరోధికి పేరు గొడ్డ అన పరుషవచనమునకు కాఠిన్యమునకు పేరు

గీ. ఇలను గొదకొను నఁ నుత్సహించుటగును
త్వరపడుటయు విజృంభించు వఱలె గొఱక
యన మృగవిశేషమగు శరంబగును గోరు
నాఁగ నల్పంబునకుఁజెల్లు నఖమునకగు. 397

గొదకొను అని ఉత్సహించుటకును త్వరపడుటకును విజృంభించుటకును పేరు. గొఱక అన మృగవిశేషమునకు శరమునకు పేరు. గోరు అన అల్పమునకు నఖమునకు పేరు

క. గోసన నభిశాపంబా
గోసన నిందించు నిందకును దోషమునా

సీసరణి గ్రుక్కయనఁగ
శ్వాసము కబళించుటగును స్వారాడ్వరదా. 398
గోము అన అభిశాపమునకు నిందించుటకు నిందకు దోషమునకు పేరు
గ్రుక్క అన శ్వాసమిడునకు కబళించుటమునకు పేరు.
క. చిందన వ్యాపించుటకా
చిందన పతనము గళితము చెలె గీత ప్రా
బంధముగుఁ బహువచనం
బందిన నర్తనముపేరు హాటకచేలా 399
చిందు అన వ్యాపించుటకు పతనమునకు గళితమునకు గీతప్రబంధ
మునకు (బహు)-ర్తనమునకు పేరు
గీ. చిందఱయన రంధ్రంబు విజృంభణంబు
ఖండమునకు నభిఖ్య చిక్కనయనంగ
దనరె బాహుళ్యమునకు బలంబునకు సూక్ష్మ
మునకు దారుఢ్యమునకౌను వనజనాభ. 400
చిందఱ అన రంధ్రమునకు విజృంభణమునకు ఖండమునకు పేరు
చిక్కన అన బాహుళ్యమునకు బలమునకు సూక్ష్మమునకు దారుఢ్యమునకు
పేరు
గీ. చిచ్చనఁగ నగ్ని తాపంబు చిట్టకమన
చెల్లుకపటంబు లీలయై చిట్లనంగ
మించె స్ఫోటించుటకు కోపగించుటకును
మఱియు వృత్తాంతమునకౌను మదనజనక. 401
చిచ్చు అన అగ్నికి తాపమునకు పేరు చిట్టకము అన కపటమునకు
లీలకు పేరు చిట్లు స్ఫోటించుటకు కోపగించుటకు వృత్తాంతమునకు పేరు
గీ. అవని చిట్టాడనంగ వ్యత్యాసగమన
మా చలించుట క్రీడించుటౌనుసంచ

రించుటకుఁ బేరగును బ్రసవించుటకును
చిడిపినా బరుషము సూక్ష్మమడరె శౌరి. 402

చిట్టాడు అన వ్యత్యాసగమనమునకు చలించుటకు క్రీడించుటకు సంచరించుటకు ప్రసరించుటకు పేరు చిడిపి అన పరుషమునకు సూక్ష్మమునకు పేరు.

క. చిదుమన పుష్పచ్ఛేదము
చిదుము నఖక్షతముసేయు ఛేదించుటకా
చిదుమన ప్రక్షేపించుట
చిదుమన పల్లవముపేరు చిన్మయమూర్తీ. 403

చిదుము అన పుష్పచ్ఛేదమునకు నఖక్షతమునకు ఛేదించుటకు ప్రక్షేపించుటకు పల్లవమునకు పేరు.

గీ. చిత్తరువన నాశ్చర్యంబు చిత్రితంబు
చిన్నెనా లీలచిహ్నంబు చిన్నెనాఁగ
నెగడును మనోజ్ఞమునకు కనిష్ఠమునకు
చొక్కె చిలిపి నికృష్టమౌ సూక్ష్మమగును. 404

చిత్తరువు అన ఆశ్చర్యమునకు చిత్రితమునకు పేరు. చిన్నె అన లీలకు చిహ్నమునకు పేరు. చిన్ని అన మనోజ్ఞమునకు కనిష్ఠమునకు పేరు. చిలిపి అన నికృష్టమునకు సూక్ష్మమునకు పేరు.

క. చిలుకన మథించు ద్వారని
గళమగు వ్యాపింపజేయు గళితమగుటకా
చిలుకఁ బ్రసరించుటకై
మెలఁగె శరమునకు నతిశమించుటకు హరీ. 405

చిలుకు అన మథించుటకు ద్వారనిగళమునకు వ్యాపింపసేయుటకు గళితమగుటకు ప్రసరించుటకు శరమునకు పరిక్రమించుటకు పేరు.

గీ. అవని చివుకన నిస్సార మయ్యెనుద్ద
మానుకరణంబగును చివ్వయనఁగ కలహ

మఱి తరుణశాఖకును నామమగు రె చీద
రయున రంధ్ర ముపద్రవము యతివినుత 406

చవుకు అన నిస్సారమునకు ఉద్గమనామకరణమునకు పేరు చివ్వ అన కలహమునకు తరుణశాఖకును పేరు చీదఱ అన రంధ్రమునకు ఉపద్రవమునకు పేరు

క. చీకన నంధత్వంబగు
చీకన నిస్సారమునకు చెల్లంధుండౌ
చీకాకన బలహీనము
చీకాకన శ్రమముపేరు చెలఁగె ముకుందా. 407

చీకు అన అంధత్వమునకు నిస్సారమునకు అంధునకు పేరు చీకాకు అన బలహీనమునకు శ్రమమునకు పేరు.

క. చీరన నాహ్వానించు వి
దారించగు చెక్కన ఖచితత్వంబునకుఁ దా
బేరగు గండస్థలము వి
దారించుటకౌను పేరు దానవవైరీ. 408

చీరు అన ఆహ్వానించుటకు విదారించుటకు పేరు. చెక్కు అన ఖచితత్వమునకు గండభాగమునకు విదారించుటకు పేరు

గీ. చెంగలించనగాను హసించు నతిశ
యించగును ప్రకాశించు జృంభించుటౌను
చెంగనంగను వాద్య విశేషమయ్యె
నపసరంబు సంకోచించు టంచల మగు. 409

చెంగలించు అన హసియించుటకు అతిశయించుటకు ప్రకాశించుటకు జృంభించుటకు పేరు చెంగు అన వాద్యవిశేషమునకు అపసరమునకు సంకోచించుటకు అంచలమునకు పేరు.

గీ. ఒప్పు చెందిరికయన రేఖోత్తరలిపి
పత్రమునకు కుసుంభ పుష్పమునకాఖ్య
యలరె చెట్ట యశుభమును హస్తమగుచు
చెయ్యి హస్తంబు తుండంబు శేషశయన. 410

చెందిరిక అన (జాబులనుంచు లకోట) రేఖోత్తరలిఖిపత్రమునకు కుసుంభపుష్పమునకు పేరు చెట్ట అన అశుభమునకు హస్తమునకు పేరు చెయ్యి అన హస్తమునకు తుండమునకు పేరు

గీ. చెనఁటి నా శూన్యమునకును కుత్సితము వ్యర్థ
మునకుఁ జెల్లును చెడు నన నంగను నశించు
నభ్యవస్కంధమున కదృశ్యంబగుటకుఁ
దనరె చెన్ను న విధము సుందరము శౌరి. 411

చెనఁటి అన శూన్యమునకు కుత్సితమునకు వ్యర్థమునకు పేరు. చెడు అన నశించు అభ్యవస్కంధము అదృశ్యము పేరు. చెన్ను అన విధమునకు సుందరమునకు పేరు

గీ. చెనకన ముఖాముఖియగు స్పర్శించుటకును
దనరె నింక నఖాదిక్షతంబు సేయు
టను మ   చెఱలాడ నౌను సంచ
రించు విహరించుటయును వ్యాపించుటయును. 412

చెనకు అన ముఖాముఖియగుటకు స్పర్శించుటకు నఖాదిక్షతంబుసేయుటకు పేరు. చెరలాడు అన సంచరించుటకు విహరించుటకు వ్యాపించుటకు పేరు.

క. చెఱఁగన నంచలమునకగు
చెఱఁగనఁగా నగ్రిమునకు జెల్లుచు దిశకా
చెఱియన నిర్బంధమునకు
చెఱియన చెరశాలపేరు చిన్మయమూర్తీ. 413

చెఱఁగు అన అంచెమునకు అగ్రమునకు దిశకు పేరు చెఱ అన నిర్భంధమునకు చెరశాలకు పేరు

గీ. చెలఁగనఁగ సింహనాదంబు సేయుట విక
సించు శబ్దించుటకు పకాశించు నంచి
తత్వమగును సంతోషించు దనరె నింక
నుత్సహించుట కాఖ్యలై యొప్పె శౌరి 414

చెలఁగు అన సింహనాదంబుసేయుటకు వికసించుటకు శబ్దించుటకు ప్రకాశించుటకు అంచితత్వమగుటకు సంతోషించుటకు ఉత్సహించుటకు పేరు

గీ. చెలియనఁగ స్నేహితుండగు
చెలియనఁగా మిత్రురాలు స్త్రీకిని బేరౌ
చెలువుఁడన విటుఁడు ప్రియుఁడును
చెలువుండన సుందరునకు జెల్లెము రారీ. 415

చెలి అన స్నేహితునకు స్నేహితురాలునకు స్త్రీకి పేరు చెలువుఁడు అన విటునకు సుందరునకు పేరు

గీ. చేఁతయన కృత్రిమంబగు చేష్టయగును
చేగ ధైర్యంబు సారమౌ చేకొనన గ్ర
హించు మఱి యాదరించు జయించుపేరు
చేయి హస్తంబు కిరణంబు చెల్లె శౌరీ. 416

చేఁత అన కృత్రిమమగునటు చేష్టకు పేరు చేగ అన ధైర్యమునకు సారమునకు పేరు చేకొను అన గ్రహించుటకు ఆదరించుటకు పేరు. చేయి అన హస్తమునకు కిరణమునకు పేరు

క పాణిగ్రహణముసేయుట
స్థానం బవలంబనంబు దనరి గ్రహింపా
మాసక నవలంబించుట
శ్రీనాథ యనుగ్రహమగు చేపట్టనగా. 417

చేపట్టు అన పాణిగ్రహణమునకు స్థానమునకు అవలంబించుటకు గ్రహించుటకు అవలంబనమునకు అనుగ్రహమునకును పేరు

గీ. బాధపడుట చలించుట పరగ చేదృ
పనఁగ నొప్పును చేరిక యన సమీప
మునకు సమ్మేళనమునకు దనరె చేరు
గడ సమీపము శరణమై యడరె శౌరి 418

చేదృడు అన బాధపడుటకు చలించుటకు పేరు చేరిక అన సమీప మునకు సమ్మేళనమునకు పేరు. చేరుగడ అన సమీపమునకు శరణమునకు పేరు.

క. చేరనఁగ ప్రాప్తమగుటకు
చేరు సమీపంబు రశ్మి చెల్లు నిగళమౌ
చేరనగ సమీపించుట
చేరనగా హారమునకు జెల్లె ముకుందా. 419

చేరు అన ప్రాప్తమగుటకు సమీపమునకు రశ్మి (పగ్గము) నిగళమునకు సమీపించుటకు హారమునకు పేరు

క. చందంబన విధమునకగు
ఛందస్సగు చందనంగ చంద్రుండగునౌ
సుందరమగు యోగ్యంబగు
సుందరమైనదియగు నుత సురమానంబా. 420

చందము అన విధమునకు ఛందస్సునకు పేరు చందు అన చందునకు సుందరమునకు యోగ్యమునకు సుందరమైనదానికి మాసమునకు పేరు.

గీ. చండినా పార్వతికిని క్రూరుండు మూర్ఖ
మునకు జెల్లును చక్క సేయుననఁగ సవ
రించగు సమాప్తియగును నశించుటకును
చట్టునాఁ శిష్యుడౌను పాషాణమౌను 421

చండి అన పార్వతికి క్రూరునకు మూర్ఖునకు పేరు, చక్కటేయుఁ అన సవరణాసమాప్తికి నశించుటకు పేరు. చట్టు అన శిష్యునకు పాషాణమునకు పేరు.

క చక్కటియన న్యాయంబగు
చక్కటియన శరణమాను స్థానంబునకా
చక్కటి కార్యము యుక్తము
చక్కటియన నార్జవంబు సారసనేత్రా 422

చక్కటి అన న్యాయమునకు శరణమునకు స్థానమునకు కార్యమునకు యుక్తమునకు అర్జవమునకు పేరు

సీ చనువన నధికార మనురాగమగు నిచ్చ
చదురు సామర్థ్య మౌఁ సభ జెల్లు
ననా గతించు గచ్ఛయు యుక్తమగు ప్రాప్తి
చఅపు నాచ్ఛాద మాస్ఫాలనంబు
చన్నఁ గేతకి స్తంభమా స్తనమగు
చవియన రుచియు రసంబునకును
చమురనఁగ నాస్ఫాలించుటకుఁ బేరు
చెల్లును మరణింపఁ జేయుటకును
గీ. బరగుఁ జాగరగానునఁ బ్రిహరణించు
మఱియు ఖండించుటాను చామయనఁ దరుణి
సస్యభేదం బసితికిని శ్యామకు నభి
ధానమొప్పెను భక్తసంత్రాణశీల. 423

చనువు అధికారము అనురాగము కోరిక; 2 చదురు= సామర్థ్యము సభ; 3 చను=గతించు పోవు యుక్తమగు ప్రాప్తి; 4 చఅపు= అచ్ఛాదము అస్ఫాలనము, 5 చన్ను= కేతకీస్తంభము స్తనము; 6 చవి= రుచి రసము

7 చమరు= ఆస్ఫాలించు మృతిజెందు; 8 చాగరిగొను= ప్రహరణించు ఖండించు, 9 చావ= తరుణి పక్షిభేదము; (నలుపు)కాంతికి పేరు.

క. చాయయునఁ ఋజుభావము
ఛాయాదేవికిని దిశకు సామ్యము కాంతిఁ
ఛాయ సమీపము వర్ణము
పాయక విధమునకుఁజెల్లు భవగిరివజ్రీ. 424

చాయ= ఋజుభావము ఛాయాదేవి సామ్యము ప్రకాశము నీడ సమీపము వర్ణము [రంగు] విధము.

గీ. క్షితిని చుఱుకనఁగాను నైశిత్యమౌ ప్ర
తాపమగు నిల నుష్ణమైనది మఱి చొ
కాయనఁగ స్వచ్ఛమైనది కంచుకంబు
వఱలె మోహంబు మూర్ఛయు పరవశమగు. 425

చుఱుకు= పదును ప్రతాపము ఉష్ణము 2 చొకా= స్వచ్ఛము కంచుకము మోహము మూర్ఛ పరవశము.

గీ. చొప్పడ నసమమగు లభించుటకుఁజెల్లు
చొరవనాఁ బుద్ధికుశలత మఱి ప్రవేశ
మగును పొఱయును చోఱ మత్స్యంబు బాలుఁ
డాను చొఁగంటి శరభమౌ నగ్నికొను. 426

చొప్పడు= లభించుట 2 చొరవ= బుద్ధికుశలత ప్రవేశించుట 3 చొఱ, చోఱ= మత్స్యభేదము బాలుడు చొగంటి శరభము అగంబుడు

గీ. చాపనఁగ ధావనత్వంబు చోదకంబు
బఱగె క్షోభింపసేయు క్షోభంబుజెల్లె
జియ్యనాగను భగవంతుడయ్యె రాజు
వఱలె జిల్గన సూక్ష్మమౌ వస్త్రమౌను. 427

1 చోపు = ధావనత్వరు (పరుగెత్తుట) చోదకము (తోలుట) శోభింపఁజేయు శోభము 2జియ్య = భగవంతుఁడు రాజు 3జిల్గు = సన్నని వస్త్రము

గీ. జీరువాఱన గమనింపఁ జెల్లు నపస
రిల్లు వ్యాపించుటకు పేరుజెల్లు జంకు
నాఁగ భయము సంకోచంబునకు జడియున
వర్షమగు నిరంతరమగు బాధకౌను 428

1జీరువారు = గమనించుట ౨పసరిల్లుట వ్యాపించుట 2 జంకు = భయము సంకోచము 3జడి = వర్షము నిరంతరము బాధ

క. జంపన ముత్తికగుచ్చము
జంపన నాలస్యమౌను ఝల్లరిపేరౌ
జంపన నాత్మము జక్కిని
యుఁబొందగ మృతచిరంటి యెసయక్షిణిసుమా 429

జంపు = ముత్తెములచేరు ఆలస్యము ఝల్లరి (డోలు) నాత్మము 2జక్కిని = మరణించినముత్తైదు యక్షస్త్రీ

క. జడియన నస పసరము భయ
పడుట ధ్వనించుటకు మఱి నివారించుటకౌ
జడిగొనన నతిశయించుట
జడిగొనన నిరంతరంబు సారసనాభా. 430

జడి = నసపెట్టుట పసరము భయపడు ధ్వనిచేయు అటాకపఱచుట 2జడిగొను = అతిశయించు నిరంతరము

గీ జతయనఁగ యుగళంబగు సామ్యమౌను
జలకమన నుదకంబగు స్నానమౌను
జల్లినాఁగన సత్యంబు ఝల్లరియగు
చామరము కబరీచ్ఛద ఝల్లరియగు. 431

జత= జంట సావ్యము జంకము ఉదకము స్నానము 2 ఝల్లి= వస్త్యము పెద్దడోలు చామరము కబరీచ్ఛద [కొప్పువల] ఝల్లరి[జాలరి]

పంచపాదిసీ. వెలసి జల్లించనంగ స్రవించుటకును
మఱియు శోధించుటకుఁ జెల్లె మహిని జవర
యన జవరన యన మృదువౌను ఋజువు
కలిగె జారీయనంగ భృంగారమౌ క
మండలమనఁ బేరగు మదనజనక. 432

జల్లించు= కాఱుట శోధించుట 2జవర (రూ) జవరు= మృదువు ఋజువు3జారీ= భృంగారము కమండలువు

గీ. పృథ్వి జాఱనగాఁ బ్రథావించు గళిత
మగుటకు స్రవించుటకు నామమమరె జాలు
నాఁగ జలకణ పంక్తికి నడికిఁ జెల్లు
జాలువన నల్లి జెల్లును సారసాక్ష. 433

జాఱు= జాఱిపడుట గళితము (తొలఁగుట) కాఱుట జాలు (జాలు వులు) =జలకణపంక్తి.

గీ. అవని జావడమన భయం బశ్వమౌన
పౌరుషంబగు శ్యేనమై బరగె జడుగు
కదిరె భయమున నొదుగు సంకోచమునకు
వఱలె గూఢస్థితికిఁ బేరు వాసుదేవ. 434

జావడము= భయము అశ్వము అపౌరుషము డేఁగ2 జడుగు కదురు= భయముననొదుగుట సంకోచము గూఢముగనుండుట

గీ. క్షితిని జున్నన నభినవక్షీరములకు
వఱలె మఱియు మధూత్పత్తి వాసమునకు
జూలనఁగ హరిమృగ కేసరి వాలిపేరు
కలిగె మఱి కరిఘాదితకంబళంబు. 435

జున్ను= క్రొత్తగనీనిన పశువుపాలు తేనెతుట్టెలోని తేనెయుండు చోటు 2 జాలు= సింగముకేసరములు ఏనుగులమీఁదఁగప్పు కంబడి

గీ. జాజమున వంచన యుధ్యూత మోజమీతె
జొంపమనగ పర్ణస్నిగ్ధ మింపుగానెను
జుటి నిరంతరధారకా జుటి నిరంత
రమునకగు జుటి యుపశాఖకమరె శౌరి. 436

జాజము= వంచనము (ఎగురఁగొట్టబడినది) 3 జొంపము= ఆకుల గుంపు నిరంతరధార నిరంతరము ఉపశాఖ [రెమ్మ]

గీ త్రుతిని జొత్తిల్లనంగ రంజిల్లు రక్త
మయమునకుఁ జెల్లు జొబ్బిల్లు మహిసిపూర్ణ
మగు స్రవించుట కుత్పత్తియగుటకాను
జోగియన భిక్షుకనకాను యోగికాను. 437

జొత్తిల్లు=రంజిల్లుట ఎఱుపురంగుగొనుట 2 జొబ్బిల్లు= నిండుట కారుట పుట్టుట. 3 జోగి= భిక్షుకుడు యోగి

క. జుగళ మధీనము సామ్యం
బగు నుత్సాహము స్వరూప మగును సమూహం
బగును సమానము యుక్తం
బగువిధమగా క్షేమమగాను హరిహయవినుతా. 438

జాగళము= అధీనము సామ్యము ఉత్సాహము స్వరూపము సమూహము సమానము యుక్తము విధము క్షేమము.

క. నగధర జోగన భిక్షుకుఁ
డగు సమయము జోకసేయునన సంపాదిం
చగు సిద్ధపరచుటకు పే
రగు జోడు సమానము యుగమగు కవచంబౌ. 439

జోగు = భిక్షుకుఁడు, సమయము. 2 జోకచేయు = సంపాదించు సిద్ధపఱచు 3 జోడు = సమానము యుగము, కవచము.

క. అలు జోతినాఁగ దీపం
బగు కాంతియును రవణిల్లు ననఁగ ప్రవర్తి
ల్లగు నంచితంబు రేవయ
నగ నంచితమునకు విధమునకు జెల్లుహరీ. 440

1 జోతి = దీపము, కాంతి 2 రవణిల్లు = ప్రవర్తిల్లుట అంచితము. రేవ = అంచితము.

క. డంబన కపటము కాంతియు
డంబర మధికము ప్రతిష్ఠ రవణిల్లుచు గ
ర్వంబు విధమగు రవరయున
నంబిగానెగ భువి పిశాచమై పౌరుషమై. 441

1 డంబు = కపటము కాంతి 2 డంబరము = అధికము ప్రతిష్ఠ, గర్వము, విధము. 3 రవర = పిశాచము, పౌరుషము

గీ. డాలనఁగ కాంతి ధ్వజము ఖేటకము పేరు
జెండె డిందనగాను శోషిల్లు నమ్ర
మగుటకగును సమాధానమగును డొంక
యవని కుంజ మరణ్యమౌ దనుజవైరి. 442

1 డాలు = కాంతి జెండా, ఖేటకము 2 డిందు = శోషించు వంగుట సమాధానమగుట 3 డొంక = నికుంజము అడవి.

గీ. డీకొను ననంగను ప్రతిఘటించు నుత్స
హించు నావరించగు డొంగు వృక్షకోట
రమును గూఢస్థితికి నామమమరె డొంకు
వటిలె శోభిల్లు కుష్కించు వక్రమగుచు, 443

1 డీకొను = ప్రతిఘటించుట ఉత్సాహపడుట ఆవరించుట 2డొంగు=చెట్టుతొఱ్ఱ, మరుగునుండుట. 3డొంకు=ప్రకాశించుట ఎండిపోవుట వంకరయగుట

కం. నగధరతంటాయనశ్రీము
మగు, పిశునము ఋణవు మోసమగు కలహంబా
తగవన యుక్తము న్యాయం
బగు నరణంబగును కలహమగు మునిలోలా 444

తంటా=శ్రీము, పిశునము, అప్పువలనిమోసము కలహము 2 తగవు=యుక్తము, న్యాయము అరిణము.

క. తగులన సక్తము గ్రాసం
బగు ననుకూలంబు స్పర్శ యాసక్తి లభిం
చగు ననుగమించు స్పర్శం
చగు తగులమనఁగ నిరోధ మాసక్తియగుఁ. 445

1తగులు=తగుల్కొనుట గ్రాసము అనుకూలము, తాకుట ఆసక్తి లభించుట, వెంటవచ్చుట, అంటుకొనుట. 2 తగులము=నిరోధము, ఆసక్తి

గీ. తగ్గనంగ సంకోచించు దనరె భిన్న
పతనఘును నూనమగుటకుఁ బరగె తచ్చ
నయన కపటము పరిహాస నామమయ్యె
తట్టు పార్శ్వంబు తీరంబు తాడనంబు. 446

1తగ్గు = సంకోచించు, భిన్నముగాఁబతనమగుట తిరిగిపోవుట 2 తచ్చన=కపటము, పరిహాసించుట 3 తిట్టు= పార్శ్వము తీరము తాడనము.

గీ అంబురుహలోచనా తట్టియనఁగ భాజ
నంబగు మృగయాసాధనంబగు త
బాటనంగను వ్యత్యాస పడు చలించు
టకు నభిఖ్యయగును శౌరి యసురవైరి. 447

1తట్టి=పాత్రము, వేటపనిముట్టు 2 తబాటు=వ్యత్యాసమగుట చలించుట.

కం ధర ప్రస్తావించుట పి్రియ
కరన్వరాలస్యజాను కరగమనము తా
స్థిరకాలం బన్వేషిం
చరయ విచారించు రక్షణాఖ్య మురారీ 448

(ఈపద్యము కవిస్వయముగా వ్రాసినవారిప్రతిలో నెటులున్నదో అటులె ముద్రించితిమి ఇందుగ్దిష్టపదము తెలియుటలేదు. సంస్కరింప వీలు కాలేదు ఛందోలోపములున్నవి మార్పవీలు కామి ఉన్నదియున్నట్లు ముద్రించితిమని సుధీలోకమునకు విజ్ఞప్తి)

తే. ధరణిఁ దడవాడనఁగ జానుకరగమనము
దనరె వ్యత్యాసమునకు నృత్యంబొనర్చు
టలరె తడుపన కౌపీనమౌను సిక్త
మయ్యెను కనిష్ఠ వస్త్రమౌ నంబుజాక్ష 449

1తడవాడు=అంబాడుట, భేదము నాట్యము 2 తడుపు=గోచితడియుట, [చిన్నవస్త్రము.

కం. తినరునన నతిశయించుట
తినరు విజృంభించు టంచి తము పేరొప్పం
దనరు పన నుత్సయంబగుఁ
దనరు పనఁగ నతిశయంబు దనరె మురారీ 450

1తనరు=అతిశయించుట, విజృంభించుట, అంచితము 2తనరుపు=ఉత్సాహము, [అతిశయము.

కం. తనుకన తపించు తాపం
బును జ్వలియించుటకుఁ బ్రాప్తమును కాంతిలుటా
తనుపారనఁగా శైత్యం
బునకగుఁ దృప్తియగుటకగును పుణ్యచరిత్రా 451

1తనుకు (రూ)తస్కు= దుఃఖించుట వేడిమి. మండుట, పొందుట, ప్రకాశించుట. 2 తనుపారు (రూ] తర్పారు=చల్లదనము, తనియుట.

కం తనుపననార్ద్రము శైత్యం
బును మఱి శైత్యోప చారమును తృప్తియు నిం
కను బిత్ృ యజ్ఞమగు తమ
కనగ విధంబును జలించుటా మునిలోలా 452

1తనుపు (రూ) తన్పు=తడియుట శీతలము శీతలోపచారము తృప్తి, పితృయజ్ఞము. 2 తమక=విధము, కదలుట

కం. వనజాక్షా! తపసియనం
దెనఁగున ఋషిపేరు నింగు దీవృక్షంబై
తనరెను తమకంబనఁ ద్వర
కును మోహంబునకు జెల్లె కుంజరవరదా 453

1తపసి=ఋషి గారచెట్టు 2 తమకము (రూ) తమకంబు= తమకమ్ము, వేగిరము, వలపు

కం. తమకియన మోహితుండగు
తమయునం ద్వరితగామి తమి యనగా మో
హము నపేక్షకకగును త్వరి
తమును గుతూహల ముపేరు దనరె మురారీ 454

తమకి=వలచినవాడు వడివడిగాబోవువాడు 2 తమి= మోహము అపేక్ష,వేగము సంతోషము.

గీ పుడమి తమకించునాఁద్వరపడు చలించు
చెల్లెఁ దమ్మియు వృక్షవిశేషమయ్యె
నంబురుహము పద్మవ్యూహమయ్యె తరత
రంబనంగఁ బరంపర క్రమము న కగుఁ 455

1తమకించు=త్వరపడుట, చలించుట. 2 తమ్మి=వృక్షవిశేషము, తామరపూవు, పద్మవ్యూహము. 3 తరతరము=పరంపర, క్రమము

కం తరమన సామ్యము పురుషాం
తరము సమానంబు పేరు దనరెను దినుసా
మరిశక్యంబును మానం
బరయఁగ శక్త్యంబు క్రమము హాటకచేలా. 45

తరము = సామ్యము, పురుషాంతరము - సమానము దినుసు శక్యము
మానము శక్త్యము క్రమము

కం తరవాయి నాసమయమగు
మఱియు నుపక్రమ మనుక్రమం బావృత్తిన్
బరుగెఁ దరితీపనంగను
ధరణిని ధృతియగు నుపేక్ష తెనరె మురారీ 45

1తరవాయి= సమయము ఉపక్రమము అనుక్రమము, ఆవృత్తి
2 తరితీపు= ధృతి ఉపేక్ష

కం తలఁపియన యౌవనంబ
దలఁపియునన్ వత్సమాన తరుణంబునకౌ
తెలఁటన కశ మూర్ఖత్వము
తెలఁటనఁగ కశాహతికిని, దనరె మురారీ 458

1తలఁపి = యౌవనము దూడ తరుణము 2తెలఁటు= కొరడా, మూర్ఖత్వము కొరడాతోఁగొట్టుట

కం. తటియనన సమీపించుట
తటియనన నతిక్రమించు దరియించుట యౌ
తటినా సమయము వళియౌ
తటినా సామీప్యమునకు దనరె ముకుందా. 459

తటి = సమీపించుట, అతిక్రమించుట దాటుట సమయగు త్రాడు
మున్నగువానిబత్తిడి రేఖ సమీపము

గీ. తఱలువారించు. జలించుఁ దనరె సంభ్ర
మించుటొ తఱుమన నాక్రమించు వేగ
పడు బ్రధావింపఁజేయుట కడరె మఱియు
నొప్పెను బలాత్కరించుట నురగశయన. 460

1తఱలు=వారించుట చలించుట సంభ్రమించుట 2 తఱుము=ఆక్రమించు వేగపడు, పరుగెత్తజేయు బలాత్కరించుట

కం. తలయన శిరము శిరోజ
స్థలమగు నుద్యమమునాది సమయము రంగం
బలరారె నగ్రభాగం
బలరెను పక్షమున కాఖ్య య బుజనాభా. 461

తల=శిరస్సు వెండ్రుకలపట్టు పనికారంభము సమయము రంగము ముందుతావు పక్షము.

సీ. తలఁకనఁగ భయపడుటకౌ చలనమౌను
తలచు ధ్యానించు గణియించు తలకొననగఁ
బ్రాప్తియత్నించు ధరియించుఁ బరగెను తల
పోఁత చింత విచారమౌ పూతచరిత 462

తలకు=భయపడుట కదలుట 2 తలచు=ధ్యానించుట గణియించుట 3 తలకొను=ప్రాప్తించుట యత్నించుట ధరించుట 4 తలపోత= చింత ఆలోచనము

కం. తలఁపనఁగ నభిప్రాయము
తలపనఁగా నిచ్ఛ చింత ధ్యానము జ్ఞప్తిన్
దలయెత్తన వర్ధిల్లుట
తలయెత్తన నంకురింపు దనుజవిదారీ. 463

తలఁపు =అభిప్రాయము ఇచ్ఛ చింత ధ్యానము జ్ఞప్తి, తలయెత్తు= వృద్ధినొందుట, అంకురించుట.

సీ. తలపన నవంగ యుద్ధాయుతంబు విదిత
మగుటకగున యుద్ధస్పర్శకాఖ్య చెల్లె
మఱియుఁ బ్రారంభ మగుతలమానికమన
పొసఁగ శ్రేష్ఠంబగును శిరోభూషయగును. 464

1 తలపకు=యుద్ధాయుతము విదితము యుద్ధస్పర్శము ప్రారంభము. 2 తలమానికము=శ్రేష్ఠము శిరోభూషణము

కం. తలరుటన సంభ్రమించుట
తలరనఁ జింతించు నంచితము ప్రాప్యంబౌ
చలియించుటకగుఁ దలరుచు
టలరారెను బల్లవించు నతిశయమునకౌ. 465

తలర=సంభ్రమించుట చింతించుట అంచితము, ప్రాప్యము చలించుట. 2 తలరుచుట=పల్లవించు, అతిశయము.

ఆ. అవని తామరతంపర యనఁగఁ గమల
షండ మభివృద్ధి కగుఁ దారసంబనఁగ స
మీపమునకుఁ నారంభించు, మించెఁ దార
సించనఁగ సమీపించు వ్యాపించుటౌను. 466

1 తామరతంపర=తామరపూలు పెంపొందుట 2 తారసము=సమీపము ఆరంభము. 3 తారసించు=సమీపించు, వ్యాపించు

ఆ. తారన గ సమీపించుఁ దనరె గచ్ఛ
యగును సంచారమునకుఁ బేర య్యెఁ దాఱు
నా గ గూఢస్థితికిఁ బేరు నమ్రమగును
తాలిమి యనంగ క్షమయగు ధైర్యమగను. 467

1 తారు=సమీపించు, పోవు, సంచరించు 2 తాఱు=గూఢముగా నుండుట వంగుట. 3 తాలిమి=ఓర్పు ధైర్యము.

సీ. తావలం బనఁగ నాధారంబు స్థానమౌ
తాళి నాహారభేదము పతకము
నగుఁ దికమకయనఁగా లోడనంబున
స్వాధీనతయును వ్యత్యాసమౌను
తిప్పనాఁ గుధరంబు ద్వీపంబునకు జెల్లు
దిట్టు శపించు నిందించుటౌను
మఱియుఁ దిన్నయన సామ్యము మనోజ్ఞంబు యు
క్తంబును ఋజువు స్పష్టంబు పేరు
తే. తిమురు నాఁగఁ ద్వరపడుట యుద్రేకమొందు
టౌను గర్వించుటకు నామమౌను గర్వ
మౌను తిరియన నావర్తమౌను జటయుఁ
బేరు సెల్లెను సర్వవిభక్తులంగ. 468

1 తావలము = ఆధారము తావు 2 తాళి=హారభేదము, పతకము 3 తికమక= సంభ్రమము, స్వాధీనము వ్యత్యాసము 4 తిప్ప=కొండ ద్వీపము. 5 తిట్టు=శపించు, నిందించు 6 తిన్న=సామ్యము, మనోజ్ఞము, యుక్తము ఋజువు స్పష్టము. 7 తిమురు=త్వరపడుట ఉద్రేకమొందుట, గర్వించుట గర్వము 8 తిరి=సుడి, జడ

తే. గీ క్షితినిఁ దిరుగనఁగఁ బరివేష్టించు సంచ
రించుట పరిభ్రమించు వక్రించుటకును
బేరు సెల్లె నావర్తించు పేరగు దిల
కించునాఁ బ్రకాశించు దృష్టించగును బ్రి
సన్నతాఖ్యయగు పంకజాతనేత్ర 469

తిరుగు=ఆవరించుట సంచరించుట పరిభ్రమించుట వంకరయగుట. 2 తిలకించు=ప్రకాశించుట, చూచుట ప్రసన్నుఁడగుట

గీ. తిపురనఁగ ధ్వనించు యత్నించు నిచ్ఛ
యించును గుతూహలపడు కోపించు త్వరప
డగును తీంద్రయనగఁ దేజమగు బ్రకాశ
మగును గుశలత యుష్ణమౌ ఖగతురంగ. 470

1తిపుర=ధ్వనిచేయు యత్నముచేయు ఇచ్ఛయించు, కుతూహల
పడు కోపించు, త్వరపడు 2 తీంద్ర=తేజము ప్రకాశము, కుశలత, ఉష్ణము.

గీ. తీఁగయన లత మేఖలస్త్రీలకంఠ
భూషయగుఁదీఱమియనంగ భువి నవశ్య
కంబువీణియతంత్రి యైకాలు తీఱు
నాఁగ నశియించు పంధియు నల్లసామి. 471

1తీఁగ=మేఖల, కంఠభూషణము 2 తీఱమి=అవశ్యము వీణియతీఁగ·
3తీఱు=నశించుట సంధి.

గీ. తుంట శకలంబు నిక్షువు దుష్టునకును
దనరుఁ దుందుడుకనఁగ సంతాపమగు వి
చారమునకగు క్షోభకుఁ బేరు మఱి యు
యోచితకృతుండగును వరయోగివంద్య. 472

1తుంట=శకలము చెఱకు దుష్టుఁడు 2 దుందుడుకు=సంతాపము,
విచారము, క్షోభ, ఆలోచనలేకపనిచేయువాఁడు

కం. వనజాక్షా తుంపెసలా
డనఁజలియించుట నటించుటౌ తుకమక య
న్నను గోపము సంతాపం
బును దుడుమన వాద్యభేదమును విసరంబౌ 473

1తుంపెసలాడు=చలించు నటించు, 2 తుకమక=కోపము, సంతా
పము, 3 తుడుము=వాద్యభేదము, సమూహము

గీ. ధరఁ గుటారము దార్ఢ్యము పరుషవచన
మగుఁ దులఁగలించ నంగనౌ నతిశయించు
టౌ ప్రకాశించుటౌ తుఱుము నఁగఁ గబరి
చూర్ణము సుమాదులెలమి జేర్చుటకుఁ జెల్లు 474

2 కుటారము = దార్ఢ్యము పరుషవాక్యము 2 తులంగలించు = అతిశయించుట ప్రకాశించుట, 3 తుఱుము = కొప్పు చూర్ణము పూవులను సమకూర్చుట

గీ. క్షితిని దులకించు నా బ్రకాశించుట కు
తూహలము నొందుటకు జెల్లు తూఁగు నన చ
లించు నిద్రాంకముగుఁ బ్రవర్తించగుఁ దుల
తూఁగుటకకు నాందోళించుఁ దోఁచె శౌరి 475

1 తులకించు = ప్రకాశించుట కుతూహలము 2 తూఁగు = చలించుట నిద్రచే తూలుట ప్రవర్తించుట తులగూగుట ఆందోళించుట

సీ. తూటయంగను దుష్టుఁడౌ ఖండమౌ
తెంపు సాహసము ఖండింపుటకును
తూలనఁ జలియించుఁ దోఁచె నపసరిల్లు
తెగువ సాహసము దాతృత్వమౌను
తెక్కలి వంచన నిక్కంబు చోరత్వ
మునకు జెల్లు ప్రమాదమునకు జెల్లు
తెగడన నింద నిందించుటౌను దిరస్క
రించుటకౌ నుపేక్షించుటౌను

గీ. తెగన ఖండితమగుట మృతించు సాహ
సించు న్యాయమగుటకగు ఛిన్నమగుట
కౌను తెగుదలయున క్షయ మంతమగును
తెప్పనౌ రాశి యుడుపంబు దెల్పు శౌరి. 476

1 తూటు= దట్టుండు ఖండగు తెంపు సాహసము ఖండించుట 2 తూలు= చలించు తొలగు 3 తెగువ= సాహసము దాతృత్వము 4 తెక్కలి= వంచన చోరత్వము, పరిహాసము 5 తెగడు= నింద, నిందించుట తిరస్కరించుట ఉపేక్షించుట 6 తెగు= ఖండితమగుట, మరణించుట, న్యాయమగుట భిన్నమగుట 7 తెగుదల= క్షయము, అంతము. 8 తెప్ప= రాశి ఉడుపము.

క. తెగనాఁ బక్షము లంబం
బగును గణారోహంబు నగును సమూహం
బగు నిశ్శ్రేవము ఖండిత
మగు దెఱయనఁ గాండపటము నగు వీచికయున్. 477

1 తెగ= పక్షము లంబము గణారోహణము, (ఎక్కుపెట్టుసారి) సమూహము నిశ్శ్రేవము ఖండితము. 2 తెఱ= కాండపటము, తరంగము.

క. తెఱఁగన విధమగు సంధియు
తెఱఁగన ఋజుభావమునకుఁ దెఱగా క్రమమగా
తెఱకువ యనఁగ వివేకము
తెఱకువయు నుపాయమాను దెలిను కవైరీ. 478

1 తెఱఁగు= విధము సంధి ఋజుభావము క్రమము 2 తెఱకువ= వివేకము, ఉపాయము.

సీ. తెఱగంటి యనఁగను దేవత మత్స్యంబు
తేకువ భయమగు ధీరతయగు
తెలివినాఁగ వికాస మలరె జ్ఞానంబు ప్ర
కాశంబునకుఁ జెల్లు గాంచికొను
తేజఃప్రసన్న కాంతి ప్రతాప బులౌ
తేరన రథము ప్రాపించుటకును

తేఱు సమాప్తి ప్రాప్తించు నాశ్వాసించు
టకు విశదంబగుటకుఁ దేర

గీ. యన ననాయాసమునకౌను వ్యర్థము నకుఁ
జెల్లు తొంగలించనఁగ వర్ధిల్లు నతిశ
యించు వికసించు మఱి ప్రకాశించుటకు ప్ర
సించుటకు బేరుజెల్లును వేదవేద్య. 479

1 తెలంగంటి= దేవత, మత్స్యము 2 తేకువ= భయము దీరత 3 తెలివి= వికాసము, జ్ఞానము, ప్రకాశము, కాంతి తేజము ప్రసన్న కాంతి ప్రతాపము. 4 తేరు= రథము ప్రాప్తించు 5 తేఱు= సమాప్తి, ప్రాప్తి, ఆశ్వాసించు విశదమగు. 6 తేర= అనాయాసము వ్యర్థము 6 తొంగలించు= వర్ధిల్లు అతిశయించు, వికసించు, ప్రకాశించు ప్రసించు

గీ. తొంగనఁగ నవతీర్ణంబు దోఁచెను శయ
నించుటకుఁదోఁచెఁ దొగయన నెగడెభువిని
కుముదమగుచు సమూహమై క్రమమగుచును
కష్టనకు బేరగుచు భవగణవిభంగ. 480

తొంగు= అవతీర్ణము, (దిగుట) శయనించు, తొగ= కుముదము సమూహము క్రమము, కష్టజీవి

క. అంచితముగఁ దొట్టన వ్యా
పించుట ప్రవహించుటకు స్రవించుటకును బూ
ర్ణించుటకుఁ బ్రముఖమునకు స్పృ
శించుటకును స్పృక్కనకును జెల్లె ముకుందా. 481

1 తొట్టు= వ్యాపించు ప్రవహించు స్రవించు, పూర్ణించు ప్రముఖము, స్పృశించుట, స్పృక్క [స్పర్శము]

క వనజాక్షా! తొడరనగా
ననుసర మొనరించుటకును వ్యత్యాసంబ

యొఱ్ఱన సక్త మనుకరించుట
కును బ్రాపించుటకుఁ బేరగును యత్నంబా 482

1 తోడరు= అనుసరమొనర్చుట వ్యత్యాసము సక్తుని (కలసినగి) అనుకరించుట ప్రాపించుట ప్రయత్నము

తే. అవని దోడరనఁగ యత్నమౌను ప్రథమ
మౌను దోడకనఁగా ధేనువౌ గ్రహించు
టాఖ్యజెల్లె నాకర్షించుటౌను తోడి బ
డనఁ జలించుట విభ్రమమునకు శౌరి. 483

తోడరువు=యత్నము ప్రథమము 2తోడక=ధేనువు గ్రహించుట ఆకర్షించుట 3 తోడిబడి=చరించుట- విభ్రమము

తే. తొడుగనఁగ శరసంధానమడరె భూష
ణాదిధారణమునకును భూషాదికమును
కౌను తొనకన విభ్రాంతికలరు మరియు
ఘట జలక్వచిత్పతనమౌ కమలనయన

తొడుగు = శరసంధానము భూషణధారణము భూషణము.
1 తొనక= విభ్రాంతి కుండనుండినీరు తొనుకుట

తే. అవనిఁ దొరఁగన నవతీర్ణమౌ స్రవించు
టౌ పతితమగుఁ బ్రవహించుటౌ మఱి తొలఁ
కాడనఁగఁ జలియించు ప్రకాశమొందు
నతియించగు మునిలోల యమరబంధు. 484

1 తొరఁగు=అవతీర్ణము, స్రవించుట పతితమగుట ప్రవహించుట
2 తొలకాడు=చలించు, ప్రకాశించు, అతిశయించు.

కం. తొలకన దరంగనామము
చెలఁగెను మఱి ఘటజలక్వచిత్పతనంబై

చలియించు టతిశయించుట
కలరె బ్రకాశించుటకును నబుఁదాఢా. 485

1 తొలఁకు=తంగము కుండనుండి నీరు తొణఁకుట, చలించుట అతిశయించుట, ప్రకాశించుట.

కం తొలియన రంధ్రం బగ్రము
తొలియన ప్రథమంబు పేరు తొలువేల్పనఁగా
జలజోదరుడగు దనుజుం
డలరెను తోఁగనగ మగ్నమగు నార్ద్రమగు౯ 486

1 తొలి=రంధ్రము. అగ్రము ప్రథమము 2 తొలువేల్పు=బ్రహ్మరాక్షసుఁడు 3 తోఁగు=మగ్నమగుట ఆర్ద్రము (తడియుట)

కం. నగధర తోఁచన నుదయిం
చగు భావోద్భవము పేరునగు ప్రత్యక్షం
బగు తోఁదెంచన నుదయిం
చగు నాగమనించు దృశ్యమగుటకు బేరా. 487

1 తోఁచు=ఉదయించు తలంపుకలుగుట ప్రత్యక్షము. 2 తోఁదెంచు=ఉదయించుట, వచ్చుట కనిపించుట

గీ. వసుధ తోఁపనగా నుపవనము రక్తి
మంబగును తోయమన నావృతంబు విధము
పక్షమును సమయము పరివారనామ
మగును తోరము వ్రతసూత్ర మధికమౌను. 488

1 తోఁపు=ఉపవనము ఎఱుపు 2 తోయము=ఆవృతము, విధము పక్షము సమయము పరివారము. 3 తోరము=వ్రతసూత్రము, అధికము

గీ. జగతి త్రుంగన నశియించు శకలమగుట
కాను త్రుంగుడనఁగ ప్రళయంబు నాశ

మెసఁగ త్రెళ్ళొనునా నాశకృత్యము కబ
ళించు క్షోభంబునకును స్వాదించుటౌను. 489

1 త్రుంగు=అతిశయించు శకలమగు 2 త్రుంగుడు= ప్రళయము, నాశనము, 3 త్రెళ్ళొను = నాశనముచేయుట కబళించుట, క్షోభము త్రాగుట

గీ. దంటయన ప్రౌఢుఁడు యుగంటు దండ యనఁగ
హారమును ప్రాపగును దండియన సమృద్ధ
మగు ప్రతాపము శౌర్యుడౌ నధికమగును
దండు సేన సమూహమౌ దనుజవైరి. 490

1 దంట=నేర్పరి, జంట. 2 దండ=హారము ప్రాపు. 3 దండి=సమృద్ధము, ప్రతాపము, శౌర్యుడు అధికము. 4 దండు=సేన సమూహము

సీ. దగ పరివారంబు దాహంబునకు జెల్లు
దండము వర్గస్నిగ్ధంబునకగు
దబ్బరయన నసత్యము వంచితుం డాప
దయు వంచనయు నసత్యమున కగును
దయ్యంబన పిశాచి దైవంబు దేవత
దప్పినాఁ గ్రమముగ దాహమౌను
దరియన తీరమౌ మరిసమీపమునకౌ
దళమధికంబు స్నిగ్ధంబునకును
గీ. దాఁగురించనగా తిరోధానమగుట
కౌను వంచించుటౌను దాటన సమూహ
మగు తరించు నుల్లంఘించు టౌను లంఘ
నంబు లంఘించుటకు జెల్లు నలిననాభ! 491

1 దగ=పరివారము, దాహము 2 దండము=వర్గము స్నిగ్ధము. 3 దబ్బఱ=అసత్యము, వంచితుఁడు ఆపద, వంచన, అసత్యమాడువాడు.

4 దయ్యము=పిశాచి దైవము, దేవత 5 దప్పి=శ్రమము, దాహము 6 దరి=తీరము సమీపము 7 దళను=అధికము స్నిగ్ధము 8 దాగురించు=తిరోధానము, వంచించుట. 9 దాటు=సమూహము, తరించుట దుముకు దుముకుట

గీ॥ దాపనంగ భయమునకు సమీపమునకు
నయ్యె దాయయనంగ శత్రువౌను జ్ఞాతి
కౌను దారయనంగ గానమౌ క్రమమునకు
నుదకధారకుఁజెల్లును మదనజనక 492

1 దాపు=భయము సమీపము 2 దాయ=శత్రువు దాయాది 3 దార=గానము క్రమము ఉదకధార

గీ దారియన మార్గమునకౌను ధారణునకు
దనరె దిట్టయనంగను ధైర్యునకును
ప్రౌఢునకు దార్ఢ్యమునకిలఁ బరగె దినుసు
నా ప్రకారము వస్తువౌ నలిననాభ॥ 493

1 దారి=మార్గము ధరించువాఁడు 2 దిట్ట=ధైర్యవంతుఁడు ప్రౌఢుఁడు దార్ఢ్యము 3 దినుసు=ప్రకారము, వస్తువు

సీ॥ దిమ్మయనంగ భ్రమమ్మగు రాశియౌ
దిమ్మనంగను సమూహమ్ము భ్రమము
దుముకన దౌష్ట్యంబు దుష్టముద్ధతి దీమ
సమన ధైర్యం బుపాయమునకౌను
దురమన యుద్ధంబు త్వరితంబునకు జెల్లు
దురునన కరినంబు త్వరితమౌను
దురపిల్లనంగను దుఃఖించుటకును ల
భించుటకౌను తపించుటౌను

గీ॥ దుద్దనంగ నసత్యంబు దోఁచె కమల
కర్ణికకుఁ బేరు జెల్లును కర్ణభూష
ణంబు దుస్తన సుందర మంబరంబు
నకును బేరగు నీరజనయన శౌరి॥ 494

1 తిమ్మ=భ్రమరము రాశి సమూహము, 2 దుదుకు=దౌష్ట్యము దుష్టుఁడు ఉద్ధతి 3 దీమసము=ధైర్యము, ఉపాయము 4 దురము=యుద్ధము త్వరితము 5 దురుసు=కఠినము త్వరితము 6 దుఱపిల్లు=దుఃఖించు లభించు తపించు 7 దుద్ద=అసత్యము తామరపూవుగద్దె కర్ణభూషణము. 8 దుస్తు=సుందరము వస్త్రము

కం॥ దెసయన పార్శ్వము ప్రాపగు
దెసయన రక్షణ మవస్థ దిశకును పేరౌ
వసుమతి దెప్పర మనఁగా
వెస నాపద దుస్సహమ్ము వినుము మురారీ॥ 495

1 దెస=పార్శ్వము ప్రాపు రక్షణము, అవస్థ, దిక్కు. 2 దెప్పరము=ఆపద, దుస్సహమైనది

గీ॥ దేవరయనంగ ప్రభువగు దేవుఁడగును
దొంతరయన పరంపర దోఁచెనూర్ధ్వ
పంక్తియగు దొంతినాఁగను పంక్తియౌను
మరి ఘటాద్యూర్ధ్వపంక్తికౌ మదనజనక। 496

1 దేవర=ప్రభువు, దేవుఁడు 2 దొంతర=పరంపర, ఊర్ధ్వపంక్తి. 3 దొంతి=పంక్తి కుండలున్నగువాని పై వరుస

క॥ దోనయన గిరిపల్వలమౌ
దోనయన తూణీరమౌను దోరయన నధికుం
డును రాజకు యోధవరుం
డును మరి సేనాధినాథుఁడును మురవైరీ. 497

1 దొస= కొండపైనిమడుగు అమ్మలపాది. 2 దొ = అధిరాజు, రౌతు, యోధుఁడు, సేనానాయకుఁడు

క. కమలాక్ష! దొరయునన సా
మ్యము స్పర్శము లభ్యమగు సమానమగుట పే
రమరె దొరలన పతనమిళి
తమగు ననుభవించుటకగు దానవవైరి 438

1 దొరయు=సామ్యము స్పర్శము లభ్యమగుట సమానమగుట 2 దొరలు=పడికలసికొనుట, అనుభవించుట.

సీ. దొసఁగన నాపద యొఁచె విఘ్నంబౌను
దోసంబు పాపమౌ దోషమౌను
ద్రాచినా నధమ మధముఁడు సారంబగు
నట్టాడన చలించు నర్తనంబు
నక్కన నబ్రంబునకు స్వర్ణపత్రంబు
నకు జెల్లు హేమశోభకును జెల్లు
నగరు రాజగృహంబునకు సురాలయమున
కగునట్టి స్థానమౌ నాలసించు
గీ. టౌను ననయన కుట్మలంబౌను పుష్ప
మగును పల్లవమగు ననుచనఁగ పల్ల
వించు ననురాగమగుట రహించు నతిశ
యించుట మనోజ్ఞమగుటకౌ నిందిరేశ. 439

1 దొసఁగు= ఆపద, విఘ్నము. 2 దోసము= పాపము, దోషము 3 ద్రాచి=అధమము, అధముఁడు. 4 నట్టాడు,= చలించుట, నర్తనము 5 నక్కు= అబ్రకము, బంగారురేకు, బంగారుకాంతి 6 నగరు= రాజగృహము, దేవలోకము 7 నటు= స్థానము, ఆలసించుట, 8 నన= మొగ్గ

పూవు, చిగురు 9 ననుచు= చిగిరించుట, అనురాగమగుట, రహించుట, అతిశయించుట, సమ్మోహరమగుట

క. నేరమియన నజ్ఞానము
నేరమియన దోషమగును నేలయనంగన్
ధారుణి దేశస్థానము
నేరుచుననఁ నభ్యసించు నెగడ క్షమయునై 500

1 నేరమి= అజ్ఞానము దోషము. 2 నేల= భూమి ప్రదేశము. 3 నేరుచు= అభ్యసించు క్షమ

సీ. పంచారమన గ వ్యాపక మతిశయమగు
పంటనా కృషియును ఫలితమునకు
బంచు నాజ్ఞాపించు భాగించుటకుఁ బేరు
పంతగించు ప్రతిజ్ఞ పడు విధించు
పండన శయనించు ఫలము పక్వంబగు
పన్రికయనఁగ శయ్య పార్శ్వమౌను
పంతమన ప్రతిజ్ఞ పౌరుషంబు విధంబు
పంతన శుభమగు పరగ ఘనత

గీ పగటనంగ ప్రకాశము ప్రగటనకును
పరగ లావణ్యమునకాఖ్య పగిదియనఁగ
క్రమమునకు కష్టమునకు రాజకరముపేరు
బరగ పరిటించు మాంద్యమౌ భ్రాంతియగును. 501

1 పంచారము= వ్యాపకము, అతిశయము 2 పంట= కృషి, ఫలితము. 3 పంచు= అజ్ఞాపించు, భాగించు 4 పంతగించు= ప్రతిజ్ఞపడు, విధించు 5 పండు= శయనించు, ఫలముపక్వమగుట 6 ప్రిక్క= శయ్య, పార్శ్వము. 7 పంతము= ప్రతిజ్ఞ పౌరుషము, విధము. 8= పంతు శుభము,

ఘనత 9పగటు=ప్రకాశము, ప్రకటన 1 పరి= కఠినము లావణ్యము.
శష్టము, రాజానకిచ్చుపన్ను. 11 పంటించు= మాంద్యము, భ్రాంతి

గీ. సైకమన సూక్ష్మమనఁగ సూక్ష్మత్వమనఁగ
నలరె సొంపన సౌందర్యమగు సమృద్ధి
యగును సంతోషమునకాఖ్య సొగయనంగ
పారవశ్యతకగు మూర్ఛ బడుటకౌను. 502

1 సైకము= సూక్ష్మము, సూక్ష్మత్వము 2 సొంపు= సౌందర్యము
సమృద్ధి, సంతోషము. 3 సొగయు= పరవశమునొందుట, మూర్ఛనొందుట

క. సొమ్మన గోధన మాభర
ణమ్ము ధనముపేరు సొరుగు నా మూర్ఛిల్లునా
మమ్మగు మూర్ఛయు సొలపన
వమ్మెను విముఖంబు పారవశ్యము పేరై. 503

1 సొమ్ము= గోధనము, ఆభరణము, ధనము 2 సొరుగు= మూర్ఛిల్లు
మూర్ఛ 3 సొలపు= విముఖము, పారవశ్యము

క. సమ్మహి సోఁకనగా స్ప
ర్శమ్ము గ్రహావేశమగును రాక్షసుడు పిశా
చమ్మగు సోవ యనంగ శ్ర
మమ్ము పరాక్రమముపేరు మంజులభాషా. 504

1 సోఁకు= స్పర్శము, గ్రహావేశము, రాక్షసుఁడు, పిశాచము
2 సోవ= శ్రమము, పరాక్రమము

క. పంచాయుధభరణా సో
మించనఁగా నగు పరాక్రమించుటకును వ్యా
పించు సదృశమగుట విజృం
భించగు సోమనఁగ నాశపేయు సుగంబా. 505

1 సోమించు= పరాక్రమించుట, వ్యాపించుట, సదృశమగుట విజృంభించుట 2 సోము= నాశనము, సుఖము

గీ. గ్రుక్కనంగ సంకోచించు శోకమగు క్ష
యించుటా నావరించు దుఃఖించు మ్లాన
మగుటకౌను పరాఙ్ముఖ మగుట భీతి
కగును హారాదిసంకీర్ణ మౌను చింత
గనుట మూర్ఛిల్లు బహువాచకమున వళులు 506

1 గ్రుక్క= సంకోచము, శోకము క్షయము, ఆవరించు దుఃఖించు, మ్లానమగు, పరాఙ్ముఖమగు, భీతిపడు, హారాదులు పెనవేసికొనుట చింతించుట, మూర్ఛిల్లుట, బహువచనము నవళులు (గర్భము మీఁదముడుతలు)

గీ. హత్తన లభించు సమ్మేళ నాఖ్య హరువు
నా మనోజ్ఞత యోగ్యత నానము హవ
ణించనఁగ సవరించు ధరించుపే ర
లంకరించుటకాఖ్య జలరుహనేత్ర 507

1 హత్తు= లభించు, సమ్మేళనము 2 హరువు= మనోజ్ఞత, యోగ్యత 3 హవణించు= సవరించు, ధరించు, అలంకరించు

క. హవణిల్లనఁగ ప్రకాశిం
చవును విజృంభించుటౌను హాసన లలితం
బవు సుందరమగు హాయలన
వవు మితమును సంతసమునకాఖ్య మురారీ. 508

1 హవణిల్లు= ప్రకాశించు, విజృంభించు 2 హాసు= లలితమగు, సుందరమగు 3 హాయలు= మితము, సంతోషము.

గీ. చన్గుడుచు గుడ్డు నివుఁకన స్తన్యపాన
మౌను తడవాడు దోఁగు దోఁగాడు దోఁగి

యాడు నంబాడు తడవన నౌనుబూను
కరతలగమనమునకభిఖ్యలు-మురారీ. 509

1 చన్గడుచు, కడుచ, నిముడ= ఇవి స్తన్యపానముపేరులు
తడవాడు, అంబాడు, తడవు= ఇవి కరతలగమనముపేరులు

గీ పారడయు నగ్గువిప్పయు పాలడయన
జాడగన్న శిసుస్వాది శంబుశంఖ
పేళ్లు, బోరుకాడించన చెలగినామ
మూ శిశుస్నానకృత్యం బహార్యభరణ. 510

పారడ, ఉగ్గుచిప్ప, పాలడ= ఇవిపిల్లలకుఁ బాలుబోయుశంఖము
పేర్లు బోరుకాడిచు= పిల్లలస్నానముచేయించు.

క. ననుపన నతిశయమునకా
ననురాగంబును మనోజ్ఞమగుట కగు నయం
బన సుందరంబు లాభం
బును స్నిగ్ధతయును మృదుత్వమును శుభమగుటా. 511

1 ననుపు= అతిశయము, అనురాగము మనోజ్ఞమగు. 2 నయంబు=
సుందరము లాభము, స్నిగ్ధత మృదుత్వము శుభమగుట.

సీ. నలుగన శ్రమపడు నశియించు పీడితం
బగు నల్వు సామర్థ్య మంచితంబు
నలియన సూక్ష్మంబునకు చూర్ణమునకగు
నత్యంతమునకు రోగాఖ్యకలరు
నవ్వన హాసంబునకు వికాసము వికసించుటకు పరిహాసించుటాను
నల్లనా రక్తంబునకు నసితికి నాడు
నాఁ దేశమునకు జనపదమునకు

గీ. నాగవాసంబనంగను నర్తనాది
మేళము నగగును గణికాపాళి కౌను
ద్వారనిగళంబునకుపేరు దనరెనాలి
యనఁగ కుత్సితమునకు మాంద్యంబునకును 512

1. నలుగు= శ్రమపడు నశించు పీడితమగు. 2 నల్వ= సామర్థ్యము అంచితము. 3 నలి= సూక్ష్మము చూర్ణము అత్యంతము, రోగము 4 నవ్వు= హాసము వికాసము, వికసించుట పంహాసించుట 5 నల్ల= రక్తము అసిత వర్ణము 6 నాడు= దేశము, జనపదము 7 నాగవాసము= నర్తనాది మేళము వేశ్యలగుంపు తలుపుగొళ్ళెము 8 నాలి= కుత్సితము మాంద్యము

గీ. నిక్కమన సత్యమునకును నిశ్చయమున
కౌను నిక్కన వర్ధిల్లు నతిశయించు
నున్నతంబగు గర్వంబు నున్నతి యగు
నిజమనంగను సత్యంబు నిశ్చయంబు. 513

1 నిక్కము= సత్యము, నిశ్చయింపఁబడినది 2 నిక్క= వర్ధిల్లు అతిశయించు ఉన్నతంబగు, గర్వంబు ఉన్నతి 3 నిజము= సత్యము నిశ్చయించినది

గీ నిగుడనగా వ్యాపించుట
కగు ప్రసరించుటకు దీర్ఘమగుటకు వర్ధి
ల్లగు యుక్తంబగుటకు త్వర
కగును విజృంభించుటకగు హతదితిజాతా, 514

1 నిడుగు= వ్యాపించుట, ప్రసరించుట, దీర్ఘమగుట వర్ధిల్లుట యుక్తంబగుట, త్వర, విజృంభించుట

గీ. నిచ్చలంబన నచలంబు నిశ్చయంబు
మఱియు నిర్దోషమును నిరంతరము పేరు

దనరె నిట్టయనగ స్తంభమునకు స్థాన
మునకు పేరొప్పెను ప్రవాహమునకు పేరు 515

1 నిచ్చలంబు= అచలంబు, నిశ్చయము, నిర్దోషము నిరంతరము.
2 నిట్ట= స్తంభము, స్థానము, ప్రవాహము

క. కమలాక్షా నిట్టన శు
ష్కమునకు నుపవాసమునకు క్షామమునకు నా
మము నిద్దమనగ స్నిగ్ధ
త్వము స్నేహితమగును కలుషవననిధితరణీ. 516

1 నిట్టు=శుష్క పవాసము, క్షామము 2 నిద్దము=నునువు స్నేహితము

గీ అవని నిప్పచ్చరమన శూన్యము దరిద
మునకు జెల్లెను నిబ్బరమనగ నశ్వ
గతి విశేషంబునకు నధికంబునకును
పేరుజెల్లెను మానిహృత్సారనిలయ. 517

1 నిప్పచ్చరము= శూన్యము, దరిద్రము. 2 నిబ్బరము= అశ్వగతి విశేషము అధికము

గీ. నిబ్బరించనగా నిదానించు నతిశ
యించుటకుజెల్లు నిబ్బరికించునన౯గ
నమరె కరుణించుటకు నుబ్బణమగుటకును
నిమ్మళము స్వస్థమునకగు నిశ్చితమగు. 5 8

1 నిబ్బరించు= నిదానించు, అతిశయించు 2 నిబ్బరికించు=కరుణిం చుట, ఉబ్బుంగుట 3 నిమ్మళము= స్వస్థము, నిశ్చితము

క. నిలుపన స్థిరపరచుటకౌ
నిలుపన స్థైర్యము ప్రతిష్ఠ నిష్ఠ నిరోధం

బల నిలుకడ యన స్థానం
బలరెను స్థైర్యము విరామమగుచు మురారీ 5 9

నిలుపు= స్థిరపరచుట స్థైర్యము, ప్రతిజ్ఞ, నిష్ఠ, నిరోధము.
2 నిలుకడ, స్థానము, స్థైర్యము. విరామము లేనిది.

మ. నెనరాని వ్వెఱనాఁగ భ్రాంతియగుచు న్నిశ్చేష్టయౌ నివ్వటి
ల్లన వ్యాపించు లభించుటౌ నతిశయంబౌ నానుకూల్యంబపే
రును జెల్లెఁ మఱి నీటిఱేడన సముద్రుండౌను పాశాఖ్యయొ
గ్గెను నీరాటయనంగ స్నానము జలక్రీడాఖ్యయౌ మాధవా.

1 నివ్వెఱ= భ్రాంతి నిశ్చేష్ట 2 నివ్వటిల్లు= వ్యాపించు, లభించు
అతిశయము, అనుకూలము 3 నీటిఱేడు= సముద్రుఁడు, వరుణుడు
4 నీరాట= స్నానము, జలక్రీడ

సీ। నీరుపుట్టువనంగ నీరేజమునకు శం
ఖమునకు పేరు కౌస్తుభము పేరు
నీళ్ళాడు ప్రసవించు నాఁజెను స్నానమౌ
నగ్గన చూర్ణంబును మఱిధూళి
నలుము చూర్ణాకృతివఱలెను వధమునౌ
నుడియన నపకీర్తియడరె వాక్కు
నుప లుద్భ్రమించుటౌను మఱి మాంద్యకృతంబు
నసులు లాఘవమగు నుచలనమగు
గీ. నూలుకొనుటన యుక్తమౌను మఱి యుత్స
హించుటకగు నంగీకార మింక నాను
కూల్యమగుటకు జెల్లె నెగులు ననంగ
దుఃఖభావంబు బాధయౌ దురితమూర 521

1 నీరుపుట్టువు=పద్మము, శంఖము, కౌస్తుభము 2 నీర్వాడు=ప్రిసవించు, స్నానము. 3 నుగ్గు=చూర్ణము, ధూళి. 4 నలియు=చూర్ణాకృతిపడ 5 నుడి=అపకీర్తి, వాక్కు. 6 నుపలు=ఉద్యమించుట, యాంద్యప్రుంబని. 7 నునులు=లాఘవము, చలనము 8 నూలుకొను=యుక్తము, ఉత్సహించుట, అంగీకారము, అనుకూల్యము. 9 నెగులు=దుఃఖభావము, బాధ

గీ. అవని నెట్టుకొనన స్థాయియగుట యుద్య
మించుటకు పేరగు నతిశయించుపేరు
మరి బలాత్కరించుటపేరు వఱలె నెట్టు
నానపసరించు నుద్యమనామ మగును. 522

1 నెట్టుకొను=స్థాయియగు, ఉద్యమించు అతిశయించు బలాత్కరించు. 2 నెట్టు=త్రోయుట, ఉద్యమము

గీ, నెత్తమన నక్షకేళికి నెగడె పణము
దనరె మఱి కుధరోపరి స్థలముపేరు
నెప మనఁగవ్యాజమునకాఖ్య నెగడె దోష
మలరె కారణమొప్పె మురారిశౌరి. 523

1 నెత్తము=పాచికలఆట, పణము, కొండమీదిచదరము. 2 నెపము=వ్యాజము, దోషము, కారణము.

క. నెనరనగా ప్రేమంబగు
నెనరనగ కృతజ్ఞతయును నెవ్వన స్థానం
బును స్థైర్యంబు నుపాయం
బును నెయ్యమియన మనోజ్ఞమును స్నేహంబౌ 524

1 నెనరు=ప్రేమము, కృతజ్ఞత 2 నెవ్వ=స్థానము, స్థిరము, ఉపాయము. 3 నెయ్యమి=మనోజ్ఞము, స్నేహము.

క. నిగమాంతవేద్య నెమ్మి య
నఁగ ప్రేమము నిశ్చలంబునకు గన క్షేమం

బగు కేకియు సంతోషం
బగు వంజుళమునకుజెల్లు హాతదితిజారా 525

1 నెమ్మి=ప్రేమము, నిశ్చలము, క్షేమము, నెమిలి, సంతోషము, వంజులవృక్షము

గీ. క్షితిని నెఱపన వ్యాపింపఁజేయు సిద్ధ
పఱచు పూర్ణించు నధికంబువలెనె నెఱయు
ననఁగ పూర్ణంబునకుపేరు వ్యాపనమున
కాఖ్య సిద్ధించుటకునామ మమరె శౌరి 526

1 నెఱపు = వ్యాపింపఁజేయు, సిద్ధపఱచు, పూర్ణించు అధికము
2 నెఱయు=పూర్ణము, వ్యాపకము, సిద్ధించుట.

గీ. నెరవు నెఱా నెఱ నెఱి వరయఁగాను
వ్యాపకము పూర్తివిధియును వ్యాప్తమధిక
మును విశాలంబు యుక్తంబు దనరె నెరస
నఁగ కళంకము రేణువౌ నిగమవేద్య. 527

1 నెరవు నెఱా, నెఱ, నెఱవు, ఇవి సమానార్థకములు వ్యాపకము, పూర్తి, విధి, వ్యాప్తము, అధికము, విశాలము. యుక్తము.
2 నెరసు=కళంకము, రేణువు.

గీ. నెఱియనఁగ ఖగపక్షంబువలెనె సుంద
రంబు నాచారమును వలిథంబు ప్రజ్ఞ
క్రమము న్యాయంబు విధము వక్రిత పరాక్రి
మంబు కేశంబు పూర్తిపే రంబుజాక్ష 528

1 నెఱి=పక్షిరెక్క, సుందరము, ఆచారము, వలిథము. (అందు దాని కొంకకుచ్చెళ్ళు), ప్రజ్ఞ, క్రిమము, న్యాయము, విధము, వక్రత, పరాక్రమము, కేశములు, పూర్తి.

కం. నెలనా మాసము చంద్రుడు
నెలనా స్థానంబు రాక నెల కర్పూరం
బలరె నెలవంకయనఁగా
గలిగెను బాలేందునకు నఖక్షితిపేరై 529

1 నెల=మాసము, చంద్రుఁడు, స్థానము, రాక (పున్నమ) కర్పూరము 2 నెలవంక= బాలచంద్రుండు, నఖక్షతము

క. వనరుహాలోచన నెవ్వయు
ననఁగ దరిద్రం బవగ్రహం బాపదనే
టన నిశ్చయంబు దృఢమున
కనువగు నేయమన స్నేహమగు న్యాయంబౌ 530

1 నెవ్వ=దారిద్రము, అవగ్రహము, ఆపద 2 నేటు=నిశ్చయము దృఢము 3 నేయము=స్నేహము, న్యాయము

క. కాంచనచేలధరా! పచ
రించన ప్రకటించ గనుసరించగును ప్రయో
గించు ప్రవర్తించు ప్రసా
రించుటపేరగు మరి ప్రసరించుటకు నగుఁ 531

1 పచరించు=ప్రకటించు, అనుసరించు, ప్రయోగించు ప్రవర్తించు ప్రసారించు ప్రసరించు

క. భువి, పట్టన కౌశేయం
బవకాశము పుట్టము విషయ మవశ్యకమౌ
నవసరము విస్తృతి గ్రహిం
చవు స్థానము కారణము గ్రహణమగు శౌరీ! 532

పట్టు=కౌశేయము, అవకాశము, వస్త్రము, విషయము అవశ్యము, అవసరము, విస్తృతి, గ్రహించుట, స్థానము, కారణము, గ్రహణము.

గీ. పచ్చనాఁగ హారిత పీత వర్ణములగు
మరకతంబగు పడగ యమరె ధ్వజమున
కును ఫణంబునకును పడయుననఁగా గ
ణించు ప్రాపించుటకుపేరు నెగడె శౌరి 533

1 పచ్చ=ఆకుపచ్చరంగు, పసుపురంగు, మరకతము. 2పడగ=జెండా, పాముపడగ. 3 ఎడయు=గణించుట, ప్రాపించుట

సీ. పదనన సమాఖ్యంబు పరిపాకమునకాఖ్య
సిక్తంబుపేరు ని శితముపేరు
పదరననగు త్వరపడు త్వరవాక్కునా
క్షోభించు చలియించు కోపగించు
పదురు విధము త్వరపడు నధికారమహా
బహువచనంబున త్వరవచనము
పరపన విస్తృతి ప్రవహింపసేయు బా
ణాది ప్రయోగ కృత్యంబు పేరు

గీ. పన్ను నా కృత్యము సిద్ధపఱచు నంచి
తంబగు లభించు యుద్ధాయతంబౌనర్చు
నింక నియమించుటౌ లభియింపసేయు
టౌను రాజ్యకరధనమౌ నంబుజాక్ష. 534

1 పదను=పరిపాకము సిక్తము (చల్లుట) నిశితము (వాఁడి]
2 పదరు=త్వరపడు, త్వరవాక్కు క్షోభించుట, చలించుట, కోపగించుట.
3 పదురు=విధము, త్వరపడు, అధికారము [బహువచనమున] త్వరవచనము.
4 పరపు=విస్తృతి, ప్రవహింపఁజేయు, బాణాదిప్రయోగము 5పన్ను=కృత్యము, సిద్ధపఱచుట, అంచితము, లభించుట, యుద్ధయత్నము, నియమించుట, లభింపఁజేయుట, రాజుకొరకు పన్ను.

క. అంచితముగ పరగన విహ
రించు ప్రసిద్ధంబగు ప్రసరించుటగు ప్రవ
ర్తించు ప్రయుక్తంబగు ప్రవ
హించు ప్రయాణంబగుటకు నెసఁగె మురారీ. 535

1 పరగు=విహరించు, ప్రసిద్ధమగు, ప్రసరించుట ప్రవర్తించుట, ప్రయుక్తమగుట, ప్రవహించుట, ప్రయాణమగుట.

మ. పరినా సేన సమూహ మావృతియగుఁ బంక్త్యాహ్వయంబుఁ గొనెఁ
పరికించన్న పరీక్షసేయుటగు నోపంగ౯ విచారించుటౌ
పరిమార్చన్న వధించు పేరొలయు మఱి౯ భంజించు ఖండించగున్
పరువంబన్నను యౌవనంబు పరిపక్వంబొప్పు ప్రాయం
బగుఁ. 536

1 పరి=సేన, సమూహము, ఆవృతి, పంక్తి, యుద్ధము, 2 పరికించు=పరీక్షసేయుట, విచారించుట. 3 పరిమార్చు=వధించుట, భంజించుట ఖండించుట, 4 పరువము=యౌవనము, పరిపక్వము, ప్రాయము.

గీ. పరిభవించన నతిశయభావమగు ధ
రించు నామంబగు నతిక్రమించు నామ
మమరె పఱియన నన్యంబు నధికమగు స
మూహమునకు నభిఖ్యయా మునివిలోల. 537

1 పరిభవించు= అతిశయము, ధరించుట, అతిక్రమించుట 2పఱి=అ
న్యము, అధికము, సమూహము

క పలుపనఁగ ప్రయోగించుట
పెలువనఁగా తలఁపగును త్వరనామంబౌ
పలుపనఁగ నపసరించుట
పలుపనఁగా విస్తృతియనబడు చోదనమౌ. 538

1 ఒప్ప, =ప్రయోగించుట, తెల్పుట, త్వర, అపసరించుట, విస్తృతి, తోలుకొనిపోవుట.

క. పఱగడయన పార్శ్వంబగు
పఱగడ యితరస్థలంబు పఱగడమల్లా
మఱి పలునా దంతంబగు
వఱలె ననేకంబుపేరు వాసవవినుతా. 539

1 పఱగడ=పార్శ్వము. ఇతరస్థలంబు [రూపాంతరము పరగడము]
2 పలు=దంతము, అనేకము

క. ధర పలుకన వీణాది
స్వరమగు నిందించు నింద వాక్యము బీజాం
తరభాగము పక్షుధ్వని
మరి శకలము వాక్కు విద్య మహి వెలసె హరీ. 540

1 పలుకు=వీణాదిస్వరము, నిందించు, నిందావాక్యము, బీజాంతర భాగము, పక్షుధ్వని, శకలము వాక్కు విద్య

గీ. పల్లటిల్లన చలియించు బరగె రౌద్ర
రక్తిమంబునకగు నసారంబు పేరు
జెల్లె వ్యత్యాసనామమై పల్లటయనఁ
దనరె చలనంబు వ్యత్యాసమును ముకుంద. 541

1 పల్లటిల్లు= చలించుట రౌద్రము రక్తిమము, అసారంబు, వ్యత్యాసము 2 పల్లటి= వ్యత్యాసము, చలనము

క. పసనాఁ జాతుర్యంబగు
పసనా సారము సమృద్ధి పాఁత యనంగన్
వసనము జీర్ణమునకు జే
రెసగె పురాతనముపేరు హేమసుచేలా. 542

1 పస= చాతుర్యము సారము, సమృద్ధి 2 పాఁత= వస్త్రము జీర్ణము, పురాతనము.

గీ. పాటయనఁగ సంగీతమైబరగె విధము
నకు నభిఖ్యయు పాటన నాఁగ నొప్పె
ధర నలంకారమునకు నాదరణమునకు
మఱియు సంస్కారమునకాఖ్య మదనజనక. 543

1 పాట= సంగీతము, విధము. 2 పాటన= అలంకారము ఆదరణము సంస్కారము.

క. కమలాక్ష పాటియన సా
మ్యమునకు పరిమితికభిఖ్య న్యాయమును ప్రమా
ణముపేరుబొందె సామా
న్యమునకు సమమునకునాఖ్య యాశ్రితవరదా 544

పాటి= సామ్యము పరిమితి, అభిఖ్య న్యాయము ప్రమాణము సామాన్యము, సమము

క. నగరాడ్ధర పాటించన
నగును ప్రతీక్షించునామ మగును విచారిం
చగు నాదరించునామం
బగు ప్రాపించుట ధరించుటా భవనాశా 545

1 పాటించు= ప్రతీక్షించుట, విచారించుట, ఆదరించుట ప్రాపించుట, ధరించుట.

సీ. పాటన శ్రమమగు పతనమాపద యగు
పాదాలవాలంబు స్వసమానము
పాడినా ధర్మమా వ్యవహారమగు స్వభా
వమునకుపేరు న్యాయమున కాఖ్య
పాపన కృషిపేరుబరగె వియోగించు
పావనా తారక బాలకాను

పాపటయనఁగను బడెవృశధూమక
వృక్షంబునకు కేశవీధిపేరు

గీ. పామనఁగ ఘర్షణంబు సర్పంబునకగు
పాయనా ఖండమగు నదీభాగమౌను
పాలునాఁగ సమీపంబు భాగమును వ
శంబు క్షీరంబులును తండులంబు లగును 546

1 పాటు= శ్రమ పతనము ఆపద చెట్టుపాదుచేయుఎ స్వస్థము 2 పాడి= ధర్మము వ్యవహారము స్వభావము, న్యాయము. 3 పాపు=కృషి చేయుట, ఎడబాటుకలిగించుట 4 పాప = కనుపాప బాలుడు. 5 పాపట= వృక్షవిశేషము, కేశవీధి 6 పాము= ఘర్షణము, సర్పము. 7 పాయ= ఖండము, నదీభాగము. 8 పాలు= సమీపము భాగము, వశము క్షీరము, తండులములు

గీ. పాళెమన రక్షణము స్వల్ప పట్టణంబు
జెల్లె సైన్యప్రదేశమౌ సేనపేరు
చెలగె పిచ్చలించన ప్రశంసించు భయము
నొందు నతియమొందుటౌ కంధరాంగ. 547

1 పాళెము=రక్షణము, స్వల్పము, పట్టణము సైన్యప్రదేశము. సేన, 2 పిచ్చలించు= ప్రశంశించుట భయమునొందుట, అతిశయ మొందుట

గీ. ధరణి పిడినాఁగ ముష్టియౌ త్సరువు స్త్రీ మృ
గాఖ్య పిమ్మటయన మనోవ్యధయనంత
రంబగును పిఱుదనంగ నితంబమునకు
దనరె మఱియు పశ్చాద్భాగమునకు శౌరి. 548

1 పిడి= ముష్టి కత్తిపిడి, స్త్రీమృగము 2 పిమ్మట= మనోవ్యథ, అనంతరము. 3 పిఱుదు= నితంబము, వెనుకవైపు.

గీ. పిలుకుమారు మృతించుఁ గొప్పెను నశింపు
బరఁగ పిఱువడునా భయపడు పరాఙ్ము
ఖంబగును పిల్లయునఁ బాలికకు కనిష్ఠ
మగు బహువచనము నపత్యంబు పేరు. 549

1 పిలుకుమారు= మరణించుట నశించుట 2 పిఱువడు= భయపడు పెడమొగమగు చిన్నది, పత్యము

క. వనరుహనాభ పిసాళం
బన చోరోపాయము పరిహాసంబగు వ్యా
పనమగు వికాసనామం
బును మరియు ప్రకాశమగును పుణ్యచరిత్రా. 550

1 పిసాళము= చోరులఉపాయము పరిహాసము, వ్యాపనము, వికాసము, ప్రకాశము

గీ. క్షితి పిసాళియనఁగ ప్రకాశితయు వ్యాప
కత్వమగును చోరోపాయకంబు పేరు
పుట్టనాఁగ జన్మస్థానము మరి స్వల్ప
కుంజమగును వల్మీకమహా కుంజరనుత. 551

1 పిసాళి= ప్రకాశము వ్యాపకము చోరోపాయము 2 పుట్ట= జన్మస్థానము స్వల్పమగుకుంజము వల్మీకము

సీ. పుయిలోటనాఁ బరాఙ్ముఖ మగుటకు పేరు
తనరెను సంకోచమునకభిఖ్య
పురణించుననపేరు బుట్టె పురాయించు
చెల్లె జృంభించు వర్థిల్లుటకును
పురియన వ్యాపకంబును రశ్మిసంబంధ
మునగు కేకీపింఛమునకు పేరు

పురుడనఁగ సమానమునకు జాతాశౌచ
మమరె జాతాశౌచమునకు పేరు

ఆ. పూఁటనా సంధ్యకును దినంబునకు కాల
మునకు నామంబు జెల్లెను పూచుననఁగ
వెలసె నిస్సారమగుట పుష్పించుటలరె
పూరియనఁగ మృగసస్యమును తృణంబు. 552

1 పుయిలోటి = పరాఙ్ముఖము, సంకోచము 2 పురిణించు (రూ) పురాయించు = విజృంభించుట, వర్ధిల్లుట 3 పురి = వ్యాపకము ప్రాదురొక్క పురి నెమలిపించము 4 పురుడు = పాటి జాతాశౌచము జాతాశౌచము కలుగుట 5 పూఁట = సంధ్య దినము, కాలము 6 పూచు = నిస్సారమగుట, పుష్పించుట 7 పూరి = మృగసస్యము తృణము.

క. ధరబూపయనఁగ శిశువగు
తరుణము నవజాలకంబు తారక పేరా
మరి పూనన యత్నించుట
ధరియించు వహించు పేరు దనరెముకుందా. 553

1 పూప = శిశువు తరుణము, క్రొత్తమొగ్గ చుక్క 2 పూను = యత్నించుట ధరించుట వహించుట

క. నగధర పెంపన గౌరవ
మగును మహత్త్వంబు పేరు నతిశయనామం
బగును సమృద్ధియు నాశం
ఒగు నాశముచేయుటకు విహంగతురంగా. 554

1 పెంపు = గౌరవము, మహత్త్వము, అతిశయము సమృద్ధి, నాశనము, నాశనముచేయుట.

గీ. పెక్కుతయన నాధిక్యంబు పేరు వ్యర్థ
నమగు పెడయనఁగ విపరీతము పురాత

నంబు జ్యేష్ఠత్వమగు పెరనాఁగమధుజ
నిత గృహంబగు నన్యమౌ దితిజవైరి. 555

1 పెక్కు-వ=అధిక్యము, వ్యర్థము 2 పెద=విపరీతము పురాతనము జ్యేష్ఠత్వము. 3 పెర=మధుజనితగృహము (కల్లఁగడి) అన్యము.

గీ. పెనకువయనంగ యుద్ధంబుపేరు మేళ
నంబగు వివాదబాహుయుద్ధంబు నావ
రింపగును పెనఁగన నావరించు ప్రతివ
చించు మేళనకృతి యొనరింపఁబోను. 556

1 పెనకువ=యుద్ధము మేళనము, వివాదము, బాహుయుద్ధము, ఆవరించుట, 2 పెనఁగు=ఆవరించుట, ప్రతివచనము నొసఁగుట, మేళనము చేయుట

గీ. పెరుఁగనగ దధినామమౌ వృద్ధిబొందు
పేరగును పెఱుగన విజృంభించునామ
మగును యత్నించుటౌను పెల్లనఁగ నతిశ
యంబు నాధిక్యమత్యంతమౌను శౌరి. 557

1 పెరుఁగు=దధి వృద్ధినొందుట, 2 పెఱుఁగు=విజృంభించుట, యత్నించుట. 3 పెల్లు=అతిశయము, అధిక్యము, అత్యంతవ

క. పెలుచన నతిశయంబై
యలరెను కాఠిన్యమునకు నాగ్రహమునకుఁ
జెలగె నాధిక్యనామము
పెళుచనఁగా మూర్ఖుడౌను విరసమగు హరీ. 558

1 పెలుచ=అతిశయము, కాఠిన్యము, ఆగ్రహము, అధిక్యము, 2 పెళుచు=మూర్ఖుఁడు, విరసమగుట.

గీ. పేదటిమనా దరిద్రమౌ భీరువౌను
పేరిమియన నతిశయము గౌరవంబు

హైఁడినా స్వర్ణము ధనంబు పైకొనన న
తిక్రమించు లభించు యత్నించు వ్యాప్తి 559

1 పేదతిమి=దరిద్రము పిఱికివాఁడు 2 పేర్మి=అతిశయము గౌర
వము 3 హైఁడి=బంగారము, ధనము. 4 పైకొనన=అతిక్రమించు, లభించు
యత్నించు వ్యాప్తి

క. మనసిజజనకా. పొంగా
రన పొంగన నతిశయించుటఁ గర్వించు
ట్బణపుగు వర్థిలు జృంభిం
చును సంతోషించుపేరు చూపడె శౌరీ. 560

1 పొంగారు పొంగు=అతిశయించుట, గర్వించుట ఉప్పొంగుట,
వర్థిల్లుట, జృంభించుట, సంతోషించుట

క. కమలాక్షా పొందన స్నే
హము ప్రాపించగును సంధియగు ప్రాప్తి యభే
దము స్నేహితుండు ననకూ
లము మేలనమగుటకాఖ్య లక్ష్మీనాథా 561

1 పొందు=స్నేహము, ప్రాప్తించుట ప్రాప్తి, అభేదము, స్నేహి
తుఁడు, అనుకూలము మేలనము

క. జగతిని పొంపిరిపోవన
నగును గుణోత్పత్తి వర్థిలాఖ్య విజృంభిం
చగు సంతసించు వ్యాపిం
చగు నింక బ్రిసిద్ధికెక్కు నతిశయమొందన్ 562

1 పొంపిరిపోవు=గుణోత్పత్తి వర్థిల్లుట, విజృంభించుట, సంతసిం
చుట, వ్యాపించుట, వృద్ధికెక్కుట, అతిశయించుట

గీ, పొక్కయన నవధి యుపాయమునకు జెల్లు
పొక్కనగ దుఃఖమగు భయంబును దపించు

టాను చర్మరోగవిశేషమా పొగడిత
యనఁగ కీర్తికి స్తుతికాహ్వయంబు శౌరి. 563

1 పొక్క=అవధి, వుపాయము. 2 పొక్కు=దుఃఖము, భయము, తపించుట, చర్మరోగము, 3 పొగడిత=కీర్తి, స్తుతి.

గీ. పొదిరనఁగ దీర్ఘమగు గర్వమున కభిఖ్య
వెలసె తీక్ష్ణగంధంబు పేరొలసె పొచ్చె
మనగ కపటంబగును న్యూనమగును పొటక
రించనగ వర్ధిలు నతిశయించు శౌరి 564

1 పొగరు=దీర్ఘము, గర్వము, తీక్ష్ణగంధము, 2 పొచ్చెము=కపటము, తక్కువగుట, 3 పొటకరించు=వర్ధిలు, అతిశయించు.

క. విను పొటమన నాసాపుట
మును పుష్పాద్యుద్భవంబు పొడతెంచనగా
గుణజననం బుదయించుట
యును పొడవడఁగన నశించుటొప్పె మృతించొ. 565

1 పొటము=నాసాపుటము, పూవులపుట్టుక, 2 పొడతెంచు=గణోదయము, ఉదయించుట 3 పొడవడగు=నశించుట,మరణించుట.

గీ. పొడుగనఁగఁజెల్లె నౌన్నత్యమునకు దీర్ఘ
మునకు నుత్కృష్టమున కాఖ్య పొత్తనఁగ
స్నేహమగు నవిభక్తతచెల్లె సంగ
తంబు సంగతి నామమా దానవారి. 566

1 పొడగు=ఔన్నత్యము, దీర్ఘము, ఉత్కృష్టము. 2 పొత్తు=స్నేహము, అవిభక్తత, స్నేహము. కలసియుంట.

గీ. పొదియనంగ శస్త్రన మూలమా స
మూహమగును తూణీరమై పొసఁగను పొద

పెట్టనఁగ నారోపించు పుట్టిపేరు
మఱియును చించుపేరగు మదనజనక. 567

1 పొది=పశుస్తనమూలము, సమూహము, అంబులపొది 2 పొడ వెట్టు=ఆరోపించుట,చించుట,

గీ. పొదుగనఁగ నాచ్ఛాదనమునగు ఖచిత
మగును పక్షిప్రసూత చిహ్నంబుపేరు
జెల్లె పొనుపడుననఁగ నిస్తేజమగును
వ్యర్థమగుటకు పేరగు వారణమగు. 568

1 పొదుగు=ఆచ్ఛాదనము, ఖచితము,పక్షులప్రసూతిచిహ్నము 2 పొను పడు=కాంతిమాయుట, వ్యర్థమగుట, అడ్డుపడుట.

క. పొరయునన ప్రాప్తమగు పెర
డరయ తిరోహితమగుటకు నగును లభించా
పొరియన బలియత్యంతము
మరి దృఢముగ కఠినమునకు మన్మథజనకా. 569

1 పొరయు=ప్రాప్తమగుట, పెరఁడు, చాటువడుట, లభించుట 2 పొరి=బలి, అత్యంతము, దృఢము, కఠినము.

క. పొరయన వళియగు దర్వీ
కరకంచుకమునకుపేరు కదళీపత్రా
వరణము పొన్నయన మనో
హరమగు పున్నాగవృక్షమగు సురపాలా. 570

1 పొర=వళులు,పాముకుబుసము,అరటియాకులఆవరణము 2పొన్న=మనోహరము,పున్నాగవృక్షము.

గీ. పొరిఁగొనఁగ నాశముఁజేయు వధియించు
పొరుగనఁగ సమీపమునకు పార్శ్వ
భువికి పేరుజెల్లు పొలపమన ప్రకాశ
మగును వాసనయగు వ్యాప్తమగును. 571

1 పొరిగొను=నాశనముచేయుట, వధించుట, 2 పొరుగు=సమీపము పార్శ్వము. 3 పొలపము=ప్రకాశము, వాసన, వ్యాప్తమగుట.

క. పొలమనగా సస్యోర్వర
పొలమనగా తృణసమృద్ధిభువియావిధమా
పొలమన సూచన గామము
పొలమన విపినము ప్రదేశమునకాఖ్య హరీ. 572

1 పొలము=పైరుగలభూమి, గరికగలభూమి, విధము, సూచన, గ్రామము, విపినము, ప్రదేశము.

గీ. క్షితిని పొలయుననఁగ ప్రవేశించు సంచ
రించు వ్యాపించుటౌ సమీపించుటౌను
పొలసనఁగ పొలయన మాంసమునకు మాంస
గంధమునకును మత్స్యశల్కమున కాఖ్య. 573

1 పొలయు=ప్రవేశించు, సంచరించు, వ్యాపించు, సమీపించు. 2 పొలసు. పొల=మాంసము, మాంసగంధము, చేపకనిచర్మము.

క. పొలయినా మృతి నాశము
పొలయునన నశించుట మృతిబొందుట పేరౌ
పొలుచన ప్రత్యక్షము స్థిర
మలరెను పూజ్యమగు దృశ్యమగుటకు పేరై 574

1 పొలయిక= మృతి, నాశనము, 2 పొలియు=నశించుట, మృతినొందుట, 3 పొలుచు=ప్రత్యక్షము, స్థిరము కనిపించుట

గీ. అవని పొలిపోవునా వ్యర్థమగుట భంగ
పడు నశించు మృతించు పేరడరె పొసఁగు
నాలభిం చనుకూలించు నామ మమరి
పాప్యమగు పూజ్యమునకగు పంకజాక్ష. 575

1 పొలిపోవు,= వ్యర్థమగుట, భంగమగుట, నశించుట, మరణించుట.
2 పొసఁగు= లభించు, అనుకూలించు. చేరఁదగినది. పూజనీయమైనది.

గీ. పోఁడియన పూజ్య మంచితంబును మనోజ్ఞ
మౌను పోఁడిమినాఁగ సౌఖ్యంబు విధము
పూజ్యమగు సంపదకు పేరు పోకడయన
గలిపరివర్తన నాశంబు గమనమగును॥ 576

1 పోఁడి=పూజ్యము, అంచితము, మనోజ్ఞము. 2 పోఁడిమి=సౌఖ్యము, విధము, పూజ్యము సంపద, పోకడ, కలివర్తనము, నాశనము, గమనము.

గీ. పోకయన గమనము పేరుబుట్టె బహువ
చనమునను కపటపరివర్తనము మఱి పరి
వర్తనమగు పోటనఁగ నుల్బణము రణము
శౌర్య మాయుధ ముఖఘాత జలదమూర్తి॥ 577

1 పోక=గమనము, (బ. వ) కపటవర్తనము, ప్రవర్తనము. 2 పోటు= ఉల్బణము, యుద్ధము శౌర్యము, ఆయుధపుదెబ్బ.

కం. పోరామియనఁగ స్నేహము
పేరగు సంకటమునకును బేరాప్తతయౌ
పోరచియన వ్యర్థము ని
స్సారం బుపహారమౌను సారసనాభా। 578

పోరామి= స్నేహము, సంకటము, ఆప్తత. 2 పోరచి= వ్యర్థము నిస్సారము, ఉపహారము,

కం. పోరన కలహము యుద్ధము
పొంన కలహించు యుద్ధమును జేయుటకౌ

పోరితమన కలహంబగు
పోరితమన స్పర్థకాను బుధనుతచరణా. 579

పోరు= కలహము, యుద్ధము- కలహించుట- యుద్ధముచేయుట
2 పోరితనము= కలహము, స్పర్థ.

గీ. పోరువయనంగ నుత్తరీయమునకు నాహ్వ
యంబగు కదళీపత్రమూలావరణము
పోలనఁగ యుక్తమగుటకు పూజ్యమగుట
కాను శక్యమగుట సామ్యమగుట కాఖ్య. 580

1 పోరువ= ఉత్తరీయము, అరటియాకుల మొదటిబోదె. 2 పోలు= యుక్తమగు, పూజ్యమగు, శక్యమగు, సామ్యమగు.

సీ. పోసనమన లేప్యమును కాంతి క్షీరమా
పోహణప్రాఘత్యమును ఘటనయు
ప్రబ్బన వ్యాపించు వర్తిల్లు నతిశయ
మొందువర్ధిలు నింద నిందసేయు
ప్రల్లదంబనఁగ దుర్భాషణంబగును పా
రుష్యంబు దుష్కృత్యరూపమాను
ప్రాతనా, బూర్వంబు బరగె పురాతన
మలరెను భృత్యునకాఖ్యయయ్యె

గీ. ప్రాబడనఁగ సిద్ధించు పురాతనమగు
టానుప్రామన నాచ్ఛాదమాను మార
ణమగు ఘర్షించుటకు మీలనంబు లేప
నమువసనమలినక్షాళనంబు శౌరి 581

1 పోసనము=లేప్యము, కాంతి, క్షీరము. 2 పోహణ= ప్రాఘత్యము ఘటనము, 3 ప్రబ్బు= వ్యాపించు, వర్తిల్లు, అతిశయమొందు, వర్ధిల్లు, నింద, నిందజేయు. 4 ప్రల్లదము= దుర్భాషణము, పారుష్యము, దుష్కృత్య

రూపము. 5 ప్రాఁత= పూర్వము, పురాతనము, భృత్యుఁడు. 6 ప్రాబఁడు= సిద్ధించు, పురాతనమగు. 7 ప్రాము= ఆచ్ఛాదనము, మారణమగు, ఘర్షించుట' మాయుట, పూయుట, వస్త్రపుమలినముకడుగుట,

గీ. ప్రిదులనఁగ చ్యుతమగుట పూయించు న్యూన
మపసరిల్లాఖ్య ప్రెగ్గడ యనఁగ మంత్రి
యౌను యువరాజు ప్రేముడించన ప్రియపడు
బాధపడు శోకమందుటా భవవినాశ. 583

1 ప్రిదులు= చ్యుతమగుట, పూలు పూయుట, న్యూనము, అపసరిల్లు. 2 ప్రెగ్గడ= మంత్రి యువరాజు, ప్రేముడించు, ప్రియపడు, బాధపడుఁ శోకముండుట.

కం భువి ప్రొద్దన కాలంబు ప్ర
సవదినమగు దినము పేరు సమయము పేరా
రవియగును నుషఃకాలం
బవు బంతియనంగ పఙ్క్తియగు కందుకమా 583

1 ప్రొద్దు= కాలము, ప్రసవదినము, సమయము, సూర్యుఁడు, ఉషఃకాలము. 2 బంతి= వరుస, కందుకము.

గీ. బంటనఁగ శిష్యుఁడౌను సేవకుడు శూరు
డగును బగిసియు బైసియనఁగను గౌర
వంబు భాగ్యంబునకుఁజెల్లు బచ్చెన యన
బరగె లేప్యము శుక్లాది వర్ణము హరి. 584

1 బంటు= శిష్యుఁడు, సేవకుఁడు, శూరుఁడు. 2 బగిసి, బైసి= గౌరవము, భాగ్యము. 3 బచ్చెన= లేప్యము, తెలుపుమొదలగురంగులు.

సీ. బడియన క్రమమగు పాఠశాలయును వ
శ్చాదర్థమగును నిశ్చయము పేరు
బడుగన కృశము శవం బశక్తుడు బన్న

మన నవమానమగా నాపదయగు
[4]బరియన రేఖయగా పార్శ్వమగా చోరుడగా
నంకుశంబగు శత్రునాహ్వయంబు
[5]బరిగోలయన సృణి బాణమగును [6]బలిత
మన బలిష్ఠము స్థూలమునకు బేరు

గీ. [7]బలువనంగ నధికంబగు బలము పేరు
జెల్లె [8]బాగన విధమగు క్షేమమగును
సుందరంబగు [9]బామన శోకమునకు
జన్మమునకాఖ్య జెల్లెను జలజనయన. 535

1 బడి= క్రమము, పాఠశాల, వెంబడి, నిర్ణయము. 2 బడుగు= కృశము, శవము, అశక్తుఁడు 3 బన్నము= అవమానము, ఆపద. 4 బరి= రేఖ, పార్శ్వము, చోరుఁడు. అంకుశము, శత్రువు. 5 బరిగోల= సృణి (అంకుశము) బాణము. 6 బలితము= బలిష్ఠమైనది, లావైనది. 7 బలువు= అధికము, బలము, 8 బాగు= విధము, క్షేమము, సుందరము, 9 బాము= శోకము, జన్మము.

గీ. [1]బారియన హింసయగును నిర్బంధము కరి
నిగళమగును [2]బారాదియనగ ననేక
మునకు నధికంబునకుపేరు దనరె [3]బాస
వాలనంగ ఋషి దేవత వఱలె శౌరి 536

1 బారి= హింస, నిర్బంధము, ఏనుగుసంకెళ్ళు. 2 బారాడి= అనేకము అధికము. 3 బాసవాలు= ఋషి. దేవత.

గీ. [1]బాసయనంగ ప్రతిజ్ఞయగా భాషయగు ప్ర
మాణమగును సంకేతమగా మఱి వ్రతమగు
బింకమన గర్వమగు వృథం బింక నున్న
తంబగుటకాఖ్య జెల్లెను దానవారి 587

బాస= ప్రతిజ్ఞ, భాష, ప్రమాణము, సంకేతము, వ్రతము. 2 బింకము= గర్వము, దృఢము, ఉన్నతము.

క. నిగమాంతవేద్య బిడ్డయు
నగ బాలుండగు సుపుత్రినామము పుత్రుం
డగు బిత్తరమన చంచల
మగును ప్రకాశము విలాసమగు సరసంబౌ 588

1 బిడ్డ= బాలుఁడు, పుత్రిక, పుత్రుఁడు. 2 బిత్తరము= చంచలము, ప్రకాశము, విలాసము, సరసము.

గీ. బిమ్మిటియన సంకోచమ్ము వివశమౌను
బిరుదనఁగ శౌర్యచిహ్నంబు పేరు శూరు
డగు సమర్థంబగును బుజయనఁగ భుజము
కుండలీకరణంబగు కోమలాంగ. 589

బిమ్మిటి=సంకోచము, వివశము. 2బిరుద= శౌర్యచిహ్నము, పేరు, శూరుఁడగుట, సమర్థము. 3 బుజ= భుజము, కుండలీకరణము.

గీ. బిల్లయనగను రవిశశిబింబము లుప
ధానమగు మణివర్తులత్వంబు పేరు
బరగె లోహాదివస్తుల పత్రికాఖ్య
జెల్లె ఖండమునకు పేరు శేషశయన 590

1 బిల్ల= రవిశశిబింబములు, ఉపధానము, (బిందు) గుండ్రమైనది, లోహపుపతకము, ఖండము.

గీ. అంధ్రమున బుడిబుడియన నల్పమౌను
సంభ్రమించుటకౌ బురసాయనంగ
హేమతంతువు కౌశేయనామ మమర
యరుణకౌశేయమున కాఖ్యయగు ముకుంద 591

1 బుడిబుడి=అల్పము, సంభ్రమించుట. 2 బురసా= బంగారుతీఁగ, పట్టువస్త్రము.

గీ. బూటకంబన బూకనాఁ బొసగె మాయ
వంచనకుపేరు బూమెనా వంచనాఖ్య
యగు కపటవేషమును మాయయగును బెంగ
యనఁగ నార్తధ్వనికి విరహాగ్ని కౌను. 592

1 బూటకము, బూక= మాయ, వంచకుఁడు. 2బూమె= వంచకుఁడు కపటవేషము, మాయ. 3బెంగ= ఆర్తధ్వని, విరహాగ్ని.

గీ. వసుధ జెగ్గిల్లనఁగ పరవశమగు భయ
పడును చింతించు చలియించు బరగ బెట్టి
దమన కఠినంబు క్రౌర్య ముద్ధతము బహువ
చనమునను నిష్ఠురోక్తులౌ జలదగాత్ర 593

జెగ్గిల్లు= పరవశమగు, భయపడు, చలించు. 2 బెట్టిదము= కఠినము క్రౌర్యము, ఉద్ధతము, (బహువచనమున) నిష్ఠురోక్తులు,

కం జగతిని బెట్టన గౌరవ
మగు దృఢమునకాఖ్య యతిశయము నుద్ధతిపే
రగు బెడఁకన బెణఁకనగా
నగు చలనము నపసరిల్లుటాఖ్య మురారీ. 594

1 బెట్టు= గౌరవము, దృఢము, అతిశయము, ఉద్ధతి, బెడఁకు, 2బెణకు= చలనము, అపసరిల్లుట.

గీ. బెడఁగన మనోజ్ఞ మధికంబు పేరు సుంద
రము విలాసంబగును బెడిదమన బేడి
దంబనఁగ కఠినం బధికంబు పరుష
వచనము భయంకరంబగు వాసుదేవ 595

బెరఁగు=మనోహరము, అధికము, సుందరము, విలాసము. 2 బెడిదము, బేడిదము= కఠినము, అధికము, పరుషవచనము, భయంకరము.

గీ. బెడియునన బెసుకనఁగను వికలమగుట
కగును దోషంబగు బెరయు ననలభించు
మఱియు ప్రాపించు వ్యాపించు వఱలె బెఱకు
నాఁగ భేదంబగు ప్రయోజనంబగు హరి 596

1 బెడియు, బెసుకు= వికలమగుట, దోషము. 2 బెరయు= లభించు ప్రాపించుట, వ్యాపించుట. 3 బెఱకు= భేదము, ప్రయోజనము.

కం బేరజమన కుత్సితునకు
పేరు కపటవర్తనంబు పేరు పరుషవా
క్కారా బైసియనంగను
గౌరవమగు భాగ్యమగును ఘనరుచిదేహా. 597

1 బేరజము= కుత్సితుడు, కపటవర్తనము, పరుషవాక్కు, 2 బైసి= గౌరవము, భాగ్యము.

గీ. బొట్టనంగ ననుస్వారమును జలాది
బిందువగును మంగళసూత్ర భృత్సువర్ణ
పత్త్రమగు తిలకము పేరు బరగె బొమయ
నంగ ప్రతిమయు భ్రూవగు నలిననాభ 598

1 బొట్టు= అనుస్వారము, జలబిందువు, మంగళసూత్రము, తిలకము 2 బొమ= కన్నుబొమ, ప్రతిమ.

కం మురహర బొమ్మయనంగను
బిరుదాంకంబగును ప్రతిమ పేరగు భ్రూవా
నగసిజగర్భుం డల్పం
బరయఁగ నవమానచిహ్నమగు నాంధ్రమునన్ 599

1 బొమ్మ= బిరుదాంకము, ప్రతిమ, కనుబొమ్మలు, భ్రష్ట అల్పము, అవమానచిహ్నము.

గీ. బొరియనా రంధ్రమును గర్తమును బలంబు
బరగె బోటన ధూర్తుడౌ ప్రౌఢునకు న
భిఖ్య కుధరోపరిస్థలి పేరు బోన
మనఁగ భోజనమగు నన్నమౌను శౌరి 600

1 బొరియ= రంధ్రము, కలుగు, బలము. 2 బోటు= ధూర్తుఁడు, ప్రౌఢుఁడు, కొండపైనిగలతావు. 2 బోనము= భోజనము, అన్నము.

మ. వసుధన్ బోయనం గిరాతకుఁడుకై వర్తుండగున్ బ్రాఁతినాఁ
బొసగెన్ బ్రేమము దుర్లభంబధికమై బ్రుంగన్ని గూఢస్థలం
బెస మగ్నంబగు మందునాగను జ్వలించీర్ష్యాదితాపంబు పే
రెనగెన్ మంతనఁగా బ్రసిద్ధియగు మంత్రమందు మంత్రంబగున్

1 బోయ= కిరాతుఁడు, చేఁపలబట్టువాఁడు. 2 బ్రాఁతి= ప్రేమ, దుర్లభము, అధికము. 3 బ్రుంగు= గూఢస్థలము, మగ్నమగుట, మండించుట, మఁడుట, ఈర్ష్యాదులవలనితాపము. 4 మంతు= మంత్రి, మంత్రము.

గీ. మంతనంబన గోప్యమేకాంతమగును
మఱియు నాలోచనంబగు మందయనగ
గోష్ఠమగు పశుబృందమౌ ఘోషమౌను
మందటయన సన్నిధికి నమ్రితకుపేరు 602

1 మంతనము= రహస్యము, ఏకాంతము, ఆలోచనము. 2, మంద= కొట్టము, పశుసమూహము, గొల్లపల్లె. 3 మందట= చేరువ, అడకువ.

గీ. మందలయనంగ సన్నిధి మాడ్కిమనుగ
డగునుమందెమేలమన స్నేహ మనురాగ
మగు నుపేక్షయు మక్కళించనఁగను సవ
రించు సదృశ మావర్తించు కాంచె పేరు 603

1 మందల= సన్నిధి, మాటిక, బ్రదుకుదెరువు. 2 మందమేలము= స్నేహము, అనురాగము, ఉపేక్ష. 3 మక్కళించుట= సవరించుట, సత్కరించు, ఆవర్తించుట.

కం. జగతిని మక్కన మలినం
బగు కాంతి విహీనమగుట కాఖ్యయగు మృతిం
చగు రోగపీడితంబగు
మగటిమిపుంసత్వమగును మఱి పౌరుషమా 604

1 మక్కు= మలినము, కాంతివిహీనమగుట, మరణించుట, రోగము చేబాధింపబడుట. 2మగటిమి= మగతనము, పౌరుషము.

కం. మగఁడన పతి పురుషుడు రా
జగును మహాశూరునాఖ్యయగు మచ్చికనా
నగు మోహాంబ్వాసక్తియు
మగపాడియనంగ శౌర్యమగు నుపరతియౌ 605

1 మగఁడు= పతి, పురుషుఁడు, రాజు, మహాశూరుఁడు, 2మచ్చిక= మోహము, ఆసక్తి, 3 మగపాడి=శౌర్యము, ఉపరతి.

గీ. ఉర్వ్య మచ్చన పారవశ్యౌషధియగు
సౌధమగు మట్టమనంగ హ్రస్వంబు న్యూన
మగును పరిమితియౌను మట్టాడనంగ
సంచరించుటకౌను వ్యాపించుటౌను 606

1 మచ్చు= పారవశ్యౌషధి, సౌధము, 2 మట్టు= హ్రస్వము. తక్కువ, పరిమితి. 3 మట్టాడు= సంచరించుట, వ్యాపించుట.

కం. ధరమడుఁగన నుపశాంతియుఁ
బరిశుద్ధాంబరము హ్రాదము పద్మాకరమౌ
పరిశుద్ధము తాంబూలం
బరయఁగ నమ్రమగుపేరు హాటకచేలా 607

1 మడుంగు = ఉపశాంతి, పరిశుద్ధాంబరము, హ్రదము, సరస్సు, పరిశుద్ధము, తాంబూలము, నమ్రత్వము.

గీ. అవని మడఁకయనంగ పర్ణాది యోజ
యౌను బద్ధబువభహలమౌను మడఁగ
నంగ నమవమావృతనామము మడ
వన విముఖమగు నిష్ఫలమౌను శౌరి. 608

1 మడఁక, = ఆకులుమున్నగునవిమడుచుట. ఎద్దులుగట్టిననాగలి 2 మడఁగు = అడఁగియుండుట, మరలుట. 3 మడవు = విముఖమగుటఁ నిష్ఫలము.

గీ. మడియనంగ కేదారనామంబు శుద్ధ
వస్త్రమునకాఖ్య మదినాఁ గవఱలె బుద్ధి
మనము వెలుగొందె మనుగడ యనఁగజీవ
నంబు జీవనోపాయమౌ నలిననాభ. 609

1 మడి = వరిమడి 2 శుద్ధవస్త్రము. మది = బుద్ధి మనస్సు, 3 మనుగడ = జీవనము, జీవనోపాయము.

కం మనునా వర్తిలు మృత్తిక
యును జీవంచగును ఋష్య ముర్వికి పేరౌ
మనికియన వసించుట జీ
వనమగు జీవించుటౌను వాసస్థలమౌ. 610

మను = మట్టి, జీవము, ఋష్యమను జంతువు, భూమి. 2మనికి = జీవనము జీవించుట, నివాసస్థలము.

కం మనువన భర్తయగుఁ జీ
వనమగు మరణించు పతినివరియించగు వ
ర్తనమగు మన్నన మృత్తు న
వనికిని ఋశ్యమృగమాఖ్యవఱలె మురారీ. 611

1 మనువు=భర్త, జీవనము, మరణించుట, భర్తనువరించుట, వర్తనము. 2 మన్ను=మృత్తిక, భూమి, ఋశ్యమృగము.

గీ. మబ్బనంగను మేఘనామంబు తిమిర
మునకభిఖ్యయు నజ్ఞానమునకు పేరు
మరులునాఁగ పిశాచనామంబు మోహ
మునకు పేరగు భవనామవనధితరణి. 612

1 మబ్బు=మేఘము, చీకటి, అజ్ఞానము. 2 మరులు=పిశాచము, మోహము.

గీ. మఱపనఁగ విస్మృతియగు ప్రమాదమగును
పారవశ్యంబు నజ్ఞాన భావమగును
మాఱుఁగనఁగ గూఢమునకు నామము తిరోహి
తంబు సంతాపమొందుట నంబుజాక్ష 613

1 మఱపు=మఱచిపోవుట, పొరపాటు, పారవశ్యము, అజ్ఞానభావము. 2 మఱుఁగు=గూఢము, చాటునకుఁబోవుట, సంతాపమొందుట.

కం అంచితముగ మలయుననగ
సంచారం బుద్యమించు సంకీర్ణము వ్యా
పించు తపించగు నుద్రే
కించగు నాంధ్రమున కలుషగిరి వజ్రపదా 614

1 మలయు=సంచారము, ఉద్యమించుట, సంకీర్ణము, వ్యాపించుట, తపించుట, ఉద్రేకించుట.

కం మసకవయన స్వల్పాసిత
మెసగె ప్రదోషాంధకార మిటుల మసకయా
మసకంబన సంభోగము
వెస సంభోగేచ్ఛపేరు వెలసె మురారీ 615

1 మసక=కొంచెము తెలుపురంగు, సాయంకాలానంతరపుచీఁకటి, సంభోగము, సంభోగేచ్ఛ.

కం॥ ఖగపతి వాహన మసలు న
నగ విహరించుట జలలేప నం బాలస్యం
బగు నావర్తించుట పే
రగు మస్తనగా సమృద్ధి యగును మదంబౌ. 616

1 మసలు=విహరించు, నీటినికాచుట, అలస్యము, వర్తించుట. 2 మస్తు=సమృద్ధి, మదము.

గీ॥ ధరణిమాటనగా తిరోధానమునకు
నుపశయమునకు నావృత్తి కొప్పు మాను
నా నివారించు మోచన మాను వృక్ష
మగు మనోజ్ఞమునకునాము మలరె శౌరీ. 617

1 చాటు=చాటుగనుండుట, ఉపశయనము, పలుమాఱు, 2 మాను=నివారించుట, రోచనమగుట, వృక్షము, మనోహరము.

గీ॥ మాపనంగ ప్రదోషంబు మలినకృత్య
మగును రాత్రికిజెల్లు మాఱన నశించు
ప్రతిముఖుండగు నావృత్తి ప్రతియు నన్య
మగును ప్రతిరూపమగుటకా నంబుజాక్ష. 618

1 మాపు=ప్రదోషము, మాసిపోవుట, రాత్రి. 2 మాఱు=నశించుట, ఎదురుదిరుగుట, పర్యాయము, మఱియొకటి, ఇతరము, ప్రతిరూపమగుట.

గీ॥ మాలిమియన సాకాశాస్త్రధర్మమాను
మఱియు వాత్సల్యమునకగు మాలె నాఁగ
మాలికకు సౌధమునకాఖ్య మాసటియన
మల్లునకు శూరునకుపేరు జెల్లె శౌరి. 619

1 మాలిమి=నాకాఠాస్త్రసర్మము, వాత్సల్యము. 2 మాలె=దండలు, సౌధము, 3 మాసటి=మల్లుఁడు, జూగుఁడు,

గీ. మావనఁగ నశ్వకులనంగ మము తురగము
మీనకుల మూర్చితౌషధంబాను మించ
నఁగ ప్రకాశము చంచలయగును మిండ
డనఁగ విటుడగు పురుషుండు నధికుఁడౌను. 620

1 మావు=గుఱ్ఱములసంగము, గుఱ్ఱము, చేపలనుబట్టు సాధనము, 2 మించు=ప్రకాశము, మెఱుపు. 3 మిండఁడు=విటుఁడు, పురుషుఁడు అధికుఁడు.

గీ. అవని మిక్కిలి నా శ్రేష్ఠ మధికమౌను
మిగులనఁగ శేషము నతిక్రమించు నతిశ
యించు శేషించు పేరగు నిఁక మిటార
మనఁగ నతిశయ మున్నతం బగును శౌరి. 621

1, మిక్కిలి=శ్రేష్ఠము, అధికము. 2 మిగులు=శేషము, అతిక్రమించుట, అతిశయించుట, శేషించుట. 3 మిటారము, అతిశయము, ఉన్నతము

చ. అవని మిటారియన్న ప్రమదాఖ్యయు నున్నతమైనదాని పే
రవు మిడినాఁగ తీక్ష్ణమునకౌ మఱి గర్వము నున్నతంబు పే
రవు నిఁక మిట్ట తీక్ష్ణమునకాఖ్యయు నున్నతభూమి యున్నతం
బవు మిడిపోవునాఁ దొలఁగుటౌ మఱి న్యూనమగుం జనార్దనా.

1 మిటారి=స్త్రీ, ఉన్నతమైనది. 2 మిడి=తీక్ష్ణము, గర్వము, ఉన్నతము, 3 మిట్ట=తీక్ష్ణము, ఉన్నతభూమి, ఉన్నతము. 4 మిడిపోవు=తొలఁగుట, తక్కువగుట,

గీ. ధర మిడియనఁగ బహుప్రధావనమగు
నుద్గమంబగును మిడుఁగు తొప్ప నగ్ని
కణముఖద్యోతమున మిత్తియనఁగ మృత్యు
దేవతకు మృతి పేరగు దీనరక్ష. 623

మిడియు=వెలికుఱకుట, ఎగురుట, 2 మిణుఁగురు=అగ్నికణము, మిణుఁగురుపురుగు. 3 మిత్తి=మృత్యుదేవత, మృతి.

కం ఆంచితముగ మిడుకన గ
ర్వించుస్వభావంబు పరితపించుటకా జీ
వించగను సంచరించు చ
లించగను నిష్ఠ్రమమగు నలిననేత్రియుగా. 624

1 మిడుకు=గర్వించుస్వభావము, పరితపించుట, జీవించుట, సంచరించుట, చలించుట, ఎండిపోవుట.

కం ఇలఁ మిసుకన కిరణము మం
గళ సూత్రాభరణనామ కము బహువచనం
బొలసిన వేదము వాక్యం
బలరెను మిన్నయన రత్నమగు శ్రేష్ఠంబా. 625

1 మిసుకు=కిరణము, మంగళసూత్రము, (బహువచనమున) వేదము, వాక్యము. 2 మిన్న=రత్నము, శ్రేష్ఠము,

కం వనజాక్షి మిసిమియన నూ
తనరుచి నవనీతమునకు దనరెను మీఁద
న్ననగు భవిష్యత్కాలం
బును పరమును నుపరిభాగ మునకాఖ్యహరీ.

1 మిసిమి=నూతనరుచి, నవనీతము, 2 మీఁద=భవిష్యత్కాలము, పరము, ఉపరిభాగము.

కం కమలాక్షా! మీటన సధి
కము వృద్ధియు నాయుధాగ్రఘాతము నుద్రే
కము నఖరాగ్రాదివిఘు
ట్టను పేరగు భక్తహృదయ సారసమిత్రా. 626

1 మీటు=అధికము, వృద్ధి, అయఃధారాప్రపోటు, ఉద్రేకము, గోటికొన మొదలగువానితో పొడుచుట,

క. దనుజాంతక! ముంగిలియన
   గను మధ్యస్థానము గృహాకక్ష్యమగును ము
   క్కన నాసికంబు చూచుక
   మును చుంచువు నామమాను మునినుతచరణా. 627

1 ముంగిలి=మధ్యస్థానము, గృహాకక్ష్య 2ముక్కు=నాసికము, చన్నుమొన, పక్షిలోనగువానిముక్కు,

క. క్షమితా! ముచ్చటయన ప్రే
   మము వృత్తాంతంబు నిచ్ఛ మఱియును సల్లా
   పము ముట్టడియన నిర్బం
   ధము సైన్యావరణమగును దైత్యవిదారీ. 628

1 ముచ్చట=ప్రేమము, వృత్తాంతము, కోరిక, పరిసంగము, 2 ముట్టడి=నిర్బంధము, సైన్యావరణము.

సీ. ముడివడునన లంభిచడరె సంధిం చతి
      శయమొందునా కీర్ణమయము పేరు
   ముడుఁగనగా చేష్టలుడుగు సంకోచించు
      ముకుళించు న్యూనమౌటకును పేరు
   ముత్తసరియనంగ ముక్తావళికిపేరు
      ధాన్యవిశేషాభిధానమౌను
   ముదలనా (గెదారభూమి లక్ష్యం బాజ్ఞ
      ముదియన వార్ధకము మఱివృద్ధు

గీ. ముదుకనా వృద్ధునకు స్థూలమునకు పేరు
   ముదురనఁగ వృద్ధి వృద్ధాప్యమును ఫలాది

పరిణమించఁగ ముద్దన బరఁగె చుంబ
నము మనోజ్ఞత యాదరణంబు శౌరి. 629

1 మూడివడు=లభించు, జతపడుచు, అతిశయమొందు, పెనగబడుట. 2 ముడుగు=చేష్టలుడుగుట, సంకోచించుట, ముకుళించుట, న్యూనమగుట. 3 ముత్తసరి=ముత్తెములహారము, ధాన్యవిశేషము. 4 ముదల=మాగాణిపాలము, లక్ష్యము, ఆజ్ఞ. 4 ముది=వార్ధకము, ముదుసలివాఁడు. 5 ముదుక=వృద్ధుఁడు, స్థూలమైనది. 6 ముదురు=వృద్ధి, వృద్ధావస్థ, ఫలాదులుముదురుట 7 ముద్దు=చుంబనము, మనోహరము, ఆదరణము.

క. మునునా నగ్రపదవిధం
బున నాద్యంతాదులౌను ముప్పిరిగొనునాఁ
గనగు త్రితంతాక్షీర్ణం
బును సంకీర్ణంబునగు విబుధనుతనామా. 630

1 మును=మొట్టమొదట, ముందు, వెనుక. 2 ముప్పిరిగొను=మూఁడు పేటలతోఁద్రాడుచేయుట, కలిసిపోవుట,

గీ. మునుకనంగను సంతాపమునకు ప్రతివ
చించు వచియించుటకుపేరు చెలగె మురియు
ననఁగ గమనాదిలావణ్యమౌను ఖండ
మగుట గర్వించు నావృత్తియగుట శాఖ్యె. 631

1 మునుక=సంతాపము, ప్రతివచనమొసంగుట. 2 మురియు=నడకలో నియ్యంబము, ఖండమగుట, గర్వించుట, తెగుట.

గీ. మురువనఁగ సుందరము గర్వమునకు పేరు
వఱలె మురియునఁ గమన లావణ్యమగను
గర్వమగు ములుసూపనఁగా నతిక్ర
మించ నతిశయించుననామహా మేదినీశ. 632

1 మురువు=సుందరము, గర్వము 2 మురి=నడకయందము, గర్వము- 2 ములుసూపు=అతిక్రమించుట, అతిశయించుట-

చ. తుమనిక మూఁకనా గణము సైన్యము మూఁడనలభ్య వహా సమా
ప్తమునగు మూదలించు నియతంబవధానము మూల నాఁగ కో
ణమునకు పేరగుఁ గబరినామముజెల్లును మెండునా నధి
క్యము నధికంబుపే రతిశయంబగు నున్నతమా జనార్దనా.

1 మూఁక=గణము, సైన్యము. 2 మూఁడు=లభ్యమగుట, సమాప్త మగుట. 3 మూదలించు=నియతము, హెచ్చరిక. 4 మూల=కోణము, కబరి మెండు=విస్తారము, అధికము, అతిశయము, ఉన్నతము.

గీ. అంబుజేక్షణ మూరితోవనఁగ నతిశ
యించు సఫలమగుట విజృంభించుటకు న
శించు వర్ధిలునామంబు లెంచ మెట్ట
యనఁగ నున్నతభూమియానం[?]మియాను. 634

1 మూరివోవు=అతిశయించు, సఫలమగు, విజృంభించు, నశించు, వర్ధించు. 2 మెట్ట=ఉన్నతభూమి, పాదము.

క. కమలాక్షా మెచ్చన శ్లా
ఘ్యమగును లక్ష్యంచుపేరు కలిగెను బహుమా
నము శ్లాఘించుటకా ప్రే
మమునకు శ్లాఘనకుజెల్లు మన్మథజనకా. 635

1 మెచ్చు=శ్లాఘనము, లక్ష్యముంచుట, బహుమానము, శ్లాఘించుట, ప్రేమము, శ్లాఘింపదగినవస్తువు.

క. భువిమెట్టన సుంకపుఁదల
మవు కుధరము రాశి ఘట్టమా సోపానం
బవు బహువచనంబున పే
రవు వీణాసంతులాఖ్యయగు పాదుకలుఁగా. 636

1 మెట్టు=సుంకములుకట్టుతావు, కొండ, రాశి, ప్రదేశము, సోపానములు, (బహువచనమున) వీణాతంతులగద్దెలు.

గీ. అవని మెత్తయనంగ పల్యాయనంబు
మృదువుగలదియు తల్పమా మెత్తబాటు
నాఁ మృదుత్వము నాలస్యనామమగుచు
దనరె మెత్తనయన మృదుత్వంబు శాంతి. 637

1 మెత్త=గుఱ్ఱపుపల్లము, మృదువైనది, పఱుపు. 2 మెత్తబాటు=మృదుత్వము, ఆలస్యము 3 మెత్తన=మృదుత్వము, శాంతి.

గీ. మెప్పనఁగ ప్రీతి శ్లాఘనమొప్పె వరము
పేరు మెయినాఁగ దేహంబు విధము పార్శ్వ
మునకు ననుగతికా మెయికొనుటన ల
భించు ననుకూలమగు సమ్మతించుపేరు
మఱియు నంగీకరించుటా మదనజనక. 638

1 మెప్పు=ప్రీతి, శ్లాఘనము, వరము. 2 మెయి=దేహము, విధము పార్శ్వము, వెంబడించుట, 3 మెయికొను= లభించుట, అనుకూలమగుట. సమ్మతించుట, అంగీకరించుట.

క. మెరమెరయనగ మనోవ్యథ
బరగెను సంశయము భేదభావంబగుచుఁ
ధర మెఱుపనఁగా విద్యు
త్తరయు ప్రకాశింపునాము మాశ్రితవరదా. 639

1 మెరమెర=మనోవ్యథ, సందేహము, భేదభావము. 2 మెఱుపు=విద్యుత్తు, ప్రకాశించుట.

కం. తుమితా మెఱవడినా ధై
ర్యము ప్రౌఢత్వంబు నతిశయుంబగు నద్రే

కముపేరగు విద్యోత్సవ
మమరెను గౌరవముపేరు హాటకచేలా. 640

మెఱపడి = ధైర్యము, ప్రౌఢత్వము, అతిశయము, ఉద్రేకము, ఊరేగింపు, గౌరవము,

గీ. మెలకువయనంగ నవబోధమలరె జీవ
నంబు సంచారమును ప్రబోధాఖ్యయు మెలఁ
గనఁగ నవబోధవర్తనంబౌను సంచ
రించునామంబుజెల్లె వర్తించుటౌను. 641

1 మెలకువ = జాగరూకత, జీవనము, సంచారము, మేల్కొనుట. 2 మెలఁగు = జాగరూకతతో వర్తించుట, సంచరించుట, వర్తించుట.

కం. మెలపన వర్తనకృతి కో
మల మవబోధాఖ్యయగు భ్రమణమగు నచలం
బలరెను మెల్పన నట్లగు
మెలయు ప్రవర్తించు సంగమించుట కలరెన్. 642

1 మెలపు = మెలఁగునట్లుచేయుట, కోమలము, జాగ్రత్త, తిరుగుట, చలింపక నిలుకడగానుండుట. 2 మెలయు = ప్రవర్తించుట, సంగమించుట.

చ. ఫణిశయ మేయనన్ విధము పార్శ్వము దేహముపేరు మేకొ
న్నను లభితంబు సమ్మతిలునామమునౌ నవబోధ ముద్యమిం
చునగును ప్రాప్యమాటకగు జామ్మిక మేడనమన్న మేళనం
బునుమృగపక్షికాదిరణముగా మతిసంగమమౌ తెనుంగునన్

1 మే = విధము, పార్శ్వము, దేహము పేరు. 2 మేకొను = లభించుట సమ్మతించుట, జాగ్రత్తగొనుట, ఉద్యమించుట, పొందుట. 3 మేడనము = కలియుట, పక్షులు మృగంబులు మున్నగు వాని తగవు, సంభోగము.

మ. జగతిన్మేననగా శరీరమగు పార్శ్వంబౌను జన్మంబు పే
రగుగా మేరయనంగ్రమంబవధి మర్యాదాఖ్యసీమాహ్వయం

బగుచుఁ మేరువనంగ హారతరళంబా తీరసేత్వాఖ్యకిఁ
ద్రిగనఁ మేలిమినాఁగస్వర్ణమగునాధిక్యంబగుఁ మాధవా.

1 మేను=శరీరము, పార్శ్వము, జన్మము, 2 మేర=క్రమము, అవధి, మర్యాద, హద్దు. 3 మేరువు=హారమునందలి పతకము, తీరము, సేతువు. 4 మేలిమి=బంగారము, విస్తారము.

కం. కమలాక్షా మేలనలా
భము నుపకారము మదము శుభము నధికము శ్రే
ష్ఠము మోహము సుకృతము పు
ణ్యము నుపరివిశేషము శుభమైనది పేరా. 645

1. మేలు=లాభము, ఉపకారము, మదము, శుభము, విస్తారము, శ్రేష్ఠము, మోహము, సుకృతము, పుణ్యము, మీఁదిభాగము, విశేషము, శుభమైనది.

గీ. జగతి మేలుకట్టు సోపాన ముల్లాభ
మగును మేవడియన నగు నుపాయ
మునకుపేరు నుచిత మునకాఖ్య నమిత
నామ మసురరాజ నగవవ్రజ. 646

1. మేలుకట్టు= సోపానములు, చాందిని. 2 మేవడి, ఉపాయము తగినది, సమర్థ్యము.

గీ. మేళగించనంగ మేళనమగు సంఘ
టించు సంగమించు కాంచపేరు
మై శరీరమాను మరి పార్శ్వమా నావృ
తంబునామమగు విధంబగు హరి. 647

1 మేళగించు= కలిసికొనుట, సమకూర్చుట, సంభోగించుట, 2 మై= శరీరము, పార్శ్వము, ఆవృతము' విధము.

కం. క్షితి మైవడియనగా సా
మ్యతయగు ననుకూలనామమగు విధమగు స

సమ్మతియగు మొగమనఁగా ము
ఖ్యత శ్రేష్ఠము ముఖము పేరుగాంచె ముకుందా.　　649

1 మైపడి= సౌముఖ్యము, అనుకూలము, విధము, సమ్మతి. 2 మొగము=ముఖ్యత, శ్రేష్ఠము, ముఖము.

చ. మురహర మొగ్గలంబు మరి మొక్కలమన్న ను ధైర్యమౌను ము
ష్కరవచనంబు నుత్సుకము శౌర్యము పేరగు ముష్కరత్వ మౌ
ధరణి బ్రతాప మప్రతిహతంబగు ముష్కరమౌను మొత్తునా
బరగెను ఖండితంబునకు బాగ గనౌ బ్రహరించు పేరుతోఁ

1 మొగ్గలము, (రూ) మొక్కలము= ధైర్యము, మూర్ఖవాక్యము, ఉత్సాహము, శౌర్యము, మూర్ఖత్వము, ప్రతాపము, తిరుగులేనిది, మూర్ఖము. 2. మొత్తు=ఖండితము, కొట్టుట.

కం. మొగియన నుద్యమనామం
బగు బహువైకల్యనామ మగును విధంబౌ
మొగియుననంగ ప్రధావిం
చగు నుద్యమ మొందుటాఖ్య హాటకచేలా.　　650

1 మొగి= ఉద్యమము, మొత్తము, విధము. 2 మొగియు= కవియుట ప్రయత్నించుట.

కం. మొనయన వ్యూహం బగ్రం
బును సైన్యంబునకు పేరు మొనకాఁడన ము
ఖ్యుని పేరగు సేనా
థుని పేరగు శూరుడౌను దోషవిదారీ.　　651

1 మొన= వ్యూహము, అగ్రము, సైన్యము. 2 మొనకాఁడు= ముఖ్యుఁడు, సేనానాయకుఁడు, శూరుఁడు.

కం. మొనపనగా నగు నుద్యమ
మును లభియింపంగ సేయు మొప్పెయనఁగ మూ

ర్ఖునికి పరుషమగును మొనయు

ననగ లభిం చుద్యమించు దానుజారీ. 652

1 మొనపు= ఉద్యమము, లభింపఁజేయుట. 2 మొప్పె= మూర్ఖుఁడు, పరుషము. 3 మొనయు= లభించుట, ఉద్యమించుట.

కం. మొఱగనఁగా వంచకునకు

వఱలె తిరోధానమునకు వంచించుటకా

మఱి వంచకనామంబగు

మొఱకన మూర్ఖునకు పరుషమునకాఖ్యా హారీ. 653

1 మొఱఁగు= వంచనము, మాటుపడుట, వంచించుట, వంచకుఁడు. 2 మొఱకు= మూర్ఖుఁడు కఠినము.

గీ. మొల్లమన కడునధికంబు జెల్లెను ధన

మగును మోపన మార్వి తృణాధిభార

మునగు నారోపణంబగు మోమనంగ

ముఖము ద్వారంబు శ్లేష్మమా మునినుతాంఘ్రీ. 654

1 మొల్లము= మిక్కిలవిస్తారము, ధనము. 2 మోపు= వింటివారి, గడ్డిమోపు, ఆరోపించుట. 3 మోము= ముఖము, ద్వారము, శ్లేష్మము.

సీ. మోరనంగను తక్రిమును గిరిశిఖరంబు

మోవివృతకవిశేషము నధరంబు

మోసయునంగను మోసమనంగ వం

చనప్రమాదంబగుచౌర్యమగును

మ్రందన వివశమూర్ఛయు పీడితము హ్రాతి

బొందుటకగు బాధనొందుటాను

మ్రగ్గన మరణించు మరినష్టమగుటకా

విహ్వాలించుటకగు వివశమగును

గీ. రంతనంగ క్రీడకలరును రతికిపేరు
వఱలె రంగనశ్వేతాది వర్ణమునకు
కాంతికిని పేరు జెల్లె రకంబనంగ
శ్రేష్ఠమును సుందరంబగు శేషశయన. 655

1 మోరు= మజ్జిగ, కొండకోన. 2 మోవి= స్మృతివిశేషము, పెదవి 3 మోస= మోసము, వంచనము, ప్రమాదము, దొంగిలించుట. 4 ప్రాంద= ఒడలెఱుంగనిమూర్ఛ, పీడింపబడినది, పాలింపబడుట, బాధనొందుట. 5 ప్రమగ్గు= మరణించుట, నష్టమగుట, నివృత్తించుట, నశమగుట, 6 రంతు= క్రీడ, సంభోగము. 7 రంగు= తెలుపుమొదలగురంగు, కాంతి. 8 రకము= శ్రేష్ఠము, సుందరము.

గీ. రచ్చనా మండపము సభ రాజవీధి
కలకలంబును గోష్ఠియు కలహమగుచు
దనరె రక్కొనునాఁగ రెక్కొనుననఁగల
భించువర్ధిలుస్వస్థత గాంచుపేరు. 656

1 రచ్చ=మండపము, సభ, రాజవీధి, కలకలము, గోష్ఠి, కలహము. 2 రక్కొను (రు. రెక్కొను)= లభించుట, వర్ధిల్లుట, స్వస్థతనొందుట.

గీ. రట్టనగ నిందకా నుపద్రవముపేరు
రమణనా రాణయనఁగను రవణయనఁగ
నంచితము ప్రీతి విధముపేరౌ రవయన
ఖండమును సూక్ష్మ మణువశ్వగతి విశేష
మునకు వజ్రంబునకుపేరు దనుజవైరి. 657

1 రట్టు= నింద, ఉపద్రవము, 2 రమణ రాణ. రవణ =అంచితము, ప్రీతి, విధము. 3 రవ, ఖండము = సూక్ష్మము, అణువు, అశ్వగతివిశేషము, వజ్రము.

గీ. రహియన యోగ్యమగు ననురాగమా వి
వేక మానంద మాసక్తి విధముపేరు

దనరె రాణివాసమన నంతఃపురమగు
భార్యయలరె నంతఃపురభామయగును. 658

1 రహి= యోగ్యము, అనురాగము, వివేకము, ఆనందము, ఆసక్తి, విధము. 2 రాణివాసము=అంతఃపురము, భార్య, అంతఃపుర కాంత.

కం. భువిరాటనఁగ నుపద్రవ
మవు జనసమ్మర్దనాఖ్య యగు రిత్తయనన్
భవహర రిక్త మసత్యం
బవు మఱియు నకారణాదు లవ్యయసంజ్ఞన్ 659

1 రాటు= ఉపద్రవము, జనసమ్మర్దము, వ్యర్థము, 2 రిత్త శూన్యము, అసత్యము, (అవ్యయమైనపుడు) కారణములేమి.

కం. రూపరియన సౌందర్యుఁడు
రూపరియనఁగా విశేష రూపవతియగున్
రూపఱుననంగ హీనత
రూపఱన నశించు మృతికిరూపగు శౌరీ. 660

1 రూపరి= సుందరాంగుఁడు, రూపవతియగు స్త్రీ 2 రూపఱు= నశించు, హీనత్వము, మరణము.

కం. దనుజాట విదహానా! వు
వ్వన ప్రక్షేపించుట మఱి యావర్తము రూ
పన నాకృతి ఋజుభావం
బును విధమును జెల్లె నాంధ్రమున భువిలోనన్. 661

1 వువ్వ= విసరివైచుట, సుడి, 2 రూపు= ఆకృతి, సత్యము విధము.

సీ. మహిని రెట్టయనఁగ పక్షిమలము భుజము
పేరు రేఁగనగా విజృంభించు బదరి

కామ్యమంబునకాఖ్య ఱేకయన ఱేఖ
పంక్తి పత్రికనామమై బరగె శౌరి. 662

1 ఱెట్ట=పక్షుల పెంట, భుజము. 2. ఱేఁగు=విజృంభించుట, ఱేఁగు చెట్టు, 3 ఱేక=గీత, వరుస, జాబు.

గీ. ఱేయుననగ ఖండించు విజృంభణంబున
ఱేలు ఱేవనగా నదీతీరమార్గ
మగు సముద్రాది తీరాహ్వయంబు బదరి
కాద్రుమంబునకాఖ్యయా భవవినాశ. 663

1 ఱేయు=ఖండించుట, విజృంభించుట 2 ఱేవు=నదీతీరమార్గము, సముద్రతీరము, ఱేగుచెట్టు.

గీ. ఱొక్కమన ధనము గణంబు ఱొప్పనంగ
నార్తరవము ప్రధావించు టాను కోప
మొందుటా ఱోయునాఁగను నిందజేత
నెగడె వర్తించు నన్వేషించుటాను. 664

1 ఱొక్కము=ధనము, సమూహము 2 ఱొప్పు=ఆర్తరవము, పరుగెత్తుట కోపమొందుట 3 ఱోయు=నిందచేయుట, వర్తనము చేయుట, వెదకుట.

గీ. అవని ఱంకెయనంగ వృష భారవంబు
ఘనరవంబునకగు సింహ గర్జనంబు
పేరు ఱంపిలునాఁగ వ్యాపించునతిశ
యించు వర్ధిల్లుటా విజృంభించు టాను. 665

1 ఱంకె=వృషభధ్వని, గొప్పధ్వని, సింహగర్జనము, 2 ఱంపిలు= వ్యాపించు, అతిశయించు, వర్ధిల్లు, విజృంభించు.

క. వనజాక్ష! ఱాఁగయన ధూ
ర్తునికగు జారిణియు నుద్ధతుడు ఉన్మాన ఱు

ప్పనఁగా ప్రక్షేపించుట
కాను ఖగపక్షిధ్వనికగు కుంజరవరదా. 666

1 టాఁగ = ధూర్తుఁడు, జారస్త్రీ, తీవ్రభావుఁడు, 2 ఉవ్వ (ఉప్ప) విసరివేయుట, పక్షుల కెక్కలమ్రోఁత.

గీ. తేఁడనగ భర్త రాజగు తేయనఁగ వి
జృంభణము సేయుట నతిశయించుటాఖ్య
కలిగె జొంచ్చన మలినపంక మపవాద
మగు తిరస్కారమును జనతారవమగు. 667

1 తేఁడు = భర్త, రాజు. 2 తే = విజృంభించుట, అతిశయించుట, 3 జొంచ్చు = మలినమగు బురద, అపవాదము, తిరస్కారము, జనసమూహపు ధ్వని.

ఉ. లంకయనంగ ద్వీపము చెలంగె ప్రఘాణము పేరు పూన్క
నెన్
లంకెయనంగ సక్తత మెలంగెను సంగమమౌను మేళనం
బింకను లంబునా ఘనతహెచ్చు విశాలము పేరు స్థూలనా
మాంకము లంపటంబనిన నాపదయౌ శ్రమమౌ జనార్దనా.

1. లంక = ద్వీపము, పంచశాలగది, 2 లంకె = కలిసియుంట, సంభోగము, కలుపుట, 3 లంబు = గొప్పతనము, విశాలము, స్థూలము, 4 లంపటము = ఆపద శ్రమ.

కం. నగభరణ లకోరి యన
నగు పారావతము కర్కశాంకితశరముల్
లగువన సులభము లంఘన
మగు లాఘవమునకు నామమగు నాంధ్రమునన్. 667

1 లకోరి = పావురము, వాడియగు బాణము, 2 లగువు = సులభము,

క. విమలాహ్వాయ! లగ్గనగ శు
భము నపరక్రియకు పేరు బరగె లలియనఁగా
క్రమమునకు ప్రేమ కుత్సా
హమునకు వికాసమునకు నభిధానంబౌ, 668

1 లగ్గు=శుభము, అపరక్రియ 2 లలి=క్రమము, ప్రేమ, ఉత్సాహము వికాసము.

క. భువిలాఁచన వ్యాపించుట
కవును తిరోధానమొందుటౌ లాగనగా
నవు నాకర్షించు విధం
బవు సమ్మతమునకు నామ మాశ్రితవరదా! 669

1 లాఁచు=వ్యాపించుట, మఱుగుపడుట, 2 లాగు = ఆకర్షించుట, సమ్మతము, విధము,

గీ. శక్తికౌ లావన సామ
ర్థ్యము నక్షితి బల మశక్య మగనాధిక్యం
బలరెను స్థూలమునకు నా
మము లెక్కయనంగ సంఖ్య మఱిలక్ష్యంబౌ. 670

1 లావు=సామర్థ్యము, ఎడతెగనిది, బలము, అశక్యము, అధికము, స్థూలమైనది, 2 లెక్క=సంఖ్య, లక్ష్యము.

గీ. అవని లెస్సయనఁగ యోగ్యమగును క్షేమ
మగును శ్రేష్ఠంబగును లేకయనగ
లేఖమునకౌను పంక్తికౌ పరమపురుష
4రుణమునకౌను తరుణికౌ పేరుయనగ 671

1 లెస్స=యోగ్యము, శ్రేష్ఠము, 2 లేక=వ్రాలు, పంక్తి. 3 లేమ=తరుణము స్త్రీ,

సీ. లోవయనంగ శిలోచ్చయభిన్నమ
యైన రథపీఠాగ్ర మునకుపేరు
వంకనా దిశకగు వక్రంబు పక్షమా
వంతనా బాధ తాపంబునదియు
వంతనగను స్పర్థ భాగంబు క్రమము సా
మ్యముపేరు వగచుట ధ్యానమునకు
బరగ పశ్చాత్తాప పడుటకు శోకించు
టకు నవిచారించుటకును పేరు
గీ. వగయనంగ నాలోచనయగును శోక
మగును సంతాపమగు విధంబగు విలాస
మగును గతియగు నాధారమగును వడియ
నాఁ గృశించగు జలశోష ణంబగు హరి 672

1 లోవ=కొండలోయ, రథము మీది పీట, 2 వంక=దిక్కు, వంకర ఒక పక్షము (వైపు) 3 వంత=బాధ, తాపము, నది, 4 వంతు=విరోధము, భాగము, క్రమము, పోలిక, 5 వగచు=ధ్యానము, పశ్చాత్తాపము, శోకము విచారము, 6 వగ=ఆలోచనము శోకము సంతాపము, విధము, విలాసము, ఆధారము, గతి. 7 వడియు=కృశించుట, నీరు యెండిపోవుట.

క. వడయన భృత్యవిశేషం
బడరెను తాపంబు నుష్ణమగును శ్రమంబౌ
వడియన వేగము శౌర్యము
వడియనగా పద్యయతికి వఱలె మురారీ. 673

1 వడ=భృత్యము, తాపము, వేడి, శ్రమ 2 వడి=వేగము, శౌర్యము పద్యమందలి యతిస్థానము.

గీ. వన్నెయనగను శుక్లాదివర్ణ ముత్త
మాంబరము వర్ణనము సుందరము ప్రసిద్ధి

విధము కాంతి స్వర్ణాధిక్య పథ మలంకృ
తమునతురగాధిరోహసా ధనము శౌరీ. 674

1 వన్నె=తెలుపు మున్నగురంగు, ఉత్తమవస్త్రము, వర్ణనము, సుందరము, ప్రసిద్ధి, విధము, కాంతి, మేలిమిబంగారము, అలంకారము. గుఱ్ఱములనెక్కు సాధనము (అంకవన్నె)

క. పరుసయనం గ్రమము పరం
పర బంధుత్వక్రమంబు పంక్తియు సామ్యం
బిరవగు వఱలన వ్యాపిం
చుటయు ప్రకాశించు వర్తిలాఖ్య మురారీ. 675

1 పరుస=క్రమము, పరంపర, బంధుత్వక్రమము. పంక్తి, సామ్యములు, 2 వఱలు=వ్యాపించుట, ప్రకాశించుట, వర్తించుట,

చ. పలఁతియనంగ భామయగు ప్రౌఢయధీనము నానుకూల్యమౌ
పలచన మోహమొందుటకు వాంఛవహించుట కావ్యయుం
బగుఁ
పలసన దిక్కుపడమను పార్శ్వము ప్రౌఢిమదక్షిణాం
కమై
యలరె శుచిత్వముఁ జిక్కనమంచితమౌ పరివేష్టియుక్తమౌ

పలఁతి=స్త్రీ, ప్రౌఢస్త్రీ, స్వాధీనము, అనుకూలము, 2 పలచు=మోహపడుట, కోరుట, 3 పలస=దిక్కు, ఉపాయము, పార్శ్వము, ప్రౌఢిమ, కుడివైపు, శుచిత్వము, చిక్కనము, అంచితము, ఆవరింపబడ్డది.

చ॥ వలపన కామ మిష్టము సువాసనయౌ వలమన్న విస్తృతం
బలరెను స్థూలమౌ వలయునన్న నవశ్యకమాట కిష్టమౌ
తలరెను యుక్తమాట కభిధానమగుఁ వలినాఁగ నిట్లనౌ
వలిపిరినాఁగ శైత్యగుణవాచకమౌ వణికంపమౌ హరీ.

1 వలపు=కామము, కోరిక, సుగంధము 2 వలము=విశాలము, లావైనది 3 వలయు=ఆవశ్యకము, ఇష్టము, యుక్తము. 4 (వలివలయుపదమునకు రూపాంతరము) 5 వలసిరి=శైత్యగుణము, కంపము.

చ. వలిపయనంగ సూక్ష్మగుణ వస్త్రమగున్ బరిశుద్ధమైన దా
వలపమనంగ నట్లయగు వల్లెయనంగను పాశిపాశమై
యలరెను రజ్జువౌను వసమన్న వశంబును శక్యమౌ వళా
వళియన కౌతుకం బగును వర్ధితరౌద్రముజృంభణంబగున్

1 వలిప=సన్నని వస్త్రము, పరిశుద్ధమైనది, (వలపము ఇది వలిపెపదమునకు సమానార్థకము] 2 వల్లె=వరుణుని పాశము, త్రాడు 3, వసము=వశము, శక్యము 4 వళావళి=ఉత్సాహము, కోపము, చెలరేగుట.

గీ. మేదిని వసగొనన నుద్యమించు నుత్స
హించుటకుపేరువెల్లె వహియన పుస్త
కంబు విధమగు వాయన ఖడ్గధార
కలరె వక్త్రంబునకుపేరు చెలగె శౌరి. 679

1 వసగొనుట=ఉద్యమించుట, ఉత్సహించుట, 2 వహి=పుస్తకము, విధము 3 వా=కత్తివాదర, ముఖము,

గీ. వాఁకయన నది పార్శ్వంబు వక్రమగును
వాఁగనగ సైన్యమగు వ్యర్థభాషణంబు
స్వల్పనదికాఖ్యయౌ బహువచవమున త
రంగములకు నభిఖ్య విహంగతురగ. 680

1 వాఁక=నది, పార్శ్వము, వంకర, 2 వాఁగు=సైన్యము, వ్యర్థభాషణము, స్వల్పనది, (బహువచనమున) తరంగములు.

గీ. అవని వాఁడియనంగ శౌర్యమగు నిశిత
మగును తీక్ష్ణంబగును క్రూరమగును వాఁడొ

నానఁగ వచించుట కార్తనధ్వనికిపేరు
వాడయన వీథి గృహపంక్తి వాసన హరి. 681

1 వాఁడి=శౌర్యము, పదును, తీక్ష్ణము, క్రూరము, 2 వాకొనుట=వచించుట, ఆర్తధ్వని, 3 వాడ=వీథి, గృహపంక్తి, వాసన.

గీ. మహిని వాటమనంగ సమ్రపదేశ
మానుకూల్యత సక్తమానదియు వాన
కోయిలయన చాతకమునకును భుజగవి
శేషమునకు నభిఖ్యయౌ శేషశాయి. 682

1 వాటము=వాలుగ్నునతావు, అనుకూలముఁ కనిపినది, 2 వానకోయిల=చాతకము, సర్పభేదము.

గీ. వాయినాఁగ ముఖంబగు వక్త్రమౌను
ఖడ్గధారకగును వాలికయన దీర్ఘ
మగు నిశితమగు వాలాయ మన సదాయ
వశ్యమును బలవంత మవార్యమగును. 683

1 వాయి=ముఖము, నోరు, ఖడ్గదార 2 వాలిక=దీర్ఘమైనది' వాఁడియైనది. 3 వాలాయము=నిరంతరము, అవశ్యము,బలవంతము అడ్డగింపరానిది.

కం. కుమితా! వాలన నవతీ
ర్ణము ఖడ్గం బతిశయించు నామమగును దీ
ర్ఘము నమ్రమగుటకగు శౌ
ర్యము క్రూరము నిశితమగుచురాజిలె శౌరి. 684

1 వాలు=దిగుట, కత్తి- అతిశయించుట, పొడుగు, వంగుట, శౌర్యము, క్రూరము, వాడియైనది.

కం. వ్రాలన నవతీర్ణించుట
వ్రాలన నతిశయముజెందబడు నమ్రతమౌ

వాలెమన నిరంతరమగు
వాలెమన నవశ్యమగు మనఁబరఁగె మురారీ. 685

1 వ్రాలు=పిగుట, అతిశయమగుట, వ్రాపుట. 2 వాలెము=నిరంతరము, అవశ్యకము.

మ. ధరణిన్ వావిరినాఁ గ్రమంబధిక ముత్కర్షంబు ముత్కృష్టమా
పరగన్ వాసియనంగ భేదము లాభంబౌ ప్రముత్కృష్టమా
పరిమాణంబును గౌరవంబు బుజాభావంబమ్రోడిన్ దారత
మ్యరసంబౌను వింతనాఁ గనగునవ్యాభిఖ్యయాశ్చర్యమా.

1 వావిరి=క్రమము, అధికము, ఉత్కర్ష, ప్రశస్తము. 2 వాసి=భేదము, లాభము, ప్రశస్తము, పరిమాణము, గౌరవము, బుజాభావము, తారతమ్యము, వింత, ఇతరము, ఆశ్చర్యము.

గీ. క్షితిని వింగడమనఁగ విస్తీర్ణమన్య
మౌను విపరీతమగు సుందరాఖ్య జెల్లు
విందనంగను బంధువౌ బంధుభోజ
నాఖ్యవిక్కన జృంభించ హాంకరించు. 687

1 వింగడ=విశాలము, విపరీతము, సుందరము. 2 విందు=చుట్టము, బంధుభోజనము 3 విక్క=విజృంభించుట, అహంకరించుట.

గీ. ఇలను విచ్చలవిడినా యథేచ్ఛయగు స్వ
తంత్రమగు విచ్చమొగ్గనాఁ దనరె కుట్మ
లాఖ్య యతిచలనమున కాఖ్యయు విడి
మట్టనగ నాశ్రయము వాస మందిరంబు. 688

1 విచ్చలవిడి=యథేచ్ఛము, స్వతంత్రము. 2 విచ్చమొగ్గ మిగులకవలి మొగ్గ విడిమట్టు 3 ఆశ్రయము నివాసగృహము

క. కమలాక్షా! విడియన కో
ధము నేకాకియును వర్జితంబగు నరుణ

త్వము ప్రత్యేకంబు పరా
క్రమము ప్రతాపంబు సరుణ కాంతికి పేరౌ. 68౯

1 విడి=క్రోధము, ఏకాకి, విడువబడినది, ఎఱ్ఱనిది ప్రత్యేకము, పరాక్రమము, ప్రతాపము, ఎర్రనిరంగు.

గీ. ధర వితాకన నిశ్చేష్టతయగు పార
వశ్యమగు విభ్రమంబగు పరవశుడగు
మఱియు నిశ్చేష్టితునకు నామంబు జెల్లె
విన్ననవసంగ ప్రౌఢిమ విధము దనరె. 6౯0

1 వితాక=నిశ్చేష్ట, పరవశము, విభ్రమము, పరవశమగుట, నిశ్చేష్టితుండగుట. 2 విన్నవన్న=నేర్పు, విధము,

కం. విన్నాణియనంగ యతిపే
రెన్నికగాంచె ప్రౌఢగొప్ప నిశవిన్నాణం
బన్నను ప్రౌఢిమ పూజ్యత
పన్నగనంచితము మల్లబంధము శౌరీ 691

1 విన్నాణి=యతీశ్వరుండు, ప్రౌఢకాంత 2 విన్నాణము=నేర్పు, పూజ్యత, అంచితము, మల్లబంధము.

కం. విప్పన వికసించుటపే
రొప్పెను బాహుళ్యనామమొసగె విరియనం
దప్పక పుష్పము వికసన
మొప్పె నపసరిలుటకాత్మ్య మోగి త్యక్తంబౌ. 6౯2

1 విప్ప=వికసించుట. బాహుళ్యము, 2 విరి=పుష్పం, వికసించుట, తొలంగుట, విడిచిపెట్టుట,

కం. అంచితముగ విరియునత్యా
కుంచు నపసరిల్లగ వికసించుటకగు త్యా
గం చుల్బణంబగుటే ధే
తించుట కభిదానమౌను తీనరకన్యా. 6౯3

1 విఁయు=విడుచుట, తొలంగుట, విచ్చుట, వ్యాపించుట, విజృంభించుట, ఛేదించుట,

చ॥ అవని విరాళినాఁగ విరహంబును భక్తి విరాళమన్నపే
రవు విరహంబుఁజెందు డుపహారవిశేషముగుఁ విసంబనఁ
గ విషముపేరుగాంచె నుదకంబునకౌ వివరించునాఁగపే
రవు విశదీకరించుటకు నన్వయమయ్యు విచార్యమైహరీ.

1 విరాళి=విరహము, భక్తి 2 విరాళను=విరహమొందుట, ఉపహారభేదము 3 విసము=విషము, జలము, 4 వివరించుట=విశదముచేయుట అన్వయము, విచారింపఁదగినది.

కం॥ శమి! తగును వీఁకయనఁదై
న్యము నుత్సాహము విజృంభణము నున్నతి గ
ర్వమును పరాక్రమమును సా
మ్యము ప్రభావము విధమున కాఖ్య ముకుందా. 695

1 వీఁక=దైన్యము, ఉత్సాహము, విజృంభించుట, ఉన్నతి, గర్వము, పరాక్రమము, సామ్యము, పాఱిపోవుట, విధము.

మ॥ జగతిఁ వీఁగన నుత్సహించుటగు చాంచల్యంబు గర్వింపుపే
రగు ప్రభావముపేరఁ జెల్లె మఱి వీకన్నన్ బ్రతాపంబుపే
రగుగర్వంబునకాఖ్య యున్నతికిపే రౌ వీఁటిబోవన్న పెం
పుగ వ్యర్థంబగుటానుదూష్యమునశింపుఁ నష్టియౌ మాధవా.

1 వీఁగు=ఉత్సహించుట, చాంచల్యము, గర్వించుట, పరుగెత్తుట 2 వీఁక=ప్రతాపము, గర్వము, ఉన్నతి, 3 వీటిపోవు=వ్యర్థమగుట, దూష్యము, నాశనము, నష్టము,

కం॥ శమితగుణా వీడన సై
న్యము పథికజనాళి విశదమగుటా బహుమా
నమును విసర్జించుట శిబి
రము వర్థిలు పట్టణమంబు రసికచరిత్రా. 697

1 వీడు = సైన్యము, చాటసారులు, స్పష్టమగుట, బహుమానము విసర్జించుట, శిబిరము, వర్ధిలుట, పట్టణము.

మ॥ వీడు పట్టణమాశ్రయంబగు వెంటనే శిబిరంబగున్
వీడుపాటన వ్యత్యయంబగు విభ్రమంబగు భేదమా
వీడుకోలన పో ననుజ్ఞయు వెండియున్ మరణంబగున్
చూడుమింక విసర్జనంబయి చొప్పడున్ ధృతభూధరా

1 వీడు = పట్టణము, ఆశ్రయము, శిబిరము, 2 వీడుపాటు = వ్యత్యయము విభ్రమము, భేదము 3 వీడుకోలు = అనుజ్ఞ, మరణము, విడిచిపెట్టుట.

కం॥ వనరుహాలోచన.వీడ్కొను
నన నను జ్ఞవడయుటయును నా వర్జితమ
య్యెను వీననఁగా శ్రోత్రం
బును మఱియు ప్రసిద్ధికాఖ్య మునుకొనెధరణిన్. 699

1 వీడ్కొను = అనుజ్ఞనొందుట, విడిచిపెట్టుట, 2 వీను = శ్రోత్రము, ప్రసిద్ధము,

కం విమలాఖ్య వెంటనాఁగా
ర్యము పశ్చాద్దర్శకము మృగవ్యంబును మా
ర్గము విధము విషయంబున
కమరెను వెండియన రజితమగు తదుపరికా. 700

1 వెంట = కార్యము, వెనుక, వేఁటచేయుట, మార్గము, విధము, విషయము, 2 వెండి = రజతమనులోహము, తరువాత.

గీ॥ వెంపరయనంగ హింసయా పీడనంబు
భేదనంబగు వెగటన విరసముగను
పేరు తిక్తంబునను పేరు వెకలియనఁగ
మూఢు డాసక్తుడా దేవ మునినుతాంఘ్రి. 701

1 వెంపర = హింస, పీడనము, భేదనము 2 వెగటు = విరసము, చేదు 3 వెకలి = మూఢుఁడు, ఆసక్తిగలవాఁడు.

గీ॥ అవని వెక్కసమన దుస్సహత్వమగును
దుర్లభంబగు నధికమౌ దుస్సహమగు
బహువచనసంజ్ఞ దుస్సహ వచనములకు
నాఖ్య వెగడన చలనంబు వ్యత్యసనము 702

1 వెక్కసము=దుస్సహత్వము, దుర్లభము, అధికము, సహింపరానిది. (బహువచనమున) దుస్సహవచనములు, 2 వెగడు=చలనము, వ్యత్యాసము.

క॥ వెడయన తుచ్ఛం బల్పం
బడరెను వికృతము క్వచిత్తు వ్యర్థముపేరా
వెడగనగ వికారంబనఁ
బడె నవివేక మవివేకి పావనచరితా 703

1 వెడ=తుచ్ఛము, అల్పము, వికృతము, ఒకానొకయెడ, వ్యర్థము, 2 వెడఁగు=వికారము, అవివేకము, అవివేకి.

గీ॥ ఇలను వెదనాఁగ పశ్వాది ఋతువు కబరి
వెన్నునఁగ గృహశిఖరంబు పృష్ఠమగును
వెరవనగ వెరువనగను విధము యుక్తి
మున నుపాయమునకుఁ బేరు మునినుతాంఘ్రి. 704

1 వెద=పశ్వాదులఋతువు, కబరి. 2, వెన్ను=గృహశిఖరము. వీపు, 3 వెరవు (రూ. వెరువు)=విధము, యుక్తము, ఉపాయము.

క॥ వనజేక్షణ! వెరఁగన వెఱఁ
గన నిశ్చేష్టకునుజెల్లె నాశ్చర్యంబ
య్యేను వెఱయన నాశ్చర్యం
బును భయమునకాఖ్యయొప్పె పుణ్యచరిత్రా. 705

1 వెఱఁగు=నిశ్చేష్టము, ఆశ్చర్యము 2 వెఱ=ఆశ్చర్యము, భయము

క॥ వెలయునన ప్రకాశించుట
చెలగె ప్రసన్నత్వమును ప్రసిద్ధి గనుటకా

వెలదియన యోషకగు ని
ర్మలమునకు ప్రసన్నమునకు రాజిలె శౌరీ. 706

1 వెలయు=ప్రకాశించు, ప్రసన్నత్వము. ప్రసిద్ధినొందుట, 2 వెలఁది=స్త్రీ, నిర్మలము, ప్రసన్నము.

గీ॥ క్షితి వెలార్చనగా ప్రకాశింపసేయు
నిర్గమించగు వెలియననెగడె బాహ్య
మును ధవళము బహిష్కారమును బహిఃప్ర
దేశమునకాహ్వయంబయి దేవదేవ. 707

1 వెలార్చు=ప్రకాశింపఁజేయు నిర్గమించు, 2 వెలి=బాహ్యప్రదేశము, ధవళవర్ణము- బహిష్కారము, బహిఃప్రదేశము

గీ॥ వెల్లివిరియుననంగ వ్యాపించు నుల్ల
ణంబు ప్రకటితమగుటనా మాబగు ప్రవ
హించుపేరగు వెల్లినాఁ శ్వేతవర్ణ
మగు పరంపరయగు ప్రవాహంబగు హరి. 708

1 వెల్లివిరియు=వ్యాపించుట, విజృంభించుట, ప్రకటితమగుట, ప్రవహించుట, 2 వెల్లి=శ్వేతవర్ణము, పరంపర, ప్రవాహము,

గీ॥ అవని ,వెలుగన కిరణ మాతపమగు జ్వలి
యించుటకు పేరగును ప్రకాశించుటాను
వెల్లువయన ప్రవాహమైవెలసె సైన్య
మునకుపేరు కుద్యావలీకమునకు 709

1 వెలుఁగు=కిరణము. ఎండ. ప్రకాశించుట, మండుట. 2 వెల్లువ=ప్రవాహము, సైన్యము. గోడగానుండుకంచె

గీ॥ వేయనంగ ననేకమౌ వేగమగు స
హస్రమునకాఖ్యయగు వేఁడియనఁగ నుష్ణ
మగును నైశిత్యమును తేజమగును తాప
మొలసె వేఁడిమి తాపమౌ నుష్ణమౌను. 710

1. వే=అనేకము వేగము, నెయ్యి 2 వేఁడి =ఉష్ణము వాఁడి 2 తేజము, తాపము 3 వేఁడిమి=తాపము, ఉష్ణము.

ఉ॥ వేడన ప్రార్థనంబునకు పేరగు యాచిత మిచ్చయించుకా
వేడబమన్న మాయకగు వేషము పేరగు వంచనాఖ్యయా
వేడుకనాఁ గుతూహలము పేరభిలాష వినోదనామమా
పిడక వేఁడివేల్పనిన పేరగు నగ్నికి నుష్ణరశ్మికిన్.

1 వేఁడు=ప్రార్థనము, యాచించుట, కోరుట, 2 వేడబము=మాయ, వేషము వంచనము, 3. వేడుక=కుతూహలము, కోరిక, వినోదము 4 వేఁడి వేల్పు=అగ్ని, సూర్యుడు.

క॥ ధర వేఁదుఱుఁగ మూఢుడు
మరి యున్మాదనమునకు ప్రమత్తుని పేరు-
నరయగు వేఁగనచారుఁడు
బరగె ప్రభాతంబు దేశ వార్తయు శౌరీ. 712

1 వెదుఱు=మూఢుడు, ఉన్మాదము, ప్రమత్తుడు, వేఁగు=చారుఁడు ప్రభాతము. దేశవార్త.

గీ॥ వేదు తిక్కంబు గధంబు వికటగంధ
మగునితోధిక వచనంబునందు విరస
వచనములకొను వేరన వెలసె వృక్ష
మూలమున కన్యమునకాఖ్య నీలదేహ. 713

1 వేదు=చేదు, వాసన, దుర్గంధము, అంతకంటె నెక్కువ, విరస వచనము, 2 వేరు= వృక్షమూలము. అన్యము,

ఉ॥ వేనవినాఁగనో కబరి వేణియు కేశము వేలమన్న నీ
శౌనుకృపాణమందు శిబి రాఖ్యయు వేల్పన దేవతాహ్వయం
బౌ నిక జ్యోస్నానామమున కయ్యె తెలుంగున వేరువిత్తునాఁ
బూనెను పేరు నాశనము పొందెను నాశకు డాశ్రితావనా.

1 వేసరి=కటిక, జడ, వెంట్రుకలు 2 వేలము=శంకరుని ఆయుధము, శిబిరము, 3 వేల్పు=దేవత, శోస్యుఁడు, 3 వేరువిత్త=నాశనము, నాశనముచేయువాఁడు.

క॥ కమలాక్షా! వేసరునన
శ్రమపడు నిర్వేదనము విచార్యంబగు వై
నము నాఁ గారణము వివర
ణ ముపాయము క్రమము విధము పేరగు నిలలోన్ 715

1 వేసరు=శ్రమనొందుట, విచారము, విచారింపఁదగినది, 2 వైనము= కారణము, వివరణము, ఉపాయము, క్రమము, విధము,

ఉ॥ పావితదేవ! వైపనఁగ పార్శ్వము లక్ష్య ముపాయమయ్యెడున్
వ్రాలన నమ్రమౌట క్రియ భావముపే రవతీర్ణమౌటకౌ
వ్రేలన నుద్యమించుట కు పేరగులంబిత మంగుళంబు పే
రేవిదమయ్యె వ్రేఁగు తపియించుటనామము భారనామమౌ.

1 వైపు=పార్శ్వము లక్ష్యము, ఉపాయము 2. వ్రాలు=వంగుట. నాశనమగుట, దిగుట వ్రేలు = ఉద్యమించు, వ్రేలాడుటఁ అంగళము, పరిహాసము 5 వ్రేఁగు=తపించుట, భారము.

మ॥ జగతిన్ సంగడినా విధంబుడుపమున్ సామీప్యమున్ ద్వంద్వమున్
సెగడెన్ పార్శ్వముసంచయంబనుగతిన్ స్నేహంబురొప్పుచు పేన్
మిగిలెన్ సంగడమన్న స్నేహమగుసామీప్యంబు సైన్యంబు పే
రగు ద్వంద్వంబగుసంకు శంఖవలయం బౌ శంఖమౌ కేశవా.

1 సంగడి=విధము, పడవ, సమీపము, జంట, పార్శ్వము, సమూహము, వెంటవచ్చుట, స్నేహము, 2. సంగడము= స్నేహము, సమీపము, సైన్యము జంట 3. సంకు=శంఖముతో'సి వలయము, శంఖము,

గీ॥ సంచనఁగ సుందరంబు సూచనవిధంబు
జెల్లు సంతనకట్టన సిద్ధపడుట
గాను సంక్షోభవించుట కౌను సంతు
నాఁ గులంబగు సంతాన నామమౌను. 718

1 సంచు=సుందరము. సూచన, విధము, సంతెనకట్టు=2సిద్ధపడు సం
ఘీభవించు, 3 సంతు=కలుగు సంతానము

ఆ. సంతరించనంగ సమకూర్చనౌను లభి
యింపఁజేయు సంగ్రహించఁగ ధరి
యించుటౌ రచించు నెసఁగె సంపన వర్ధి
యించుపేరగును సమృద్ధిపేరు 719

1 సంతరించు=సమకూర్చు, లభింపఁ జేయు, సంగ్రహించు, ధరించు రచించు. 2 సంపు=వర్ధించు, సమృద్ధి.

ఉ॥ సందడినా జనాళియగు సంకులమా జనతారవంబగుఁ
సందుకొనన్ వ్యాప్యమగు సక్తము పేరు పరిగ్రహించు పే
రొందెను సంబరంబన రసోక్తిని సంభ్రమనంగ నొప్పు నా
నందము పేరగుఁ ద్వరిత నామమగుఁ రవిచంద్రలోచనా.

1 సందడి= జనసమూహము, సంకులము, జనులధ్వని. 2 సందుకొను= వ్యాపించు, కలసికొను, పరిగ్రహించు. 3సంబరము (రూ। సంభ్రమము)=ఆనందము తొందర.

క॥ సంబడమనగా వాఢే
యంబగు వైతనికక్లుప్తమగును భరణ్యా
ర్ధంబగు సకియ స్త్రీనా
మంబగు సఖినామమగును హాటకచేలా 721

1 సంబడము= దాంబత్తెము, జీతము ఏర్పాటు, బత్తెము. 2సకియ= స్త్రీ చెలికత్తె.

గీ॥ సకినయనఁగను కృత్రిమ పికిరనామ
మగును ప్రతిమయగుఁ సజ్జయనఁగ సూతి
కాగృహంబున కాఖ్య శిరోగృహంబు
పిటకమగు సిద్ధమగు సస్యభేదమగును 722

1 సకిన=కృత్రిమపక్షి. ప్రతిమ 2సజ్జ= సూతికాగృహము, శిరోగృహము గంపె, సిద్ధపడుట, సజ్జపైరు.

క౦॥ సడియన నపకీర్తి కిపే
రడరెను సూచనకు నింద కగు సడ్డయనన్
బుడమి నవశ్యకార్యము
తొడరెను లక్ష్యంబు పేరు తోయజనాభా. 723

1 సడి=అపకీర్తి, సూచన, నింద 2 సడ్డ=అవశ్యకమగు కార్యము, లక్ష్యము

ఉ. సత్తన సీసభేదమగు సత్యమగున్ బలమందు వత్తి లున్
సత్తియనంగ శక్తియగు శస్త్రవిశేషమగున్ బలంబు పే
రత్తెను పార్వతీసతికి నాహ్వయమౌను వసిష్ఠసూను డా
యత్తపడెన్ భువిన్ సమయు నన్న మృతించు నశించు పేరగున్

సత్తు= సీసములోని భేదము. సత్యము, బలము. 2, సత్తి=శక్తి, ఆయుధవిశేషము, బలము. శంకరుడు, వసిష్ఠమునికుమారుడు. 3 సమయు= మరణించుట, నశించుట

గీ॥ సమకట్టన కవచము కృ
త్యము పాయ నివారణమున కాహ్వయమౌ క్లు
ప్తము చేయు సిద్ధపఱచగు
సమేల మనుకూలమగును సంసర్గంబౌ 725

1 సమకట్టు= కవచము, పని, ఉపాయము, అడ్డగించుట, క్లుప్తము చేయుట, సిద్ధము చేయుట. 2, సమేల = అనుకూలము, కలసియుండుట,

గీ. వాసిగ సయ్యాటమున వి
లాసము సహకేళికాది లక్ష్యమగు పరి
హాసంబగు సరమనగా
నాసన్ శ్వాసంబు స్వరము నాళీకాక్షా 726

1 సయ్యాటము= విలాసము, స్త్రీపురుషులు కలసియాడుట, పరిహాసము, 2 సరము= శ్వాసము, స్వరము.

గీ. సరియన హారము సమయుం
బరయుగ యుక్తము సమాప్తమగు పూర్ణంబౌ
సరిగయన స్వర్ణతంతువు
పరగెను హారంబుపేరు పావనచరితా॥ 727

1 సరి= హారము. సమయము. యుక్తము. సమాప్తము. పూర్ణము.
2 సరిగ= బంగారుతీఁగ, హారము

గీ. సవతునాఁగ సమానము సామ్యమౌను
ససియనంగ నారోగ్యమౌ సస్యమగును
ప్రబలకాంతికినగు ఋజుభావమగును
ఋజువు నారోగ్యభావమౌ కృష్ణవర్ణ. 728

1 సవతు= సమానము. సామ్యము, 2 ససి= ఆరోగ్యము. పైరు
విస్తారమగు కాంతి. ఋజుభావము. సత్యము. ఆరోగ్యముగానుంటుట.

గీ. వసుధసాంబ్రాణియౌన ధూపవస్తు వుత్త
మాశ్వమునకాఖ్య సాకతమన నను గ్ర
హంబు నుపశమించుటకాఖ్యయౌను సాక
మనగ నుత్సవమగు వ్యాజమౌను శౌరి. 730

1 సాంబ్రాణి= ధూపవస్తువు. ఉత్తమాశ్వము. 2 సాకతము= అనుగ్ర
హము. ఉపశమించుట. 3 సాకము= ఉత్సవము. నెపము.

గీ. అవని పాతన పధికజనాళిపేరు
వర్తకసమూహమునకాఖ్య వఱలె సామి
యనఁగ స్కంధుడు భర్త రాజౌను సాటి
యనఁగ నావృతమగు యుద్ధయాత్రయగును 731

1 పాతు=బాటసారులు. వర్తకసమూహము. 2 సామి= కుమారస్వా
మి. మగడు. రాజు. 3. సాటి= ఆవృతము, యుద్ధప్రయాణము

కం॥ సారెయన యాతకంబగు
శారిక పేరగు కులాల చక్రంబునకా
శారిఫలం బక్షమునకు
పేరగు బహువాచకమున వీణాలంతుల్ 732

1 సారె= కూఁతురును అత్తవారింటికిఁబంపునపుడిచ్చుసామగ్రి. గోరువంక. కుమ్మరివానిచక్రము. సొగటాలకాయ. పాచిక. (బహువచనమున) వీణాతీగ.

చ॥ సిరము సిరస్సు శైత్యమగు సీదరమున్నను సర్పకంచుకం
బరయ భుజంగమంబునకు నాహ్వయమౌను దరిద్రనామమౌ
సిరియనగా శుభంబునకు జెల్లెను లక్ష్మికి సంపదాఖ్యయౌ
స్థిరముగ సీమనాఁగను ప్రదేశము దేశము రాజ్యమౌ హరీ.

1 సిరము, సిరస్సు= శైత్యము. 2. సీదరము=పాముకుబుసము.పాము, దరిద్రము. 3. సిరి= శుభము. లక్ష్మి. సంపద. స్థిరము 4. సీమ= ప్రదేశము దేశము. రాజ్యము.

గీ॥ సుద్దియన కవచము పరిశుద్ధమగుచు
బరగె వృత్తాంతమౌను సుపాణియనగ
దనరె మౌక్తిక శోభ ముక్తాఫలాఖ్య
యెసగె సురతాణి శచియగు నిందుృడౌను 734

1 సుద్ది= కవచము, పరిశుద్ధము. వృత్తాంతము 2. సుపాణి= ముత్తెములకాంతి. ముత్తెములు. 3 సురతాణి= శచీదేవి. ఇంద్రుడు,

కం॥ సురయన ననిలావృత్తము
సురయన ననిలం బధికము సురుఁగన గమనిం
పరయ చలిం చ దృశంబగు
మరియు పరిధావించుపేరు మన్మథజనకా 735

1 సుర= సుడిగాలి గాలి. అధికము. 2 సురుఁగు= గమనింపు.చలించుట. సదృశమగుట, పరుగెత్తిపోవుట.

గీ॥ సూటినా లక్ష్యము విధంబు సూడిగముల
నంగ వలయంబులగు కంకణంబులగును
సెగయనఁగ సెకయన జ్వాలయగును తాప
మగు సెగ్గమనగ నింద్యవర్తనఁబు

1 సూటి= లక్ష్యము, విధము. 2 సూడిగములు =కడియములు, గాజులు
3 సెగ సెక= జ్వాల. తాపము 4 సెగ్గము= నింద్యవర్తనము.

ి • సేదియన నష్టి నాశంబు సేకరించ
నఁగ నుపశమిల్లు సంగ్రహించగును సేమ
మన శుభంబగు మరిక్షేమమగును సేస
యనఁగ సీమంతమునకగు నక్షతలగు 737

1 సేది= నష్టము, నాశనము. 2 సేకరించు=ఉపశమించు. సంగ్రహించు, 3. సేమము= శుభము. క్షేమము, 4 సేస= పాపట. అక్షతలు.

నానార్థవర్గము గిసిను

అ వ్య య వ రు.

కం, తూరియనఁగ రువ్వంబన
పారియనఁగ రువ్వనాఁగ పరినా మైనా
సారియనఁగ తెనుఁగున కడ
తే రావృత్యార్థకము చెల్పుచు శౌరి 738

తూరి, రువ్వము. పారి, రువ్వ. పరి. మై, సారి. ఇవి. పర్యాయము అనునర్థమిచ్చును.

కం ఎటులన నెట్లన నెట్టన
నెటువలెనా నెట్టులనఁగ నెట్టెట్టూనా
నెటువోలె నెట్టువలెనా
నెటనంగను యత్ప్రకారమిలదెల్పు హరీ. 739

ఎటులు. ఎట్లు. ఎట్టన. ఎటువలె. ఎట్టుల, ఎట్టెట్టూ, ఎటువో
ఎట్టువలె. ఎటు = ఇవి యేవిధము అనునర్థమిచ్చును

ఆ. ఎట్టకేనియనిన నెట్టకునేనినా
నెట్టకేలకనిన నెటకునేని
యనఁగనొ నతిప్రయా సార్థసూచన
దెల్పు నవ్యయములు దేవదేవ 74(

ఎట్టకేని, ఎట్టకునేని. ఎట్టకేలకుఁ, ఎటకునేని. ఇవిఅతిప్రయాసము
నుసూచించును,

గీ॥ ఈయనఁగ నిదియనఁ జెల్లె నియమభిఖ్య
లట్లనంగను తత్ప్రకారార్థమాను
చెటియనంగ తలాయనఁ జెల్లె నాంధ్ర
మున ముకుంద యేకైకార్థమును దెలుపుచు. 741

ఈ, ఇది, నిర్దేశార్థకములు, అట్లు తత్ప్రకారార్థకము, చెటి, తలా,
అనేకార్థకములు,

ఆయనఁగ నదియనఁగవేల్లఁ తదర్థ
మునకు వల్లెయనంగను దనరె వల్లె
యనఁగ కానీయనంగ వేల్లవ్యయముస
దనరె ధరణి నంగీకారమునకు శౌరీ. 742

ఆ, అది, తదర్థకములు, వల్లే. వల్లె. కానీ, అంగీకారార్థకములు

కం॥ ఇసిరో యిస్సీ యీహీ
ఉసియును మఱియిస్సిరో యిహీ మఱియిహిహీ
యిసీయన నీద్యముఁ దెల్పును
వసుధను తెనుఁగవ్యయములు వాసవవినుతా 743

ఇసిరో, ఇస్సీ, ఈహీ, ఇసి. ఇస్సిరో, ఇహీ, ఇహిహీ, ఇసీ ఇవి
)ందార్థకములు,

కం॥ ఏమీ యెట్టూ యేయన
యేమియనఁగ ప్రశ్నమునకు నేర్పడిజాడల్
కామించెను డబ్బాటన
స్వామి యకస్మాత్తుగననుజాడ మురారీ 44

ఏమీ, ఎట్టూ, ఏ. ఏమి, ఇది ప్రశ్నార్థకబోధకములు, డబ్బాటు. అకస్మికముగ ననియర్థము.

గీ॥ ఆంధ్రమున నొండె యొండేని యనఁగ కాని
పక్షమున నర్థసూచన బరఁగెను మఱి
యిటుల నిట్టుల నిట్లిటు నిట్టనంగ
నివ్విధార్థంబు దెల్పు సురేశపాల 45

ఒండె. ఒండేని. ఇవి కాదనునర్థము తెలుపును. మఱి, ఇటులన్ ఇట్టులన్ ఇట్లు. ఇటు, ఇట్టు. ఈవిధమను నర్థము తెల్పును.

గీ॥ పృథ్వినెట్టెట్టునాఁగ నెవ్విధమునైన
యనుట కిటఁబట్టి నా నిదమాదిగ నని
యలరె నీనాయనఁగ యుష్మదస్మదర్థ
మగుచు నవ్యయవర్గ నకంతమయ్యె

ఎట్టెట్టు = ఏవిధముగానైనను' ఇటబట్టి = ఇది మొదలు, నీ, నా — ఇవి యుష్మదస్మదర్థకములు.

అవ్యయవర్గు ముగిసెను.

నానార్థావ్యయవర్గు.

కం॥ అని సవి సావి ప్రసరం
బుకు స్మరియించుట ప్రకారమును వాక్యము కా
రణ మిలి యవ్యయరూపం
బును సూచనఁజేయు కావ్య సుఖమునశౌరీ 746

(అని. సవి. సావి' ఇవి అవ్యయరూపములు. ఈపద్యమునకర్థము సం
దేహాస్పదముగనున్నది.)

గీ॥ ఐనఁ బూర్వవాగ్విరుద్ధార్థము సమ
యార్థకంబు నిర్ణిష్టార్థ్యమును వికల్ప
కార్థమును న్యూనసూచన యవ్యయమున
దెలుపు తెనుఁగున మునిలోల దీనపాల 747

ఐనఁ= పూర్వవాగ్విరుద్ధార్థము, సమయార్థము. నిర్దిష్టార్థము, విక
ల్పకార్థము. న్యూనసూచనము.

కం॥ కమలాక్షా బిట్టన శీ
ఘ్రముగా దృఢముగ ననెడు వికారముఁదెలుపుఁ
గ్రమమున వలెయనఁగా సా
మ్యము నిష్టము దెల్పుస్వర్ణమయ చేలాంకా 748

1 బిట్టు= శీఘ్రము: దృఢము. 2 వలె= సామ్యము. ఇష్టము.

గీ. కాని కానీయనంగ వికల్పములగు
నెదుటి వాగ్విరుద్ధమునకు తదితరము నది
పన సూచన యొండన నన్యమునకు
నకతమునన జాడయే నిందిరేశ 749

1 కాని. కానీ= వికల్పము. ఎదుటివాక్యమునకు విరుద్ధము, తదితరము
2 ఒండు= ఇతరము ఒంటరితనము.

సీ. అకటన యక్కటా యక్కట యయ్యారె
యయ్యారె యయ్యారే యకట కదరె
యయ్యొ యయ్యో జెల్ల యాహా యయారె ఛో
చెల్ల యౌరౌర యొచ్చెల్ల యొచెల
యౌర కట్టా కట్ట యక్క ట చెల్లరే
యోచెల కటకటా యొచ్చెల కట
యౌరా యయారే యయారె యకటా కట్ట
చెల్లఁబో కటకట చెల్లరెయును
గీ. అపుర యపుర యయ్యారే యహారె యనఁగ
నాంధ్రమున నివి సంతాప కార్థములును
దెలుపు నాశ్చర్యమర్థముల్ దెల్పునట్టి
యవ్యయములు రమాహృద యాబ్జభృంగ 50

అకట. అక్కటా. అక్కట అయ్యారె. అయ్యారే, అయ్యారె. అకట. కదరె. అయ్యొ. అయ్యో. చెల్ల. ఆహా, అయారె. ఓచెల్ల ఔరౌర. ఓచ్చెల్ల. ఓచె ల. ఔర. కట్టా. కట్ట. అక్కట. చెల్లరే ఓచెల. కటకటా, ఓచ్చెల. కట ఔరా. అయారే. అయారె. అకటా. కట్ట. చెల్లఁబో. కటకట. చెల్లరె. అపుర. అపుర అయ్యారే, అహారే, ఇవి సంతాపార్థము నందును, ఆశ్చర్యార్థమునందును ఉపయోగించు అవ్యయములు.

సీ. అజ్జరే నల్లవో యద్దిరా యాహారే
యాహా యహహరే యహారె బళిరె
యహహా యసాదునా హారె బలే బళీ
యజ్జారె బాపురే యౌర బళిర
మజ్జారె మజ్జరె మమ్మరె మమ్మారె
మాయరే బళిరయ్య మజ్జరె మజ

71856